P35,Cx1,1
F65.1

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

P35,Cx1,1 5443
F6S.1
Suryanarayan, Mallodi
Andhrabhashanu
Shasanam.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

P35, Cx1, 1 5443
F65.1

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1-6-0

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూర్యనారాయణీయము

ఆంధ్రభాషానుశాసనము

ప్రథమభాగము

అనుశాసనకర్త :

రాజమహేంద్రవర రాజకీయ శాస్త్రకలాశాలాంధ్ర పండితులగు

బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు

ప్రథమముద్రణము

ప్రకాశకుఁడు :

కవితా వాసుదేవయ్య

అడ్డేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారిచే
శ్రీ సరస్వతీ పవర్ ప్రెస్‌నందు ముద్రితము.
రాజమహేంద్రవరము

1926

కాపీరైటు]

[వెల 0—10—0

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

P35,Cx L,1
F6S.1

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi.
Acc. No. 5443

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పీఠిక

'సూర్యనారాయణీయ' మను పేర దేశప్రసిద్ధిగాఁ జిరకాలపఠనీయముగా నుండఁబోవు నీవ్యాకరణమందలివిషయ మఖండము. రచనాపద్ధతి నూతనము, గంభీరము. ఆంధ్రభాషయందు వాత్సల్యముగలవాఁడ నగుటచేఁ గారణాంతరములచేతను గార్యాంతరములచేతను వ్యవధి చాలనివాఁడ నయ్యు నేదోయొకవిధముగా దీనికిఁ బీఠిక వ్రాయఁ బూనితిని. దీనిని బాఠకు లాదరింతురుగాక.

వ్యాకరణమును వ్రాయుపద్ధతులు రెండు. చరిత్రానుసారముగ వ్రాయుట యొకటి. సిద్ధాంతధోరణి రెండు. చరిత్రానుసారముగ వ్రాయువారు భాష యేయేకాలముల నేయేమార్పులు చెందినదియు వివరించి, పరిణామప్రకార మారసి, తనుకాలమందలిస్థితి యిట్టి దని తెలుపుదురు. మఱియు గుణదోషములనఁబడునవి స్వతస్సిద్ధములై శాశ్వతత్వమును వహించినవి కావనియు, కాలానుసరణము లనియు, ఆనాఁటి పాలీనాఁటివిషముగుటయు, నీనాఁటిపాలానాఁటివిషముగ నుండుటయు సంభవించుట ప్రకృత్యతీతము గాదనియు నిరూపింతురు. ఇంకను వ్యాకరణముతోడ జ్యోతిషమును బ్రకటింపఁ దలఁచినసాహసాత్ములు భావిపరిణామము లిట్లుండు నేమో యని యనుమానించుటయుఁ గలదు.

కాలక్రమాగతము లైనవికారములను నిర్వచించినమాత్రమునఁ బరిణామపద్ధతి సంపూర్ణము కానేరదు. ఆవికారములకు జనకములైన హేతువులను విశదీకరించుట దానివిధి. ఈహేతువు లెన్నియో విధములు. కొన్నిమార్పులు స్వాభావికములుగఁ గాలకల్పితములై యుండును మఱికొన్ని పరభాషాసంపర్కముచే సంభవించును. ఒకజాతిజనులు వల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సహోవుట, పరాక్రమమున నితరదేశము లాక్రమించుట, వాణిజ్యాదుల చే నితరరాష్ట్రములతో సంబంధముగలిగియుండుట, విదేశీయులు దార్బల్యక్షయపీడితులమైనమన వశముచేసికొని వారిభాషలను నాగరకతను మనదేశమునఁ బ్రసరింపఁజేయుట, యిత్యాదిహేతువు లీసందర్భమున నెన్నియో యూహ్యములు. శాస్త్రకారుఁడు నిష్పక్షపాతబుద్ధితో సర్వసమంనట్లు వివేక మొక్కటినిమాత్రము వినియోగించి యీ కారణములను వీని ఫలములకు గూడ నారయవలయును.

హిందువులలోఁ జరిత్రాత్మకమైనదృష్టి చాలావఱకుఁదక్కువ అధికారమే ఆధారముగాఁగల యమోఘసిద్ధాంతములవిరచన వీరిమనస్సున కెత్తివచ్చిన మార్గము. ఈపార్శ్వదృష్టి యిట్లు ప్రబలియుండుటకుఁ గారములు లేకపోలేదు. నిరంకుశప్రభువులు నిరంకుశగురువులు, వీరికాళ్ళక్రింద జన్మాంతరములు పడియున్న వారికి హేతువాదము పరిణామపద్ధతులు నలవడుట దుర్ఘటము. ప్రభువులను పూజారులును తమమాట వేద మని విధించి విధేయత్వమును సాధించి, తమమతములు సవికారము లని యేర్పడినచో గౌరవభంగ మగు ననుభయముచేతఁ దమకల్పన లన్నియు నిర్వికారములు సనాతనములు నని ప్రకటించుటయ కాక, విద్యావ్యాపనమును నిర్మూలించినవారై స్వతంత్రయోజనలను మొలకెత్తనీయక, ఒక్కజ్ఞాపకశక్తికిఁ దప్ప మఱియేమనఃకళలకును వికాసము గలుగఁజేయక దాదాపు వెయ్యేండ్లు మాయఁగట్టినందున, విజ్ఞానము, ఉపజ్ఞ, నిరాఘాటపరిశోధనలు మనయందు శోషించి యున్నవి. సుమారు 900 వ, సంవత్సరమువఱకు దినదినవర్ధమానమై నూతనములైనకొమ్మలు చిగుళ్లు పువ్వులు పండ్లు వెలయించుచున్న హిందూమహావృక్ష మేసందర్భములచేత, నేహేతువులచేతఁ, బెరిగెడుశక్తిని గోల్పోయినదో యది యితిహాసమండలమునకుఁ జేరిన విచారము. ఏ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మెట్లున్నను, ఇపు డొకటి రెండుతెరఁగులుగఁ బునర్వికాసభాసురమై
యుదీ తలిర్పుచున్నది. మనలోనినూతనకవిత్వములు విమర్శనలు చరి
త్రగంథములు భాషాపరిశోధనలు మొదలగునవి నాయీయుత్సాహ
వాక్యమునకు దృష్టాంతములు.

మనజీవితము పునర్వ్యాననము దాల్చి నవ్యకళాశోభిత మగుచు
న్న దనుటకుఁ దార్కాణముగఁ జూపఁదగినయుద్గ్రంథములలో శ్రీ
సుల్లాదిసూర్యనారాయణశాస్త్రిగారి ఆంధ్రభాషానుశాసన, మొక్క
టి. ఆంధ్రభాషానుశాసన పరిణామ ప్రకార, మని దీనికి ద్విజత్వసూచ
ద్వితీయనామకరణము చేయుదురు రేని గ్రంథముయొక్క స్వభావమిం
కను బరిస్ఫుట మగును. ఏలనఁగా, చారిత్రాత్మకదృష్టిపైఁ బరిణామ
పద్ధతిని బట్టి వ్రాయఁబడినవ్యాకరణ మియ్యది. ఈయాధునికాచార
సరీతిని రచింపఁబడినగ్రంథ మింకెద్దియు నాకుఁ దెలిసినది లేదు.
ఒకవేళ నెందయిన నుండెనేమో గాంభీర్యమునందును సర్వాంకషత్వ
మునందును దీనితో సమానముగా నుండుట సంస్కృత మరిది యనితోఁ
చెడిని. ఈశ్లాఘన యతిశయదోషభూయిష్ఠమై యున్నయెడల దాని
యవిచారణ కారోపింతురుగాని పక్షపాతమునకు వలదు.

పరిణామపద్ధతిప్రకారము వ్రాయుట కాధారములైన సామగ్రు
ప్రతిదినమును సేకరింపఁబడుచున్నవి. బిషప్ కాల్డువెల్లు, ద్రావిడ
ామలసమీపబాంధవ్యమును స్థాపించి మార్గదర్శకుఁ డాయెను. ఫీ
ాలజీ యనఁబడుభాషాతత్త్వశాస్త్ర ప్రకారము మరాఠీ, తెనుఁగు
రవము కన్నడము మొదలగుభాషలను బరిశీలించి వానియొక్కసా
శ్యములను శేషగిరిశాస్త్రిగారు మొదలగుకొందఱు పండితులు వ్యా
పఱచి యున్నారు. మఱియుఁ బ్రాచీనశాసనపరీక్ష లీకాలమున గొ
పన్నాగు శాఖగ నేర్పడి నెఱవేర్పఁబడుచున్నవి. తెనుఁగుదేశము
కే. వి. లక్ష్మణరావుగారు శ్రీజయంతి రామయ్యపంతులుగారు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఐతిహాసిక మండలివారు, ఆంధ్రపరిషత్తువారు ఇత్యాదిమహనీయులు శాసనములప్రతిబింబములను బ్రచురించి యాయాకాలములందు లి స్వరూపము లెట్లుండెను, ప్రయోగములు అర్థములు ఛందస్సులు నెట్లుండెను, అనువిషయములకు నిర్ధారణసూత్రము లేర్పఱచుటలో విశేషించి కృషిచేసి శాస్త్రాభిమానులమన్ననకుఁ బాత్రు లైరి. శ్రీ మానవిల్లి రామకృష్ణయ్యగారు ప్రకటించిననన్నెచోడుని కుమారసంభ వము భాషావిషయకవిచారణలలో నూతనయుగమును స్థాపించిన దన వచ్చును. శ్రీ నడకుదుటివీరరాజు ప్రభృతిపండితులు ప్రాచీనసంప్రదా యముల వితర్కించుచు నూతనాంశములను బ్రసిద్ధిపఱచుచున్నారు. రాజరాజనరేంద్రుని పట్టాభిషేకసంచికలో నన్నయభట్టుయొక్క ప్ర యోగవిశేషములు కనఁబడును. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలో వీరరాజుగారు ఈపరిశోధనామర్యాదకు నన్నెచోడుని గుఱిగాఁ జేసి యనేకవ్యాసములు వ్రాసియున్నారు. ఈ విశాలప్రపంచమున శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారును స్వయంకృషిపైఁ బంటకుఁ దెచ్చి వస్తురాశి గుణమునందును బరిణామమునందును అమేయమై యున్న ఎన్నియో సంవత్సరములుగఁ దదేకనిష్ఠతో ఆర్జించినయర్థచయముఁ ను భాషాకైంకర్యార్థ మిందు మనభాగ్యమున సమర్పించి యున్నారు ఇట్లు నానాఁటికి భాషాజ్ఞానము విస్తరించుటయ కాక శాస్త్రవిధేయ మైనవికారముంగూడఁ దాల్చుచున్నది. ఈభాషాసామగ్రియింతటితో ముగియదు. దినదినాభివృద్ధిని గాంచుచు. అందుచే నింక నెట్టినూతన నుమానములు స్థాపింపఁబడనున్నవో యెవరి కెఱుక?

నేను విద్యార్థిగా నున్నకాలములో సాంప్రదాయమును ఉపన్ సించు సిద్ధాంతవ్యాకరణములే కాని చారిత్రాత్మకవ్యాకరణము మందున కైన లేవు. తుద కింగ్లీషుభాషలో నున్నవిషయము లైనఁ బ వర్తించి మాకెవ్వరును జూప రైరి. శ్రీపరవస్తుచిన్నయసూరిగా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పెట్టినదే భిక్ష. నన్నయభట్టీయమును స్పృశించుటయుఁ గలదు. కాని దేనిని జదివిన నొక్కటే భక్తిరసముతో వేదపారా యణము చేసి నమస్కరించుటయే కాని యుక్తిరసము స్వతంత్రవిమర్శనము లేదు. నిత్యము వికల్పము బహుళము ఆర్యవ్యవ హారంబుల దృష్టంబులు గ్రాహ్యంబులు, అనివర్గీకరణ మున్నను, ఏకా ణాముచేత నీవివిధపరిణామములు సంభవించెనో దాని నారయవలయు నన్న చిత్తవికార మైన మాకుఁగలిగినదిగాదు. తుదకు భాషాప్రయోగ ముల నైన ఆమూలాగ్రముగ నారసి సూత్రనిర్ధారణ చేయుటయుఁ దెలుచు గానరాదు. వ్యాకరణమనిననే తలనొప్పి. కారణములు చెప్పి చూపి విశదీకరించక మతమురీతిగా వల్లింపఁ జేసినయెడల శిరోవేదన కాక చిత్తవికాస మెట్లు కలుగును? కాలేజిక్లాసులలో నయితము వ్యాకరణ మనిన గుడ్డిపాఠమనిపేరు. తుదకుఁ దర్కశాస్త్రసంబంధిగా నుండు కారకపరిచ్ఛేదమునైన హృదయాకర్షకముగాఁ జెప్పెడియాచా రము లేదాయెను.

కారణాతీతమైన సనాతన సిద్ధాంతముగా వ్యాకరణము వ్రాసిన వారిలో నన్నయ్యయు చిన్నయ్యయు అగ్రగణ్యులు. ఆవ్యాకరణములును సుప్రయోజనములు. వానియందు గౌరవభావ ముంచుట న్యాయమే. శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి పద్ధతి నవీనము, స్వతంత్రము. పరియనుశాసనపరిణామప్రకారములోని నూతనాంశము లెల్ల వివరింపఁ బూనినయెడలఁ బీఠికకు మాఱుగా గ్రంథము వ్రాయవలసివచ్చును. ఈనాఁటివఱకుఁ బ్రోగైన సామగ్రులను వివేకముతో నుపయోగించి యున్నారు. ప్రతి ప్రకరణమునందును చారిత్రకదృష్టియు, అసాధారణ యోజనాశక్తియు విస్పష్టములు. ఇందు సుమారు 160 గ్రంథముల లోని ప్రయోగములు క్రోడీకరింపఁబడియున్నవి. ఇందన్ని ప్రకరణము లును జదువవలసినవే యైనను ప్రథమభాగములోని యవ్యయసంధిప్రక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రణములను ద్వితీయభాగములోని యన్ని ప్రకరణములును (అందును ముఖ్యముగా శబ్దకారకప్రకరణములు) ఈశాస్త్రిగారియనన్యశాస్త్రోపవిచారణవిన్యాసములకు మంచియుదాహరణములు. పండితులకును విద్యార్థులకును రసవంతముగ వ్యాకరణమును ద్రాక్షాపాకముగ నివేదించు గ్రంథమును రచించిన శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి నెంత ప్రశంసించినను అత్యుక్తి తటస్థింపదు.

ఆంధ్రవిశ్వవిద్యాపీఠము
బెజవాడ
9—9—26

ఇట్లు
పండిత విధేయుఁడు
కట్టమంచి రామలింగారెడ్డి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వి జ్ఞ ప్తి

—

ఆర్యులారా!

ఇప్పటికిఁ బదియేనుసంవత్సరములనుండి వాదప్రతివాదములు జల్పుచున్న గ్రాంథికవ్యావహారిక భాషాపక్షములలో నేను గ్రాంథిక పక్షమునకుఁ జేరిన వాఁడను. అప్పటికి నిప్పటికిఁ గూడ నేను గ్రాంథిక వాదినే. కాని పైవివాదములు బయలువెడలినపిదప భాషాసంప్రదాయ జిజ్ఞాసతోఁ దొల్లి లౌకికభాషగా నున్నసంస్కృతమునకు సంస్కారానుగుణముగా ననుశాసనములు చేసిన మునిత్రయమువారిసంస్కార పక్షవాక్యములు మననముచేసియుఁ బ్రయోగదృష్టితో నాంధ్రభారతము మొదలుగాఁ బ్రాచీనార్వాచీనకావ్యము లనేకములు పఠించియు లక్షణదృష్టితో నాంధ్రశబ్దచింతామణి మొదలుగాఁ బ్రాచీనార్వాచీన వ్యాకరణములు పరిశీలించియు, దేశకాలభేదమున లౌకికభాషలకు మార్పు నైజ మనియు మాఱినశబ్దములను బూర్వపూర్వకవులు ప్రమాణముగా నుత్తరోత్తరకవులువాడుట సహజ మనియు నట్టివానికి నయ్యా కాలముల లక్షణకర్త లనుశాసనము చేయుట యాచారమనియుఁ గ్రహించి నన్న యాదిప్రాచీనులు వాడినదే గ్రాంథికభాష కాదు, పెద్దనార్యుఁడు మున్నగు నర్వాచీనులు వాడినది గూడ గ్రాంథికమే" యని నిశ్చయించి కాని, యర్వాచీనకవిప్రయుక్తము లైన బహుశబ్దము లసాధువు లనెడి వాదము సముచితము గాదని తలంచితిని. అట్లే కేవల శిష్టవ్యవహారము లోని యనేకశబ్దములును వానిరూపాంతరములును గూడ గ్రాహ్యము లనెడివ్యావహారికభాషావాదమింకను సర్వజనసమ్మోదము వడయు టకు నంగీకార్యము గా దనియు నూహించితిని.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇట్లు భావించి పైయుభయ పక్షములకు మధ్యస్థుఁడనై, ఇంత ము న్నున్న వ్యాకరణము లతి సంక్షిప్తములును బరస్పరవిరుద్ధము నగుటచే భాషాతత్త్వము తెలుపఁ జాల కున్నవని యెఱిఁగియు, దేశ వృద్ధి కత్యావశ్యక మైనసాధనసామగ్రిలో ముఖ్యమై బహువిధజ్ఞాన ధక మైనయభినవవాఙ్మయ మవతరింపవలసియున్న యీ కాలము తెలుఁగు వా రందఱికిని మాతృభాషారచనము సుబోధము సుకరమ నగునట్లు సులభమార్గమున బోధింపఁ జూచునాయత్న మాంధ్రర యితలకుఁ గొంతవఱకైనను సహకారి కాకపోదని యూహించి ప్రా నార్వాచీనభాషాసంప్రదాయములను శక్తికొలఁది వివరించుచు నీయ శాసనము చేయ సంకల్పించితిని. నాసంకల్పము నీక్రిందఁ బేర్కొన పెద్దలవ్రాతలు బలపఱిచినవి.

బాలసరస్వతి అప్పకవి రంగరాజు గురుమూర్తిశాస్త్రి శేష శాస్త్రిమున్నగు లక్షణకర్తలు శిష్టవ్యవహారమందున్న భాషలో నేవ్రాసి వ్యాకరణవివరణములు తొలుత నాకుఁ జేయూఁత యిచ్చినవి.

కీ. శే. వీరేశలింగము పంతులుగారు స్వీయచరిత్రములో "పూ ర్వవ్యాకరణములన్నియుఁ బద్యకావ్యములకొఱకే వచనకావ్యము లేనికాలమునఁ బుట్టిన వగుటచే నందలి లక్షణము లనేకములు వచ కావ్యాభివృద్ధికిఁ దగ వనియు నిప్పటికాలమునకుఁ దగినట్టుగా వ్యాక ణమును మార్చుకోవలయు ననియు నే ననుకొని యీకాలమునకు వచనరచనాభివృద్ధికిని దగినట్టుగా నొకనూతనవ్యాకరణము వ్రాసి దాని లక్ష్యముగా నొకవచనకావ్యము చేయవలెనని పలుమాఱు తలపోసితిని" అనివ్రాసిరి. కీ. శే. వేరి కాశీనాథశాస్త్రిగారు 1912 లోఁ జెన్నపు రమున జరిగినపండితసభలో "శిష్టవ్యవహారమం దున్న తెలుఁగుభాష సంస్కార్యార్హ" మని యుపన్యసించిరి. ఈయభిప్రాయమునే మహా మహోపాధ్యాయ తాతా సుబ్బారాయశాస్త్రిగారు "ఆంధ్రభాష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంస్కరణ' మనెడివ్యాసమున సయుక్తికముగా సప్రమాణముగా వివ
ంచిరి. 1914 లో, ఎలమంచిలిలో జరిగిన విద్వత్సభలో "శిష్టవ్యవ
హారమం దున్నభాష గ్రామ్య మనుట శాస్త్రవిరుద్ధ" మనెడి యుప
పాదనమును బ్ర. వఝ్ఝుల చినసీతా రామశాస్త్రిగారు మొదలగువిద్వాంసు
లనేకు లామోదించిరి. 1915 లో బందరు కళాశాలలో జరిగిన పండిత
సభలోఁ దక్కిన పండితులవలెనే యార్వాచీన కవిప్రయుక్తము లైన
యనేక శబ్దములు గ్రామ్యము లగు నని చెప్పుచు నాసతీర్థ్యులగు శతావ
ధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు "ఈ ప్రయోగములలోఁ గొన్ని
శిష్టము లయ్యు నిటీవలివారియపరిశీలకత్వము వలన నపప్రయోగ
ములు గా నెన్నఁబడుచున్నవి. ఏది యెట్లయినను ఆయా విచారము
కవులకుఁ గాని సామాన్యరచయితల వ్రాఁతలయందు విశేషించి చూ
డఁగూడ దనువాదము సత్యదూరము గాదు." అని యభిప్రాయ
మిచ్చిరి. 1915 కాకినాడలో జరిగిన పండితసభలో సభ్యులయిన శ్రీ
ఒ_త్తిలి సూర్యనారాయణగారు "కేవల గ్రాంథిక భాషాభిమానినై
యుండియు సత్యము గ్రహించినపిదప నాపూర్వాభి ప్రాయమును
మార్చుకొని సద్గ్రామ్యము సజ్జనగ్రామ్యమే యగునని నాయభిప్రాయము
వెల్లడించుచున్నాను" అనివ్రాసిరి. 1916 లో, కొవ్వూరిలో జరిగిన
సారస్వతమహాసభలో సభ్యులుగా నున్ననాసతీర్థ్యులును కీర్తిశేషులు
నగు శతావధాని దివాకర్ల తిరుపతిశాస్త్రిగారు కీ. శే. రాజా కొచ్చర్ల
కోట వెంకటకృష్ణారావు బహదరుగారు. కీ. శే. వీరేశలింగము
పంతులుగారు కీ. శే. తల్లాప్రెగడ సూర్యనారాయణరావుగారు.
శ్రీచిలుకూరివీరభద్రరావుగారు మొదలగునేకవిద్వాంసులు "తెలుగు
మాటలు సాధుత్వాసాధుత్వములు స్పష్టముగా బోధించే తెలుగువ్యాక
రణము లేనందుచేతను ఉన్నవి పరస్పరవిరుద్ధములుగాను అసంపూ
ర్ణములుగాను ఉన్నందుచేతను వ్యాకరణమునకు మూలము పరిమో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గములే యగుటచేతను తెలుగుగ్రంథములలోని ప్రయోగములు ప్రమాణ ముగా అంగీకరింపక తప్పదు. నేటివాడుకలోనున్న పదములు నూరు సంత్సరములనుండి పెద్దలవాడుకచొప్పున ఉన్నట్లు నిదర్శనములున్నపుడు అనిర్దుష్టములుగా ఎన్నవలెను. నేడు తెలుగుదేశమందంతటను పెద్దలవాడుకలో ఏకరూపమున ఉన్నపదములు పూర్వకాలపుగ్రంథములలో కనబడకపోయినను నేటిగ్రంథములలో నున్నయెడ సాధువులే అనుతీర్పు నంగీకరించి యున్నారు. 1916 లోఁ చెన్నపురమునందలి కలాశాలలలోనిపండితులు దండిగుంట సూర్యనారాయణశాస్త్రిగారు నరసింహముపంతులుగారు మొదలగువారు అర్వాచీనకవిప్రయోగము లనేకములు సాధువు లనియు గ్రాహ్యము లనియు నంగీకరించిరి. ఇట్లే బ్ర. ప్రయాగ వెంకటరామశాస్త్రిగారు మొదలగు ననేక పండితు లభిప్రాయము లిచ్చియున్నారు.

ఇట్లున్న పండితాభిప్రాయము లూఁతగాఁ గొని పాఠశాల కలాశాలలలోని విద్యార్థులకును తక్కిన భాషాభిలాషులకును సుబోధమగునవీనపద్ధతి యేర్పఱచుకొని మూఁడుసంవత్సరములు నిరంతదీక్ష వహించి యథామతిగా గ్రాంథికాంధ్రమున కీయనుశాసనము రచియించి యాంధ్రలోకమునకు సమర్పించినాను. కాని యిది సమగ్రము కాదు. వివిధమండలములలో వేఱువేఱు తెలుఁగుల వాడుకలోనున్నయపారశబ్దజాలమున కాయామండలములలోని పండితుల పెక్కండ్రు కలిసి చేయఁదగినయనుశాసన మొక్కమాఱుగా సమగ్రముగాఁ జేయుట నా కొక్కనికి సాధ్యమును గాదు. ప్రయోగమూలముగా నీ యనుశాసనముచేసినను కవిశిష్టప్రయుక్తములుగాఁ గనవచ్చుచున్న ఇస్తిని-వచ్చినా-వస్తూపోతుంటేను-వస్తాఁడు-కూర్చొను- మొదలగు పెక్కురూపముల కనుశాసనముచేయక నేను ప్రమాణముగా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొన్న "ప్రయోగమూలంవ్యాకరణ" మ్మనువార్యోక్తి నిప్పటికి మీాఱినవాఁడ నైతిని.

మఱియు నేననుశాసించినశబ్దములనీయనుశాసనరచనమునని పుడుపయోగింపక భాషాసంఘ్రిబాయవేత్తలయనుమతిపైదృష్టి నిలిపితిని. అర్వాచీనలాక్షణికులు కొంద అవలంబించినపద్ధతిని చదువరులు సులముగాఁ జదివికొని యర్థము గ్రహించుటకై తఱచుగా నిందు సంధి పాటింపలేదు.

ఈగ్రంథము వ్రాయునవుడు నాయొద్దనున్నప్రయోగములకుఁ దోడుగా మఱికొన్నిప్రయోగములు గూడ లభించిన మే లని తలఁచి నామిత్రు లగు శ్రీచిలుకూరి నారాయణరావుగారి నడిగి కొన్ని గైకొని వారిమాటనుబట్టి శ్రీ రావుసాహేబు గిడుగు వెంకటరామమూర్తిపంతులుగారి కొకజాబు వ్రాసితిని. అది యందినంతనే నేను బ్రతిపక్షములోనివాఁడ నని శంకింపక చిరకాలపరిచితులగుటచే సద్భావము వహించి తా మీాపదియేనుసంవత్సరములనుండియు బహుశ్రమ చేసి యాంధ్రవాఙ్మయ మంతయు సవిమర్శముగాఁ జదివి సంగ్రహించి యున్నయనేకప్రయోగములను నాకందఁజేసిన శ్రీపంతులుగారికిఁ గృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాను.

బహువిధకార్యనిమగ్ను లయ్యు నాంధ్రవాఙ్మయతత్త్వజ్ఞు లగుటంజేసి యీయనుశాసనమందంచు గొంత విని దీనికిఁబీఠిక వ్రాయ సమ్మతించిన యాంగ్లాంధ్రభాషాసంప్రదాయవేత్త లగు శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డి ఎమ్. ఏ; ఎమ్. యల్. సి గారి యుదారహృదయత్వము నెంతయుఁ గొనియాడుచున్నాను.

ఈగ్రంథమునఁ గలయచ్చుతప్పులు గొన్ని శుద్ధపత్రికలోఁ జూపితినిగాని యింకను గొన్ని కల వని యెఱుఁగుదును. అట్టివానిని జదువరులు సవరించుకొందురుగాక యని కోరుచున్నాను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రతిష్ఠకై కాక కేవలము భాషాసేవయం దాదరముతో బహు శ్రమకు సహించి చేసినయిది ప్రథమప్రయత్న మగుటచే నిందు గొన్ని లోపములును దోషములు నుండకపోవు. అట్టివానిని గుణజ్ఞులును సహృదయులు నగుభాషాభిమానులు సమాదరబుద్ధితో నాకుఁ దెలియఁ జేసినయెడల వారియెడ నెంతయుఁ గృతజ్ఞుఁడనై యట్టివానిని బునర్ముద్రణమున నుచితరీతిని సవరించుకొందు నని విన్నవించు చున్నాను.

ఇట్లు
బుధజనవిధేయుఁడు
మల్లాది సూర్యనారాయణశాస్త్రి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈయనుశాసనమునఁ బేర్కొన్న గ్రంథములను తత్కర్తలను దెలుపుపట్టిక. ఇందున్న గ్రంథ సంపూర్ణనామములను బట్టి గ్రంథసంకేతములను గ్రహించునది.

గ్రంథముపేరు—కవిపేరు

అచ్చతెలుఁగురామాయణము— తిమ్మకవి
అథర్వణవ్యాకరణము
అథర్వణకారికావళి
అనర్ఘరాఘవము
అనంతునిఛందస్సు—అనంతుఁడు
అనిరుద్ధచరిత్ర—అబ్బయ్య
అప్పకవీయము
అహోబలపండితీయము
ఆంధ్రకౌముది—లక్ష్మీనరసింహకవి
ఆంధ్రనామసంగ్రహము—లక్ష్మణకవి
ఆంధ్రభాషాభూషణము—కేతన
ఆంధ్రభాషార్ణవము—వెంకనార్యుఁడు
ఆంధ్రరత్నాకరము
ఆంధ్రశబ్దచింతామణి
ఆముక్తమాల్యద—కృష్ణరాయలు
ఇందుమతీపరిణయము—కుమారధూర్జటి
ఉత్తరనైషధము—ధర్మయకవి
ఉత్తరరామాయణము—పాపరాజు
ఉత్తరహరివంశము—నాచన సోమన
ఉష—వే. వెంకటరాయశాస్త్రి
ఏలామాహాత్మ్యము తిరుపతివేంకటకవులు
కకుత్స్థవిజయము—అనంతభూపాలుఁడు
కవికర్ణరసాయనము—నృసింహకవి
కవిచింతామణి—తాతంభట్టు
కవిజనరంజనము—[illegible]న్న

కవిజనాశ్రయము—భీమకవి
కవిజనచకోరచంద్రోదయము—కాంతకవి
కవిరాజమనోరంజనము—అబ్బయ్య
కవిసంశయవిచ్ఛేదము—సూరకవి
కవిసంజీవిని—ము. రామన్న
కస్తూరిరంగశతకము
కళాపూర్ణోదయము—పింగళి సూరన్న
కారికావళివ్యాఖ్య—సీతారామకవి
కావ్యాలంకారచూడామణి—పెద్దన
కాశీఖండము—శ్రీనాథుఁడు
కాళహస్తిమాహాత్మ్యము—ధూర్జటి
కాళహస్తీశ్వరశతకము ,,
కుమారసంభవము—నన్నెచోడుఁడు
కువలయాశ్వచరిత్ర—చిననారాయణ
కృష్ణభూపాలీయము—చంద్రకవి
కృష్ణరాయవిజయము—కుమారధూర్జటి
కేయూరబాహుచరిత్ర—మంచన
చంద్రభానుచరిత్ర—మల్లన
చంద్రాంగదచరిత్ర—వేంకటపతి
చంద్రికాపరిణయము—మాధవరాయలు
చమత్కారమంజరి—వేంకటకవి
చంపూరామాయణము—వేంకటాచలపతి
చిత్రభారతము—చరిగొండ ధర్మన్న
చెన్నపురీవిలాసము—నృసింహకవి
చెన్న[illegible]య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జైమినిభారతము_పినవీరభద్రుడు
జ్ఞానవాసిష్ఠము_వేంకటరమణకవి
జ్ఞానప్రసూనాంబికాశతకము సర్వశాస్త్రి
తెలుగువ్యాకరణము_గురుమూర్తిశాస్త్రి
దశకుమారచరిత్ర_కేతన
దశావతారచరిత్రి_రామనమంత్రి
ద్రౌపదీపరిణయము_అ. రామకృష్ణకవి
నరసభూపాలీయము_మూర్తికవి
నరసింహపురాణము_హరిభట్టు
నరసింహవ్యాకరణము_నరసింహకవి
నిరంకుశోపాఖ్యానము_రుద్రయ్య
నిర్వచనవిచిత్రరామాయణము_వెంకటకవి
నిర్వచనోత్తరరామాయణము_తిక్కన
నీలాసుందరీపరిణయము_తిమ్మకవి
నృసింహపురాణము_ఎఱ్ఱన
నైషధము_శ్రీనాధుడు
పంచతంత్రము_నారాయణకవి
పట్టాభిరామాయణము_వెం॥ రామకృష్ణకవి
పండితారాధ్యచరిత్ర_పా॥ సోమన్న
పద్మపురాణము_మడికి సింగన్న
పరమయోగివిలాసము_తిమ్మరాజు
పాంచాలీపరిణయము_కాకమానిమూర్తి
పాండురంగమాహాత్మ్యము రామకృష్ణుడు
పారిజాతాపహరణము_నంది తిమ్మన
పార్వతీపరిణయము_రఘునాధరాజు
ప్రబంధరాజ వెంకటేశ్వరవిజయ విలాసము_వేంకటగవి
ప్రభావతీప్రద్యుమ్నము_సూరనార్యుడు
ప్రభులింగలీల_పిడుపర్తి సోమన్న
ప్రబోధచంద్రోదయము_మలయ్యసింగయ్య

బసవపురాణము_పిడుపర్తి సోమన్న
బహులాశ్వచరిత్ర_వేంకటపతి
బాలవ్యాకరణము_చిన్నయసూరి
బాలసరస్వతీయము_
బిల్హణీయము_
భల్లాణచరిత్ర_వాలేశ్వరుడు
భాగవతము పోతనార్యుడు
భానుమతీపరిణయము_రంగరాజు
భారతము_కవిత్రయము
భీమఖండము_శ్రీనాధుడు
భోజరాజీయము_అనంతామాత్యుడు
మంగతాయి_కా. బ్రహ్మయశాస్త్రి
మధురనాయకులదానపత్రములు_
మనుచరిత్ర_పెద్దనార్యుడు
మర్యాదరామచరిత్ర_వెంకమరాజకవి
మాతృభాషాసేవ_జ. రామయ్యపంతులు
మార్కండేయపురాణము_మారన
మిత్రవిందాపరిణయము_వేంకటాచలపతి
మృత్యుంజయవిలాసము_కూర్మనాధకవి
మొల్లరామాయణము_మొల్ల
యయాతిచరిత్ర_తెలగన్న
యుద్ధమల్లునిశాసనము
రంగనాధరామాయణము_
రంగరాట్ఛందస్సు_రంగకవి
రంగారాయచరిత్ర_నారాయణకవి
రఘునందనశతకము_
రాజారాజాభిషేకము_అం. నృసింహకవి
రాజవాహనవిజయము_కాకమానిమూర్తి
రాజశేఖరవిలాసము_తిమ్మకవి
రాధామాధవసంవాదము_వేంకటపతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాధికాసాంత్వనము—ముద్దుపళని
రామరాజవిజయము—అం. వెంకయ్య
రామస్తవరాజము—మల్లయామాత్యుఁడు
రామాభ్యుదయము—రామభద్రుఁడు
రామాయణము—భాస్కరాదులు
రుక్మాంగదచరిత్ర—ప్రౌఢకవిమల్లన
రుక్మిణీపరిణయము—తిమ్మకవి
రేఫఱకారనిర్ణయము—పెదతిరుమలయ్య
లంకావిజయము—లక్ష్మణకవి
వరాహపురాణము—మల్లయ్య, సింగయ్య
వసుచరిత్ర—రామరాజభూషణుఁడు
వాసిష్ఠరామాయణము—మడికిసింగన్న
విక్రమార్కచరిత్ర—జక్కయకవి
విజయవిలాసము—వేంకటకవి
విజ్ఞానేశ్వరీయము—కేతన
విప్రనారాయణచరిత్ర—మల్లయకవి
విష్ణుపురాణము—వెన్నెలకంటిసూరన్న
వీరనారాయణశతకము
వైజయంతీవిలాసము—తిమ్మయ్య
శబ్దరత్నాకరము—సీతారామాచార్యులు
(తారా) శశాంకవిజయము—వేంకటపతి
శశిరేఖాపరిణయము—వేంకటరంగకవి
శివరహస్యఖండము—వేంకటాచలపతి
శివరాత్రిమాహాత్మ్యము—శ్రీనాథుఁడు
శుకసప్తతి—కదిరీపతి
శృంగారశాకుంతలము — పినవీరభద్రుఁడు
శేషధర్మములు—తిమ్మయ్య
శ్రీకృష్ణజన్మఖండము—గో॥ వేంకటకవి
శ్రీకృష్ణభారతము—కృష్ణమూర్తిశాస్త్రి
శ్రీరంగమహాత్మ్యము—భైరవుఁడు
షట్చక్రవర్తిచరిత్ర—మల్లారెడ్డి
సంపంగిమన్నశతకము
సత్యవతీచరిత్ర—కం॥ వీరేశలింగము
సమీరకుమారవిజయము పుష్పగిరితిమ్మన
సర్వలక్షణసారసంగ్రహము—తిమ్మకవి
సానందోపాఖ్యానము—శివరామయ్య
సాంబనిఘంటువు—రంగకవి
సారంగధరచరిత్ర—వేంకటకవి
సారంగధరనాటకము—పా॥ లక్ష్మీ నరసింహరావు
సుకవిమనోరంజనము—వెంకటరాయఁడు
సుధాశరచ్చంద్రము — చిలకమర్తి లక్ష్మీ నరసింహము
సుభద్రాపరిణయము—జగ్గకవి
సుమతిశతకము
సురాభాండేశ్వరము—ఘట్టుప్రభువు
సోమలదేవిశాసనము
హరవిలాసము—శ్రీనాథుఁడు
హరిశ్చంద్రద్విపద—గౌరన
హరిశ్చంద్రనలోపాఖ్యానము— రామరాజభూషణుఁడు
హంసవింశతి—అయ్యలరాజు నారాయణ
హిందూధర్మశాస్త్రసంగ్రహము— చిన్నయసూరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయసూచిక.

ప్రథమభాగము

	పుట
సంజ్ఞాప్రకరణము	
అవతారిక	1
వర్ణసమామ్నాయము	5
మఱికొన్ని ముఖ్యసంజ్ఞలు	18
ద్రుతప్రకృతికములు-కళలు	24
శబ్దవిభాగము	28
భాషాభాగములు	32
విభక్తిప్రకరణము	
నామవిభక్తులు	34
వాక్యము	45
నామవాచకప్రకరణము	51
నామవాచకములలింగములు	56
నామవాచకములవాడుక	67
సర్వనామవాచకప్రకరణము	69
సర్వనామములవాడుక	87
విశేషణప్రకరణము	88
అవ్యయప్రకరణము	99
సంస్కృతావ్యయములు	100
ప్రతిపదోక్తావ్యయములు	101
లాక్షణికావ్యయములు	114
సంధిప్రకరణము	120
సంస్కృతసంధులు	154

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీరస్తు

గణేశాయనమః

ఓన్నమః పరబ్రహ్మణే

ఆంధ్రభాషానుశాసనము

సంజ్ఞాప్రకరణము

అవతారిక

శ్లో॥ వాణీం ధ్యాత్వా గురూ న్నత్వా
స్మృత్వా లాక్షణికాన్ కవీన్
మత్వా తదుక్తీ రచయా
మ్యాంధ్రభాషానుశాసనం.

C. V. Sharma
Nalgonda

సూత్రము:—ఇది ఆంధ్రభాషానుశాసనము. ౧

ఆంధ్ర దేశమునందు వాడఁబడునదియు, ఆంధ్రులనెడి యొక తెగవారు వాడుకొనునదియు నగుభాష ఆంధ్ర మనఁబడును. ఒకరియభిప్రాయ మింకొకరికిఁ దెలియుటకై జను లేర్పఱుచుకొనిన వాగ్రూపములైన గుర్తులు భాష యనఁబడును. అది వాగ్రూపముగాను లిఖితరూపముగాను గూడ నుండును. ఎఱుకులభాష కోయభాష మొదలగునవి కొన్ని కేవలము వాగ్రూపములు. తెలుఁగు తమిళము కన్నడము మున్నగునవి వాగ్రూపములును లిఖితరూపములును గూడ నగును.

అంధ్రులనెడియొక తెగవారికి నివాసమైనజనపదమునకు (అనగా ...న దేశమునకు) ఆంధ్ర మనియు, వారిభాషకు ఆంధ్రభాష యనియుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దొలుతఁ జేర్పఁ గలవు. తరువాతఁ గ్రమముగా ఆంధ్రు లనెడిమాట ఆ
ధ్రులైనది. ఆంధ్రులయొక్క భాష ఆంధ్రభాష. ఇది యిట్లుండును, ఇ
యిట్లుండదు, అని చెప్పుట యనుశాసన మనఁబడును. కాఁబట్టి ఇ
(అనఁగా ఈగ్రంథము) ఆంధ్రభాషానుశాసన మని పేర్కొనఁబ
చున్నది.

సూ:—శబ్దసిద్ధి లోకవ్యవహారమునుబట్టి గ్రహింపఁ దగును.

తెలుఁగుమాటల సిద్ధస్వరూపము లోకముయొక్క వాడుకన
బట్టి తెలియఁ దగును. లోక మనఁగా శిష్టలోక మని యర్థము. శిష్ట
వాడుకవలననే శబ్దముల సిద్ధరూపములు తెలియుచుండఁగా నిఁ
ననుశాసన మేల యనరాదు.

సూ:—* సంస్కారార్థము నియమము.

నియమ మనఁగా, అనుశాసనము లేక శాస్త్రము. దీనికే లక్ష
మనియుఁ బేరు. ఇది సంస్కారము ప్రయోజనము గాఁ గలది. స
స్కారము శబ్దముల నాశ్రయించి యుండునది. అనఁగా వాడుకలో
వర్ణలోపవర్ణాగమాదులచేఁ గలుగుమార్పులే సంస్కారశబ్దమునఁ జెప్ప
బడును. ఇందు కొకయుదాహరణము.

వచ్చినవాఁడను అనుశబ్దము, వచ్చినాఁడను వచ్చినాను వచ్చాను
అనువిధముగా మాఱినది. ఇందలిమార్పే సంస్కార మనఁబడును

ఇది సుశబ్దము, ఇది యపశబ్దము, అనెడి పరిజ్ఞానము సంస్కా
మని కొందఱును, శబ్దసిద్ధియే సంస్కార మని కొందఱును వ్రాసిరి
ఈరెండుమతములు గూడ నిందు సమన్వయించును.

---

* వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయ ప్రకృతిభావ లక్షణ స్సంస్కారః
అని కాత్యాయనుని ప్రాతిశాఖ్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"వచ్చినాఁడను వచ్చినాను అనునవి శిష్టవ్యవహారమందును, కావ్యములందును గనవచ్చుచున్నవి కావున సుశబ్దము లని తెలియు చున్నది. వచ్చాను అనునది శిష్టవ్యావహారిక మైనను సత్కవిప్రయుక్త ము కాలేదు కావున నపభ్రంశ మనఁబడుచున్నది. «బోగమమ్మోర్మరుల తిరతమోాయి" ఇత్యాదులు కావ్యప్రయుక్తము లైనను, పరిహాసార్థము లగుటచే శిష్టసమ్మతములు కావు" అనెడి శబ్దపరిజ్ఞానమే ప్రయోజ నము గాఁ గలది నియమ మనఁబడును.

ఈసుశబ్దాపశబ్దపరిజ్ఞానమునకుఁ బూర్వవ్యాకరణము లుండఁగా మరల నీయనుశాసన మేల యనియు శంకింపరాదు. భాష ప్రవాహ గతిని మాఱుచుండుటయు మాఱినశబ్దజాలమం దర్హము లయినశబ్దము లను కవులు తమకావ్యములఁ బ్రయోగించుచుండుటయు, అట్లు శిష్టు లవాడుకలోను గ్రంథములలోను గనవచ్చుశబ్దముల కనుగుణముగా నయ్యాకాలములందు భాషాసంప్రదాయవేత్త లనుశాసనము చేయు టయు ననుధర్మములు, ఏజీవద్భాష కైనను దప్పవు. అతి ప్రాచీన మైన సంస్కృతమునకుఁ గూడ నిట్టిధర్మము గలదని మన మెఱుఁగుదుము.

తొల్లి భారద్వాజుఁడు గార్గ్యుఁడు శాకల్యుఁడు శాకటాయనుఁ డు మున్నగు మాన్యు లనేకు లయ్యాకాలములందు సంస్కృతభాషకు వ్యాకరణములు వ్రాసి యుండఁగా, వాని యందఱిలోపము లరసియుఁ దమనాఁటికి భాషలోఁ గనవచ్చినమార్పు లవలోకించియు, వానికిఁ దగి నట్లుగాఁ బాణిన్యాచార్యులు మరల వ్యాకరణము రచియించిరి. దాని లోఁ గూడ లోపములను గనిపెట్టి పెక్కువేలశబ్దములకు వారికరూప మునఁ గాత్యాయనుఁడు మరల ననుశాసనము చేసెను. అట్లే ఆంధ్ర శబ్దచింతామణి అథర్వణవ్యాకరణము మొదలుగా రావిపాటి గురు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూర్తిశాస్త్రి తెలుఁగువ్యాకరణమువఱకుఁ గలపూర్వలక్షణములం
భాషలో మాఱినశబ్దజాలమంతకును సమగ్రముగాఁ గాకపోయిన
కొంత కయినను భాషాసంప్రదాయము ననుసరించిన కొన్ని కొన్ని
సూచనలు గానవచ్చును. కాని, తరువాతివాఁ డయిన చిన్నయసూ
తనకుఁ బూర్వులు వ్రాసినయర్వాచీనవ్యాకరణములను తనకుఁ బూ
మహాకవులు ప్రయోగించిన ప్రయోగములను బరిశీలింపకయో పరి
ణింపకయో, ఆంధ్రశబ్దచింతామణిఫక్కినే భాషను మిక్కిలి నిర్బ
ధించునట్టి బాలవ్యాకరణము రచియించెను. అదియు దానిపుత్రిక
నిపుడు ప్రచారములో నుండుటచేతను, దానినిబట్టి పూర్వకవులు
యోగించిన బహుశబ్దము లపశబ్దము లనెడిభ్రాంతి యిప్పటివారి
గలుగుటచేతను, దానిని వారించుటకును, పూర్వకవిసమ్మతములు తత్
ల్యములు నయినశిష్టవ్యావహారికములు సాధువు లని తెలుపుటకును, -
యనుశాసన మావశ్యక మగుచున్నది.

సూ:—ప్రయోగశరణము వ్యాకరణము.

ఏభాషయొక్క యనుశాసన మైనను, ఆభాషలోని శిష్టప్రయో
గములును సుకవిప్రయోగములును దిక్కు గలది యగు నని పూర్వా
చార్యులవచనము. ఈయార్యోక్తి ననుసరించి యర్వాచీనకవులు తమ
గ్రంథములందు వాడిన పెక్కుశబ్దములకును గ్రంథస్థములు గాకున్న
బూర్వకవిప్రయుక్తములను బోలిన మఱికొన్ని సుశబ్దములకును సాధు
త్వము నిర్ణయించుచు నీయనుశాసనము చేయుచున్నాను. అందుచే
గ్రంథస్థమును తత్తుల్యము నయినభాష కనుశాసన మగుచున్న యి
గ్రాంథికాంధ్రభాషానుశాసన మని తెలియునది. కవులు ప్రయోగించి
శబ్దము లిం దుదాహరించునపుడు ప్రయోగములు గూడఁ దఱుచు
గాఁ జూపఁబడును. గ్రంథవిస్తరభీతిచేఁ గొన్నిటికిఁ జూపకపోయినను
అవి గ్రంథస్థము లనియే భావించునది. గ్రంథస్థములు గాని శబ్దము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లుచ్చారించునపుడు ఇవి శిష్టులవాడుకలోని వని తెలుపఁబడును. భాషాసంప్రదాయమునుబట్టి యట్టివాని యౌచిత్యమును విద్వల్లోక మెఱుంగును గాక.

సూ:—ఆంధ్రమే త్రిలింగము. ౧

ఆంధ్రభాషయే త్రిలింగ మనుపేరఁ బరగుచున్నది. శ్రీశైలము దాక్షారామము కాళేశ్వరము ననెడి పుణ్యక్షేత్రములకును మహేంద్రగిరికిని నడుమను ప్రాంతములందు నున్న మనదేశము నకుఁ బైక్షేత్రములలోని మూఁడు శివలింగములనుబట్టి త్రిలింగ మనెడిపేరు గలిగిన దని పూర్వులు వ్రాసిరి. ఇదియే దేశమునుబట్టి భాషకును సంజ్ఞయైనది.

1 ఈత్రిలింగపదమునుండి తెలుఁగు పదము పుట్టినది. ఇది క్రమముగా వాడుకలో తెనుఁగయినది. ఇవి రెండును గూడ భాషకు సంజ్ఞ లయినవి. మఱియు సంస్కృతపదములు ప్రాకృతపదములు మార్పు చెంది యీభాషలోఁ గలియుటచే దీనికి మనపూర్వులు వికృతి యనెడియింకొకపేరు కల్పించిరి గాని యాపేరంత యుచితము గా లేదు.

వర్ణసమామ్నాయము

సూ:—2 సంస్కృతభాషకు వర్ణము లేఁబది. ౨

సూ:—అం దచ్చులు పదునాఱు, హల్లులు ముప్పదినాలుగు. ౩

1 త్రిలింగపదముకంటె తెలుఁగనెడిపదమే ప్రాచీన మైనదనియు తెలుఁగుపదమును సంస్కృతముగా మార్చుటచేతనే త్రిలింగపదము కలిగిన దనియుఁ గొందఱనుచున్నారు.

2 పాణిన్యాచార్యుల మతమునందు, ఌ-వర్ణమునకు దీర్ఘము లేదు. ళకారము లేదు. అందుచే ౡకారమునకు ళకారమునకు బదులుగా జిహ్వామూలీయము ఉప

అచ్చులు:—అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ-ఌ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ-ం-ః

హల్లులు:—క-ఖ-గ-ఘ-ఙ-చ-ఛ-జ-ఝ-ఞ-ట-ఠ-డ-ఢ-ణ-త-థ-ద-

న-ప-ఫ-బ-భ-మ-య-ర-ల-వ-శ-ష-స-హ-ళ

సూ:—ం-ః-ఇవి ఉభయాక్షరము లనఁబడును.

అనుస్వారము, ం-విసర్గము,ః ఇవిరెండును అచ్చులు హల్లు కూడ నగు నని పూర్వులు నిర్ణయించిరి-అందుచే వీని కు యాక్షరము లనుపేరు గలిగినది. ఈరెంటికిని, అచ్చులకువ ప్రత్యేకము పలుకుబడి లేదు. కాని, హల్లుమీఁద అచ చేరుసట్లుగా (క్+అ=క) వీనిమీఁద అచ్చు చేరదు. అచ మీఁదనే యివి చేరును. (అ+ం=అం-అ+ః=అః) కాఁబ యివి యుభయాక్షరము లైనవి. అయినను, పెద్దలవాడుక బట్టి యివి యచ్చులలోఁ బఠింపఁబడినవి.

సూ:—ప్రాకృతమునకు వర్ణములు నలువదిరెండు.

ప్రాకృతి శౌరసేని మాగధి పైశాచి చూళికాపైశాచి అ ప్రభంశము, అని యాఱువిధము లయినప్రాకృత మని యర్థము.

అచ్చులు:—అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఏ-ఓ-అం

ధ్మాసీయము (ౘక—ౘప)అనెడి అర్ధవిసర్గములవంటి రెండక్షరములు గలిత వర్ణసమా మ్నాయమునఁ జేరినవి. ఆపక్షమందును వర్ణము లేఁబదియే యగును. తరువాతఁ గొందఱు ఌవర్ణము దీర్ఘముగాక పోయినను ప్లుత మగునన్నయుద్దేశముతోను మంత్రశాస్త్రవ నందు ౡకారము కల దనుతలఁపుతోను, ౡవర్ణమును ళకారమును జేర్చి, విసర్గమ యొక్కరూపాంతరము లైనజిహ్వామూలీయోపధ్మానీయములను విడిచిరి. ఆపక్షమం దును ఏఁబదియే. మఱికొందఱు ౡకారమును క్షకారమును జేర్చి, జిహ్వామూలీయో పధ్మానీయములను విడిచిరి, ఆపక్షమందును సంస్కృతవర్ణము లేఁబదియే యగును కానికకారషకారముల సంయోగమువలన నేర్పడినక్షకారము ప్రత్యేకవర్ణము కాఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హల్లులు:— క-ఖ-గ-ఘ-ఙ-చ-ఛ-జ-ఝ-ఞ-ట-ఠ-డ-ఢ-ణ-త-థ-ద-ధ-న-ప-ఫ-బ-భ-మ-య-ర-ల-వ-శ-స-హ-ళ

ఈప్రాకృతభాషావర్ణములనుగూర్చి మతభేదము లనేకములు కలవు. 1

సూ:—అచ్చతెలుఁగునకు వర్ణములు ముప్పదియేఁడు, అం దచ్చులు పదునాలుగు, హల్లు లిరువదిమూఁడు. ౧౦

అచ్చులు:—అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఎ-ఏ-ఐ-ఒ-ఓ-ఔ-ఁ-ం

హల్లులు:— క-గ-చ-ౘ-జ-ౙ-ట-డ-ణ-త-ద-న-ప-బ-మ-య-ర-ల-వ-స-హ-ళ-ఱ

ఁ-ం-అరసున్న నిండుసున్న లుభయాక్షరము లనఁబడును. పూర్వులయాచారమునుబట్టి వీని నచ్చులలోఁ జేర్చితిని. ఱకారమును

1 ఆంధ్రశబ్దచింతామణిలో ప్రాకృతమునకు వర్ణములు నలువది యని యున్నది, ఈమతమునే యాంధ్రవ్యాకరణకర్తలు పెక్కం్రడు గ్రహించిరి. కొందఱిమతమున, ఎ-ఒ-లును, మఱికొందఱిమతమున, ఐ-ఔ-లును గల వని చిన్నయసూరి వ్రాసెను గాని, ఐ-ఔ- లేప్రాకృతమందును గనఁబడలేదు. ఏ-ఓ-లు ప్రాకృతములో దీర్ఘములు గానే కాక హ్రస్వములుగాఁగూడఁ బలుకఁబడు నేమో తెలియరాదు.

శ-ష-న-యు-ఇవి ప్రాకృతమున లే వని వ్యాకరణకర్త యగు హృషీకేశశాస్త్రి వ్రాసెను గాని ఇందు షకారము తప్పఁ దక్కినమూఁడును మాగధి మొదలగు వానిలోఁ గనఁబడుచున్నవి. దంత్యము లయిన, ౘ-ౙ-లు ప్రాకృతమునఁ గలవని అథోక్షజఫక్కిలో నున్నట్లుగా అహోబలపండితుఁడు వ్రాసెను గాని యది నిరాధారము. విసర్గ మున్న దని కొంద ఱందురు గాని యది గ్రంథములందు గనఁబడదు, కొందఱు దీనిని వర్ణసమామ్నాయమునఁ జేర్చిరి. ఙ-ఞ-ఈరెండును లేవని కొంద ఱూహించిరి గాని, తమతమవర్గ లలోని వర్ణములతో సంయుక్తములై యుండు నని కొంద ఱనిరి. కొందఱు వర్ణసమామ్నాయమందే చేర్చిరి. ఇట్లే మతభేదము లింకను గలవు. ఆయావ్యాకరణములను కవిప్రయోగములను పాళీభాషావ్యాకరణమును జూచి పైవిధముగా వర్ణనిర్ణయ మొనరించితిని.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పూర్వులు వర్ణ సమామ్నాయమునఁ జేర్చలేదు కాని యిది వర్ణాం
తర మని యందఱును సమ్మతించినట్లు కనఁబడుచున్నది. మఱియు
బూర్వశాసనములలో 'ఱ' అనువర్ణ మొకటి గనవచ్చును ఇది శకా
రమువలె మూర్ధన్యము అంతస్థము నగును. కాని యీవర్ణ ముచ్చ
రించునపుడు నాలుక మిక్కిలి మడఁగును. ఇది తరువాతఁ గొన్నిప
ములలో శకారముగాను మఱికొన్నిటిలో డకారముగాను మాఱినది
ఉదా—చోళుఁడు-క్రోడి-

సూ:—సంస్కృతమునుండి తెలుఁగునకు వచ్చినవర్ణములు పదు
నెనిమిది. ౧౯

1 ఋ-ౠ-ఌ-ః-ఖ-ఘ-జ-ఛ-ఝ-ఞ-ఠ-ఢ-థ-ధ-ఫ-భ-శ-ష
ఇవి యన్నియు తత్సమపదములఁ గూడియు ఇందు కొన్ని
యన్యదేశ్యములను గూడియు, తెలుఁగునఁ జేరుచున్నవి.

ఉదా—ఋతువు-వృద్ధి-పితౄణము-క్లృప్తము-దుఃఖము-సుఖము-ఘ
ము-పఙ్కజము-ఛత్రము-ఝురము-ప్రజ్ఞ-కంఠము-గూఢము-రథ
ము-ధాత్రి-ఫలము-భీతి-శత్రువు-షష్ఠి-ఇట్టివి తత్సమములు.

ఠవర-ఠావు-ఠింగణా-ఢాక-మజ్ఝా-భళీ-ఇత్యాదు లన్యదేశ్య
ములు. మజ్జా-బళీ-యనురూపములు దేశ్యము లని నిఘంటువులందు
గొందఱు నిరూపించిరి. కాని యవి మజ్ఝా-భళీ-యనువానిరూపాంత
రములు. ఇట్లు, ఒత్తక్షరములతోఁ గూడినయన్యదేశ్యములు కొలఁది
మాత్రమే తెలుఁగునఁ గలవు.

సూ:—సంస్కృతమున లేక తెలుఁగున మాత్రమున్నవర్ణము లాఱు.
ఎ-ఒ-ఁ-చ-జ-ఱ-అనునవి. ౨౦

---

1 ఌకారము ప్లుతముగా సంస్కృతమున గ్రహింపబడినను సంస్కృతసమ
ములం దెందును గాని యుపయోగపడుట లేదు గాన విడిచితిని.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ఆంధ్రభాషకు వర్ణము లేఁబదిమైదు. 13

తత్సమతద్భవదేశ్యాత్మక మైనయాంధ్రమునకుఁ బైని జూపిన సంస్కృతవర్ణములు కలియుటచే మొత్త మేఁబదిమైదువర్ణము లయినవి.

అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ-ఌ-ఎ-ఏ-ఐ-ఒ-ఓ-ఔ-ఁ-ం-ః
క-ఖ-గ-ఘ-ఙ-చ-ౘ-ఛ-జ-ౙ-ఝ-ఞ-ట-ఠ-డ-ఢ-ణ-త-థ-ద-ధ-న-ప-ఫ-బ-భ-మ-య-ర-ల-వ-శ-ష-స-హ-ళ-ఱ

సూ:—ఆ-ఢ-ఈ రెం డక్షరములు తెలుఁగున నధికముగాఁ జేరినవి. ౧౪

ఇందు మొదటిది అచ్చు- ఇది హల్లులతోఁ గలిసి పలుకఁబడును. ఏ-ఆ-స్థానములకు మధ్యస్థానమునఁ బలుకఁబడును. ఇది కంఠతాలవ్యము. అనఁగా కంఠమునుండి దవుడలనుండి పుట్టిన దనుట.

ఉదా—తాటి+ఆకు = తాటాకు; మఱ్ఱి+ఆకు=మఱ్ఱాకు - మొద॥

ఇ-ఈ-లు, రెండునుగలిసినపుడు పైనిజెప్పిన పలుకుబడికొన్నిశబ్దములందు మాత్రమే వినవచ్చును. మామిడాకు-కొబ్బరాకు-ఇత్యాదులం దీపలుకుబడి వినఁబడదు.

కొట్టాఁడు-వెళ్లావు-ఇచ్చాను - మొదలయినవి వాడుకలోనివి.

కొట్టినాఁడులోని నకారము లోపింపఁగా, కొట్టి+ఆఁడు=కొట్టాఁడు అని, ఇకారము ఆకారము కలియుటచేఁ బైపలుకుబడి వచ్చినది. ఈ యక్షరముతోఁ గూడినప్రక్రియలు గ్రామ్యములుగా గణింపఁబడుచున్నవి. మఱియు (చలిది-చల్ది - చద్ది) చద్ది+అన్నము=చద్దన్నము అందుగూడ ఇకారము అకారము కలిసినపుడు తాటాకులోని పలుకుబడియే వినవచ్చునుగాని యిట్టివి కొలఁదిగానున్నవి. "మేలుకాంచి చద్దన్నము మెక్కి" సూనం—రెండవవర్ణము హల్లు. ఇది యన్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేశ్యములతోఁ గలిసి యీయాంధ్రదేశమునఁ బ్రవేశించినది. ఇది ఫ
రముపలె ఓష్ఠ్యము గాక పైపండ్లను క్రిందిపెదవియుఁ గలిపి ఉ
పలుకఁబడునట్టి అంతస్థము. కావున నిది వకారమువలె దంతోష్ఠ్య
మగును. కాని పరుషోచ్చారణము గలది.

ఉదా:—కాఫీ-ఫర్లాంగు-ఫైరించి-సఫేదు-మొద—

*అధికముగాఁ జేరినయీ రెండు వర్ణములతోఁ గలిసి ఆంధ్రా
రము లేఁబదియే డగుచున్నవి.

సూ:—అ-ఇ-ఉ-ఋ-ఌ-ఎ-ఒ-ఇవి యేడును హ్రస్వములు.

హ్రస్వములనఁగా, పొట్టియచ్చులు, కుఱుచలు.

సూ:—ఆ-ఈ-ఊ-ౠ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ-ఇవి తొమ్మిది దీర్ఘములు.

దీర్ఘములనఁగా, పొడుగచ్చులు, నిడుదలు.

మాత్ర యనఁగా అక్షరావయవము. క్-చ్-మొదలయి
మాత్ర లనఁబడును. ఒకమాత్ర పలుకుటకుఁ బట్టునంతటికాల
పట్టునట్టిఅచ్చు హ్రస్వము. రెండుమాత్రలు పలుకఁ దగినంతకాల

---

* సంస్కృతవ్యాకరణకర్తలు, కకారషకారముల కూడికయే క్షకార
చెప్పిరి కాని పలుకుబడిలో క-ష-వర్ణములు వేఱువేఱుగా వినఁబడక పోవుట
కొందఱు క్షకారమును వేఱువర్ణముగా గణించిరి. వృక్ష మని పలుకునపు
క-ష-లు వేర్వేఱుగా వినరానిమాట నిజము. అందుచే 'రిక్షా' మొదలగు న
దేశ్యపదములను వ్రాయవలసివచ్చినయెడల 'క్షా' యని వ్రాయవలెను. క్షా య
వ్రాసినయెడల పలుకుబడి భేదించును.

క్షకారమునకు పలుకుబడి మాఱినట్లే మఱికొన్ని సంయుక్తవర్ణముల పలుకు
యుమాఱిపోయినది.

సంజ్ఞ-సాంజ్ఞ-సౌజ్ఞ-సాంగ్న అనురీతిని మాఱినది. "హ్న హ్ల హ్మ
నలమనాం స్థితి రూర్ధ్వం" అను ప్రాకృతమంజరిలోని సూత్రమున కనుగుణము
దెలుఁగునందును మధ్యాహ్నము-వహ్ని-బ్రహ్మ-అనెడి పలుకుబడి వచ్చినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పట్టునట్టిఅచ్చు దీర్ఘము. మూఁడుమాత్రలు పలుకుటకుఁ బట్టునంత కాలము పట్టునది ప్లుతము. అనఁగా దీర్ఘమును గొంచెము పొడుగు చేసి పలికినయెడల అదియే ప్లుత మగును. ప్లుతముప్రక్క 3 అంకె గు ర్తుండును. ఓగురూ 3. ఇందలి ఊకారము ప్లుతము. దూరము నం దున్న వారిని పిలుచునపుడు ప్లుతస్వరము వచ్చును.

సూ:—ఁ-ం-ః-ఇవి క్రమముగా, అరసున్న-నిండుసున్న-విసర్గము అనఁ బడును. * ౧౭

ఇందు మొదటిదానికి అర్ధానుస్వారము అర్ధబిందువు ఖండబిం దువు ననియు, రెండవదానికి పూర్ణానుస్వారము పూర్ణబిందువు నిండు సున్న యనియు పేళ్లు గలవు.

సూ:—అచ్చులు ప్రాణములు స్వరములు ననఁబడును. ౧౮

హల్లులపలుకుబడికిఁ బ్రాణతుల్యములు గావున ప్రాణము లనియు, తమంతటఁ దామే ప్రకాశించునవి కావున స్వరము లనియు

" ఇహ్నా ర్వహ్నీ లి కహ్లారం కల్హార మభిధీయతే ।
బ్రహ్మ బమ్హా పత స్తేషాం స్థితి రూర్ధ్వ మితీదృశీ "
ఇందు కల్హారము తత్సమము గానే తెలుఁగునఁ బ్రవేశించినది.

ప్రాకృతములందును పాలీభాషలోను గూడ వహ్నా-కల్హారము-బమ్హా యను వర్ణక్రమమే పలుకుబడిలోనున్నది. దీనినిబట్టి చూడఁగా గీతలమీఁదివర్ణములపలుకు బడి మనభాషలోనికిఁ బ్రాకృతసంపర్కమున వచ్చిన దని తెలియనయ్యెడి. ఇం దుకు బ్రహ్మశబ్దము బమ్హా-బొమ్మ యగుటయే నిదర్శనము. అయినను సంస్కృ తసమము లనెడిబుద్ధితో గీఁతలమీఁద నున్నట్లు పలుకుట తగదు. జ్ఞ-హ్న-హ్మ- మను వర్ణక్రమముననే పలుకవలెను.

* ఇందులోఁ జూపినవిసర్గమే యశఃకాంక్షి-పయఃపానము మొదలగు చోట్ల కకారమునకుఁ బూర్వమందు జిహ్వామూలీయ మనుపేరను పకారమునకుఁ బూర్వమందు ఉపధ్మానీయ మనుపేరను అర్ధవిసర్గవలె నుచ్చారింపఁ దగి యున్నది. కాని యిట్టియాచార మిపుడు పోయినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అచ్చులు చెప్పఁబడుచున్నవి. తేలికగాఁ బలుకుటకై వర్ణసమామ్నా
యమునందు క-చ-త-అనునట్లుగా హల్లులకుఁ దలకట్లు చేర్చి వ్రా
బడెను గాని, వీని నిజరూపములు-క్-చ్-త్-అనునట్లుగా నుండు
కావుననే వీనికి పొల్లు లను పేరు గలిగినది. వీనిపై నచ్చులుచేర
కి-చే-తో-అనువిధముగాఁ బలుకఁబడును. కావుననే యీపొల్లు
బడు హల్లుల పలుకుబడి కాధారము లైనయచ్చులు ప్రాణము
బడినవి.

సూ:—కకారము మొదలుగా మకారముదాఁక నుండువర్ణము
స్పర్శము లనఁబడును.

ఇవి యిరువదియైదు. వర్గమున కైదుచొప్పున కవర్గము-చవర్గ
టవర్గము-తవర్గము-పవర్గముఅని యైదువర్గము లగును. చే-జే-ఈరెం
చవర్గములోఁ జేరును. కావునఁ దెలుఁగులో స్పర్శము లిరువది
డగుచున్నవి.

సూ:—య-ర-ల-ళ-వ-ఌ-ఇవి అంతస్థము లనఁబడును.

సూ:—శ-ష-స-హ-ఇవి ఊష్మము లనఁబడును.

సూ:—క-చ-చే-ట-త-ప-ఇవి పరుషము లనఁబడును.

సూ:—గ-జ-జే-డ-ద-బ-ఇవి సరళము లనఁబడును.

సూ:—తక్కినవి స్థిరము లనఁబడును.

పరుషసరళములు గాక తక్కినయిరువదియాఱు హల్లు
స్థిరము లని పేరు.

సూ:—ఖ-ఘ-ఛ-ఝ-ఠ-ఢ-థ-ధ-ఫ-భ- ఈపదియును ఒత్తక్షర
లనఁబడును.

గట్టిగా నూఁది పలుకఁబడునవి గావున వీని కీపేరు వచ్చి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—కకారమునకు వెనుక అర్ధవిసర్గమువలె నుండువర్ణము జిహ్వామూలీయ మనఁబడును. ౨౬

ఉదా:—యశఃకాయము.

సూ:—పకారమునకు వెనుక అర్ధవిసర్గమువలె నుండువర్ణము ఉపధ్మానీయ మనఁబడును. ౨౭

ఉదా:—పయఃపానము.

ఇవి రెండును విసర్గముయొక్క రూపాంతరములే కావున వీనిని వర్ణసమామ్నాయములోఁ బ్రత్యేకముగా లెక్కపెట్టలేదు. కాని వీని స్వరూపమును పేళ్ళను మాత్ర మిందు చూపఁబడినవి. కకారపకారములకుఁ బూర్వము విసర్గముండెనేని పైవిధముగా వ్రాయఁదగును గాని యీయలవాటిపుడు పోయినది.

సూ:—హల్లులు ప్రాణులు వ్యంజనములు లనఁబడును. ౨౮

ప్రాణము లయినయచ్చులతోఁ గూడి పలుకఁబడునవి కావున ప్రాణులనియు వానితోఁ గూడని యపుడు పొల్లులుగా నుండునవి కావున వ్యంజనము లనియు హల్లులకుఁ బేళ్ళు వచ్చినవి.

సూ:—వ్రాయి కుఱుచ మొదలైనవి దేశ్యసంజ్ఞలు. ౨౯

వర్ణమునకు వ్రాయి, వర్ణములకు వ్రాలు, పొట్టి యచ్చులకు కుఱుచలు, పొడుగచ్చులకు నిడుపలు, సున్నకు బొట్టు, అరసున్నకు కుఱుచబొట్టు, నిండుసున్నకు నిడుపబొట్టు, హల్లులకు పొల్లులు, ద్విత్వమునకు జడ్డ, మొదలుగా దేశ్యసంజ్ఞలు గలవు. ఇట్టిపేళ్ళు క్రమముగా వాడుకలో నణఁగిపోయినవి. వీని స్థానములఁ దత్సమసంజ్ఞలు చేరినవి.

సూ:—కంఠాదిస్థానములఁ బుట్టినవర్ణములు కంఠ్యాది సంజ్ఞలొందును.

ఈక్రిందఁ జూపినయాయా వర్ణముల వరుస దాని కెదురుగా నున్నసంజ్ఞను జెందును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అ-ఆ-క-ఖ-గ-ఘ-ఙ-హ-ః—కంఠమందు పుట్టినవి—కంఠ్యములు

ఇ-ఈ-చ-ఛ-జ-ఝ-ఞ-య-శ—దౌడలనుండి పుట్టినవి— తా

వ్యములు.

ఋ-ౠ-ట-ఠ-డ-ఢ-ణ-ర-ఱ-ష-ళ—మూర్థమందు పుట్టినవి—

మూర్ధన్యములు.

ౘ-త-థ-ద-ధ-న-ల-స-చే-జే—దంతములనుండి పుట్టినవి— ద

త్యములు.

ఉ-ఊ-ప-ఫ-బ-భ-మ—పెదవులనుండి పుట్టినవి—ఓష్ఠ్యములు

ఞ-మ-ఙ-ణ-న-ఁ-ం—ముక్కునుండి పుట్టినవి—నాసిక్యములు

ఎ-ఏ-ఐ-ఆ—కంఠమునుండి దౌడలనుండి పుట్టినవి— కంఠతా

వ్యములు.

ఒ-ఓ-ఔ—కంఠమునుండి పెదవులనుండి పుట్టినవి—కంఠోష్ఠ

ములు.

వ-ఫ—దంతములనుండి పెదవులనుండి పుట్టినవి-దంతోష్ఠ్యములు

ꣳక—నాలుక మొదటినుండి పుట్టినది—జిహ్వామూలీయము.

ꣳప—దీని కుత్పత్తిస్థానము పెదవులు—ఓష్ఠ్యము.

సూ:—ప్రతివర్ణముకంటెను, కారప్రత్యయము వచ్చును. 3

ఉదా:—అకారము-ఆకారము-ఇకారము-ఈకారము; కకారము-తకా

రము-మకారము-సకారము- మొద—

సూ:—రవర్ణముకంటె, ఇఫప్రత్యయము వచ్చును. 3

ఉదా— రేఫము. రకార మనియు ప్రయోగములు కలవు. 'రకా

దీనినామాని' యని వాల్మీకిమహర్షి ప్రయోగించెను. కొందఱ

వాఙుకలో రకార మనుటయు గలదు. అయినను రేఫ మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టయే యుచితము-ఇది లఘురేఫ మనఁబడును. అవర్ణమునకు బండీఱా యనిపేరు. ఇది అకార మనియే యప్పకవి చెప్పెను, బండీఱా యనుటకు సంస్కృతపదము కల్పించి శకటరేఫ మని కొందఱ అనుచున్నారు. కాని దీనిని అకార మనవచ్చును. ఇది యే గురురేఫము.

ఈగ్రంథమునందు సూత్రములలో విధింపఁబడెడి యచ్చులకును హల్లులకును ఈక్రింది సంకేతములు చెల్లు నని గ్రహించునది.

సూ:—అకారము-ఇది హ్రస్వమునకే చెల్లును. 33

సూ:—అవర్ణము-ఇది హ్రస్వమునకు దీర్ఘమునకుఁ గూడఁ జెల్లును. ఇట్లే యన్నియచ్చులకును గ్రహించునది.

సూ:—కారప్రత్యయము చేర్చినహల్లు పొల్లుమాత్రమే యగును. 34

అనఁగా, ఈశాస్త్రమందు, నకారమువచ్చునని చెప్పినచోఁ 'న్' అను పొల్లుమాత్రమే వచ్చునని గ్రహించునది. ఇట్లే, కకారము-యకారము-టకారము-మొద—

సూ:—వర్ణపదము చేర్చినహల్లు అచ్చుతోఁ గూడినదానికిఁ జెల్లును. అనఁగా, నువర్ణము అని చెప్పినచో ఉకారముతోఁ గూడిన నకారము గ్రాహ్యము-టువర్ణము వచ్చు నన్నయెడల ఉకారముతోఁ గూడిన టకార మని యర్థము. ఇట్లే, కవర్ణము గవర్ణము-మొద—

సూ:—అచ్చతెలుఁగు పదములలో, ఇ-ఈ-ఎ-ఏ-లతోఁగూడిన 'చ-జ' లు తాలవ్యము లగును. 38

ఉదా—చిన్న-చీమ-చెట్టు-చేను; జిగురు-జీడి-జెట్టి-జేన. అ-ఆ-లతోఁ గూడిన దేశ్యతాలవ్యములు కొన్ని కలవని ముందు తెలియఁగలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—అ-ఆ-ఉ-ఊ-ఒ-ఓ-ఔ-లతోఁ గూడిన, చజ-లు దంత్యము లగును. ౩౮

ఉదా:—చదర-చాప-చుట్టము-చూపు-చొప్పు-చోటు-చౌక-జంబము-జామి-జున్ను-జూదము-జొన్న-జోగి-జౌకు.

ప్రాచీనులు దంత్య చజలపై రెండంకె ౨ వంటి గుర్తు నిలుపుచుండెడివారు. ఇపుడు వ్రాఁతలోను అచ్చులోను గూడ దానిని కొందఱు విడుచుచున్నారు. దంత్యతాలవ్యభేద మెఱుఁగఁ జాలనిబాలురాగుర్తునుబట్టి దంత్యచజల నెఱిఁగి యుచ్చరింతురు గావునఁ బైగుర్తు దంత్యచజలపై నిలుపుట యుచిత మగును.

సూ:—ఐకారముతోఁ గూడిన 'చజ' లచ్చ తెలుఁగున లేవు. ౩౯

చైత్రము- జైత్రయాత్ర- మొదలగునవి తత్సమములు కాని యాచ్ఛికములు గావు.

సూ—తుదివర్ణమునకు వెనుక నుండువర్ణము ఉపధ యనఁబడును.

వీచి-సంచి-వీనిలోని తుదివర్ణము ఇకారము. దానివెనుక నున్నది, చకారము. అది ఉపధ యనఁబడును.

సూ:—బహువచనప్రత్యయము పర మగునపుడు ఇకారాంతశబ్దముల ఉపధాచజలు దంత్యము లగును. ౪౧

ఈ సూత్రము ఆచ్ఛికములకు తత్సమములకుఁ గూడఁ జెల్లును.

ఉదా—సంచి+లు=సంచులు-ఇకారము ఉకారమైనది, చకారము చకారమైనది. ఇట్లే-జాజి+లు=జాజులు, ఇట్టి వాచ్ఛికములు.

వీచి + లు=వీచులు—రాజి + లు=రాజులు—ఇట్టివి తత్సమములు.

సూ:—మఱికొన్ని తత్సమశబ్దములతుద నుండు చకారజకారములు, ఉకారముతోఁ గూడి దంత్యము లగును. ౪౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—అచ్-అచ్చే-అచ్చేలు. రాజన్-రాజే-రాజేలు-మొదల—

రాజుశబ్ద మొక్కటే దంత్యయుక్త మని కొందఱు వ్రాసిరి కాని యది సరి కాదు. పండితు లందఱు గూడ అచ్చే-అచ్చేలు-అని దంత్యయుక్తములు గానే పలుకుదురు. కాని, మహాభుజుఁడు వణిజుఁడు మొదలగువాని జకారము తాలవ్యముగానే పలుకఁ బడుచున్నది. అట్టి చకార జకారములు ఉకారముతోఁ గూడినను తాలవ్యములే. ఈపై రెండు సూత్రములక్రింద నుదాహరించినవియు, అట్టివియుఁ దక్కఁ దక్కిన తత్సమశబ్దములలోని చ-జ-లు, ఏయచ్చుతోఁ గూడినను తాలవ్యములే యగు నని తెలియునది.

ఉదా:—చంద్రుఁడు- చామరము-చూర్ణము—చోరుఁడు-జాతి-జుగుప్స జూటము-చౌర్యము-జోధపురము- మొద—

సూ:—బహువచనమునందు రాశిలోనిశవర్ణము సకారమగును. ౪౩

ఉదా:—రాశి-రాసులు.

సూ:—ఙ-ఞ-ణ—ళ-వు—వూ-వొ-వో-ఇవి యాంధ్రపదముల మొదట నుండవు. ౪౪

తత్సమ తద్భవ దేశ్య శబ్దములలో దేనిమొదట నైనను పైని జూపిన యక్షరము లుండవు. వో యనెడి వర్ణముమాత్రము కొన్ని తత్సమపదముల మొదటఁ గానవచ్చును. వోఢ—వోఢవ్యము. వాడుకలో వుత్తరము వూరు-వొకఁడు-వోడ యనునట్లుగా, ఉ ఊ ఒ ఓ లకు వకారము చేర్చినపదములు వినఁబడును గాని, అట్టివానిని కావ్యములఁ బ్రయోగింపరాదు. ఉండ-ఊడ-ఒడలు-ఓపిక—యనునట్లుగా, ఉ-ఊ-ఒ-ఓ-లు మొదలఁ గలపదములను వాడవలెను.

సూ:—అచ్చ తెలుఁగుపదముల మొదల యకారము లేదు. ౪౫

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

* దేశ్యశబ్దముల మొదట యకారము చేర్చి వ్రాయరాదు. యిపుడు-యేమి-యెవఁడు-యెందుకు-మొదలయినవి వాడుకలోఁ గలవు కాని వానిని వ్రాయునప్పుడు ఇపుడు-ఏమి-ఎవఁడు-అను రీతినే వ్రాయఁదగును. ఇట్లే కావ్యములఁ బ్రయోగింప నగును. వెలయెంత—నిద్రవోయె-మొదలగుచోట్ల నుండుయకారవకారములు సంధివలన వచ్చిన ఆగమవర్ణములుగాని శబ్దములతోఁబుట్టినవి కావు.

మఱి కొన్ని ముఖ్యసంజ్ఞలు

సూ:—ప్రాతిపదికము నామ మనఁబడును. ౪౬

ఏప్రత్యయమును చేరనట్టి అర్థము గలశబ్దస్వరూపము ప్రాతిపదిక మనఁబడును. దీని కీభాషలో నామ మనిపేరు.

ఉదా:—రామ-గురు-వన; మగ-చందురు-సుందర-రాజపురుష-మొ.

పై వానిమీదఁ నేప్రత్యయమును చేరలేదు. వానికి అర్థమును గలదు. కావున నవి ప్రాతిపదికము లైనవి. ఈ పేరు ధాతువునకు మాత్రము కలుగదు.

సూ:—ధాతువు. ౪౭

ఏప్రత్యయమును చేరని వచ్చు-పోవు-ఉండు-పోషించు-మొదలయినవి ధాతువులు. వీనినుండి పుట్టిన-వచ్చెను-ఉండును-పోషించుచున్నాఁడు మొదలయినవి క్రియ లని చెప్పఁబడుచున్నవి కావున ధాతువులకుఁ గూడ క్రియ లని పేరు పెట్టుట యుచితము గాదు.

సూ:—ప్రాతిపదికముయొక్క ధర్మములను ధాతువుయొక్క ధర్మములను విస్పష్టము చేయునది విభక్తి యనఁబడును. ౪౮

---

* తద్భవభాషలోఁ గొన్ని యకారము మొదటఁ గలపదములు గల వని కొందఱందురు. అందుకు జీవ్వనముయొక్క మొదటిరూపము 'యవ్వనము' అనియు, నది తద్భవ మనియు నుదాహరింతురు. ఈ 'యవ్వనము' అనుపదమును మడికిసింగనార్యుఁడు ప్రాసస్థానమునఁ గూర్చియున్నాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రాతిపదికముయొక్క లింగము వచనము మొదలయిన వానిని ధాతువుయొక్క కాలము పురుషము మొదలయినవానిని విశదపఱచునట్టి ప్రత్యయము విభక్తి యని చెప్పఁబడును.

ఉదా:—రాముఁడు. ఇందలి డు ప్రత్యయము, రాముఁ డనెడియొక వ్యక్తిని పుంలింగమును ఏకవచనమును కర్తృత్వమును తెలుపుచున్నది.

వచ్చుచున్నారు. ఇందలి రు ప్రత్యయము, రాకను వర్తమాన కాలమును ప్రథమపురుషమును బహువచనమును క్రియాత్వమును దెలుపుచున్నది. ఇట్లే తక్కినవియుఁ జెప్పఁగలవు.

సూ:—డు-ము-వు-లు-మొదలయినవి నామవిభక్తులు. ౪౯

ప్రాతిపదికములకంటె వచ్చునట్టి, డు-ము-వు-లు; ని-ను-మొదలయిన యేడువిధము లైన విభక్తిప్రత్యయములు నామ విభక్తులనఁబడును.

సూ:—ఎను-రి-మొదలయినవి క్రియావిభక్తులు. ౫౦

ధాతువులకంటె వచ్చు, ఎను-రి-తివి-తిరి-మొదలయిన భూత వర్తమానాద్యర్థకము లయినప్రత్యయములు క్రియావిభక్తు లని చెప్పఁబడును.

సూ:—విభక్త్యంతము పదము. ౫౧

పైని జెప్పిన రెండువిధము లయినవిభక్తులు తుదఁగలవి పదములని చెప్పఁబడును.

ఉదా:—రాముఁడు-సీతను-వనమునకున్; పంపెను-వచ్చుచున్నారు-చేయుదును-మొద—

సూ:—ప్రత్యయము వర్ణక మనఁబడును. ౫౨

వ్యాకరణసూత్రములచే విధింపఁబడునట్టి వర్ణము గాని, వర్ణసముదాయముగాని ప్రత్యయ మనఁబడును. దాని కింద వర్ణక మని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పేరు. ఈప్రత్యయసంజ్ఞ యింతకు మున్ను చెప్పినవిభక్తులకును జెల్లుచున్నది. తక్కినవానికిఁ గొన్ని యుదాహరణములు.

ఉదా:—మేలిమి-నల్లన-జూదరి-కోయుట-వచ్చి-చేయక-ఇచ్చిన-ఉండెడు-ఇత్యాదులు—

పై పదములచివరఁ గనవచ్చునట్టి, ఇమి-న-అరి-ట-ఇ-అక-ఇన-ఎడు-అనునవి ప్రత్యయములు.

సూ:—వ్యాకరణకార్యములు నిత్య - వైకల్పిక - బహుళ భేదమున మూఁడువిధములుగ నుండును. ౫౩

ఈశాస్త్రమున విధింపఁబోవుకార్యములు నిత్యాదిభేదమున మూఁడుతెఱఁగుల నుండును. వానివివర మిట్లెఱుఁగునది. నిత్య మనఁగా, సూత్రములచే విధింపఁబడిన సంధులు సమాసములు ఆగమములు ఆదేశములు మొదలయినకార్యములు తప్పక వచ్చుట యని యర్థము.

వైకల్పిక మనఁగా విధింపఁబడినకార్యము వచ్చుట రాకపోవుట. దీనికి విభాష యనియు వాడుక గలదు.

బహుళ మనఁగా విధింపఁబడినకార్యములు ప్రయోగానుగుణముగా కొన్నిచోట్ల వచ్చుట, కొన్నిచోట్ల రాకపోవుట, కొన్నిచోట్ల వైకల్పికముగా వచ్చుట, కొన్నిచోట్ల విధింపఁబడిన కార్యముకంటె వేఱొకకార్యము వచ్చుట, మొదలగు నర్థములు కలవు.

సూ:—ఆగమ మనఁగా నొకవర్ణమునకు మఱియొకవర్ణ మెక్కువగాఁ జేరుట. ౫౪

ఉదా:—హరి+అతఁడు, హరి+య్+అతఁడు=హరియతఁడు. ఇందు యకార మధికముగాఁ జేరినది, కోయుట. ఇందు కోయుధాతువునకు టవర్ణక మధికముగాఁ జేరినది. ఇట్లే యూహించునది.

సూ:—ఆదేశ మనఁగా నొకవర్ణమును గొట్టివేసి మఱియొకవర్ణము చేరుట. ౫౫

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—నిద్ర+పోయె=నిద్రవోయె. ఇందు, పకారమును గొట్టివేసి వకారము వచ్చినది. పాట-పాడు ధాతువులోని డువర్ణమును గొట్టివేసి టవర్ణకము వచ్చినది. ఇట్లే యూహించునది.

సూ:—ఇకార ఉకారములతోఁ గూడినదియు, పొల్లుగా నుండునదియు నయిన నకారము ద్రుత మనఁబడును. ౧౬

అనఁగా, ని-ను-అనువానికి ద్రుత మని పేరు. ఈయచ్చులు రెండును పోయినను తక్కిన-న్-అనుపొల్లునకును, ద్రుతమనియే పేరు. పదము మొదటఁ గాని నడుమఁ గాని యుండెడి నకారము ద్రుతముకాదు. అన్ని పదములతుదను గనఁబడు-ని-ను-న్- అను వానికి ద్రుత మను పేరు గలుగదు. ఈవిషయము ముందు తెలియఁగలదు. ద్రుత మనఁగా జాఱిపోవునది, లేక కరఁగిపోవునది యని యర్థము. అనఁగా, ఒకప్పుడు లోపించిపోవును. మఱియొకప్పుడు అరసున్నగానో నిండుసున్నగానో మాఱి పోవును.

సూ:—ద్రుతము తుదఁ గలశబ్దము ద్రుతప్రకృతికము. ౧౭

ఉదా:—రాముని-సీతను; రామున్-చూచితిన్ మొద—

సూ:—కొన్నియెడల ద్రుతముమీఁద మఱియొక నకారమును జేరును.

ఉదా:—రామునిన్-వానినిన్-సీతనున్-అదియునున్-మొద—

సూ:—ద్రుత మంతమందు లేనిది కళ. ౧౮

ఉదా:—రాముఁడు-సీత-హరి-వనము-గురువు, వచ్చుచున్నాఁడు. ఇచ్చిరి. చేసితివి-మొద—

సూ:—హ్రస్వముమీఁది యరసున్న వైకల్పికముగా నిండుసున్న యగును. ౨౦

ఉదా:—అణఁకువ-అణంకువ,కొలఁది-కొలంది,చెలఁగి-చెలంగి, ఎఱుఁగు-ఎఱుంగు, కలఁడు-కలండు, చేయుఁడు-చేయుండు,మొద—

"హ్రస్వము మీఁది" యనుటచే దీర్ఘముమీఁది నుండు అర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నున్న నిండుసున్న కాదని తెలియునది.

ఉదా:—వేఁడి-వేఁట-కోఁత-వాఁడు-వీఁడు-రాఁడు-లేఁడు-ఉన్నాఁడు-వగలాఁడు-ఇత్యాదులు. వాండు-వీండు-మూాంకుడు-ప్రాంత-మొదలగువానిలోఁ దొలుత నిండుసున్నయే యుండెడిది. అది తరువాత అరసున్న యయినది. అది మరల నిండుసున్న కాదని యర్థము.

కాశ్వేటి నగరప్రాంతమండలి యాంధ్రులు మూాంకుడు-పేండ-కాంచు- అనువిధముగా నిండుసున్నతోనే యుచ్చరింతురు.

సూ:—అచ్చతెలుఁగుశబ్దములయందు బిందు వుండెనేని యది పరుష సరళములకు వెనుకనే యుండును. ఉ

బిందు వనఁగా అరసున్న గాని నిండుసున్న గాని య యర్థము 'ఉండెనేని' యనుటచే అన్నిశబ్దములయందును పరుషసర ములకు వెనుక బిందు వుండదని యెఱుఁగునది.

ఉదా—కలఁక-మంచి-మంచే-కంబె-పడఁతి-తలఁపు-బలఁగము-గం గుంజో-గుండె-వెలఁది-కాఁక-కాంచే (చూచు) కాంచే (కవి కాంబోది (సస్యము) కాఁపురము — వేంద్రము .. ఇత్యాది లూహ్యములు.

సూ:—అఁట-ఇఁక-ఇఁగ-చుఁడు-అఁడుగో-ఇఁడుగో-శబ్దములఁ దప్ప దక్క-నయేశబ్దముయొక్క-మొదటిపొట్టియచ్చుమీఁదను అ సున్న యుండదు. ఉ

ఉదా—అఁట-ఇఁక-చుండు. ఈచుఁడుశబ్దము చూడుఁడు, అనుక్రియ యొక్క రూపాంతరము; దీనియేకవచనము చుము. రూపాం రము, చుమ్మీ. ఉదా. వాఁడునుమీావచ్చెను. నేను వచ్చెద జుమ్మీ. నీవు వచ్చెదవుసుమీ మీరు వచ్చెదరుసుఁడీ. ఇత దులు. వీనిలోమాత్రమే అరసున్న మొదటిహ్రస్వముమీఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుండును. తక్కినశబ్దములలో అరసున్న యుండెనేని, అది రెండవపొట్టి యచ్చుమీఁద నైన నుండును. లేదా, మొదటి దీర్ఘముమీఁదనే యుండిన నుండవచ్చును. ఉదా—నెలఁత-చెలఁగి-అడఁగు; నేఁడు-వాఁడు-ప్రాఁత-వేఁట; ఇత్యాదులు. ఇఁగ-అఁడుగో-ఇఁడుగో-లలోనియరసున్న నిండుసున్న కాదు.

సూ:—శకటరేఫము గలశబ్దములు తఱుచుగా దేశ్యములే యగును. ౬౩

ఉదా:—ఎఱుక-మఱఁది- ఱేఁడు-చెఱువు- కఱవు- తఱుఁగు-చెఱఁగు-నఱుకు-కోఱుకు-ముఱికి-మఱపు- చెఱకు- నూఱు- అఱువది-ఆఱు-ఏఱు- మొద—తఱుచుగా ననుటచే నిట్టివి కొన్ని తద్భవములు గూడఁ గలవని తెలియునది. బాడిఱా తద్భవములలో లే దని చిన్నయసూరి వ్రాసెను. కాని, పెఱ-గోఱపము-మొఱకు-గఱి-మొదలగు కొన్నిశబ్దములు కనఁబడుచున్నవి. శకటరేఫము తత్సమములలో నుండదు. దేశ్యములో ద్విత్వరేఫము లన్నియు శకటరేఫములే.

ఉదా—కఱ్ఱ-మఱ్ఱి-గోఱ్ఱె-నెఱ్ఱి-ఎఱ్ఱ-మిఱ్ఱు-జెఱ్ఱి-మొద—

సూ:—శకటరేఫము మఱియొకహల్లుతోఁ గూడునపుడు లఘురేఫమగును. ౬౪

ఉదా—నూఱు నూర్వురు, ఆఱు అర్గురు, చెఱువు చెర్వు, మొద—

పూర్వశాసనములందును ప్రాచీనతాళపత్రగ్రంథములందును చిన్నయసూరి నీతిచంద్రిక మొదటికూర్పునందును గూడ సంయుక్తమయినపుడు గూడ ఱ్వ-ఱ్గు-అనువిధముగా శకటరేఫమే కనఁబడుచున్నది. క్రమముగాఁ బైపద్ధతి మాఱిపోయినది.

గ్రామముల పేర్లలోను మనుష్యుల పేర్ళలోను ఇంటిపేర్ళలోను ఉన్నశకటరేఫమును లఘురేఫముగా నుచ్చరించినను వ్రాసినను దోషము లేదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా—తీపట్లు తీపఱ్ఱు. ఎఱ్ఱయ్య ఎఱ్ఱయ్య. కఱ్ఱావారు-కఱ్ఱావారు.

ద్రుతప్రకృతికములు—కళలు

సూ:—ఆంధ్రశబ్దములు ద్రుతప్రకృతికములు కళలు అని రెండు విధములు. ౨౫

ఇంతకు మున్ను చెప్పినట్లుగా, అన్నిశబ్దముల తుదనుండెడి నకారము ద్రుతముకాదు కావున, ఏశబ్దము ద్రుతప్రకృతిక మో ఏది కాదో స్థూలదృష్టితోఁ గనుఁగొనుటకుఁ గొన్ని సూచనలు చేయఁబడుచున్నవి.

ద్రుతప్రకృతికములు

౧. నామవిభక్తులలో-ని-ను-చేతన్-చేన్-తోడన్-తోన్-కొఱకున్-వలనన్-వల్లన్-కంటెన్-కిన్-కున్-లోపలన్-లోన్-నన్; * మైన్-మెయిన్-పొంటెన్-అనెడివిభక్తులు తుదఁ గలశబ్దము లన్నియు ద్రుతప్రకృతికములు.

ఉదా—రాముని-వానిన్-సీతన్-హరులన్-నాచేతన్- నీతోడన్-అతనికొఱకున్- ధనముకంటెన్-దానివలనన్- నీవల్లన్ - వారికిన్-మేడకున్-మాలోపలన్-మాలోన్-జలమునన్ - బలంబుమైన్. వీనినిబట్టి పై విభక్తులు చివరఁ గల వన్నియు ద్రుతప్రకృతికము లని భావించునది.

౨. క్రియావిభక్తులలో-ఎను-తిని-నాను-ఉన్నాను-కలను-ను- దును-ఎదను- ఎడిని-ఎదను-అను-తను • అను విభక్తులు తుద

---

* మైన్ మొదలయినవియు, కళలలో-ఁ-మార్చి మొదలయినవియు విభక్తిప్రతిరూపకము లైనయవ్యయములు.

• ఆశీరర్థమున నిపుడు ధాతువుతుదఁ జేరుచున్న ,,తను'' ప్రత్యయముయొక్క మొదటిరూపము ,,తము'' ఈరూపము తాళపత్రగ్రంథములందు గనవచ్చుచున్నది. కావుతము+అనియె, కావుత మనియె. తరువాత లేఖకాదిదోషమువలననో యెట్లో మువర్ణము నువర్ణముగా మాఱినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గలవి ద్రుతప్రకృతికములు.

ఉదా—వచ్చెను వచ్చెన్ చేసితిని చేసితిన్ ఇచ్చినాను పంపు చున్నాను రాఁగలను పోవును ఎఱుఁగుదును కొట్టెదుర్ ఉండెడిర్ వ్రాసెదను వెళ్లను కలుగుతుర్ వీనినిబట్టి పైని జూపిన క్రియావిభక్తులు తుదఁ గల వన్నియు ద్రుతప్రకృతి కము లని యూహించునది.

3. లాక్షణికావ్యయములలో-చున్-అర్-ఇనర్ - డుర్-అను ప్రత్యయములు చివరఁ గల వన్నియు ద్రుతప్రకృతికములు.

ఉదా—చేయుచుర్ తినర్ తినఁగన్ పాడినన్ అనుదున్ కార్ ఉన్నర్- వీనినిబట్టి పైప్రత్యయము లంతమందుఁ గలయవ్యయములు ద్రుతప్రకృతికము లని భావించునది.

౪. ప్రాతిపదికావ్యయములలో-వలెర్ మాక్కిన్ పోలెర్ కై వడిర్ ఇఁకర్ అందుకున్ ఇందుకుర్ కావునన్ మొదలయినవి ద్రుత ప్రకృతికములు.

౫. * ఉను,ఇది సముచ్చయము-నకారముమీఁది ఉకారము లోపింపఁగా, ఉర్ అను రూప మగును. ఇది తుదఁ గల వన్నియు ద్రుతప్రకృతికములు. ఉదా — వాఁడు+ఉను=వాఁడును-ఉకార సంధినిత్యము. ఇట్లే నీవును-నీవున్ రామునుఁడును-రాముడుర్.

సూ:—ఉకారమునకుఁ దప్ప, తక్కినయచ్చులకు ఉన్ పర మగునపుడు సంధి రాదు. ౬౬

పరరూప సంధి రానపుడు యకారముగమ మగును.

---

* ను, సముచ్చయ మని కొన్నిలక్షణగ్రంథములం దున్నది. వీనిలో నేది సముచ్చయ మని చెప్పుట కైనను కొన్నియుపపత్తులు లేకపోవుఁ గాని ఉను సముచ్చయ మనుటయే యుచితతర మగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా—పెద్ద+ఉన్=పెద్దయున్, హరి+ఉన్=హరియున్ వాగె-ఉన్=వాగెయున్-ఇత్యాదు లూహ్యములు.

తల్లియున్ ఏనియున్ మిక్కిలియున్ ఏమియున్ మొదలగుచో యువర్ణము లోపించుటకలదు. ఏనిన్ మిక్కిలిన్ ఏమిన్ అనురూపములు గ్రంథములయందు గనవచ్చును. ఇట్లు సముచ్చయార్థమైన ద్రుతప్రకృతికముల నూహించునది. "తల్లి దండ్రియు నన్నుఁ గానని మనస్తాపంబునన్" మనుచ-యువర్ణము లోపించినది.

౬. ఏని, ఇకారము లోపించినపుడు ద్రుతప్రకృతికము.

ఉదా—రామునేన్+కొల్చెద=రామునేఁ గొల్చెద. రామునే కొల్చెద-మొద-ఇట్లే ఏని తుదఁ గలశబ్దముల భేద మెఱుఁగునది

౭. సర్వనామములలో-నేను-తాను- ఇవి ద్రుతప్రకృతికములు

౮. నామవాచకములలో—కన్ను పొన్ను (బంగారము) మన్ను పెను మొదలగు కొన్ని శబ్దములు, కొన్ని శబ్దములు పర మగునపుడు మాత్రమే ద్విత్వలోపమును ఉకారలోపమును చెంది ద్రుతప్రకృతికములగుచున్నవి.

ఉదా—కన్ను+తెఱ=కందెఱ (కనుఱెప్ప) పొన్ను+తామర=పొందామర, మన్ను+చిల్లి=మంజిల్లి, పెను+చీఁకటి=పెంజీఁకటి మొద—

మఱియు, సంధియందు గాని సమాసమునందు గాని, ఆగమముగా వచ్చిన నకారము తుదఁ గలవి ద్రుతప్రకృతికము లగును. అవి యన్నియు ముందు ముందు తెలియును.

ఉదా—ప్రాఁత+చదువు=ప్రాఁజదువు-లేఁత+కొమ్మ = లేఁగొమ్మ సరసము+పలుకు=సరసపుఁబలుకు-మొద—

ఇంకను గొన్ని ద్రుతప్రకృతికము లుండవచ్చును. వానిని ప్రయో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములవలనను వ్యాకరణకార్యములవలనను గ్రహించునది.

ఇట్లు పైని జెప్పినవిధముగా, నేవి ద్రుతప్రకృతికము లగునో వానిమీఁద నున్న-క-చ-చే-ట-త-ప-లకుఁ గ్రమముగా, గ-జ-జే-డ-ద -అనువర్ణము లాదేశము లగు ననియు, వానికి వెనుక నున్న నకారము కు అరసున్న గాని నిండుసున్న గాని వచ్చు ననియు గ్రహించునది. శేషములు సంధిప్రకరణమునఁ దెలియును.

ఉదా:—రాముని జూచితిని. వానిఁ జూచితిని. వచ్చెను బళువులు వచ్చెఁ బళువులు. చూచుచుంబోయెను. తాఁ బలికెను. మొ-

కళలు

పైని జెప్పినలక్షణములు పట్టనిశబ్దము లన్నియు; కళ లని చెప్పఁబడును. అనఁగా ద్రుత మైన నకారము తుద లేని వని యర్థము.

౧. నామవిభక్తులలో, డు-ము-వు-లు-కై-యొక్క-అందు; కూర్చి-పట్టి-ఉండి-కోసము-చేసి-ఇవి తుదఁగల వన్నియు కళలు. ఉదా-దేవుఁడు-లోకము-శంభువు-విప్రులు- బాలునికై-నీయొక్క-- వనమునందు-విద్యనుగూర్చి-జ్ఞానముంబట్టి -ఊరనుండి- నీకోసము-భక్తింజేసి-ఇట్టి వ్యూహ్యములు-

'అందు' కళ. ద్రుతప్రకృతికము కాదు. దీనింగూర్చి తరువాతఁ దెలియఁగలదు.

౨. ని-ను-తుద లేని క్రియారూపము లన్నియు కళలు.

ఉదా:—చేసిరి వచ్చినాఁడు ఇచ్చినాడు చెప్పినది వెళ్ళినవి తెచ్చితివి వచ్చితిరి కోరితిమి తినుచున్నావు వినుచున్నాము చూడఁగలఁడు ఉండఁగలరు ఇయ్యఁగలవు పోఁగలము వ్రాయుదురు చదువుదువు కోరుదుము చేసెదరు వెదకెదవు వెదకెదరు వినెదము వినుము వినుఁడు చేయకుము చేయకుఁడు చేయుదము చేయునది మొదలగునవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. నకారము తుద లేనియవ్యయము లన్నియు, కళలు

ఉదా:—వచ్చి చేయక కాఁబట్టి ఔరా ఆహా ఏమి మొదలయినవి.

అని-విని-కని-తిని-కొని-కాని-నివర్ణము చివర నున్నను, ఇట్టి కళలే. ఇట్లే తక్కినవి గ్రహించునది.

४. సర్వనామవాచకములలోను నామవాచకములలోను విశేషణములలోను, ప్రథమావిభక్తియేకవచన ప్రత్యయము చివర లేని శబ్దములు (అనఁగా స్త్రీసమములు) అన్నియు, కళలు. ని-ను వర్ణములు చివర నున్నను, అవి కళ లని యే తెలియునది.

ఉదా:—ఒకటి-ఒకతె-ఇన్ని-ఎన్ని-అంత- ఎవతె-అది-ఇది-ఎది-నీవు మొదలయినవి సర్వనామములు.

హరి-సీత-గౌరి-నది-అన్న-అమ్మ-గోడ-ఇల్లు-కన్నె- గోనె-చేను-పేను- మ్రాను- కొలను- కలను- వెన్ను- మిన్ను- కన్ను- విన్ను- పని-ముని-అవని-కౌను-మేను-సేన-వాన-చిన్న-సన్న-మెత్తని-ఎఱ్ఱని-తియ్యని-నల్లన-తెల్లన-ఇత్యాదినామవాచకములును విశేషణములును కళ లని యే యెఱుంగునది.

ప్రథమావిభక్తిమీఁదను, కొన్ని సమాపకక్రియాపదములమీఁదను, ఉన్న-క-చ-చే-ట-త-ప-లకు, గ-స-డ-ద-వ-లాదేశ మగునను సూత్రమునుబట్టి, కకార, టకార, తకారములకు; గకార; డకార; దకారములు వచ్చినను ఆమొదటిపదములు ద్రుతప్రకృతికము లని భ్రాంతి పడరాదు. అవి కళలే-ఉదా-రాముఁడు+కొట్టెను=రాముఁడు గొట్టెను. వాఁడు+టక్కరి=వాడు డక్కరి. రారు+కదా=రారు గదా ఇత్యాదులు.

శబ్దవిభాగము

సూ:—ఆంధ్రశబ్దములు నాలుగువిధములు. ౮

ఆంధ్రభాషలో వాడఁబడుశబ్దము లన్నియు, తత్సమములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తద్భవములు దేశ్యములు గ్రామ్యములు అని నాలుగు తెలుఁగులనున్నవి.

సూ:—ఒక్కొక్కటియు నామవాచకాదివిభాగములు గలది. ౬౮

పై తత్సమాదులలో నొక్కొక్కటియు,నామవాచకము సర్వనామ వాచకము విశేషణము అవ్యయము క్రియ అను విభాగములుకలదియగును.

సూ:—సంస్కృతప్రాకృతసమము తత్సమము. ౬౯

తెలుఁగువిభక్తులును ఇతరప్రత్యయములును చేరుటచే నించుక మార్పు చెందినసంస్కృతశబ్దములును ప్రాకృతశబ్దములును తత్సమము లనఁబడును. తత్ =ఆసంస్కృతప్రాకృతములతో, సమము=సమా నమయిన దని యర్థము.

ఉదా—	సం	తత్స	సం	తత్స
	రామః	రాముఁడు	హరిః	హరి
	గురుః	గురువు	జ్ఞానం	జ్ఞానము
	సీతా	సీత	ఏకం	ఏకము
	శతం	శతము	విశాలః	విశాలము
	సుందరీ	సుందరి	వస్	వసించు
	సృజ్	సృజించు	భజ్	భజించు- మొద—
	సం	ప్రా-		ప్రా-సమ
	అగ్నిః	అగ్గీ		అగ్గి
	యమః	జమో		జేముఁడు
	శృంగారః	సింగారో		సింగారము
	రాజ్ఞీ	రాణీ		రాణి
	శ్రీః	సిరీ		సిరి
	గౌరవం	గారవం		గారవము
	జటా	జడా		జేడ
	మిరా	మేరా		మేర- మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—సంస్కృతప్రాకృతభవము తద్భవము. ౨౦

వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయములను బొంది తెలుఁగున స్థిరపడిన సంస్కృతప్రాకృత శబ్దములయొక్క వికృతరూపములు తద్భవములనఁబడును.

ఉదా— సం	తద్భ	ప్రా	తద్భ
ఆకాశః	ఆకసము	ఇంగాలో	ఇంగలము
చంద్రః	చందురుఁడు	అచ్ఛరా	అచ్చర
మృగః	మెకము మెగము	పణ్ణాసా	పనస
సముద్రః	సంద్రము	లచ్ఛీ	లచ్చి
తామరసం	తామర	జణ్హో	జేన్నము
ముఖం	మొకము మొగము	పయాణం	పయనము
వక్రః	వంకర	ఖంభో	కంబము
కుడ్యం	గోడ	పవాళో	పవడము
సింహః	సింగము	అచ్ఛేరం	అచ్చెరువు
గృహం	గీము	పుఢవీ	పుడమి
త్రిలింగం	తెలుఁగు	మచ్ఛరో	మచ్చరము
కర్పూరం	కప్పురము	వెజ్జో	వెజ్జు మొద—

మనదేశమున నిపుడు ప్రాకృతము వాడుకలో లేకపోవుటచేతను ఇది ప్రాకృతసమము ఇది ప్రాకృతభవ మని విభజించుటకు వీలు లేకపోవుటచేతను, తద్భవము లన్నియు నిపుడు సంస్కృతభవములు గానే పరిగణింపఁబడుచున్నవి.

సూ:—దేశవ్యవహారసిద్ధము దేశ్యము. ౨౧

తెలుఁగుదేశము నలుగడల వాడుకయందు, ప్రవాహరూపమున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నచ్చుచున్నదియు, తత్సమతద్భవములకంటె వేఱయినదియు నగుశబ్ద జాలము దేశ్య మనఁబడును.

ఉదా:—ఇల్లు-వాకిలి-తల్లి-తండ్రి-ఆలు-మగఁడు-పాలు-పెరుఁగు-పాఁడి పంట-నీరు-నిప్పు-వాఁడు-ఆమె-రెండు-ఇద్దఱు-తియ్యని-పుల్లని-చేసి-చేయక-ఊరక-మిన్నక-వచ్చెను-ఇచ్చెను-మొ-

సూ:—* పామరజనభాషితము గ్రామ్యము. ౭౨

విద్యావివేకము లేనివా రుచ్చరించునట్టి యసభ్య మైనమాట గ్రామ్య మనఁబడును. శ్రుతికఠోరములైన యట్టిమాటలు కావ్యములఁ బ్రయోగింపఁదగవు. ఉదాహరణము లూహ్యములు.

సూ:—లక్షణవిరుద్ధ మపశబ్దము. ౭౩

నియమహీన మైనశబ్ద మపశబ్ద మనఁబడును. అదియుఁ గావ్యములఁ బ్రయోగింపరాదు.

ఉదా:—వొస్తాఁడు - తెలుస్తోంది - చూశాను - వొచ్చేఁడు - వుత్తరం - వూళ్ళో-నయ్యాౘరం-ఆఁడెళ్లేఁడు-వెళ్ళిపోయొస్తాను-వెడతాఁడు-దొబ్బేఁడు-వెంకయ్య-రద్దూ-చెప్పేస్తా-చెప్తా-మొహం-దంథానసం-రావాల-వొక్కటి - ఇత్యాదులును, చొచ్చెను-ఏగుదెంచఁగన్ - తెలుపఁగ వైతివి - షష్ఠమము - దారాపుత్రులు - ఏగుదేరెన్-వలనదు-చొఱును-చొరితిని - చిగురుకు (చివరకనుటకు) పదతమ్ములు- మొదలయినవియు.

సూ:—శిష్టవ్యవహారసిద్ధము పూర్వకవిప్రయుక్తము నైనభాష గ్రాహ్యము. ౭౪

పూర్వలాక్షణికసమ్మతము కాకపోయినను ఇపుడు దేశము నలుగడల శిష్టులు వాడుచున్నదియు పూర్వకవులు తమకావ్యంబుల వాడినదియు నగుభాష గ్రహింపఁదగును.

---

* పామరాదిప్రయుక్తం యత్తద్గ్రామ్య మభిధీయతే-ఆథర్వ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—కఱకంఠుఁడు-ప్రాణగొడ్డము-జీవగఱ్ఱ-కపిలకన్నులు-మున్నగు ప్రయోగము లనింద్యగ్రామ్యము లని కొందఱు, మిశ్రసమాసము లని కొందఱు సాధించిరి. వీనివంటివే యగునట్టి-దినవెచ్చము-నిత్యపడి-ప్రతివాఁడు మొదలయినవియు, జన్మ-కర్మ-అల్లుళ్ళు-కూఁతురికి-వద్ద-వద్దు-కద్దు-అందుకున్-వల్లన్-కొందఱికిన్-చేతురు-కోతురు-వాటిని-వచ్చినాను-చాలా-అంతేనా ?-చేసినా-పోషించన్-చేయండి-ఒళ్ళు-పెళ్ళి-మొదలయినవియు గ్రామ్యములు. *

పూర్వకవులు వాడినవియు శిష్టులు వాడుచున్నవియు నైన యీశబ్దములు సాధువు లని వ్యావహారిక భాషావాదు లనుచున్నారు. ఇవి యసాధువులు గ్రామ్యము లని గ్రాంథికవాదు లనుచున్నారు. భాష ప్రవాహగతిని మాఱుచుండుట నైజ మగుటచేతను, ఆర్యవ్యవహారదృష్టము గ్రాహ్య మని పూర్వవైయాకరణు లందఱు నేకగ్రీవముగా నంగీకరించి యుండుటచేతను, వీనిని వీనివంటివానిని గావ్యములఁ బ్రయోగింపవచ్చును.

పైని జూపినవిభాగములలో శిష్టవ్యావహారికము తత్సమాదులలో నంతర్భూతమే యగుటచే నిపుడు గ్రాంథిక మైనయాంధ్రశబ్దజాలము తత్సమతద్భవదేశ్యరూపమున మూఁడువిధములే యగుచున్నది. మఱియు నిది వ్యాకరణకార్యములసౌలభ్యమునకై తత్సమము-ఆచ్ఛికము నని రెండువిధము లగుచున్నది. ఆచ్ఛిక మనఁగా, అచ్చతెలుఁగు- ఇందు తద్భవదేశ్యములు చేరును.

భాషాభాగములు

సూ:—ఆంధ్రభాష అయిదుభాగములు. ౭౫

---

* కవిప్రయోగములు శబ్దప్రకరణాదులఁ జూపఁబడినవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నామవాచకము-సర్వనామవాచకము-విశేషణము-అవ్యయము-క్రియ-అని.

సూ:—విశేష్యమే నామవాచకము. ౨౬

సంస్కృతమందును తెలుఁగునందును ఏది విశేష్యమనఁబడుచున్నదో అదియే నామవాచక మనఁబడును.

సూ:—ఒకప్రాణినిగాని ఒకవస్తువునుగాని గుణాదులను గాని చెప్పునది నామవాచకము. ౨౭

ఉదా:—మనుష్యుఁడు-శ్రీరాముఁడు-ఆవు-చిలుక-కొండ-ఎత్తు-తీపి

సూ:—నామవాచకమునకుఁ బదులుగా వాడఁబడునది సర్వనామవాచకము. ౨౮

ఉదా:—వాఁడు-ఇతఁడు-ఎవరు-ఆమె-అది-నీవు-మేము-ఒకఁడు-మొ

సూ:—నామవాచకముయొక్క గుణమును దెలుపునది విశేషణము.

ఉదా:—సుందరము-మంచి-తెల్ల-చిన్న-తియ్యని-రెండవ-వచ్చిన-మొ

సూ:—లింగవిభక్తివచనశూన్య మవ్యయము. ౩౦

పుంలింగము స్త్రీలింగము నపుంసకలింగము కానిది, డు-ము-వు-లు-ఎను-రి-మొదలగువిభక్తిప్రత్యయములు లేనిది, ఏకవచన బహువచనములు లేనిది, యైనశబ్దము అవ్యయ మనఁబడును. అనఁగా లింగాదులచే మార్పు చెందని దని భావము.

ఉదా:—సదా-సర్వదా-సర్వత్ర; మిక్కిలి-ఎట్లు-ఇఁకన్-కాఁబట్టి-ఏమి-మఱి-ఏల-అక్కట-ఔరా-ఆహా-మొద—సహజములు.

ధాతువులనుండి పుట్టినవి—

క్త్వార్థకములు:—చేసి-వచ్చి-ఉండి-పోయి-తిని-వెళ్ళి-చదివి.

వ్యతిరేకక్త్వార్థకములు-చూడక-రాక-వినక-చేరక.

శత్రర్థకములు:—చెప్పుచున్-పాడుచున్-దున్నుచున్-పోవుచున్.

తుమున్నర్థకములు:—వండన్-పెట్టన్-కొనన్-కనన్-మెచ్చన్-ఉండన్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చేదాద్యర్థకములు:— తెచ్చినన్ - ఇచ్చినఁ - కొట్టినన్ - ఉన్నఁ - అయితేన్.

ఆనంతర్యార్థకములు:— అనుడున్ - అనవుడున్ - చేయుడున్ - చదువుడున్.

సూ:— ఒకప్రాణియొక్కకాని ఒకవస్తువుయొక్కకాని వ్యాపారమును తెలుపుచు వాక్యార్థమును పూర్తిచేయునది క్రియ. ౮౧

అనఁగా, ఒకవాక్యములో కర్త చేయుపనిని తెలియఁజేయుచు, ఆవాక్యముయొక్క అర్థమును సమాప్తిచేయునది యని యర్థము.

ఉదా:— మిత్రుఁడు వచ్చెను. ఆవు పాలిచ్చుచున్నది. బాలుఁడు పాఠము చదువును. మేలయ్యెడును. మొ- ఈవాక్యములలోని కడపటిపదము లన్నియుఁ గ్రియలు.

ఇది సంజ్ఞాప్రకరణము.

విభక్తిప్రకరణము

నామవిభక్తులు

* సూ:— డు-ము-వు-లు- మొదలయినవి నామవిభక్తులు ౧

డు-ము-వు-లు	ప్రథమా విభక్తి
ని-ను	ద్వితీయా విభక్తి
చేతన్-చేన్-తోడన్-తోన్	తృతీయా విభక్తి
కొఱకుఁ-కై	చతుర్థీ విభక్తి
వలనఁ-వల్లఁ-కంటెన్	పంచమీ విభక్తి
కిఁ-కుఁ-యొక్క-లోన్-లోపలఁ-	షష్ఠీ విభక్తి
అందు-నఁ	సప్తమీ విభక్తి

---

* నన్నయభట్టుకాలమందు-కొఱకున్-వలనన్-లోపలన్-అనునివి విభక్తిప్రత్యయములు కావు, ఇవి, కొఱ-వల-లోపల-అనుశబ్దములవిభక్త్యంతరూపములు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—సంబోధనమునందు ప్రథమైకవచనమునఁ బదముయొక్క తుద నుండెడి ఉకారమునకు అకారమును, లువర్ణమునకు 'ఆర' యును, ఆగమము లగును, ఇదియే సంబోధనప్రథమావిభక్తి యనఁబడును. 2

ఉదా:—రాముఁడు + అ = రాముఁడ. మృగము + అ = మృగమ. గురువు + అ = గురువ. రాములు + ఆర = రాములార - మొ—

సూ:—సంబోధనమున నామము మొదట ఓకారమును, పిలువఁదగిన వారినిబట్టి దానికి-యి-సి-రి-వర్ణములును వైకల్పికముగా ఆగమము లగును. 3

సంబోధన మనఁగాఁ బిలుచుట. పిలువఁదగినవా రనఁగా, మిత్ర సఖీదాసాదులు. పిలుచుటలో మిత్రత్వము నీచత్వము ప్రేమ గౌరవము మొదలగునవి సూచింపఁబడును.

తోడన్-అందు-అనునవియవ్యయములు. మొదటిది ద్రుతాంతము సహార్థకము. "వారల యుఁదోడన" మున్నగుచోట్ల వేఱుగాఁ బ్రయోగింపఁబడుటయే యిందుకుఁ దార్కాణము. మఱియు నపుడు చతుర్థ్యర్థమందును షష్ఠ్యర్థమందును గూడ, కిన్-కున్-ప్రత్యయములే వాడఁబడెడివి. కై అనునది, కిన్-కున్-లకు ఐ చేర్చుటచేఁ గలిగినది. దీనిని కేతనకవి "వలసినప్పుడు చేత కై వలన యొక్క యందు నను నివి యగుఁ దృతీయాదులందు." అని లక్షణమునఁ జేర్కొనెను గాని ఉదాహరణములలో దీని నెందును జూపలేదు. యొక్క-విభక్తిని ఏర్కొనెను గాని దానికి నుదాహరణము చూపలేదు. షష్ఠీసమాసమందు విగ్రహము చెప్పునపుడే, యొక్క-విభక్తి కుపయోగము కనఁబడును గాని దీనికిఁ గావ్యములలోఁ గాని వాడుకలోఁ గాని ప్రయోగము గనరాదు. కేతన, వలనవిభక్తి కుదాహరణము చూపుట చూడఁగా నిది యతనినాఁటికి విభక్తిప్రత్యయముగా గణనకు వచ్చినదని తోఁచుచున్నది. ఈపైని జేర్కొనఁబడిన వన్నియుఁ గ్రమముగా విభక్తు లైనవి. అర్వాచీనసంప్రదాయమునుబట్టి వీనినే కాక, ఉన్నవాని రూపాంతరములను గూడఁ జేర్చితిని. ఇట్లు పదములు అవ్యయములు గూడ విభక్తిప్రత్యయములుగా మాఱిన వని తెలిసికొన్నచో భాషకు మార్పు సహజ మనెడుమాట ప్రాజ్ఞులమది కెక్కకపోవునా!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—ఓయికృష్ణ-ఓకృష్ణ; ఓరిబాల-ఓబాల; ఓసిబిడ్డ-ఓబిడ్డ; ఓరిసేవక-ఓసేవక; ఓసిదాసి-ఓదాసి; ఓయిజేఁడ-ఓజేఁడ! ఇత్యాదులూహ్యములు. ఓశబ్దమును విడిచియు సంబోధ్యవాచకము ప్రయోగింపవచ్చును. ఉదా-రామ-రామా; కుమార-కుమారా. పిల్లలార-ఇత్యాదులు.

అకారము-ఆర; చేర్పకుండఁగా సంబోధ్యవాచకము ప్రయోగించుట కలదు. ఉదా-భగవానులూ! ఆంజనేయులూ! వినుఁడు బాలకులు. ఇత్యాదులు. ఈభేదములు శబ్దప్రకరణమునఁ దెలియును.

సూ:—డు-ము-వు-ని-సర్-ఇవి యేకవచనములు.

ఒకప్రాణినిగాని ఒకవస్తువునుగాని చెప్పున దేకవచనము.

ఉదా:—రాముఁడు-ధనము-శంభువు-కృష్ణుని-వనమునర్-మొ—

ఇపుడు విభక్తులు చదువునట్టివాఁడుకనుబట్టి ద్రుతమువీఁడి యచ్చును విడిచి పైవిభక్తులు కొన్ని చూపితిని గాని చేతను-తోడను-కొఱకును-వలనను-వల్లను-కంటెను-కిని-కును-సను-అనురూపములే మొదటి వని తెలియునది.

అందుర్-అని కొందఱులాక్షణికులు ద్రుతాంతరూపమును జేర్చిరి కాని భారతముయొక్క-ప్రాచీనతాళపత్రసంపుటములం దిది 'అందు' అని కళగానే కనఁబడును. అదియే నిజమైనరూప మని తలఁచి దీనికి నకారము చేర్చలేదు. ఇది సముచ్చయము చేరినపుడు ద్రుతాంత మగుచున్నది. దీనిని గూర్చి ముందుముందు మరలఁ దెలిపెదను.

సూ:—లు-ఇది బహువచనము

అనేకప్రాణులనుగాని, అనేకవస్తువులనుగాని చెప్పునది బహువచనము.

ఉదా:—రాములు-ఆవులు-గోడలు-మొ—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—తక్కినవి యుభయములు. ౬

మిగిలిన ను-చేతను మొదలగు విభక్తులు ఏకవచనములు బహువచనములు గూడ నగును.

ఉదా:—సీతను-సీతలను, రామునిచేతన్-రాములచేతన్, తమ్మునితోడన్-తమ్ములతోడన్, నీకొఱకున్-మీకొఱకున్, వానికై-వారికై, నావలనన్-మావలనన్, క్రతువుకంటెన్-క్రతువులకంటెన్, వానికిన్-వారికిన్, నీకున్-మీకున్, నదియొక్క-నదులయొక్క, వనములోపలన్-వనములలోపలన్, ఇంటియందు-ఇండ్లయందు-ఇట్లూహించునది.

సూ:—నామముతోఁ గలిసినపుడు, డుప్రత్యయము వెనుక బిందువు చేరును. ౭

ఉదా:—మగ+డు=మగఁడు, మగండు. సూర్యుఁడు-సూర్యుండు.

సూ:—విభక్తి ప్రత్యయాద్యుద్రుతస్వరమునకు లోపము వైకల్పికము. నాను-ఉన్నాను-లకుఁ గలుగదు. ౮

ని-ను-చేతను-మొదలగు నామవిభక్తులయొక్కయు; చెప్పఁబోవు-ఎను-తిని-కలను-మొదలగు క్రియావిభక్తులయొక్కయు; అను-ఇనను-మొదలగు నితరప్రత్యయములయొక్కయు; సముచ్చయమైన ఉను మొదలగువానియొక్కయు; నకారముమీఁదనుండు ఇకారము ఉకారమును వైకల్పికముగ లోపించును. నాను-ఉన్నాను-అనుక్రియావిభక్తులతుది ఉకారము మాత్రము లోపింపదు.

ఉదా:—రాముని-రామున్, సీతను-సీతన్, వనమునను-వనమునన్, వచ్చెను-వచ్చెన్, చూచును-చూచున్, ఇచ్చితిని-ఇచ్చితిన్, చేసెడిని-చేసెడిన్, ఉండను-ఉండన్, చెప్పినను-చెప్పినన్, వాఁడును-వాఁడున్. మొద—చేసినాను-వచ్చుచున్నాను వంటిక్రియలతుదనుండు ఉకారము లోపింపదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—చేన్-తోఁ-వల్లన్-లోఁ-అనునవి, చేతఁ-తోడఁ-వలనఁ-లోపలఁ-అనువాని రూపాంతరములు. ౯

ఉదా:—రామునిచేతఁ-రామునిచేఁ, హరితోడఁ-హరితోఁ, నీవలనఁ-నీవల్లన్, శూరులలోపలఁ-శూరులలోఁ. 'వల్లఁ' అనుటకుఁ బ్రయోగములు కారకప్రకరణమునఁ గలవు.

(బాలురు విభక్తులను గుర్తుపట్టి వల్లించుటకుఁ గొన్నిశబ్దములుదాహరింపఁబడుచున్నవి. రూపనిష్పత్తివిశేషములు శబ్దప్రకరణమునఁ దెలియఁగలవు.)

అకారాంతము పుంలింగము రామశబ్దము,

	ఏకవచనము	బహువచనము
ప్ర.	రాముఁడు	రాములు
సం. ప్ర.	ఓయిరాముఁడ ఓరాముఁడా	ఓరాములార
	ఓరామ ఓయిరామా	ఓరాములారా!
	రామ-రామా	
ద్వి.	రాముని-రామునిఁ-రామున్	రాములను-రాములఁ
తృ.	రామునిచేతఁ-రామునిచేఁ	రాములచేతఁ - రాములచేన్
	రామునితోడన్-రామునితోన్	రాములతోడన్-రాములతోన్
	రాముచేతఁ-రాముచేఁ	
	రాముతోడన్-రాముతోఁ	
చ.	రామునికొఱకుఁ-రాముకొఱకుఁ	రాములకొఱకున్
	రామునికై-రాముకై	రాములకై
పం.	రామునివలనఁ-రామువలనన్	రాములవలనన్
	రామునికంటెఁ-రాముకంటెఁ	రాములకంటెఁ
	రామునివల్లన్-రామువల్లఁ	రాములవల్లన్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ష. * రామునికిన్-రామునకున్ రాములకున్
రామునియొక్క-రామునియొక్క రాములయొక్క
స. రామునియందు-రామునందు రాములయందు
రాములందు

ఇట్లు కృష్ణుఁడు-గోవిందుఁడు-ధీరుఁడు-గురుఁడు-విధాతృఁడు.

సూ:—అందు-ఇందు-ఎందు-ఈమూఁడును విభక్త్యంతప్రతిరూపకములైనయవ్యయములు. ౧౦

అనఁగా వీనికి నామవాచకములకువలెనే విభక్తిప్రత్యయములు గనవచ్చు నని భావము. వీనింగూర్చి యవ్యయప్రకరణమునఁ దెలియ గలదు. వీనిలో 'అందు' ప్రత్యేకముగాను ప్రయోగింపఁబడును, సప్తమీవిభక్తిప్రత్యయముగాను వాడఁబడును. ఈమూఁడును ప్రాచీనభారతతాళపత్రపుస్తకములందును పూర్వశాసనములందును కళలుగానే యున్నవి. తరువాత నివి ద్రుతప్రకృతికములుగాఁ బ్రయోగింపఁబడుచు వచ్చినవి. వీనిమీఁద నుండు-క-చ-చే-ట-త-ప-లకు, గ-స-డ-ద-వ-లాదేశము లగుట తొంటివ్రాఁతపుస్తకములందు గనవచ్చును.

ఉదా:—"ఎందువోయెదు" భార-"ఇందు ప్రత్యక్షమై" యుద్ధమల్లు నిశాసనము. ఈరెండుచోట్లను పకారము వకార మైనది. ఇట్టి ప్రయోగము లనేకములు కలవు. కాఁబట్టి 2 'అందు' అను సప్తమీవిభక్తిప్రత్యయము కళ యని తెలియునది. దీనిమీఁద సముచ్చయము చేరినయెడల 'అందున్' అగును. సముచ్చయార్థము ద్యోత్య మగునపుడే యిది ద్రుతప్రకృతికము.

* లోపల—విభక్తియొక్క వినియోగముకారకప్రకరణమునఁ దెలియును.

2 అతిథివై వచ్చి నీవు మాయందు గుడిచి, భార—అర' "మాయందు కృతభోజనుండ వై పొమ్ము" సభా—ఇత్యాదిప్రయోగము లనేకము లచ్చులో ద్రుతప్రకృతికములుగా దిద్దఁబడినవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాసిచో నిది కళయే. ఇందుకు—ఉదా:—వాం డ్లన్నమాట కొన్నిమండలములలో వాడుకయం దున్నది, కొన్ని గ్రంథము లయందు నున్నది. గ్రంథములందును అనుచో సముచ్చయము యొక్క యర్థము గననచ్చుచున్నది. సముచ్చయార్థ మావశ్యక ము గానిపట్టునఁ బూర్వగ్రంథములలో అందు నున్నదన్న ట్లుగా ద్రుతాంత మయిన (అందున్) ప్రయోగము కనఁ బడదు. సముచ్చయములోనినకారము నిలిచి యున్నపుడును నిండుసున్న యైనపుడును సముచ్చయార్థము గోచరించును. అరసున్నగా మాఱినపుడు (పద్యములందు) విస్పష్టము కాదు. అంతమాత్రమున, 'అందు' (సప్తమీవిభక్తి) ద్రుతాంత మని భావింపరాదు. *

ఆకారాంతము స్త్రీలింగము సీతాశబ్దము, తెలుఁగున అకా రాంతమైనది.

	ఏకవచనము	బహువచనము
ప్ర.	సీత	సీతలు
సం. ప్ర.	ఓసీత-ఓసీతా	ఓసీతలార-సీతలారా !
ద్వి.	సీతను	సీతలను
తృ.	సీతచేతన్(-చేన్-తోడన్-తోన్)	సీతలచేతన్—
చ.	సీతకొఱకున్-(కై)	సీతలకొఱకున్—
పం.	సీతవలనన్-(వల్లన్-కంటెన్)	సీతలవలనన్—
ష.	సీతయొక్క-(కున్)	సీతలయొక్క—
స.	సీతయందు	సీతలయందు

ఇట్లు, అకారము తుదఁగలతత్సమము లైనస్త్రీలింగపుంలింగ

* సముచ్చయతో గూడినప్పటి 'అందు' రూపము. సహజ మైనద్రుతప్రకృతి మన్భ్రాంతి గలిగించి యుండును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నపుంసకలింగశబ్దములును అకారాంతములై ఆచ్ఛికము లైనస్త్రీలింగ పుంలింగనపుంసకలింగశబ్దములును జెప్పఁదగును. అవి కొన్ని—రమ-కాంత-పతివ్రత; బ్రహ్మ-యజ్వ-విశ్వకర్మ - కర్మ; పిత-భ్రాత-సప్త; మాత-దుహిత; అయ్య-అన్న; అమ్మ-నెలఁత; గోడ-మేడ; చిలుక-చీమ; మొద—

ఇకారాంతము పుంలింగము హరిశబ్దము.

	ఏకవచనము	బహువచనము
ప్ర.	హరి	హరులు
సం. ప్ర.	ఓహరి-ఓహరీ	ఓహరులారా
ద్వి.	హరిని-హరిన్	హరులను-హరులన్
తృ.	హరిచేతన్-(చేన్-తోడన్-తోన్)	హరులచేతన్
చ.	హరికొఱకున్-(కై)	హరులకొఱకున్
పం.	హరివలనన్-(వల్లన్-కంటెన్)	హరులవలనన్
ష.	హరికిన్-(యొక్క)	హరులకున్
స.	హరియందు	హరులయందు

ఇట్లు ఇకారము తుదఁగల తత్సమములు ఆచ్ఛికములు గూడఁ జెప్పనగును. అట్టివి కొన్ని—కవి-గిరి-జ్ఞాని-కరి-యువతి-నీతి-వాణి-నది-వారి-శుచి-సిరి-పని-చెవి-గది-మొ—

ఉకారాంతము పుంలింగము గురుశబ్దము.

	ఏకవచనము	బహువచనము
ప్ర.	గురువు-గురుఁడు	గురువులు-గురులు
సం.	ఓగురువ-ఓగురుఁడ-ఓగురూ3	ఓగురువులార-ఓగురులారా
ద్వి.	గురువును-గురుని	గురువులను-గురులను
తృ.	గురువుతోడన్-గురునితోన్	గురువులతోడన్-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

		గురులతోఁ
చ.	గురువుకై-గురునికై	గురువులకై-గురులకై
పం.	గురువుకంటెఁ-గురునికంటెఁ	గురువులకంటెఁ-గురులకంటెన్
ష.	గురువునకుఁ-గురునికిఁ-గురునకుఁ	గురువులకుఁ-గురులకుఁ
	గురువుయొక్క-గురునియొక్క	గురువులయొక్క
స.	గురువునందు-గురునియందు	గురువులయందు
	గురునందు	గురువులందు
		గురులయందు
		గురులందు

ఇట్లు, శంభువు-విష్ణువు-బంధువు-విభువు-మొద —

ఊకారాంతము స్త్రీలింగము వధూశబ్దము, తెలుఁగున ఉకారాంత మగును.

	ఏకవచనము	బహువచనము
ప్ర.	వధువు	వధువులు
సం.	ఓవధువ	ఓవధువులార
ద్వి.	వధువును	వధువులను
స.	వధువునందు	వధువులందు

తక్కినవిభక్తు లూహించునది. ఇట్లు గోవు-భ్రూవు-సుభ్రూ

ఉకారాంతము నపుంసకలింగము కొలువుశబ్దము.

	ఏకవచనము	బహువచనము
ప్ర.	కొలువు	కొలువులు
ద్వి.	కొలువును	కొలువులను
తృ.	కొలువుచేతఁ(తోడఁ)	కొలువులచేతఁ
చ.	కొలువుకొఱకుఁ(కై)	కొలువులకొఱకుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పం.	కొలువువలనన్ (కంటెన్)	కొలువులవలనన్
ష.	కొలువునకున్ (యొక్క-)	కొలువులకున్
	కొలువులోపలన్	కొలువులలోపలన్
స.	కొలువునందు	కొలువులయందు

ఇట్లు-చెఱువు-బరువు-మందు-సందు- ఎచ్చు-తగ్గు-ముక్కు-తలుపు-కడుపు- మొద—సందర్భమునుబట్టి కొన్నిటికి సంబోధన ప్రథమా విభక్తి చేర్పవచ్చును.

ఎకారాంతము స్త్రీలింగము కన్నెశబ్దము.

	ఏకవచనము	బహువచనము
ప్ర.	కన్నె	కన్నెలు
సం.	ఓకన్నె	ఓకన్నెలార
ద్వి.	కన్నెను	కన్నెలను

సీతశబ్దమునకువలెనే దీనికిని విభక్త్యు లూహించునది. ఇట్లు పెట్టె గోనె-వన్నె-కోడె- మొద—

అకారాంతము నపుంసకలింగము జలశబ్దము.

	ఏకవచనము	బహువచనము
ప్ర.	జలము-జలమ్ము-జలంబు-	జలములు-జలమ్ములు జలంబులు
సం.	ఓజలమ	ఓజలములార
ద్వి.	జలమును	జలములను
తృ.	జలముచేతన్ (తోడన్)	జలములచేతన్
చ.	జలముకొఱకున్ (కై)	జలములకొఱకున్
పం.	జలమువలనన్ (కంటెన్)	జలములవలనన్
ష.	జలమునకున్ (యొక్క-లోపలన్)	జలములకున్
స.	జలమునందు జలమందు	జలములయందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జలమునన్ జలములందు

ఇట్లు-ఘనము-వనము-ఫలము-మొదలగు తత్సమములు, అద్దము-అందము-మొగము-కయ్యము-నేస్తము-మొదలగు నాచ్ఛికశబ్దములును జెప్పనగును.

ఔపవిభక్తికాంతములు కొన్ని—

కొన్ని నామములతుదనుండు-లి-లు-ల్లు-డు-రు-ఱు-ను-న్న-యి-మొదలగు వర్ణములకు, ఇ-టి-ంటి-తి-అనెడి వర్ణములలో నేదయిన యథాప్రయోగముగా నాదేశ మగుచుండును. అది ద్వితీయాదివిభక్తుల యేకవచనములయందే తెలుసుగాఁ గానవచ్చును. కావునఁ గొన్ని శబ్దముల ప్రథమైకవచన బహువచనరూపములును ద్వితీయతృతీయ సప్తముల యేకవచనములును చూపఁబడును. తక్కిన విభక్తులు వానినిబట్టి యూహింపవచ్చును. విశేషాంశములు శబ్దప్రకరణమునఁ దెలియును:

ప్ర. నాఁగలి-నాఁగళ్ళు; ద్వి. నాఁగటిని, తృ. నాఁగటిచేతన్-నాఁగటన్, స. నాఁగటియందు-నాఁగటన్- ఇట్లు- దోసిలి- గుప్పిలి-ఆఁకలి-కొడవలి-కౌఁగిలి- మొదలయినవి.

ప్ర. కాలు-కాళ్ళు; ద్వి. కాలిని, తృ. కాలిచేన్-కాలన్, స. కాలియందు-కాలన్-ఇట్లు-వ్రేలు-నూలు- మోఁకాలు- మొద—

ప్ర. విల్లు-విండ్లు; ద్వి. వింటిని, తృ. వింటిచేన్-వింటన్, స. వింటియందు-వింటన్-ఇట్లు-ముల్లు-పల్లు-ఇల్లు- మొదలయినవి—

ప్ర. త్రాడు-త్రాళ్ళు; ద్వి. త్రాటిని, తృ. త్రాటిచేన్-త్రాటన్-స. త్రాటియందు-త్రాటన్-ఇట్లు-గూఁడు-కూడు- బీడు-నాఁడు-వీడు- మొద—తృతీయాసప్తములయం దన్నిటికిని అకారము రాదు. అది తరువాతఁ దెలియును.

ప్ర. నీరు-నీళ్ళు; ద్వి. నీటిని-నీరిని, తృ. నీటిచేన్-నీరిచేన్, స. నీటి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యందు-సీటన్-సీరియందు, ఇట్లు-నోరు-గోరు-మొద—

ప్ర. ఏఱు-ఏళ్ళు, ద్వి. ఏటిని, తృ. ఏటిచేన్, స. ఏటియందు-ఏటన్-

ప్ర. చేను-చేయి; ద్వి. చేనిని, తృ. చేనిచేన్, స. చేనియందు-ఇట్లు-పేను-మేను-మొద—

ప్ర. మ్రాను-మ్రాఁకులు; ద్వి. మ్రానిని, తృ. మ్రానియందు తక్కినది చేనుశబ్దమునకు వలెనే. ఇట్లు-కలను-కెలను-కొలను-మొదలయినవి.

ప్ర. కన్ను-కన్నులు; ద్వి. కంటిని, తృ. కంటిచేన్ - కంటన్, స. కంటియందు-కంటన్, ఇట్లు-మిన్ను-మన్ను-జున్ను మొదలయినవి-

ప్ర. గోయి-గోతులు; ద్వి. గోతిని, తృ. గోతిచేన్, స. గోతియందు-గోతన్-ఇట్లు-నూయి-చేయి-నేయి-మొద—

వాక్యము

సూ:—కర్తృకర్మక్రియాదులకూడిక వాక్యము. ౧౧

ఆదిపదముచే విశేషణము అవ్యయము మొదలయినవి గ్రహింపఁదగును. వీనికూడికకే వాక్య మని పేరు.

సూ:—వాక్యమునందు స్వతంత్రముగా నుండునది కర్త యనఁబడును. ౧౨

అనఁగా, ధాతువు చెప్పునట్టి యర్థముగలపనిని చేయువానిని లేక చేయుదానిని తెలుపునట్టి పద మని యర్థము. అది వాక్యములో స్వతంత్రముగా నుండును గావున కర్త యగును.

ఉదా:—రాముఁడు రావణుని సంహరించెను.

ఇందు సంహరించుధాతువునకు చంపుట యర్థము. దానిని చేసినవాఁడు రాముఁడు. అతనిని దెలియఁజేయుపదము రాముఁడు. అది పైవాక్యములో స్వతంత్ర మయిన దగుటచే కర్త యైనది. ఇట్లే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆవు పాలిచ్చును. ఇందు, ఇచ్చుధాతువునకు ఇచ్చుట (ఈవి) అర్థము. దానిని చేయునది ఆవు-దానిని తెలియఁజేయుపదము ఆవు-అది పైవాక్యములో స్వతంత్రము గావునఁ గర్త యైనది.

*సూ:—క్రియాఫలమును బొందునది కర్మ. ౧౩

అనఁగా, ధాతువు చెప్పునట్టి యర్థముయొక్క- ఫలమును బెందువానిని గాని, చెందువానిని గాని తెలియఁజేయుపద మని యర్థము

ఉదా:—శ్రీరాముఁడు సీతను పెండ్లాడెను.

ఇందు పెండ్లాడుధాతువునకు వివాహము చేసికొనుట యర్థము దానిఫలమును బొందినది సీత. ఆమెను దెలుపుపదము సీత. కావున సీత యనుపద మిందు కర్మ యైనది. ఇట్లే యూహించునది.

సూ:—కర్త్రాదులలో నేదేని యొకటి లేనివాక్యము నుండును. ౧౪

కర్త కర్మ క్రియలలో నొకటి లేకయు వాక్య ముండుట కలదు. కాని, ఆలేనిపద మధ్యాహార్య మగును. లేనిపదము తెచ్చుకొనుట కధ్యాహారమనియు తెచ్చుకొనుపదమున కధ్యాహార్యమనియుఁ బేళ్ళు.

ఉదా—'వరమునఁ బుట్టితిన్ భరతవంశముఁ జొచ్చితిని.' భార—

ఈవాక్యములయందు నే ననెడిపద మధ్యాహార్యము.

ఆంజనేయుఁడు శ్రీరామునిదూత. ఇందు క్రియ లేదు. నీవు చెప్పితివి నేను వింటిని-ఇందు, కర్మపదములు లేవు. వానిని తెచ్చుకొని యర్థము చెప్పఁకొనవచ్చును.

---

(1) ధాత్వర్థవ్యాపారాశ్రయము కర్త. ప్రధానభూతధాత్వర్థ వ్యాపారాశ్రయత్వము స్వాతంత్ర్యము. క్రియయందు స్వాతంత్ర్యముచే వివక్షింపఁబడిన యర్థము కర్త.

* ధాత్వర్థఫలాశ్రయము కర్మ. అనుచుఁ గర్తృకర్మపదములకుఁ బాణినీయమున వ్యాఖ్యాతలు లక్షణములు వ్రాసిరి. ఇవి బాలురకు సులభముగాఁ దెలియ వని వీని యర్థము నేపైవిధముగా సూత్రించితిని. ఇవి కారకప్రకరణమున వివరింపఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—భూతార్థకాదిభేదమునఁ గ్రియ నాలుగువిధములు. * ౧౫

భూతార్థకము వర్తమానార్థకము భవిష్యదర్థకము—తద్ధర్మాద్యర్థకము అని తెలుఁగున క్రియ నాల్గుతెఱఁగుల నుండును.

సూ:—జరిగినకాలమును తెలుపునది భూతార్థకము. ౧౬

సూ:—జరుగుచున్నకాలమును దెలుపునది వర్తమానార్థకము. ౧౭

సూ:—జరుగఁబోవుకాలమును దెలుపునది భవిష్యదర్థకము. ౧౮

సూ:—తఱుచుగా మూఁడుకాలములను దెలుపునది. తద్ధర్మాద్యర్థకము. ౧౯

ఆశీరర్థకము మొదలయినవి తద్ధర్మమునఁ జేరును. క్రమముగా నుదాహరణములు.

రాముఁడు పూలతోఁటకు వెళ్ళెను.

సీత పూవులు కోయుచున్నది.

అతఁ డామెను జూచును.

వారికి సంతోష మదయించెడిని.

సూ:—మఱియు ప్రథమపురుషాదిభేదమునఁ గ్రియ మూఁడువిధములు.

ప్రథమపురుషక్రియ మధ్యపురుషక్రియ ఉత్తమపురుషక్రియ అని. క్రియాపదములతుద నుండు ఎను-తివి-తిని-మున్నగు క్రియావిభక్తులకు పురుషము లని పేరు. వానితోఁ గూడినవి యగుటచేఁ గ్రియాపదములకుఁ గూడ ఆపేళ్ళే కలిగినవి.

ఉదా—రాముఁడు వచ్చుచున్నాఁడు. నీవు చూచుచున్నావు. నేను చెప్పుచున్నాను.

సూ:—నీవు-మీరు- పదములు కర్త లగునపుడు క్రియ మధ్యమపురుష యగును- ౨౧

* క్రియాభేదములును వానివివరములును క్రియాప్రకరణమునఁ జూడనగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా—నీవు వచ్చితివి. మీరు వచ్చుచున్నారు. మొద—

సూ:—నేను- మేము-మనము-పదములు కర్త లగునపుడు క్రియ యుత్తమపురుష యగును. ౨౨

ఉదా—నేను చేయుదును-మేము చేయుదుము-మనము చేయుదము-

సూ:—తక్కినసర్వనామములు నామవాచకములు కర్త లగునపుడు క్రియ ప్రథమపురుష యగును. ౨౩

ఉదా—వాఁడు వచ్చెను- అది పోవుచున్నది. వీఁడు చూచెను. ఈమె చదివినది; సూర్యుఁ డుదయించును. వెలుఁగు రాఁగలదు. మొద—

[బాలురు క్రియలను గుర్తుపట్టుటకు భూతాద్యర్థకక్రియల సామాన్యరూపములు * మహదాదిభేదములతోఁ జూపఁబడుచున్నవి. విశేషములు క్రియాప్రకరణమునఁ దెలియును]

ఇచ్చు ధాతువు, భూతకాలము.

		ఏక.	బహు
మహత్తు	ప్రథమపురుష.	ఇచ్చెను	ఇచ్చిరి
		ఇచ్చినాఁడు	ఇచ్చినారు
మహతి	,,	ఇచ్చెను	ఇచ్చిరి
		ఇచ్చినది	ఇచ్చినారు
అమహత్తు	,,	ఇచ్చెను	ఇచ్చెను
		ఇచ్చినది	ఇచ్చినవి
మహత్తు	మధ్యమపురుష.	ఇచ్చితివి	ఇచ్చితిరి
		ఇచ్చినావు	ఇచ్చినారు
మహతి	,,	ఇచ్చితివి	ఇచ్చితిరి
		ఇచ్చినావు	ఇచ్చినారు

* మహదాదినిర్వచనము నామవాచకప్రకరణమునఁ గన నగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అమహత్తు	మధ్యమపురుష	ఇచ్చితివి	ఇచ్చితిరి
		ఇచ్చినావు	ఇచ్చినారు
మహత్తు	ఉత్తమపురుష	ఇచ్చితిని	ఇచ్చితిమి
	,,	ఇచ్చినాను	ఇచ్చినాము
మహతి	ఉత్తమపురుష	ఇచ్చితిని	ఇచ్చితిమి
	,,	ఇచ్చినాను	ఇచ్చినాము
అమహత్తు	ఉత్తమపురుష	ఇచ్చితిని	ఇచ్చితిమి
	,,	ఇచ్చినాను	ఇచ్చినాము

ప్రథమపురుష క్రియారూపములలో మాత్రము కొంచెము భేదము గనఁబడును. మధ్యమోత్తమపురుష క్రియారూపములు మూఁడింటియందును సమానముగానే యున్నవి. ఇట్లే వర్తమానకాలాదులఁ గూడ నుండు నని తెలియునది.

పలుకుధాతువు-వర్తమానకాలము.

మ	ప్ర. పు.	పలుకుచున్నాఁడు	పలుకుచున్నారు
మ.తి	,, ,,	పలుకుచున్నది	పలుకుచున్నారు
అమ	,, ,,	పలుకుచున్నది	పలుకుచున్నవి
మ	మ. పు.	పలుకుచున్నావు	పలుకుచున్నారు
మ.తి	,, ,,	పలుకుచున్నావు	పలుకుచున్నారు
అమ	,, ,,	పలుకుచున్నావు	పలుకుచున్నారు
మ	ఉ. పు.	పలుకుచున్నాను	పలుకుచున్నాము
మ.తి	,, ,,	పలుకుచున్నాను	పలుకుచున్నాము
అమ	,, ,,	పలుకుచున్నాను	పలుకుచున్నాము

* చేయుధాతువు. భవిష్యత్కాలము.

మ	ప్ర. పు.	చేయఁగలఁడు	చేయఁగలరు

* భవిష్యదర్థమునందు ధాతువునకు 'కల' అనుబంధముగాఁ జేర్చునట్టి యాచార మాంధ్రశబ్దచింతామణినాఁటినుండి వచ్చినది. నన్నయాదులనాఁడు చేయును-చేయుదురు-వంటివే భవిష్యదర్థకక్రియలు. అర్వాచీనసంప్రదాయమునుబట్టి యీ రూపము లిందు చూపితిని. క్రియాప్రకరణమున నీవిషయము విమర్శింపఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ.తి	,, ,,	చేయఁగలదు	చేయఁగలరు
అమ	,, ,,	చేయఁగలదు	చేయఁగలవు
మ	మ. పు.	చేయఁగలవు	చేయఁగలరు
మ.తి	,, ,,	చేయఁగలవు	చేయఁగలరు
అమ	,, ,,	చేయఁగలవు	చేయఁగలరు
మ	ఉ. పు.	చేయఁగలను	చేయఁగలము
మ.తి	,, ,,	చేయఁగలను	చేయఁగలము
అమ	,, ,,	చేయఁగలను	చేయఁగలము

కోరుధాతువు-తద్ధర్మకాలము.

మహత్తు	ప్ర. పు.	కోరును	కోరుదురు
మహతి	,, ,,	కోరును	కోరుదురు
అమహత్తు	,, ,,	కోరును	కోరును
	మ. పు.	కోరుదువు	కోరుదురు
	ఉ. పు.	కోరుదును	కోరుదుము

కోరుధాతువు-వ్యతిరేకతద్ధర్మార్థకము.

మహత్తు	ప్ర. పు.	కోరఁడు	కోరరు
మహతి	,, ,,	కోరదు	కోరరు
అమహత్తు	,, ,,	కోరదు	కోరవు
	మ. పు.	కోరవు	కోరరు
	ఉ. పు.	కోరను	కోరము

ప్రార్థనార్థకము - మధ్యమపురుషము - నీవు చేయుము - మీరు చేయుఁడు.

వ్యతిరేకప్రార్థనార్థకము-నీవు చేయకుము. మీరుచేయఁకుడు.

ఉభయప్రార్థనార్థకము-మనము చేయుదము.

విధ్యర్థకము-నీవు చేయునది. మీరు వ్రాయునది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

* ఆశీరర్థకము:—మేలు కలిగెడున్-కలుగుఁగాక.

ఇది విభక్తిప్రకరణము

నామవాచకప్రకరణము

సూ:—నామవాచక మయిదువిధములు. ౧

తత్సమాచ్ఛికరూపమయిన నామవాచకములు సంజ్ఞావాచకములు సామాన్యవాచకములు సముదాయవాచకములు ద్రవ్యవాచకములు గుణాదివాచకములు అని యైదువిధము లగుచున్నవి.

సూ:—ఒకప్రాణియొక్క కాని ఒకవస్తువుయొక్క కాని పేరు ప్రత్యేకముగాఁ జెప్పునది సంజ్ఞావాచకము. ౨

సూ:—సంజ్ఞ లేకవచనములు. 3

దేవమానవాది ప్రాణులకుఁ గాని వస్తువులకుఁ గాని పెట్టిన పేళ్ళు ఏకవచనములు గానే ప్రయోగింపఁబడును.

ఉదా:—శివుడు-పార్వతి-వాల్మీకి-నన్నయభట్టు-భారతము- గోదావరి-రాజమహేంద్రవరము-హిందూదేశము-ఇంగ్లండు-ప్రభవ - అశ్విని-చైత్రము-జనవరి-ఆదివారము-యజుర్వేదము - వ్యాకరణము-సూర్యుఁడు-భూమి-అమావాస్య-సన్నిపాతము - హిమాలయము-సంస్కృతము- తెలుఁగు-ఇంగ్లీషు-ఐరావతము — గాండీవము-ధర్మరాజు- మొద—

కృష్ణరాయలు-విద్యారణ్యులు- మొదలయినవానితుద బహువచనప్రత్యయ మున్నను అవి యొకనినే తెల్పును. అది గౌరవార్థకమైనబహువచన మనఁబడును.

---

* ఈ క్రియాపదములరూపములు క్రియాప్రకరణమున నిర్ణయింపఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఒకటే పేరు గలవస్తువు లనేకము లున్నపుడు-వెంకయ్యలు-రామచంద్రపురములు-అనిచెప్పుదురు. అపు డాబహువచనరూపములు సామాన్యవాచకము లగును గాని ప్రత్యేకసంజ్ఞలు కావు. ప్రత్యేకసంజ్ఞ యెపుడును ఏకవచనమునందే ప్రయోగింపఁబడును. శ్రీరాముఁడు శ్రీరాములు అని చెప్పుట విభక్తి జ్ఞానమున కని యెఱుంగునది.

సూ:—అందఱనుగాని అన్నిటినిగాని సమానముగాఁ జెప్పునది సామాన్యవాచకము. ౮

ఉదా:—మనుష్యులు-దేవతలు-రాక్షసులు - గంధర్వులు - యక్షులు-కిన్నరులు-విద్యాధరులు-సిద్ధులు; మృగములు-పక్షులు - కీటకములు-పురుగులు; కొండలు-ఏళ్ళు - ఊళ్ళు-పల్లెలు; ధాన్యములు-లోహములు-సస్యములు-చెట్లు మొద—

సూ:—ఒక్కొక్కజాతిని జెప్పునదియు సామాన్యవాచకమే. ౯

ఉదా:—హిందువులు-ఆంగ్లేయులు; ఆవులు-సింహములు; బ్రాహ్మణులు-శూద్రులు; చిలుకలు-పావురములు-పురుషులు-స్త్రీలు-మామిళ్ళు-పనసలు-చీమలు-పాములు-వరి-కంది; పెసలు-మొ-ధాన్యశబ్ద మేకవచనమం దున్నను విశేషణమును క్రియయును రెండువచనములందును వాడఁబడును.

ఉదా:—ధాన్యము మంచిది-ధాన్యము మంచివి; ధాన్యము పండెను-ధాన్యము పండినవి. మఱియు నేదో యొకధాన్యమునే చెప్పునపుడు ధాన్యశబ్దమునకు బహువచన ప్రత్యయము రాదు. అనేక ధాన్యములను జెప్పునపుడు 'నవధాన్యములు' అన్నట్లు బహువచనము వాడఁబడును.

పైవానిలో నొక్క ప్రాణిని ఒకవస్తువును తెలియఁజేయునపుడు మనుష్యుఁడు-కొండ-హిందువు-పురుషుఁడు-అని యేకవచనమే ప్రయోగింపవలెను. అపుడైనను అది సామాన్యవాచకమే. సామాన్యనామము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంజ్ఞనలె నిరర్థకము గాక కొంతవిశేషమును దెలుపఁగలదు.

ఉదా:—నది. ఇది నదుల కన్నిటికిని జెల్లును. మఱియు, కొండల యందు పుట్టి సముద్రములోఁ గలియు నీటివెల్లువ నది యనఁ బడు ననెడివిషయమును దెలియఁజేయును.

సూ:—కొండఱియొక్క కాని కొన్నిటియొక్క కాని సముదాయ మును జెప్పునది సముదాయవాచకము. ౬

ఒక్కజాతికిఁ జెందిన యనేక ప్రాణులను గాని అనేక వస్తువులను గాని ఒకరాశిగాఁ జెప్పునది యని యర్థము.

ఉదా:—సేన-మూఁక; సభ-రచ్చ; గుంపు-తండా; పరిషత్తు-బడి-మంద-తోఁపు; మొద—

సూ:—సమూహవాచక మొకప్పుడు సామాన్యవాచకము నగును.

ఉదా:—నాలుగుసేన లొక్కచోఁ గలిసెను. మూఁడుమందలు వచ్చినవి.

ఇందు, సేనలు-మందలు-అనుపదములు సామాన్యవాచకములు. ఒకజాతికి సంబంధించిన గుంపును జెప్పుపద మేకవచన మగునపుడు సముదాయవాచక మనియు, బహువచనమై యితరసముదాయము లను గూడఁ దెలుపునపుడు సామాన్యవాచక మనియు గ్రహించునది.

సూ:—వస్తువిశేషములను జెప్పుపదములు ద్రవ్యవాచకములు. ౭

పదార్థములలోఁ గొన్ని వాడుకనుబట్టి వేఱొక నామవాచక జాతిలోఁ జేరినట్లు కనఁబడుచున్నది. వానికి మనభాషలోఁ బెట్టఁదగిన యొకపేరు లేదు. కావున నట్టివాని నిందు ద్రవ్యము లని పేర్కొంటిని. ద్రవ్యములపేళ్ళు చెప్పునవి ద్రవ్యనామవాచకములు.

సూ:—ద్రవ్యవాచక మేకవచనమై యాజాతిద్రవ్యమును బోధించు నది యగును. ౮

ఉదా:—వెండి-రాగి-బంగారము-ఇనుము-గాలి-నీరు-మంచు- మబ్బు -

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మన్ను-రాయి-ఇసుక-కఱ్ఱ-పాలు-బియ్యము-అన్నము - ఉప్పు-బెల్లము-నేయి-నూనె-తేనె-కల్లు-మాంసము-పొగాకు - దూది-మొదలయినవి—

వెండి యెక్కడెక్కడ నున్నను, ఎంతెంత యున్నను, అది యంతయు వెండియే. బంగారుకణికను నూఱుముక్కలు చేసినను, ఒక్కొక్కముక్కయు ముక్క లన్నియుఁ గూడ బంగారమే యనఁబడును. అట్లే బెల్లము తేనె మొదలయినవి. ద్రవ్యమున కనేకత్వము లేదు. కాని వీనిలోఁ గొన్నిటికి బహువచనము లేక పోలేదు. అయినను, అవి ద్రవ్యవాచకములే.

ఉదా:—నీళ్ళు-రాళ్ళు-మొద—నీ రనెడియర్థమందే నీళ్ళని వాడుక. లెక్కింపఁ దగినన్ని చెప్పునపుడే రాళ్ళందురు. పెద్దమొత్తము చెప్పునపుడు రాయి యందురు. ఇల్లు కట్టుటకు రాయి ఇటిక కొంటిని" అని వాడుక. క్షీర మనునర్థమున, 'పాయి' యని యొకరు ప్రయోగించిరి. కాని యిది నిత్యబహువచనమని కొందఱందురు. అది శబ్దస్వభావము గావున నిందు బహువచనవివక్ష లేదు. మొత్తముమీఁద ద్రవ్యవాచకము లేకవచనము లనఁ దగును. పైయుదాహరణములనుబట్టి ద్రవ్యవాచకములను బరిశీలించునది.

సూ:—గుణాదులను జెప్పునది గుణాదివాచకము. ౧౦

ఆదిపదముచే స్వభావము-అవస్థ - భావార్థకము-ధాత్వర్థము-గ్రహింపనగును. ఇవి యన్నియు నొకప్రాణినో యొకవస్తువునో యాశ్రయించి యుండును గావున నొకతరగతిలోఁ జేరినవి.

ఒక్కొక్కవస్తువు నాశ్రయించి యనేకగుణము లుండును. దానిస్వభావము బహువిధముగా నుండును. దాని కనేకము లయిన యవస్థ లుండును. వానిలో నొక్కొక్కదానికొక్కొక్కపేరు గలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వానిని జెప్పునదే గుణాదినామవాచకము.

ఉదా:—తామరపువ్వు. ఎఱుపు లేక తెలుపు-మెత్తఁదనము-చక్కఁదనము - తావి-దానిగుణములు. గుండ్రన - దానియాకారము. ముడుచుకొనుట-వికసించుట-దానిక్రియలు. సంకోచవికాసము లవస్థలు కూడ నగును.

గుణములు:—తీపి-చేఁదు-ఉప్పన-పులుపు-ఒగరు - కారము - ఎఱ్ఱన - నలుపు-తెల్లన-పసుపు-పచ్చన-తెలివి - చుఱుకుఁదనము - పిఱికితనము-గట్టితనము ; కినుక-వీర్యము-ఔదార్యము-కీర్తి - ఈవి - హెచ్చు-తగ్గు-మంచి-చెడ్డ-కొద్ది-గొప్ప-మొద—

స్వభావములు;—ఎత్తు-పొడుగు-పొట్టి-లావు-గుండ్రన-వంకర-సన్నన - పలుచన-చిక్కన-మొద—

అవస్థలు:—బాల్యము-యౌవనము-చిన్నతనము-పడుచుఁదనము - మేలుకువ-కూరుకు-సుషుప్తి-చావు-మరణము- వెఱ్ఱి- మూర్ఛ - దుఃఖము-సుఖము- మొద—

భావార్థకములు:—కన్నెఱికము-చెలిమి-నుగఁటిమి-ధీరత్వము - రాజ్యము-గొప్పతనము. పైవానిలోఁ గొన్ని గుణము లగును.

ధాత్వర్థములు:—చేయుధాతువునర్థము చేయుట-ఇదియే ధాత్వర్థము. అనఁగా క్రియ లేక పని. ఇది వ్యతిరేకముగాఁ గూడనుండును.

ఉదా:—చేయుట, చేయమి-కోయుట, కోయమి- మొద—

చేఁత-రాక-ఓరిమి-నవ్వు-మొద లయిన దేశ్యకృదంతములును ధాత్వర్థనామవాచకములలోఁ జేరును. ఇట్టివానిలోఁ గొన్ని గుణస్వభావాదులలోఁ జేరినను జేరవచ్చును. కావుననే సమూహముగా గుణాదినామవాచక మను పేరు పెట్టఁబడినది. ఇట్లే గుణాదులను బరిశీలించునది. గుణాదినామవాచకములు తఱచుగా నేకవచనమునఁ బ్రయోగింపఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మఱికొన్ని నామవాచకములు

నిత్యైకవచనాంతములు

పైఁడి	కేలు	నిన్న	మొన్న
రేపు	వరి	పెసర	పాఁడి

నిత్యబహువచనాంతములు.

* ఇరులు	పాలు	వడ్లు	కందులు
కురులు	మనము	అన్ని	అందఱు

సూ:—సస్యవాచకములు నిత్యైకవచనములు, ధాన్యవాచకములు నిత్యబహువచనములు. ౧౧

ఉదా:— వరి-కంది-పెసర-జొన్న-మినుము - జనుము - మొదలయినవి చేలను తెలుపును. వడ్లు-కందులు-పెసలు-జొన్నలు-మినుములు-మొదలయినవి గింజలను దెలుపును.

నామవాచకములలింగములు

సూ:—స్త్రీ పురుష జడభేదము లింగము. ౧౨

ఈమె స్త్రీ-వీఁడు పురుషుఁడు-ఇది యచేతనము-అని వ్యవహరింపఁబడు భేదమును తెలియఁజేయునది లింగ మనఁబడును.

సూ:—అది సంస్కృతమున పుమాదిభేదమునఁ ద్రివిధము. ౧౩

ఆ లింగము సంస్కృతభాషలో, పుంలింగము - స్త్రీలింగము-నపుంసకలింగము-అని మూఁడువిధములు.

సూ:—సంస్కృతమున లింగము తఱచుగా నర్థాశ్రయము గాదు. ౧౪

దేవభాషలో లింగము శబ్దము నాశ్రయించి యుండును గాని తఱుచుగా నర్థము నాశ్రయించి యుండదు. అందుకుఁ గొన్ని యుదాహరణములు.

---

* ఇరులు-కురులు మొదలగు కొన్ని శబ్దములు ప్రాచీనభాషలో నేకవచనములు లువర్ణము తుదనుండుటచే నివి బహువచనములు గాఁ దరువాత గణింపఁబడ్డవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంస్కృ	లిం	అర్థ	సంస్కృ	లింగ	అర్థ
తరుః	పుం	చెట్టు	లతా	స్త్రీ	తీఁగ
దారాః	పుం	భార్య	కళత్రం	న	భార్య
మిత్రం	న	స్నేహితుఁడు	పాకః	పుం	వంట
గ్రామః	పుం	ఊరు	నగరీ	స్త్రీ	పురము

సంస్కృతశబ్దముల లింగము లీవిధముగా నర్థము నాశ్రయింపక తాలుమా అయి కనఁబడుటచేతనే మహాభాష్యకారులు "లింగ మశిష్యం లోకాశ్రయత్వా ల్లింగస్య" లౌకికశబ్దజాలము నాశ్రయించి యుండుటవలన లింగము శాసింపఁదగినది కాదని వక్కాణించియు న్నారు. అందుచే దాని ననుసరించి తెలుఁగున లింగములను నిర్ణ యింప వలనుపడక మనపూర్వలాక్షణికులు "స్త్రీతిర్యగ్జడవాచకములు వాని విశేషణములు అమహత్తులు, తక్కినవి మహత్తులు" అని వ్యాక రణకార్యముల కనుగుణముగా శబ్దవిభాగ మొనరించిరి. ఇటీవలఁ గొందఱు స్త్రీవాచకమునకు మహతి యనుపేరు పెట్టిరి కాని యీమ హదాది సంజ్ఞలు పుంలింగాదులకు సరిగావని యీక్రిందియుదాహర ణములవలనఁ దెలియుచున్నది.

౧. తరువు-మూర్ధము—ఇవి, అమహత్తులు-పుంలింగములు.

౨. మహతీవాచక మైనదారశబ్దము పుంలింగము—కళత్రము నపుం సకము.

౩. నదీ లతా—శబ్దములు, అమహత్తులు స్త్రీలింగములు.

౪. మిత్రము—మహద్వాచకము నపుంసకలింగము.

ఇట్లు శబ్దముల నాశ్రయించి యున్నలింగములను తెలుఁగునఁ బ్రాచీనవ్యాకరణకర్తలు నిర్ణయింపక పోవుటకుఁ గారణము సంస్కృ తమున లింగజ్ఞానమునకు విభక్తిప్రత్యయములు తోడ్పడునట్లు తెలుఁ గునఁ దోడ్పడక పోవుటయే యని తెలియుచున్నది. ఏసంస్కృతశబ్ద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున కైనను ప్రథమావిభక్తి యంతయుఁ జెప్పునప్పటి కాశబ్ద మేలిం గమో సాధారణముగాఁ దెలియును. తెలుఁగున నట్లు తెలియదు. డుప్రత్యయ మొకటి పుంలింగమును దెలుపును గాని యది యైనను సార్వత్రికము కాదు. ఇందుకుఁ గొన్ని యుదాహరణములు.

హరి—హరులు, వారి-వారులు, పని-పనులు, యువతి-యువతులు. భ్రాత-భ్రాతలు, మాత-మాతలు, అన్న-అన్నలు, గోడ-గోడలు. గురువు - గురువులు, వధువు - వధువులు, మధువు - మధువులు, మిత్రము-మిత్రములు, కళత్రము-కళత్రములు, వనము-వనములు,

పైనరుసలలోని పదములలో, ఇది యీలింగ మనుటకు విభక్తి ప్రత్యయ మేమైనఁ దోడ్పడుచున్నదా ? లేదు. కావుననే సంస్కృతము చదివినవా రైనను తత్సమపదముల లింగములను జెప్పుటలో భ్రాంతి పడుచుందురు. ఇందు కొకటి రెం డుదాహరణములు.

౧. రాముఁడు. పర్వతము. సంస్కృతమున నీరెండును పుంలింగములు. ము ప్రత్యయము సామాన్యముగా నపుంసకశబ్దములకుఁ జేరుటనుబట్టి పర్వతము నపుంసకలింగ మందురు.

౨. వాతాయనము గవాక్షము. రెంటికిని కిటికీ యని యర్థము సంస్కృతమున మొదటిది నపుంసకము, రెండవది పుంలింగము. ప్రత్యయభేదము లేదు గావున గవాక్షము గూడ నపుంసకమే యందురు.

పైని జెప్పినదానింబట్టి సంస్కృతవిభక్తులు లింగజ్ఞానమునకుఁ దోడ్పడునట్లుగాఁ దెలుఁగువిభక్తులు తోడ్పడవని తెలియుచున్నది గావునఁ దెలుఁగున లింగనిర్ణయమున కర్థమే గతి యని తేలినది.

అర్థమునుబట్టి లింగమును నిర్ణయించుటలోఁ గూడఁ గొన్ని వైషమ్యములు రాకపోవు గాని, యెట్లయినను అది యుచితము కాకున్నను, ఆంధ్రశబ్దజాలమునకు లింగములయేర్పాటు లేక పోవుట యుచి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తము గాదు కావునను ఈక్రిందివిధముగా మహదాదిసంజ్ఞలతో లింగ ములు నిర్ణయింపఁబడుచున్నవి. లింగములకంటె మహదాదిసంజ్ఞలే వ్యాకరణకార్యముల కెక్కువగా నుపయోగపడును గావున వానిని జక్కఁగాఁ బరిశీలించునది.

సూ:—లింగ మర్థాశ్రయమై స్త్రీపున్నపుంసకవిభాజక మగును. ౧౫

లింగ మర్థమునుబట్టి ఆఁడువారిని ఆఁడుజంతువులను, మగ వారిని మగజంతువులను, మగతనము ఆఁడుఁదనమును లేనిపదార్థము లను, వేఱుపఱచునది యగును.

సూ:—దేవమానవాదిపురుషవాచకములును వానివిశేషణములును పుంలింగములు మహత్తులు. ౧౬

ఆదిశబ్దముచే విద్యాధరాదిదేవయోనివిశేషులును దైత్యవిశేషు లును గ్రహింపఁదగుదురు. ఈదేవాదిజాతులలో మగవారిని జెప్పు శబ్దములును వానివిశేషణములును పుంలింగములు మహత్తులు నగును.

ఉదా:—బ్రహ్మ-అమరుఁడు - నరుఁడు-ధీరుఁడు - రాత్రిచరుఁడు-రక్క సుఁడు - గంధర్వుఁడు - రవి - కేతువు,- అయ్య-అన్న-పిత-భ్రాత- మగఁడు - తమ్ముఁడు - బల్లిదుఁడు - నేర్పరి - బిడ్డఁడు - కాఁపు - గొల్లఁడు-మిత్రము-మితురుఁడు-ఒజ్జ-వెజ్జు-కాఁపు-బంటు- మొ—

సూ:—పురాణప్రసిద్ధము లయిన యన్యజాతి పురుషవాచకములు వానివిశేషణములును బుంలింగములు మహత్తులు నగును. ౧౭

పూర్వసూత్రమునఁ జెప్పఁబడిన దేవాదులకంటె వే ఱయిన జాతులలోనివారై పురాణప్రసిద్ధు లైన పురుషులను జెప్పునవి గూడఁ బుంలింగములై మహత్తు లగును.

ఉదా:—హనుమంతుఁడు-వాలి-జాంబవంతుఁడు-గరుత్మంతుఁడు - సం పాతి-జటాయువు-వాసుకి-తక్షకుఁడు మొద—గరుడి యున్నగు తద్భవము లొకటి రెం డున్నను, ఇట్టివి తలఁచుగాఁ బత్నను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములే యగును.

సూ:—తిర్యగ్వాచకములు కొన్ని మహద్వివక్షయందు పుంలింగ ములు మహత్తులు నగును. ౧౫

తిర్యక్కు లనఁగా మృగపక్షిసరీసృపములు. ఇట్టివి తత్సమములై యుండును. వివక్షకుఁ గ్రియాపదము లొకగుర్తు.

ఉదా:—వానరుఁడు-నాగుఁడు; వృషభరాజు-గజేంద్రుఁడు మొదలగు రాజేంద్రపల్లభాదిశబ్దములు తునఁగలవి గూడ నిందు చేరును. వివక్ష లేనిచో వానరము-నాగము- అని యగును. అపుడవి అమహత్తులు ఉభయలింగములునగును. కైరఁడు- కత్తళఁడు- జన్నఁడు - మొదలయిన దేశ్యమృగవాచకములు పుంలింగ ములు లగును గాని మహత్తులుగావని యెఱుఁగునది.

సూ:—అప్రాణివాచకములైన కొన్ని తత్సమములు మహద్వివక్ష యందు పుంలింగములు మహత్తులు నగును. ౧౬

ఉదా:—అనిలుఁడు-అనలుఁడు- సముద్రుఁడు-మేఘుఁడు, హిమవంతుఁ డు-మైనాకుఁడు మొదల-వివక్ష లేనిచో, అనిలము-అనల ము- సముద్రము-మేఘము- హిమవంతము-మైనాకము- అని యగును. అపుడవి అమహత్తులు నపుంసకలింగములు నగును. తత్సమము లనుటచే, అనిలాదులయర్థము లిచ్చు గాలి-నిప్పు- కడలి-మొగిలు మున్నగునాచ్ఛికపదము లెన్నఁడును పుంలింగ ములు మహత్తులును గావని యెఱుంగునది.

సూ:—పురుషమృగాదివాచకములు పుంలింగములు, అమహత్తులు.

మృగపక్షిసరీసృపములలో మగవానిని జెప్పుశబ్దములు పుంలిం గము లగును గాని మహత్తులు గావు. అట్టివి, అమహత్తు లనఁబడును.

ఉదా:—ఐరావతము-ఉచ్చైశ్శ్రవము- కరి-వృషభము- మహిషము- మేషము- హరిణము-మయూరము, ఎద్దు-దున్న- పోతు-ఇత్తి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గిత్త-పుంజు-పొట్టేలు-కోడె-ఆఁబోతు-చింబోతు- మొ—

మేషి-హరిణి- మున్నగు స్త్రీలింగములు వేఱుగానున్నను, మేషము-హరిణము-మున్నగు కొన్ని తత్సమపదము లుభయలింగములు నగును. ఎనుము-గొఱ్ఱె- మొదలగు కొన్ని యాచ్ఛికములుగూడ నిట్టివి కలవు.

సూ:—దేవమానవాది స్త్రీవాచకములు వాని విశేషణములును స్త్రీ లింగములు మహతులు. ౨౧

ఉదా:—దేవి-అదితి-సరస్వతి-అరుంధతి- దార-కళత్రము- పెండ్లము- యువతి-కన్నె-రాణి-అమ్మ-అక్క-చెల్లెలు-దితి-రక్కసి-తాటక ఉమ-విద్యాధరి-కిన్నరి- నేర్పుకత్తె-చాకిత-మగువ-వగలాఁడి-మగ నాలు- మొదల—

సూ:—పురాణప్రసిద్ధము లయినయన్యజాతి స్త్రీవాచకములును వాని విశేషణములును స్త్రీలింగములు మహతులు. ౨౨

దేవమానవాది జాతులకంటె వేఱయిన జాతులలోనివారై పురాణప్రసిద్ధ లైనస్త్రీలను జెప్పునవి స్త్రీలింగములు మహతీసంజ్ఞ కలవియు నగును.

ఉదా:—అంజన-వినత-కద్రువు-ఉలూచి-రుమ- తార-సరమ- మొ—

ఇట్టివి తఱచుగాఁ దత్సమశబ్దములే యగును.

సూ:—మహతీవివక్షయందు కొన్ని తత్సమపదములు స్త్రీలింగములు మహతులు నగును. ౨౩

ఉదా:—గంగావసుంధరలు కుశలవులను బెంచిరి.

మురళా తమసలు సీతను గాపాడిరి.

రోహిణి చంద్రునికి మిక్కిలి ప్రియురాలు. మొద—

వివక్ష లేనిచో గంగాయమునలు కలిసినవి. రోహిణీకృత్తి కలు కనఁబడుచున్నవి. ఇత్యాదు లగును. అప్పుడివి స్త్రీలింగములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మహాతులు గూడఁ గా వసి యొఱుంగునది.

సూ:— స్త్రీమృగాదివాచకములు స్త్రీలింగములు అమహత్తులు. ౨౮

మృగపక్షి సరీసృపములలో, ఆఁడువానిని జెప్పునవి స్త్రీలింగము లగును గాని మహతులు గావు. అవి అమహత్తులు.

ఉదా:—తురగి-మయూరి-ఆవు-గేదె-భుజగి-పెట్ట-పెంటి-మేషి-పడ్డ-మహిషి-గోదిగ-కరిణి-హరిణి-పెయ్య-కరేణువు-మొద—

పెయ్య శబ్దమును కొన్నిజిల్లాలలో మగదూడకు ఆఁడు దూడకుఁ గూడ వాడుదురు. ఉదా—కోడె పెయ్య-పడ్డ పెయ్య. ఉత్తర మండలములలో నిది కేవల మాఁడుదానికే వాడఁబడును. ఇచ్చట దూడ పెంటికిని వాడఁబడును.

సూ:— దేవమానవాదిస్త్రీపురుషసామాన్యవాచక ముభయలింగము.

అది యథాప్రయోగముగా మహదాదిసంజ్ఞలను జెందును.

ఏశబ్దము స్త్రీపురుషులను సామాన్యముగాఁ జెప్పునో, అది ఉభయలింగ మగును. అది వాడుకనుబట్టి మహత్తు మహతి గూడ నగుచుండును. ఆభేదము విశేష్య విశేషణ క్రియాపదములవలన గ్రహింప నగును.

ఉదా:— దేవత-ప్రజ-జనము-అపత్యము-సంతానము-బంధువు-బందుగు-చుట్టము-మానిసి-బిడ్డ-పిల్ల-శిశువు-కవి-గొల్ల-వేలుపు- రక్కసి-మొద—

ఇంద్రుఁడు దేవత - గౌరి దేవత-దేవతలు పూజింపఁదగుదురు; ఆమె నీకు బంధువు- అతఁ డామెకు బంధువు; అతఁడు కవి. ఆమె కవి. ఇట్టి యుదాహరణములవలన మహదాదిభేదము గ్రహించునది. ఇవి పురుషవిశేషణము లగుచోఁ బుంలింగములును స్త్రీవిశేషణము లగుచో స్త్రీలింగములు నగును.

సూ:— మృగపక్షి సరీసృప స్త్రీపురుషసామాన్యవాచకములు ఉభయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లింగములు, అమహత్తులు. ౨౬

ఉదా:—గజము-గోవు-కుక్కుటము-కోకిలము - సర్పము- వృశ్చికము- ఏనుఁగు-పసరము-కోడి- కోయిల - పాము - తేలు - హయము- చిలుక-కోఁతి-చీమ-పసువు-పక్షి-కుక్క-నక్క- జింక- మొ—

గోవుశబ్దము ఆవునకే తఱచుగాఁ జెల్లుచున్నది. అయినను అది యుభయవాచకమే. * జింక, మగలేఁడి యని నిఘంటువులు చెప్పును. అయినను, అది రెంటికిని గూడ వాడఁబడుచున్నది. కావుననే మగ జింక ఆఁడుజింక యనువ్యవహారము గలిగినది. ఏశబ్దము ఆఁడుమగ భేదమును వివరింపఁజాలదో, అది యుభయవాచకమై యుభయలింగ మగును. ఉదా—చీమ- తేలు-చిలుక. ఆఁడు మగ భేదము తెలిసియు నే శబ్దమును రెండింటికిఁ గూడ వాడుదురో యది యుభయవాచక ముభయలింగ మనుట స్పష్టము- ఉదా—కుక్క-కోడి-గుఱ్ఱము- మేఁక. ఏది జాతివాచకముగా వాడఁబడునో యదియు నుభయలింగమే-ఉదా— మృగము-పక్షి-పిట్ట- మొ—

సూ:—తక్కినవి నపుంసకలింగములు అమహత్తులు. ౨౭

తక్కిన వనఁగా పైని జెప్పినయేతరగతిలోను జేరని వని యర్థము. అవి తరుగుల్మలతావాచకములు కేవలజడవాచకములు అవ యవవాచకములు గుణాదివాచకములు భూతాదివాచకములు మ న్నగునవి.

ఉదా:—తరువు- చెట్టు-లత. తీఁగ - పర్వతము-కొండ - గృహము-ఇల్లు గ్రామము - ఊరు - భూమి - నేల - జలము-నీరు - అగ్ని-నిప్పు- వాయువు-గాలి-ఆకాశము-చదలు - పాదము-కాలు-హ స్తము- చేయి-జ్ఞానము- తెలివి-దయ-కనికరము-విద్య-చేదువు- మొద-

---

* తాటాకుపుస్తకములలో చింక యని యున్నది. క్రమతమునీఁద జకారాదే శము వచ్చినరూపము జింక. అదియే వాడుకలోనికి వచ్చినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంతకు మున్ను చేసిననాలుగువిధములైన లింగనిర్ణయమును బట్టి బాలురయభ్యాసమునకై పుంలింగాదిభేదములతోను మహదాది భేదములతోనుకొన్నితత్సమాచ్ఛికపదము లుదాహరింపఁబడుచున్నవి. ఇందు, పుం-పుంలింగమునకు, స్త్రీ-స్త్రీలింగమునకు, ఉభ-ఉభయలింగమునకు, న-నపుంసకలింగమునకు, మ-మహత్తునకు, మ-తి-మహతికి, అమ-అమహత్తునకు గుర్తు లని యెఱుఁగునది.

౧. తత్సమములు-ప్రత్యయభేదము గలవి.

పుం.మ.	స్త్రీ.మ-తి.	పుం.మ	స్త్రీ.మ-తి
జనకుఁడు	జనని	శూద్రుఁడు	శూద్ర
సోదరుఁడు	సోదరి	నాయకుఁడు	నాయిక
పతి	పత్ని	భర్త	భార్య
విద్వాంసుఁడు	విదుషి.	బ్రాహ్మణుఁడు	బ్రాహ్మణి
రాజు	రాజ్ఞి	సుతుఁడు	సుత
శ్వశురుఁడు	శ్వశ్రువు	ఉపాధ్యాయుఁడు	ఉపాధ్యాయ
కర్త	కర్త్రి	పుత్రుఁడు	పుత్రి
నటుఁడు	నటి	చండాలుఁడు	చండాలి
క్షత్రియుఁడు	క్షత్రియ	బాలుఁడు	బాల
వైశ్యుఁడు	వైశ్య	యువ	యువతి
పితామహుఁడు	పితామహి	వృద్ధుఁడు	వృద్ధ
దేవుఁడు	దేవి	మాతామహుఁడు	మాతామహి

ఇందు, యువ-యువలు, అని చెప్పుట వీనుల కింపుగా నుండకపోవుటచేఁ గొంద ఱిపుడు దీనికి కప్రత్యయముచేర్చి యువకుఁడు. యువకులు-అని వాడుచున్నారు. అది తప్పు గాదు కాని, ప్రభుశబ్దమునకు స్త్రీలింగరూపము ప్రభ్వియై యుండఁగా, ప్రభ్వీణి యని వ్రాయుట మాత్రము ప్రామాదికమే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. తత్సమములు-రూపభేదము గలవి.

పుం.మ	స్త్రీ.మ-తి	పుం.మ	స్త్రీ.మ-తి
పురుషుఁడు	స్త్రీ	మాతులుఁడు	మాతృష్వస
పిత	మాత	పితృవ్యుఁడు	పితృష్వస
భ్రాత	స్వస	వరుఁడు	వధువు
పుత్రుఁడు	దుహిత	జామాత	స్నుష
పౌత్రుఁడు	నప్త్రి	భావుకుఁడు	వధూని-మొద-

౩. తత్సమములు-ప్రత్యయభేదము గలవి. మృగాది-

పుం.అమ	స్త్రీ.అమ	పుం.అమ	స్త్రీ.అమ
హరిణము	హరిణి	మయూరము	మయూరి
మహిషము	మహిషి	హంసము-హంస	హంసి
తురగము	తురగి	శుకము	శుకి
శ్వానము	శుని	కపోతము	కపోతి
మేషము	మేషి	భుజగము	భుజగి-మొద-

తురగము-హంస-మున్నగు పెక్కు పదము లుభయలింగములు గాను వాడఁబడును-

౪. పరస్పర వ్యతిరేకార్థకములు, నపుం-తత్సమ-అమ.

పుణ్యము	పాపము	గుణము	దోషము
రాగము	ద్వేషము	తేజస్సు	తిమిరము
దినము	రాత్రి	మైత్రి	శాత్రవము-మొ-

౫. అచ్ఛికములు- ప్రత్యయభేదము గలవి.

పుం. మ.	స్త్రీ. మ-తి	పుం. మ.	స్త్రీ. మ-తి.
దేవర	దేవేరి	కొమరుఁడు	కొమరిత
ఒడయఁడు	ఒడయురాలు	బిడ్డఁడు	బిడ్డ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రక్కసుఁడు	రక్కెస	చాకి	చాకిత
మిండఁడు	మిండత	మాలఁడు	మాలెత
పాఱుఁడు	పాఱుత	చెలికాఁడు	చెలికత్తె
గొల్లఁడు	గొల్లత	పేద	పేదరాలు
వియ్యము	వియ్యపురాలు	వగలాఁడు	వగలాఁడి

ఇత్యాదులు. బిడ్డ పిల్ల మొదలగు కొన్నిశబ్దములు తొల్లి స్త్రీలింగము లైనను వాడుకలో నుభయవాచకము లగుట, నుభయలింగము లైనవి. అందుచేతనే మగబిడ్డ, ఆఁడుబిడ్డ యనెడివ్యవహారము గలిగినది.

౬. ఆచ్ఛికములు-రూపభేదము కలవి.

పుం. మ.	స్త్రీ. మ-తి.	పుం. మ.	స్త్రీ. మ-తి.
తండ్రి	తల్లి	కొడుకు	కూఁతురు
అబ్బ	అమ్మ	పెనిమిటి	పెండ్లాము
తమ్ముఁడు	చెల్లెలు	బావ	వదినె
మామ	అత్త	అతఁడు	ఆమె
అల్లుఁడు	కోడలు	ఇతఁడు	ఈమె- మొద—

౭. ఆచ్ఛికములు- రూపభేదము గలవి. మృగాది

పుం. అమ.	స్త్రీ. అమ.	పుం. అమ.	స్త్రీ. అమ.
ఎద్దు	ఆవు	గోడా	గోడిగ
దున్న	గేదె	పుంజు	పెట్ట
పొట్టేలు	గొఱ్ఱె *	పోతు	పెంటి
చింబోతు	మేఁక *	కోడె	పెయ్య

* ఈవువ్వు గుర్తుగలవి యుభయవాచకములై యుభయలింగములు నగును. పోతు పెంటి శబ్దములు చేరుటచేఁ గొన్ని యుభయలింగశబ్దములు క్రమముగాఁ బుంలింగములు స్త్రీలింగములు నగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—ఎనుపోతు-ఎనుపెంటి-పోతుటేనుఁగు-పోతుటేఁగ-మేఁకపోతు-ఇత్యాదులు కవిప్రయోగసిద్ధములు. ఇందు ఉభయవాచకమునకు స్త్రీపురుషవాచకశబ్దములు చేర్చుటయుఁ గలదు.

ఉదా:—కోడిపెట్ట-కోడిపుంజు. అట్లే, ఆఁడు మగ శబ్దములు చేర్చుటయుఁగలదు. ఉదా—ఆఁడుకుక్క-మగకుక్క. ఆఁడుగుఱ్ఱము-మగగుఱ్ఱము, మొద—కొన్నిమండలములలో, ఆఁడేనుఁగును పిడియేనుఁ గందురు.

౮ ఆచ్ఛికములు- పరస్పరవ్యతిరేకార్థకములు. నపుం- అమ-

ఒప్పు	తప్పు	వెలుఁగు	చీఁకటి
కలిమి	లేమి	పగలు	రేయి
మంచి	చెడ్డ	మేలు	కీడు
పున్నెము	అన్నెము	చెలిమి	పగ-మొద—

౯. మానవాదివాచకములలో నుభయలింగములకు స్త్రీపురుషశబ్దములను, ఆఁడు మగ శబ్దములను జేర్చి చెప్పుట గలదు.

ఉదా:—స్త్రీసంతానము- పురుషసంతానము. ఆఁడుశిశువు-మగశిశువు. ఇత్యాదులూహ్యములు.

నామవాచకముల వాడుక

సూ:—ఎల్లనామవాచకములు కర్తృకర్మవిశేషణము లగును. ౨౮

ఇంతకు మున్ను చెప్పినయైదువిధము లైన నామవాచకములును వాక్యములయందు కర్తలు కర్మలు విశేషణములు నై వాడఁబడును. కాని సంజ్ఞావాచకము లరుదుగాను, తక్కినవి తఱచుగాను విశేషణము లగును.

నామవాచకములు కర్త కర్మ లగుట కుదాహరణము లిచ్చుట యనావశ్యకము కావున, విశేషణము లగుటకు మాత్రము కొన్ని యుదాహరణము లిచ్చెదను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧. సంజ్ఞా:—విదర్భదేశమును భోజరాజు పాలించెను.

ఇందు, విదర్భ-భోజ-పదములు సంజ్ఞావాచకము లయ్యును సామాన్యనామవాచకము లైన దేశ-రాజ-శబ్దములకు విశేషణము లైనవి. ఇట్లే యీక్రింది సమాసములలోని పూర్వపదములు సంజ్ఞా విశేషణము లగు నని తెలియునది.

వాల్మీకిమహాముని-రామాయణకావ్యము- కైలాసాద్రి-గంగా నది-వ్యాకరణశాస్త్రము-తెలుఁగుభాష-నన్నయకవి-స్వర్గలోకము- మొ

౨. సామాన్య:—బ్రాహ్మణకవి-మేఁకపోతు-కోడిపుంజు-వే విద్య-మామిడిచెట్టు-వరిచేను-శూద్రప్రభువు-మెట్టనేల - వెలఁగపండు శత్రురాజు-చెఱకువిల్లు-వెదురుగడ. మొద—

పైసమాసములలోని పదము లన్నియు సామాన్యనామవా కములు. మొదటిపదములు విశేణములు, రెండవపదములు విశేష్య ములు నయినవి. వ్యస్తములుగా నున్నయెడల, పైని జూపినసంజ్ఞాసా మాన్యవాచకవిశేషణము లన్నియు విశేష్యములే యగును.

౩. సముదాయ:—మందావులు, అనుచో 'మంద' సముదాయ వాచకమై 'ఆవులు' పదమునకు విశేషణ మైనది.

"మందాలన్ న్యర్బుదమట్ల-మిచ్చె విభుఁ డుద్యద్వైభ శ్రేణికిన్" భాగవ—

౪. ద్రవ్య:—వెండిపళ్ళెము-బంగరుగిన్నె-రాగిచెంబు- మంచి నీరు-ఉప్పురాయి - మొద— పైసమాసములలోని మొదటి పదము లన్నియు ద్రవ్యనామవాచకములు. ఇందు విశేషణము లైనవి. తుది రెండుసమాసములలోని తుది రెండుపదములు గూడ ద్రవ్యనామవా చకములే, ఇపుడు విశేష్యము లైనవి.

౫ గుణాదినామవాచకములు:—

నల్లకలువ వేఁడినీళ్ళు నేతబట్ట సుఖనిద్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఎత్తుగోడ	పంటనేల	చేతచెంబు	తీపిమాటలు
పొట్టిపిల్ల	పూతకొమ్మ	తియ్యమామిడి	మేలుపని
చలిగాలి	పోతవిగ్రహము	సన్నబియ్యము	మంచితెలివి-మొ

మొదటి మూఁడువరుసలలోని మొదటి పదములును నాల్గవ వరుసలోని పదములన్నియును, గుణాదివాచకములు. అన్నివరుసలలోను మొదటివి విశేషణములు. నల్ల-తెల్ల-మొదలయినవి విశేషణములై విశేష్యముల నంటియుండును. ఎఱుపు-నలుపు-మొదలైనవి విశేషణములై వేఱుగాఁ బ్రయోగింపఁబడును. వాఁడెఱుపు-వీఁడునలుపు-అని వాడుక గలదు. మొత్తముమీఁద ఆచ్ఛికములైన గుణాదినామవాచకములు తఱుచుగా విశేషణము లగును. వాడుకనుబట్టియుఁ బ్రయోగములనుబట్టియు విశేష్యవిశేషణ ధర్మములు తెలియునది.

ఇది నామవాచకప్రకరణము

సర్వనామవాచకప్రకరణము.

"నామవాచకమునకు బదులుగా వాడఁబడునది సర్వనామవాచకము" అని మున్ను లక్షణము చెప్పఁబడినది కాని, అన్ని-ఎంత-కొందఱు-రెండు ఇద్దఱు-మొదలయినవి నామవాచకములకు బదులుగా వాడఁబడవు. ఇవి వాక్యములందు కర్తలుగా నుపయోగపడుచుండినను, అధ్యాహార్యము లయినవిశేష్యములకు విశేషణములే యగును గాని, వాఁడు-ఆమె-అది-మొదలయిన వానివలెఁ బూర్వవాక్యమందలి నామవాచకములను జెప్పఁజాలవు. అయినను, ఇవి నామవాచకములను సూచించునవి కావున 'వాఁడు' మొదలగువాని వలె సర్వనామము లగుచున్నవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేశ్యముయొక్క వైచిత్ర్య మంతయు సర్వనామములతోను అవ్యయములతోను సంబంధించి యున్నది. ఇవి భాషకు మిక్కిలి యుపయోగకరములు.

ఇతరసంజ్ఞలవలెనేసర్వనామసంజ్ఞయుసంస్కృతమునుండి తెలుఁగునకు వచ్చినది కాని దీనికిందుసరియయినయర్థము లేదు. "సర్వాదీనిసర్వనామాని" సర్వశబ్దము మొదలుగాఁగలవిసర్వనామములనిపాణినివ్రాసెను. పైసూత్రమునే సరిగాఁ దెలిఁగించి 'అన్ని ప్రభృతులు సర్వనామము'లని చిన్నయసూరి వ్రాసెను. కాని సంస్కృతమున, సర్వ-విశ్వ-మున్నగుశబ్దములును, తెలుఁగున అన్ని-అందఱు-మున్నగుశబ్దములు నెట్లు సర్వనామ సంజ్ఞకలవి యగునో పైసూత్రములనుబట్టి తెలియరాదు. కావున నిట్టి శబ్దముల కిది యొకగుర్తు అనియే చెప్పవలసి వచ్చినది. అయినను, సర్వ-నామ=ఎల్లనామములను, వాచకము=బదులుగా నుపయోగింపఁబడియో సంబంధము కలిపియో చెప్పునది సర్వనామవాచకము. అని యొకవిధముగా వ్యుత్పత్తి చెప్పవచ్చును. రాముఁడు-రాజు- మొదలగు నెల్లమహన్నామములను జెప్పుటచే వాఁడు-అతఁడు- మొదలయినవి సర్వనామవాచకము లయినవి. సీత-రాణి- మొద లయినయెల్లమహతీ నామములను జెప్పుటచే, అది-ఆమె-ఈమె- మొదలయినవి సర్వనామ వాచకము లయినవి. వనము-ధనము- మొద లయిన యెల్లయమహన్నామములను జెప్పుటచే,అది-ఇది- మొదలయినవి సర్వనామవాచకము లయినవి. ఇట్లు సాదృశ్యమునుబట్టి విశేషణాది ధర్మములు గలవియు సర్వనామవాచక సంజ్ఞను బొందుచున్నవి. ఈసర్వనామవాచకమే సర్వనామ మనఁబడుచున్నది.

సూ:—సర్వనామవాచకము లైదువిధములు. ౧

దేశ్యము లైన సర్వనామవాచకములు, పురుషసర్వనామములు నిర్దేశకసర్వనామములు సంబంధసర్వనామములు ప్రశ్నవాచకములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్యావాచకములు అని మైదువిధము లగును. తత్సమ తద్భవ సర్వనామములుగూడఁ దెలుఁగునఁ గొన్ని కలవు. అవి కొన్ని యుదాహరించి పిదప దేశ్యసర్వనామము లుదాహరింతును.

తత్సమసర్వనామములు:—సర్వము-విశ్వము (సమస్తము) ఉభయము-ఉభయులు; అన్యుఁడు-అన్య-అన్యము; ఇతరుఁడు-ఇతర-ఇతరము; ఏకము-శతము-సహస్రము; ద్వితయము-త్రితయము- మొదలయినవి. మఱియు, త్వత్-యుష్మత్-మత్-అస్మత్-భవత్-ఏతత్-యత్-తత్ మొదలయినవి శబ్దాంతరములతోఁ గలిసి తెలుఁగునఁ జేరును. త్వదాజ్ఞ - యుష్మత్కీర్తి-మత్కులము-తద్గుణము మొద—

తద్భవసర్వనామములు:—ఇవి కొన్ని సంఖ్యావాచకములు మాత్రమే తెలుఁగునఁ గనవచ్చును. ఎక్కటి-ఎక్కము (ఒకటి) సత (ఏడు) పనస (ఏఁబది) మొద—

దేశ్యసర్వనామములు:—పురుషసర్వనామములు.

సూ:—మధ్యమోత్తమపురుషక్రియలకు కర్త లగునట్టి నీ-మీ-నా-మా-మన- శబ్దములు పురుషసర్వనామములు. ౨

మధ్యమపురుషక్రియలకు కర్త లగు నీవు మీరు, ఉత్తమపురుషక్రియలకుఁ గర్తలగు నేను మేము మనము, అనునవి పురుషసర్వనామము లనఁబడును. వీని కిది ప్రత్యేకసంజ్ఞ.

మనము-అనునది 'నీవు నేను' పదముల కేకముగా వాడఁబడు నిత్యబహువచనాంతమైన సర్వనామము. ఇందు మొదటియంశము నీవు. రెండవయంశము నేను. రెండవయంశమునుబట్టి దీనిక్రియ యెప్పుడును ఉత్తమపురుషమే యగును. కావున, నీ-మీ-శబ్దములు మధ్యమపురుషసర్వనామములనియు, నా-మా-మన-శబ్దము లుత్తమపురుష సర్వనామము లనియుఁ జెప్పఁదగును. ఇవి యన్నియు మహదర్థకములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మహత్త్వర్థకములు అమహదర్థకములు గూడ నగును.

ఉదా:—నీవు చెప్పితివి- మీరు చదివితిరి- నేను చేసితిని- మేము వచ్చితిమి- మనము వింటిమి- మనము పోవుదము. మొద—

సూ:—తక్కినవి ప్రథమపురుషసర్వనామములు నగును. 3

వాఁడు-ఆమె-అందఱు-ఒకటి- ఇద్దఱు- మొదలయిన యితర సర్వనామము లన్నియుఁ బ్రథమపురుషక్రియలకు కర్త లగుటచేఁ బ్రథమపురుషసర్వనామము లని చెప్పఁదగును గాని, యిది వీనికిఁ బ్రత్యేకసంజ్ఞ కాదు. సముచ్చయమునుబట్టి వీనికి నిర్దేశకసంబంధాది సంజ్ఞలు గూడఁ గలుగును. ప్రథమపురుషసర్వనామములు కొన్ని మహదాదిభేదములతో నుదాహరింపఁబడును. పుంలింగ స్త్రీలింగములందు బహువచనరూపములు సమానముగా నుండును.

ఏక. మ.	ఏక. మ-తి-	బహు-మ-మ-తి.	ఏక-అమ-బహు-
వాఁడు-అతఁడు	అది - ఆమె	వారు	అది - అవి
వీఁడు - ఇతఁడు	ఇది - ఈమె	వీరు	ఇది - ఇవి
ఎవఁడు-(ఎతఁడు)	ఏది - ఏమె	ఎవరు	ఏది - ఏవి
ఒకఁడు	ఒకతె	ఒకరు	ఒకటి - ఒకట్లు

పుం. స్త్రీ. బహు—అందఱు - ఇందఱు-ఎందఱు-కొందఱు-పెక్కండ్రు-పలువురు- మొద—

నపుం. బహు—అన్ని- ఇన్ని- ఎన్ని-కొన్ని-పెక్కు-పెక్కులు మొద—

సూ:—తాను-శబ్దము త్రిలింగము, సంశ్లిష్టవాక్యమున నుత్తమపురుష క్రియకుఁ గూడఁ గర్త యగును. ౪

ఉదా:—ఏక—తాను. బహు—తాము- తారు-తమరు.

ఇవి మూఁడులింగములు నగును. రెండువాక్యములు కలిసిన వాక్యమందు ఉత్తమపురుషక్రియలకును గర్త లగును. సాధారణముగాఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రథమపురుషక్రియలకుఁ గర్త లగును.

ఉదా:—సీత తాను బంగారులేఁడిని జూచితి నని రామునితోఁ జెప్పెనుఁ

ఇందు, చూచితిని అనుక్రియకు 'తాను' కర్త.

తాను వచ్చెను-తాము చెప్పిరి-ఇందు ప్రథమపురుషక్రియలకుఁ గర్తలైనవి.

సూ:—అతఁడు మొదలయినవి యీషద్గౌరవార్థకములు, ఆయన-ఆమె మొదలయినవి గౌరవార్థకములు, వారు మొదలయినవి స్త్రీపురుషసామాన్య బహుత్వబోధకములు గౌరవార్థకములును, వాండ్రు మొదలయినవి స్త్రీపురుషసామాన్యనీచత్వ మిత్రత్వ బోధకములు, వాఁడు-అది-మొదలయినవి వేఱుగాఁ బ్రయోగించునపుడు నీచత్వమిత్రత్వబోధకములు. ౫

క్రమముగా నుదాహరణములును, ఎవఁడు మున్నగువాని రూపాంతరములును చూపఁబడును.

ఉదా:—౧. అతఁడు - ఆతఁడు - అతగాఁడు - ఆతగాఁడు. *

ఇతఁడు - ఈతఁడు - ఇతగాఁడు - ఈతగాఁడు.

ఎతఁడు - ఏతఁడు - (ఎవఁడు - వేఁడు - ఏఁడు - ఏవాఁడు- ఎవ్వఁడు-ఎవ్వాఁడు.)

౨. ఆయన-ఈయన-ఏయన.

ఆమె-ఆయమ-ఆపె-ఆయప-ఆకె-ఆయక-ఆబిడ-ఆవిడ.

ఈమె-ఈయమ-ఈపె-ఈయప-ఈకె-ఈయక-ఈబిడ ఈవిడ-

ఏమె-ఏయమ-ఏపె-ఏయప-ఏకె-ఏయక-ఏబిడ-ఎవతె.

3. వారు-వారలు, వీరు-వీరలు, వేరు-ఏరు, ఏవారు-ఏవారలు, ఎవ్వారు-ఎవ్వారలు.

---

* ఆతను—ఇతను—శబ్దములు శిష్టులవాడుకలోఁ గలవు గాని పూర్వకవిప్రయోగములు కనరావు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౭. వాం(డ్రు-వీం(డ్రు-ఎవం(డ్రు-ఏవాం(డ్రు-ఎవ్వాం(డ్రు-ఎవ్వం(డ్రు.
౫. వా(డు-వీ(డు-ఎవ(డు-ఎవ్వ(డు, అది-ఇది-ఎవతె.

ఆయన్న-ఆయమ్మ-ఆయప్ప-ఈయక్క-ఏబిడ్డ-మొదలగు శబ్దములే, ఆయన-ఆయను-ఏబిడ-మొదలగురూపములను జెంది స్వార్థములను విడిచి గౌరవార్థకములైన సర్వనామములైనవి. ఆవిడ-ఈవిడలు, ఆబిడ ఈబిడల రూపాంతరములు. కొన్ని యెడల వకారబకారములు పరస్పర మాదేశము లగును.

అది మొదలగు సమహదర్థకముల రూపాంతరములు:—

ఏక	బహు
అద్ది-ఆయది-అయ్యది	అవ్వి-ఆయవి-అయ్యవి
ఇద్ది-ఈయది-ఇయ్యది	ఇవ్వి-ఈయవి-ఇయ్యవి
ఎది-ఎద్ది-ఏయది-ఎయ్యది	ఎవి-ఎవ్వి-ఏయవి-ఎయ్యవి

3-౭-౫-సూత్రములక్రింద నుదాహరించిన వన్నియు(బ్రథమ పురుషక్రియలకు(గర్త లగును.

సూ:—ఏమి, ఏది యనునర్థమున సర్వనామము నిత్యైకవచనము జోప విభక్తికాంతము. ౬

ఉదా:—ఏమిటి-ఏటికి-ఏటిమాట-ఏమికులము మొద-

సూ:—పలు-శబ్దమునకు మహన్మహాత్మ్యార్థమున బహువచనము కలదు. అమహదర్థమున వ్యస్తప్రయోగము లేదు. ౭

ఉదా:—పలువురు. పలువిధములు-పలుతెగలు-మొద-

సూ:—ఒకప్రాణినిగాని ఒకవస్తువునుగాని నిర్దేశించి చెప్పునది నిర్దేశక సర్వనామము. ౮

నామవాచకమునకు బదులుగా వాడ(బడునదియై దానిని సూచించునదియే నిర్దేశక మగును.

ఉదా:—వా(డు-అత(డు-వీ(డు-ఇత(డు-ఆమె-ఈమె; అది-ఇది-మొ-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వీనిరూపాంతరములు బహువచనములు గూడ గ్రాహ్యములు. వాఁడు వచ్చెను. వీఁడు పోవుచున్నాఁడు. అనువాక్యములలోని వాఁడు వీఁడు పదములు క్రమముగా విషయమునకు సంబంధించిన దూరస్థుని సమీపస్థుని నిర్దేశించి చెప్పుచున్నవి. ఇట్లే తక్కినవానిం గూర్చి గ్రహించునది.

సూ:—అల్ల-ఇల్ల-ఉల్ల-ఇవియును నిర్దేశకసర్వనామములు. ౯

ఇందు మొదటిది దూరస్థుని, రెండవది సమీపస్థుని, మూఁడవది దూరము దగ్గఱ గాక నడుమ నున్నవానిని నిర్దేశించి చెప్పును. ఇవి నామవాచకాదుల నంటియుండును గాని వేఱుగా నుండవు.

ఉదా:—అల్లవాఁడు-అల్లఁడుగో-అల్లది- మొద-

"మనవార లెల్లన ల్లామెడ నున్నవారు పదమాయని" చంద్రశే—ఇల్లిఁడుగో-ఇల్లిదిగో-ఇల్లవీఁడు. ఇప్పటిపండితులు ప్రయోగించిరి ఉల్లయనుటకు భారతప్రయోగములు. అర-6-154.

"ఉల్లకాంచనరథముపై నున్నవాఁడు-ఉల్లపద్మాకరముపొంతనుండి నిన్న" ఇది యిపుడు వాడుకలో లేదు గాని తక్కినవి గలవు.

సూ:—తదాద్యర్థకములతో సంబంధించు యదాద్యర్థకములు సంబంధసర్వనామము లనఁబడును. ౧౦

తత్-సర్వ- మొదలగువానియర్థ మిచ్చు-వాఁడు-అన్ని- మొదలయినవి తదాద్యర్థకములు. యత్-కియత్-మున్నగువాని యర్థ మిచ్చునట్టి ఎవఁడు-ఎంత- మొదలయినవి యదాద్యర్థకములు. ఒకవాక్యమునందు వాడు మొదలగువానితో సంబంధము గల ఎవఁడు మొదలయినవి సంబంధసర్వనామము లనఁబడును.

ఉదా:—ఎవఁడు-ఎవతె-ఏది-ఎందఱు-ఎంత-ఎన్ని-ఎవరు- మొద-

ఎవఁడు చేసికొన్నకర్మము వాఁడే యనుభవించును. ఎన్ని చెప్పిన నన్నియుఁ జేయును. ఎంత యున్న నంతే చాలును. ఎవతె చెప్పి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నో దానినే యడుగుదు.—

ఎవతెశబ్దమున కిరువదిరెండురూపములు కలవు:—ఎవతె-ఎవ్వతె-ఎవ్వరిత-ఎవ్వర్త-ఎవ్వత-ఎవత-ఎవ్వరితి- ఎవ్వర్తి-ఎవ్వతి-ఎవరితి- ఎవర్తి-ఎవతి-ఎవ్వరితె-ఎవ్వర్తె-ఎవరితె-ఎవర్తె-ఎవ్వర్తుక-ఎవ్వతుక- ఎవర్తుక ఎవతుక-ఎవరిత-ఎవర్త-

సూ:—కిమాద్యర్థకములు ప్రశ్నవాచకములు. ౧౧

సంస్కృతమున, కిమ్-కియత్ మొదలగు శబ్దములయర్థము లిచ్చునట్టి, ఎవఁడు-ఎవతె-ఎది-ఎందఱు-ఎన్ని-ఎంత- మొదలయినవి ప్రశ్నవాచకము లనఁబడును. అడుగుటను తెలుపునవి యని యర్థము. ఇవి యదాద్యర్థకములుగా పూర్వసూత్రమునఁ జెప్పఁబడినవి. సంస్కృతమునం దున్నయదాది కిమాదిభేదము తెలుఁగున లేదు. యదర్థమునందును కిమర్థమునందును గూడ ఎవఁడు-అనుపదమే వాఁడఁబడును. కావున వాడుకనుబట్టి యిది యీయర్థమును దెలుపు నని గ్రహింపవలెను. "ఎవఁడు వచ్చెనో నాకుఁ దెలియదు" ఇందు, ఎవఁ డనుదానికేపురుషుఁడని యర్థము గావున నిది యదర్థకము. "ఆవచ్చినవాఁ డెవఁడు" ఇది ప్రశ్నము కావున నిందలియెవఁడు, కిమర్థకము. పదమొక్కటియే యిట్లర్థభేదముఁ జెందుచున్నది. కావుననే దీనిని గొందఱు యత్కిమర్థక మనిరి. మఱి కొన్నియుదాహరణములు.

ఎందఱో వచ్చిరి. ఎందఱు వచ్చిరి? ఎంత యున్నను లాభము లేదు. ఎంత యున్నది? ఎవ రిచ్చిరి? ఎవ రిచ్చినదియుఁ దెలియదు. మొదలయినవి.

సూ:—యదర్థమునందును కిమర్థమునందును గూడ, ఏకవచనమునకు బదులుగా గౌరవార్థకమై 'ఎవరు' పదము వాడఁబడును.

ఉదా:—నేఁటిసభ కధ్యక్షుఁ డెవరో తెలియదు. అతఁ డెవరు? మీ రెవరు? మొద-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"కరుణా శాలివి నీవెవ్వరు నాపాలింటను గల్గురంగపతివో తండ్రీ" విప్రనా-

సూ:—సంఖ్యను జెప్పునవి సంఖ్యావాచకములు. ౧౩

ఇవి సంఖ్యార్థకములు సంఖ్యేయార్థకములు అని రెండువిధములు. లెక్కను మాత్రము తెలుపునవి సంఖ్యార్థకములు. అనఁగా, అంకెలు.—ఒకటి- రెండు- మూఁడు- పది- నూఱు- వేయి- మొద—

సూ:— కేవలసంఖ్యావాచకములును అమహదర్థకములు నయిన ఒకటిమొదలు తొమ్మిదివఱకుఁ గలశబ్దములకు, సంఖ్యావాచక విశేషణములతో నన్వయించునపుడు బహువచనము బహుళముగా నగును. ౧౪

అనఁగా, ఎక్కాలు చెప్పునపుడు గుణించునపుడు సంఖ్యలకు బహువచనము కల దనుట.

ఉదా:—రెం డొకట్లు రెండు. రెండు రెళ్ళు నాలుగు. మూఁడు మూళ్ళు తొమ్మిది- మొ-తక్కినప్పుడు బహువచనము రాదు.

ఉదా—గజ మొకటి. అశ్వములు రెండు. మొద—

ఒక్కశబ్దమున కమహదర్థము నందును డువర్ణకము వచ్చును.

ఉదా—"మృగ మొకండు కంటఁ బడియె."

సూ:—పది మొదలగువానికి బహువచనము గలదు. ౧౫

ఉదా:—పదులు- నూఱులు- వేలు- పదివేలు- వందలు- మొద—

సంఖ్యావాచకము లమహదర్థకము లగు నపుడు ఏకవచనమందున్నను బహుత్వమునే తెల్పును. అపుడు విశేషణక్రియాపదములు బహువచనము లగును.

ఉదా:—ఆబండిగుఱ్ఱములు రెండును బలము గలవి. ఆవులు నాలుగు వచ్చుచున్నవి. అవి వైదు మొక్కలు- మొ—

కావున రెండు- మూఁడు- మొదలయినవి సంఖ్యేయార్థము లగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నపుడు బహుత్వబోధకములే యగుచున్నవి.

సూ:—తిర్యగ్జడములను స్త్రీపురుషులను లెక్కించునపుడు చెప్పఁబడు సంఖ్యావాచకములే సంఖ్యేయార్థకము లనఁబడును. ౧౬

అమహత్తులను లెక్కించునపుడు సంఖ్యలరూపము మాఱదనియు, మహతీమహత్తులను లెక్కించునపుడు మాఱు ననియుఁ దెలియును ది.

ఉదా:—అమ—బండ్లు రెండు వచ్చినవి. గుఱ్ఱములు నాలుగు వెళ్ళినవి. మొదలయినవి

మ-తీ.మ—స్త్రీ లిద్దఱు వచ్చిరి. పురుషులు నలుగురు వెళ్ళిరి. మొదలయినవి.

సూ:—ఒక్కశబ్దముతక్కఁ, దక్కిన సంఖ్యేయార్థకము లన్నియు నుభయలింగములు నిత్యబహువచనాంతములు నగును. ౧౭

'ఒక్క' శబ్దము మహదాదిభేదముల ననేకరూపములొందును తక్కిన సంఖ్యేయార్థకము లయిన-ఇద్దఱు-ముగ్గురు- మొదలయినవానికి గూడఁ గొన్ని రూపాంతరములు గలవు కాని, యవి స్త్రీలను పురుషులను గూడఁ దెలుపునవి యగుటచే నుభయలింగము లగును. రెండు మూఁడు మొద లయినవి నపుంసకలింగములే.

ముందుగా, ఒక్కశబ్దమునకు మూఁడులింగములందును గల రూపభేదములను జూపి తరువాత రెండు ఇద్దఱు మున్నగుశబ్దముల నుదాహరించెదను.

ఒక్కశబ్దము, ఏకార్థకము-ప్రథమావిభక్తి రూపములు

మహ—ఒకఁడు-ఒక్కఁడు ; ఒకరు-ఒకండ్రు-ఒక్కరు-ఒక్కండ్రు

ఒకొఁడు-ఒక్కొఁడు ; ఒకొరు-ఒకొండ్రు-ఒక్కొరు-ఒక్కొండ్రు

ఒకరుఁడు-ఒక్కరుఁడు ; ఒకరులు-ఒకళులు-ఒకళ్ళు-ఒక్కరులు-ఒక్కళులు-ఒక్కళ్ళు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఒకొరుఁడు-ఒక్కొఁరుఁడు ; ఒకొరులు-ఒకొళులు-ఒకొళ్ళు-

ఒక్కొరులు-ఒక్కొళులు-ఒకొళ్ళు

ఒకరువుఁడు-ఒక్కరువుఁడు ; ఒకరువులు-ఒక్కరువులు

ఒకొరువుఁడు-ఒక్కొరువుఁడు ; ఒకొరువులు-ఒక్కొరువులు

ఒరుఁడు-ఒరువుఁడు ; ఒరులు-ఒరువులు

ఒండు-ఒడ్డు ; ఒండులు-ఒండ్లు-ఒడ్డులు-ఒడ్లు

మహత్యం—ఒకరిత-ఒకర్త-ఒకర్తు-ఒకర్తుక-ఒకత-ఒకతుక-ఒకొరిత-ఒకొర్త-ఒకొర్తు-ఒకొర్తుక-ఒకొత-ఒకొతుక-ఒక్కరిత-ఒక్కర్త-ఒక్కర్తు-ఒక్కర్తుక-ఒక్కత-ఒక్కతుక-ఒక్కొరిత-ఒక్కొర్త-ఒక్కొర్తు-ఒక్కొర్తుక-ఒక్కొత-ఒక్కొతుక-ఒకరితి-ఒకర్తి-ఒకతి-ఒకొరితి-ఒకొర్తి-ఒకొతి-ఒక్కరితి-ఒక్కర్తి-ఒక్కతి-ఒక్కొరితి-ఒక్కొర్తి-ఒక్కొతి-ఒకరితె-ఒకర్తె-ఒకతె-ఒకొరితె-ఒకొర్తె-ఒకొతె-ఒక్కరితె-ఒక్కర్తె-ఒక్కతె-ఒక్కొరితె-ఒక్కొర్తె-ఒక్కొతె-ఓర్త-ఓర్తి-ఓర్తు-ఓర్తుక - ఇవి యేఁబదిరెండు రూపములు.

అమ—ఒకటి-ఒకొటి-ఒక్కటి-ఒక్కొటి-ఎక్కటి.

ఒకఁడు-ఒకొఁడు-ఒక్కఁడు-ఒక్కొఁడు-ఒండు.

సంఖ్యావాచకమైన యీశబ్దమునకు (ఒక్కటి) బహువచనరూపము లేదని చిన్నయసూరి వ్రాసెను గాని, ఎక్కాలు చెప్పునపుడు (రెండొకట్లు రెండు) కలదని యింతకు మున్న తెల్పితిని.

పైని జూపినమహతీవాచకరూపము లన్నింటికి సనఁగా, ఒకరిత-ఒకతె-మొద లగువానికి బహువచనమందు మొదటఁ జూపిన ఒకరు మొద లగు మహద్వాచకరూపములే వచ్చును. ఒక్కశబ్దము యొక్క భిన్నభిన్నరూపములు కొన్ని పద్యకావ్యములందు గణయతిప్రాసముల కనుగుణముగాఁ బూర్వకవులు కల్పించిన వనుటచే వచన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములఁ గాని వాడుకలోఁ గాని యట్టివి కనరావు.

ఒరుఁడు శబ్దమున కొక్కఁ డనునర్థమును కొందఱు లక్షణ కర్తలు చెప్పిరి కాని దీని కితరుఁ డనునర్థమే ప్రాచీనగ్రంథములలోఁ గనవచ్చును.

నిరూపింపకుండఁగాఁ జెప్పునపుడు, ఒకశబ్దము వెనుక, 'ఒకాను' చేరిన రూపములు-ఒకానొకఁడు-ఒకానొకతె-ఒకానొకటి. అమహదర్థమునందు, ఒకానొకఁడనియుఁ గొందఱు ప్రయోగించిరి. ఈశబ్దమునకుఁ గూడ మున్ను చూపిన ఒక్కశబ్దముయొక్క రూపము లన్నియుఁ గలుగును. ఒకానొక్కఁడు-ఒకానొక్కతి-ఒకానొక్కటి-ఇత్యాదులు యథాప్రయోగముగా గ్రాహ్యములు,

సూ:—ఒక్కశబ్దమున కర్థవిశేషములందు మఱికొన్ని రూపభేదములు గలవు. ౧౫

ఉదా:—ఒంటి=నన్నొంటిఁ జేసి పోయిరి. ఒరిమ=ఐకమత్యము. ఒండొరున్=ఒకరి నొకరు, పరస్పర మనుట. ఒకయట్ట యనుటకు, ఒంటట్ట యనునట్లే ఓరట్ట యనియు వాడుక కలదు. రెండు రెట్లు=ఇబ్బడి-ఇనుమడి-ఇమ్మడి; మూఁడు రెట్లు=ముబ్బడి-ముమ్మడి; నాలుగు రెట్లు=నలుమడి ఇవి పూర్వకావ్యశాసనాదుల నున్నవి. ఇట్లే సంఖ్యావాచక విశేషములను ప్రాచీన శాసనకావ్యాదులవలనను లోకవ్యవహారమువలనను గ్రహించునది.

ఒండొరు-ఒండొరులు-అను ప్రథమావిభక్త్యంతరూపములను పరస్పర మనెడియర్థమున నిప్పటివారు పెక్కుండ్రు ప్రయోగించుచున్నారు. అది సరి గాదు. ఈరూపములు ప్రాచీనగ్రంథములం దెందును గనరావు. ఒండొరున్-ఒండొరులన్-ఒండొరులతోన్-మొదలగు రూపములు ప్రయోజ్యములు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—కొన్ని యాచ్ఛికశబ్దములందు మొదట నుండని గకారమునకు వకారము వైకల్పికముగ నగును.

ఉదా:—ఇరుగురు-ఇరువురు, నలుగురు-నలువురు, నూఱుగురు-నూఱ్వురు, పలుగురు-పలువురు, తోఁగ-తోఁవ, పగలు-పవలు, ప్రోగు-ప్రోవు, ఈగి-ఈవి, అగు-అవు, తగులు-తవులు, మొ—

'కొన్ని' యనుట యీసూత్రము సార్వత్రికము గాదనుటకు. నగ-పగ-మొగము-సగము-తెగ-వగ-వాఁగు-రాగు-రాగి- మొద లగు ననేక శబ్దములలోని గకారము వకారము కాదు. "మొదట నుండని" యనుటచే, గాలి-గుఱ్ఱము-గీము-మొదలగు వానిలోని పదాద్యగకారము వకారము కా దని తెలియునది. అపదాద్యగకార మైనను వకార మగుటకు వాడుకయే శరణము.

ఈక్రింద నుదాహరింపఁబడు సంఖ్యేయవాచకములలోని గకారమునకు యథాప్రయోగముగా వైకల్పికముగా వకారాదేశము చేసి పఠింప నగును. కాని అయిదుగురు మొదలగు కొన్నిటి గకారము మాత్రము వకారము కాదు. వందమీఁద 'గురు' చేరదు. 'ఒక్క' శబ్దము యొక్క రూపాంతరములను యథాప్రయోగముగాఁ గూర్చుకొనునది.

మఱియు పది-ఇరువది మొదలగు వానికి మహన్మహత్యర్థము లందు వాడుకలోను ఆధునికగ్రంథములలోనుగూడ 'మంది' శబ్దము చేరుచున్నది. కావున మందిశబ్దము చేరినరూపములు గూడ సంఖ్యేయ వాచకములుగా గణింపఁదగును. పూర్వ్వ గుర్తు గలరూపములు శ్రీనాథాదికవులు వాడినవానికిఁ దుల్యములును శిష్టవ్యవహారసిద్ధములు నగుటచే సాధువు లని గ్రహింపఁదగును.

అమ-	మ-మతి.	అమ-	మ-మతి-
రెండు	ఇద్దఱు-ఇరుగురు ఇరువురు	పదునాఱు పదియాఱు	పదునాఱుగురు పదియాఱుగురు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూఁడు	మూఁగురు- ముగ్గురు	పదాఱు	పదాఱుగురు
	మువ్వురు-ముగురు	పదునేడు	పదునేడుగురు
నాలుగు	నలుగురు- నలువురు	పదియేడు	పదియేడుగురు
అయిదు	అయిదుగురు	పదేడు	పదేడుగురు
ఏను	ఏగురు-ఏవురు	పదునెనిమిది	పదునెనమండ్రు
ఆఱు	ఆఱుగురు- ఆర్వురు		పదునెనమండుగురు
ఏడు	ఏడుగురు-ఏడ్వురు	పందొమ్మిది	పందొమ్మండ్రు
ఎనిమిది	ఎనమండ్రు		పందొమ్మండ్రుగురు
	ఎనమండుగురు•	ఇరువది	ఇరువండ్రు
తొమ్మిది	తొమ్మండ్రు	ఇరువై	ఇరువైమంది
	తొమ్మండుగురు•	•ఇరవై	ఇరవైమంది
పది	పదుగురు - పదురు-	ముప్పది	ముప్పండ్రు
	పదుగుండ్రు	ముప్పై	ముప్పైమంది
	పదుండ్రు- పదిమంది	నలువది	నలువండ్రు
పదునొకటి	పదునొకరు	•నలబై	నలబైమంది
	పదునొకండ్రు	ఏఁబది	ఏఁబండ్రు
పదనొకండు	పదనొకండ్రు	ఏఁబై	ఏఁబైమంది
•పదకొండు	పదకొండుగురు	అఱువది	అఱువండ్రు
పండ్రెండు	పన్నిద్దఱు	•అఱవై	అఱవైమంది
	పన్నిరుగురు	డెబ్బది	డెబ్బండ్రు
•పన్నెండు	పన్నెండుగురు	డెబ్బై	డెబ్బైమంది
పదుమూఁడు	పదుమూఁగురు	ఎనుబది	ఎనుబండ్రు
	పదుముగ్గురు	ఎనుబై	ఎనుబైమంది
	పదుముగురు	•ఎనబై	ఎనబైమంది
•పదమూఁడు	పదముగ్గురు	తొంబది	తొంబండ్రు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పదునాలుగు	పదునలుగురు	తొంబై	తొంబైమంది
	పదునల్వురు	నూఱు	నూఱుగురు
పద్నాలుగు	పద్నాలుగురు		నూర్వురు-
పదునేను	పదునేగురు		నూరుమంది
	పదునేవురు	వంద	వందమంది
పదునైదు	పదునైదుగురు	వేయి	వేగురు- వేయిమంది
పదేను	పదేవురు	పదివేలు	పదివేగురు
పదిహైదు	పదిహైదుగురు		పదివేలమంది

పై వానిలో శిష్టసమ్మతము లైనట్టి పుంవ్వగుర్తు గలశబ్దముల రూపసిద్ధికై సూత్రములు కల్పించుట యనావశ్యకము. అయినను వానింగూర్చి యించుక వివరించెదను. ఇరువై-అఱువై-అనుప్రయోగములు పూర్వకావ్యములం దున్నవి. „ఇరువై నాలుగుమూళ్ళమేర” కాశీఖం—„ఇరువై పంబశరంబులేసె” వరాహ-ఆయతిగతినిలనూటిరువై యెనిమిది” సరసభూ— “మహోహోర్యాంతరాళంబునం, దఱువై యోజనముల్” వరాహ “తొమ్మిదినూఱులు తొంబై తొమ్మిది”

గ.సా-*ఇరువై-అఱువై-నలుబై-మొదలగుశబ్దములలోని ఉకారము క్రమముగా అకారగమైన దనుట తెల్లము.

• అయిదుగురువలె-ఎనిమిదిగురు కావలసియుండగా, ఎనమం డ్రురూప మెట్లు సిద్ధించి సాధు వయ్యెనో, అట్లే ఎనమండుగురు,

*ఇప్పటికి నాలుగువందల సంవత్సరములకు వెనుకటి వైనకొన్ని శాసనములలో ముఫై-నలుభై-అఱువై-ఇరవై-ఎనభై-డెభై-ఏంభై-మొదలగురూపములు కనవచ్చు చున్నవి. శా-శకము ౧౧౯౧-మొదలుగా౧౫౦౦వఱకు.గలశాసనములలో(బై రూపములున్నవి. ఇట్టిరూపములు „దక్షిణదేశశాసనావళిలోను గలవు.”

•కొన్ని మండలములలో, అయిదుమంది-తొమ్మిదిమంది యనెడివాడుకయుం గలదు-దీనినిబట్టి పది-యిరువది మున్నగుశబ్దముల మీఁద నే కాక, పదికి లోపలనుండు రెండు మొదలగువానిమీఁద(గూడ మందిశబ్దము చేరుట గల దని తెలియవచ్చును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రూపమును సిద్ధించి సాధు వగుచున్నది. వాడుకలోను గ్రంథముల లోను ఎచ్చటను వినఁ గన రాని ఎనమండ్రుగురు శబ్దము నిప్పుడు కొంతమంది ప్రయోగించుచున్నారు. అది తప్పు గాని, ఎనమండుగురు తప్పు కాదు. ఇట్లే పదకొండు-పన్నెండు మొద లయినవియు సాధువు లగును. పదనొకండు- పదమూఁడు-పదముగురు-అనురూపములు లక్షణములాదు.. కావ్యములందును గలవు. •

కొన్ని సంఖ్యల విశేషరూపములు.

రెండు+ఏను= ఈరేను = పది ; రెండు + ఆఱు = ఇరాఱు - ఈరాఱు=పండ్రెండు; రెండు+ఏడు=ఈరేడు=పదునాల్గు; ఆఱును+ ఒకటి=ఆఱున్నొకటి ; రెండు+నూఱులు=ఇన్నూఱు ; మొద లయినవి గ్రాహ్యములు. కొంద ఱిపుడు ఇన్నూఱు లని బహువచనము ప్రయోగించుచున్నారు. అది ప్రామాదికము. ఇట్టి సమాసపదము లేకవచనము లే యగును.

సూ:—కొన్ని సంఖ్యావాచకములకు మహద్విశేషణము లగునప్పుడు గూడ నమహద్రూపములు భారతాదులఁ గనవచ్చు చున్నవి.

ఉదా:—బ్రాహ్మణు లతిపుణ్యు లెనిమిదివేలు, యతులు పదివేలు అనురు లఱువదివే లుందురు. అబ్జనాభులు నూఱు నైదుపదులు (నూటయేఁబదిమంది) ఇత్యాదులు. ఇట్లు మహతీవిశేషణము లగు నపుడు గూడ నమహద్రూపము లే యగును. పిల్లలు రెండువందలు స్త్రీలు నాలుగువందలు వచ్చి రనియుఁ బ్రయోగింపనచ్చును, కాని యిట్టిప్రయోగములకు విశేషవ్యాప్తి

• ఎనిమిది తొమ్మిది బదియుఁ బదనొకండ్పం డ్రెండుగాఁ గఁదగనేర్పడుచున్—ప్రబంధరా—: 67ప.

ద్విప్త్సంచక్వచి బిష్టంస్యాదప్యమహా పవిశక్తితా—అథర్వ—ఉదా—ముప్పది-పదమూఁడు—ఒ. టరి—ఒంటివాఁడు—వ్యాఖ్యా—పదముగురు. ఉ. రామా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేదు. మఱియు,పది-వంద-నూఱు-వేయి మొదలగు సంఖ్యా వాచకములే యిట్లు విశేషణములైనఁ గావచ్చునుగాని పదికి లోపలనుండు సంఖ్య లట్లుకావు. బ్రాహ్మణులు నాలుగు-యతులు మూఁడు- స్త్రీ లెనిమిది - అనెడివాడుకయు లేదు. ప్రయోగ ములును లేవు.

ఈక్రింద నుదాహరింపఁబడునవి విశేషణధర్మము గలవి యయ్యుఁ బ్రథమపురుషక్రియలకుఁ గర్తలు గా నుపయోగపడుచు నామవాచకములను సూచించును. ఇందు కొన్ని మున్నుదాహరిం చినశబ్దములు కూడ నుండును.

సూ:—అంత-ఇంత-ఎంత-కొంత-శబ్దములు పరిమాణ కాలార్థకములు అనుపదార్థకములు నగును. ౨౧

క్రమముగాఁ బ్రయోగము లుదాహరింపఁబడును.

„పరిమా—.ప్రయోగవిభవ మింత యం తని పొగడ నే నెంతదాన" కొంత ద వ్వరిగి చూచెద"—కాలా—„వాసుదేవుఁడు వచ్చునంతకు—కుంతి యింతకున్ బడుగయి—.ఎంతకుఁ గాచి యుండెదను—నిరీక్షించి నంతఁ గొంతకు వచ్చెను" భార—

సూ:—అంత-ఇంత-అన్ని-ఇన్ని-అందఱు-ఇందఱు-మొదలగు కొన్ని సముచ్చయ మైన ‚ఉఁ'తోఁ గలిసి సర్వార్థకము లగును.

ఉదా:—అంతయున్ = అది యెల్లను, ఇంతయున్ = ఇది యెల్లను, „అంతవృత్తాంతము విని" వృత్తాంత మంతయును విని యని యర్థము. ఇంత నిక్కువం బెబ్బంగిన్ " ఇది యెల్ల నిజ మని యర్థము. ఈ రెండుచోట్లను సముచ్చయము సంధివశమున లోపించిన దని తెలియునది.

సూ:—అంత-ఇంత-లకు, అది-ఇది-యర్థములును కలవు. ౨౩

ఉదా:—"అంతకంటె నెగ్గు...కాంతాదులతోడిపొందు"

"ఇంతకంటెఁ బ్రెం పెయ్యది? " భార-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ఎంతకున్, ఉన్ - ఏని - ఓ - చేరినపుడు మిక్కిలి యనునర్థము వచ్చును. ౨౮

ఉదా—"అంతిపురముచుట్టుతీకం బెంతయుఁ గీడు"—నీ కెంతేని యాప్తుండు—ఎంతో సంతోషము నొందెను"—భార—

అంత-ఇంత-శబ్దముల కింకను విశేషార్థములు గలవు. వానిని నిఘంటువులవలనఁ దెలియునది. పైనాలుగుశబ్దములకును అంతతోఁ- అంతకంటెన్-ఇంతకున్-ఎంతకున్-ఇంతలోన్ - కొంతలోపలన్ అనున ట్లేకవచనమందు గొన్ని విభక్తులు గనవచ్చును. అంత-ఇంత-ఎంత-లకుఁ బ్రథమాబహువచనమును గలదు.

,, అంతలు చేసి పోనడిచి యక్కట సంజయు చేత—తలపం గూడునె యింత లేసి దొరలీసైన్యంబు—ఎంత లాపద లయ్యెను నెఱుకపడవు'' భార-కొంత లనెడి ప్రయోగము కనఁబడ లేదు,

సూ:—అన్ని-ఇన్ని-ఎన్ని - కొన్ని-శబ్దములు సంఖ్యాద్యర్థకములు, అమహదర్థకములు, నిత్యబహువచనాంతములు. ౨౯

అంత-మొదలగు శబ్దముల కివి బహువచనాదేశము లయిన రూపము లనియు ఏకవచనము లనియు, శబ్దరత్నాకరము చెప్పుచున్నది గాని యది సమీచీనము కాదు. అంత-ఇంత; అన్ని-ఇన్ని- ఇవి సర్వార్థమున సరిపడుచున్నను తక్కినయర్థములందు వానికిని వీనికిని సంబంధము లేదు. అవి యన్నియు విశేషముగా కాలార్థమును జెప్పును. ఇవి యన్నియు సంఖ్యార్థమును జెప్పును. ఇది మిక్కిలి విలక్షణమైన యర్థభేదము. పైగా వానికి అంతలు-ఇంతలు-ఎంతలు- అని బహువచన రూపములు గనఁబడుచుండఁగా, నివి వానికి మరల బహువచనాదేశరూపము లనుటయు సమంజసము గాదు. ఏకవచనములే యై వానికి బహ్వర్థమును జెప్పుచున్న వని తలంత మన్న, ఏకవచనము నందే యర్థభేదముతో నొకశబ్దమునకు రెండురూపము లున్నవనుట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుక్తము గాదు. ఇఁకనో అన్ని-మొదలగువానికిని అందఱు-మొదలగువానికిని సంబంధ మున్నమాట నిజము. అర్థవిశేషములతో నుదాహరణములు:—

అన్ని=అంతసంఖ్యగలవి, అన్నియున్ = అవియెల్ల; ఇన్ని=ఇంతసంఖ్యకలవి, ఇన్నియున్=ఇవియెల్ల; ఎన్ని=ఎంతసంఖ్యకలవి, అవియెన్ని?; కొన్ని=కొంతసంఖ్యకలవి.

వీని కన్నిటికిని క్రియ బహువచనమునఁ బ్రయోగింపఁబడుటయు వీని బహువచనాంతత్వమును విశదపఱచుచున్నది.

ఉదా:—అన్ని యున్నవి. ఇన్ని లేవు. ఎన్ని వచ్చినవి. కొన్నిపోయినవి. ఇత్యాదులు. కావున నివి నిత్యబహువచనాంతము లనుట యుక్తము.కొన్నిమండలములలో ఎన్నిమంది ఇన్నిమంది యను వాడుకయుఁ గలదు.

సూ:—అందఱు-ఇందఱు - ఎందఱు - కొందఱు - శబ్దములు, అన్ని మొదలగువాని మహతీమహాదర్థకరూపములు నిత్యబహువచనాంతములు నగును. ౨౮

ఉదా:—అందఱు = అంతసంఖ్య కలవారు, అందఱున్=వారెల్లరు; ఇందఱు=ఇంతసంఖ్యకలవారు, ఇందఱున్=వీరెల్లరు;ఎందఱు=ఎంతసంఖ్యకలవారు- ఎంతమంది?; కొందఱు = కొంతసంఖ్య కలవారు.

స ర్వ నా మ ము ల వా డు క

సూ:—సర్వనామములకు సంబోధనప్రథమావిభక్తి తప్పఁ దక్కిన విభక్తులు నామవాచకములకుం బోలె యథాప్రయోగముగా నుండును. ౨౯

ఉదా:—వారు-వీరు-నిన్నున్-నాచేతన్-ఎవరికొఱకున్ - దానివలనన్-అతకంటెన్-అందఱికిన్-అన్నిటియందు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇతరశబ్దములతోఁ జేరి యున్నపుడు, వాఁడు-అది-శబ్దములకు మాత్రము సంబోధనప్రథమావిభక్తియు వచ్చును.

ఉదా:—ఓచిన్నవాఁడా! ఓచిన్నదానా! ఇత్యాదులు.

సూ:—పురుషసర్వనామములును నిర్దేశక ప్రథమపురుషసర్వనామములఁ గొన్నియు కర్తృకర్మములును, తక్కిన వన్నియుఁ గర్తృకర్మవిశేషణములు నగును. ౭౮

నీవు-నేను-తాను-వాఁడు-ఆమె-వీఁడు-ఈమె-ఎవఁడు-ఎవతె-ఏది-అది-ఇది-ఈశబ్దములు వాక్యములందు కర్తలు కర్మలు మాత్రమగును. విశేషణములు కావు. వాఁడు-అది శబ్దములు మాత్రము విశేషణపదములతోఁ జేరి విశేషణము లగును.

ఉదా:—పెద్దవాఁడు-పెద్దది-ఇత్యాదులు.

తక్కిన వనఁగా, ఒక్కఁడు-ఒక్కతె-రెండు-ఇద్దఱు-అంత-అన్ని అందఱు మొదలయినవి విశేషణములు గూడ నగును.

ఉదా:—నీ వొక్కఁడవు-ఒక్కవనము-రెండునదులు-ఇద్దఱురాజులు-ఇన్ని మాటలు-అంతపని-మొద—

సూ:—ఆ-ఈ-ఏ- విశేషణములు నగుచున్నవి. ౭౯

'సర్వనామము లయిన యీమూఁడు శబ్దములు తెలుఁగున నిపుడు విశేషణములుగా వాడఁబడుచున్నవి.

ఉదా:—ఆమాట-ఈబాలుఁడు-ఏకథలు-మొద—

ఇది సర్వనామప్రకరణము.

విశేషణప్రకరణము

'నామవాచకముయొక్క గుణమును దెలుపునది విశేషణ'మని మున్ను లక్షణము చెప్పఁబడినది కాని నామవాచకములకే కాదు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రియలకును విశేషణములు గల వనియు, విశేషణములు గుణములనే కాక ద్రవ్యములను క్రియలను (వ్యాపారములను) కూడఁ జెప్పు ననియు నీప్రకరణమునఁ దెలియును.

సూ:—విశేష్యము భేద్యము, విశేషణము భేదకము. ౧

విశేష్య మనఁగా నామవాచకము. గుణాదులచే భేదింపఁదగి నది విశేష్య మనియు, గుణాదులను భేదించునది విశేషణ మనియు నర్థము.

నామవాచకప్రకరణమునఁ జెప్పఁబడిన గుణవాచకములు, తెలుపు-శౌర్యము-తెలివి-మొదలగు గుణములను జెప్పును. ఇందు చెప్పఁబోవు గుణవాచకములు - తెల్లని-బల్లిదుఁడు-ప్రాజ్ఞుఁడు-అనుచు విశేష్యములగుణములను విశదీకరించును.

నామవాచకములు కొన్ని సర్వనామవాచకములు గూఁడ గొన్నియెడల విశేషణములుగూడ నగు నని చెప్పి కొన్నియుదాహరణములు వెనుకటి ప్రకరణములందు చూపితిని. ఇందు కేవలము విశేషణధర్మము కలవి మాత్రమే యుదాహరింతును. అక్కడక్కడ కొన్ని విశేష్యధర్మము గలవియు నుండవచ్చును.

సూ:—విశేషణము లాఱువిధములు. ౨

గుణాదివాచకములు, ద్రవ్యవాచకములు, క్రియావాచకములు, సంఖ్యావాచకములు, క్రియాజన్యములు, క్రియావిశేషణములు-అని.

ఇందు, జాతిసంజ్ఞావాచకవిశేషణములు చేరవు. 'బ్రాహ్మణ మంత్రి' యనుచో, బ్రాహ్మణపదము మంత్రియొక్కజాతిని దెలుపుచు జాతివాచకవిశేషణ మయిన దనియు, 'గంగానది' యనుచో, గంగా పదము నదియొక్క పేరు చెప్పుచు సంజ్ఞావాచకవిశేషణమైన దనియు గ్రహించునది. తక్కిన వన్నియు గుణద్రవ్యాదివాచకములలోఁ జేరును గావున, గుణాభావమును జెప్పునది గుణవాచకములలోను,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్రవ్యాభావమును జెప్పునవి ద్రవ్యవాచకములలోను జేరి, విశేష్యము లనుబట్టి లింగవచనాదులయెడ మార్పు చెందును. ఇందుకుఁ గొన్ని యుదాహరణములు.

విరాగుఁడు - విరాగ - విరాగము; నిష్కాముఁడు - నిష్కామ- నిష్కామము; బుద్ధిహీనుఁడు-బుద్ధిహీన-బుద్ధిహీనము- మొదలయినవి గుణవాచకవిశేషణములలోఁ జేరును. నిర్ధనుఁడు - నిర్ధన - నిర్ధనము; దరిద్రుఁడు-దరిద్ర-దరిద్రము (సంసారము) మొదలయినవి ద్రవ్యవాచకములలోఁ జేరును. 'గుణాది' యన్నచోట ఆదిపదముచే-స్వభావము-అవస్థ-శక్తి-సామ్యము- మొదలైనవి గ్రహింపనగును.

సూ:--విశేషణముల లింగవిభక్తివచనములు విశేష్యమునుబట్టి మాఱు చుండును. 3

కొన్ని అమహదర్థకవిశేష్యములు బహువచనమం దున్నను, వానివిశేషణము లేకవచనమం దుండవచ్చును. ఈయంశములు కారక ప్రకరణమునఁ దెలియఁగలవు. ఇట్లు మాఱునట్టివానికి విశేష్యనిఘ్నము లని పేరు. అనఁగా, లింగాదులయెడ విశేష్యములకు లోఁబడియుండు నవి యని యర్థము. ఈసూత్రము తత్సమశబ్దములకే విశేషముగా వర్తించును. ఆచ్ఛికములకుఁ దఱచుగా వర్తింపదు.

ఉదా:—గుణాదివాచకవిశేషణములు- తత్సమములు.

మ	మ,తి-	అమ.	మ.
సుందరుఁడు	సుందరి	సుందరము	బుద్ధిమంతుఁడు
ప్రియుఁడు	ప్రియ	ప్రియము	సుకృతి
ఉత్తముఁడు	ఉత్తమ	ఉత్తమము	మాని
ప్రవీణుఁడు	ప్రవీణ	ప్రవీణము	ఉదారుఁడు- మొ.

పైవానిలో మహతీవాచకవిశేషణములైనప్రియాదిశబ్దములకుఁ దఱచుగా ఆలుశబ్దము చేరును. ప్రియురాలు ఉత్తమరాలు ధన్యురాలు మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తత్సమములు-సమాసములు-అమహద్విశేషణములు

సితపద్మము	మధురవచనము	శీతమారుతము
కఠినహృదయము	నీలోత్పలము	దివ్యమందిరము
విమలజలము	పావనచరితము	భవ్యగుణము
క్రూరకృత్యము	కపటాలోచనము	స్థిరబుద్ధి-మొద—

పైకర్మధారయసమాసములలోని మొదటిపదము లన్నియు విశేషణములు. మఱియు నీక్రింది సమస్తపదములు వ్యస్తపదములు విశేషణములే యగును.

మహానుభావుఁడు	దయాళువు	సిద్ధసంకల్పుఁడు	సంతుష్టము
సత్ప్రవర్తనుఁడు	భయశీలుఁడు	భీరువు	కాతరుఁడు
సత్యవచనుఁడు	పథ్యము	హితము	మృదువు
శూరుఁడు	ధీరుఁడు	వీరుఁడు	సాహసికుఁడు

ఈక్రిందివి అభావవిశిష్టవాచకవిశేషణములు.

నిర్గుణుఁడు	అస్థిరుఁడు	మందమతి	అప్రాజ్ఞుఁడు
అనాకార	కురూప	అయోగ్య	అవివేకుఁడు
విరక్తము	అసత్యము	అభయము	నిరోత్సాహము-మొ

అచ్చికములు-ఏకపదములు-

అందగాఁడు	అందకత్తె	నేర్పరి	నేర్పుకత్తె
బల్లిదుఁడు	బల్లిదురాలు	వన్నెలాఁడు	వన్నెలాఁడి
చేసవరి	చేసవురాలు	చెలికాఁడు	చెలికత్తె-మొ—

అచ్చికములు-సమాసపదములు.

తెల్లతామర	పిఱికిబంటు	కొమరుప్రా	పెద్దయిల్లు
చల్లగాలి	వాలుజేడ	యము	ముదురుకాయ
తియ్యమామిడి	నట్టిమాట	పోటుమానిసి	ముద్దుమాట
తియ్యనిమాట	పులుగూర	చిన్నవాఁడు	చిఱునవ్వు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పైసమాసములలోని మొదటిశబ్దము లెల్ల విశేషణములు. వాఁడి-వేఁడి-చలి-తీపి- మున్నగువిశేష్యములును సమాసములయందు విశేషణము లగును. ఉదా——వాఁడికత్తి-వేఁడినీళ్ళు - చలిగాలి - తీపి మాట-వేఁడివెలుఁగు-చలివెలుఁగు-మొదలయినవి. మఱియు, పోటరి-ఒయారి-కల్లరీఁడు-మొదలగునవియు, వెరవిఁడి-పీఱిఁడి-సిగ్గిఁడి-మున్నగు గుణాభావబోధకములును గుణవాచక విశేషణములే యగును. కాని, తియ్య-తియ్యని - తెల్ల-తెల్లని-వాలు - వట్టి- మొదలయిన యనేక విశేషణములకు స్వతంత్రప్రయోగము లేదు. వీనికే కాదు, కొన్ని కృత్తద్ధితాంతములకును బల్లిదాదులు కొన్నిటికిని దప్పఁ దక్కిన యాచ్ఛికవిశేషణములలో సహజములైన పెక్కింటికి స్వతంత్రప్రయో గము లేదనియే చెప్పవచ్చును. ఈవిషయము వాడుకనుబట్టియుఁ బ్రయోగములనుబట్టియుఁ దెలియనగును. ఇందుకుఁ గొన్నిశబ్దము లుదాహరింపఁబడును.

శక్తిస్వభావాదులను నిర్దేశించునవియు, లేక సూచించునవియు నగు అట్టి-ఇట్టి-ఎట్టి-శబ్దములును, పోలిక యర్థముగల-వంటి-బోఁటి-శబ్దములును సర్వదా విశేష్యముల నంటి యుండును. ఇందు బోఁటి శబ్దమునకు విభక్తి గనవచ్చును గాని తక్కినవానికి విభక్తియే కన రాదు. వానికి విభక్తి వివక్షించునపుడు వాఁడు-అది-శబ్దములు తుదఁ జేరును.

ఉదా:——అట్టిశూరుఁడు. ఇట్టిదాత- ఎట్టినరుఁడు-అట్టివాఁడు-అట్టిఁడు-
ఇట్టిది-ఎట్టిదానికి-ఇత్యాదులూహ్యములు.

కమలజునట్టిందు—ఇట్టిఁడగుట— ఎట్టిఁడు—నానిజేశుఁడు—అనిప్రయో గములు. వంటి-బోఁటి-శబ్దము లింకొకపదము తుదఁ జేరియే ప్రయో గింపఁబడును. ఉదా——అటువంటిపనులు - ఇటువంటిధీరుఁడు-నీబోఁటి యోగ్యుఁడు-మాబోంట్లకు-రాముసిబోఁటిమహావీరుఁడు ఇత్యాదులు—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అట్టిశబ్దము తఱచుగా క్రియాజన్యవిశేషణములనంటియుండును.
ఉదా:—వచ్చినట్టి-చేయుచున్నట్టి-ఇత్యాదులు. ఇట్లే గుణాదివాచక విశేషణములను బరిశీలించునది.

ద్రవ్యవాచకవిశేషణములు

సూ:—విశేష్యములకు సంబంధించినద్రవ్యములను జెప్పునవి ద్రవ్య వాచకములు. ర

ద్రవ్య మనఁగాఁ బదార్థము. నామవాచకప్రకరణమునఁ జెప్పఁబడిన ద్రవ్యవాచకములు కేవలము వెండి-రాగి-మంచు-రాయి- మొదలగు పదార్థములను మాత్రమే చెప్పునవి. అవి విశేష్యములు. ఇందు చెప్పఁబోవునవి ధనవంతుఁడు-కనకమయము- అనుచు, విశేష్యములకుఁ జెందియుండుద్రవ్యములను దెల్పునవియై ద్రవ్యవాచకవిశేషణము లగుచున్నవి. ఇట్లే ముక్కంటి- తమ్మికంటి-నెలతాల్పు- మొదలగు సమాసపదములును వ్యుత్పత్తినిబట్టి ద్రవ్యవాచకవిశేషణము లగు నని యెఱుఁగునది.

ఉదా:—తత్సమములు

మహ	మ తి-	అము
ధనవంతుఁడు	ధనికురాలు	శ్రీమంతము
ఆయుధపాణి	అరుణచేల	పుష్పితము
ధనవతుఁడు	విశాలాక్షి	కనకమయము- మొ—

పై నుదాహరించిన సమస్తపదములు వ్యస్తపదములును ద్రవ్యవాచకవిశేషణము లగును. మఱియును కొన్ని—సైకతసేతువు-పాయసాన్నము-హైమకంకణము-పార్థివలింగము-బాడబాగ్ని-సైంధవలవణము-మొ—

పైసమాసములలోని మొదటిపదము లన్నియు విశేషణములు మఱియును గొన్ని తత్సమములు, ఆచ్ఛికములును పుష్పబాణము,-శిలా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విగ్రహము-పూములికి-మంచుకొండ-రాతిబొమ్మ-కందదుంప-కట్టుపెట్టె-పట్టుబట్ట-వెండిపళ్లెము మొ—

పైసమాసములలోని మొదటిపదము లన్నియు విశేష్యము లయ్యు నిందు విశేషణధర్మము నాశ్రయించినవి. మఱియు, కాణుఁడు-గుడ్డి-చీఁకు-మూకుఁడు-మూఁగ-పంగువు-కుంటి-ఖంజుఁడు-విగ్రుఁడు-విగతనాసిక-ముక్కిఁడి-బధిరుఁడు-చెవిటి-లేనడి-లేబరము-మొదలయిన యభావవిశిష్టవాచకములును విశేషణము లగును. దీర్ఘసమాసముల యందు గుణవాచకములు ద్రవ్యవాచకములును గలిసి యుండును. ఒకప్పుడు జాతిసంజ్ఞావాచకములును గలియును. వానిని పైలక్షణము లనుబట్టి గ్రహింపఁదగును.

ఉదా:—మహోన్నతదివ్యహర్మ్యప్రాసాదరమ్య మగుపురము.

ఇందు, మొదటి మూఁడుపదములు గుణవాచకములు హర్మ్యా దులకు విశేషణములు హర్మ్యప్రాసాదరమ్యము ద్రవ్యవాచకము పుర మునకు విశేషణము. ఇట్లే తక్కినవి యూహించునది.

క్రియావాచకవిశేషణములు

సూ:—విశేష్యములకు సంబంధించినక్రియలను జెప్పునవి క్రియా వాచకములు.

క్రియ యనఁగా వ్యాపారము. ఈక్రియావాచకవిశేషణములు విశేష్యములను బట్టి లింగవిభక్తివచనముల మాఱ్పు నొందును. ఉదా:

కృతజ్ఞుఁడు	పాఠకుఁడు	క్షేమంకరము	పాపఘ్ని
మిత్రద్రోహి	పూజకుఁడు	ధనదాయి	మోహిని
సురాపాయి	పాచకుఁడు	ఉపదేశకుఁడు	యశస్కరి

అచ్చతెలుఁగునఁ గూడ కృదంతము లైన పదము లన్నియు క్రియావాచకములే యగును. కాని, అవి చాలవఱకు విశేష్యము లుగాఁ బ్రయోగింపఁబడుచున్నవి. అందు గొన్నిపదములు సమా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములయందు విశేషణము లగుట కలదు కాని, కృత్ప్రత్యయములు నక ర్తృకర్మాద్యర్థముల వచ్చుటంజేసి వానిలో నేవి కర్త్రర్థకములో నవిమాత్రమే క్రియావాచకవిశేషణము లగు నని తెలియునది. ఱియు నీకర్త్రర్థకపదములు సమాసములందు మాత్రమే యిట్టివిశే షణము లగు ననియు, ప్రత్యేకముగా నున్నచో విశేష్యము లగు నియు గ్రహించునది. విశేషణత్వసిద్ధికై యర్థములు గూడ వ్రాయఁ బడుచున్నవి.

ఉదా:— దేశ్యక్రియావాచక విశేషణములు.

చూపుడువ్రేలు=చూపించునట్టివ్రేలు
పంటకాఁపు=పండించునట్టికాఁపు
పంటభూమి=పండునట్టిభూమి
కాపుమామిడి=కాచునట్టిమామిడి
వంటబ్రాహ్మణుఁడు=వండునట్టి విప్రుఁడు
పూతకొమ్మ=పూచునట్టికొమ్మ

పూతకొమ్మ వచ్చినదని వాడుక. పైసమాసములలోని మొదటి పదములు విశేష్యములవ్యాపారములను దెల్పుచుఁ గ్రియావాచక విశేషణము లగుచున్నవి. ఈక్రిందిసమాసములలోని మొదటిపద ములు తాము సమసించువిశేష్యముల వ్యాపారములను దెల్పక యితర విశేష్యములవ్యాపారములను జెప్పుచున్నను, సమాసములందు క్రియా వాచకములై విశేషణములే యగుచున్నవి.

ఉదా:— పెంపుడుకూఁతురు=అన్యులు పెంచుకొన్నపిల్ల
దాఁపుడుధనము=ఇతరులు దాఁచినసొమ్ము
వేఁపుడుకూర=వంటకత్తె వేఁచినకూర
నేఁతబట్ట=సాలీఁడు నేసినబట్ట
దిగుడుబావి=జనులు దిగునట్టిబావి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్యావాచకవిశేషణములు

ఇందు సంఖ్యార్థకములును సంఖ్యేయార్థకములును విశేషణములు గూడ నగు ననుటకు సర్వనామప్రకరణమునఁ గొన్నియుదాహరణము లీయఁబడినవి. ఇందు పూరణార్థకములు మాత్రమే చెప్పఁబడును. ఇవి యెల్లయెడల విశేషణములే యగును. అందు తత్సమపూరణార్థకములువిశేష్యములనుబట్టి లింగవిభక్తివచనములనుబొందును

	మ	మ- తి.	అమ
ఉదా:-	ద్వితీయుఁడు	ద్వితీయ	ద్వితీయము
	చతుర్థుఁడు	చతుర్థ	చతుర్థము
	దశముఁడు	దశమ	దశమము
	వింశుఁడు	వింశ	వింశము
	వింశతితముఁడు	వింశతితమ	వింశతితమము- మొ-

చతుర్థశబ్దము మొదలుగాఁ గలవి తిథు లర్థమగునపుడు, ఈకారాంతము లగును. తెలుఁగున హ్రస్వము వచ్చును. ఉదా—చతుర్థి పంచమి షష్ఠి మొదలయిన వ్యాహ్యములు.

సూ:—‘అవ’ అనెడియాగమము చేరుటచే, తెలుఁగంకెలు పూరణార్థకములై విశేషణము లగును. కాని వీనికి విభక్తివచనము లుండవు. ఇవి స్వతంత్రములు గావు. విశేష్యముల నంటియుండును. ౬

ఉదా:— రెండవవాఁడు- మూఁడవయిల్లు- పదవయేనుఁగు- నూఱవ గుఱ్ఱము- వేయవబంటు- మొద— వందశబ్దమున కీప్రత్యయము చేరదు. వందవవాఁడనువాడుక లేదు.

సంస్కృతమునందు ఏకశబ్దమునకు ప్రథమశబ్దమువలెనే, తెలుఁగునందు ఒక్కశబ్దమునకు ‘మొదటి’శబ్దము పూరణార్థకరూపము. ఒకటవయి ల్లనుటకు మొదటి యిల్లని వాడుదురు. కాని యిప్పుడు ఒకటి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శబ్దమునకు 'అవ' చేరినప్రయోగములు వాడుకలోనికి వచ్చినవి. ఒక టవతరగతి. ఒకటవపాఠము. ఒకటవరకము మొద—కావున, ఒక శబ్దమునకు 'అవ'చేర్చుట దోషము గాదని తెలియునది. కాని, ఒక్కమీఁదనే అవ చేర్చిన డెబ్బదియొక్క-వ-ఇరువదియొక్క-వ- మొదలగు ప్రయోగములు సాధువులు గావు. గ్రామ్యములును గావు.

ప్రాచీనగ్రంథములందు పూరణార్థక మైన అవ ప్రత్యయము రానిప్రయోగములు తఱచుగాఁ గనవచ్చును. పదుమూఁడవయేఁడను అర్థమందు, పదుమూఁడగునేఁడని, అగుధాతువుయొక్క తద్ధర్మార్థకక్రియాజన్య విశేషణమే కనవచ్చును. ఈయాచారము నన్నయాది కవుల వ్రాఁతలయందును శాసనములందును గానవచ్చుచున్నది. 'అగు' యొక్క పలుకుబడియే క్రమముగా అవు-అవ-గా మాఱి, మఱి కొంత కాలమునకు ఓ-యనురూపమునకు మాఱినట్లు కనఁబడుచున్నది. ఇందుకుఁ బ్రయోగములు—

క. వాఁడానాలుఁగుగడియలు
నేఁడాదిగఁ గడపి సూర్య్య, డిఁకఁ దూర్పునకున్
రాఁడో యని తలపోయఁగ
మూఁడోజా మయ్యె నంత మోద మెలర్పన్. నిరంకు—౨—౮

గీ. తప్పె కిరునదియెనిమిదోద్వాపరాంత', వేంకటేశ్వ-
చక్ర-సీ. అంటంగఁ గడ లెల్ల నాలురేఖలు గీసి
క్రింది పందొమ్మిదోచ్ఛందమునను—అప్పక. ౪

శబ్దసంప్రదాయమును బట్టి భాషాభిజ్ఞులు దీనియౌచిత్య మెఱుంగుదురు గాక.

క్రియాజన్యవిశేషణములు

సూ:—ధాతువులవలనఁ బుట్టినవి క్రియాజన్యవిశేషణము లనఁబడును. ౭

ఈవిశేషణములు రూపనిష్పత్తి క్రియాప్రకరణమున గన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచ్చును. ఇవి భూతార్థకాదిభేదమున నాలుగువిధములుగా నుండును. వీనికి వ్యస్తప్రయోగము గాని విభక్తులు గాని కలుగవు.

ఉదా:—భూ-క్రి-వచ్చిన రాముఁడు-ఇచ్చినగోవు-చేయనిపని-

వర్త-క్రి-చేయుచున్నపని-చెప్పుచున్నమాట

భవి-క్రి-పెట్టఁగలపాదు-కొనఁగలగేదె

తద్ధ-క్రి-కోరువరము-కోరెడువరము-కోరెడివరము-మొ-

వీనికిని విభక్తివివక్షించునపుడు-వాఁడు-అది-శబ్దము లనుప్రయుక్తము లగును. ఉదా-వచ్చినవాఁడు-వచ్చినది-చేసినదానిని-ఇచ్చినవానికి-మొద-

మఱియు వీనికి, అట్టి యనుపదము వైకల్పికముగఁ జేరును. చేసినట్టిపని-వచ్చుచున్నట్టి బాలుఁడు-వచ్చుచున్న బాలుఁడు.

క్రియావిశేషణములు

సూ:—క్రియాపదముల ధర్మములను దెలుపునవి క్రియావిశేణములు.

ఇవి క్రియలయొక్క యర్థములను హెచ్చింపఁగలవు, తగ్గింపఁగలవు. వేఱు చేయఁగలవు. క్రియావిశేషణ మనునది వేఱొకభాషాభాగము కాదు. కొన్ని కొన్ని నామవాచకములు, విశేషణములు, అవ్యయములు క్రియలకు విశేషణములై పైపేరఁ బరగుచున్నవి. కొన్ని నామసర్వనామవాచకములు విశేషణములు, సామాన్యముగా అగుధాతువునుండి పుట్టినతుమున్నంతావ్యయ మయిన ‘కాన్’ అను దానితోను సముచ్చయముతోను జేరి క్రియావిశేషణము లగుచున్నవి.

ఉదా:—వడిగా వచ్చెను. మెల్లన పోయెను. మెల్లగాఁ బోయెను. తిన్నగా వచ్చెను. సరిగాఁ బొమ్ము. ఎంతయుఁ గంతించె. పెద్దయు మెచ్చెను. చక్క వచ్చెను. చక్కఁ జేసెను. చక్కఁగాఁ జూచెను. మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—క్రియావిశేషణ మగునపుడు చక్కశబ్దమునకు నకారము నిత్యముగా నాగమమగును. ౯

ఉదా:—చక్కఁజేసెను. ద్రుతకార్యము వచ్చినది. చక్కవచ్చె ననుచో ద్రుతము లోపించినది.

అవ్యయములకు:—గ్రక్కున వచ్చెను. బోరనఁ జొచ్చెను. చాలా సంతోషించెను. మిక్కిలి యానందించి, పాడుచు వెళ్ళెను. ఈయ కుండెను. తద్ద తగదు-కడుం గడు విచారించి—దిగ్గన లేచి-చయ్యనఁ దెచ్చెను. మొ.—

ఇది విశేషణప్రకరణము.

అ వ్య య ప్ర క ర ణ ము

'లింగవిభక్తివచనశూన్య మవ్యయ'మని మున్ను లక్షణము చెప్పఁబడినది.

సూ:—అవ్యయములు రెండువిధములు. ౧

ప్రతిపదోక్తములు లాక్షణికములు అని. పుట్టుకలోనే లింగాదులు లేనివియు వాడుకలో లింగాదులను విడిచి యితరార్థములందు స్థిరపడిన కొన్ని శబ్దములును ప్రతిపదోక్తము లనఁబడును. ధాతువుల నుండి పుట్టినయవ్యయములు లాక్షణికము లనఁబడును. ప్రతిపదోక్తము లన్నియు దేశ్యములు. లాక్షణికములలోఁ దత్సమతద్భవదేశ్యము లగు మూఁడువిధము లయినవియుఁ గలవు. తెలుఁగులో సంస్కృతావ్యయము లనేకములు శబ్దాంతరములతోఁ గలిసియు, ధాతువుల మొదలఁ జేరియు విశేష్య విశేషణములు గా నుండియు, వేఱుగాను కూడఁ గనఁబడుచున్నవి. వానిలోఁ గొన్నిటి నుదాహరించి పిదపఁ దెలుఁగులోని యవ్యయములు నుదాహరించెదను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంస్కృతావ్యయములు:—

ప్రాతర్-ప్రాతఃకాలము శమ్-శంకరుఁడు
దివా-దివాస్వాపము పురస్-పురోభాగము
స్వర్-స్వర్లోకము ఉపరి-ఉపరిలోకము
పునర్-పునర్జన్మము శశ్వత్-శాశ్వతము
అలమ్-అలంకారము సద్యస్-సద్యోగర్భము
నక్తమ్-నక్తంచరులు అంతర్-అంతఃపురము
చిరమ్-చిరంజీవి నమస్-నమస్కారము.

ఇట్టి వనేకములు తత్సమపదములతోఁ గలిసి తెలుఁగునఁ జేరినవి.

స్వస్తి-సదా-వృథా-సర్వత్ర- మొదలగు కొన్నిటికిఁ దెనుఁగునఁ బ్రత్యేకప్రయోగము కలదు. సంస్కృతావ్యయములలోనివైన ఉపసర్గలు తత్సమములైన విశేష్య విశేషణ ధాతువులమొదలఁ జేరి కనఁబడుచుండును గావున వానినిగూడ నుదాహరించెదను.

ప్ర-సు-ఉప- మొదలయినవి ఉపసర్గలు.

ప్ర-ప్రదేశము	పరా-పరాభవము	నిర్-నిర్భయము
వి-వినయము	అప-అపమార్గము	దుర్-దుర్జనుఁడు
ఆ-ఆకారము	అను-అనుమానము	అభి-అభియోగము
ని-నిదానము	అవ-అవమానము	ఉత్-ఉద్యమము
సు-సుగుణము	అధి-అధికారము	పరి-పరిమాణము
నిస్-నిష్కారణము	అపి-అపిధానము	ఉప-ఉపకారము
దుస్-దుస్స్వప్నము	అతి-అతికష్టము	ప్రతి-ప్రతిక్రియ
సమ్-సమ్మానము	సన్-సంభవించు	నిర్-నిర్జించు

ప్రతి యనెడియుపసర్గ ఆచ్ఛికశబ్దములతోఁ గూడి వాడుకలోను ఇప్పటిగ్రంథములలోనుగూడఁ గనఁబడుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—ప్రతియిల్లు-ప్రతిమాట-ప్రతివాఁడు-ప్రతిది-

దీనికి-సాటి-బదులు-(నకలు)-అనెడి యర్థములు గలవు.

"నీప్రతి లేరీభువనత్రయంబున" ఉ—హరి—"వీరుఁ డిల లేఁడు ప్రతి రఘువీరుఁ డొకఁడు" విజ—"ఏను నీప్రతిగ నర్చనచేసెద" జైమి—

"ఆపుస్తకముయొక్క ప్రతి యొకటి నాయొద్ద నున్నది" మొదలగుచోట్ల ఆపుస్తకమున కన్నివిధముల సాటియైన దని యర్థము చెప్పవచ్చును గాని, ఈయర్థమునే సూచించునట్టి నకలనెడియర్థము నాడుకలో స్థిరపడినది.

పైని జూపిన యుపసర్గలు ధాతువులయర్థములను వివిధముగా మార్చుచుండును. ఇందు కొకయుదాహరణము 'హృ' ధాతువునకు హరించుట యర్థము. ఉపసర్గలు చేరుటచే దీని కనేకార్థములు వచ్చినవి.

ప్రహారము=దెబ్బ	పరిహారము=విడిచిపెట్టుట మొ—
ఆహారము=తిండి	సంహారము=చంపుట-ముడుచుట
ఉపహారము=కానుక	విహారము=సుఖముగాఁ దిరుగుట
అపహారము=దొంగిలించుట	నిరాహారము=తిండిలేకుండుట
సమాహారము=పోగుచేయుట	ఉపసంహారము=సమాప్తి

సూ:—కొన్ని సంస్కృతావ్యయములు తెలుఁగున విశేష్యములు విశేషణములు కూడ నగును. ౨

ఉదా:—స్వస్తి యగుఁగాక-చిర మయ్యె-సాయ మైనది-ఇహము చెడును- మొదలగుచోట్ల, స్వస్తిమొదలైనవి విశేష్యములు. నీమాట మృష-జగత్తు మిథ్య-ఇత్యాదులందు మృషాదులు విశేషణములు.

ప్రతిపదోక్తావ్యయములు

వీనిలో ఏకాక్షరములు అనేకాక్షరములు ఏకార్థకములు అనే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కార్థకములు మొదలుగా ననేకవిధములు గలవు. మఱియు నామసర్వ నామ క్రియాపదములు కొన్ని వాడుకలో వర్ణాంతరములతోను శబ్దాంతరములతోను గూడి యితరార్థముల స్థిరపడినవియుఁ గలవు. అందు కొన్ని నిపాతము లనుపేర నవ్యయము లగుచున్నవి. అవ్యయములకు లింగవచనాదు లుండవు గాని హ్రస్వదీర్ఘద్విత్వలోపాదుల రాకపోకలచేఁ గలుగుచూర్పు లుండును. కొన్ని యవ్యయముల తుదను విభక్తిప్రత్యయము లున్నట్లు కనఁబడును. కాని యవి విభక్తులు గావని తెలియునది. ఇందు ౧ గుర్తుకలవి సహజములును విశేష్యాదు లవ్యయములుగా మాఱినవియును. ౨ గుర్తుగలవి విభక్తిప్రతిరూపకములు. ౩ గుర్తుగలవి విభక్త్యంత ప్రతిరూపకములు. ౪ గుర్తుగలవి నిపాతములు. మొత్తమన్నియుఁ బ్రతిపదోక్తము లనఁదగును.

౧. అ-ఆ-ఇ-ఈ-ఆఁ-ఊఁ-ఎ-ఏ-ఓ-అన్నా-అమ్మమ్మా- అమ్మక్క-అయ్యో-అబ్బో-అబ్బే- ఆయలే- ఆహా- అకటా- అఁట-అటె-అరే-అట్లు-ఇట్లు- ఎట్లు- అటు- ఇటు- ఎటు-అంతన్-ఎట్టెట్టూ-ఇఁకఁ-ఏని-అండి-ఏమి-ఏసి- ఉను- ఓయి- కావునన్-దాఁకన్-కాని-కరము-అనయము-కాఁబట్టి-కాఁబోలును- పోలెన్-వలెన్-బలెన్-ఔరా-కటా-మిక్కిలి-మఱి- ఊరక-మిన్నక- బళీ-ఇహిహీ-రే-రా-చెల్లరే-పదంపడి- బోరనన్- పిదపన్- ఇంచుక-ఏల-ఓయి- ఒండెఁ- ఒకో- మా-జే- సరి- సేనా- తలా-ను-వెంటన్-సెబాసు- మొద___

౨. కూర్చి-గుఱించి-మైఁ-మెయిఁ-చేసి- పొంటెన్- కోసము-కోనరము-ఉంచి-ఉండి-పట్టి- మొ___

౩. అపుడు-ఇపుడు-ఎపుడు-అందు-ఇందు-ఎందు-అట-ఇట-ఎట-ఎల్ల-ఆవల-ఈవల- మొ___

౪. అదిగో-ఇదిగో-అఁడుగో-ఇఁడుగో- ఏఁడీ-ఏదీ- చాలా- కూడా,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చూ-చుమీ-చుఁడీ-ఇంద-ఇందండి-వాఁడుగో- మొ——

సూ:—కొన్ని ప్రతిపదోక్తావ్యయములకు రూపాంతరములునుగలవు 3

ఉదా:—అటులు-అట్లు, కద-కదా, ఔర-ఔరా-అవురా, అక్కటా కటా-అకటా-అకట, బాపురే-బావు-పురే-మొద——

సూ:—మార్పునం దర్థభేదమును కొన్నిటికిఁ గల్గును. ౪

ఉదా:—అ దేమి? ప్రశ్నార్థకము- ఏమీ-ఏమేమీ! ఆశ్చర్యార్థకములు.

సూ:—రెండేసియవ్యయములు కలిసి యర్థాంతరములఁ దెల్పును. ౫

ఉదా:—వికల్పము-పక్షాంతరము మున్నగునర్థము లిచ్చెడి 'ఏని' యను నవ్యయము ఉను-అనుసముచ్చయముతోఁ గూడి, అయినను-మిక్కిలి-యనెడి యర్థమిచ్చును. మఱియు, 'ఆ' యను నవ్యయముతోఁ గలిసి ప్రశ్నార్థకమగును, ఏనా?

"వినిపించిన నింతేనా? యని యందఱు" శుకస——సంప్రదాయ సిద్ధము లక్షణశుద్ధము నై శిష్టసమ్మత మయిన యాప్రయోగము గ్రామ్య మనుట పొరపాటు.

సూ:—కాని-దీర్ఘాంతమై యంగీకారమును దెల్పును, హ్రస్వాంతమైనను దీర్ఘాంతమైనను వికల్పమును దెల్పును. ౬

క్రమముగా దీర్ఘాంతములకుఁ బ్రయోగములు——

,,కానిరండని—ఆము- ని చెల్వంబది నిక్కమట్లయినఁగాని నాకుని వంక'' కాశి

,,నిరవద్యస్థిరభక్తితోడ ననుఁ గాని శంభుఁ, గాని రమేశ్వరుఁ గాని గుతియించి'' కాశీఖం——

,,పాదము లొత్త ర మ్మనుట గాని యొంటియేమా కదా నికటక్షోణికి నేసుచె మ్మనుట గాని—కళాపూ——ఇత్యాదులు

కానిమ్ముయొక్క రూపాంతరము కాని-హ్రస్వాంతము కాని- ఇది యవ్యయమైనది.

సూ:—చాలా-కూడా-నిపాతములు. ౭

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇవి, చాలు కూడు ధాతువుల తుమున్నర్థకావ్యయము లైన చాలన్ కూడన్ అనువానిలోని తుదినకారమునకు లోపమును దాని వెనుకటియచ్చునకు దీర్ఘమును వచ్చుటచేఁ గలిగినరూపములు. ఇవి కళలై నిపాతములై ప్రతిపదోక్తములలోఁ జేరినవి. (చాలు కూడు ధాతువుల తుమున్నర్థకరూపములును వేఱుగా నుండును.) ఇవి సహజార్థములనే కాక విశేషార్థములను గూడఁ దెల్పును. చాలా అధికార్థకము. కూడా సముచ్చయార్థకము. చాలా యిచ్చె ననుచో మిక్కిలి యిచ్చెననియు, వానికిఁ గూడా పెట్టుమనుచో వానికిని బెట్టుమనియు నర్థము గోచరించును. దీర్ఘాంతములైన యివి నేనా తలా యనువాని వలె నుండును.

ఇందుకుఁ గొన్ని ప్రయోగములు.

„ఆమాటలువిని...చాలా ముఖ్యంబుగ." రంగరాయ—„చాలా నేఁ గలుగంగ నెంతపనికిన్ సంతాపముం బొందఁగా నేలా సిగ్గున" అనిరు—„చాలాకయ్యము చేసి చిక్కి నమదస్తంబేరమస్వామిపై" అప్పక—„మేలారని లోకులనన్ చాలా రసికత్వ మబ్బె. సర్వేశునకున్" గౌరీ—„సతతభక్తియుతసన్మునిజాలా క్షితివృషగిరి యనఁ జెలఁగును చాలా ప్రబంధ—„చాలా వేఁడిన హరి మీ రేలా వల దని—" మృత్యుంజ—„ఆడకనుం బోక మనము హాయిగ నెచటన్ కూడా నుండుదమో యని." రాధా—ఇత్యాదులు.

సూ:—అచ్చు పర మగునపుడు వీనిపై 'ను' అనునవ్యయము చేరుటయుఁ గలదు. ౮

ఉదా:—కూడా+ను ఉండుదము=కూడా నుండుదము. చాలా+ను ఏ= చాలానే=చాలానే యిచ్చెను.

వానికిఁ గూడా యిమ్ము. చాలా యిచ్చె ననుచో 'ను' చేరుట కనరాదు. వానితోఁ గూడా పొమ్ము. చాలా కోరె నిత్యాదిస్థలముల హల్లు పరమగునపుడు 'ను' చేరదు. వానికిలో దేశమెల్లెడల వ్యాపించి కావ్యములందును గనవచ్చు వీనిని గ్రామ్యము లనుట యుచి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తేము కాదు.

సూ:—సేనా-తలా-లును, కావ్యవ్యవహారసిద్ధములు.

„ఏలా సేనా మాటలు?'' బసవ—„సేనాగా నొనరించిన నాసెలగళుండు-'' ప్రభులిం—„అందఱకుం దలాయొకటి స్వార్థము గల్గుట నోపఁ బల్కె.'' ప్రభావ—„అది తలాయొకముద్దెఁడు నారగించి'' పరమ—

శబ్దరత్నాకరమున నిట్టియవ్యయములు పెక్కు లుదాహరింపఁబడియున్నవి.

తక్కిన కొన్నియవ్యయముల కర్థములు ప్రయోగములు.

౧. సెబాసు ఆశ్చర్య ప్రశంసార్థకము-రూపాంతరము సేబాసు.

„సెబాసుర యోరిజయంత'' ఉ-రా-„ మెచ్చించెదవే నపుడు నిన్ను సేబాసందున్'' హరవి—

౨. మా-బళీ మిక్కిలి గొప్ప యను నర్థములను జెప్పును.

ఈయర్థములకుఁ గ్రమముగాఁ బ్రయోగములు.

„మామయిచ్చెను మా యని మహి నుతింప'' నైష—„మనమున మెచ్చునాయకుఁడ మానెఱజాణవు'' హంస—

ఇట్టి ప్రయోగములింకను గలవు. మామ్మ (తండ్రితల్లి-తల్లికంటెగొప్పది) యనుచో గొప్పయనెడియర్థము గోచరించును, 'మిక్కిలి' యర్థమున మాబాగు-మామంచివాఁడు-మాదొడ్డమాట- ఇత్యాదులు వాడుకలోఁగలవు. ఇది మహచ్ఛబ్దముయొక్క అపభ్రంశరూపమని కొందఱందురు. కాని శ్రీనాథాదులు దీనిని వాడుటనుబట్టి దేశ్యమనియే తోఁచుచున్నది. కాకున్న, నిపాతము గావచ్చును.

3. జే-ఆశీర్వాదము నమస్కార మనునర్థములఁ జెప్పును. ఇది యామ్రేడితము నగును. జేజే-దీని రూపాంతరము జా.

ఇందుకుఁ బ్రయోగములు.

„ చెదోయి మోడ్చి జే యనుచు నమస్కృతు లలర'' శేష—జేజే యని జగ మెంచఁగ'' ఉ-రా-„ జేజే హిరణ్యాక్షశిశుకమునకు'' పాంచు—జా పరమేశ్వరా యనుచు [illegible]

CC-0 Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ఇంకన్-దాఁకన్-అనువానితుదిన కారమునకు లోపమును దానివెనుకటి యచ్చునకు దీర్ఘమును బహుళముగా నగును.

ఉదా:—ఇంకన్-ఇంకా-ఇంకాన్, దాఁకన్-దాఁకా-దాఁకాన్-

ఇంకాన్, అని ప్రాసస్థానమున ప్రయుక్తముగాఁ గనఁబడుటచే సకారలోపము బహుళ మనవలసివచ్చినది గాని వాడుకలో ప్రాయము నిత్యముగా లోపించునపుడే వెనుకటియచ్చునకు దీర్ఘము వచ్చును.

ఉదా:—ప్రయోగములు.

"మానసవేగవాహములు మత్తగజంబుల వెన్ని యున్న నింకా నాకళ్ళుకూర్పవలె" ప్రబోధ—"ఈరీతిన్ గొనియాడు నారదునిఁ దా వీక్షించినన్ ప్రేనింకా రావోయి" రామ స్త—"నేనిద్రపోవుదాఁకా నిద్ర పోవ దేపని చెప్పినయని"—వైజయం—"యాగము నేక్రియన్ జరుగు నేల జనించితి భూమి మీనింకాఁ గలకార్య మేమి?—పట్టాభిరా—ఇత్యాదు లనేకములు గలవు.

సూ:—చూచినన్-అయినన్- మొదలగు చేదర్థకము లైనయవ్యయములతుది నకారమునకు లోపమును దానివెనుకటి యచ్చునకు దీర్ఘమును వైకల్పికముగా నగును.

ఉదా:—చూచినన్-చూచినా-అయినన్-అయినా-చేసినన్-చేసినా-చెప్పినన్-చెప్పినా-మొద-

ఇట్టివానికిఁ గొన్నిప్రయోగములు.

"ఏసమయము చూచినా సదాశివమిత్ర గోచరగ్రంథార్థసూచనంబు" హరవర—"ఆనాఁటి వినోదము లెన్నైనా కల వైన—"—దశావ—"ఏకడ మేలుగా వగ పేటికిఁ గల్గెడు దానవేంద్రయైనా కల దొక్క విన్నపము" దశావ—"కాని లేని పని లేదయినా విను మొక తేప" పార్వతీ—"ఓశీతాచలకన్యకారమణ నాయుద్యోగ మిం కేరికైనా శ్రీఘ్రంబున—సానం—

ఇట్టి ప్రయోగములు పెక్కు గలవు. యతిప్రాసములకు సాధించిన వీనిని రద్దుటకు వీలు లేదు. శిష్టవ్యవహారసిద్ధము లైనవీని గ్రామ్యము లనుటకు వలనుపడదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—కొన్ని నామసర్వనామములమీఁది సముచ్చయము గూడ లోపించుటయు, దానివెనుకటి యచ్చునకు దీర్ఘమువచ్చుటయుఁ గనవచ్చును. ౧౨

ఉదా:—చల్లయుఁ=చల్లా, వెన్నయుఁ=వెన్నా, ఏమియుఁ=ఏమీ, అంతయుఁ=అంతా, ఇట్లే ఇంతా మొద—

ఇందుకుఁ బ్రయోగములు

„చల్లాయంబలి ద్రావితిన్ రుచులు దోసంబంచుఁ బోనాడితిన్
దల్లీ కన్నడరాజ్యలక్ష్మి దయలేదా నేను శ్రీనాథుఁడన్"
„వెన్నా మీఁగడయున్ ఫలంబొసఁగెదన్ వేగంబ రారమ్ముమా, యన్నా"
...సం—„ఏమీ కొంకక పెట్టు భిక్షులకు" హర—„అంతా సంశయమే శరీరఘ
...బంతా విచారంబె లో, నంతా" కాళ—శ—

సూ:—సమాసధాతువునుండి పుట్టినవ్యతిరేకక్త్వార్థకముగాని వ్యతిరేక భూతార్థక క్రియాజన్యవిశేషణముగాని వ్యతిరేక భావార్థకముగాని పర మగుచో, క్త్వార్థకముమీఁది సముచ్చయమునకు లోపమును దత్పూర్వస్వరమునకు దీర్ఘమును వైకల్పికముగ నగును. ౧౩

ఉదా:—కూడియుఁగూడని- కూడీకూడని-ఇత్యాదులు

„నియమితమందుభిధ్వని వినీవినమిన్" జైమినిభా—
„కూడీకూడనిచిన్నకూఁకటులతో గోపార్భకశ్రేణితో" దేవకీ—
„మానీమానని" కళాపూ—ద్వ్యక్షరకందము
„దుర్భాషణముల్ వినీవిననిభంగి న దట్టిద" నైష—
„అధరము కదలీకదలక" సుమతి—
నమ్మమి మృత్యువు పెద్దయు నమ్మట యపమృత్యు వగుట నరపతి నమ్మీ నమ్మక" భార-శాంతి-2-351 (1901 కూర్పు) ఈపాఠము తరువాత ...లిపోయినది.

సూ:—కూర్చి మొద లగునవి విభక్తిప్రతిరూపకావ్యయములు. ౧౪

విభక్తులవలె నుండి వానియర్థ మిచ్చునవి యని యర్థము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూర్చి-గుఱిచి-గుఱించి-ద్వితీయావిభక్తి ప్రతిరూపకములు. మెయిన్-మైన్-చేసి-తృతీయావిభక్తి ప్రతిరూపకములు. కోసము-కోసరము-పొంటెన్-చతుర్థీ విభక్తిప్రతిరూపకములు. ఉండి-ఉంచి-పట్టి-పంచమీవిభక్తి ప్రతిరూపకములు.

సూ:—అందు మొదలయినవి విభక్త్యంతప్రతిరూపకావ్యయములు.

అనఁగా, డు-ము-వు-లు మొదలగు సప్తవిభక్తులతోఁ గూడిన విశేష్యాదులవలె నుండునట్టి యవ్యయము లని యర్థము. ఈక్రింద నుదాహరింపఁబడువానితుదను విభక్తిప్రత్యయములవంటి వర్ణములు కనఁబడును గాని యవి విభక్తులు గావనియు, అవ్యయముల స్వరూపములే యట్లుండుననియు గ్రహించునది. ఇట్టివి సంస్కృతమునందును గలవు. పోలికకై సంస్కృతావ్యయ మొకటి ముందుగా నుదాహరింపఁబడును.

చిరమ్-చిరేణ-చిరాయ-చిరాత్-చిరస్య-అనునవి, రామమ్-రామేణ-రామాయ-రామాత్-రామస్య, అనువిభక్త్యంత నామరూపములవలెఁ గనవచ్చుచున్నవి. కాని చిరమ్ మొదలైనవి యవ్యయములే. వానిలోఁ గొన్నిరూపములకు విభక్తులయర్థము గోచరించుటయుఁ గలదు. అయినను, అవి యవ్యయములే. కావుననే వానిని విభక్త్యంతప్రతిరూపకము లని సంస్కృతవ్యాకరణకర్తలు నిర్ణయించిరి. ఇట్లే తెలుఁగునఁ గూడ విభక్త్యంతప్రతిరూపకములు గల వనుటకై యింత వ్రాయవలసి వచ్చినది.

అర్థభేదము గలవాని కయ్యాయర్థములను గూడ నెదురుగా వ్రాయుచు నట్టియవ్యయములను ముందుగా నుదాహరించి పిదప వాని యవ్యయత్వము నిరూపించెదను.

౧. * అందు = అచ్చోటను- అందుండి=ఆచోటినుండి
అచ్చోటికి

* కళలైన యీ 'అందు' రూపమే సప్తమీవిభక్తియైనది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇందు=ఇచ్చోటను-ఇచ్చోటికి ఇందుండి=ఈచోటినుండి
ఎందు=ఎచ్చోటను-ఎచ్చోటికి ఎందుండి=ఏచోటినుండి
అందునుగూర్చి=దానినిగూర్చి ఎందునుగూర్చి=దేనినిగూర్చి
ఇందునుగూర్చి=దీనినిగూర్చి అందుచేన్=అందువలనన్= ఆ కారణమున.

ఇందుచేన్, ఇందువలనన్=ఈకారణమున
ఎందుచేన్=ఎందువలనన్=ఏకారణమున

అందుకున్ / అందుకోసము } =దానికోసము, అందులోన్ దానియందు

ఇందుకున్ / ఇందుకోసము } =దీనికోసము, ఇందులోన్=దీనియందు.

ఎందుకున్ / ఎందుకోసము } =దేనికోసము, ఎందులోన్=దేనియందు.

అందులకున్=దానికి, ఆచోటికి. అందునకున్=దానికి.
ఇందులకున్=దీనికి, ఈచోటికి. ఇందునకున్=దీనికి.
ఎందులకున్=దేనికి, ఏచోటికి. ఎందునకున్=దేనికి.

౨. అప్పుడు-అపుడు=ఆసమయమునందు (ఆ+ప్రొద్దు=అప్పుడు) అప్పటికంటెన్-అప్పటికిన్- ఇప్పుడు-ఇపుడు=ఈసమయమందు (ఈ+ప్రొద్దు=ఇప్పుడు) ఇప్పటికంటెన్-ఇప్పటికిన్. ఎప్పుడు-ఎపుడు= ఏసమయమునందు (ఏ+ప్రొద్దు=ఎప్పుడు) ఎప్పటికంటెన్-ఎప్పటికిన్.

సమాసమునందు, 'అప్పుడు' యొక్క యర్థము మాఱును-అనఁగా, 'ఆ' యను సర్వనామముయొక్క యర్థము విన రాదు.

ఎల్లప్పుడు=సర్వకాలములందును, విన్నప్పుడు=విన్నసమయమునందు, అన్నప్పుడు=ప్రతిసమయమునందు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అందులన్-ఇందులన్-ఎందులన్-అనురూపములును ఉత్తరహరివంశాదులఁ గలవు. పైపట్టికలలోని రూపములకుఁ గొన్ని పూర్వ ప్రయోగములు:—

"నివిందుకుఁదగు యత్నము గావింపుము" జైమి—ఇందుకురాఁజెల్లునే" హ.సు—విరావంబుసలిపితేంమవలన రావణుఁడనుపేర" ఉ-రా— తెలుపునిందుకో సమె "రాధా—ఇందునకేమి కొఱంత" ఉ-రా—నా స్త్రియు ననవొల్లరందునం గల విప్రుల్ "విప్రనా—తనువెత్తినందునకు" నరసిం—చొక్కుచుఁ జెప్పి రందులకుఁ జూచిన యందుకు" హంస—అందుపై నెక్కి యతఁడు తారాద్రికరిగె "ఉ-రా—తా ముదయించినందుకు నిదర్శనమౌఁగద" కవిరా—

ఇట్లు వివిధములైన రూపములకును వందలకొలఁది ప్రయోగములు గలవు. కాని విశేష్య భ్రాంతిచే వీనికి 'అందునకున్' అన్నట్లుగా నవర్ణాగమముచేయుట యుచితముగాదు.

అందు-ఇందు-ఎందు-అపుడు-ఇపుడు-ఎపుడు-ఇవి యవ్యయములని చెప్పి వీనికి విశేష్యములకు వలెనే విభక్తులు వచ్చునని చెప్పవచ్చును గాని, అట్లయిన వీనికి విశేష్యత్వ మెక్కువ యారోపించినట్లగును. విభక్త్యంత ప్రతిరూపము లన్నచో నవ్యయత్వము స్థిరపఱచి నట్లగును. ఇదియే భేదము.

బాలవ్యాకరణము శబ్దరత్నాకరము గూడ అప్పు డిప్పు డెప్పుడనుశబ్దములు విశేష్యములని చెప్పుచున్నవి గాని యది సరిగాదు. ఆంధ్రశబ్ద చింతామణిలోని సూత్రములను బట్టి చూచినను, అర్థములను బట్టి చూచినను, ఇవి యవ్యయములే యని గోచరింపకపోదు. ఇవి వాక్యములందు కర్తలుగాని కర్మలుగాని కాక పోవుటచే విశేష్యములు కావనుట స్పష్టము. ఇంక నివి సర్వనామ విశేషణములు కావనుట విదితమే కదా. కావున వీని యవ్యయత్వమును గూర్చి విశేష చర్చయిం దనావశ్యకము. ఇఁక నిట్టివే మఱికొన్ని విభక్త్యంత ప్రతిరూపకావ్యయము లుదాహరింపఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧. ఎల్ల-ఇది కళ గాని ద్రుతప్రకృతికము కాదు.

ఎల్ల-ఎల్లరు-ప్రథమావిభక్త్యంతరూపములు. ఎల్లన్-ద్వితీ—ఇట్లే-ఎల్లరతోను-ఎల్లరకంటెన్-ఎల్లరకున్-ఎల్లయందు - మొదలయిన రూపములును గలవు. ఇందు, రేఫముతోఁగూడిన రూపములు మహన్మహతీవాచకములు గాను, తక్కినవి మహదమహన్మహతీవాచకములుగాను వాడఁబడుచున్నవి. చిన్నయ సూరి యిది ద్రుతాంత మనుట పొరపాటు.

ఉదా:—బాలు రెల్లరు వచ్చిరి శాలికల నెల్లరఁ జూచితిని, వా రెల్ల చదువుదురు. ఆవు లెల్ల పాలిచ్చును, ఎల్లయర్థములు-ఎల్లకలుషములు, పెద్దల నెల్ల నడిగితిని. గ్రామముల నెల్లఁ జూచితిని- "ఎల్లన్ శిష్యులఁ గొంచు నత్తునా" భీమఖం-ఇందు, ఎల్లన్ ద్వితీయావిభక్త్యంతము. వారెల్లన్-అనుచో సముచ్చయాంతము.

అమహదర్థమున సప్తమీ రూపమునకు—

"ఎల్లయందును దా వసియించు నెల్ల యదియుఁ దనయందు వసియించు టండ్రు" భార-ఉ—ఇందలి 'ఎల్లయందు' రూపమే ఎల్ల కళ యనుటకుఁ దగిన తార్కాణము.

ఎల్లవారుయొక్క రూపాంతరము ఎల్లరు అని కొంద అందురు కాని యది సరిగాదు. ఇది పెక్కురువంటిది. పెక్కు బహ్వర్థకము. ఎల్ల సర్వార్థకము.

౨. అట-ఇట-ఎట.ఇవి క్రమముగా అక్కడ ఇక్కడ ఎక్కడ యను నర్థము గలయవ్యయములు కళలు ప్రథమావిభక్త్యంతరూపములు. అటన్-ఇటన్-ఇవి సప్తమ్యర్థ మిచ్చు ద్వితీయాంత రూపములు. వీనికిఁ గ్రమముగా, అటు తరువాతన్ ఇటు తరువాతన్ అనునర్థములు కలవు అటనుండి-అటకున్-ఇటనుండి-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇటకున్ - ఇటఁబట్టి - యనురూపములకును భారతాదులలోఁ బ్రయోగములు గలవు. 'ఇటవట్టి' యనియుఁ బ్రాచీనగ్రంథములఁ గనవచ్చును, శబ్దరత్నాకరకారులు వీనిని విశేష్యము లనుట సరిగాదు.

3. ఆ-ఈ-లతోఁ గలిసి వలను శబ్దము, ఆవల-ఈవల-యై, ఆప్రక్క ఈప్రక్క యను నర్థములం దవ్యయ మైనది. ఈరెండునుకళలు ఆవలన్-అటుపిదప-ఈవలన్=ఇటు పిదప, ఈయర్థములందు ద్రుతాంతములు. ఆవులన్-అవులన్ - అవలన్ - అవ్వలన్; ఈవలన్-ఇవలన్-ఇవ్వలన్, అనునవి రూపాంతరములు, వీనికి సమాసమందు ఇకారమం తాదేశ మగును.

"ఆవల నే మయ్యెనో యెఱుఁగను" "హిమాచలంబు నావల హేమకూటమును" "ఇంక భువనంబులం దిటఁబట్టి రాత్రిలేని" భార—"అవ్వలివృత్తాంతము వినిపింపుము." ఇత్యాదులు పూర్వకవిప్రయోగములు.

సూ:—కొన్ని యవ్యయములకు నామవాచకములకు వలెనే సంధిసమాస కార్యములును ఔప విభక్తిక కార్యమును గలుగును. ౧౬

ఇది దేశ్యవైచిత్ర్య మని తలంపక కొందఱిట్టివానిని విశేష్యము లని చెప్పిరి కాని విశేష్యధర్మము పైవానికిని చెప్పఁబోవువానికిఁ జాడ నెందును గానరాదు. "భాషేయ మమితా, దేశ్యా తత్ర చిత్రస్వభావయుక్" అని యథర్వణుఁడు చెప్పినట్లుగా దేశ్యమందలి వైచిత్ర్యములలో నిది యొకటి యని గ్రహించునది.

ఉదా:—ఇచ్చినపిదప-వచ్చినపుడు-చేసినయెల్లపాపములు- మొదలగు చోట్లఁ గ్రియాజన్యవిశేషణములతోఁ గలియుచున్నవి.

ఏమికులంబు-కల్లెదురు. ఎల్లకలుషము-మిక్కిలిచేతులు- ఇత్యాదులందు విశేషణము లగుచున్నవి.

పిదపటివృత్తాంతము- వెనుకటికథ-అప్పటిమాట-ఎప్పటిమాట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇత్యాదులం దాపవిభక్తికకార్యము నొందుచున్నవి. అందలివార-
ఇందలిజనులు అవ్వలిమాట- తోడికోడలు- ఇత్యాదులందు సమాస
కార్యము గనవచ్చుచున్నది.

* కొన్ని నిపాతముల పూర్వరూపములు

౧. చూడుము-చూడుఁడు-అను మధ్యమపురుష క్రియారూపములు
చుము మొదలగురూపములఁ జెందినవి.

ఉదా :—చుము-చుమ్మా-చుమ్మీ-చూ-చుమీ-చుమి- చుండీ-చుఁడీ-
చుఁడి మొ.—

౨. ఏఁడు-ఏరు- అను సర్వనామములు 'ఈ' యను నవ్యయముతోఁ
గూడి, క్రమముగా ఎక్కడనున్నాఁడు ? ఎక్కడ నున్నారు ?
అనెడి యర్థములందు స్థిరపడినవి.

"ఏఁడీ నాకన్నతండ్రి—వా రేరీ సిరి మూట గట్టికొని పోవం
గలిగే" భాగ—

3. వాఁడు-వీఁడు-అను సర్వనామములు 'గో' అను నవ్యయముతోఁ
గలిసి, ఆఁడుగో-అఁడుగో- ఈఁడుగో-ఇఁడుగో- అనురూపములఁ
జెందినవి.

ఇవి యొకపురుషుని నిర్దేశించి చూపునపుడు వాడఁబడును.
మహాత్యమహాత్తులను నిర్దేశించి చూపునపుడు వాఁడబడునట్టి అదిగో-
ఇదిగో-యనువానివలె నివియు సాధువు లగును. కొన్ని దక్షిణమండ
ములందు-వాఁడుగో - వీఁడుగో - రూపములు వాడుకలో నున్నవి.
అఁడుగో-ఇఁడుగో-ఉత్తరమండలముల వాడుకలో నున్నవి.

౪. 'ఇదిగో తీసికొనుము' అనెడియర్థమున-ఇందము-ఇంద, దీనికి

---

* చుమీ-ఇంద-మొదలగు క్రియానిపాతముల సాదృశ్యమునుబట్టి, మిక్కిలి
మాఱిపోయిన అనఁ-ఆఁడుగో-ఏఁడీ-మొదలయిన నామసర్వనామాదులను ఇందు
నిపాతము లనఁబడినవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బహువచనమునందును గౌరవార్థమునందును- ఇందండి- అన
క్రియారూపములు నిపాతము లైనవి.

"ఇంద మని యింద మనుమని కందర్పపరివరుభీతి" కకుత్స—
ఇండ- మొదలగురూపముల నేవ్యాకరణమును సాధింపలేదు.
పూర్వకవిసమ్మతములయిన యివి యసాధువులు గావు, కావున
నిపాతములను వ్యాకరణవిధులు బాధింపఁజాలవనియు, అవి
వాడుకలో నున్నట్లే ప్రయోజ్యము లగుననియుఁ దలంచునది.
ఇట్టి నిపాతములు తెలుఁగున నింకను గలవు. ఇందు కొక
యుదాహరణము.

ఆ+వెనుక=ఆనక. ఇది మిక్కిలి మార్పు చెంది "కొంచెము
సేపున్నతరువాత" ననెడియర్థమున స్థిరపడినది. ఇట్లే యూహించునది.

సూ:—లాక్షణికావ్యయము లాఱువిధములు.

ధాతువులనుండి పుట్టిన యవ్యయములు క్త్వార్థకములు వ్యతిరే
కక్త్వార్థములు శత్రర్థకములు తుమున్నర్థకములు చేదాద్యర్థకములు
ఆనంతర్యార్థకములు అని యాఱువిధములు. ఈపేళ్ళు సంస్కృతము
నుండి వచ్చినవి.

ధాతువు లన్నియు—వచ్చు-చేయు—ఉండు-తిను - అనునట్లుగా
ఉకారాంతములై యుండు నని గ్రహించునది.

సూ:—ఒకవస్తువు నాశ్రయించి యున్నపనులలో ముందుగా జరు
దానిని దెలుపుధాతువునకు ఇ ప్రత్యయ మాగమ మగును.
ఇదియే క్త్వార్థకము.

ఉదా:—వచ్చు+ఇ=ఉకారసంధి, వచ్చి; ఇట్లు ఉండి-చూచి-వి
బాలుఁడు పాఠము చదివి వెళ్ళెను. ఇందు చదువుట వెళ్ళు
యనురెండుపనులును ఒకబాలుని జెంది యున్నవి. వీనిలో ముం
జరిగినపనిని తెలుపుచదువుధాతువునకు ఇప్రత్యయము చేరినది. సమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రియ యేకాలమం దున్నను ముందు జరిగినపనిని తెల్పు ధాతు
వునకు ఇట్లే ఇప్రత్యయము చేరును.

ఉదా:— ఈశ్వరుఁడు లోకము సృజించి పోషించుచున్నాఁడు.

రాముఁడు నేఁడు వచ్చి రేపు వెళ్ళును. మొద—.

సూ:— ఇకారాదులు ఎకారాదులు నైనప్రత్యయములు పరమగున
పుడు ధాతువులతుదనుండు యకారమునకుఁగాని ఉపధాయ
కారమునకుఁ గాని సకారము వచ్చును. ౧౯

ఉదా:— చేయు+ఇ=చేసు+ఇ=చేసి. ఇట్లు, మేసి-కోసి-వ్రాసి-మొ-

సూ:— ఒకవస్తువు నాశ్రయించి యున్న పనులలో ముందు జరుగుదా
నిని దెలుపుధాతువునకు వ్యతిరేకార్థమునందు అక ప్రత్యయ
మాగమ మగును. ఇదియే వ్యతిరేకక్త్వార్థకము.

ఉదా— విను+అక=వినక (ఉకారసంధి) ఇట్లు, చేయక-వెళ్ళక-మొద

సూ:— అకారాదిప్రత్యయములు మధ్యమపురుష ము-డు- ప్రత్యయ
ములును పరమగునపుడు కొన్ని ధాతువుల ఉపధా చేకారమునకు
వకార మాదేశ మగును.

ఉదా:— పిలుచు+అక=పిలువు+అక=పిలువక- ఇట్లు నడవక- కొలు
వక-నొవ్వక- మొద—

గ్రుచ్చు మొదలగుకొన్నిటికి వైకల్పికము- గ్రువ్వక- గ్రుచ్చక-
హెచ్చు మొదలగుకొన్నిటికి రాదు. హెచ్చక - మెచ్చక-
దోఁచక మొ—

తత్సమధాతువులచకారమున కిట్టి సందర్భములందు పకారము
వచ్చు నని క్రియాప్రకరణమునఁ దెలిపెదను. పోషింపక-భరింపక మొ—

సూ:— శత్రంతవిశేషణములయర్థమందు ధాతువునకు 'చును' ప్రత్యయ
మాగమ మగును. ఇదియే శత్రర్థకము ౨౨

సంస్కృతమందు కుర్వన్- గచ్ఛన్ మొదలగు శత్రంతములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యర్థమందు చేయు-పోవు-మొదలగువానికి చున్-చేరు నని యర్థము.
ఉదా:—చేయు+చుఁ=చేయుచుఁ ఇట్లు, పాడుచున్ - పోవుచున్-
పాలించుచుఁ-తినుచుఁ-మొద—

సూ:—'చును' పర మగునప్పుడు, అను-మొదలగు కొన్ని ధాతువుల
ఉకారమునకు లోపమును నకారమునకు నిండుసున్నయు వైక
ల్పికముగా నగును.

ఉదా:—అను+చుఁ=అన్చుఁ-అంచుఁ, ఇట్లు, విను-తిను-కను-కొను-
ధాతువులకు వచ్చును.

సూ:—శత్రర్థకము లైనయవ్యయములు క్రియలకు విశేషణములగును.
ఉదా:—చూచుచుఁ బోవుచున్నాఁడు. పాడుచు వచ్చి కూర్చుం
డెను. క్రియ యేవస్తువు నాశ్రయించి యుండునో యిదియు
దానిని యాశ్రయించును.

సూ:—ఒకపనికి నిమిత్తమైనపనిని దెలుపుధాతువునకు 'అను' ప్రత్యయ
మాగమ మగును. ఇదియే తుమున్నర్థకము.

ఉదా:—చదువు+అన్=చదువన్-ఇట్లు కొట్టఁ-తిట్టన్-వేఁడఁ-మొ
బాలుఁడు చదువఁ బోయెను. ఇందు పోవుట యను క్రియ
చదువుల నిమిత్తము. అందుచే చదువుధాతువునకు అ
ప్రత్యయము చేరినది. ఇందు రెండుక్రియలును ఒకవస్తు
నాశ్రయించి యుండవలె నన్ననియమము లేదు.

ఉదా:—రాముఁడు హనుమంతుని సీతను వెదకఁ బంపెను. మొ—

సూ:—ఒకపని జరుగుసమయమును దెలియఁజేయుమఱియొక పని
బోధించుధాతువునకును అను-ప్రత్యయ మాగమ మగును

ఉదా:—కోడి కూయఁగా రాముఁ డిల్లు వెడలెను. ఇందు వెడలు
యనుపని జరిగినకాలము కోడికూఁతచేఁ దెలియుచున్న
... ప్రత్యయము వచ్చిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనఁగా కోడికూఁత వేళ వెళ్లెనని యర్థము.

సూ:—కాలము-ఇచ్ఛ-సామర్థ్యము- మొదలగువానిని దెలియఁజేయు పదములు పర మగునపుడును 'అను' ప్రత్యయము వచ్చును.

ఉదా:—బడికిఁ బోవ వేళ యైనది. తినఁగోరెను. చదువఁదలఁచెను. కొట్టఁ గలఁడు- చెప్పఁ జాలును మొ—

సూ:—కార్యకారణభావము మొదలయినవి తోఁచునపుడు కారణ వాచక మైనధాతువునకు 'ఇనను' ప్రత్యయ మాగమ మగును. ఇదియే చేదాద్యర్థకము. ౨౦

ఉదా:—ఇచ్చు+ఇనన్=ఇచ్చినన్-ఇట్లు, కోరినన్-చూచినన్- మొ—

౧౯ సూత్రముచే యకారమునకు సకారము వచ్చును.

వ్రాయు+ఇనన్=వ్రాసినన్-చేయు+ఇనన్+చేసినన్ మొద—

వానలు కురిసినఁ బంటలు పండును. ఇందు, పంటలు పండుటకు వానలుకురియుట కారణము. కావున కురియుధాతువునకు "ఇనన్" చేరినది. 'ఆది' యనుటచే పక్షము మొదలగు నర్థములందును ఈప్రత్యయము వచ్చును.

ఉదా:—సత్యము చెప్పినఁ దప స్సేల? సత్యము చెప్పినపక్షమం దని యర్థము.

సూ:—క్త్వార్థకము లైనయవ్యయములు "తేన్" అనుదానితోఁ గలిసి చేదర్థకములు గూడ నగును. ౨౧

తెచ్చుధాతువుయొక్క తుమున్నర్థక మైనయవ్యయము తేన్- దీనితోఁ గలిసి - అయి - దొరికి - చెప్పి- మొదలయినవి చేదర్థము లగుచున్నవి. అపుడు తెచ్చుధాత్వర్థము గోచరింపదు. ఇట్టి యవ్యయములు వాడుకలోను గ్రంథములలోను గూడ విస్తరించి యున్నవి.

ఉదా:—అయితేన్-ఐతేన్ "దుర్యోధనుం డైతే నేమి" పాంచా—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఒప్పంగా నార్తవగిరివ ల్లైతే" అప్పక—

దొరికితేన్—"తెలియం గలవాఁడు దొరికితే వాసి యనర్" పార్వ—"నృపతిమౌళి! కేళి కైతేను నీకిది కేవలంబు" హంస—

సూ:—ఉండి-అని - మొదలగువాని తొలియచ్చుమీఁదివర్ణములకు నిందుసున్నయు తేన్ తకారమునకు టకారమును వచ్చును.

ఉదా:—ఉండి+తేన్=ఉంటేన్ "ఆకుదునఁట లేకుంటే" ఉ-నైష- "నేనమ్మియుం! టే నీవిట్లు దురాశ" దశావ—

అని+తేన్=అంటేన్, "కూడదం!టే నెమ్మోములు వంచి" దశావ--ఇట్లు వింటేన్-కంటేన్-కొంటేన్-తింటేన్-మొద—

సూ:—తేన్-పరమగునపుడు పోయి లోని యి వర్ణము లోపించును.

ఉదా:—పోయి+తేన్=పోతేన్ "నీతోడఁ జర్చచేయఁగఁ। బోతే" రాధికా—పోతేన్-అంటేన్-ఉంటేన్-ఇత్యాదులు కాళహ—

అయితేఁగానిమ్ము- చెపితేఁజెప్పనీ- పోతేఁబోనీ- అంటేనేమి? ఉంటేనేమి పోతేనేమి-ఇత్యాదులు శిష్టవ్యవహారసిద్ధములు. భారతమునం దీరూపములు లేకున్నను అర్వాచీనులు ప్రయోగించుటచే నివి సాధువు లగును.

అంటె- మొదలగు కొన్నిహ్రస్వాంతరూపముల నొకరిద్దఱు ప్రయోగించిరి కాని యవి నియమవ్యవహారదూరము లగుటయే కాదు శ్రుతిరమ్యములును గావు.

సూ:—ఆనంతర్యము ద్యోత్య మగునపుడు ధాతువునకు 'డున్' ప్రత్యయము చేరును. 3౨

ఆనంతర్య మనఁగా వెనువెంట నని యర్థము

ఉదా:—చంద్రుఁడు పొడముడుఁ గలువలు వికసించె. చంద్రుఁ డుదయించినవెంటనే యనెడియర్థ మిందు స్ఫురించుచున్నది. ఇట్లే చేయుడున్, చూచుడున్, మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—'డుర్' పరమగునప్పుడు, 'అగు' నకు కావు, 'అను'నకు అనవు-నావులు విభాష నగును. 33

* ఉదా:— అగుడుర్-కావుడుర్; అనుడుర్-అనవుడుర్-నావుడుర్-

సూ:—ప్రతిపదోక్తములు లాక్షణికములు గూడఁ గొన్ని వాక్యముల యందు కర్తృకర్మవిశేషణము లగుట గలదు. 34

విశేషణ క్రియావిశేషణము లగుట కుదాహరణములు మున్నే చూపఁబడినవి.

ప్రతిపదోక్తములు కర్త లగుటకు:—నీవిచ్చినది మిక్కిలియయ్యె-ఆహా వుట్టెను లాఁతి చూపఱను-అవ్వన మెల్ల గూలె-మొ.—ఇందు మిక్కిలి మొదలయినవి కర్తలు.

కర్మలగుటకు:—మర్మమెల్లఁ జదివితిఁ దండ్రీ-ఆహా వుట్టింపదె-హాయను-మొద- ఇందు ఎల్ల మొదలయినవి కర్మలు.

లాక్షణికములు కర్తలగుటకు:— అతనిగుణములు వర్ణింప నగునె యిప్పుడు- ఆబాలునిఁ జదివింపఁదగును మొ—ఇందు వర్ణింపన్-చదివింపన్- కర్తలు.

సూ:—కొన్నియవ్యయములు శబ్దాంతరములను గూడి విశేషార్థ వాచకము లగుచున్నవి. 35

ఉదా:—ఎల్లి+ఉండి=ఎల్లుండి=రేపటికితరువాతిరోజు-ఎల్లుండికి-మొ-

ఇంత+దాఁకన్ = ఇందాఁక (ఇంతకు మునుపు) ఇందాఁకటి మాట- ఇట్లు, అందాఁక-ఎందాఁక-ఇవి రెండును విశేషణములుకావు. ఇట్లే అవ్యయములను బరిశీలించునది.

ఇది అవ్యయప్రకరణము.

---

* డున్ ప్రత్యయమువెనుక బిందువున్న ప్రయోగములు-అనవుఁడు-అనవుండు వంటివి ప్రాచీనతాళపత్త్రగ్రంథములలోఁ గనఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంధి ప్రకరణము.

పలుకుబడిలో శబ్దము లొకదానితో నొకటి కలియుట సంధి యనఁబడును, సంహిత యున్నపుడే పదము లట్లు కలియును. పలుకుబడిలో వ్యవధాన మెంతమాత్రమును లేకుండఁగా వర్ణములు మిక్కిలి దగ్గఱగా నుండుట సంహిత యనఁబడును. ఇట్లు వర్ణములు మిక్కిలి దగ్గఱగా నుండవలె నన్ననియమము ఏకపదమునందును, ధాతూపసర్గలమెడను, సమాసమువిషయమునందును, నిత్యముగా వర్తించును. వాక్యమునం దీనియమము వివక్షనుబట్టి యుండును. అనఁగా వాక్యములోనిపదముల నొకదానికి నింకొకదానికి నెడము గలుగునట్లు పలికినను బలుకవచ్చును, వ్రాసినను వ్రాయవచ్చును. ఇట్లు పాణినీయము చెప్పుచున్నది. * ఇందు కుదాహరణములు

రా ము డు; అని యొక పదమందలి వర్ణముల నెడముగాఁ బలుకరాదు. వ్రాయరాదు, రాముఁడు, అని కలిపియే పలుకవలెను.

ప్ర కాశించు, అని, ఉపసర్గను ధాతువును వేఱుపఱిచి పలుకరాదు. ఇట్లే రాముని బాణము అని సమాసమునందలి పదముల నెడముగాఁ బలుకరాదు. పైమూఁడువిధము లయినస్థలములయందును సంహిత నిత్యము.

నేఁడు ఆదివారము అగుటవలన బాలురు అందఱును ఆటలు ఆడుచున్నారు. అని వాక్యమును వ్రాసిన వ్రాయవచ్చును గాని యీపద్ధతి స్వభావవిరుద్ధముగా నుండును. మనభాషలో విసంధిగా, అనఁగా అజాదిపదములను బూర్వపదములతోఁ గలుపకుండఁగా నుచ్చరించువాఁడుక లేడు సరిగదా, పైగా పదాదియందలిహల్లును గూడ విడిచి, (బొట్టెట్టి పిలిచెను-అక్కడి కెళ్ళు) సంఘచేసి యుచ్చ

---

* సంహితైకపదే నిత్యా నిత్యా ధాతూపసర్గయోః
నిత్యా సమాసే వాక్యే తు సా వివక్షా మపేక్షతే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంచి

ఉన్నను బాలురకు శబ్దస్వరూపము సులభముగాఁ దెలియుటకై చిన్నతరగతులలోఁ జదువఁదగిన వచనగ్రంథములను వ్రాయునపుడు విసంధి పాటించినఁ బాటింపవచ్చును గాని కొంతభాషాజ్ఞాన మలవడిన బాలురు కాని పెద్దలు గాని చదువుకొనఁదగిన గ్రంథములయందట్లు విసంధిని బాటించుట తగదు. అట్లు వ్రాసిన వచనము ధారాళముగా నడవదు. కాని, అర్థసందేహము గాని అసార్థము గాని కలుగునపుడు విసంధిగా వ్రాయుటయే యుచితము. ఉదాహరణములు ముందుముందు తెలియును.

ఇంతకు మున్ను చెప్పిన దానినిబట్టి రాముఁడు అతఁడు అను పదములు మిక్కిలి దగ్గఱగా నుండుట సంహితయనియు రాముఁడతఁడని కలియుట సంధి యనియుఁ దేలినది. ఇట్లు రెండచ్చులు కలియునపుడు వచ్చుపరరూపము మాత్రమే సంధి కాదు. ఏ రెండువర్ణములు దగ్గఱగాఁ జేరునపు డయినను, వచ్చునట్టి ఆగమము ఆదేశము వర్ణలోపము, తుదకు సంశ్లేషము గూడ సంధిశబ్దవాచ్యమే యగును. ఆదేశలోపములు మొదటిపదము తుదివర్ణమునకే కాదు, రెండవ పదము మొదటివర్ణమునకును సంభవించును- అదియు సంధిశబ్దవాచ్యమే యగును. ఇందుకు ముందుగాఁ గొన్ని యుదాహరణములు:—

మీ+ఇల్లు మీ+య్+ఇల్లు=మీయిల్లు-ఆగమసంధి

నిద్ర+పోయె=నిద్రవోయె- వకారమాదేశము-ఆదేశసంధి

నా+అది=నాది- అకారలోపము-లోపసంధి

వచ్చెన్గోవులు- అంతనతఁడు-సంశ్లేషసంధి

అచ్చు లేనిహల్లు మీఁదివర్ణముతో (హల్లుతోఁ గాని అచ్చుతోఁగాని) కలియుట యిందు సంశ్లేష మనఁబడును. సంశ్లేష మనగా చక్కఁగాఁ గలియుట.

మనప్రాచీనలాక్షణికులు అచ్ సంధినిఁగూర్చి వ్రాసినవిధు లన్ని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టికి మొత్తముమీఁద పరరూప మనెడియర్థమే యగును. మొదటి పదముతుదియచ్చునకును రెండవపదము మొదటియచ్చునకును రెండవపదము మొదటియచ్చు ఏకాదేశ మగుట పరరూపసంధి యనఁబడును. దీనిభావమే యీక్రిందిసూత్రమునఁ జెప్పఁబడినది.

సూ:—మొదటిపదముతుదియచ్చును గొట్టివేసి యచ్చట రెండవ పదము మొదటియచ్చు వచ్చి చేరుట సంధి యనఁబడును. ౧

ఇదియే పరరూపసంధి. ఈసూత్రము అచ్చులకు వచ్చునట్టి యెల్లసంధులకును వర్తించును.

సూ:—అకారమునకు అచ్చు పర మగునపుడు సంధిబహుళము* ౨

ఉదా:—మేడ+ఎక్కెను—మేడెక్కెను. ఇనిపూర, (మేడ నెక్కెను)

సూ:—సంధిరానియెడల అచ్చుకంటెఁ బర మైనయచ్చు మొదటఁ దఱుచుగా యకారము చేరును. ౩

పరరూపసంధి రానియెడల నని యర్థము. ఇట్లధికముగా వచ్చు నని విధింపఁబడు దానికే ఆగమసంధి యని పేరు.

ఉదా:—మేడ+ఎక్కెను, మేడ+య్+ఎక్కెను=మేడయెక్కెను, ఇట్లు వెల+ఎంత=వెలెంత - వెలయెంత, పుట్టిన+ఇల్లు = పుట్టినిల్లు-పుట్టినయిల్లు, రాక+ఉండెను = రాకుండెను- రాకయుండెను, ఇంత+ఎందుకు = ఇంతెందుకు - ఇంతయెందుకు, వాన+ఎక్కువ=వానెక్కువ-వానయెక్కువ- మొద—

బహుళ మనుటచే, ఆకు-అంత-ఏసి-పర మగునపుడు సంధి నిత్యము.

ఉదా:—చింత + ఆకు = చింతాకు, చేట + అంత = చేటంత, అంత+ఏసి=అంతేసి.

---

* క్వచి త్ప్రవృత్తిః క్వచిదప్రవృత్తిః క్వచి ద్విభాషా క్వచి దన్య దేవ విధే ర్విధానం బహుధా సమీక్ష్య చాతుర్విధం బాహుళకం వదంతి. కాశికావృత్తి- దీనియర్థము సంజ్ఞాప్రకరణమునసే తెలుపఁబడినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"చింతయాకంత్రైనన్" పాండు-ఇది శ్రావ్యము గాలేదు. ఇట్లు
వాడుకయు లేదు.

సూ:—తామరశబ్దమునకు ఆకుశబ్దము పర మగునపుడు పువర్ణాగ
మము వైకల్పికము

ఉదా:—తామర+ఆకు=తామరపాకు-తామరాకు

సూ:—మేన మొదలగు కొన్ని శబ్దములకు అత్త మొదలగు కొన్ని
పరమగు నపుడు సంధి నిత్యము. ౫

ఉదా:—మేన+అత్త=మేనత్త-ఇట్లు మేనల్లుఁడు-పెద్దత్త-పెద్దమ్మ-
దొడ్డమ్మ-చిన్నత్త-చిన్నల్లుఁడు-పెద్దల్లుఁడు-పెద్దన్న-చిన్నన్న-
పెద్దయ్య-చిన్నయ్య; కొత్తూరు-పుల్లావు-ఎఱ్ఱావు-చుక్కెద్దు-
తెల్లావు-బట్టెద్దు-మోటెద్దు-మొద—

మేనయత్త-మేనయల్లుఁడు-ఎఱ్ఱయావు - మొదలయినవి వాడు
కలో లేక పోవుటచే నివి గ్రంథములలో నుపయోగించినను శ్రుతిరమ్య
ములు కావు. అదియును గాక కొన్నిశబ్దములు సంధి చేసినపు డొక
యర్థమును చేయనపుడు మఱియొక యర్థమును దెల్పును.

ఉదా:—దొడ్డమ్మ=పెత్తల్లి, దొడ్డయమ్మ=మంచియిల్లాలు, మోటె
ద్దు=కపిలెలాగునట్టియెద్దు, మోటయెద్దు = పనిచేయనియెద్దు-
ఇట్లు సంధివశమున నర్థములు భేదించుటకును వాడుకయే
మూలము కావున వాడుక ననుసరించిన నిర్దుష్ట మైన ప్రయో
గము మనోజ్ఞ మనుట నిర్వివాదము. *

సూ:—సంబోధనాంతముల అకారమునకును నిశ్చయాద్యర్థక మైన
అకారమునకు సంధి రాదు. ౬

ఉదా:—ఓరాముఁడ+ఇటు రమ్ము=ఓరాముఁడ యిటురమ్ము.
నీవ+ఇచ్చితివి=నీవ యిచ్చితివి-మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

* భవంతి కేచిచ్ఛబ్దాస్తు సాంగత్యేనైవ సాగవాః—ఆథర్వ—

వెలెంత- వానెక్క- వైనది- యనుచోట్ల, అకారసంధి శ్రావ్యమయినట్లు, వెలాలు-వానుదకము- మొదలగుచోట్ల శ్రావ్యము కాదు. కావున నిట్టిచోట్లఁ బరరూపసంధి చేయక యకారాగమము చేయుటయే యుచితము. వెలయాలు-వానయుదకము. ఇట్లే యౌచిత్యమెఱిఁగి సంధి చేయునది.

సూ:— స్త్రీవాచకములయొక్కయు, తత్సమములయొక్కయు అకారమునకుఁగూడ నొక్కొక్కచో సంధి యగును. ౭

ఇట్టియెడ సంధి రాదని చిన్నయసూరి చెప్పెనుగాని, అధర్వణుఁడు తత్సమాచ్ఛల కొక్కొక్కచో సంధి యగుననియే చెప్పెను.

„క్వచిత్సంస్కృతీయోఽపి ప్రాణో ఽప్యతిచ్యుతో భవేత్"

ఇందుకుఁ బ్రయోగములు.

„సీతఁ దనదారని క్రమ్మఱ—పిరమాతఁట సీతాజనని" జైమి—„పరమాత్మందురు కొందఱు" వరాహ—దూతని" కవిక—గంగావలి" రామ—రంగభర్తృంచు- గంగనుకాక—చేష్టుడిగె „అమ—ప్రేతని-మిథ్యని" పద్మ—„ఆత్మనందముఁ జెందె మామకు మదిన్" కా-వ్యా, నెలఁతిచ్చెను. ఆము-

ధరెంత-శ్రమెక్కువ- వేశ్యయినది- ధర్మకర్తవరు మొ॥ న్యవహారసిద్ధములు.

సూ:—షష్ఠీసమాసమునందు అకారమునకు అచ్చు పరమగునప్పుడెల్లయెడల సంధి బహుళము. ౮

సమాసమునందు విభక్తిప్రత్యయము (యొక్క) లోపించును.

„కురువృద్ధరాజులొద్ద-రాజులాజ్ఞ-బాహులందము" భార—సురారులమ్మ-ఆర్యులొద్ద" భాగ-మగువలాననములు తల్లులొద్ద" బట్టలద్దకము ఇత్యాదులందు ఆగమలవర్ణముయొక్క- అకారమునకును, „చందమామల్లుఁడు-రామాభ్య, వెన్నునియన్నన్న" విజయ, మేకరువు-ఆము, అత్తిల్లు-ఇత్యాదులందు నామములతుది అకారమునకును సంధివైకల్పికము. బహుళమనుటచే, అమ్మమ్మ-నాయనమ్మ-అయ్యమ్మ-తాతమ్మ ఇత్యాదులందు సంధినిత్యము.

సూ:—అయ్య మొదలగుశబ్దములు పరము లగునపు డెల్లయచ్చులకు సంధి నిత్యము. ౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—రామ+అయ్య=రామయ్య, ఇట్లు సీతమ్మ, జానకమ్మ, చక్రపాణయ్య-గౌరమ్మ-లక్ష్మక్క-సుబ్బప్ప మొద—

సూ:—కొన్ని సంజ్ఞావాచకముల ఇకారమునకు అయ్య అమ్మ అన్న శబ్దముల అకారము పర మగుచో ఆరెంటికిని ఏకార మాదేశ మగును. ౧౦

ఉదా:—చిట్టి+అయ్య=చిట్టెయ్య- ఆది+అమ్మ=ఆదెమ్మ- బుల్లి+అన్న=బుల్లెన్న- ఇట్లు, బుల్లెయ్య, సోదెమ్మ- మొద-

కొన్నియనుటచే, లక్ష్మయ్య- భారతమ్మ- బుచ్చన్న- ఇత్యాదులం దీ కార్యము గలుగ దని తెలియునది. ఇది వాడుకనుబట్టి తెలియఁ దగినది.

సూ:—దీర్ఘాచ్చులకు సంధి లేదు. ౧౧

పరరూపసంధి లేదు గావున యకార మాగమ మగును.

ఉదా:—మీ+ఇష్టము = మీయిష్టము- పల్లకీ+ఎక్కెను = పల్లకీ యెక్కెను. తలా+ఒకటి=తలాయొకటి. నీ+ఆదరము=నీయాదరము మొ—

సూ:—మా-మీ-లకు అమ్మ మొదలగు కొన్నిశబ్దములు పర మగు నపుడు యకారాగమము వైకల్పికము. ౧౨

ఉదా:—మాఅమ్మ-మీఅయ్య- మీఅన్న- మాఆవు- మొద—ఇట్లు యకారాగమము రానిప్రయోగములు దేశ మెల్లెడల నుత్తమ జాతులందు వినవచ్చును. కొన్నిచోట్ల, పామరజాతులందు మాయమ్మ-మాయావు- మొదలయినవి వినఁబడును. అమ్మ-అయ్య-అన్న-అక్క-అప్ప-అమ్మాయి-అబ్బాయి-ఆయన-ఆవిడ ఆవు- మొద—అమ్మాదులు.

నా-నీ-శబ్దములమీఁద భార్య-భర్త-పెండ్లాము-పెనిమిటి- మొద లగుశబ్దములు [illegible] అమ్మాదులు నాయకలోఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జేరుట లేదు. నీపెండ్లా మన్నట్లు నీయాఁవిడ యనువాడుక లేదు. మా ఆయన యన్నట్లు నాఆయన యనుటయు వినఁబడదు. ఇట్టివైచిత్ర్యములు దేశ్యములో నెన్నో కలవు.

ఏవిధమైనసంధియు రాకపోవుట ప్రకృతిభావ మనఁబడును. ఇది సంస్కృతమందును గలదు. ఉదా—సప్తఋషులు. దేవఋణము (అమూఆసాతే)

మొ—శబ్దసంస్కారములలో ప్రకృతిభావ మొకటి.

సూ:—మధ్యమపురుషక్రియల ఇకారమునకు అచ్చు పర మగు నపుడు సంధి నిత్యము. ౧౩

ఉదా:—చేసితివి+అపుడు=చేసితివపుడు. వచ్చితి+ఇటకు=వచ్చితిటకు చూఁచితిరి+ఎల్ల=చూఁచితిరెల్ల- మొద—

సూ:—ప్రథమోత్తమపురుష బహువచనక్రియల ఇకారమునకు సంధి వైకల్పికము. ౧౪

ఉదా:—వచ్చిరి+ఎల్లరు=వచ్చిరెల్లరు- వచ్చిరియెల్లరు
ఉంటిమి+అచ్చట=ఉంటిమచ్చట-ఉంటిమియచ్చట- మొ—

సూ:—ఏమ్యాదులయొక్కయు కొన్నియాచ్ఛిక నామసర్వనామవాచకములయొక్కయు వ్యతిరేకభూతార్థకక్రియాజన్య విశేషణాదుల యొక్కయు ఇకారమునకు సంధి బహుళముగా నగును. ౧౫

ఉదా:—ఏమి+అంటివి=ఏమంటివి-ఏమియంటివి :
ఆనతి+ఇచ్చు=ఆనతిచ్చు-ఆనతియిచ్చు- అది+ఏమి=అదేమి- అదియేమి. చేయని+అట్టి=చేయనట్టి-చేయనియట్టి మొద—

ఏమి-మఱి-ఏని-మొద—ఏమ్యాదులు. ఆనతి-పెండ్లి-బండి-వెండి-పైఁడి-రాతిరి-ప్రాయ్యి-తెలివి-తిత్తి-మనవి- బంతి-చీఁకటి- నెయ్యి-సెట్టి-తండ్రి-పని-చెటి-వాయి- మొద-ఆచ్ఛిక నామములు. అది-ఇది-ఏది-ఒకటి-ఎనిమిది-తొమ్మిది-పది-అవి-అన్ని-వేయి-మొద—సర్వనామములు. పోషింపని-రాని- అట్టి-ఎట్టి మొద—క్రియావిశేషణములు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పై నుదాహరించినశబ్దముల కన్నిటికిని భారతాదులయందు సంధి కనవచ్చుచున్నది. ఇట్టి వింక ననేకములు కలవు. భారతాదుల యందే యీసంధి కనఁబడుచున్నను ఆచ్ఛికనామముల ఇకారమునకు బాలవ్యాకరణమున సంధి విధింపఁబడ లేదు.

బహుళ మనుటచే, పురుటాలు- కత్తావు-గంగెద్దు-మగనాలు-మున్నగు కొన్నిచోట్ల సంధి నిత్యము. 'ఆసమయంబునన్ మగనియూం డ్రును' అను నుత్తరరామాయణప్రయోగము శ్రావ్యముకాదు.

మఱియుఁ దత్సమములందును షష్ఠీసమాసమందును గూడ ఇకారసంధికిఁ బ్రయోగములు కలవు.

"సకలశుభములు శౌరిచ్చు జనుల కెపుడు; పల్లవపుటార్చిడఁగ రాదు" అను—నళినారఁట-సౌరభోద్గారఁట—కవిరా, వానరదము-జైమి, దీనుఁబ్రుఁలు, నైష, ఎవ్వనింట - పద్మ, వానన్న - నరస, వానిల్లు - రుక్మా, అతినాలు"— హంస—

వీనిని బ్రమాణముగాఁ గైకొని శ్రావ్య మగుచోట్లనే కాని యెల్లయెడల ఇకారసంధి చేయరాదు.

సూ:—ఆకు- పర మగునప్పుడు ఇకారమునకు సంధి వైకల్పికము ౧౬

ఉదా:—మామిడాకు- మామిడియాకు- ఇట్లు మత్తాకు- కొబ్బరాకు- రావాకు మొద—

సూ:—క్త్వార్థకమైన ఇకారమునకుఁ గొన్నియెడల సంధి వైకల్పికము. ౧౭

ఇందుకుఁ బ్రమాణములు ప్రయోగములు—

"ఇడఁగ వచ్చును ల్యప్పుపై నిత్యసంధి మాత్ర మొక్కొక్కచోటను" కవి సం—"అందిమ్ము-భార, ఎఱఁగెఱఁగి-రాజశే, ఒనరించెగురేగు దెంచినన్-జైమి, "చించిచ్చు-అము, చెప్పింపఁడే-ప్రభా, అడిగిచ్చు-అనవల సంటి-విజ, "చూచిటురమ్ము-హంస, నిగిడిరుపై పులన్- శుద్ధాం, ఇట్లనేకప్రయోగములు కలవు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆమ్రేడితము పర మగునపుడు స్వార్థక మైనను సంధి నిత్య మని యహోబలుఁడు వ్రాసెను. ఉదా—అడిగడిగి- ఇచ్చిచ్చి మొ.

అయినను ఈవిధి సార్వత్రికము గాదనియు జాతీయమై విస నింపగు చోటఁ జేయఁదగు ననియు గ్రహించునది.

సూ:—పరిమాణార్థక మైన ఎఁడు వర్ణకము పర మగునపు డెల్ల యచ్చులకు సంధి నిత్యము. ౧౮

ఉదా:—పుట్టి+ఎఁడు=పుట్టెఁడు, వీసె+ఎఁడు=వీసెఁడు, గోనె+ఎఁడు=గోనెఁడు, బార+ఎఁడు=బారెఁడు, తూము+ఎఁడు=తూమెఁడు, జోలె+ఎఁడు=జోలెఁడు, బోలె+ఎఁడు=బోలెఁడు ఇత్యాదులు.

సూ:—ఎఁడు- పర మగునపుడు దోసిలి మొదలగువాని తుదివర్ణము నకు లోపము నిత్యము ౧౯

ఉదా:—దోసిలి+ఎఁడు=దోసెఁడు. దీనిచేఁ గడపటి యక్షరమునకు లోపము. పూర్వసూత్రముచే నిత్య సంధి- దోసిలి-పిడికిలి-గుప్పిలి-కంచము-వి స్తరి- సందిలి- పట్టిలి- కొణిదలి- మొద— దీనికి వాడుకయే శరణము. పదలమెఁడు-ఆముడెఁడు-గజమెఁడు-మొదలయినవి వాడుకలో లేవు.

సూ:—డు-ము-వు-లు-అందు-విభక్తుల ఉకారమునకును, ప్రథమా విభక్తి రూపములైన తక్కిన నామవాచక సర్వనామవాచక విశేషణముల ఉకారమునకును, అవ్యయక్రియాపదముల ఉకారమునకును, సంధి నిత్యము. ౨౦

ఉదా:—రాముఁడు+అతఁడు=రాముడతఁడు

గురువు+ఇచ్చెను=గురువిచ్చెను

ఇంటియందు+ఉన్నది=ఇంటియందున్నది

ఎవరు+ఉన్నారు=ఎవరున్నారు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వనము + ఒకటి = వనమొకటి

జనులు + అందఱు = జనులందఱు

అపుడు + ఇచ్చెను = అపుడిచ్చెను

రాఁడు + ఇటకు = రాఁడిటకు

చెట్టు + ఎక్కెను = చెట్టెక్కెను

రెండు + ఉన్నవి = రెండున్నవి

ఎందు + ఏగెను = ఎందేగెను.

ఉండుము + ఇక్కడ = ఉండుమిక్కడ

ఇచ్చినాను + అర్థము = ఇచ్చినానర్థము

వచ్చుచున్నాను + ఇపుడు = వచ్చుచున్నానిపుడు

ఇత్యాదులు. నాను-ఉన్నాను- వీని తుదియచ్చు లోపింపదు గావున నివి యీసూత్రమున కుదాహరింపఁబడినవి.

సూ:—నామక్రియావిభక్త్యాదుల ద్రుతస్వరములకు సంధి నిత్యము. ౨౧

నామవిభక్తులయొక్క క్రియావిభక్తులయొక్క ద్రుతము లని యర్థము.

ఉదా:—రాముని + అడిగెను = రామునడిగెను- సీతను + అర్చించి = సీతనర్చించి- వచ్చితిని + ఇపుడు = వచ్చితినిపుడు- చేసెను + అతఁడు = చేసెనతఁడు- నాతోడను + ఉండెను = నాతోడనుండెను- చేయును + అతఁడు = చేయునతఁడు-

ద్రుతస్వరములోపించునపుడు, నకారము మీఁదియచ్చులోఁ గూడును. అపుడును రూపము లిట్లే యుండును.

ఉదా:—రామున్ + అడిగె = రామునడిగె- బాలన్ + ఆదరించి = బాలనాదరించి-ఉంటిన్ + ఇచ్చట = ఉంటినిచ్చట- ఇత్యాదులు.

ఆదిశబ్దముచే, కాఁబోలును. ఉను- మొదలగు నవ్యయముల ద్రుతస్వరము గ్రాహ్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

*చిన్నయసూరి "ప్రథమేతర విభక్తిశత్రర్థకచువర్ణంబులయం దున్న యుకారమునకు సంధి వైకల్పికము" అనిచెప్పి, నన్నడిగె- నాకొఱ కిచ్చె- మొదలయిన వుదాహరించెను. కాని, కొఱకున్-కున్- అను వానిలోని ఉకారమువలె, నన్నులోనిఉకారము విభక్తిసంబంధమైనది కాదు. 'నా'శబ్దమున కాదేశముగా వచ్చినది- నన్ను. దీనిమీఁది విభక్తి- ను. దీనిఉకారము లోపించినపుడు-నన్నున్-అగును. దీనిలోని ఉకా రము ప్రకృతిసంబంధమైన దగుటచేఁ బైసూత్ర మిచ్చట వర్తింపదు. అట్లు వర్తించె నేని రామున్+అడిగెన్=రామడిగెన్, అని యేల కాఁగూడదు? కావున ద్వితీయావిభక్తియం దెచ్చట నుండు ఉకార మునకు సంధి వచ్చునో యిపుడు నిర్ణయింపఁబడుచున్నది. ఈచెప్పఁ బోవు నాలుచోట్లఁ దప్ప ద్వితీయావిభక్తియందు ప్రకృతిసంబంధ మైన ఉకారమునకు సంధి రాదు.

సూ:—నీ-నా-తన-శబ్దముల ద్వితీయావిభక్తి రూపముల ఉకారము నకును; చతుర్థ్యాదివిభక్తి శత్రర్థకచువర్ణముల ఉకారము నకును సంధి వైకల్పికము. • ౨౨

సూ:—అచ్చులకు సంధి వచ్చునపుడు నడుమ నున్నద్రుతము లోపించును. ౨౩

ద్రుత మున్నచోట్లనే యని యర్థము. ఈసూత్ర మట్టి స్థల ముల సర్వత్ర సమన్వయించును.

ఉదా:—నిన్నున్+అడిగె=నిన్నడిగె, నిన్ను నడిగె
మిమ్మున్+అరసి=మిమ్మరసి, మిమ్ము నరసి

---

*అనాదిషు విభక్తి ష్వాతో వా—అం—చిం, ఈసూత్రభావమును గ్రహించి కేతనకవి- నన్ను-నిన్ను-తన్ను-లమీఁది ద్రుతము అచ్చు పరమగునపుడు లోపించు నని ఆం- భూ-58-59-పద్యములందు చెప్పెను. వీనినిబట్టి బహువచనమందు వచ్చు 'మమ్ము' మొదలయినవి గ్రాహ్యములు. తన్ను-నన్ను-నిన్ను-ఇవి కళ లని అప్పకవి చెప్పెను. ద్వితీయావిభక్తి చేరనపు డివి కళ లైన ప్రకృతులని తెలియుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నన్నుఁ + ఆదరించి=నన్నాదరించి, నన్నునాదరించి

మమ్ముఁ + ఎంచి=మమ్మెంచి, మమ్మునెంచి

తన్నున్ + ఎఱిఁగి=తన్నెఱిఁగి, తన్నునెఱిఁగి

తమ్మున్ + అట్లు=తమ్మట్లు, తమ్మునట్లు

వానికొఱకున్ + ఇచ్చె=వానికొఱకిచ్చె, వానికొఱకునిచ్చె

నీకుఁ + ఎదురు=నీకెదురు, నీకునెదురు

పాడుచున్ + ఏగెను=పాడుచేగెను, పాడుచునేగెను. మొ—

చె ట్టెక్కెను, వన మరసెను. ఇత్యాదులలోని సంధి ప్రథమా విభక్తిరూపములకే కాని ద్వితీయావిభక్తిరూపములకుఁ గా దని తెలియునది. ఒకవేళ ద్వితీయావిభక్తియే వివక్షించినచో సంధి రాదు.

చెట్టుఁ + ఎక్కెను=చెట్టు నెక్కెను. కాని యిట్టి ప్రయోగములు పూర్వకావ్యములఁ గసరావు.

సూ:—నిన్ను మొదలగు నాఱింటికి ద్విత్వలోపమున సంధి రాదు.

ఉదా:—నినుఁ + అడిగె= నినునడిగె - తమున్ + ఎఱిఁగి = తమునెఱిఁగి మొదలయినవి.

సూ:—కిపష్ఠికిని ఇఁకాదులకును సంధి వైకల్పికము. ౨౮

ఉదా:—రామునికిన్ + ఇచ్చె=రామునికిచ్చె-రామునికినిచ్చె

ఇఁకన్ + ఎప్పుడు=ఇఁకెప్పుడు-ఇఁకనెప్పుడు

ఇఁకన్-ఇఁగఁ-ఎట్టకున్-ఎట్టకేలకున్ ; అందుకున్ - అప్పటికిఁ- మొదలగునవి యిఁకాదులు.

సూ:—అందు-ఇందు-ఎందు-వీనికి సమాసమందు అలియను నాగమ మగును. ౨౯

ఉదా:—అందు + అలి + వారు - ఉకారసంధి నిత్యము - అందలివారు ఇట్లు ఇందలిజనులు-ఎందలియేఱు- మొద—, 'అందు' సామమున సప్తమీవిభక్తి ...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—నాయందలి కరుణ. ఇది యలుక్సమాసమనఁబడును. భారత కాలమునందు అలికి బదులుగా ఉల వాడఁబడినది.

ఉదా:—ఎందు+ఉల, ఎందులఁదానవు-అందులవాఁడు-భార—

సూ:—తక్కిన ద్రుతప్రకృతికములకు సంధి రాదు. ౭౬

ఇంతకు మున్ను చెప్పిన సూత్రములచే రాఁదగిన వానికిఁ దప్పఁ దక్కిన ద్రుతప్రకృతికముల యచ్చులకు పరరూప సంధి రాదు. చివర నున్న నకారము మీఁదియచ్చుతోఁ గలియును.

ఉదా:—రామున్+అడిగె=రామునడిగె - హరిన్+అడిగి=హరినడిగి-చేయున్+అతఁడు=చేయునతఁడు - చూడన్+అయితి=చూడనయితి- అంతన్+అతఁడు=అంతనతఁడు- అనుడున్+ఇట్లు=అనుడునిట్లు- మొ—

సూ:—అచ్చునకు ఆమ్రేడితము పర మగునపుడు సంధి ప్రాయికముగా నగును. ౭౭

రెండుమాఱు లుచ్చరించు మాటయొక్క రెండవరూప మామ్రేడిత మనఁబడు నని పాణినీయము. స్త్రీవాచక నిషేధము గాని దీర్ఘస్వర నిషేధము గాని యిచ్చటఁ బట్టదు.

ఉదా:—ఓహో+ఓహో=ఓహోహో-ఇట్లు ఆహాహా-అయ్యయ్యో ఎట్టెట్టూ-ఔరౌరా-మొద—

ప్రాయికమనుటచే-ఏమేమి-ఏమియేమి-ఇత్యాదులందు వైకల్పికముగ నగును.

సూ:—కర్మధారయమునందు మువర్ణకమునకు పు-ంపు-లు బహుళముగా నగును. ౭౮

ఉదా:—సరసము+అలుక, సరసపు+అలుక- వక్ష్యమాణసూత్రముచే టకారమాగమము-సరసపు+ట్+అలుక=సరసపుటలుక- విర

సము+ మమనము [illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బహుళ మనుటచే, ఈకార్య మితరసమాసములయందును
కొన్నిచోట్లనగును.

ఉదా:—సంగరంపు వేడుక-యుద్ధపుభీతి-కన్నపుఁగత్తి - గుజ్జుపుఁరాతు
ఏకాలపువాఁడు-

ప్రాచీనగ్రంథములయందు షష్ఠీసమాసమందు పువర్ణాదేశము వచ్చిన ప్ర
యోగములు కనఁబడవు. "ననవిల్తుశాస్త్రంబునినుకులు" అనుచోట, శాస్త్రంపు
ననుకులని తరువాతి వారు దిద్దిరి. భారతములో, ధర్మము తెలుఁగు ఇత్యాదులే
చనవచ్చును.

మఱియు, ఈపువర్ణాదేశము మువర్ణకమునకే కాక యొకా
నొకచో నామముతుదివర్ణమునకును గలుగుచున్నది.

ఉదా:—మోదుగు+ఆకు=మోదుపాకు-మోదుగాకు-

సూ:—కర్మధారయమునందు పేదాదిశబ్దములకు ఆలుశబ్దము పర
మగునపుడు రేఫాగమ మగును. ౨౯

ఉదా—పేద+ర్+ఆలు=పేదరాలు, ఇట్లు, బీద - ముద్ద - ముగుద-
ముద్దు-బాలెంత-అయిదువ-కొమ-మనుమ - గొడ్డు - వియ్యపు-
వియ్యంకు-జవ- మొద——

ఇందు జవ్వనిశబ్దమునకు ఆలు పర మగునపుడు 'జవ' ఆదేశ
మగును. ఈసూత్రములఁ జూపెడి ఆలుశబ్దమునకు స్త్రీ యర్థము.

సూ:—ఆలుశబ్దము పర మగునపుడు తత్సమశబ్దముల అకారమునకు
ఉకారమును రేఫాగమమును కర్మధారయమునం దగును. ౩౦

ఉదా:—ధీర+ఆలు=ధీరు+ర్+ఆలు=ధీరురాలు. ఇట్లు గుణవంతు
రాలు-బుద్ధిమంతురాలు-సమర్థురాలు-సరసురాలు- ప్రియురాలు
మొదలయినవి.

సూ:—సమాసమునందు కొన్నిశబ్దముల ఉకారమునకు అజాదిశబ్ద
ములు కొన్ని పర మగునపుడు టకారాగమము బహుళ
ముగా నగును. ౩౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇతరసమాసములందు గూడ నీయాగమము కానవచ్చుటచే 'కర్మధారయములం' దనెడి చిన్నయసూరినియమము చాలదు.

ప్రయోగములననుబట్టియు వాడుకననుబట్టియు నెప్పు డెచ్చట వచ్చునో గ్రహించునది.

ఉదా:—కలుకు+ట్+అమ్మ = కలుకుటమ్మ. సరసపు+ట్+ అలుక=సరసపుటలుక. ఇట్లు, ముద్దుటుంగరము-చెక్కుటద్దము-నిగ్గుటద్దము- పోతుటేనుఁగు- మదపుటేనుఁగు- కొమ్ముటేనుఁగు పోతుటీఁగ- పెంకుటిల్లు-సన్నపుటెలుఁగు-ఇత్యాదులందు నిత్యము.

పొదరుటిల్లు-పొదరిల్లు, చిగురుటాకు - చిగురాకు, తములపుటాకు-తములపాకు, పేరుటురము- పేరురము, చదరంగపుటెత్తు-చదరంగపెత్తు, వేల్పుటావు- వేల్పావు, ఇల్లటపుటల్లుఁడు- ఇల్లటపల్లుఁడు- ఇత్యాదులందు వైకల్పికము.

బహుళ మనుటచే, తేనెటీఁగ- దుక్కిటెద్దు- పల్లెటూరు-పడుకటిల్లు- ఇత్యాదులం దితరాచ్చులకుఁ గూడ నీయాగము కలుగుచున్న దని తెలియునది-

"ధర నుకారాంతభిన్నపదంబులకును । దిటముగ టుగాగమంబు కొన్నిటికిఁ గల్గు। వెల్లయేనుఁగు లన మిద్దెటిల్లనంగ" కృష్ణ—

సూత్రమందు కొన్నిశబ్దముల కనుటచే-ఎత్తరుగు- ఏకడవి-తాటాకిల్లు-బెల్లపచ్చు-ఆముదపాకు-ఇత్యాదులం దీయాగమము రాదు. దీనికి వాడుకయే శరణము.

సూ:—షష్ఠీసమాసమందు ఉకారాంతపదములకు అచ్చు పర మగు నపుడు నకారాగమము బహుళముగా నగును. 3౭

సమాసమునందు విభక్తిప్రత్యయము లోపించును.

ఉదా:—రాము+ఆజ్ఞ=రామునాజ్ఞ, చెఱువు+ఒడ్డ=చెఱువునొడ్డ, గురువు+ఆదరము = గురువునాదరము, కులము+ఉన్నతి=

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కులమునున్నతి, జనకు+ఎడ = జనకునెడ, భీష్మ+అంతటి వాఁడు=భీష్మునంతటివాఁడు. మొ—

బహుళ మనుట గట్టురాజల్లుఁడు - మొగమందము - వెన్నుని యన్నన్న-శిరసందము-బచ్చింట-పుట్టింటితల్లిప్రజలు- బ్రతుకాస-చెట్టాకు-వేల్పావు-వేల్పుటావు-మొదలయిన నకారాగమము రానిప్రయోగము లెన్నో కల వనుటకు. ఇట్టివి గ్రామ్యములు నగుచున్నవి. ఆగమశాస్త్ర మనిత్య మనెడిసంస్కృతనియమము తెలుఁగునకును వర్తించును.

సూ:—షష్ఠీసమాసమునందు ఋకారాంతములకు అచ్చు పర మగు నపుడు నకారాగమము నిత్యము. ౩౩

ఉదా:—విధాతృ+న్+ఆజ్ఞ=విధాతృనాజ్ఞ- మాతృనాదరము మొ-

సూ:—తద్ధర్మార్థకవిశేషణముల ఉకారమున కచ్చు పర మగునపుడు నకారాగమము నిత్యము. ౩౪

ఉదా:—చేయు+న్+అతఁడు=చేయునతఁడు- తెచ్చెడు నర్థము మొ-

నెడలునగ్ని యనుటకు నెడలగ్ని యనుప్రయోగము కనఁబడును గాని యది ప్రామాదికము.

సూ:—సమాసమునందు అది అవి శబ్దముల అకారమునకు లోపము బహుళముగ నగును. ౩౫

ఉదా:—నా+అది=నాది, నాయది. నా+అవి = నావి, నాయవి. చెప్పిన+అది=చెప్పినది, చెప్పినయది. చెప్పిన+అవి=చెప్పినవి, చెప్పినయవి. బహుళమనుటచే ఇకారాంతములమీఁదను ఉకారాంతములమీఁదను లోపము నిత్యము.

ఉదా:—ఈపద్య మాకవిది. ఈగ్రంథము లితనివి-బోగముది-గట్టివి. వీనింబట్టి 'రామునియది' వంటిప్రయోగములు గ్రామ్యములు గావని తెలియునది.

సూ:—ఉకారాంత తద్ధర్మవిశేషణములమీఁది అది-అవి-శబ్దముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అకారమునకు లోపము రాదు. ఇకారాంతతద్ధర్మవిశేషణముల మీఁద లోపము నిత్యము. ౩౬

ఉదా:—వచ్చునది- వచ్చెడునది; చేయునవి- చేసెడునవి; చూచెడిది- చూచెడివి.

సూ:—కొన్నినామములమీఁది అదిశబ్దముయొక్క అకారమునకు లోపము వైకల్పికము. ౩౭

ఉదా:—కాఁపు+అది=కాఁపుది. ఆఁడు+అది=ఆఁడుది. కాఁపడి- ఆఁడడి-యనుచోట్ల అకారలోపము రాలేదు. ఉకారసంధి వచ్చిన దని తెలియునది. ప్రయోగములు:—

* ,,అదియాఁడది యని చూడకుము మిగుల డాయఁగ వచ్చెన్'' యయాతి దీని రూపాంతరము, ఆఁటది. ,,ఆస్యగంబుల శూద్రుఁడు నాఁటదియును'' కాశీఖం

సూ:—నా-మా-శబ్దములకుఁ గ్రమముగాఁ బరమైన-అన్న-అమ్మశబ్దముల అకారమున కర్థవిశేషములందు లోపము నిత్యము. ౩౮

ఉదా:—నా+అన్న=నాన్న=తండ్రి, ఉత్తరమండలములలోని శూద్రులు నాన్నశబ్దమును జ్యేష్ఠసోదరుని యెడ వాడుదురు.

మా+అమ్మ = మామ్మ, తండ్రితల్లి. ఇందలి మాశబ్దమవ్యయము.

సూ:—అచ్చు పర మగునపుడు సమాసమునందు కుఱుచాదుల తొలియచ్చుమీఁదివర్ణముల కెల్ల ద్విరుక్తటకార మాదేశమగును. ౩౯

ఉదా:—కుఱుచ+ఆవాలు, కుట్+ఆవాలు=కుట్టావాలు- కుట్టుసురు. కడున్+అలుక=కట్టలుక- కట్టెదురు- కట్టాయితము. నడుము+అడవి=నట్టడవి- నట్టిల్లు- నట్టేఱు. నిడుద+ఊరుపు=నిట్టూరుపు, చిఱు+ఎలుక=చిట్టెలుక.

* ఆఁడది-కాఁపది-అను శబ్దములోని డవర్ణ-పవర్ణములు ఉభయవశులలోఁ జేరును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ఆమ్రేడితము పర మగునపుడు కడాదులతొలియచ్చుమీఁది వర్ణముల కెల్ల ద్విరుక్త టవర్ణ మాదేశ మగును. ౪౦

ఉదా:—కడ+కడ=కట్టకడ; ఎదురు+ఎదురు=ఎట్టయెదురు. ఇట్లు, కొట్టకొన - చిట్టచివర - తుట్టతుద - పట్టపగలు - తెట్టతెన్ను - తెట్టతెరువు-నట్టనడుము-పిట్టపిడుగు-బట్టబయలు-మొద—

సూ:—అందదుకు మొదలయినవి వ్యవహారమున నున్నట్లే గ్రాహ్యములు ౪౧

అందదుకు - ఇఱ్ఱింకులు - ఇల్లిగ్గులు - చెల్లచెదరు - చెల్లాచెదరు - తుత్తుమురు-తుత్తునియలు - తుత్తునుకలు - మిఱుమిట్లు- దాదవ్వులు - బెంబేలు-కంగారు-చెచ్చెర- మొద—

సూ:—ఆమ్రేడితము పర మగునపు డాచ్ఛికములవిభక్తికి లోపము బహుళముగా నగును. ౪౨

విభక్తితోఁగూడ దానితో వచ్చిన ఆగమమును బోవును.

ఉదా:—అడుగునకున్ + అడుగునకున్ = అడుగడుగునకున్ - అడుగునకడుగునకున్, అక్కడన్ + అక్కడన్ = అక్కడక్కడన్ - అక్కడనక్కడన్, వారికిన్ + వారికిన్ = వారివారికిన్ - వారికివారికిన్,

బహుళ మనుటచే, అంతన్ మొదలగు నవ్యయముల తుది హల్లును 'అప్పటికిన్' ఇత్యాదివిభక్త్యంత ప్రతి రూపకముల తుదివర్ణములును లోపించునని తెలియునది. అంతంతన్ - అప్పటప్పటికిన్ - మొదలయినవి.

మఱియు, ఏఁటేఁటన్ మొదలగు కొన్నిచోట్ల విభక్తిలోపము నిత్యము.

సూ:—ఆమ్రేడితము పర మగునపుడు ఇంచుక మొదలగు కొన్నిటి తుదివర్ణము వైకల్పికముగా లోపించును. ౪౩

ఉదా:—ఇంచుక+ఇంచుక=ఇంచించుక-ఇంచుకించుక, కొంచెము+

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొంచెము=కొంచెకొంచెము-కొంచెముకొంచెము, నాఁడు+నాఁడు=నానాఁడు-నాఁడునాఁడు-వేగ+వేగ=వేవేగ, దావు+దావు=దాదావులు-మొద__ "దాదావుల నిల్చి మధ్యన గదా" జైమిని__

సూ:__ద్రుతప్రకృతికముమీఁది పరుషములకు సరళము లగును. ౪౪

ఉదా:__రామును+కొలిచితిని=రామునిగొలిచితిని
వచ్చెను+చంద్రుఁడు=వచ్చెనుజంద్రుఁడు
చూచితిని+చుట్టమును=చూచితినిజుట్టమును
చేసెను+టక్కులు=చేసెనుడక్కులు
తల్లిని+తిట్టకు=తల్లినిదిట్టకు
చదువుదును+పాఠము=చదువుదునుబాఠము.

సూ: ఆదేశసరళములకు వెనుక నున్నద్రుతమునకు బిందువు గాని సంశ్లేషము గాని వైకల్పికముగ నగును. ౪౫

ఉదా:__పూచెనుగలువలు__పూచెఁగలువలు-పూచెంగలువలు-పూచెన్గలువలు
చూచితినిజంద్రుని, చూచితిఁజంద్రుని - చూచితింజంద్రుని - చూచితిఞ్జంద్రుని
సీతనుజూచితి, సీతఁజూచితి- సీతంజూచితి__సీతఞ్జూచితి.
కంటినిడెక్కెము, కంటిఁడెక్కెము - కంటిండెక్కెము - కంటిణ్డెక్కెము
చేసెనుదపము, చేసెఁదపము-చేసెందపము-చేసెన్దపము
విరియునుబద్మము, విరియుఁబద్మము-విరియుంబద్మము- విరియున్బద్మము

పద్యకావ్యముల గణయతిప్రాసలయానుకూల్యమున కేర్పడిన పూర్ణబిందుసంశ్లేషములతోడి రూపములు వచనకావ్యముల నీకాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున రుచింపవు.

సూ:—ద్రుతమునకు సిద్ధసరళములు స్థిరవర్ణములు పరమగునపుడు లోపము గాని సంశ్లేషము గాని బహుళముగ నగును. ౪౬

శబ్దముపుట్టుకతోనే యున్న సరళము సిద్ధసరళ మనఁబడును.

ఉదా:—వచ్చెను గోవులు, వచ్చె గోవులు-వచ్చెన్గోవులు.

ఇచ్చెను ధనము, ఇచ్చె ధనము-ఇచ్చెన్ధనము

రామునకును మ్రొక్కి, రామునకు మ్రొక్కి - రామునకు

మ్రొక్కి - మొ—

బహుళ మనుటచేఁ గొన్నిచోట్లఁ బూర్ణబిందువును గలుగు

నని తెలియునది.

ఉదా:—పాడెను గంధర్వుఁడు—పాడెం గంధర్వుఁడు, వచ్చెను ధాత్రీ

పతి-వచ్చెం ధాత్రీపతి, కన్దోయి-కందోయి.

సూ:—దీర్ఘముమీఁది ద్రుతమునకు నిండుసున్న రాదు; తాను నేను

శబ్దముల ద్రుతమునకు సంశ్లేషమును రాదు. ౪౭

ఉదా:—పూర్తిగాక్ + చేసె=పూర్తిగాఁజేసె-పూర్తిగాజ్జేసె.

తాను+చదివె=తాను జదివె-తాఁ జదివె

నేను+చెప్పితి=నేను జెప్పితి-నేఁ జెప్పితి మొ—

సూ:—సమాసమునందును అసమాసమునందును హల్లు పర మగు

నపుడు కొన్నిశబ్దముల ద్విత్వమునకు లోపము బహుళముగ

నగును. ౪౮

ఉదా:—కన్నుదోయి-కనుదోయి, ముల్లుకంప - ములుకంప, కల్లు

త్రాగి-కలు త్రాగి, కన్ను-కను, ముల్లు-ములు, కల్లు-కలు,

విల్లు-విలు, పల్లు-పలు, మున్ను-మును, వెన్ను-వెను, విన్ను-

విను, మిన్ను-మిను, మొ—

బహుళ [illegible] గొన్ని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యెడలమాత్రమే యీకార్యము వచ్చును-పొందామర-పొలువడు.

సూ:—అను-చను-కొను- పెనుల ఉకారమునకు సమాసమున లో
మును, అచ్చు పర మగునపుడు నకారమునకు ద్విత్వమున
గొన్నిచోట్లఁ గనవచ్చును. ౭౯

అను. చను- కొను- అనునవి తద్ధర్మార్థకక్రియాజన్యవిశేష
ములు. పెను, పెనుపుశబ్దమునకు సమాసమున పువర్ణము లోపింపఁగా
గలిగినరూపము. ఉకారములోపించునపుడు నకారము ద్రుతము కాదు

దమయంతి యన్నాఁతు, దమదాంతదమనులన్సుతులను, గిరివ్రజమన్పురంబు
అన్నిష్టసఖి—అన్నుర్వీశుఁడు—వాఁడుచన్త్రోసె. జడికొన్నొక్క—ఝక్క—లు—పెన్నురు—పెన్గద—
పెన్నెనరు, పెన్నుద్ది—పెన్నూఁత—పెన్నురదము మొద—భారతాదులు.

సూ:—హల్లు పరమగునపుడు కను-మను- మొదలగువాని ఉకారము
నకుఁ గొన్నియెడల లోపమును, పరుషములు పరమగునపుడు
తుదినకారమునకు ద్రుతత్వమును బహుళముగా నగును. ౮౦

ఉదా:—కను+మొఱగి=కన్మొఱగి-ఉకారలోపము.

దుతత్వము వచ్చును కావున ద్రుతకార్యములు వచ్చును.

ఉదా:—కను-కన్గిఁకటి, పొను-పొందామర, మును-ముంగొంగు, పెను-
పెంద్రోవ-పెందలకడ-పెందొడ. మొద—

కన్గవ-కన్గొనలు- ఇత్యాదులందు నకారమునకు ద్రుతత్వము
లేదు. ప్రథమమీఁదిది కావున నిచ్చటికకారము గకార మైనది. ఇట్లే
ప్రయోగములనుబట్టి యూహించునది.

సూ:—శబ్దముయొక్క మొదటి పొట్టి యచ్చుమీఁది ద్రుతమునకు
లోపమురాదు. ౮౧

ఉదా:—కన్దోయి. కదోయి వంటి రూపములు కావు.

సూ:—కొన్నిచోట్ల ద్రుతమున కచ్చు పరమగునపుడు ద్విత్వము కన
వచ్చుచున్నది. ౮౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇట్లు వచ్చునట్టిది ద్రుతద్విత్వసంధి యనఁబడును. ఈసంధులు భారతమునందును గలవు. కాని ముద్రాపకులు కొన్ని దిద్దినారు.

"పరిచర్య లొనర్చుచు న్నపరిమితనిష్ఠా—భార—ఆది, ఇంద్రగురు ప్రతిభఁ బరఁగి యింద్రసమాను న్నింద్రయశు—సభా, ఎఱిఁగింపు నావుడు న్నయ్యతిముఖ్యుఁడు విరా, వివిధోత్పాతంబులకు న్నవనిపతి—శాంతి—ఊరకుండఁగ నగునే మనకు న్నాదిభ వుండవు—హరి—పూ, ఇత్యాదిపాఠము లనేకము లచ్చులో మాఱిపోయినవి.

"సురగణంబు క్షోభము నొందెఁ। న్నివ్విధమున—ఉ—హ, సర్వము న్నతనిది వ్యకలామయమంచు—భాగ, చోట్లుంబలె। న్నురుశోభావిభవ—కళా, మూఁడున్నర—విష్ణు, లినియె న్నినూఱు—శుక, వారక యీపురి న్నెచట—రాజశే, మూఁడు నేను మూఁడు న్నేనున్—కవిజనా, ఇత్యాదులు భారతేతరకృతులందసంఖ్యముగా నున్నవి.

వీనినిబట్టి ఒకటిన్నర- ఆఱునొక్కటి- మొదలయినవి సాధువు లగుచున్నవి. చెవి కింపగుచోట నీసంధి చేయఁదగును. "నన్నచ్యుతః-పశ్యన్నితి" ఇత్యాదినకారద్విత్వసంధులు సంస్కృతమందును గలవు.

సూ:—ఒకానొకచోఁ బదాంతమందలి నకారమునకు మకారము పరమగుచో మకార మగును. ౫౩

ఉదా:—కమ్మనిలతాంతకు మ్మొనసి-భార, ఇట్టిసంధి పూర్వకావ్యములం దైనను అరుదుగా నున్నది.

సూ:—సమాసమునందు ఉకారాంతము లైన స్త్రీసమములకును పు-ంపు-లకును పరుషసరళములు పరము లగునపుడు నకారాగమము బహుళముగా నగును. ౫౪

నకారము విధించిన చోట్ల, పూర్వసూత్రములనుబట్టి ద్రుతకార్యము లూహించునది.

ఉదా:—చిగురు+న్+కైదువు=చిగురుఁగైదువు-చిగురుంగైదువు

సరసపు+న్+పలుకు=సరసపుఁబలుకు-సరసపుంబలుకు

బహుళమనుటచే స్థిరము పరమగు నపుడును ఈయాగమ మొక్కొకచో నగును. ఉదా:—గరువవున్ గరువు- మొ—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈయాగమము సూత్రములోఁ జెప్పినస్థలములందు నిత్యముగా వచ్చునని పూర్వుల యభిప్రాయము. కాని యిది కానిప్రయోగము లధికముగాఁ గనఁబడును.

ఉదా:—కొలువుకూటము-ముదురుటేకు - చెఱకుకఱ్ఱ - మంచుచినుకు-నిండుపున్నమ-గండుపిల్లి-చేటుకాలము-బంగారుపళ్ళెము-తెలుగుకవిత్వము-ముద్దుకొడుకు- పెంపుడుకూఁతురు- పూర్వకాలపు చరిత్ర-మొద—

కావునఁ బద్యరచనయందు గణయతిప్రాసల కుపయోగించు పట్టుల నీయాగమము చేయనచ్చునుగాని వచనరచనయం దిది యావశ్యకము కాదు. ఆగమశాస్త్ర మనిత్య మని యార్యోక్తి.

సూ:—ఉకారాంత స్త్రీ సమములకును, పుం-పు-లకును, అకారాంత గుణవాచకములకును, తనము పర మగునపుడు నకారము బహుళముగా నాగమ మగును. ౫౫

ఉదా:—పడుచుఁదనము-పడుచుందనము-పడుచున్దనము
సరసంపుఁదనము-సరసంపుందనము-సరసంపున్దనము
చక్కఁదనము-చక్కందనము-చక్కన్దనము
పడుచు-సొగసు-దుడుకు-చులుకు-దురుసు-కఱకు-అఁడు ;
చక్క-చల్ల-కమ్మ-పుల్ల-తెల్ల-విన్న-చప్ప-తియ్య, మొద—

సూ:—సమాసమందు ప్రాఁతాదులతొలియచ్చుమీఁది వర్ణములకు హల్లు పర మగునపుడు లోపము బహుళము. ౫౬

అచ్చు పర మగునపు డీలోపము వచ్చుటకుఁ జిన్నయసూరి 'ప్రాయిల్లు' ఉదాహరించెను గాని, భారతాదులయందు లేమెండ-పూయలుఁగు-ప్రామేఁకు-వంటి ప్రయోగములు కనరావు 'ప్రయ్యేఱు' అను గ్రామనామము ప్రాయే అనుభ్రాంతి గలిగించి యుండవచ్చును.

ఉదా:—ప్రాఁత + మినుకు—ప్రామినుకు. లేఁత + దూడ = లేదూడ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పూవు+రెమ్మ—పూరెమ్మ-మొద—

సూ:—లోపింపఁగా మిగిలినదానికిఁ బరుషవర్ణములు పర మగు నపుడు నకార మాగమ మగును. ౫౭

ఉదా:—ప్రా+న్+చదువు=ప్రాఁజదువు, దీర్ఘముపై నిండు సున్న రాదు. పొన్ను, పొందామర - కెంపు, కెందామర - చెన్ను, చెంగలువ - మీఁదు, మీఁగడ - క్రిందు, క్రిందల - క్రొత్త, క్రొంబసిఁడి-ముందు, ముంగొంగు - పది, పందొమ్మిది-వెల్ల, వెంజామర-చెన్ను, చెంగావి-కెంపు, కెంజాయ-మొ—

బహుళ మనుటచే నిట్టిచోట్ల సంశ్లేషము లేదు. ప్రాచీనపుస్తకములలో వెంజామర యని యున్నది. ఇది ముద్రిణముఁ వింజామర యైనది. వెల్ల+చామర=వింజామర-శ-ర. అఱవములో వెణ్ శామర మందురు. వెంజామర పూర్వరూపము.

సూ:—క్రిందు మొదలగు కొన్ని శబ్దముల లుప్తశేషమునకుఁ గొన్ని శబ్దములు పర మగుచో దీర్ఘము వచ్చును. ౫౮

ఉదా:—కీ్రందు, కీ్రఁగాలు-కీ్రఁదొడ-కీ్రఁగడుపు - క్రీసీడ - క్రీవాఁడ, సగము, సామేను-మొద—

సూ:—క్రొత్త మొదలగు కొన్నిటి లుప్తశేషమునకుఁ గొన్నిశబ్దములు పర మగునపుడు నకారము రాదు. కొన్నిటి మీఁది హల్లునకు ద్విత్వము వచ్చును. ౫౯

ఉదా:—క్రొత్త, క్రొత్తావి-క్రొక్కారు. నెఱ,నెత్తఱి. పొన్ను, పొత్తామర. క్రేవ, క్రేగన్ను. చేఁద, చేత్రాడు-మొద—"పొత్తామరని మెడినెత్తమ్మి కొలని" కాళ—

ప్రాఁత-త్రాడు-మొదలగు వానిలోని రేఫము వైకల్పికముగా లోపించును. అందుచే * చేత్తాడు-అనుద్విత్వము వచ్చిన రూపము

* కొందఱు [illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచ్చినది.

చేఁదు+త్రాఁడు=చేఁత్రాఁడు- అనిశబ్దరత్నాకరము. ఇదిచేఁదయొక్క త్రాఁడుగాని, చేఁదునట్టిత్రాఁడు కాదు. ఈపక్షములో నర్థపుష్టి లేమియే కాదు, 'చేఁదు' తద్ధర్మవిశేషణ మగుటచే దువర్ణమే లోపింపదు.

సూ:—రాజు-రాచ-శబ్దములలోని తుదివర్ణము లోపించును. పరుషము పర మైనను నకారాగమము రాదు. ౬౦

ఉదా:—రాజు+రాజు=రారాజు- రాచ+కొమరుఁడు = రాకొమరుఁడు. రాచ, రాయంచ—రాచిలుక-రాతరుణి- మొ—

సూ:—కొన్నిశబ్దములు పర మగునపుడు నిండు మొదలగు కొన్నిటి తుదివర్ణము లోపించును. పరుషేతరము లైనమీఁది హల్లులకు ద్విత్వము వచ్చును. ౬౧

ఉదా:—నిండు, నివ్వెఱ-నివ్వెఱగు. నెఱ, నెన్నడుము-నెమ్మని-నెవ్వడి- క్రొత్త, క్రొవ్వాఁడి- మొద—

సరళస్థిరములు పర మగునపుడు (కెంపు) కెంజడలు-కెంధూళి-మున్నగు ప్రయోగములందు నకారాగమముగూడఁ గనవచ్చును. ఈ లోపనకారాగమద్విత్వములను వాడుకనుబట్టి గ్రహించునది.

సూ:—నకారము మొదటఁ గలకొన్నిశబ్దములు పర మగునపుడు రెండుమొదలగు కొన్నిటి తొలియచ్చుమీఁది వర్ణములకు నకారము బహుళముగా నాదేశ మగును. ౬౨

ఉదా:—రెండునాళ్ళు - రెన్నాళ్ళు, మూఁడునాళ్ళు - మూన్నాళ్ళు, పేఁడనీళ్ళు-పేన్నీళ్ళు, వేఁడినీళ్ళు-వేన్నీళ్ళు, పజ్జనేల—పన్నేల, చలినీళ్ళు-చన్నీళ్ళు, రెండునెలలు-రెన్నెలలు మొద—

ఈకార్యము వచ్చునపుడు నెలలోని అకారమునకు లోపము గనఁబడుచున్నది. ఇందుకు ప్రయోగములు—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"రెన్నెల్లదాఁక మీదట-రామా, తల లేకున్నవాఁడు చెల్లును రెన్నెల్లను-
...మి, ఎవ్వనికి వాఁడు నార్నెల్ల కేగు దివికి-కౌశీఖం, ఇపుడు నార్నెల్ల కోకపరి-
...న, నాలికిఁ దొమ్మిది నెల్లు నిండఁగన్-యయూ, మూణ్నెల్ల కవయవములు-సా
...ం, ఆరెల్లకు జీవనంబచట-" వేంక,

బహుళ మనుటచే, మిన్న+నాగు=మిన్నాగు మొదలగు
...ట్లఁ బైకార్యము నిత్యము; ఆర్నెల్లు మొదలగు చోట్ల ఉకార
...పము మాత్రము, (నాలుగు) నాల్నెల్లు-నాల్నాళ్ళు-మొదలగు
...ట్ల తుదివర్ణమునకును దానివెనుకటి యచ్చునకును లోపము,
...మూణ్నెల్లు-ఏణ్నాళు-మొదలగు చోట్ల తుదియచ్చునకు లోపము
...కారమునకు ణకారము, అని తెలియునది.

...:—కాలవాచకమైన 'నాళ్ళు' పర మగునపుడు అన్ని-ఇన్ని-ఎన్ని-
కొన్ని-శబ్దములతుదిని వర్ణము వైకల్పికముగా లోపించును.

...దా:—అన్ని+నాళ్ళు=అన్+నాళ్ళు=అన్నాళ్ళు-ఇట్లు - ఇన్నాళ్ళు-
ఎన్నాళ్ళు-కొన్నాళ్ళు-

...:—అంత-ఇంత-ఎంత-లకు, దనుక-దాఁక-శబ్దములు పర మగు
నపుడు తవర్ణము బహుళముగా లోపించును. ౬౪

...దా:—అంత+దనుక=అందనుక, అంత+దాఁక=అందాఁక-ఇంద
నుక-ఇందాఁక, ఎందనుక-ఎందాఁక-

బహుళ మనుటచే అంతదనుక మొదలగు రూపములు నుండును

...:—అచ్చు మొదటఁగల కొన్ని శబ్దములు పర మగునపుడు,
పదిలోనిదివర్ణమునకు నకారద్వయము బహుళముగా నాదేశ
మగును. ౬౫

...దా:—పది+ఇద్దఱు=పన్న్+ఇద్దఱు = పన్నిద్దఱు-ఇట్లు పన్నిరు
వురు-పన్నిద్దుము-పన్నిల్లము-మొద—

...:—రెండు-పర మగునపుడు పదిలోనిదివర్ణమునకు బిందుపూర్వక
డకార మాదేశ మగును. ౬౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—పది+రెండు=పండ్+రెండు=పండ్రెండు

రెండులోని రేఫమునకు లోపమును ౬౫ సూత్రముచే నకారద్వయమును చేయఁగా పన్నెండు రూప మగును. ఇదియే మిక్కిలి వాడుకలో నున్నది.

గసడద వాదేశము

ఈయాదేశము తెలుఁగులో మిక్కిలి చిత్ర మైనది. ఇది భారత కాలమునుండి నేఁటివఱకును బహువిధముల మాఱుచునే యున్నది.* ఇందుకు ముందుగాఁ బ్రాచీనపద్ధతిని సూచించి పిదప నర్వాచీనపద్ధతిని దెల్పెదను.

సూ:—ప్రథమమీఁది పరుషములకు గ-స-డ-ద-వ-లు, నిత్యమని ప్రాచీనమతము. ౬౭

ఆపరుషములు (క-చ-శ-ట-త-ప-) తత్సమపదముల మొదటివి కానీ ఆచ్ఛికపదముల మొదటివి కానీ యేవి యైనను సరియే యనియు, ఆప్రథమాంతము తత్సమము కానీ, ఆచ్ఛికము కానీ యే దయినను సరియే యనియు నర్థము.

ఉదా—శ్రీ+పాలింపంగ=శ్రీవాలింపంగ- భార—
వీరల్+కోపించిన=వీరల్గోపించిన- ఉ—హరి—
పెంపు+పరీక్షింపమె=పెంపువరీక్షింప- వసు—
ఎవ్వండు+పఠించెడు=ఎవ్వండువఠించెడు- కాశీఖం—
వీరులు+చూచి=వీరులుసూచి- భార—

* యుద్ధమల్లుని శాసనము నాఁడును భారతకాలమందును ప్రథమమీఁదియేపరుషములకైనను గసడదవాదేశము నిత్యము. కేతనమతముకూడ నిదియే యని తోఁచును. వికృతిశబ్దములమీఁది సాంస్కృతిక పరుషములకు గసడవదలు రావు, తత్సమములమీఁదియేపరుషముల కైనను నిత్యముగా వచ్చును—అం—చిం—ప్రథమమీఁదియాచ్ఛిక పరుషములకుఁ బైయాదేశము వైకల్పికము. తత్సమపరుషములకు రాను అథర్వ—శృంగారభూషణాదులమతము. లింకను వేఱుగా నున్నవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈకార్యము కళ లయినక్రియావ్యయములమీఁది పరుషముల
కును బ్రాచీనులమతమున వచ్చును.

ఉదా:—ఇట్లు+తపంబు=ఇట్లుదపంబు- నిర్వచ—
ఎట్టు+చూచి=ఎట్టుసూచి, భార—
ఎందు+పోయెదు=ఎందువోయెదు- భార—
ఇందు+ప్రత్యక్షమై=ఇందుబ్రత్యక్షమై- యు-శాస—
రారు+కదా=రారుగదా—ఇత్యాదులు.

కొన్ని ప్రాచీనశాసనములందే కాక భారతాదుల వ్రాఁతపుస్త
కములలోను గూడ నిట్లు గసడవాదేశము నిత్యమై కనవచ్చును.
అచ్చులోఁ బ్రాసస్థలములమాత్ర మీయాదేశము నిలిచినది. తక్కిన
చోట్లఁ బోయినది. కొన్నిచోట్ల నర్థసందేహము గలిగించుటయే
కాక శ్రుతిరమ్యము గూడఁ గాకపోవుటచేతనే ఆచ్ఛికములమీఁది
కత్నమపరుషముల గసడదవాదేశ మాంధ్రశబ్దచింతామణికాలమందే
పోయినది. దానిలోనిసూత్రమునుబట్టియే పూర్వలిఖితపుస్తకములలోఁ
గనవచ్చెడి యీయాదేశ మచ్చులోఁ బ్రాసేతరస్థానములందు పూర్తి
గాఁ బోయినది.

సూ:—ప్రథమమీఁది ఆచ్ఛికపరుషములకు గసడదవలు బహుళ
ముగా నగును. ఉ-లా

ఉదా:—రాముఁడు+కదలె=రాముఁడు గదలె-రాముఁడు కదలె
అతఁడు+చేసె=అతఁడు సేసె-అతఁడు చేసె
వాఁడు+చేనియె=వాఁడు సనియె-వాఁడు చేనియె
వీఁడు+టక్కరి=వీఁడు డక్కరి-వీఁడు టక్కరి
సీత+తెచ్చె=సీత దెచ్చె-సీత తెచ్చె
చెట్టు+పడె=చెట్టు వడె-చెట్టు పడె. మొద—
బహుళ మనుటచే కళ లైన కొన్ని క్రియాపదములమీఁదను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అవ్యయములమీఁదను ఉన్న యాచ్ఛికపరుషములకుఁగూడ నీకార్యము వైకల్పికముగ నగు నని తెలియునది.

ఉదా:—వత్తురు+పోదురు=వత్తురు వోదురు—వత్తురు పోదురు

లేదు+తలఁప=లేదు దలఁప—లేదు తలఁప

అపుడు+పోయి=అపుడు వోయి-అపుడు పోయి

ఏమి+చెప్పఁగన్=ఏమి సెప్పఁగన్-ఏమి చెప్పఁగన్

ఆహా+పుట్టింపదె=ఆహా వుట్టింపదె-ఆహాపుట్టింపదె- మొద—

ఎందయినను అపార్థము తోఁచునపుడును శ్రుతికటువు గానుండు నపుడును ఈయాదేశము చేయుట యుచితము గాదు.

ఉదా:—ఆమె సీర కట్టినది- చదరసాఁపలు- ఆపిల్ల గోడలు- రెండు సేఁదలు-అది ఛేఁకుచెట్టు- నాలుగు వుచ్చకాయలు- అపుడు దోఁచెను- అది డోకు- ఇత్యాదులందు గసడదవాదేశము తగదు.

సూ:—తాను-నేను-శబ్దములమీఁది పరుషములకు గసడదవలు రావు.

ఇవి ప్రథమాంతము లైనను ద్రుతప్రకృతికములు గావున ౘరళ సూత్రముచే గజజడదబలు వచ్చును.

ఉదా:—తానుజెప్పె, నేను జదివితి.

సూ:—ప్రథమమీఁది తత్సమపరుషములకు గసడదవలు రావు.

ఆప్రథమ ఆచ్ఛికమే కాదు, తత్సమ మైనను సరే, దాని మీఁది పరుషములకు గసడదవలు చేయుట యుచితముగాదు. ‘రాముఁడు గరుణాభిరాముఁ’డని కొందఱుదాహరించిరి కాని, కణ్వుఁడు గులగురువు- రాముఁడు సాపధరుఁడు- సౌమిత్రి సిరంజీవి- ఇత్యాదులు శ్రుతికటువు లగును. అదికాక, ఈయాచారము పూర్వమే పోయినది.

సూ:—ద్వంద్వసమాసమునం దాచ్ఛికములమీఁది యాచ్ఛికపరుషములకు గసడదవలు బహుళముగా నగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—కూర+కాయ=కూరగాయలు. కాలు+చేయి=కాలుసేతులు. టక్కు+టెక్కు = టక్కుడెక్కులు. తల్లి+తండ్రి=తల్లిదండ్రులు- ఊరు+పల్లె=ఊరుపల్లెలు మొద—

ద్వంద్వమునం దీయాదేశము నిత్య మని హరికవి చెప్పెనుగాని, రాకపోకలు-అక్కచెల్లెండ్రు-అందచందములు-కందతుండెములు-మొదలగు పెక్కుచోట్లఁ గానరాకున్నది.

సూ:—ఏవార్థక క్త్వార్థక సంబోధనాంతాదులమీఁది యేపరుషములకును గసడదవలు రావు. 22

ఉదా:—తా,నకడంకన్- ఎ,క్కికడున్- చో,చ్చితగన్- త,ల్లీకృపచేసి-దాఁచనే,లాకనకాంగి-ర,మ్మాచూతము-అది, గోకానఁబడియె-ఇత్యాదిబహుప్రయోగములందు ప్రాసస్థానముల నీయాదేశము కనఁబడదు.

సూ:—కాన్‌లోని కకారమునకుఁ దప్ప, వచనరచనయం దీగసడదవాదేశ మైచ్ఛికము. 23

పద్యరచనయందు యతిప్రాసముల కీయాదేశ మావశ్యకమైనను వచనరచనయం దావశ్యకము కాదు. కాని యాచ్ఛికము లైన- క-త-వర్ణములకు గ-ద- లాదేశ మగుట కొన్నిచోట్ల శ్రావ్య మగును. మొత్తముమీఁద నీయాదేశ మిష్టమున్నఁ జేయవచ్చును లేకున్న మానవచ్చును. ఇఁకనో కాన్‌లోని కకారమునకు మాత్రము గకారము నిత్యము.

ఉదా:—తిన్నగాఁ బొమ్ము- వడిగా నేగెను. వింతగా నున్నది. బుద్ధిమంతుఁడుగా నుండెను. మొద—

సూ:—వాక్యముతుద ద్రుతస్వరమునకేని ద్రుతమునకేని లోపము బహుళముగ నగును. 24

ఉదా:—పాఠము చదివెన్-పాఠము చదివె-పాఠముచదివెను- మొ—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బహుళ మనుటచేఁ బద్యపాదాంతమందు గురు వుండవలసిన చోట ద్రుతస్వరము మాత్రమే లోపించును.

ఉదా:—సత్యమువలనను ములు సూపు గౌరవంబున పేర్మిన్.

సూ:—పడ్వాదులు పర మగునపుడు కర్మపదములమువర్ణకమునకు లోపముగాని నిండుసున్న గాని బహుళముగా వచ్చును- 27

ఉదా:—భయము+పడె=భయపడె-భయంపడె - భయముపడె-ఆది పదముచే, పఱుచు-పాటు-పట్టు-పెట్టు-మొద—

బహుళ మనుటచే స్పష్టపఱుచు - భంగపాటు - శ్రమపెట్టు-మున్నగు కొన్ని చోట్ల ములోపము మాత్రమే తఱుచుగ నగును. పంతముపట్టు-పంతంపట్టు-మున్నగు కొన్ని చోట్ల ములోపము రాదు. అన్నముపెట్టు-ఆయుధముపట్టు-మొదలగుచోట్ల ములోపము బిందువు గూడఁ గలుగవు. కర్మపదము లనుటచే ఫలము పండెను-కప్పను నాగము పట్టెను-మొదలగు చోట్ల కర్తృవాచి మువర్ణముకమున కీకార్యము రాదు.

సూ:—కొన్ని సమస్త పదములలోని - ము - మి-మ - వర్ణములకును బూర్ణబిందువు వచ్చుచున్నది. 28

ఉదా:—వేలము+పాట=వేలంపాట (ఏలము - హిం), బెల్లము+కొండ=బెల్లంకొండ, నడిమి+పల్లి = నడింపల్లి, నందమ+పూఁడి=నందంపూఁడి- మొద—

ఇట్లు వ్యవహారప్రసిద్ధములు గ్రంథస్థములు నైనవి మాత్రమే ప్రయోగార్హములు.

సూ:—కొన్నిసమాసములందు మువర్ణకలోపము గనవచ్చును. 22

ఉదా:— ప్రాణము + గొడ్డము = ప్రాణగొడ్డము, ఇట్లు, జీవగఱ్ఱ-కపిలకన్నులు-దినవెచ్చము-దినబత్తెము-నిత్యపడి - అందచందములు- మొదలయినవి భారతాదులందు గలవు. వీనినిబట్టి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముపర్ణకలోపము నొంది వాడుకలో స్థిరపడి శ్రావ్యములైనవి మాత్రమే ప్రయోగార్హములు. ఉదా-జీతబత్తెములు-మొ-

సూ:—సమాసమందు చేతన్-తోడన్-వలనన్-అనువిభక్తుల తుది అకారమునకు ఇకార మాదేశ మగును- ౭౮

ఇట్లు విధించుటచేతనే విభక్తియొక్క నకారము లోపించును.

ఉదా:—నీచేతన్+పోరు=నీచేతిపోరు, ఇట్లు నాతోడిచెలిమి-వానివలని నేరము-మొద—

సూ:—హల్లు పర మగునపుడును అవసానమందును మధ్యమపురుష మువర్ణకము వైకల్పికముగ లోపించును. ౭౯

ఉదా:—చదువుము పాఠము-చదువు పాఠము, పని చేయుము-పని చేయు, అచ్చు పర మగునపుడు లోపింపదు. చూడుము మిటు.

సూ:—వ్యతిరేకమధ్యమ ము వర్ణకమున కెల్లయెడల లోపము వైకల్పికముగ నగును. ౮౦

ఉదా:—చూడకుము మిటు-చూడ కిటు; ఇటు చూడకుము-ఇటు చూడకు; చూడకుము నన్ను, చూడకునన్ను.

సూ:—ఆమ్రేడితము పరమ గునపుడు మధ్యమపురుష ము-డు-ప్రత్యయములకు లోపము వైకల్పికము. ౮౧

ఉదా:—ఉండుండుము-ఉండుముండుము, వినువినుఁడు-వినుఁడువినుఁడు మొదలయినవి.

సూ:—అనుకరణశబ్దముల కచ్చు పర మగునపుడు-ర్-మ్-నర్-న-అనునవియు, అచ్చులు హల్లులు గూడఁ బర మగునపుడు-న్-అనునదియు యథాప్రయోగముగా నాగమము లగును. ౮౨

ఇందుకుఁ బ్రయోగములు—

,, దివిజకవివరుగుండియల్ దిగ్గురనఁగ—గొబ్బుగొబ్బున రనునాదంబుల్,

తీవ్రమని—గిబ్బమని—గు వేలఁ బడియెన్—దబ్బునఁ జబ్బున చెన్;

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాన బోరున కురిసెన్; జలజల నలరులు రాలెను-సరసిపై నీరు సలసలఁ దెరలె"

ఇట్లనేకములు కలవు.

ఒకప్పు డేదియు రాదు. "దేవతలమనంబు దిగ్గనంగ" బోరు మొదలగు కొన్నిటికి అనన్ చేరఁగా బోరనన్-దిగ్గనన్-మొదలగు రూపము లగును, ఇదియే బోరునన్-దిగ్గునన్-అనునట్లు కూడఁ బ్రయోగింపఁబడెను-

సూ:—ఇవి ద్విరుక్తము లగునపుడును మకారము వైకల్పికముగా నగును. ౮3

ఉదా:—"పటపటమని-పటపట పండ్లు గీటుకొని, జలజలమని-కన్నుల జలజలకారెడు నీరు—" మొద—

విశేషణ మగునపుడు కొన్నిటికి నివర్ణము చేరును. ఉదా—నిగనిగనిసంజకెంజాయ-పెళపెళని చీర—మొద—

సూ:—కొన్ని ద్విరుక్తములమీదఁ గొన్నిబహువచనప్రత్యయములు గనవచ్చును. ౮౪

ఉదా:—వెకవెకలు-చెకచెకలు-దడబిడలు-గడబిడలకు మొ—

ఆడుధాతువుతోఁ జేరి యివి శబ్దపల్లవము లగుచున్నవి. ఉదా—గిజగిజలాడు - సలసలలాడు - కుతకుతలాడు - మొద—వీని నన్నిటినిబట్టి చూడఁగా వీనికి విశేష్యవిశేషణక్రియావిశేషణాదిధర్మము లన్నియుఁ గలవని తోఁచుచున్నది.

సూ;—అనుకరణమందు విసర్గము లోపించును. ౮౫

అనుకరణ మనఁగా అనుధాతువును జేర్చి చెప్పుట.

జయతు మహారాజః+అనియె=జయతు మహారాజ యనియె.

వర్ధతాం శ్రీః+అనియె=వర్ధతాం శ్రీ యనియె.

రామాయ నమః+అనియె=రామాయ నమ యనియె.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—విసర్గ లోపించుచుచోఁ గొన్నిటి తుదనుండు అకారమునకు ఓకారము వైకల్పికముగ నగును. ౮౬

ఉదా:—రామాయ నమో యనియె. గతానుగతికోలోకో యటం చుర్. పాతుమా మీశ్వరో యని యె—

సూ:—అనుకరణమందు తుదిహల్లునకు ద్విత్వ మగును. ౮౭

ఉదా:—పాయాత్+అనుచు, పాయాత్తనుచు- ఆత్మార్థం పృథివీం త్యజేత్తనెను- యె—

సూ:—హ్రస్వైక స్వరశబ్దముల మకారమునకు ద్విత్వము నిత్యము.

ఉదా:—కస్త్వమ్+అనియె = కస్త్వమ్మనియె. తత్కిమ్+అనియె= తత్కిమ్మనియె- యె—

హ్రస్వ మనుటచే రక్షతుమామ్+అనె-రక్షతుమామనె-ఇత్యాదులందు ద్విత్వము రాదు.

సూ:—ద్విస్వరశబ్దముల మకారమునకు ద్విత్వము వైకల్పికము. ౮౯

ఉదా:—దాసోఽహమ్+అనె=దాసోఽహమ్మనె—దాసోఽహమనె— మొద—

సూ:—అనుకరణమందు ఉకారాంతముల విసర్గమునకు వువర్ణ మాదేశ మగును.

ఉదా:—అయంగురుః+అనె=అయంగురువనె— ఇయంధేనుః+అనె= ఇయంధేనువనె— మొద—

సూ:—అనుకరణమునందు తుదిదీర్ఘమునకు హ్రస్వము రాదు. ౯౦

ఉదా:—పాతు మాం పరమేశ్వరీయని- దుర్బలస్య బలం రాజా యన వినవే- మొద—

సూ:—వాక్యావసానమందును అర్థసంశయము గలుగునపుడును అపార్థము తోఁచునపుడును సంజ్ఞావాచకములు పర మగునపుడును, సంధి చేయుట లోపము గాదు. ౯౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—సత్యంబుతో సరియుఁ గావు. ఎఱుఁగుమెల్లధర్మములకు.
రాజునకు చారులే కన్నులు- రాజునకుఁ జారులే కన్నులన్నచో
సర్థసంశయము నపార్థమును గూడనచ్చును- ఇట్టిచోట్ల ద్రుత
లోపము కార్యము.

సూ:—ఋ-ఌ-వర్ణములు రేఫలకార తుల్యములు. ౯౨

అనఁగా, ర-ల-పర మగునపు డెట్టికార్య మగునో, అప్పు
లయినను ఇవి పరమగునపు డట్టికార్యమే యగును.

ఉదా:—అతఁడుఋషి- చూడుము ఌకారము- సంధిరాదు.
ఆఋణము- ఇది ఌకారము- యకారాగమము లేదు.
వచ్చెఋషి-వచ్చెనృషి- లోపసంశ్లేషములు వచ్చెను.

సంస్కృత సంధులు

ఇవి కొన్ని సూచింపఁబడును. విశేషములు సిద్ధాంతకౌముది
వలన గ్రహింపవచ్చును.

సవర్ణదీర్ఘసంధి

సూ:—అకారాదులకు అకారాదులు క్రమముగాఁ బర మగునపుడు
రెంటికి నేకముగా దీర్ఘము వచ్చును. ౯౩

ఉదా:—దండక+అటవి = దండకాటవి, రామ+ఆజ్ఞ = రామాజ్ఞ
సీతా+అనసూయా = సీతానసూయలు, కవి+ఇంద్రుఁడు=
కవీంద్రుఁడు, గురు+ఉదయము = గురూదయము, పితృ+
ఋణము=పితౄణము (పితృఋణము-పితృణము) ఋకారాంత
ములకు మాత్ర మిట్లు మూఁడురూపము లగును. ఇట్లు, దేవా
గౌరీశుఁడు- మొద—

పరరూపసంధి

సూ:—శాకంధ్వాదులందు పరరూపము బహుళము. ౯౪

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—సార+అంగము=సారంగము, కుల+అట=కులట, సీమ+అంతము=సీమంతము, బింబ+ఓష్ఠము=బింబోష్ఠము- మొద— బహుళమనుటచే మార్తండుఁడు- మార్తాండుఁడు, బింబౌష్ఠము అనురూపములును గలుగును.

గుణసంధి

సూ:—అవర్ణము ఇవర్ణము కలిసి ఏకార మగును ౯౫

ఉదా:—పరమ+ఈశ్వరుఁడు = పరమేశ్వరుఁడు. రమా+ఈశుఁడు= రమేశుఁడు. దేవ+ఇంద్రుఁడు=దేవేంద్రుఁడు. మొద—

సూ:—అవర్ణము ఉవర్ణము కలిసి ఓకార మగును. ౯౬

ఉదా:—సూర్య+ఉదయము = సూర్యోదయము. దయా+ఉదధి= దయోదధి. సీతా+ఊర్మిళా=సీతోర్మిళలు. మొద—

సూ:—అవర్ణమునకు ఋవర్ణమునకు అర్ వైకల్పికముగ నగును.

ఉదా:—దేవ+ఋషి=దేవర్షి, దేవఋషి, సప్త+ఋషులు=సప్తర్షులు సప్తఋషులు, వసంత+ఋతువు = వసంతర్తువు- వసంత ఋతువు, మొద—

వృద్ధిసంధి

సూ:—అవర్ణమునకు ఏ ఐ లలో నేది పరమైనను రెంటికిని ఐకార మాదేశ మగును. ౯౭

ఉదా:—కరుణా+ఏకనిలయుఁడు=కరుణైకనిలయుఁడు, సకల+ఐశ్వర్యములు=సకలైశ్వర్యములు, జన+ఏకీభావము=జనైకీభావము- మొద—

సూ:—అవర్ణమునకు ఓ ఔ లలో నేది పరమైనను రెంటికిని ఔకార మాదేశ మగును. ౯౯

ఉదా:—గంగా+ఓఘము = గంగౌఘము, మహా+ఔన్నత్యము= మహౌన్నత్యము, దేవ+[illegible]=దే[illegible] మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యణ్ సంధి

సూ:—అచ్చు పర మగునపుడు ఇవర్ణమునకు యకారము వచ్చును.
సవర్ణము కాని యచ్చని యర్థము. ఇట్లే ముందును గ్రహించునది.

ఉదా:—పతి+ఆజ్ఞ, పత్ య్+ఆజ్ఞ=పత్యాజ్ఞ-ఇట్లు, అతి+ఉత్సాహము=అత్యుత్సాహము-మొద—

సూ:—అచ్చు పర మగువపుడు ఉవర్ణమునకు వకారము వచ్చును.

ఉదా:—గురు+ఆజ్ఞ, గుర్ వ్+ఆజ్ఞ=గుర్వాజ్ఞ-ఇట్లు, మను+అంతరము=మన్వంతరము-వధూ+ఆకృతి=వధ్వాకృతి-మొద—

సూ:—ఋకారమునకు రేఫము వచ్చును. ౧౦౩

ఉదా:—మాతృ+ఆదరము- మాత్ ర్+ఆదరము=మాత్రాదరము-పితృ+ఆనందము=పిత్రానందము-మొద—

హల్సంధులు

సూ:—సకార తవర్గములకు-శవర్ణ చవర్గములు పరమైన యెడల క్రమముగా శవర్ణ, చవర్గములే వచ్చును. ౧౦౩

ఉదా:—దుస్+శీలము=దుశ్శీలము, దుస్+చరిత్ర=దుశ్చరిత్ర-మనస్+శాంతి=మనశ్శాంతి, తత్+చిత్రము=తచ్చిత్రము.

సూ:—అచ్చులును, గ-జ-డ-ద-బ-మొదలగు కొన్ని హల్లులును పరమగునపుడు క-చ-ట-త-ప-లకుఁ గ్రమముగా-గ-జ-డ-ద-బ-లాదేశ మగును. ౧౦౪

ఉదా:—వాక్+ఈశుఁడు=వాగీశుఁడు-దిక్+గజము=దిగ్గజము-అచ్+అంతము=అజంతము-అచ్+జాతి=అజ్జాతి
తురాషాట్+ఆజ్ఞ = తురాషాడాజ్ఞ - రాట్+డంబరము = రాడ్డంబరము-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిత్ + ఆనందము- చిదానందము-తత్ + దేశము=తద్దేశము-
కకుప్ + అంతము=కకుబంతము-అప్ + బిందువు=అబ్బిందువు -
ఇట్లు, పరిత్యగాత్మ-అజ్వర్ణము-తటిద్భీతి-మరుద్గణము-అబ్ధి-విద్వ
ద్బృందము-మొద——

ఇట్లు వచ్చిన దకారమునకు-జ-ఝ-పర మగుచో జకారము వచ్చును.

ఉదా:—సద్ + జన్మము=సజ్జన్మము - తద్ + ఝరము = తజ్ఝరము - మొదలయినవి.

ఈసంధిలో ననేకభేదములు గలవు.

సూ:—అనునాసికవర్ణములు పరము లగునపుడు, క-చ-ట-త-ప-ల కాయావర్గులలోనియనునాసికవర్ణములు వచ్చును. ౧౦౫

ఉదా:—వాక్ + మయము=వాఙ్మయము, అచ్ + మధ్యము=అఞ్మధ్యము, విరాట్ + మహిమ=విరాణ్మహిమ, జగత్ + నాటకము=జగన్నాటకము, అప్ + మయము=అమ్మయము.

సూ:—క-చ-ట-త-ప-లకంటెఁ బర మైన శవర్ణమునకు వైకల్పికముగా ఛకారము వచ్చును. శవర్ణము పర మగునపుడు తకారమునకు చకారము నిత్యముగ నగును. ౧౦౬

ఉదా:—త్వక్ + శోభ=త్వక్ఛోభ-త్వక్శోభ, అచ్ + శబ్దము=అచ్ఛబ్దము-అచ్శబ్దము, విట్ + శూద్రులు=విట్ఛూద్రులు-విట్శూద్రులు, విద్యుత్ + శక్తి = విద్యుచ్ఛక్తి-విద్యుచ్శక్తి, అప్ + శీలము=అప్ఛీలము-అప్శీలము.

సంస్కృతమునం దీవిధి వైకల్పికమైనను విద్యుచ్శక్తివంటి కొన్నిశబ్దములకు వాడుక లేదు.

సూ:—పదాంతమందలి సకారమునకు క-ఖ-పర మైనచో జిహ్వామూలీయమును, ప-ఫ-పర మగునపుడు ఉపధ్మానీయమును వచ్చును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—యశస్ + కాయము=యశఃకాయము, అయస్ + ఖడ్గము= అయఃఖడ్గము, మనస్ + పద్మము = మనఃపద్మము, తపస్ + ఫలము=తపఃఫలము.

కామ-కాంత-కుంభ-పాత్రాదులు కొన్ని పర మగునపుడీ కార్యము రాదు. శ్రేయస్కాముఁడు- అయస్కాంతము- ఇత్యాదులు ప్రయోగములవలనఁ దెలియునది.

మఱియు క్షకారము పరమయినయెడల నిత్యముగా సకారమునకు విసర్గమే వచ్చును. మనఃక్షోభము—తపఃక్షాంతులు- మొద—

సూ:—మనస్, మొదలగువానిలోని 'అస్' నకును, దానికంటెఁ బరమైన అకారమునకును ఓకార మేకాదేశ మగును. ౧౦౮

ఉదా:—మనస్ + అభిరాముఁడు=మనోఽభిరాముఁడు, శ్రేయస్ + అభిలాష=శ్రేయోఽభిలాష, వయస్ + అనంతరము=వయోఽనంతరము, పయస్ + అబ్ధి—పయోఽబ్ధి- మొ— ఽ ఈగుర్తు అకారమును దెలుపుచుండును.

సూ:—కొన్ని హల్లులు పర మగునపుడు పదాంతమం దున్న 'అస్' నకు ఓకారము వచ్చును. ౧౦౯

ఉదా:—మనస్ + నాయకుఁడు = మనోనాయకుఁడు, ఇట్లు అయోమయము- పయోముఖము- తపోధనులు- శ్రేయోవృద్ధి- యశోదాయకము మొద—

సూ:—అజంతములైన యుపసర్గలమీఁదను, సిద్ధసమాసమందును ఛకారము పరమయినచో, అచ్చునకు చకార మాగమ మగును. ౧౧౦

ఉదా:—ప్ర + చ్ + ఛన్నము=ప్రచ్ఛన్నము! మేఘ + చ్ + ఛాయ= మేఘచ్ఛాయ. ఇట్లు విచ్ఛిత్తి— శరీరచ్ఛాయ- స్వచ్ఛందము- వృక్షచ్ఛాయ- మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సమాస మనుటచే స్త్రీ ఛత్రము ధరించెను. యువతి ఛాత్రున కన్నము పెట్టెను. ఇత్యాదులందు రాదు.

ఇది సంధిప్రకరణము.

ఇది

శ్రీ చర్ల బ్రహ్మయశాస్త్రి గురువరకరుణాధీత పాణినీయుండగు
మల్లాది సూర్యనారాయణశాస్త్రిచే రచియింపఁబడిన
సూర్యనారాయణీయంబను ఆంధ్రభాషాను
శాసనమందు ప్రథమభాగము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
33	9	మునకుఁబదులు-	మునకుబదులు
39	16	ఇందుప్రత్య-	ఇందువ్రత్య-
39	22	కారఁపృక-	కారకప్రక-
46	21	ప్రధానభూత-	ప్రధానీభూత-
73	2	జెప్పెనుఁ	జెప్పెను.
107	6	బ్రహ్మోగ-	బ్రహ్మోగ-
143	7	కొంబసిఁడి-	క్రొంబసిఁడి
145	8	ఆరెల్లకు	ఆర్నెల్లకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూర్యనారాయణీయము

అను

ఆంధ్రభాషానుశాసనము

ద్వితీయ భాగము

అనుశాసనకర్త :

రాజమహేంద్రవర రాజకీయ శాస్త్రకలాశాలాంధ్ర పండితులగు

బ్రహ్మశ్రీ మల్లాది, సూర్యనారాయణశాస్త్రిగారు

ప్రథమ ముద్రణము

ప్రకాశకుఁడు :

కవితా వాసుదేవయ్య

అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారిచే

శ్రీ సరస్వతీ పవర్ ప్రెస్‌నందు ముద్రితము.

రాజమహేంద్రవరము

1926

కాపీరైటు] [వెల 0—10—0

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయసూచిక.

ద్వితీయభాగము

శబ్దప్రకరణము
డుప్రత్యయాంతములరూపనిష్పత్తి 1
ముప్రత్యయాంతములరూపనిష్పత్తి 17
వుప్రత్యయాంతములరూపనిష్పత్తి 23
శబ్దములకు బహువచనమునవచ్చు మార్పులు 27
స్త్రీలింగములు-స్త్రీసమములు 38
సర్వనామములరూపనిష్పత్తి 43
ఔపవిభక్తికములరూపనిష్పత్తి 49
కారకప్రకరణము
వాక్యపద్ధతి 57
సమాసప్రకరణము 78
కర్మధారయము-దానిభేదములు 82
తత్పురుషసమాసము 91
బహువ్రీహిసమాసము 94
ద్వంద్వసమాసము 97
అవ్యయీభావాదులు 100
తద్ధితప్రకరణము 103
క్రియాప్రకరణము 109
ధాతుస్వరూపనిరూపణము 120
ధాతువులమార్పులు 137
క్రియాప్రయోగవిశేషములు 149
కృత్ప్రకరణము 159
ప్రయోగవిశేషప్రకరణము 166

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రభాషానుశాసనము

ద్వితీయ భాగము

C. M. V. Sharma Nalgonda

శబ్దప్రకరణము.

డుప్రత్యయాంతములరూపనిష్పత్తి.

విభక్తిప్రకరణమునఁ జూపఁబడిన నామవిభక్తులలో నేవి యేజాతిశబ్దములకంటె వచ్చునో అవి వచ్చునపు డెట్టియాగమాదేశములు వచ్చునో యావిషయ మీశబ్దప్రకరణమునఁ దెలుపఁబడును. ...డించినవిభక్తులను విభక్తులరూపాంతరములను విభక్తిప్రకరణమున ...దాహరించినశబ్దములనుబట్టి గ్రహించునది.

...:—ప్రథమైకవచనమునందు డుప్రత్యయము కనఁబడునట్టి తత్సమాచ్ఛికనామములు డుమంతము లనఁబడును. ౧

అట్టివానిని గొన్నిగణములుగాఁ జూపుచున్నాను.

...త్సమములలో :—అకారాంతములు మహద్వాచకములు నైన రామ-కృష్ణ-శివ-ధీర-సుందర-భార్గవ-రాజపురుష-ఆశ్రితవత్సల నిర్మలయశస్క-ఇత్యాదులును,

...చ్ఛికములలో :—మహద్వాచకము లయినబల్లిదాదులు, తమ్ముఁ-అల్లు-మొదలయినవియు, మగాదులును, మత్వర్థాదులవచ్చెడి-ఆ-ఈ-గా-కా-ప్రత్యయములు తుదఁగలవియు, అమహద్వాచకము లయినకయిరాదులును, వాఁడు-వీఁడు మొదలగు కొన్ని సర్వనామములును, డుమంతములు.

...:—ప్రథమైకవచనమున డు-ము-వు-ప్రత్యయములలో నేదియు రానిశబ్దము లన్నియు స్త్రీసమము లనఁబడును. ౨

స్త్రీసమము లనుటచే నట్టివానికి స్త్రీలింగశబ్దములకు వలెనే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్యాకరణకార్యము లగు ననియు కొన్నిపుంలింగములై అకారాంత
ములుగాఁ గనఁబడుచున్నను వానికి ఉత్వ డుప్రత్యయాదులు రా
వనియు గ్రహించునది.

సూ:—మహద్వాచకము లయిన తత్సమనామములయొక్కయు బల్లి
దాదులయొక్కయు చివరనున్న అకారమునకు ఉకారము
బహుళముగా నగును. 3

ఉదా:—రామ-రాము, ధీర-ధీరు, రాజపురుష-రాజపురుషు, బల్లిద-
బల్లిదు, ఇత్యాదులకు ఉకారము నిత్యము.

బహుళ మనుటచే, మిత్రాదులకు దూతాదులకు ఉకారము
వైకల్పికముగ వచ్చును. మగ-కయిర-మొదలయినవి అకారాంతము
లైనను వానికి ఉకారము రాదు.

సూ:—మహద్వాచకములై డుమంతము లయిననామములకును,
కయిరాదులకును ప్రథమైకవచనమున 'డు' ప్రత్యయము
వచ్చును. ౪

వి-ప్ర-౭ సూత్రముచే డుప్రత్యయము వెనుక బిందువువచ్చును.

ఉదా:—రాముఁడు-మిత్రుఁడు-దూతుఁడు-గురుఁడు-విధాతృఁడు-బల్లి
దుఁడు-తమ్ముఁడు-మగఁడు-కయిరఁడు-మొద—

మగఁడు - మనుమఁడు - రాయఁడు - నాయఁడు - ఒడయఁడు -
బాపఁడు-రంగఁడు-లింగఁడు-పాపఁడు-బిడ్డఁడు-పిల్లఁడు - కుఱ్ఱఁడు - గరు
డఁడు-మాలఁడు-గొల్లఁడు-వ్రేఁడు-ఱేఁడు-వన్నెలాఁడు - మావటీఁడు-
ఎల్లిగాఁడు-చెలికాఁడు-అందగాఁడు-ఇత్యాదులు మగాదులు.

కయిరఁడు-కత్తళఁడు-జన్నఁడు-నీలఁడు - బొల్లఁడు - నడగఁడు-
మొదలయినవి కయిరాదులు.

బహువచనమందు లు ప్రత్యయము చేరును.

ఉదా:—రాములు-బల్లిదులు-మగలు-కయిరలు-ఇత్యాదులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ఒడయ మొదలగు కొన్నిటి తుది అకారమునకు ఉకారము వచ్చుటయుఁ గలదు. ౫

ఉదా:—ఒడయుఁడు-ఒడయురాలు- 'యువతిమండలములకొడయుఁడవు గమ్ము' జైమిని- ఇట్లే నాయుఁడు-రాయుఁడు-మొదలగు వ్యావహారికములును సాధువు లగును.

ఇంతటినుండి రూపనిష్పత్తి కొకతత్సమశబ్దమును ఒకయాచ్ఛిక శబ్దము నుదాహరింపఁబడుచుండును. విశేష మున్నచోట్ల నాయాశబ్దములు నుదాహరింపఁబడును.

ప్ర- రాముఁడు-రాములు. రాయఁడు-రాయలు.

వి-ప్ర. ౨-౩-సంబోధనసూత్రములచే ఏకవచనమున అ-బహువచనమున ఆర-వచ్చును. ఓ-మొదలయినవి మొదలఁ జేరును.

సం-ఓ రాముఁడ-ఓ రాములార ఓ రాయఁడ-ఓ రాయలార

రాముఁడ-రాములార రాయఁడ-రాయలార

సూ:—సంబోధనమునఁ దత్సమనామముల ఉకారముమీఁది డు ప్రత్యయమునకు లోపము వైకల్పికముగా నగును. అగుచో శాస్త్రముచే వచ్చిన ఉకారమునకు అకారము వచ్చును. ౬

ఉదా:—(ఓ రాము+డు) ఓ రామ-తత్సమము లనుటచే, ఓబల్లిదుఁడ-ఓతమ్ముఁడ ఇత్యాదులందు డులోపము రాదు. 'ఉకారము మీఁది' యనుటచే ఓరాయఁడ, ఓ తేఁడా, ఓవిధాతృఁడ, ఇత్యాదులందు డులోపము రాదు. "శాస్త్రముచే వచ్చిన" యనుటచే ఓగురూ ఇత్యాదులకు అకారము రాదు. రాయఁడు శబ్దము సంజ్ఞలతోఁ జేరి సంస్కృతప్రాయ మగునపుడు, డులోపము వచ్చును. శ్రీకృష్ణరాయా బుక్క-రాయా- మొ.

సూ:—ఓయి మొదలగువానికిఁ బ్రత్యేకప్రయోగమును గలదు. ౭

ఉదా:—రావోయి! ఓరిపోరా, ఓసిపోవే-ఇత్యాదులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ;—సంబోధనమునఁ బదములతుద నున్న అకార ఇకారములకు దీర్ఘము వైకల్పికము. ౮

సం.ప్ర. ఓ రాముఁడా-ఓ రాములారా ఓ రాయఁడా-ఓ రాయలారా
ఓ రాముఁడ-ఓ రాములార ఓ రాయఁడ-ఓ రాయలార
ఓ రామా
ఓ రామ

సూ:—మధ్యమపురుషక్రియాసంబంధమున 'ఆర' వైకల్పికముగా లోపించును. ౯

ఉదా:—వినుఁడు బాలకులు. వినుఁడు బాలకులార-మధ్యమపురుష క్రియ లేనిచో 'ఆర' లోపింపదు. "అన్నలార మిమ్ము నడిగెద నొకమాట"

సూ:—డుమంతములకును, ఇవర్ణాంతములకును ఐకారాంతములకును ద్వితీయైకవచనమున 'ని' ప్రత్యయమును, వీనికి బహువచనమునందును తక్కిన యెల్ల శబ్దములకు రెండువచనములందును ను-ప్రత్యయమును వచ్చును. ౧౦

ఉదా:—భీముని-బల్లిదుని-మగనిని-కవిని-స్త్రీని-రైని-కైని; భీములను కవులను-స్త్రీలను; సీతను - సీతలను - వధువును - వధువులను-కన్నెను-కన్నెలను; మొద—

సూ:—మహద్వాచకము లైన సర్వనామములకును మగాదులకును కయిరాదులకును ద్వితీయాదుల యేకవచనములందు నిత్యముగాను, తక్కి నడుమంతములకు వైకల్పికముగాను నివర్ణ మాగమ మగును. ౧౧

ఉదా:—వానిని-మగనిని-కయిరనిని, వానిచేతన్ - మగనిచేతన్ - జే చేతన్ - చెలికానికిన్ - మొద—భీమునిని-భీముని - భీమునిచేతన్-భీముచేతన్, తమ్మునిని-తమ్ముని - తమ్మునిచేతన్ - తమ్ముచేతన్,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విధాతృనిని - విధాతృని - విధాతృనిచేతఁ - విధాతృచేతన్, గురునిని-గురుని-గురునిచేన్-గురుచేన్-మొద__

సూ:—ఎల్లనామములకును ద్వితీయాది బహువచన ప్రత్యయములు పర మగునపుడు 'ల' వర్ణ మాగమ మగును. ౧౨

ద్వి. రామునిని-రాముని, రాములను. రాయనిని-రాయలను.

తృ. రామునిచేతన్-రాములచేతన్. రాయనిచేతన్- రాయలచేతఁ రాముచేతఁ.

సూ:—నీ-మీ-శబ్దములకుఁ దప్ప ఇవర్ణముమీఁదను ఐకారము మీఁదను 'కిఁ' షష్ఠియు, తక్కిన యచ్చులమీఁద 'కుఁ' షష్ఠియు వచ్చును. ౧౩

ఇవర్ణ మనుటచే నామముయొక్క ఆగమముయొక్క ఆదేశము యొక్క ఇకారమును, ఈకారమును గూడ గ్రాహ్యమగును. నీ-మీ-లకు కుఁ ప్రత్యయమే వచ్చును.

ఉదా—నీకున్- మీకుఁ- హరికిఁ- స్త్రీకిఁ-రైకిన్- మానవటీని కిన్- గోవిందునికిఁ- విధాతృనికిఁ; గోవిందునకుఁ-- విధాతృనకుఁ- గురునకున్--తమ్మునకుఁ-సీతకున్-కన్నెకున్- మొద__

సూ—ఉకారఋకారములమీఁద షష్ఠీవిభక్తియందు 'న'వర్ణాగమము బహుళముగా నగును. ౧౪

౧౧ సూత్రముచేవచ్చు నివర్ణము వైకల్పికముగావున, అది రానపుడు దీనిచే నవర్ణము వచ్చును. నివర్ణముమీఁద 'కిఁ' నవర్ణము మీఁద 'కుఁ' వచ్చును.

ఉదా—భీమునకుఁ-విధాతృనకుఁ, చెట్టునకున్-కొడుకునకుఁ.

బహుళమనుట 'కున్' పరమగునపుడు నవర్ణాగమము రాని ప్రయోగములుగూడఁ గలవనుటకు.

"ఉత్తరదిక్కు కనియె.—ఉ. హరి, ~~[illegible]~~, వనరుహ నాభు షద్భవుఁడు విక్రమా, కొంతతడవును బ్రహ్మ పీఠ[illegible] లుప[illegible]రావా, పత్రిక

CC-0. Jahgamwadi Math Collection. Digitized by eGangotri

చూపి రాజుకున్-జైమి, కడుపు కిడక-పంచ, మందు కయినన్-యయా, వృద్ధు కోడిపోయినసురరాజా-ప్రబోధ, వానికుం గవిత-ప్రభా, మనువుకు-వనముకు-భాగ వ- వంతుకు వచ్చుసత్య-పారిజా, కలవుకుఁ దోడావపంట-కువ, మోముకు వాలుఁ గన్నులు-అనిరు, గురువుకు బొమ్మవెట్టెతిరి-కవిరా, కప్పనఁగా నింటిమీఁది కప్పుకు చేరా-ఆం-భా"

ఇత్యాదులు వందలకొలఁది గలవు. అయినను, రాముకుఀ-దేవుకుఀ-వంటిప్రయోగములు విన నింపుగావు. కావున నమహద్వాచకములలో అకారాంతములు ఉకారాంతములు నైన-తత్సమాచ్ఛికములకు (వనముకుఀ-వంతుకున్) నవర్ణాగమము వైకల్పికముగఁ జేసినఁ జేయవచ్చును గాని, భీముకున్-గురుకుఀ-విధాతృకున్ -అనునట్లు తత్సమమహత్తులపై నవర్ణాగమము చేయకుండుట యుచితము కాదు. ఇది వ్యవహారయోగ్యము శ్రుతిరమ్యము నగురీతిని బ్రయోగింపఁదగును.

షష్ఠీ:-రామునియొక్క- రాములయొక్క. రాయనియొక్క- రాయలయొక్క.
రామునికిన్- రాములకుఀ. రాయనికిన్- రాయలకున్.
రామునకున్- రాములలోపలఀ- రాయలలోపలన్.

సూ——ఉకారము తుదఁ గలజడవాచకములమీఁద-అందు-నన్-రెండును, తక్కిన శబ్దములమీఁద - అందు - ఒక్కటియుఁ జేరును. ౧౧

ఉదా——జలమందు-జలమునన్, తరువునందు-త... ; దేవునందు-మిత్రమునందు- గిరియందు-శాలయందు-గోనెయందు-మొద-

'పై' మున్నగు కొన్నిటిమీఁద-అందు-నఀ-రెండును గూడఁ జేరినప్రయోగములు కనరావు వినరావు, కావున, 'పైనన్' అని కొందఱు ప్రయోగించుట పొరపాటు. 'పైని' అని వాడవలెను. ఇది సప్తమ్యర్థమున ద్వితీయవచ్చిన రూపము.

సూ——అందు పరమగునప్పుడు ఉకారఋకారములకు నిత్యముగా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆగమ షువర్ణముమీఁదను అమహద్వాచకముల ఆగమ వువర్ణముమీఁదను వైకల్పికముగాను నకార మాగమమగును. ౧౭

ఉదా—గోవిందు+న్+అందు=గోవిందునందు-విధాతృనందు; మిత్రమునందు-మిత్రమందు, వనమునందు-వనమందు; తనువునందు-తనునందు.

అమహద్వాచకము లనుటచే, వధువు-గురువు-మొదలగు మహతీమహద్వాచకములయాగమ వువర్ణముమీఁద నకారము నిత్యముగా నగు నని తెలియునది. వధువునందు-గురువునందు.

"ఆగమ, షు-వు-వర్ణముల కందువర్ణకము పరమగునపుడు నుగాగమంబు విభాష నగు"నని చిన్నయసూరి వ్రాసెను గాని గురునందు-వధునందు వంటి ప్రయోగములు ప్రామాణికగ్రంథములఁ గనరాకపోవుటచేతను అట్టి ప్రయోగములు శ్రావ్యములు కాకపోవుటచేతను అమహద్వాచకము లనెడి విశేషణ మావశ్యక మగుచున్నది. కొన్ని డుమంతములకు నివర్ణాగమము రానియపుడే, అందు పరమగునపు డీకారాగమ మగును.

సప్త: రామునియందు-రాములయందు. రాయనియందు-రాయలయందు
రామునందు-రాములందు- రాయలందు.

అందు పరమగునపుడు బహువచనమందలి ఆగమ లవర్ణమునకు సర్వత్ర సంధి వైకల్పికమని తెలియునది. తక్కిన విభక్తులను రూపాంతరముల నూహించునది. ఇట్లు, గోవిందుఁడు-పాత్రుఁడు - యోధుఁడు-శంభుఁడు-సవితృఁడు; బల్లిదుఁడు-కొమరుఁడు మొదలయినవి రామశబ్దమువలెను; మగఁడు-మనుమఁడు-కయిరఁడు మొదలయినవి రాయఁడు శబ్దమువలెను, విభక్తులను జెందును.

సూ:—ఉకారాంతము లైనతత్సమనామములకును గోశబ్దమునకును ప్రథమైకవచనమున వుప్రత్యయము బహుళముగా నగును. ౧౭

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—మనువు-దనువు-వధువు-ధేనువు తరువు-గోవు-మొద—

బహుళ మనుటచే గుర్వాదులకు డుప్రత్యయము గూడ వచ్చును. ఉదా-గురువు-గురుఁడు, శంభువు-శంభుఁడు, విష్ణువు-విష్ణుఁడు వటువు-వటుఁడు, విభువు-విభుఁడు-వసువు-వసుఁడు-ఇత్యాదులు.

సూ:—అకారాంతములు అమహద్వాచకములు నయినతత్సమనామములకును మిత్రాదికళత్రాదులకును ప్రథమైకవచనమున ము ప్రత్యయము బహుళముగా నగును. ౧౫

ఉదా:—వనము-జలము-ధనము-విశ్వము-స్వర్గము-వృక్షము-మృగము-శార్దూలము- విహంగము - కీటకము - నాగము - మొద—
కళత్రము మహతీవాచకము-అపత్యము-సంతానము - జనము-మొదలయినవి మహన్మహతీవాచకములు.

బహుళ మనుటచే మహత్తులైన మిత్రాదులకు వైకల్పికముగ డు ప్రత్యయము గూడ వచ్చును.

ఉదా:—మిత్రము-మిత్రుఁడు, శరణము-శరణుఁడు, ప్రధానము-ప్రధానుఁడు, పాత్రము-పాత్రుఁడు.

కేవలమహద్వాచక మయినపుడు జనశబ్దమునకు డుప్రత్యయము వచ్చును - జనుఁడు - జనులు - ఈబహువచనము మహత్త్వార్థమందును వాడఁబడినది.

సూ:—మహత్తు లగువిధాత్రాదులకు అకారమును స్త్రీసమత్వమును వైకల్పికముగ నగును. ౧౬

ఉదా;—విధాతృ-ఋకారమునకు అకారమురాఁగా విధాత-స్త్రీసమత్వము వచ్చుటచేఁ బ్రథమైకవచనప్రత్యయము రాదు. ఈవిధి వైకల్పికము కావున డుప్రత్యయము వచ్చునపుడు విధాతృఁడు అగును. విధాతృ-ధాతృ-దాతృ-సవితృ-నేతృ-ఇవి విధాత్రాదులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—మహద్వివక్షయందు సముద్రాదులకు డువర్ణకము వచ్చును. డువర్ణకముతో నామముతుది అకారమున కుకారమగును. ౨౦

ఉదా:—సముద్రుఁడు-మేఘుఁడు-హిమవంతుఁడు. మైనాకుఁడు-ఉరగుఁడు-మొ॥ద—వివక్ష లేనిచో మువర్ణకమగును. సముద్రము-మేఘము-మొ—

సూ:—వృద్ధాదుల డువర్ణకము వైకల్పికముగ లోపించును. ౨౧

ఉదా:—వృద్ధు-వృద్ధుఁడు. ఇట్లు నీచ-చార్వాకు-దాసు-గృహస్థు-ధూర్తు-భట్టు-బందుగు-మొదలగువానికి రెండురూపములగును. "మహితాత్ముఁడు నన్నయభట్టుదక్షతఁ"

సూ:—దూతాదులకు స్త్రీసమత్వము బహుళము. ౨౨

ఉదా:—దూత-దూతుఁడు. ఇట్లు-యోధ-శుంఠ-మొ— అమహద్విశేషణము లగునపుడు స్త్రీసమత్వము నిత్యము. "సింగంబు దూత యగు జంబుకంబు"

సూ:—ప్రత్యేకప్రయోగమున దేవశబ్దమునకు బహువచనమును సురశబ్దమున కేకవచనమును లేవు. సంస్కృతసమాసమందుండును. ౨౩

ఉదా:—దేవుఁడు-భూదేవులు, సురలు-భూసురుఁడు.

సూ:—సురశబ్దము నిత్యముగాను అసురశబ్దము వైకల్పికముగాను స్త్రీసమము లగును. సిద్ధసమాసమునఁ గావు. ౨౪

ఉదా:—సురలు—సురలన్; అసుర-అసురుఁడు; అసురలు-అసురులు; అవనీసురులు-నిఖిలాసురులు.

సూ:—మత్వర్థీయాంతములైన సంస్కృతశబ్దముల ద్వితీయైక వచన రూపములు తెలుఁగున నామము లగును. అగుచోఁ దుది మకారము లోపించును. ౨౫

ఉదా:—శ్రీమంతమ్-శ్రీమంత, ఇట్లు గుణవంత-విద్వాంస-ఇత్యాదులు.

2

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రాకృతమందు ప్రథమైకవచనమున శ్రీమంతో భగవంతో గుణవంతో యనురీతిని మత్వర్థీయాంతశబ్దములరూపము లుండును. ఆరూపములే తెలుఁగున అకారాంతము లయిన ప్రాతిపదికము లయిన వనియు నూహింపవచ్చును.

సూ:—మహద్వాచకములైన తత్సమమతుబంతనామములు రామ శబ్దతుల్యములు. ౩౬

అనఁగా డుప్రత్యయాదులు రామశబ్దమునకు వలెనే వానికి వచ్చు ననుట.

ఉదా:—శ్రీమంతుఁడు- విద్వాంసుఁడు; గుణవంతుఁడు-గుణవంతులు- గుణవంతుని- ఇత్యాదిరూపము లగును.

సూ:—కొన్ని మతుబంతముల ప్రథమైకవచనరూపమే వైకల్పికముగఁ దెలుఁగున నామ మగును. అగుచో దానికి ఉకార మాగమ మగును. ౩౭

ఉదా:—భగవాన్ + ఉ=భగవాను, హనుమాన్ + ఉ=హనుమాను, రామశబ్దమునకు వలె డుప్రత్యయాదులు వచ్చును.

ఉదా:—భగవానుఁడు—హనుమానుఁడు-ఇత్యాదులు.

పక్షమున-భగవంతుఁడు, హనుమంతుఁడు-

దీనిరూపాంతరము హనుమ. "పడగనున్న హనుమ భయ విహ్వలుఁడు గాఁడు" ప్రయోగము. హనుమఁడనియు వాడుకగలదు.

మహతీవాచకము లయినచో నీమతుబంతరూపములకు ఆలు శబ్దముచేరును. భగవంతురాలు-శ్రీమంతురాలు-విద్వాంసురాలు- మొ.

సూ:—ఋత్విక్ -వణిక్- పురోధస్- ఇంద్రజిత్- పరీక్షిత్- శబ్దముల ద్వితీయైకవచనరూపములు వైకల్పికముగా నామము లౌ నగుచోఁ జివర నుండుమకారము లోపించును. ౩౮

వీనికి రామశబ్దమునకు వలెనే డువర్ణకాదులు వచ్చును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—ఋత్విజుఁడు-వణిజుఁడు-పురోధసుఁడు- ఇంద్రజితుఁడు-పరీక్షి తుఁడు- పక్షమున- ఋత్విక్కు- మొదలగురూపము లగును. తవర్ణలోపమున, ఇంద్రజి యనురూప మగును.

సూ:—కొన్ని సంస్కృతహలంత ప్రథమైకవచనములే తెలుఁగున నామము లగును. అపుడు తుదిహల్లునకు ద్విత్వమును ఉకార మును బహుళముగా నగును. 29

ఉదా:—ఋత్విక్ + క్ + ఉ=ఋత్విక్కు. ఇట్లు, వణిక్కు-అహస్సు-మరుత్తు-సుమనస్సు-వీరుత్తు-జలముక్కు- (అప్) అప్పు-జగత్తు-మొద—బహుళమనుటచేఁ గొన్నిటికి ద్విత్వము వైకల్పికము. ఉదా—సరస్సు—సరసు, శిరస్సు - శిరసు, మనస్సు-మనసు, వాక్కు-వాకు, స్వరాట్టు-స్వరాటు, వయస్సు-వయసు-మొద— "మరుతులయంశమునఁ బుట్టి" భార—దీనినిబట్టి మరుతు అనియు నుండవచ్చును. వేధస్-వేధ, పురోధస్-పురోధ-పురోధసుఁడు. ఈరెండుశబ్దముల కిట్లేప్రయోగములు గలవు. వేధ-పురోధ-స్త్రీసమములు- పురోధసుఁడు రామశబ్దతుల్యము.

సూ:—మహద్వాచకము లయిన కొన్నిసకారాంతశబ్దముల సలోప రూపమేని ద్వితీయైకవచనరూపమేని తెలుఁగున బహుళముగా నామ మగును. అగుచోఁ దుదిమకారము లోపించును. 30 రెండుపక్షములందును ప్రాతిపదికసంబంధ మైన అకారమునకు ఉకారము వచ్చును.

ఉదా:—అంగిరస్-అంగిర-అంగిరు; అగిరసమ్-అంగిరస-అంగిరసు ; డుప్రత్యయము రాఁగా రామశబ్దమువలె నగును. అంగిరుఁడు, అంగిరసుఁడు. ఇట్లు, ప్రచేతుఁడు-ప్రచేతసుఁడు, ఉగ్రశ్రవుఁడు - ఉగ్రశ్రవసుఁడు-ఊర్ధ్వరేతుఁడు-ఊర్ధ్వరేతసుఁడు- మొద—బహుళ మనుటచే బహువ్రీహిని గొన్నిటికి సలోపము నిత్యము-దిగ్వాసుఁడు.దుర్వా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సుఁడు- శ్రీవత్సవత్సుఁడు—మహాయశుఁడు-మొద—

ఈకార్యము సుమనశ్శబ్దమునకు రాదు. సుమనస్సు. ఉగ్రశ్రవస్సు అనియుఁ బ్రయోగము గలదు.

కొన్ని యనుటచే, సవయస్కుఁడు - లబ్ధయశస్కుఁడు- మొదలగుచోట్ల కప్రత్యయము వచ్చుచోఁ బైకార్యము రాదు. లబ్ధశ్రేయుఁడు- లబ్ధశ్రేయసుఁడు-స్థిరచేతుఁడు..దృఢచేతసుఁడు-అని ప్రయోగింపరాదు. ఈవిషయము ప్రయోగవ్యవహారముల నెఱుంగునది.

తత్సమ మైన 'దుర్వాసుఁడు' అనుదానిని గొందఱు సిద్ధసమాసమునం దుపయోగించిరి.

- "ఉర్వి కొప్పగుదానియుత్తరంబునను । దుర్వాసతీర్థ ముత్సుకత నైఁ జూడు" పండితా—దుర్వాసమహామునిపతి । పర్వున దయ నటకు వచ్చె" ప్రభులిం—

సూ:—విశ్వకర్మాదిశబ్దముల నకారము లోపించును. వానికి స్త్రీసమత్వము బహుళముగ నగును. 30

ఉదా:—విశ్వకర్మన్, విశ్వకర్మ. స్త్రీసమము గానియపుడు, ఉకారము డు వర్ణకము వచ్చును. విశ్వకర్ముఁడు. ఇట్లు-ఆత్మ- దేవశర్మ-కృతవర్మ-పరమాత్మ- పూష- మున్నగు శబ్దములకు రెండు రూపము లగును. బహుళ మనుటచే, సుధన్వ-సుత్రామ-సుపర్వ-సహజన్మ-అర్యమ-కృతకర్మ- ధృతవర్మ-మహామహిమ-మొదలగువానికి స్త్రీ సమత్వము రాదు. సుధన్వుఁడు. ఇత్యాదులు. మఱియు ఋత్విగ్విప్రచతురాస్యవాచక మైనబ్రహ్మశబ్దము నిత్యముగా స్త్రీసమము. బ్రహ్మ-బ్రహ్మలు.

సూ:—మహద్వాచకము తత్సమము దీర్ఘపూర్వము లకారోపధము అకారాంతము నైన నామముకంటెను పగతు మొదలగు నాచ్ఛికములకంటెను పర మయిన-లు-ల-లకు, రు-ర-లు బహుళముగా నాదేశ మగును. 31

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—బాలు+లు=బాలురు, బాలు+లను=బాలురను, పగతు+లు=పగతురు—పగతు+లను=పగతురను, మొద—

ఇట్లు లోకపాలురు-సుశీలురు-దయాళురు; అల్లురు-నెయ్యురు-బలియురు-మార్తురు-మొద—బహుళ మనుటచే దీర్ఘపూర్వములు కానితత్సమములమీఁద గూడఁ బైకార్యము గనవచ్చుచున్నది.

ఉదా:—పులిసురు-మల్లురు-మొద—ఇవి పూర్వకావ్యముల నున్నవి. ఇవి వాడుకలో లేవు. శాస్త్రసమ్మతములు కావు, అయినను సుశబ్దము లైనవి. వాడుకలో నున్నను, బాలులు మొదలయిన నపశబ్దము లనఁబడుచున్నవి. ఒక్కచో రెండు ర వర్ణముల పలుకుబడి క్లిష్టముగా నుండును గావున బాలులారయను సంబోధనరూపము సాధు వగును.

సూ:—గండాదులమీఁది బహువచన లకారమునకు రేఫమును దానివెనుక నిండుసున్నతోఁగూడిన డకారమును బహుళముగా నగును.

ఉదా:— గండఁడు, గండ+ండ్+రు=గండండ్రు- గండండ్రను-మిండండ్రు-మిండండ్రను- గండలు- మిండలు-అను రూపములు నరసింహవ్యాకరణమునఁ గలవు «మిండ లయ్యెడన్" కవికర్ణ—«నలకూబరాదులు ననుపుమిండలు'' కాశీఖం—

సూ:—మగాదులమీఁదను కయిరాదులమీఁదను ఈ ప్రత్యయాంతములమీఁదను బహువచనలకారమునకు రేఫము రాదు.

ఉదా:—మగలు-మనుమలు, కయిరలు-జన్నలు, సాలీలు-సంగడీలు-మాపటీలు- మొద— కొందఱు మావటీండ్రు- అనియుఁ బ్రయోగించిరి. «తెరలు సని మావటీండ్రు కొండలపడంగ" కువల—

సూ:—కాప్రత్యయాంతములమీఁది బహువచనలకారమునకు రేఫ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముగాని శకటరేఫముగాని బహుళముగా వచ్చును. రేఫమునకు వెనుకఁ బూర్ణబిందుపూర్వక డకార మగును. 37

ఉదా:—చెలికాఁడు-చెలికాండ్రు-చెలికాలు-చెలికానిని, చెలికాండ్రను-విలుకాండ్రు-విలుకాలు- వేఁటకాండ్రు- వేఁటకాలు- మొ--

ఇట్లు కాప్రత్యయాంతముల కెల్ల నుభయరూపము లగునని పూర్వుల యభిప్రాయము కనఁబడుచున్నది గాని, అందగాలు-బేరగాలు-అనెడిరూపములు శ్రావ్యములు గావు- ఈ రూపములకుఁ దఱచుగాఁ బ్రయోగములును గానరావు. వీనికి అందగాండ్రు- బేరగాండ్రు అను రూపములే యుచితములు. 'కాలు' మీఁద లువర్ణకము దేర్చి తిక్కన యొకటి ప్రయోగించెను "వేడుక కాలులు జాలరులు చూచి క్రిందుకొనంగన్" భార—

సూ:—బహువచనము పర మగునపుడు తే మొదలగువానికి బిందుపూర్వక డు వర్ణ మాగమ మగును. 38

ఉదా:—తే+డు+లు=తేఁడులు. వక్ష్యమాణసూత్రమున ఉలోపము-తేండ్లు- సింగమనేఁడు- సింగమనేండ్లు- సింగమనేఁడులు- అమ్మిసేఁడు-అమ్మినీండ్లు, ఈకార్యము వ్రే శబ్దమునకు రాదు. వ్రేఁడు-వ్రేలు. (గొల్ల)

సూ:—హల్లు పర మగునపుడును అవసానమందును ప్రథమాబహువచన ప్రత్యయముయొక్క ఉకారము వైకల్పికముగ లోపించును. 39

ఉదా:—రాములు-రాముల్; పడఁతులు-పడఁతుల్, వనములు-వనముల్, వారలు-వారల్, భూపాలురు-భూపాలుర్-మొద-

"వారి దప్రతతుల్ పాల్పడి' తత్పాలు ర్భయం బందఁగన్ మొదలగు ప్రయోగములు పద్యములందు గనవచ్చెడిని.

సూ:—ఈకార్య మాదేశశకటరేఫమునకును సంయుక్తము లైన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సు-లు-వర్ణకములకును గలుగదు. ౩౮

ఉదా:— వేఁటకాఁడు-విలుకాఁడు; చెలికాంద్రు- ఱేండ్లు- త్రాళ్ళు-

సూ:— సహజముగా ఉకారాంతములైన తత్సమనామములమీఁది సంబుద్ధి డు వర్ణకము వైకల్పికముగా లోపించును. లోపించునపుడు దాని వెనుక నున్న ఉకారము ప్లుత మగును. ౩౯

సంస్కృతమందు హ్రస్వముప్రక్క (౩) మూఁడంకె నిలుపుట ప్లుతమునకు గుర్తు. ఈగుర్తు తెలుఁగున దీర్ఘముప్రక్క నిలుపుట యాచారమైనది.

ఉదా— ఓ గురూ ౩. ఓ విష్ణూ ౩. ఓ శంభూ ౩. ఇత్యాదులు. పక్షమున ఓ గురుఁడ. - ఓగురుఁడా - ఇత్యాదిరూపములగును. ఇట్లు ఉకారము ప్లుత మగుట కొన్ని బహువచనాంతములందును గనవచ్చును. ఉదా— భగవానులూ ౩, హనుమానులూ ౩

సూ:— నీచత్వ మిత్రత్వములందు పురుషవాచకనామములపై 'గా' ప్రత్యయ మగును. అగుచోఁ గొన్నిటి తుదియచ్చునకికారము వచ్చును. ౪౦

ఉదా:— ఎల్లయ్యగాఁడు-పుల్లిగాఁడు-ఎల్లిగాఁడు- మొద—

"ఈయశోద। గారి గోపాలిగాఁ డిట్లు కలదె జగతి ‚‚కా.వ్యా—

సూ:— గాప్రత్యయముమీఁద సంబుద్ధిడువర్ణకము రాదు. ప్రత్యయ దీర్ఘము వైకల్పికముగా హ్రస్వ మగును. ౪౧

ఉదా— ఎల్లిగా-ఎల్లిగ. ‚‚నాపాల నుండు మెప్పుడు గోపాలిగ రమ్మటంచుఁ గొడుకుం బిలిచెఁ కా—వ్యా—

సూ:— ఆఁడు-గాఁడు-ప్రత్యయాంతములకుఁ దఱుచుగా బహువచనము గలుగదు. ౪౨

ఉదా:— వగలాఁడు-వన్నెలాఁడు-చిన్నెలాఁడు-బాలిగాఁడు- మొదలగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వానికి బహువచనప్రయోగములు కానరావు. వీనికి బహువచనము కావలసినయెడల వగలవాండ్రు—ఎల్లయ్య పుల్లయ్యగాండ్లు అనునట్లు ప్రయోగింపవలెను.

ద్వితీ—వగలానిని, చిన్నెలానిని, గోపాలిగానిని. ఇత్యాదులు.

సూ:—ప్రథమాంతరూపములపై ఏకత్వబోధకమగుచుఁ బూజ్యార్థమున-గారు- వారు- శబ్దములు బహుళముగా వచ్చును. 'వారు' పరమగుచో బహువచనలువర్ణకముయొక్క ఉకారమునకు అకారము వచ్చును. ౪౩

ఉదా:—రాజుగారు-రాణిగారు- రాయఁడుగారు- అమ్మగారు- దేవరవారు—అయ్యవారు;పంతులవారు- స్వాములవారు, మొద— వీనిమీఁద లుప్రత్యయమును వినఁబడును. వెంకయ్య సుబ్బయ్యగార్లు— అయ్యవార్లు- మొ— కొన్ని ప్రాచీనశాసనములలో 'గారు' బహువచనముగా నున్నది. "ఆయనకొమాళ్ళు... పాపరాజు బసవరాజుగారికి'' 'వారు' మీఁద 'గారు' చేరుట కలదు. అయ్యవార్లుగారు, కొన్నిమండలములలో 'గారు' బదులుగా 'వారు' వాడుదురు. వరదరాజువారు. మొద— వీనికి సంబోధనమున ఊకారము వచ్చును. అమ్మగారూ! పంతులవారూ! మొద—

వీనికి ద్వితీయాదులయేలవచనమందు ఇకారము వచ్చును.

ఉదా:—రాజుగారిని—రాజుగారికి-అయ్యవారిని- మొద—

సూ:—గారు-వారు- లేకత్వబోధకములైనను, విశేషణక్రియాపదములు తఱచుగా బహువచనము లగును. ౪౪

ఉదా:—గురువుగారు పుణ్యాత్ములు- అయ్యవారు వచ్చిరి. అమ్మగారిచ్చిరి. మొ—

,,చిత్ర మిది యయ్యవారి సంసేవవేళ, నమ్మవా రుగ్గడించిరో యనుచు నడిగె'' కళా—తఱచుగ ననుటచే, అయ్యగారు మంచివాఁడు- అమ్మగా రిచ్చినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కయన మాతాతగారు_మొదలయినవి వాడుకయందును—,,పెట్టెదొడ్డుగ నా మేన త్రెగడగారు" శివరా— ,,తోడరి యయ్యగారు దొసగులఁ బెట్టెడుఁ బోవ బలయు" దశకు— ,,పోకార్చె మాపుగా రేకాలమును" రుక్మాం— ఇత్యాదులు కావ్యములందును గల వని తెలియఁగునది.

ముప్రత్యయాంతముల రూపనిష్పత్తి.

సూ:—ఎకారాంతములు అకారాంతములు మువర్ణకయోగ్యములు నగు నాచ్ఛికశబ్దములు జలశబ్దతుల్యములు. ౪౫

ఉదా:—అన్నెము—పున్నెము—బల్లెము—బత్తెము- పద్దెము- ఓరెము- కారెము- నాణెము- పందెము- విద్దెము- మొదలయినవి ఎకారాంతములు.

మొగము-వియ్యము- బెల్లము- పల్లము- మొల్లము- సన్నము- చిన్నము- నెయ్యము - సున్నము - నెత్తము - మొదలయినవి అకారాంతములు.

ఇట్టిశబ్దములకు జలశబ్దమునకువలెనే విభక్తికార్యము లగును. ఎకార, అకారాంతములనుటచే, గీము-వాము-*పాము-నాము-ప్రేము మినుము-ఇనుము- వేము- మొదలయినవి మువర్ణాంతములు కాని ము ప్రత్యయాంతములు కా వనియు వానికి జలశబ్దమునకువలె వ్యాకరణ కార్యములు రా వనియుఁ దెలియునది. ఇపుడు చూపిన గీము మొదలయినవి త్రీసమములు. ఇవియు నిట్టివియు ముందు చెప్పఁబోవు చెఱువు శబ్దమును బోలును.

౧౮ వ సూత్రముచే జలశబ్దమునకును పైసూత్రముచే మొగ శబ్దమునకును ప్రథమైకవచనమున మువర్ణకము రాఁగా, జలము- మొగము- అగును.

సూ:—ము వర్ణకము రాఁదగిన అకారాంతనామములకు ప్రథమా

* పాంబు_వేంబు_ప్రేంబు_ఇనుంబు_మొదలగు రూపములు ప్రాచీనభాష యందు కనఁబడును గాని యిట్టి విపుడు వాడుకలో లేవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బహువచనాదులు పర మగునపుడు ము వర్ణ మాగమ
మగును. ౪౬

ఉదా:—జల+ము+లు=జలములు, మొగ+ము+లు=మొగములు.

సూ:—ము ప్రత్యయ మువర్ణములకు ద్విత్వమేని పూర్ణబిందు
పూర్వక బువర్ణమేని విభాష నగును. ౪౭

ఉదా:—జలమ్ము-జలంబు-జలము; మొగమ్ములు-మొగంబులు-మొగ
ములు. ఇట్లు ము వర్ణకాంతము లన్నిటికి నన్నివిభక్తులయందు
నీకార్యము వచ్చు నని తెలియునది.

సూ:—ఈ కార్యము ప్రత్యయాగమేతరమువర్ణమునకును గనంబడు
చున్నది. ౪౮

ఉదా:—అనయము-అనయమ్ము-అనయంబు-కరము-కరమ్ము-కరంబు-
ఇవి యవ్యయము లైనను నైకార్యము వచ్చినది. ఇట్టివాని నిందు
చేర్పందగును.

న:— జలమునందు-జలమునన్-మొగమునందు-మొగమునన్.

౧౫ సూత్రముచే అందు-నన్-వచ్చెను. ౧౬ సూత్రముచే
'అందు' పర మగునపుడు నకారము వైకల్పికము. ఇట్లు, మిత్రము-
కళత్రము-ధనము-వనము-మొదలగు తత్సమములు, బియ్యము-అద్దము-
అందము-ముత్తెము-పళ్ళెము-పల్లెరము- మొదలగు నాచ్ఛికములు,
వైకల్పికముగా ము వర్ణకము విధింపంబోవు శబ్దములును జెప్పందగును.

సూ:—చరిత్రాదులకు ము వర్ణకము వైకల్పికము. ౪౯

ఉదా:—చరిత్ర-చరిత్రము, అభిలాష-అభిలాషము, ఇట్లు, చిహ్న-
ప్రశ్న-నిష్కర్ష-ప్రయాగ-ప్రాస-విసర్గ- హంస-వధ-వేగ-ఘోష
సర్గ (కావ్యభాగము) పురుష (ప్రథమమధ్యమోత్తమ) మాం
జిష్ఠ-స్ఫురణ-గద్య-కర్మధారయ-విమర్శ- పరామర్శ-అలకలు-
అక్షతలు-తరంగలు-భ్రమ-శ్రమ-తత్పురుష- విజృంభణ-మధ్య-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొదలగు—ము వర్ణకము రానపుడు స్త్రీసమము లగును. వీనిలో ననేకములు కావ్యముల నున్నవి.

"మంగళసూచకచిహ్న లేర్పడన్, రామా—మీ శాసక్తితోఁ బ్రశ్న చేసిన దీలోకహితంబు, వేంక—నిష్కర్ష గావించి—ఇం పారఁగ నిరువదిసర్గలు, ఉదా—వృష మకరస్థుఁ డైనయప్పుడు ప్రయాగ, కాశీ—మీ రీమొద లెఱుఁగ రిదియె మీదు విమర్శల్, భోజ—ఉద్ధతులమధ్యఁ బేదల కుండఁ దరమె, కవిక—మాలుగా నైచినమాంజిష్ఠ తెరయెత్తి, హరవి"

సూ:—ము లోపము వచ్చినప్పుడు కొన్ని నామములతుది అకారము ఉకార మగును. ౫౦

ఉదా—బీభత్సు-బీభత్సము, రూపు- రూపము, శరణు-శరణము,వర్గు వర్గము, మొద—

"పంచమునియింటఁ గలుగుబీభత్సు నెఱిఁగి, శివరా—లతాంగి రూపు కన్నారఁగఁ జూచి వచ్చితి, వసు—వరదు నగ్నిదేవు శరణుఁజొత్తు, మార్క—ం-మనుష్యవర్గు-దేవవర్గు-కోశములలో—

సూ:—ఆత్మశబ్దమునకును అమహద్వాచకములైన నకారాంతశబ్దము లకును దెలుఁగునందు నకారము లోపించును, ము ప్రత్యయము బహుళముగా నగును.

ఉదా:—ఆత్మ-ఆత్మము; మహిమ-మహిమము, ఇట్లు-గరిమ-లఘిమ-అణిమ-జన్మ-కర్మ-ప్రేమ- రాజయక్ష్మ- మొద—కర్మశబ్దము న కేయర్థమం దైనను ము వర్ణకము వైకల్పికము. కర్తకర్మ క్రియలు. జన్మ-కర్మ-అని-యిపుడు పెక్కండ్రు వాడుచున్నారు. "చెలఁగి పూఁచు నేకర్మ పంచిన లతాంగి" శివరా—ఇట్లు ము లోపము వచ్చిన నకారాంతము లాత్మాదిగణములోఁ జేరును.

తత్త్వతపోయోగవాచకమైన బ్రహ్మశబ్దమునకు ము లోపము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేదు. బ్రహ్మము. పరమాత్మవాచక మగుచో, పరబ్రహ్మము-పర బ్రహ్మ-బ్రహ్మము-బ్రహ్మ.

సూ:—అహమద్వాచకము లయిన కొన్ని హలంతముల తుదివర్ణము బహుళముగా లోపించును. లోపించునపుడు అకారముమీఁద ము వర్ణకము వచ్చును. ౧౨

ఉదా:—జగత్-జగము, ఉరస్-ఉరము, తేజస్-తేజము, ఇట్లు-ఉరము-మనము- వక్షము- శిరము- తనము- అహము- బీజము-మొద—తుదిహల్లు లోపింపనపుడు, జగత్తు-మనస్సు-మొద లగు రూపము లగును. బహుళ మనుటచే సుదినాహము-పుణ్యాహము-శుభాహము-మొదలగుచోట్లఁ దుదిహల్లు నిత్యముగా లోపించును. మువర్ణకము నిత్యముగ నగును.

'అకారముమీఁద' అనుటచే అర్చిస్-అర్చి-అర్చిస్సు, ధనుస్-ధనువు-ధనుస్సు, మొదలగుచోట్ల ఇకార ఉకారములమీఁద మువర్ణకము రాదు.

సూ:—అమహాద్వాచకములైన మఱికొన్ని సంస్కృతహలంతముల ద్వితీయావిభక్తిరూపములు తెలుఁగున నామము లగును. అగుచోఁ దుదిహల్లునకు లోపమును మువర్ణకమును బహుళముగా నగును. ౧౩

ఉదా—ముత్-ముదమ్-ముదము, స్రక్-స్రజమ్-స్రజము. ఇట్లు-ఉపానహము సీవృతము-బలవంతము-మధులిహము - అనడ్వాహము-శ్వానము-మొద—బహుళమనుటచేఁ గొన్నిటికి మువర్ణకము రాదు. ఆపద-సంపద-మొద—

సూ:—కంధరాదులకు మువర్ణకము బహుళము. ౧౪

ఉదా—కంధరము- కంధర, ఇట్లు- నాసిక-భిక్ష- దంష్ట్రి-గ్రీవ- ఉల్క-పాదుకలు- మొద—బహుళ మనుటచే విధశబ్దమునకు మువర్ణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కము నిత్యము. విధము.

సూ:—రచనాదులకు మువర్ణకము బహుళము. ౫౫

ఉదా:—రచనము-రచన, ఇట్లు- గణన- పాలన-విజ్ఞాపన- విమర్శన- భజన-బోధన-శోధన- ఆలోచన- యోచన- యోజన- సృజన సంతర్పణ-పోషణ-స్మరణ-వర్ణన- మొద—

"సృజన చేసి గౌతమముని కోసంగె, సమీర-శుండాస్ఫోటన చేసె, శామా— వారిగుటించి కొంతపడి ఖర్జనచేయుచు, మీయందలు నాలోచనసేయందగు, ఉ.రా— పోవలసినననములందు పోషణచేయున్, మున్ను నేను విప్రముఖ్య సంతర్పణలందు, ని-వి-రా-ఆప్తజనపోషణకంటెను, ఆముక్త-పర్యుషితమును నర్పణ చేయఁజాల, పాండు—" ఇది యాకృతిగణము.

సూ:—లు-ల-నన్-న-పర మగునపుడు కొన్నిశబ్దముల ఆగమమువర్ణ మునకు లోపమును దానివెనుకటి యచ్చునకు దీర్ఘమును బహుళముగా నగును.

ఉదా:—గోపురములు-గోపురాలు, గోపురాలను-గోపురానన్-ప్రాణా నకు-ఇట్లు-వజ్రము-ప్రాణము-క్షేమము-సీసము (మల్లబంధము) స్నానము - పగడము - చందము - మిరియము - ముత్యము - అలు పము- మొద—

"ఈకార్యమునకుఁ బ్రయోగవైరళ్యము సూచింపఁబడియె" నని చిన్నయసూరి చెప్పెను గాని-లు-ల-పర మగునపు డధికముగాను, నన్-న-పర మగునపుడు కొలఁదిగాను, ఈకార్యము గనవచ్చును.

"ప్రాణానం గలుగంగ—సీసానఁ బట్టియు—అలుపాలఁ బోనుపడు—ఏను దగ నీదుప్రాణాన కింతనిజము—సారసానకు వచ్చినచందనమునను, భౌర-క్షేమాన నున్నాఁడు, ఉ.రా—గౌతమీస్నానాన, నర-శ-పెక్కు-చందాలం బండు,మను—దీనా రటంకాలఁ దీర్థమాడించితి దక్షిణాధికముత్యాలశాల, శ్రీనాథ—ఎంత తఱిఁగిన మిరి యాలుం జొన్నల సరిపోవే, ఉ-హరి—నలు వగుఱాలన్ బిసాళినలువగుఱాలన్, పాండు—మొద—గుఱ్ఱమునకు ద్విత్వలోపమునంగు ములోపదీర్ఘములు నిత్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బహుళ మనుటచే మిత్రము-జనము-మొదలగుచోట్లఁ బైకార్యము రాదు. దీనికి వాడుకయే ప్రమాణము.

సూ:—అహమద్వాచకములైనషష్ఠ్యర్ణకాంతములకు-కంటెన్-అందు-
పర మగునపుడు నవర్ణాగమము గనవచ్చును. ౫౭

క్రతుశతంబునకంటె సుతుండు మేలు—అనఘచరిత్రమునకంటె నధికం బగుటన్—ఉరమునయందు గన్నులు—మానుగ వైనంబునయందు— దేహంబునయందు-మనంబునయందు-గోలోకమునయందు-ఇట్లు అనేకములు భారతాదులఁ గలవు. "కంటెన్" విభక్తిప్రత్యయము కాదనువారు "శతంబునకున్-అంటె" శతంబునకున్+"అంటె" అని పదవిభాగము చేయుదురు.

ఈకార్యము వువర్ణముమీఁదఁ గలుగుటకు భారతమందు "మునిప్రవరుని తనువునయందు-జంబువునయందు-" అను ప్రయోగములు గలవు.

సూ:—బహువచనప్రత్యయము పర మగునపుడు-అవు-జాము-మొదలగు కొన్నిటి తుదివర్ణమును, మీసము మొదలగువాని మువర్ణమును బహుళముగా లోపించును. ము లోపమున మీసాదులకు దీర్ఘము వైకల్పికము- ౫౮

ఉదా—ఆవు+లు=ఆలు - ఆవులు, జాము+లు=జాలు - జాములు.
మీసము+లు—మీసలు=మీసాలు-మీసములు. ఇట్లుచుట్టము మొదలగువానికగును. ఏతాలు-గోతాలు-మొదలయినవియుఁ గలవు.

"ఇట్టి తుచ్ఛసుఖముల్ మీసాలపై తేనియల్, మను-ప్రాసవాసోదైన్యంబులువచ్చు నాయరయుసీచుట్టాలకుం గావునన్, కొమరుమీసలు దీర్ఘనేత్రములు మెఱయ-చెలులుం జుట్టలు దేశంబులరాజులు, భార—తలుచుగ నేతా లెత్తిగ, కాళ—

సూ:—ము వర్ణకము పర మగునపుడును, అవసానమందును, ఇ యకు
ఎకారము బహుళముగా నగును. ౫౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—పల్లియము-పళ్ళెము, ఇట్లు-కల్లెము- కొంచెము-వీడెము-ముత్తెము-కొండెము- మొద—కన్నియ-కన్నె, ఇట్లు-పన్నె-జన్నె-దివ్వె- మొ:ద—బహుళ మనుటచే సందియము-కాఱియ-మొదలగుచోట్లఁ బై కార్యము రాదు.

సూ:—మువర్ణకము పర మగునపుడు కొన్నిశబ్దముల 'ఇయ' లోని ఇకారము వైకల్పికముగా లోపించును. దానితో ద్విత్వము పోవును. ౬౦

ఉదా—కళ్ళియ+ము=కళ్యము. ఇట్లు-పళ్యము-ముత్యము-మిర్యము-వీడ్యము; ఈకార్య మవసానమందును గనవచ్చుచున్నది. ఉదా-కన్నియ-కన్య, దివ్వియ-దివ్య, మొద—

వుప్రత్యయాంతములరూపనిష్పత్తి

౧౭ సూత్రముచేఁ బ్రథమైకవచనమున వుప్రత్యయము రాఁగా, గురువు-వధువు-ధేనువు-తరువు-ఇత్యాదిరూపము లగును.

*సూ:—గోవధ్వాదులకు నిత్యముగా ఉకారాంతతత్సమనామములకు బహుళముగాఁ బ్రథమాబహువచనాదివిభక్తులు పర మగునపుడు వువర్ణమాగమ మగును. ౬౧

ఉదా:—గోవులు-వధువులు-మనువులు-ఆదిపదముచే-సుభ్రు - సుతను పునర్భు- మొదలయినవి గ్రాహ్యములు.

వుప్రత్యయమును వువర్ణాగమును ఏశబ్దములకు నిత్యములో వేనికి వైకల్పికములో పూర్వులు నిర్ణయింపలేదు. కావునఁ బూర్వ ప్రయోగములనుబట్టి కొంతవఱకు నిర్ణయము చేయుచున్నాను.

---

* వాగనుశాసనునిమతమున గుర్వాదులకుఁ దప్పఁ దక్కిన ఉకారాంతముల కెల్ల వువర్ణాగమము నిత్యము. ఆథర్వణమతమున స్త్రీవాచకములకు నిత్యము. తరువాతఁ గొందఱిమతమునందు ఉకారాంతము లన్నిటికిని వువర్ణాగమము వైకల్పికము కాని, యీమతమునకుఁ దగినట్లు ప్రయోగములు కనరావు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧. గుర్వాదులకును-శతక్రతు-శతమన్యు-మధు-ప్రభు-విధు-చిత్రగు-ప్రభవిష్ణు-భాను-భృగు-జిష్ణు-రోచిష్ణు - ఆజానుబాహు - మొదలగు పుంలింగములకును - డు - వు - ప్రత్యయములు రెండును వచ్చును.

౨. పాండు-కురు- పూరు - శంతను - అభిమన్యు - కంతు - మొదలగు కొన్నిటికి వుప్రత్యయము రాదు. ఇవి యన్నియు డుప్రత్యయాంతములుగానే యున్నవి. వి

సూ:—మహత్తు లయినమన్వాదులకును, అమహత్తులయిన మధ్వాదులకును వుప్రత్యయవువర్ణాగమములు నిత్యముగా నగును. ౬౨

ఉదా:—మనువు-మనువులు, స్వయంభువు - స్వయంభువులు, దనువు-దనువులు, ఇట్టివి మన్వాదులు, మధువు-మధువులు, పటువు-కటువు-మృదువు- మేరువు-ఇట్టివి మధ్వాదులు, అమహత్తులలో, ధేను-కరేణు- చము-రజ్జు-చరు-పాయు-తరు - దారు-వస్తు- మొదలగువానికి బహువచనములందు వువర్ణము వైకల్పికముగా నగును.

ఉదా: —ధేనువు- ధేనువులు- ధేనులు.

సూ:—రాహ్వాదులకుఁ బ్రథమైకవచనమున వుప్రత్యయమును తక్కినయెల్లవచనముల వువర్ణమును వైకల్పికముగ నగును. ౬౩

ఉదా:—రాహు- రాహువు, రాహులు-రాహువులు-ఇట్లు, కేతు - బాహు-బిందు- మొ—కొన్ని యాచ్ఛికములకును బ్రథమైకవచనమున వుప్రత్యయము వైకల్పిక మగుచున్నది.

ఉదా:—పుట్టు-పుట్టువు, అన్ను-అన్నువు, మొద—

ప్ర:—మనువు-మనువులు-తరువు-తరువులు తరులు. సంబోధనసూత్రములను నుప్రత్యయ~~ములు వర్ణా~~గమాదిసూత్రములను సమన్వ

వర్ణాగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యించునది. ౧౪ సూ—షష్ఠిని నవర్ణము ౧౯ సూ—సప్తమిని నకారము ఆగమములు.

ష:—మనువునకున్- తరువునకున్-తరునకున్.

స:—మనువునందు- తరువునందు-తరువందు-తరువునన్-

విడిచిన విభక్తులను రూపాంతరముల నూహించునది.

సూ:—ధర్మాదులకు వువర్ణకమును వచ్చును. అపుడు తుది అకారము ఉకార మగును. ౯౪

ఉదా:—ధర్మువు-ధర్మము, ఇట్లు, కర్మువు- వర్మువు -అర్ఘు- వు-వర్గువు-మొద—ఇవి వుప్రత్యయము వచ్చినపుడు మనువుశబ్దమువలె నుండును. 'అందు' పర మగునపుడు తరుశబ్దమును బోలును. వీనికి నన్-విభక్తియు వచ్చును. ఉదా—ధర్మువందు, ధర్మువునందు-ధర్మువునన్-

బందువుఁడు-నట్టువుఁడు-మొదలగువానికిఁ బ్రథమైకవచనమున వుప్రత్యయ మున్నను, వీని తక్కినరూపములు మనువుశబ్దమునకువలెనే యుండును,ఉదా--బందువుఁడు-బందువులు,బందువుగ్-బందువులన్-

మఱియు, ఉకారాంతము లయిన యాచ్ఛికశబ్దములలో, జడవాచకములు కాని వన్నియు మనుశబ్దమువలెను జడవాచకములు తరుశబ్దమువలెను జెప్పఁదగును. కాని జడవాచకములలో చెఱువు మొదలుగా వువర్ణముచివరఁ గలశబ్దములకు 'అందు' పర మగునపుడు నకారాగమము నిత్య మని తెలియునది. చెఱువునందు-ఇందలి వువర్ణము సహజము కాని, ఆగమవువర్ణము కాదు. వుప్రత్యయము రాని ఉకారాంతములకు రెండు ఉదాహరించెదను.

ప్ర:—కొడుకు-కొడుకులు, చెఱువు-చెఱువులు-

స:—కొడుకునందు-చెఱువునందు-చెఱువునగ్

ఈ రెండింటికిని భేదము, జడవాచకమునకు సప్తమిని నన్ప్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్యయము వచ్చుట యొక్కటియే. ఇట్లు రాజు-రౌతు-తిండిపోతు-బందువు-జోదు-బాబు మొదలయినవి కొడుకుశబ్దమువలె విభక్తులను గాంచును.

సూ:—రాజన్‌శబ్దమునకుఁ దత్సమరూపము రాజు. ౬౫

మఱియు, కొలువు-గొనుగు-ఈసు-కాసు-తలుపు-మోద్దు-పద్దు-బొందు-సందు-హెచ్చు-తగ్గు-ఫుంజు-గుంజు-బదువు-దరువు-రజ్జు-ఎత్తు-లోఁతు-ఆకు-మఃకు-గీము-వాము-కొమ్ము-కల్లు (మద్యము) పల్లు (పల్లము) త్రెల్లు మొదలయినవి చెఱువుశబ్దమునవలెఁ జెప్పదగును.

సూ:—కొన్ని యాచ్ఛికపదముల నడుమ నుండెడి అ-ఇ-ఉ-వర్ణములకుఁ గొన్నిహల్లులు పర మగునపుడు లోపము బహుళముగా నగును. ౬౬

ఉదా:—మొలక-మొల్క, అలుక-అల్క, కలికి-కల్కి, ములికి-ముల్కి, కలిమి-కల్మి, చెలిమి-చెల్మి, కోరికి-కోర్కి, కూరిమి-కూర్మి, పేరిమి-పేర్మి, కాలువ-కాల్వ, చిలుక-చిల్క, తూరుపు-తూర్పు, అడుగు-అడ్గు, పురువు-పుర్వు, ఇరువురు-ఇర్వురు, కలువ-కల్వ, గొఱితి-గొఱ్ఱి, కూరుకు-కూర్కు, నూఱుగురు-నూర్గురు, బుడిపి-బుడ్పి,-ఎడద-ఎడ్ద-వేడుక-వేడ్క-అపుడు-అప్డు ఉంగరము-ఉంగ్రము-సంబరము-సంబ్రము-కపురము-కప్రము, కడుపు-కడ్పు-ములికి-ముల్కి-ఇత్యాదులు-

ఈసూత్రము సార్వత్రికము గాదు. వాడుకలోఁ బదమధ్యాచ్చులు లోపించినపదములు మాత్రమే దీని కుదాహరణము లగును.

బహుళ మనుటచే, ఇప్పుడు-చప్పుడు-మొదలగువానిలోని ద్విత్వవర్ణముగూడ లోపించును. ఉదా—ఇప్డు-అప్డు-ఎప్డు-చప్డు-

సూ:—శకటరేఫము, మీదిహల్లుతోఁ గూడినపుడు సాధురేఫ మగును. ౬౭

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—చెఱువు-చెర్వు, నూఱువురు- నూర్వురు- కాఱులు- కార్లు-
గొఱితి-గొర్తి-ఇత్యాదు లూహ్యములు.

సూ:—కొన్ని యాచ్ఛికముల ద్విత్వహల్లునకు లోపము బహుళముగా
నగును. అచ్చుతోఁ గలియుచోఁ గాదు. ౬౮

ఉదా:—నను-నన్ను, మిము-మిమ్ము, కను-కన్ను, అచ్చుపరమగుచో,
నన్నడిగె-మిమ్మెఱుగు-కన్నెత్తి- మొద—
ఇట్లు, నిన్ను-మమ్ము-తన్ను-తమ్ము- వెన్ను-విల్లు-పల్లు-ముల్లు-
అట్టి-అట్టు-పుప్పు- అట్టు-జాబిల్లి- దవ్వు- మొద—కొన్నిటికి
వైకల్పికముగా సమాసమందుమాత్రమే లోపించును. పెద
తండ్రి-చినబాబు-అచొటు-అచటు-ఇచటు-ఎచటు- మొద-- మఱి
కొన్నిటిమధ్యద్విత్వము లోపించును. అక్కట-అకట, అప్పుడు-
అపుడు, నిద్దుర-నిదుర-ఇట్లు కప్పురము-చెప్పుము-కమ్మతము-
తమ్ములము-ప్రెగ్గడ- మొద—బహుళ మనుటచే, పన్ను-పిల్లి-
చెట్టు-హెచ్చు-మెప్పు- మొదలగు పెక్కుశబ్దముల ద్విత్వము
లోపింపదు. "అక్కటాదుల జడ్డకు లోపంబు విభాష నగు'
నసెడి చిన్నయసూరి సూత్రము సార్వత్రికము కాదు.

శబ్దములకు బహువచనమువచ్చు మార్పులు

ఇకారాంతములు ఉకారాంతములు ఔపవిభక్తికములు నైన
యాచ్ఛికములకు బహువచనమందు కలుగుమార్పులు కొన్ని సూచిం
పఁబడుచున్నవి. ఇకారాంతములకు ౧౦౧ సూత్రముచే దడి+లు=
దడులు, అన్నట్లుగా బహువచనము పర మగునపుడు ఉకారము
వచ్చును.

సూ:—కొన్ని శబ్దముల బహువచనరూపముల తుదనుండెడి-ండ్రు-
ండ్లు-డులు-లులు-రులు- ఱులు-ల్లులు-లు-అనువానికి బహుళ
ముగా, ళ్లు వర్ణ మాదేశ మగును. ౬౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇది భాషాసంప్రదాయము ననుసరించిన సామాన్యసూత్రము. బహువచనమందు ళకారమును విధించుసూత్రములు కొన్ని వేఱుగా నున్నను, వానికిఁ గాని దీనికిఁ గాని పునరుక్తిదోష మాపాదింప రాదు. పైవాని కొక్కొక్క యుదాహరణము క్రమముగాఁ జూపఁ బడును.

ఉదా:—ఒక్కండ్రు-ఒక్కళ్ళు, గూండ్లు-గూళ్ళు, త్రాడులు-త్రాళ్ళు, కాలులు-కాళ్ళు, నీరులు-నీళ్ళు, ఏఱులు-ఏళ్ళు, ఇల్లులు-ఇళ్ళు, రాలు-రాళ్ళు-

సూ:—లు-ల-పర మగునపుడు-ట-డ-ర-ల-అను హల్లులమీఁది ఉకారము బహుళముగా లోపించును. ౭౦

ఈ సూత్రముచే వచ్చులోపము ప్రయోగముల ననుసరించి నిత్యముగాను వైకల్పికముగాను గూడ నుండును.

ఉదా:—పాటులు-పాట్లు, పోటులు-పోట్లు, తూఁటులు-తూంట్లు-కోమటులు-కోమట్లు, తుంటులు-తుంట్లు, బంటులు-బంట్లు, చోటులు-చోట్లు; గుండులు-గుండ్లు, గిండులు-గిండ్లు, బండులు-బండ్లు, పేరులు-పేర్లు (హారములు) బారులు-బార్లు, చేరులు-చేర్లు, మొగిలులు-మొగిళ్ళు-మొసలులు-మొసళ్ళు.

వీనికి వక్ష్యమాణసూత్రముచే ళకారము వచ్చును.

బహుళ మనుటచే నొక్కొక చో అకారమును లోపించును.

ఉదా:—చాఱలమెకము-చార్లమెకము. మఱియు, పిల్లులు-పులులు-తల్లులు - నల్లులు - గాలులు - ఇత్యాదులందు ఉకార లోపము రాదు.

మఱియుఁ గొన్ని తత్సమముల ఉకారమునకును లోపము వచ్చును. ఉదా—కోటులు-కోట్లు, పిప్పలులు-పిప్పళ్ళు-

సూ:—లు-ల-వర్ణములతోఁ గలిసినను లేక ఉకారముతో వ్యవధాన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున్నను-ర-ల-ఱ-అను హల్లులకు ళకారము బహుళముగా నగును. ౨౧

౨౦ సూత్రముచేఁ బ్రయోగముల ననుసరించి ఉకారలోపము చేయఁదగును.

ఉదా:—గోరు+లు = గోళ్ళు-గోళులు, గోళ్ళను-గోళులను. ఇట్లు, వేళ్ళు-వేళులు (సంజ్ఞలు) ఊళ్ళు-ఊళులు, పందిళ్ళు-పందిళులు, నీళ్లు-నీళులు, నోళ్ళు-నోళులు; వెదుళ్ళు- కుదుళ్ళు - కదుళ్ళు-ఎసళ్ళు-విస్తళ్ళు-కొమాళ్ళు- మొద—

కాలు+లు = కాళ్ళు- కాళులు- కాళ్ళను, వ్రేళ్ళు- వ్రేళులు. ఇట్లు, దోసిళ్ళు-పిడికిళ్ళు-గుప్పిళ్ళు-సందిళ్ళు-కౌఁగిళ్లు- చెక్కిళ్ళు-దోయిళ్ళు-పుక్కిళ్ళు—అంబళ్ళు—కంబళ్ళు-కొడవళ్ళు- ఆఁకళ్ళు-పాళ్ళు (భాగము) ఎంగిళ్ళు- ముంగిళ్లు- పొంగళ్లు.; కుందేళ్ళు-నొసళ్ళు-చాళ్ళు-నూళ్ళు-ఱోళ్ళు-కోఁకళ్లు- మొదళ్లు- మొద—

ఏఱు+లు=ఏళ్లు-ఏళులు, వాఱు+లు=వాళ్ళు. మొద—

ఈళకారాదేశమును బ్రయోగవ్యవహారములనుబట్టి గ్రహించునది. బహుళమనుటచే, నీరులు-ఏఱులు-కొమాఱులు-మున్నగుప్రయోగములు కల వని తెలియునది.

„మున్నరులయేట నయ్యనఁటెనిట్టలపై'' కవిక—„సెలయేఱులలోఁ జిల్లలు చిలుకులు నాడునురు'' హర—కొమాళ్ళవలెనే తత్సమమైన కుమాళ్ళపదమును గ్రంథములం దున్నది. „శుభము నిమ్మలే। నయ్యకొమాళ్ళతండ్రి నయి'' కువ—„అపజయం బెఱుఁగనియచటిరాచకొమాళ్ళ'' రాధా—„లోకపుసుం గొమా। ళ్ళని గా కెవ్వరివమ్మకొవలయువేళన'' సారం—కుమాళ్ళ-హంస-శుక—

మఱియు బహుళ మనుటచే - తేరులు - దారులు - బారులు-గాలులు-కాఱులు- మొదలగువానిలోని ర- ల- ఱ- లకు ళకారము రాదు.

సూ:—ఏకపదమునందు టకారడకారములు- లు-ల-వర్ణములతోఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గలిసినపుడు దీర్ఘముమీఁది అరసున్న నిత్యముగా నిండుసున్న యగును. 22

ఉదా:—తేఁటులు-ఉకారములోపించినపుడు తేంట్లు. ఇట్లే, గోంట్లు-గూండ్లు-తూండ్లు-ఏండ్లు- కాండ్లు- నాండ్లు- తేండ్లు- మొద—

అనఁటులు-అనంటులు, పనఁటులు- పంటులు-మొదలగుచోట్ల సం. ప్ర- ౬౦ సూత్రముచే నిండుసున్న వచ్చుచున్నది. అనంటులు-ఉకారలోపమున అనంట్లు అగుచున్నది కావునఁ జిన్నయసూరిసూత్రమం దీయర్థము విస్పష్టముగా లేకపోవుటచే దీర్ఘముమీఁది యరసున్న యని చెప్పఁబడినది.

సూ:—బహువచనమందు ఉకారము లోపించునపుడు పండు మొదలగు కొన్నిశబ్దముల డకారమునకు ళకారమును దానివెనుక నుండు సున్నకు లోపమును బహుళముగా నగును. 23

ఉదా:—పండులు-పండ్లు-పళ్ళు, ఇట్లే ఏండ్లు-ఏళ్ళు, తూండ్లు-తూళ్ళు, కాండ్లు-కాళ్ళు, గూండ్లు-గూళ్ళు, బండ్లు-బళ్ళు, గండ్లు-గళ్ళు, (మూండ్లు) మూళ్ళు (నాండ్లు) నాళ్ళు- మొద—

,, ఏండ్లు కాండ్లిత్యాదులందు డాకు ళాదేశము కొందఱు వక్కాణించిరి. తెలుఁగున బిందుపూర్వకస్థిరంబు లేమింజేసి యది గ్రాహ్యంబు గాదు ,, అని చిన్నయసూరి చెప్పెనుగాని యది సరి కాదు. పూర్వు లిట్టి శబ్దములను నిండుసున్నతోఁ గలిపి పలికెడివారు, అట్లే వ్రాసెడివారు. అని తెలిసియే గురుమూర్తిశాస్త్రి పంళ్ళు-పుంళ్ళు-ఇంళ్ళు-కంళ్లు-మున్నగు సబిందురూపములఁ దన వ్యాకరణమున నుదాహరించియున్నాఁడు. ఇదిగాక, కొడవలి-రోఁకలి-మొదలగు శబ్దములకు మొదటిబహువచనరూపములు కొడవండ్లు-రోఁకండ్లు- మొదలగునవి యై యుండఁగా, డకారమునకు ళకారము వచ్చిన దని చెప్పక, కొడవల్లు-కొడవళ్ళుగా మాఱు నని వేఱుసూత్రమును చిన్నయసూరి రచియించినను, కొడవల్లు- రోఁకల్లు- ఇల్లులు-అనెడివాడుక యెపుడును లేదనుట ధ్రువము. అట్టియెడ కొడవండ్లులోని డకారమే ళకారమయిన దనుట శాస్త్రవ్యవహారసమ్మతము. దీనిలోనిబిందువు క్రమముగా వాడుకలోఁ బోయినట్లే ఏళ్లు మొదలగుచోట్లను బోయినది. కావున బిందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోపమువచ్చిన గూళ్లు-నాళ్లు-మూళ్లు-మొదలగువానివలెను. కోఁకళ్లు మున్నగువానివలెను ఏళ్ళు-కాళ్లు-మొదలయినవియు సాధువు లగును.

పళ్లు-ఏళ్లు-తూళ్లు-తాటాకుపుస్తకములలో నున్నవి. ఇప్పటి కృతులలో నున్నవి. ,,లేళ్లం దుప్పులు లోనుగా నగు మృగాళింగూడి యేనుంపలో తూళ్ళో తిండికిఁ గావగం బోగలు'' కృ. భా—

సూ:—లు-ల-పర మగునపుడు-లి-ల్లు-న్ను-వర్ణములు తుదఁగలకొన్ని శబ్దముల తుదివర్ణములకు నిండుసున్న వెనుకఁగల డకారము బహుళముగా నగును. ౭౮

ఉదా:—కొడవలి+లు= ౧౦౧ సూత్రముచే ఇకారమునకు ఉకారము. కొడవలులు. దీనిచే 'ండ్' కొడవండ్లు- కొడవండ్లను. ఇట్లు, రోఁకలి-రోఁకండ్లు, తిరుగలి-తిరుగండ్లు, వాకిలి-వాకిండ్లు, లోఁగిలి-లోఁగిండ్లు. మొ—

విల్లు+లు=విండ్లు. ఇట్లు, పల్లు-పండ్లు, ముల్లు-ముండ్లు, ఇల్లు-ఇండ్లు, కల్లు (రాయి) కండ్లు- మొద— కన్ను+లు = కండ్లు. ఇట్లు వక్షోజవాచకమునకు నగును. ౬౯ సూత్రముచే ళ్ళు వర్ణ మాదేశము. కొడవళ్ళు-ముళ్ళు-కళ్ళు- మొద—బహుళ మనుటచే అంబలి-కంబలి-దోసిలి- మొదలగు పెక్కులివర్ణాంతములకును, కల్లు (మద్యము) పల్లు (పల్లము) తెల్లు- వెన్ను- జున్ను- మున్నగు వానికిని పైకార్యము రాదు. ఈరెండుసూత్రములలోను బహుళ మనుటచే, కొడవళులు, ఇండులు-కన్నులు- మొదలగురూపములును ప్రయోగానుగుణముగా నగును. రాయి యర్థముగలకండ్లు కళ్ళు కాదు. ఇట్లేయూహించునది.

కన్ను లర్థముగల కండ్లుశబ్దమును బూర్వకవులు పెక్కండ్రు వాడిరి.

,, ఏవేల్పు తలపంగ నినచంద్రులను బండికండ్లుగాఁ గండ్లుగా ఘనతఁ జేసె'' కళ్లా—ఇందలికండ్లుశబ్దము కన్నుశబ్దము బహువచనరూపములలో నొకటి యనుట కిష్టములేక శబ్దరత్నాకరకారులు కలుశబ్దమునకు నేత్రమ నెడియర్థమున స్వప్రయోగ మొక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టియే కనఁబడుచున్నదని చెప్ప సాహసించిరి. 'కల్లు' బహువచనము కండ్లు. 'కన్ను' బహువచనములు—కన్నులు— కండ్లు-కళ్లు- ఇట్టి—ండ్లు -ళ్లు—వర్ణాంత రూపముల నేకములు శిష్టవ్యవహారానుగుణముగాఁ దెలుఁగు వ్యాకరణమున నున్నవి. కండ్లు—కళ్లు-వీనికి ప్రయోగములు "బొట్టు దిద్ది యంజనమును గండ్లఁ దీర్చి" కవిజ—కడగండ్లఁబడువారిఁ గడగండ్ల నీక్షించి" ని—వి.రా—కడుపడిఁ దా నొక్కొక్క యెడఁ గండ్లెఱ్ఱ చేయుచు" రాజశే—ముండ్లకట్టె నొకని కండ్లు పెట్టికి" సాసం—ఈ బాలిపందుమసగొని యాబిడలెన కండ్లు గట్టి" కండ్లు మీఱల్సింగాణి వింట్లు బొమలు" హంస—కలిగెఁ జూపఁ గళ్లకఱవు దీఱ" ని—వి—"

సూ:—కోడలు మొదలగువానిమీఁది బహువచన లకారమునకు రేఫము వైకల్పికముగాను, దానివెనుక నుండు లువర్ణమునకు నిండుసున్న పూర్వమందు గల డకారము బహుళముగాను ఆదేశము లగును. ౭౫

ఉదా:—కోడలు+లు=కోడండ్రు-కోడండ్లు-ఇట్లు, మఱదండ్రు-మఱదండ్లు, చెల్లెండ్రు-చెల్లెండ్లు, ఆండ్రు-ఆండ్లు. 'ఆండురు' అను రూపమును నన్నెచోడుఁడు ప్రయోగించెను.

సూ:—కా-గా-ప్రత్యయాంతము లయిన కొన్ని శబ్దములకు లు-లు పరమగునపుడు పూర్ణబిందుపూర్వక డకారము బహుళముగా నాగమ మగును. ౭౬

ఉదా:—చెలికాండ్లు- అందగాండ్లు- కోడెగాండ్లు, లంచగాండ్లు-జీతగాండ్లు - పందెగాండ్లు - కొండెగాండ్లు, బాలిగాఁడు గోపాలిగాండ్లు. మొ:—బహుళ మనుటచే ౩౫ సూత్రముచే, చెలికాండ్రు- చెలికాఱు- మున్నగురూపములును ప్రయోగముల కనుగుణముగా నగును.

పైరెండు సూత్రములచే నయిన ండ్లు - ండ్రు- వర్ణములకు ౬౫ సూత్రముచే ళ్ళువర్ణము బహుళముగా నగును.

ఉదా:—కోడళ్ళు-చెల్లెళ్లు-అందగాళ్ళు-పందెగాళ్లు- మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రుడు- ఆంధ్లు, ఆళ్ళుగా మారవు. ఇందుకు వాడుక లేదు. ఇట్లే ప్రయోగవ్యవహారములనుబట్టి యూహించునది.

కోడండ్లు—అండ్లు—మఱదండ్లు—మొద—తె. వ్యా—చెల్లెండ్లపై. విజయ—కోడండ్లకున్—శివసు—కోడండ్లపై—శుక—,,బహువచనే గాండ్లు స్యాత్'' ఆథర్వ—గాండ్లు ర్బహా అం—కా—కొండెగాండ్లు—కోడెగాండ్లు. సానం—అందగాండ్లు—లంచగాండ్లు. హంస—ఎనయ వచ్చిరి పందెగా ళ్ళిపుడు రేఁగి'' హంస—

సూ:—కూఁతుశబ్దమునకుఁ బ్రథమైకవచనమున నిత్యముగాను తక్కిన యెల్లవచనములందు వైకల్పికముగాను, రువర్ణ మాగమ మగును. 22

దీనికిఁ బ్రథమైకవచనప్రత్యయము వేఱుగా లేదు.

ఉదా:—కూఁతురు-కూఁతురులు-కూఁతులు-ఇది యౌపవిభక్తికము.

కూఁతురిని-కూఁతురిచేతన్-కూఁతును-కూఁతుచేతన్—మొ—

దీనికిఁ బ్రథమైకవచనమునఁ దప్పఁ దక్కిన యెల్లవచనములందును రువర్ణ ముండ దని కేతన్న-ద్వితీయాద్యేకవచనములందు రువర్ణము వైకల్పిక మని పెద్దన్న. తరువాత బహువచనములందును రువర్ణము వైకల్పికమై ప్రయోగములఁ గనఁబడుచున్నది. ఇది తొలుత ననౌపవిభక్తికముగా నుండి కాలక్రమమున నౌపవిభక్తిక మైనది. దేశభాషలోనిపదములు వాడుకలో మాఱుచుండు ననుట కీశబ్ద మొక ప్రబలదృష్టాంతము కాఁగలదు. దీనికిఁ బ్రయోగములు:—

,,గేయవిశారదఁ జేసెఁ గూఁతురన్'' వసు—కూఁతురువలపు'' శృ—శా—,,జనక ప్రభుకూఁతుర నేలికొందు'' ని—వి—ముద్దుకూఁతురుల వివాహముల్'' చంపూ—తనకూఁతురుమనమున'' పరమ.—శోభనమూర్తిని రుక్మికూఁతురిన్'' విష్ణు—కమల దళాక్షికూఁతురిని గాంచుట'' ఉ—రా—పెండ్లికూఁతురికి'' సుభ—కూఁతురి నియఁ జాడ'' పార్వ—కూఁతురిం గాంచినన్'' సమీర—ఇట్లనియెఁ గూఁతురికిన్—దశా—తెల్లనికూఁతురితండ్రి''—రుక్మాం—చేతిలోఁ గూఁతురిచేయి వేసి'' మృత్యు—దొరకూఁతురికిన్ వెస'' రాజ—కూఁతురిచిట్టి'' ఆం—నా—కూఁతురిమోవి'' అహో—ఇట్లు లాక్షణికులు కవులు ప్రయోగించినవి పెక్కుం డగలవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—కూఁతు- అల్లు- శబ్దములమీఁది బహువచనలకారమునకు రేఫము బహుళముగా నగును. దానివెనుకఁ బూర్ణబిందు పూర్వకడకారము బహుళముగా నాగమ మగును. ౭౮ కూఁతుశబ్దమునకు రువర్ణము రానపు డని తెలియునది.

ఉదా:—కూఁతు+లు= కూఁతుంఁడ్రు- కూఁతుండ్రను- అల్లు+లు= అల్లుండ్రు-అల్లుండ్రను. రేఫము బహుళ మనుటచే కూఁతుండ్లు-అల్లుండ్లు, మొద—ంఁడ్' బహుళ మనుటచే కూఁతులు. ౩౨ సూత్రమున-అల్లురు. మొదటి ; రెండుపక్షములందును ౬౯ సూత్రముచే ళ్ళు వర్ణ మగును. కూఁతుళ్ళు-అల్లుళ్ళు-

ఇందుకుఁ బ్రయోగములు:—

„రాచకూఁతుండ్రు సుతుల సంగ్రామనిరత హృదయులగువారిఁ గాంచఁ గోరుదురు కాదె” భారత—స్త్రీ, 2–165 [1863–1901 ముద్రణములు) కంసభార్య లిద్దఱు తనకూఁతుండ్రుగావున” ఉ-హరి—పెండ్లికూఁతుండ్రచందాన వెడలివచ్చు” పార్వ—పెంపుడుకూఁతుండ్ర పెద్దపిడుగు” శుక—అనుఁగుఁగూఁతుళ్లు” ని-వి-రా—పెండ్లి కానికూఁతుం డ్రున్న పక్షమున” హిం. ధర్మ—„దక్షునల్లుండ్ర మెడల సూత్రములు కట్టి” కాశీ—„నడయాస జోకొట్టి నవకంపుటల్లుండ్ర” కవిక—కదలి రత్యుత్కంఠ నలుండ్రు సోదరులున్” చంద్రభా—ఇట్లు బహుప్రయోగములు కలవు.

కూఁతుండ్లు-అల్లుండ్లు, కొన్ని మండలములలో నిప్పటికిని వాడుకలో నున్నవి. కూఁతుళ్ళు-అల్లుండ్లు- తె-వ్యా—కొన్ని యర్వాచీనకృతులందు నున్నవి.

తిక్కననాఁటనుండి వచ్చుకూఁతుండ్రుశబ్దమును దాను గూడఁ బ్రయోగించియుఁ జిన్నయసూరి దాని కనుశాసనము చేయకుండుట చిత్రము.

సూ:—బహువచనము పర మగునపుడు త్రాడు మొదలగువాని డువర్ణమునకుఁ గాని డకారమునకుఁ గాని ళకారము బహుళ ముగా నగును. ౭౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—త్రాడు+లు= త్రాళులు. త్రాడులు- ౭౦ సూత్రముచే ఉకారలోపము. త్రాళ్ళు-త్రాళ్లను-త్రాళ్లచేన్-మొద—

గుమ్మడి+లు- ౧౦౧ సూత్రముచే ఇకారమున ఉకారము. గుమ్మడులు. గుమ్మళులు. గుమ్మడులు. ఉకారలోపము. గుమ్మళ్ళు. గుమ్మళ్లను. మొద—

ఇట్లు, తాడు—పోడు-కోడు-పేడు-కూడు- కీడు- జోడు- కాడు-మోడు-బీడు-కరుడు-బరడు-రాడు-చప్పుడు-మొద— లేడి-తడి-పాడి-మడి-కడి-పడి-జడి-ముడి-దడి-గుడి-సుడి-బడి- కావిడి-మామిడి- మొద—

బహుళ మనుటచే తోడు-చవుడు—మొదలగువాని కీకార్యము రాదు. జాడు-మాడు-మొదలగువానికిని, తడి-దడి-మొదలగువానికిని నిత్యముగా వచ్చును.

సూ:—కొన్ని నామములయొక్కయు ధాతువులయొక్కయు-డలు-రలు-కూడ బహుళముగా ళ్ళువర్ణ మగును. ౮౦

ఉదా:—ఒడలు- ఒళ్ళు- బహువచనము ఒడళ్ళు. ఇది విశేష్యము. వెడలు-వెళ్ళు, సడలు-సళ్ళు, మరలు-మళ్లు, మర్లు అనియుం గలదు. ఇట్లు, దొరలు—దొర్లు, పొరలు-పొర్లు, అకారలోపము మాత్రము. ఇవి యన్నియు ధాతువులు. వీనికిఁ గొన్ని ప్రయోగములు:—

„ఒళ్ళెరకమున్న వచ్చి యొకయంగన చూచె నరేంద్రచంద్రునిన్'' కవిక—„ఒళ్ళెల విఱిచెడే యుజ్జ్వలాంగి'' రా. వి. భాస్కరుఁడు వెళ్ళిపోయినపాడుమేడ'' శా—పలుచె వెళ్ళెను బరగత్తె'' ఆ. భా— యాత్ర యొనరించి వెళ్ళెద మర్థరాత్ర మీవిచారంబు'' శివరా—వాగె సళ్ళి యొయ్యన „కుచ—సళ్లించుఁ గళ్ళెముల్ ఘళ్ళనంగ'' కృష్ణరా—తరువాతను మళ్లి పంపఁ దగ దంపినచో'' విప్రనా—మళ్ళువారును నిల్చి త్రెళ్ళువారు'' మిత్రవిం—కుశుఁయొ । ల్లను దప్తం బగుటఁగా జలించి యువి మర్లఁగా గ్రాయఁజొచ్చెఁగా'' చంపూ—ఇట్లనేకములు గలవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—పెండ్లిశబ్దమునకు-లు-ల-పర మగునెడ నిండునున్న వెనుకఁగల డువర్ణ మాగమ మగును. ౮౧

ఉదా:—పెండ్లి+ండు+లు=పెండ్లిండులు-ఉకారలోపము-పెండ్లిండ్లు-పెండ్లిండ్లను.

సూ:—పెండ్లిరూపాంతరమైన పెళ్ళికి-లు-ల-పర మగుచో ళకార మాగమ మగును. ౮౨

ఉదా:—పెళ్ళి+ళ్+లు=పెళ్ళిళ్లు-పెళ్ళిళ్ళను. ఈశబ్దము శుద్ధదేశ్య మని తె-వ్యా—ఇపు డనేకులు దీనిని వాడుచున్నారు.

సూ:—కొన్నిసంశ్లిష్టబహువచనాంతములమీఁద మరల బహువచన ప్రత్యయము నొక్కొ-కచో నగును. ౮౩

౭౦ సూత్రముచే ఉకారము లోపించినపుడు నామముతుదిహల్లు బహువచన-లు-ల-వర్ణములతోఁ గలియును. అదియే సంశ్లిష్టము.

ఉదా:—కొడవళ్ళులు - కోడండ్రురయందు ఇల్లాండ్రులు- మొదలగు కొన్నిమాత్రమే ప్రాచీనకావ్యములఁ గలవు.

సూ:—చెట్టుమొదలగువానిలోని టువర్ణముమాత్రము బహువచన మందు బహుళముగా లోపించును. ౮౪

ఉదా:—చెట్టులు-చెట్లు—చెట్లను-చెట్లకున్- మొద—ఇట్లు, కొట్లు, కట్లు—బొట్లు-జుట్లు-తిట్లు-అట్లు-రట్లు-గట్లు-మెట్లు-వట్లు- పొట్లు మొద—బహుళ మనుటచే బట్టుమొదలగు కొన్నిటి కీకార్యము రాదు. 'బహువచనమందు' అన్నమాట క్రిందిసూత్రముల కనువర్తించును.

సూ:—గొడ్డుమొదలగువాని డువర్ణము బహుళముగా లోపించును.

ఉదా:—గొడ్డులు-గొడ్లు-గొడ్లను, ఇట్లు, గుడ్డు- తెడ్డు- ఒడ్డు- జిడ్డు- అడ్డు-బొడ్డు మొద—వీనిలోని 'డ్లు' ళ్ళువర్ణము కాదు.

సూ:—ఎద్దుదకారద్వయము డకారద్వయ మగును. డువర్ణము తెలు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుగా లోపించును. ౮౬

ఉదా:—ఎద్దు+లు=ఎడ్డులు-ఎడ్లు-ఎడ్లను. ఎద్దులు-ఎద్దులను. మొ—

"దుత్వ మబ్బు నెద్దునను వరికి నెడ్లు ఎడ్లు" కా-చూ—

"అందులోనిబండి కలవడ్డ యెడ్లను । విలిచి తెచ్చి" దశకు—

ఉత్తరమండలములవారు 'ఎడ్లు' అందురు. కర్నూలు ప్రాంతమందలి కాపులు 'ఎద్దులు' అందురు.

సూ:—చెయువుబహువచనలకారమునకు శకటరేఫము వైకల్పికముగా నగును. ౮౭

ఉదా:—చెయువు+లు=చెయువులు. చెయువులను- మొద—దీని రూపాంతరము చెయ్వు.

సూ:—బహువచనము పర మగునపుడు చేను మొదలగువాని నువర్ణము లోపించును. ౮౮

ఉదా:—చేను, చేలు, పేను-పేలు, మీను-మీలు-'మీనులన్' అని కొందఱు కవులు ప్రయోగించిరి. "చక్రయుగంబుల గండు మీనులన్" కవికర్ణ—

*సూ:—కలను మొదలగువాని నువర్ణము ఏకవచనమున వైకల్పికముగాను బహువచనమున నిత్యముగాను, కువర్ణ మగును. అగుచో దానివెనుక సరసున్న చేరును. ౮౯

ఉదా:—కలను- కలఁకు- కలఁకులు, కలంకు- కలంకులు -కలంకులన్- కలను-కెలను-కొలను-కొఱను- గవను-నెఱను- మ్రాను-వరను. కలఁకు- కొలఁకు- మ్రాఁకు- మొదలగు నేకవచనరూపములు

---

* "కొఱను నెఱను నాఁగఁ గొలను నా మ్రా ననఁగ గలను గవను కెలను వల ను నాఁగఁబరగుశబ్దములకు బహువచనంబుల నులకుఁ గులు విధించె నూత్నదండి." అని బహువచనమందు మాత్రమే కువర్ణము విధించెను. విన్నకోట పెద్దనాచార్యుఁడు నిట్లే చెప్పెను. కొలఁకులు మున్నగు బహువచనరూపములలోని కువర్ణాంతము ఏక వచనరూప మని భ్రాంతిపడి యర్వాచీను లట్లు ప్రయోగించిరి. దానినిబట్టి యేక వచనమందు కువర్ణము వైకల్పిక మనెడి సూత్రములు పుట్టినవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భారతమునఁ గనరావు. "కలనికిన్-కొలనుసొచ్చి-వ్రాని మొద లర్" ఇత్యాదిరూపములే కనఁబడును.

సూ:—అక్లే, రేను - గోను - శబ్దముల నువర్ణము గువర్ణమగును. ౯౦

ఉదా:—రేను-రేఁగు-రేఁగులు, గోను-గోఁగు-గోఁగులు.

సూ:—బహువచనము పర మగునపుడు రేయి మొదలగువాని యివర్ణము బహుళముగ లోపించును. ౯౧

ఉదా:—రేయి-రేలు, రాయి-రాలు, వేయి-వేలు, వ్రాయి, వ్రాలు రోయి-(రోలు) మొద—

బహుళ మనుటచే నీకార్యము ప్రథమైకవచనమందును గొన్ని చోట్లఁ గలదనియు, సమాసములందు గూడఁ గలుగు ననియుఁ దెలియునది.

రే న్నిద్రించుఁ బ్రభాతంబైనను మేల్కని స్మరించు-భార-రే రాజు-ఆం. రాముఁడు, రాచందమమా స్వెఁ దపసిరా చానకు-రామా-మొగములు వేగలశేషుండు కనిక-వేవెలుఁగు రోవెలఁది-మొ—రాయిరూపాంతరము-తాయి-మగతాపలేక ము-

ఇట్లు బహువచనముల మార్పు చెందిన ఉకారాంతములు, కొడుకు-చెఱువు-శబ్దములవలెను, ఇకారాంతములు చెప్పఁబోవు వాకి-తల్లి-శబ్దములవలెను యథాయోగ్యముగా విభక్తు లొందు నని తెలియునది. ద్వితీయాద్యేకవచనములందు మార్పు చెందినట్టి యూ విభక్తికాంతములు వేఱుగాఁ జూపఁబడును.

స్త్రీలింగములు-స్త్రీసమములు.

ఇంతకు మున్ను గొన్ని సందర్భవశమునఁ జెప్పఁబడినవి. తక్కినవి కొన్ని యుదాహరింపఁబడును.

సూ:—సంస్కృతదీర్ఘాంతములు నిత్యముగాను ఆచ్ఛికదీర్ఘాంతములు కొన్ని వైకల్పికముగాను హ్రస్వాంతము లగును. ఏకస్వరములు గావు. ౯౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—సంస్కృత:సీతా-సీత, లక్ష్మీ-లక్ష్మి- వధూ-వధు- సేనానీ-సేనాని, మొద— ధరణీ-అవని-పురంధ్రి- మొదలగు కొన్ని సంస్కృతమునందే హ్రస్వాంతములు గూడ నగును.

ఆచ్ఛిక—నవలా-నవల, నేజా-నేజ,లకోరీ-లకోరి,పల్లకీ-పల్లకి, దుప్పటీ-దుప్పటి, తేజీ-తేజి,తంబుఱా-తంబుఱ, మొ-ఇట్టివానిలోఁ దొలుత నేవి దీర్ఘాంతములో నేవి హ్రస్వాంతములో యిపుడు నిర్ణయింప వీలు లేదు గాని పైరెండువిధము లైనరూపములును బూర్వకావ్యముల నున్నవి.

ఏకస్వరములు:—శ్రీ- స్త్రీ- హ్రీ- జ్యా- మా- క్ష్మా- ధీ- భ్రూ-గో-ఇత్యాదులు. ౯౩

సూ:—దాసీశబ్దము బహువచనమందును సమాసమందును వైకల్పికముగా హ్రస్వాంతమగును.

ఉదా:—దాసీలు-దాసులు, దాసీ+అది-అకారలోపము-దాసీది-

ఈబహువచనరూపము పుంలింగస్త్రీలింగములందు సమానముగా నుండుటచే నర్థసంశయము గలుగకుండుటకై ఆబాలగోపాలమాంధ్రు లీశబ్దమును దాసీలు-దాసీది-దాసీదానికి-అని వాడుచున్నారు-దీనికిఁ బూర్వకవిప్రయోగములు లేవు

సూ:—మహతీ వాచకములు వాని విశేషణములు స్త్రీలింగములు. ౯౪

ఉదా:—రమ-రమణి, బాల-యువతి, గౌరి-సతి, విదుషి, అమ్మ-తల్లి, ఇల్లాలు-కూఁతురు- వెలఁది-నాతి,చెలికత్తె-ననఁబోఁడి- మొద— లింగనిర్ణయము నామవాచకప్రకరణమునఁ జేయఁబడినది. వ్యాకరణకావ్యములకై ప్రథమైకవచన ప్రత్యయము లేని స్త్రీలింగశబ్దములు గూడ స్త్రీసమము లని చెప్పఁబడుచుండును. ప్రథమైకవచనప్రత్యయము లేనిశబ్దములు స్త్రీసమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము లని ప్రకరణము మొదటనే చెప్పఁబడినది. అట్టి మహద
మహద్వాచకములు కొన్ని యుదాహరింపఁబడును.

మేడ-గది-ఇల్లు-ఏఱు-కాఁపు-నీరు-కన్నె-గోనె-మొద- ఆచ్ఛిక-హరి-పతి-మతి-లత-విద్య-నది; కర్మ-వేధ-సవిత-చరిత్ర-ఆత్మ-విశ్వకర్మ మహిమ-వాక్కు-సంపద-దూత-మొద-తత్సమ—

సూ:—ఋకారాంతముల తుది ఋకారమునకు అకార మగును. అపు డవి స్త్రీసమము లగును. ౯౫

ఉదా:—పితృ-పిత, మాతృ-మాతృ, ఇట్లు భ్రాత- జామాత- భర్త-స్రష్ట-హర్త-గంత-త్వష్ట-ఉద్గాత- దుహిత—స్వస-మొద—

సూ:—దర్భాదులు స్త్రీసమములు. ౯౬

వీనికిఁ బ్రథమైకవచనమున నే ప్రత్యయమును రాకపోవుటచే నివి స్త్రీసమము లయినవి.

ఉదా:—దర్భ-పనస-కుశ-కుండ- మొద—

సూ:—భూ-హృత్—దివ్-కద్రూ- నౌ—శబ్దములు క్రమక్రమముగా భువి-హృది-దివి-కద్రువు-నావ—లయి స్త్రీసమము లగును. ౯౭

'కద్రువ' ఇది పొరపాటున వచ్చిన రూపము. ప్రాచీనగ్రంథము లందు 'కద్రువు' అనియే యున్నది.

సూ:—రై-గ్లౌ-ఇవి వైకల్పికముగా-రో-గ్లో-యగును. ౯౮

ఉదా:—రై-రో, గ్లౌ-గ్లో,రో యనునది ధనార్థమున దేశ్యము గూడ నగును. ఇ వన్నియు స్త్రీసమములు. ౧౦ సూత్రముచే ద్వితీయైకవచనమున రైశబ్దమునకు నివర్ణకమును తక్కినవానికి నువర్ణకమును వచ్చును. ఈ శబ్దముల ప్రథమైకవచనరూపము లు మాత్రమే కావ్యములఁ గనఁబడును.

సూ:—అప్సరశ్శబ్దము ద్వితీయాంతరూపము మలోపమునఁ దెలుఁగున నామమై స్త్రీసమ మగును. ౯౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—అప్సరసమ్-అప్సరస-అప్సరసలు- ఇత్యాదిరూపములు.

'అప్సరా' అని ఆకారాంతమును క్షీరస్వామి నిర్దేశించెను. (తత్సమము) అప్సర- (తద్భవము) అచ్చెర

సూ:—అశ్వత్థామాదులు నలోపమునఁ దెలుఁగున నామములై త్రీసమము లగును. ౧౦౦

ఉదా:—అశ్వత్థామన్-అశ్వత్థామ; ఇట్లు కృష్ణవర్త్మ-యువ-యజ్వ-బ్రహ్మ- (ధాత) భాగ్యశాలి, మనీషి- గుణి-కరి-శూలి-ధన్వి-ధని-సుకృతి- మొద——

ఇట్లు త్రీసమశబ్దములను బరిశీలించునది. వీనిలో, ఉకారము తుదఁ గలవానిలోఁ జేతనవాచకములు కొడుకుశబ్దమువలెను జడవాచకములు చెఱువుశబ్దమువలెను జెప్పఁదగు నని యింతకు మున్నే చెప్పఁబడినది. తక్కినయచ్చులు తుదఁ గలవానికిఁ క రూపనిష్పత్తి తెలుపఁబడును.

అ-ఆ-ఎ-ఓ-ఔ-ఈయచ్చులు తుదఁగలవి సీత-అయ్య-శబ్దముల వలెను, ఇ- ఈ- ఐ-తుదఁగలవి, హరి-తల్లి-శబ్దములవలెను విభక్తులను కెందును. సంబోధనాదికార్యముల కాయాసూత్రములు చూచునది.

ప్ర- సీత-సీతలు, అయ్య-అయ్యలు, ద్వి. సీతను- అయ్యను- ఏకవచనమున—కిన్- నన్- రావు. సీతకున్- సీతయందు- అయ్యకున్-అయ్యయందు-

సూ:—ఇకారమునకు బహువచనము పరమగునపుడు ఉకారము వచ్చును. ౧౦౧

ప్ర-హరి-హరులు, తల్లి-తల్లులు, హరిని-తల్లిని, ఏకవచనమున-కున్—నన్-రావు. హరికిన్-తల్లికిన్-హరియందు-తల్లియందు.

సూ:—బహువచనము పర మగునపు డాచ్ఛికశబ్దముల తుది ఇకారమునకు వెనుక నుండెడి ఇకారమునకుఁ గూడ, ఉకారము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచ్చును. ౧౦౨

ఉదా:—కలికి+లు. పూర్వసూత్రముచే గడపటి ఇకారమున కును, దీనిచే, దానికివెనుక లకారముమీఁద నున్న ఇకారము నకును ఉకారములు వచ్చినవి. కలుకులు- అయినది. ఇట్లు, ములికి-ములుకులు, చెలిమి—చెలుములు, బలిమి-బలుములు, కలిమి-కలుములు, మానిసి—మానుసులు, విడిది-విడుదులు.

వెనుకటిఇకారమనుటచే మొదటిఇకారమున కీకార్యము రాదు. జిగి-జిగులు, బిగి-బిగులు, నిసి-నిసులు, గిఱి-గిఱులు. మొద—

సూ:—రి- లి- డి— వర్ణములకు వెనుకనున్న ఇకారమునకు ఉకారము రాదు. ౧౦౩

ఉదా:—పందిరి + లు = (పందిరులు) పందిళ్ళు. గుప్పిలి + లు= (గుప్పిలులు) గుపిళ్ళు. మామిడి+లు=(మామిడులు)మామిళ్లు ఇట్లు పిడికిలి- రాపిడి- మొద—

తొమ్మిది మొద లగువాని కీకార్యము రా దని చిన్నయసూరి చెప్పెను గాని 'తొమ్ముదులు' వ్రాఁతప్రతులలో నున్నది. "మొద లైన రెండుతొమ్ముదులు విద్యలలోన" అనుకాశీఖండపాఠ మచ్చులో, మే లైన రెండుతొమ్మిదులు-అని మాఱినది. ఎనిముదులు-ఎనుముదులు- వాడుకలో నున్నవి.

సూ:—సంబోధనమునం దొకానొకచో స్త్రీసమములకు, కానశబ్ద మను ప్రయుక్త మగును. ౧౦౪

ఉదా:—నాయయ్యకాన, నాతల్లికాన, నాసామికాన, మొద—

"ధర్మమే మఱకుండుమీ తల్లికాన" నైష- ఇది యాచ్ఛి శబ్దములకు మాత్రమే చేరు నని యథర్వణాచార్యు లనిరి కాని, పా జాతికాన!, ఇత్యాదిప్రయోగములు కనవచ్చుచున్నవి.

సూ:—[illegible] గలదు. ౧౦౫

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అక్కల! కన్యకొత్వ మిటు లాఱడివోవ నకారణంబ నీ । కెక్కడిచూలు వచ్చె. నిర్వచ—లాలలు దొరఁగంగ నన్నలా! యని యొఱలుచు'' హరి— ''లోడిఁబడ నమ్మలక్క—లని తూలుచు దీనత ద్రోయి లొగ్గుచున్'' అము.

సూ:—స్త్రీవాచకములకు సంబోధనమున రోశబ్దము చేరును. ౧౦౬

ఉదా:—అక్కరో-చెలియరో-దీనికి హ్రస్వమును వచ్చును. అమ్మరో అన్నరొ-ఏనుంగురొ-యనియుఁ బ్రయోగములు కలవు.

సూ:—సంబోధ్యమునకు నెడముగా ఓశబ్దముండుట పద్యకావ్యములఁ గానవచ్చెడి. ౧౦౭

ఉదా:—ఓవినువీథినున్న ఖచరోత్తములార! ఆము- ఓ, తోయజ నేత్రుఁగాంచిన వధూమణి!—విజయ-

దీర్ఘాంతశబ్దములకు రెం డుదాహరణములు.

ప్ర- శ్రీ- శ్రీలు. నవలా- నవలాలు.

ద్వి- శ్రీని- శ్రీలను. నవలాను- నవలాలను.

శేషమూహ్యము. నవలాలు- అని బహువచనప్రయోగము కనఁబడలేదు.

సర్వనామముల రూపనిష్పత్తి

సర్వనామవాచకశబ్దముల ప్రథమైకవచన బహువచనరూపములును ఉన్నవాని రూపాంతరములును సర్వనామప్రకరణమునఁ జూపఁబడినవి. ఆరూపముల సిద్ధికై యెన్నిసూత్రములు రచియించినను జాలవు. కావున వాని నట్లే గ్రహింపఁదగును. ఇపుడు ద్వితీయాది విభక్తులయందు తెల్పఁదగిన విశేషాంశములను దెల్పుదును.

సర్వనామములకు సంబోధన ప్రథమావిభక్తి లే దనియు వీనిలో డువర్ణకము తుదఁగలవి డుమంతములలోఁ జేరు ననియు మున్ను చెప్పఁబడినది.

డుమంతములకు ౧౦- సూత్రముచే 'ని'వర్ణకమును, ౧౧- సూత్రముచే 'ని'వర్ణాగమమును వచ్చును. ఉదా:—ఒకనిని, ఒకని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చేతన్-వానిని-వానితోడన్-వీనిని-వీనికంటెన్-ఎవనిని-ఎవనికొఱకున్.

సూ:—వారు మొదలగు డుమంతముల బహువచనరూపములకు ద్వితీయాదివిభక్తులు పర మగునపుడు ఇకారము బహుళముగా నగును. ౧౦౫

సూ:—ఇకారముమీఁది-ను-కున్-విభక్తుల ఉకారమునకు ఇకారము వచ్చును. ౧౦౬

ఉదా:—ఒకరు+ను, పూర్వసూత్రముచే రేఫమీఁది ఉకారమున కికారము. దీనిచే ప్రత్యయముయొక్క ఉకారమునకు ఇకారము-ఒకరిని. ఇట్లే వారు+ను=వారిని, వీరిని-ఎవరిని, వారిచేతన్-వీరివలనన్-ఒకరికిన్-వారికిన్-ఎవరికిన్-మొ:ద—

బహుళ మనుట వాండ్రను- వారలను- మొదలగురూపములకు బాధ కలుగకుండుటకు.

సూ:—నీ- నా- తన- శబ్దములకుఁ బ్రథమారూపములు క్రమముగా నీవు-మీరు, నేను-మేము, తాను-తారు-లగును. ౧౦౭

సూ:—నీ- నా- తన- శబ్దములకు ద్వితీయైకవచన బహువచనముల యందు క్రమముగా నిన్ను-మిమ్ము, నన్ను-మమ్ము, తన్ను-తమ్ము, లాదేశము లగును. ౧౦౮

వీనికి 'ను'వర్ణకము చేర్చినచో నిన్నున్ మిమ్మున్- ఇత్యాది రూపము లగును. * తాము-తమరు" అనురూపములు వాడుకలో వ్యాపించినవి.

సూ:—'తమరు' శబ్దమునకు ద్వితీయాదివిభక్తులు పర మగునపుడు ఇకార మగును. ౧౦౯

ఉదా:—తమరు+ను=తమరి+ను. ౧౦౬ సూత్రముచే విభక్తి ఉకార

---

* తాము-తమరు. అనునవి గౌరవార్థమునందు 'మీరు' అనుటకు బదులుగా వాడఁబడుచున్నవి. ఒకని నుద్దేశించునపుడును 'తాము తమరు' అనుట కలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మునకు ఇకారము. తమరిని-ఇట్లు తమరికిన్ మొద—

సూ:—మిమ్ము- మమ్ము- లకు, నుప్రత్యయము పర మగునపుడు 'ల' వర్ణము వైకల్పికముగా నాగమ మగును. ౧౧౩

ఉదా:—మిమ్ములన్-మిమ్మున్, మమ్ములన్-మమ్మున్-

సూ:—వీనికిఁ దృతీయాదిబహువచనములందు క్రమముగా-మీ-మా-తమ-లాదేశము లగును. ౧౧౪

ఉదా:—నీచేతన్-మీచేతన్; నాచేతన్-మాచేతన్- తనచేతన్- తమచేతన్- తక్కినరూపములు పూర్వోక్త సూత్రములనుబట్టి గ్రహించునది.

సూ:—అమహదర్థకములైన, అది-ఇది-ఎది-శబ్దముల దివర్ణమునకుఁ బ్రథమాబహువచనమున 'వి' వర్ణము వచ్చును. ౧౧౫

ఇఁక బహువచనప్రత్యయము లేదనుట

ఉదా:—అది-అవి, ఇది-ఇవి, ఎది-ఎవి, ఏది-ఏవి- మొద—

సూ:—వీనికి ద్వితీయాద్యేకవచనములందు దాని-దీని-దేని; బహువచనములందు వాని-వాటి, వీని-వీటి, వేని-వేటి, క్రమముగా నాదేశము లగును. ౧౧౬

ద్వితీయైక వచనము లందు ని ప్రత్యయము. దానిన్-దీనిన్-దేనిన్- బహువచనమందు 'ను' ప్రత్యయము. ౧౦౯ సూత్రముచే దీని ఉకారమునకు ఇకారము-వానిని-వాటిని, వీనిని-వీటిని, వేనిని-వేటిని. అగును. అట్లే తృతీయాదిరూపములు గ్రాహ్యములు.

'వాటిని' మొదలగురూపములను అహోబలుఁ డంగీకరించినట్లు కనఁబడును. గురుమూర్తిశాస్త్రి యుదాహరించెను. అప్పకవి మున్నగువారు ప్రయోగించిరి.

అమహదర్థకం బివి చిరకాలముగా వాడుకలో నున్నవి. కావున శ్రుతిరమ్యము లయిన యీరూపములు గ్రాహ్యము లగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇందుకుఁ బ్రయోగములు—

వాటి విడిపించుకోలేక నోటితాళవాద్యములచేత-శశరే, వాటివీటిలో నింత తాటోటు చేసి-కృష్ణరా, (స్థానాంతరమున: శారంగ… లోణ) వీటిలోపలనొకమాఁటచే వడిలేని- అప్పక- రేఖలు వాటెం గనుమంగ-''కునల-

యతిప్రాసస్థానముల లేని యిట్టి ప్రయోగము లనేకము లచ్చులో మాఱిపోయినవి. ఇప్పటివార లనేకులు వాటెని మొదలగు రూపములను ప్రయోగించియున్నారు.

సూ:—అమహదర్థకమైన 'ఒకఁడు' శబ్దమునకు ద్వితీయాద్యేకవచనములందు 'ఒకటె' యాదేశ మగును. ౧౧౭

ఉదా:—ఒకటెని-ఒకటెకంటెన్-ఒకటెకిన్-మొ— ప్రథమైకవచనరూపమైన ఒకటిశబ్దమునకు నిట్లే రూపములుండును.

సూ:—అది-ఇది-ఏది-శబ్దములకు మహత్యర్థమున ద్వితీయాద్యేకవచనములందు దాని - దీని - దేని - యను నాదేశము లగును. ౧౧౮

ఉదా:—అది=ఆమె-దానిని, ఇది=ఈమె-దీనిని, ఏది=ఎవతె-దేనిని- మొద—బహువచనమందు వారిని-వీరిని-ఎవరిని-మున్నగు రూపములు వచ్చు నని మున్నే చెప్పఁబడినది.

సూ:—వారు-వీరు-పదములపై మరల-లు-ల-వర్ణములు చేరుటయుఁ గలదు. అపుడు వెనుకనున్న ఉకార మకారమగును. ౧౧౯

ఉదా:—వారు+లు=వారలు- వారలను-వీరు+లు=వీరలు-వీరలను-

సూ:—ఒకరు మొదలగువాని రువర్ణమునకు వెనుకఁ బూర్ణబిందుపూర్వకడకారము బహుళముగా నగును. ౧౨౦

ఉదా:—ఒకండ్రు-ఒకరు, వాండ్రు-వారు, వీండ్రు-వీరు, ఎవండ్రు-ఎవరు-పెక్కు-లోనిఉకార మకార మగును. పెక్కండ్రు.

సూ:—వాఁడు-వీఁడు-శబ్దములకు బహువచనమందు వాండ్లు-వీండ్లు రూపములు నగును. ౧౨౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇవి ఒకండ్రు-వాండ్రు-వీండ్రు- శబ్దములువలెనే మహతీమహ దర్థకములు, నీచత్వమిత్రత్వబోధకములు. నన్నెచోడుఁడు, వాండు-వీండు-అను నేకవచనమునరూపములను ప్రాసస్థానమునఁ గూర్చి యున్నాఁడు. వీనిపై లుప్రత్యయము, ఉకారలోపము చేసినను, వాండ్లు-వీండ్లు-అగును.

* ఆంధ్రకౌముది, తెలుఁగువ్యాకరణము, మున్నగు పూర్వ లక్షణములం దీరూపములు కలవు.

సూ:—నీచత్వ మిత్రత్వములు తోఁచునపుడు ఒక్కండ్రు మున్నగు వానిలోని 'ండ్రు' వర్ణము బహుళముగా ళ్ళువర్ణ మగును. ౧౨౨

ఉదా:—ఒక్కళ్ళు-వాళ్ళు-వీళ్ళు-ఎవళ్లు.

బహుళ మనుటచే ఒక్కళులు అనెడిరూపమును గల దని తెలియునది. మాన్యుల ప్రసంగమునందు ఒకరు-వారు-వీరు-మున్నగు గౌరవార్థకరూపములును, పుత్రమిత్రకళత్రాదులను దాసీదాసాదులను గూర్చి ప్రసంగించునపుడు వాండ్రు-వాండ్లు-వాళ్లు మున్నగు నీచత్వ మిత్రత్వబోధకరూపములును మిక్కిలి ప్రాచీనకాలమునుండి తెలుఁగు దేశ మెల్లయెడల నాయామండలములలో వాడుకయం దున్న వనుట తెల్లము. ఇందు ఒకండ్రు-వాండ్రువంటిరూపములు ప్రాచీన కృతుల కెక్కినవి. వాండ్లు-వీండ్లువంటి వర్వాచీనకావ్యముల కెక్కినవి. ఒకళ్ళు శబ్దము మాత్ర మెట్లో తిక్కనశ్రీనాథాదులయాదరము గాంచినది. ఇందుకుఁ బ్రయోగములు-

,,కడవఁగ నొకళ్ళు పసరముగనడిచిన నొక్కళులు పెయ్య నడుపవలయునే'' భార-ఉ— ,,ఆవేళ నొకళ్ళు లేమి నద్భుతమయ్యెన్'' హరవి— ,,సిసుఁదగిన

---

* నిత్యం జశ్శసోః వాండ్లు ర్బహువచనేఽపి వా స్త్రీయాంచ. ఆం-కౌ-వాండ్లు-వాండ్లను-వీండ్లు-వీండ్లను-మొ-తె-వ్యా-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోవాళ్ళమహిౕ–" మను—గోవ+వారలు=గోవాళ్ళు-శబ్దర- "వాండ్లున్వీండ్లును"
ప్రాఁసస్థానమున, రాధా—

వాళ్ళు-వీళ్ళు-రూపములు తాళపత్రపుస్తకములఁగలవు కాని యతిప్రాసస్థానములఁ గనఁబడలేదు. అయినను తిక్కయజ్వాదులు వాడిన ఒకళ్ళుపదమువలెనే యివియును భాషాసంప్రదాయమునుబట్టి సాధువు లగుచున్నవి.

ఒకళ్ళు మొదలగునాలుగుశబ్దము లన్నివిధముల నొక్కజాతిలోఁ జేరిన వగుటచే సంస్కారమున కనుగుణముగా ననుశాసనము చేయఁబడినది. వీనిని బ్రయోగించుట ప్రయోగింపకపోవుట కవులరుచినిబట్టి యుండును. ఇఁక నింతవఱకు ననుశాసించిన-కూఁతుళ్ళు-కళ్ళు-వాళ్ళు మున్నగు ళ్ళువర్ణాంతశబ్దముల యౌచిత్యవిమర్శనము భాషాసంప్రదాయవేత్త లగువిద్వాంసులకు విడిచిపెట్టుచు నిప్పటి పెద్దలప్రయోగములు గొన్నియుదాహరించుచున్నాను.

"మీవాళ్ళు-ఆఁడవాళ్లు (స.చరి_ఇంకను పెక్కుచోట్ల) మూఁగవాళ్ళు (మాతృ. సే) వాళ్లు—వీళ్ళు—మీవాళ్ళము (సుధాశ—పెక్కుచోట్ల) వాళ్లు—పెళ్ళికూతుళ్ళు— (సారం. సా) కొజ్జావాళ్ళు (చం. శే) x స్త్రీవాళ్ళు—ఏళ్ళు (సంవత్సరములు) వాళ్ళు-కళ్ళు—వీళ్లు—కూఁతుళ్ళు—మొదలయినవి తక్కిన నవలలోను నాటకములలోను వంద లున్నవి.

సూ:—ఇద్దఱు- అందఱు- మొదలగువాని తుదిఉకారమునకు ద్వితీయాదివిభక్తులు పర మగునపుడు అకారముగాని ఇకారముగాని విభాష నగును. ౧౩

ఇకారము వచ్చునపుడు విభక్తిఉకారమునకు ఇకారము వచ్చును. అందఱు మొదలగువానికి ఇకారము వైకల్పిక మని తె. వ్యా, ఆంధ్రకౌ, చెప్పుచున్నవి. కొందఱు కవులును బ్రయోగించిరి. వాడుకయు సుప్రసిద్ధము.

ఉదా:—ఇద్దఱను-ఇద్దఱిని, అందఱను-అందఱిని, అందఱికిౕ-మొ..

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇట్లు, ఇరువురు-మువ్వురు-పలువురు- మొదలయిన-గురు-వుస-తుదఁగలయీజాతిశబ్దములును, పెక్కురు-అందఱు- ఇందఱు-ఎందఱు-ఎల్లరు- మొదలయినవియు గ్రాహ్యములు.

క. దనుజుఁబరిమార్చియందఱి । కిని దానవబాధతీర్చి కృత కృత్యుండై. శృం. శా

సూ:—ఎనమండ్రు మొదలగువానికి అకారమే వచ్చును. ౧-౨౮

ఉదా:—ఎనమండ్రను-తొమ్మండ్రకు-పదుండ్రలోఁ-మొ—

'గురు' చేరినచో, ఎనమండుగురిని - ఇత్యాదిరూపములే యగును.

సూ:—మన-శబ్దమునకు ద్వితీయావిభక్తి పర మగునపుడు లవర్ణము నిత్యముగా నాగమ మగును. ౧-౨౯

ఉదా:—మనము, మనలను- తృతీయాదులందు మనచేతఁ-మనకుఁ. మొద—"మనలచేతఁ-మనలకొఱకుఁ-మనలయిల్లు" ఇత్యాదిప్రయోగములు శ్రావ్యములు గావు.

ఔపవిభక్తికములరూపనిష్పత్తి.

సూ:—నామవిభక్తులకు దగ్గఱగా వెనుక వచ్చునట్టి ఇ-టి-ంటి-తి అనునవి యౌపవిభక్తికము లనఁబడును. ౧-౩౦

ఇవి కలవి యగుటచే ఔపవిభక్తికము లనియు, లేక యివి యంతమునందు గలవియగుటచే ఔపవిభక్తికాంతము లనియు, నట్టి శబ్దములకుఁ పేరు వచ్చినది. దీనిచే ఇవి రాఁదగినశబ్దముల కౌపవిభక్తికాంతము లని వాడుక కలిగినది.

సూ:—ఇవి కొన్నియాచ్ఛికనామముల తుదనుండెడి, లి-లు-ల్లు-ను-న్ను-డు-రు-ఱు-ట్టు-యి- మొదలగువర్ణములకు ద్వితీయాద్యేక వచనములు పర మగునపుడును సమాసమందును యథా ప్రయోగముగా బహుళముగా నాగమాదేశము లగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనఁగా, సూత్రములోఁ జూపినవర్ణములకు ఇ-టి-ంటి-తి-అను వానిలో నొకటిగాని రెండుగాని యాయాశబ్దములకుఁ దగినట్లుగా ఆగమముగాఁగాని ఆదేశముగాఁగాని నిత్యముగాఁగాని వైకల్పికముగాఁ గాని వచ్చునని యర్థము. కాని మెల్లనామములతుదనుండెడి లి-లు-మొదలగువర్ణముల కీప్రత్యయములలో నేదేని యొకటి తప్పక వచ్చునని తలంపరాదు. కావున వేనితుద నీప్రత్యయములు కనఁబడుచున్నవో యవి యౌపవిభక్తికాంతము లని గ్రహింపఁదగుననుటకే 'కొన్ని'పదము చేర్పఁబడినది. మఱియుఁ గొన్నిటికి విభక్తి పర మగునపుడు వైకల్పికముగా వచ్చినను సమాసమందు నిత్యముగా వచ్చును. అందుచేత "సమాసమందు" ననుమాట చేర్పఁబడినది. మఱియు బహుళ మనుటచేఁ గొన్నిటికిఁ గొన్ని యేకవచనములు పర మగునపుడే వచ్చును. మఱికొన్నిటికిఁ బ్రథమాదిబహువచనములు పర మగునపుడు గూడఁ బై కార్యము కలుగు నని తెలియునది.

ఉదా:—నూయి, నూతులు- నూతులఁ మొద—

ప్రథమైకవచనమునందే యీ కార్యము కొన్నిటికిఁ గన వచ్చును. ఉదా—ముక్కంటి- వెడవింటి-కడలిరాచూలి- ఇత్యాదులు. ఇవి సమాసాంతకార్యము లని పూర్వులమతము.

పైసూత్రమందలి "ద్వితీయాద్యేకవచనములు పరమగునపుడును, సమాసమందును, బహుళము" అన్నమాటలు ముందుచెప్పఁబోవుసూత్రముల కనువర్తించుచుండును.

ఔపవిభక్తికాంతము లుదాహరించుటకు ముందుగాఁ గొన్ని శబ్దములు పూర్వ మెట్లువాడఁబడినవో తెల్పెదను.

సూ:—మన్ను మొదలయిన కొన్నిశబ్దములు తొల్లి యౌపవిభక్తికములు కావు. ౧౨౭

"వినయమ్మున ద్రోణురూపు మన్నున నొనమర్చి" విన్నన నేసు, భార—"మిన్ను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నసుండి భిరంబున–పో,దున కరు దెంచె వేల్పుఁగొమరుండు” పారిజా—“ఈ పేరువం బిల్వవే” కువల— “మేనునన్–కేలునన్–” చంద్రికా–చంద్ర–“ప్రూఁగన్నువడి నెనె దూఁగు మేనున నింట” కవిక—“తలిరుటరిగెలక్రిందున వెలయునడ” ఇలదుమ “నీడునఁ గలమానికములు వివిధాంబరముల్” సర్వల— “కొండొక సేపునకు, అక్కడ–ఇక్కడ–ఎక్కడ–ముందు–ప్రొద్దు–మొ–భార—

మిన్ను-వీను-ప్రోలు-మేను-మొదలగు కొన్నిశబ్దములు పూర్వకాలమున నౌపవిభక్తికము లైనట్లు భారతమువలనఁ దెలియునుగాని వీనిని దరువాతివారు యతిప్రాసానుకూల్యమున కనౌపవిభక్తికములుగా వాడిరి.

సూ:—పండు మొదలగు కొన్నితొల్లి యౌపవిభక్తికములుగా వాడఁబడినవి. ౧౨౯

ఈక్రిందిప్రయోగములు కొన్నిగ్రంథములందుమాత్రమే కనవచ్చును. అన్నియు నన్నిగ్రంథములందును గనరావు.

“అల్లో నేరేడుపంటి యాకృతి చూపెన్–కవిక—మారెడుపంటికై–ఉ. రా–చల్లనిరేయిటి తట్టుపున్గు– ఆము—పేరుకొని నైచు తెల్లటిచీరవోలె– ఉ. హరి—చేలుసిగిచేతఁ బేర్చినమున్నింటి విత్తరాసులెల్ల–హ–నర— నేరెటేటియసల్–వసు–తంగెటిజున్ను–మను–పుంటిపైనుప్పు” ఇత్యాదులు.

ఇట్లు కొన్నియనౌపవిభక్తికము లౌపవిభక్తికములుగాను, ఔపవిభక్తికము లనౌపవిభక్తికములుగాను, కొన్నిద్వివిధముగాను మాఱిపోయినవి. కావున నిపుడు వ్యవహారమం దున్నరీతిని వీని నుదాహరించెదను.

లివర్ణాంతములు.

సూ:—రోఁకలి మొదలగువాని తుదివర్ణమునకు టివర్ణ మాదేశమగును. ౧౩౦

ఉదా:—రోఁకలి, రోఁకటిని- రోఁకటితోన్- రోఁకటిపోటు - ఇట్లు, ఆఁకలి-నాఁగలి-తిరుగలి-అంబలి-వాకిలి-గొడ్డలి-పిడికిలి-గుప్పిలి-కొడవలి-మొఁగలి-పుక్కిలి-చెక్కిలి- కాఁగిలి- దోసిలి- సందిలి-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొద—బహుళమనుటచే గొడ్డలి మొదలగు కొన్నిటికి, ంటి-కూడ వచ్చును. గొడ్డంట నఱికెను. ఏదియు రాక పోవును. గొడ్డలితో నఱికె ననియు వాడుక గలదు. కొన్నిటికి, టి-ంటి-ఆగమము లాదేశములు గూడ నగును.

ఉదా:—తొల్లిటికంటె-తొంటికంటె-తొల్లింటివారు- మొ—

కరువలి-కడలి- వేసవి-వావిలి-జోలి-కూలి— ముదుసలి- అంకిలి- ఇత్యాదుల లోపవిభక్తికములు కావు.

లువర్ణాంతములు.

సూ:—కాలు మొదలగువాని తుదియచ్చునకు ఇవర్ణము వచ్చును.

ఉదా:—కాలు, కాలిని- కాలితోఁ- కాలిక్రింద- ఇట్లు, మోఁకాలు- వ్రేలు-కోడలు-మఱదలు- చెల్లెలు- ప్రోలు- చూలు— నూలు- ఒడలు- మొదలు- కేలు-ఆలు-చదలు-పాలు (భాగాదులు) మొ-

సూ:—పగలు మొదలగు కొన్నిటికి-టి-ంటి-ఇంటి-ఇటి-యథాప్రయోగముగా నాగమాదేశము లగును. ౧౩౨

ఉదా:—పగటికి-పగలిటి-పగలింటి, పాలింటను, అసటన్-కుందేటిని-తాఁబేటిని—నౌసటన్—బోటిని, మొదటికి- మొదలిటికి-మొద లింటికి, బయటన్— మొద—

జోలు-డాలు-జూలు—చాలు- తేలు- మొదలయినవి యోపవిభక్తి కములు కావు-

లువర్ణాంతములు.

సూ:—విల్లు మొదలగువానికి, ంటి యాదేశ మగును. ౧౩౩

ఉదా:—వింటిని- వింటికొన, ఇంటిని- ఇంటికప్పు- ఇట్లు, ముల్లు-పల్లు (దంతము) కల్లు (చక్రము రాయి) ఒళ్ళు- మొ— బెల్లు-పొల్లు. జల్లు— మొదలగువానికి రాదు.

సూ:—ద్విత్వము లోపించినపు డోపవిభక్తికకార్యము రాదు. ౧౩౪

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—వినువీథి-ములుకంప-పలువరుస-కనుదోయి- మొ—

నువర్ణాంతములు.

సూ:—చేను మొదలగువానికి ఇవర్ణమువచ్చును. ౧౩౫

ఉదా:—చేనిని— చేనిచెంత; చేను- పేను- మ్రాను- కొలను- మేను— గూను— కలను- వలను- మొద—కొన్నిటికిఁ గొన్నియెడల వచ్చును. అదనికిఁ-పదనికిఁ- భార—కొను- బోను- మీను- మొదలగువానికి రాదు.

న్నువర్ణాంతములు.

సూ:—కన్ను మొలగువానికి, ంటి-ఆదేశ మగును. ౧౩౬

ఉదా:—కంటిని-కంటితుద. ఇట్లు, మన్ను-జున్ను-మిన్ను-విన్ను-మొ కొన్నిటికి ద్విత్వలోపమునందు రాదు. కొన్నిటికి సమాస ముందు వైకల్పికము. ఉదా—వినువాక - కనుదోయి, జున్నుగడ్డ- న్నెఱ-మొ— ఎన్ను- తెన్ను- పొన్ను- పన్ను-మొదలయినవానికి రాదు. వెన్నుశబ్దము భారతకాలమున నౌపవిభక్తికము. దాని ప్తమీరూపము, వెంటన్-(వీఁపుమీఁద) ఇది వెంబడి యనునర్థమునఁ డప నవ్యయమైనది.

డువర్ణాంతములు.

సూ:—త్రాడు మొదలగువానికి టివర్ణ మాదేశ మగును. ౧౩౭

ఉదా:—త్రాటిని-త్రాటికొన. ఇట్లు, వీడు-పాడు-కాడు-ఏఁడు-రాడు- ఓడు-బీడు—నాఁడు-గూఁడు-పోడు-కోడు-కూడు-తాడు- పెరడు- మెదడు—జోడు-పురుడు-తవుడు-పుండు-పదడు-చవుడు - నిరుడు మూఁకుడు— తూఁడు- నేరెడు- తంగెడు- అప్పుడు- ఇప్పుడు- ఎప్పుడు-మొ—పుండుశబ్దమును, నేరేడు-తంగేడు- మొదలగు దీర్ఘమధ్యములను ఇవు డనౌపవిభక్తికములుగా వాడు చున్నారు. దాని పూర్వ మివి యనౌపవిభక్తికములే. ఉదా—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుండుమీఁద - నేరేడుపండు - తంగేడుపువ్వు - మారేడుదళము. మొద— కీడు-జాడు-మాడు- పేడు- మోడు- మొదలగువానికి రాదు.

సూ:—ఒండు- రెండు- మొదలగుసంఖ్యావాచకములకు-టి-ఇటి-ఇంటి- యథాప్రయోగముగా నగును. ౧౩౯

ఉదా:—ఒండు, ఒంటిఁ జేసి పోయిరి, ఒకండు-ఒకంటికి. ఇట్లు, రెం టిని-మూఁటిని-నాలుగిటిని-నాలుగింటిని- ఏనిటిని- అయిదిటిని- ఏడింటిని - ఎనిమిదింటిని- తొమ్మిదింటిని- పదింటిని- నూటిని- నూఱింటిని- వేయింటిని - పెక్కిటిని- పెక్కింటిని- మొద—

రు-ఉ-వర్ణాంతములు.

సూ:—ఊరు, నోరు- మొదలగువానికి, ఇ-టి, వర్ణములు యథాప్ర యోగముగా నగును. ౧౪౦

ఉదా:—ఊరిని-ఊరివారు. ఇట్లు, పేరు- తేరు-కూఁతురు-నీరు-నోరు- గోరు-పోరు—నగరు- మొద—

నోటిని-నోటిమాట, ఇట్లు, నీరు-నెత్తురు-గోరు-ఎసరు-నుదురు- ఎదురు- మొద—ఇపుడు కొందఱు- విస్తరి-పందిరి- మొదలగు రివర్ణాంతములకు టివర్ణాదేశము చేయుచున్నారు.

ఉదా:—విస్తటియన్నము-విస్తటిలో-పందిటిలో- మొద—

కొన్నిటికి టివర్ణాదేశము నిత్యము. ఉదా—కోనేరు-కోనేటికి కోనేటినీరు-ఏఱు-ఏటికి-ఏటికాలువ. మొద—

. నల్లేరు-గన్నేరు-పల్లేరు- పైరు- చూరు-కారు- కదురు-వెదురు- మొదలగువానిలోఁ గొన్ని పూర్వ మాపవిభక్తికములైనను, ఇ యన్నియు నిపు డనాపవిభక్తికములుగా వాడఁబడుచున్నవి.

ఋవర్ణాంతములు.

సూ:—అల్లుఁ- మొదలగువానికి తివర్ణ మాదేశ మగు నగుచో ద్విత్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము నిత్యముగా లోపించును. ఉకారమున కికారము బహుళ
ముగా నగును. ౧౪౦

దా:—అతితిని. అతితికిన్-అతుతన్-అతితిమీఁద-గొట్టు-గొతితిని-
గొర్తిని-గొర్తికంప-ఇచ్చట, తువర్ణమునకే తివర్ణ మాదేశ
మైనది. అట్టు-కట్టు,గొట్టు-మిట్టు,వట్టు-కొట్టు-కుట్టు-మొ—
సంయోగమునందు శకటరేఫము సాధురేఫ మగును గాని
జ్ఞలయందు కాదని శాసనములవలనఁ దెలియుచున్నది.
దా:—మోడేకు త్తిని; మొగలతు త్తికి. మొద—
బహుళ మనుటచే అతుతన్ నతుతన్ ఇత్యాదులందు ఇకార
ము రాదు. పాఁతటి ఔపవిభక్తికము. "పతిగలనేతినింగొలుచుపాఁత
కింగలదే తలంపఁగన్" ఉ-హరి—

యివర్ణాంతములు.

:—చేయి మొదలగువానికిఁ బ్రథమాబహువచనాదులు పర
మగునపుడును సమాసమందును తివర్ణము వచ్చును. ౧౪౧
దా:—చేయి,చేతులు-చేతిని- చేతులన్- చేతికట్టు- మొద—చేయి-
నూయి-గోయి-నేయి-వాయి-రాయి- మొద—వాయిశబ్దము
బహువచనరూపమునకు—"చిద్రుపలుచేరుఁ దత్సతుల చేతులఁ
గాక కులంబువాతులన్" ఉ. హరి- రాయిశబ్దమునకు బహు
వచనము 'రాలు'. దోయి-కూయి-వ్రాయి- మొదలగుకొన్నిటికి
రాదు.

:—ఇతర వర్ణములకును ఔపవిభక్తికకార్యము గనవచ్చు
చున్నది. ౧౪౨

లి-లు—మొదలగువానికే కాక వేఱువర్ణములకుఁ గూడ,
.టి-తి మొదలగు నాగమాదేశములు భాషలోఁ గనవచ్చు
చున్నవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—అక్కడ మొదలగువానికి ఇప్రత్యయ మగును. ౧ర

ఉదా:—అక్కడికి-అక్కడినుండి-ఇక్కడివారు-ఎక్కడియూరు-మొద

అక్కడ—ఇక్కడ-ఎక్కడ-చోటు-మాటు (తడవ) ముందు

మీఁదు-క్రిందు-పిఱుందు-పిమ్మట—

సూ:—క్రిందు మొదలగువానికి 'టి' వర్ణ మాగమ మగున

అగుచోఁ బూర్వమం దున్న ఉకారము ప్రాయికము

అకార మగును. ౧ర

ఉదా:—క్రిందు-క్రిందటికి- క్రిందటిమాట, ఇట్లు మీఁదు- ముందు

మాపు- రేపు- నేపు-మునుపు; నిన్న-నిన్నటికి-నిన్నటిపని, ఇట్ల

మొన్న-అంత-ఇంత-ఎంత-తొలుత-వెనుక-పిదప-మొ—

ప్రాయిక మనుటచే ప్రొద్దు మొదలగు కొన్నిటి ఉకా

మకారము కాదు-ఉదా—ప్రొద్దుటికి-ప్రొద్దుటివేళ-

సూ:—ఔపవిభక్తిక మైన ఇ వర్ణ మాదేశ మగుచో నొక్క

యెడఁ బూర్వమం దున్న ఉకార మికార మగును. ౧ర

ఉదా:—నడుము-నడిమికి-నడిమివాఁడు,

"దుస్స సేనుబిల్ నడిమికిఁ ద్రుంచి-భార, సరోజ। గంధినడిమి

బేదటికంబు మానె-వరా, నెన్నడిమి లేములు—శకుం, నెన్నడిమి

మింట-ప్రభా, కౌ నర్థమునఁ గొందఱు దీని ననౌపవిభక్తికము

వాడిరి. "కనకాంగినడుముపోలిక—కవిరాజ-

సూ:—అన్ని మొదలగువానికి విభక్తి పర మగునపుడు మాత్రమ

టి-ంటి. వచ్చును. ౧ర

ఉదా:—అన్నిటిని-అన్నింటిని-అన్నిటియందు- అన్నింటికి- మొ

అన్ని-ఇన్ని-ఎన్ని-కొన్ని-

సూ:—మఱికొన్నిటికి టి వర్ణ మాగమము నాదేశము గా

నగును. ౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—ఏమి, ఏమిటి-ఏటికిన్-ఏటిమాట-మొద—

'ఏమిటి' ప్రాచీనకృతులలో లేదు. ఏటికి-ఏటిమాట-మొద
లయినవి పూర్వకావ్యముల నున్నవి గాని యిపుడు శిష్టవ్యవహార
మున లేవు.

సూ:—ఔపవిభక్తికముల తృతీయాసప్తమీ విభక్తులకు 'అను'
బహుళముగా నాదేశ మగును. ౧౪౮

ఉదా:—గోరిచేతను- గోరను, ఊరియందు- ఊరను- ఇకారసంధి
నిత్యము. ఇంట నున్నాఁడు. చేతఁ బట్టెను- మొద—
తక్కిన యౌపవిభక్తికవిశేషములను బ్రయోగములనుబట్టి
గ్రహించునది.

ఇది శబ్దప్రకరణము.

కారకప్రకరణము

వాక్యపద్ధతి

సూ:—పరస్పరసంబంధము గల పదములసముదాయము, లేక కర్త్రా
దులతోఁ గూడిన క్రియాపదము వాక్యము. ౧

సం. ప్ర. లోని ౧౧ సూత్రమునర్థమే యిట్లు వివరింపఁబడినది
అనఁగా నొకయభిప్రాయము తెలియఁజేయుమాటలకూడిక వాక్య
మని యర్థము.

సూ:—సంపూర్ణాసంపూర్ణభేదమున వాక్యము ద్వివిధము. ౨

భూతార్థకాదిక్రియాపదములలో నొకదానితో సమాప్తి చెం
దునది సంపూర్ణవాక్యము. రాముఁ డింటికి వచ్చెను. మొ—క్త్వార్థ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కము మొదలగు లాక్షణికావ్యయములలో నొకదానితో సమాప్తి చెందునది యసంపూర్ణవాక్యము. వాఁడు వచ్చి-నేను వెళ్ళఁగా-మొద—ఇట్టివి సంపూర్ణవాక్యములతోఁ గలిసి యుండును.

సూ:—సంపూర్ణవాక్యము సామాన్యాదిభేదమునఁ ద్రివిధము. ౩

సామాన్యవాక్యము-సంశ్లిష్టవాక్యము - మహావాక్యము - అని మూఁడు తెఱఁగుల నుండును.

సూ:—ఒక్కసమాపకక్రియతోఁ గూడినది సామాన్యవాక్యము. ౪

ఉదా:—శ్రీరాముఁ డయోధ్య నేలెను. మొద—

సూ:—అసంపూర్ణవాక్యముతోఁగాని అవాంతరవాక్యముతోఁగాని కూడిన సంపూర్ణవాక్యము సంశ్లిష్టవాక్య మనఁబడును. ౫

ఉదా:—చంద్రుఁ డుదయింపఁ గలువలు వికసించెను. నీవు సత్యము చెప్పితివేని దండనము నొందవు. ఇందు మొదటి వాక్యము లోని మొదటిభాగ మసంపూర్ణవాక్యము రెండవవాక్యము లోని మొదటిభాగ మవాంతరవాక్యము. కావునఁ బై రెండు వాక్యములు సంశ్లిష్టవాక్యము లనఁబడును.

సూ:—అసంపూర్ణములు అవాంతరములు సంపూర్ణములు నగు కొన్నివాక్యములకూడిక మహావాక్యము. ౬

ఉదా:—మంథర చెప్పినమాటలకుఁ జెవి యొగ్గి, లోకాపవాదము నకు వెఱవక, కైక తన్నుఁ జూడవచ్చిన దశరథునితో శ్రీరాము నడవికిఁ బంపియు భరతునకు రాజ్యాభిషేకము గావించియుఁ 'దొల్లి నా కిచ్చెద నన్నరెండువరములు దీర్పు' మని పలికెను. పెద్దయభిప్రాయమును సంగ్రహించి చెప్పవలసివచ్చి నపు డిట్టివాక్యము లుపయోగింపఁబడును. వాక్యరచనకుఁ గొన్ని నియమములు.

౧. సంభాషణములో మాట లేవరుసను వచ్చునో వాని నట్లే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్యాకరణయుక్తముగా వ్రాసిన వాక్యము సంప్రదాయసిద్ధ మగును. పద మెక్కడ నుపయోగించిన బాగుండునో తెలిసికొని యుపయోగించుట యౌచిత్య మనఁబడును. పదౌచిత్యము నర్థౌచిత్యమును గూడినవాక్యము వినుటకుఁ జదువుటకు నింపు పుట్టించును గావున సంప్రదాయము నౌచిత్యము నెఱిఁగి వాక్యము వ్రాయఁదగును.

౨. వాక్యమునందు పదములకూర్పున కొకనియమము లేదు గదా యని యిష్టమైనట్లు కూర్చుట తగదు గాని సందర్భోచితముగాఁ గొన్నియెడల వరుస మార్చుట దోషము గాదు.

ఉదా:—బాలుఁడు పాఠము చదివెను. పాఠము చదివెను బాలుఁడు చదివెను పాఠము బాలుఁడు. మొద—

3. ప్రాచీనకావ్యములందు తప్పక కలిసియుండఁ దగిన రెండు శబ్దములను వేఱుపఱిచి దూరముగాఁ బ్రయోగించుట కనవచ్చును.

,, పితృసంకల్పము సేయంగ సుతుల కనశ్యంబు వలయు '' ఉత్సవముల్ నియాడ నెవ్వరికి వచ్చునె '' నృపు లెట్లు గల్గి రిల యెల్లం గైకొనం గ్రమ్మఱిరా'

పైపద్ధతి యిప్పుడు తగదు. చేయవలయు-కొనియాడవచ్చునె-కైకొనఁగల్గిరి-అనురీతి నిట్టిశబ్దములను గలిపి వ్రాయుటయే యుచితము

౪. పద్యమందును ప్రౌఢగద్యమందును వాడిన వాడవచ్చును గాని, రాముండు-మృగంబు-పుస్తకంబు-ఎఱుఁగు-వెలుంగు-వంటినిండు సున్నలతోడిరూపములను అద్ది-ఎద్ది-వనమ్ము-వంటి ద్విత్వములతోడి రూపములను, ఇలు-పలు-కలు-కను-మిము-వంటి ద్విత్వహీనరూపములను, మారెడు-తోడెలు-వంటి హ్రస్వము వచ్చినరూపములను సర్వజనసాధారణముగాఁ జదువుకొనఁదగిన వచనములం దుపయోగించుట తగదు.

౫. పద్యములోఁ బ్రత్యయసముచ్చయాదులను విడుచుట దోషముగాదు కాని వచనమున విడువరాదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—నీవువచ్చితి (వి)-వాఁడు వచ్చె (ను) అందఱు (ను) వచ్చి
మొదలయినవి.

కుండలీకరణము చేసినవర్ణములు పద్యములోఁ బోయినఁ బో
చ్చును గాని వచనమునఁ బోఁగూడదు.

౬. అనుహాదర్థకములను వాడునపుడు ద్వితీయార్థమం
ప్రథమ వాడుటయే సముచితము.

ఉదా:—ఆవు పాల నిచ్చును. వాఁడు చెట్టు నెక్కెను. అనుచో
ద్వితీయ విన నింపుగాదు-పాలిచ్చును-చెట్టెక్కెను. అనురీతి
యుచితము.

౭. అన్యభాషాసంప్రదాయము గ్రాహ్యము కాదు.

ఉదా:—అయూర నేనొక్కయిల్లు గలిగియున్నాను. వాఁ డాహారమ
తీసికొనుచున్నాఁడు. నన్ను వినుము. అని యాంగ్లసంప్రద
యము ననుకరించుట తగదు. ఆయూర నా కొక యిల్లున్న
అనురీతిని వ్రాయఁదగును.

౮. కొన్నిచోట్ల నుచితముగా నున్నను బెక్కుచోట్లఁ గర్మ
ర్థకప్రయోగము శ్రావ్యము గాదు.

ఉదా:—నన్నయార్యునిచే భారతము తెనిఁగింపఁబడియె. ఇది శ్రా
మగును గాని, నాచే భారతము చదువఁబడినది. నేను వాని
జూడఁబడితిని, మొదలగు ప్రయోగములు శ్రావ్యములు గా
ఇది సంప్రదాయము కాదు.

౯. ఏని మొదలగు వికల్పార్థములతోఁ గూడిన కర్తృపద
లేకవచనము లైనను క్రియాపదము బహుళముగా బహువచనమగు

ఉదా:—వాఁడేని నీవేని రండు. అతఁడైన నేనైన వత్తుము-అన్నయో
తమ్ముఁడో వత్తురు. మొద—బహుళ మనుటచే నీవు నే
శబ్దములు కర్తలు గానిచోఁ గ్రియ యేకవచనము నగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—రాముఁడేని కృష్ణుఁడేని వచ్చును.

౧౦. అనేకకర్తలలో 'నీవు' శబ్ద మున్నయెడలఁ గ్రియ మధ్యమపురుషము, నేను శబ్ద మున్నచో నుత్తమపురుషము, రెండు నున్నయెడల నుత్తమపురుషము నగును.

ఉదా:—రాముఁడును సీతయు నీవును వచ్చితిరి. సీతయు సౌమిత్రియు నేనును వచ్చితిమి. రాముఁడును నేనును నీవును వచ్చితిమి.

ఇట్లు క్రియాపదము బహువచన మగుట యర్వాచీనసంప్రదాయము. నీవు-నేను-శబ్దములనుబట్టి క్రియ తఱచుగా నేకవచన మగుట ప్రాచీనసంప్రదాయము.

,, విప్రవరులుంట వెల్వాడుము వేగమ నీవును నినిషాదియుఁ. అతనిఁ బొందిన బ్రదుకు దీవు తమ్ముఁడు సుతులుఁ, భార—నేను నాసేనయు దాడివెట్టెద విశృంఖలతఁ, హరి—రాఘవుండు నీవు నన్న, రణ్యభూములందు రక్షించి నేఁడు కా, అడవి నెట్టులొంటి విడిచె 'దనిన, జైమి—తఱచుగ ననుటచే నొక్కొకచో, క్రియ బహువచనము-గాను గనవచ్చును. ,, మోహాంధుండు భీష్ముండుఁ గేశవ నీవుం గడఁగుండు. భార—

౧౧. ఒకవాక్యములో నేకవచనము లైనకర్త లనేకము లున్నను తానుశబ్ద మున్నచోఁ గ్రియాపద మేకవచన మగును.

ఉదా:—శ్రీరాముఁడు సీతయుఁ దానును సౌమిత్రియుఁ జిత్రకూటము చేరెను.

౧౨. తాను శబ్దముతో నున్న యనేక కర్తృపదములలో నొకటిగాని యంతకంటె నెక్కువగాని బహువచనపదము లున్నయెడల నర్థసందర్భమునుబట్టి క్రియాపద మేకవచనము బహువచనము గూడ నగుట కలదు.

తాను ననుజుల్ శోకించెనో, తానుఁ దమ్ములుఁ జెడుదు. అను ద్రోణపర్వ పాఠములను బహువచనములుగాఁ బరిష్కర్తలు తెలియక దిద్దిరి. వ్రాఁతలో నివి యేకవచనములుగా నే యున్నవి. ,, పాండవాగ్రజుండు...తానుఁ దమ్ములుఁ బాంచాలియుఁ బరివారంబును నుచితప్రకారంబున నిజవాసంబులకుం జనిరి.''

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇచ్చట బహువచనక్రియయే యున్నది. బహువచనకర్తృపదముగూడ నున్నచోఁ బెక్కండ్రర్వాచీనకవు లిట్టిచోట్ల బహువచనక్రియయే యుపయోగించియున్నారు. ప్రాచీనార్వాచీనభాషాసంప్రదాయభేదముల కిది యొక తార్కాణము.

౧౩. ఏకవాక్యమునందు మహదాదివాచకము లైనకర్తృపదము లనేకము లున్నయెడలఁ గ్రియాపదము చివరనుండుదానినిబట్టి యుండును.

ఉదా:—రథమును సారథియు వచ్చిరి. కౌతును గుఱ్ఱమును వచ్చెను. రథమును సారథియు గుఱ్ఱములును వచ్చుచున్నవి.

విభక్త్యర్థములు

వాక్యములు వ్రాయునపు డేవిభక్తి యేయర్థమున వచ్చునో యిందు వివరింపఁబడును. వీనికే కారకము లను వ్యవహారము గలదు, కారక మనఁగాఁ గ్రియతో నన్వయించునది లేక క్రియను బుట్టించునది యని యర్థము. అన్ని విభక్తులును క్రియలతో నన్వయింపవు. కొన్ని విభక్తులు కొన్ని యర్థముల నన్వయించును కొన్నియర్థముల నన్వయింపవు. తెలుఁగున నొక విభక్తికి మఱియొకవిభక్తి వచ్చుట కూడ నిందుకుఁ గారణ మగును. సంబోధనప్రథమావిభక్తియు కంటెన్ - యొక్క - విభక్తులును ఏయర్థమునందును గ్రియతో నన్వయింపవు. విశేషములు లక్ష్యలక్షణములఁ దెలియఁగలవు.

సూ:—కారకము లాఱువిధములు. ౭

కర్మకారకము-కర్తృకారకము- కరణకారకము-సంప్రదానకారకము-అపాదానకారకము-అధికరణకారకము. ఇవి క్రమముగా నీప్రకరణమున వివరింపఁబడును.

ప్రథమావిభక్తి.

[ఇందు వాక్యములలో కర్త లగువానికే కాదు, ఇతరము లైనవానికిఁ గూడ నెట్టిసందర్భములఁ బ్రథమ వచ్చునో తెలుపఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బకును. ఇట్లే తక్కినచోట్ల నూహించునది]

సూ:—అన్ని ప్రాతిపదికములకంటెను, వానివాని యర్థములకుఁ దగినట్లుగా, ముందుగాఁ బ్రథమావిభక్తి ప్రత్యయములు వచ్చును. ౮

ఉదా:—రాముఁడు-వనము-గురువు-ధేనువు-మొద—

ఇందు-డు-ము-వు-అనునవి యేనామమున కేయర్థము కలదో ఆయర్థముంచే వచ్చిన వని గ్రహించునది. ఈయర్థమునే ప్రాతిపదికార్థ మందురు.

సూ:—ప్రథమావిభక్తిప్రత్యయములు లేనికొన్ని నామవాచకాదులు కలవు, అవియును ప్రథమావిభక్త్యంతములే యగును. ౯

ఆదిపదముచే విశేషణములు సర్వనామములు గ్రహింపఁ దగును. ఇట్టి రూపములు శబ్దప్రకరణమునఁ జూపఁబడినవి. ఇందు కొన్ని—ధాత-కవి-సీత-నది-రమణి; అమ్మ-అన్న-కొడుకు-కూఁతురు-పేద-గోనె-పల్లకీ-నేను-అంత-అన్ని-ఇద్దఱు-అందఱు-మొద—

సూ:—క్రియాపదముచేఁ జెప్పఁబడునది కర్తయైనను కర్మయైనను దానికిఁ బ్రథమ వచ్చును, ౧౦

ఉదా:—హనుమంతుఁడు సీతను చూచెను. ఇందు, చూచె నన్నపుడు ఎవడు? అని ప్రశ్నించినచో హనుమంతుఁ డని బదులు వచ్చునుగావున నిదిక్రియచేఁ జెప్పఁబడుచున్నది. సీతనుజూచిన వాఁడు గావునఁ గర్త యగుచున్నది. అందుచే దీనికి, ఉక్తార్థమందుప్రథమవచ్చినది. ఉక్తమనఁగాఁ క్రియచేఁ జెప్పఁబడుట. ఇట్లే, కిరీటిచే సైంధవుఁడు చంపఁబడెను. అనుచో నెవఁడు చంపఁబడెనన్నప్రశ్నకు సైంధవుఁ డనిబదులువచ్చును గావున నిది క్రియచేఁ జెప్పఁబడుచున్నది. క్రియాఫలమును జెందు చున్నది గావునఁ గర్మమైనది. అందుచే దీనికిని ఉక్తార్థమందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రథమ వచ్చినది. ఇదియే కర్మార్థకప్రయోగ మనఁబడును. ఈప్రయోగమునఁ గర్త తృతీయా విభక్తియందును కర్మ ప్రథమయందు నుండును.

అసమాపకక్రియచే జెప్పఁబడినను గొన్నిసందర్భములందు గర్తృపదమునకుఁ బ్రథమ వచ్చును.

ఉదా:—వానలు కురిసి పంట పండెను. నేను రాక యాపని జరుగదు నీవు చెప్పఁగా వింటిని మొద—

భావార్థకాదులకుఁ గర్త యగుదానికిఁ బ్రథమ యగును.

ఉదా:—నీవు వచ్చుట చూచితిని. రాముఁ డుండఁగా లోప మేమి? భగవంతుఁడు కరుణించినఁ జాలును మొద—

సూ:—సంబోధనమునందు ప్రథమవచ్చును, కాని యది క్రియతో నన్వయింపదు. ౧౧

ఉదా:—ఓ రాముఁడా రక్షింపుము. ఇందు, అధ్యాహార్యమైన 'నీవు' కర్త యగును. అదియే క్రియతో నన్వయించును. 'ఓ రాముఁడా' యనది క్రియతో నన్వయింపదు.

సూ:—పరిమాణార్థమునందును ప్రథమ వచ్చును. ౧౨

ఉదా:—వీసెఁడుపంచదార, పాలు రెండుసేర్లు కొంటిని. వీసె రాతితో సరిగాఁ దూఁగుసంతటిపంచదార యని యర్థము. ఇట్లే యూహించునది.

సూ:—అగు మొదలగువానితోఁ గూడిన విశేషణములకుఁ బ్రథమ వచ్చును. ౧౩

అగు-అయి-అయిన-అయినట్టి మొదలయినవి.

ఉదా:—మహావీరుఁ డగు రామునకుఁ గన్య నిచ్చెను. మొద—

సూ:—విశేష్యమునకు దగ్గఱగా నుండు విశేషణమునకు-అగు-ఔ-లు చేరును. దాని ... అవిశేష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణము:లు ప్రథమాంతములే యగును. ౧౪

ఉదా:—ధీరుఁడై చతురుఁడై విద్యాశాలి యగుపురుషునకు శ్రేయము గలుగును. మొద—

సూ:—అయి, చేరని-చోఁ దుదివిశేషణమునకేని విశేషణము లన్నిటికేని సముచ్చయ మైన 'ను' వర్ణము బహుళముగాఁ జేరును. ౧౫

ఉదా:—ఆద్యుఁ డప్రమేయుఁ డవ్యయుఁడు నగు పరమేశ్వరుని దలఁచెద; అశుచియుఁ గష్టుఁడున్ లఘువు నైననిజాగ్రజు మేని తోఁడ మొద—

సూ:—క్రియాజన్యవిశేషణముతో వ్యవధానము కలిగెనేని విశేషణము లన్నిటికిని 'అయి' చేరును. ౧౬

ఉదా:—నిత్యుఁడై శుద్ధుఁడై బుద్ధుఁడై ముక్తస్వభావుఁడై వెలయు సచ్చిదానందమయుని సంస్మరింతు. ఇట్లు విశేషణములకు అయి-అగు-ను-చేరుట ప్రయోగములందు విచిత్రముగాఁ గనసయ్యెడి.

సూ:—ఒకానొకచో విశేషణములషష్ఠికిఁ బ్రథమ బహుళముగాఁ నగును. ౧౭

ఉదా:—జగదేకవీరుఁడు రామునకు మ్రొక్కి - జగదేకవీరునకు రామునకు మ్రొక్కి, యుద్ధం బయ్యెరిపుభయదభుజుఁడు భీమునకపరిమితబలుండు కౌరవాధీశునకున్, మొద—

బహుళ మనుటచే షష్ఠీసమాసములో నిమిడియున్న విశేష్యములయొక్క విశేషణములకు వచ్చుషష్ఠికిఁ బ్రథమ నిత్యముగా వచ్చును.

ఉదా:—"భయంకరుఁ డర్జునుకోపానలము." "ఘనతపోధనుఁడు భార్గవునిమొద."

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇచ్చటివిశేషణములకుఁ గావలసినయెడల అయి-అగు-చేర్చ వచ్చును గాని షష్ఠీవిభక్తి చేర్చుటకు వలనుపడదు. సమాసము చేసి నచో, భయంకరార్జును - తపోధనభార్గవు-ఇత్యాది రూపము లే యగును.

„ ఆహీనబాహుబలసారఘనుల్ మధుకైటభాదిదైత్యపతుల నెల్లఁ దున్మెఁ డఁచె; మాతండ్రి పరాశరుచేతన్ బడసితి ననుజ్ఞ" ; కృతపుణ్యుఁడు లక్ష్మణు లోడఁ జెల్మియున్ "అన్యుఁడు హిరణ్యగర్భునం దంతకంటె"

ఈప్రయోగములలో విశేషణములద్వితీయకు తృతీయకు సప్త మికిని గూడఁ బ్రథమ వచ్చినది. కాని యీప్రాచీనపద్ధతి యిప్పుడు వచనముల ననుకరింపఁ దగదు.

సూ:—జడవాచకము లైనకర్మపదములకుఁ బ్రథమ బహుళముగా వచ్చును. ౧౫

ఉదా:—సీత పువ్వులు కోసెను. రాముఁడు పండ్లు తెచ్చెను. మొద.

బహుళ మనుట పద్యరచనయందు కావలసినయెడల ద్వితీయ రావచ్చు ననుటకు. ప్రాణివాచకము లైన కొన్ని కర్మపదములకు బ్రథమావిభక్తి భారతాదులం దక్కడక్కడఁ గనవచ్చును. "అమ్మ దనాగ మెదిర్చి క్రమ్మరించినపరికాఁడువోలె " ఇందు, మదనాగము నెదిర్చియనుటకు మదనాగ మెదిర్చి యని ప్రయోగింపఁబడినది. కాని యిపుడు వాడుకలో లేదు గావున నమహత్తు లైనచేతనవాచకములు కర్మపదము లగునపుడు ప్రథమ వాడఁగూడదు.

సూ:—ఒకానొకచో నమహద్వాచకముల కితరవిభక్తులకు బదులుగా బ్రథమయు వచ్చును. ౧

ఉదా:—రాజు గుఱ్ఱము దిగెను. గుఱ్ఱమునుండి-అతఁడు వేఁట వచ్చెను

వేటకు- తేఁడు పేరోలగం బుండె=పేరోలగమునందు—

సూ:—కాలవాచకములకు మార్గవాచకములకు సప్తమ్యర్థమున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రథమ బహుళముగా నగును. ౧

ఉదా:—వానిని నిన్న చూచితిని-ఇతఁడు రెండేండ్లు చదివెను. ఇచటికి మాయూరు నాలుగుక్రోసు లున్నది-వా రామడ వెళ్ళిరి-మొద—బహుళ మనుటచే ప్రొద్దుటఁ బోయెను. రాత్రివేళ నింటికి వచ్చెను. అనియుఁ బ్రయోగింపవచ్చును.

సూ:—విశేషణము లయినసర్వనామసంఖ్యావాచకములలోను వాని విశేష్యములలోను ఏది ముందు ప్రయోగింపఁబడునో దాని ద్వితీయాదులకు బదులుగాఁ బ్రథమ బహుళముగా నగును.

ఉదా:—అందఱు మిత్రులతోను-మిత్రు లందఱితోను, రెండుగుఱ్ఱములను గొంటిని-గుఱ్ఱములు రెంటిని గొంటిని. లక్షభటులకు-భటులు లక్షకు-మొద—

బహుళ మనుటచే మిత్రులకందఱికి నిచ్చెను - అనవచ్చును గాని, మిత్రులతో నందఱితో వచ్చెను - అన్నిటికి గోవులకు మేఁత పెట్టెను - మున్నగు ప్రయోగము లుచితములు గావు.

సూ:—విశేష్యము ద్వితీయాంత మైనను విశేషణము-అని-కాన్-మొదలగువానితోఁ జేరి ప్రథమాంతము నగును. ౧౧

ఉదా:—వానిని సచ్చరిత్రుఁ డని విందుము ‘ఎవ్వనిఁ బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగాఁ జేకొనువారము’ మొద—

ద్వితీయా విభక్తి

సూ:—క్రియచేఁ జెప్పఁబడని కర్మవాచకపదమునకు ద్వితీయ వచ్చును. ఇదియే కర్మకారకమనఁబడును. ౧౩

ఉదా:—రాముఁడు రావణుని సంహరించెను. ఇందు సంహారఫలము చెందినవాఁడు రావణుఁడు గావున రావణపదమునకు ద్వితీయ వచ్చినది. ఇది క్రియచేఁ జెప్పఁబడదు. ఇట్లే గోపాలుఁడు గోవులను మేపెను. మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—కోరు మొదలగు ధాతువులకర్మపదములకు సంబంధించిన వానికిని ద్వితీయ వచ్చును. ౨౪

ఉదా:—యాచకుఁడు రాజును ధనము గోరెను. గొల్లవాఁ డావును పాలు పితికెను. మొద—కోరు-వేఁడు-యాచించు-అడుగు-పితుకు-కోయు-మొద—

సూ:—ఉద్దేశార్థమందు ద్వితీయమీఁద - కూర్చి - గుఱించి - గుఱిచి-చేరును. ౨౫

ఉదా:—వర్షముఁగూర్చి జపము-దేవునిగుఱించి తపస్సు-మొద—గుఱిచి పూర్వకావ్యములఁ గనవచ్చును.

సూ:—జడవాచకములకుఁ దృతీయాసప్తమ్యర్థములందు ద్వితీయ బహుళముగా నగును. ౨౬

ఉదా:—రాముఁడు వాలి నొక్కకోలను గూల్చెను. కోలతో-వాఁడు నేలను గూలెను. నేలమీఁద—

బహుళ మనుటచే ఈకార్యము ఉకారాంతములకు బహువచనమున మాత్రమే వచ్చును.

ఉదా:—క్రీడి రిపుల వాఁడితూపుల రూపుమాపె. తూపులచే. మునులు వనంబుల నివసింతురు. వనములందు—మొద—

తృతీయా విభక్తి.

సూ:—క్రియచేఁ జెప్పఁబడనికర్తకు చేతన్ ప్రత్యయ మగును. ఇదియే కర్తృకారక మనఁబడును.

ఉదా—హనుమంతునిచేత సీత చూడఁబడెను. ఇందు క్రియచేఁ గర్మ చెప్పఁబడినది కాని కర్త చెప్పఁబడలేదు. కావునఁ గర్తృపదమునకుఁ దృతీయ వచ్చినది. క్రియచేఁ జెప్పఁబడిన కర్మ పదమునకుఁ బ్రథమవచ్చినది.

సూ:—క్రియచేఁ జెప్పఁబడని కరణమునకు చేతన్-తోడన్-ప్రత్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యము లగును. ఇదియే కరణకారక మనఁబడును. —౨౮ కార్యసిద్ధికి మిక్కిలి యుపయోగించుపదార్థము కరణ మనఁబడును.

ఉదా:—రాముఁడు బాణముచేత వాలిని గూల్చెను. రాముఁడు బాణముతోడ వాలిని గూల్చెను. కుమ్మరి మట్టితోఁ గుండ చేసెను. మొద—

సూ:—హేతువునకును కొనుట-వినుట-ఎఱుఁగుట-మొదలగు నర్థములయందును చేతన్ ప్రత్యయము బహుళముగ నగును:—౨౯ ఒక ఫలమును సాధించుటకుఁ దగినపదార్థము హేతు వనఁబడును.

ఉదా:—ధనముచేత సౌఖ్యము గలుగును. బహుళ మనుటచేఁ వలనన్' కూడ హేత్వర్థమున రావచ్చును. ధనమువలన సౌఖ్యముగలుగును. ఇట్లు, రాజు ప్రజలచేఁ బన్ను గైకొనియె. ప్రజలవలనఁ గైకొనియె. మొద—

సూ:—సహార్థమునందును తుల్యార్థకపదములు పర మగునప్పుడును తృతీయకు 'తోడన్' బహుళముగా నగును. ౩౦

ఉదా.—తల్లి పిల్లలతో వచ్చినది. పిల్లలతోఁగూడి—భోజరాజు కర్ణునితో సమానుఁడు. నీతో సాటి యగువాఁడు లేఁడు-మొద—బహుళ మనుటచే తుల్యార్థకపదములు పర మగుచో షష్ఠియువచ్చును.

ఉదా:—అతని కతండె సాటి. రామునకుఁ దుల్యుఁడయిన వీరుఁ డేఁడి ? మొ—

సూ:—'అనుట' యర్థము గలక్రియలు ప్రయోగించునపుడు అప్రధాన కర్మకు 'తోడన్' బహుళముగా నగును. ౩౧

ఉదా:—నేను వానితోడ నిట్లంటిని. ఇందు 'ఇట్లు' కర్మ-'వాఁడు'

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అప్రధానకర్మ. బహుళ మనుటచే షష్ఠియు రావచ్చును. నేను వాని కిట్లంటిని. అను-పలుకు-చెప్పు-విన్నవించు-మొద-వీఁడు వానితో మాట్లాడఁడు. నీ వేల నాతోఁ బలుకవు. ఇత్యాదులందు ఉద్దేశించి యనునర్థమున 'తోన్' వచ్చినది.

సూ:—జడవాచకముల ద్వితీయాదిరూపములమీఁద చేతన్ విభక్తి యర్థమున 'చేసి' వచ్చుటయు గలదు. 3౨

ఉదా:—విప్రసంబోధనఁజేసి - గద్గదభాషితములఁజేసి - భక్తింజేసి, "ఇదుమ గుదువ వలసెధర్మతనూభవువలనఁజేసి"—ఒక్క వేటు నంజేసి ఇత్యాది ప్రయోగములు గలవు.

సూ:—అమహత్తులైన అది-ఇది-శబ్దముల కాదేశములగు దాని-దీని-యనువానిమీఁది 'చేతను' విభక్తికి 'అను' వర్ణకాదేశమును దానిమీఁద 'చేసి' యును బహుళముగా నగును. 33

ఉదా:—దాని+అను=దానను. (ఇకారసంధి నిత్యము) దానన్-దానిచేతన్, దీనను-దీనన్-దీనిచేతన్, దానంజేసి-దీనంజేసి.

సూ:—జడవాచకములమీఁది తోడన్ విభక్తికి బదులుగా మైన్-మెయిన్—అనునవి చేరుటయుఁ గలదు. ౭3

ఉదా:—నేర్పుమైన్-నేర్పుతోఁ, భక్తిమెయిఁ-భక్తితోన్-మొ—తోడఁ అనుటకుఁ దలఁచుగా "తోన్" వాడఁబడును.

పూర్వకావ్యములందు 'తోడుతఁ' కనవచ్చును.

ఓర్పియఁణఁకుచతోడుత నునికి యరిది—భార, ప్రాణముతోడుత నున్నవాఁడవే—భార, 'తోడన్' అనుదానిని వేఱుపఱిచి ప్రయోగించుటయుఁ గనవచ్చును.

"ఆపగాతనూజుఁ డఖిలబాంధవులయు బ్రాహ్మణులయుఁ దోడ భానుభూఁడు-ధర్మజునలువురు తమ్ములు తమనస్త్రములయుఁ దమశస్త్రవరూధమ్ములతోడ-భార, పైవాక్యములలో బాంధవులతోడ—బ్రాహ్మణులతోడ; తమనస్త్రములతోడ అని యన్వయము.

సూ:—నియమపూర్వక విద్యాభ్యాసము తోఁచునపుడు గురువాచక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పదమునకుఁ బంచమ్యర్థమున 'తోడన్' వచ్చును. ౩౫

ఉదా:—"ఆ స్త్రీకుఁడు ప్రమతితోఁ జదివె సకలవేద వేదాంగములు" "రామకృష్ణులు సాందీపనితోడ వేదంబులం జదివిరి" ఇట్టి ప్రయోగ మిపుడు వాడుకలో లేదు.

చతుర్థీ విభక్తి.

సూ:—దానాదిక్రియలకు ఉద్దేశ్యమగుదానికిఁ జతుర్థివచ్చును. ఇదియే సంప్రదానకారక మనఁబడును. ౩౬

ఉదా:—జనకుఁడు రామునికొఱకు సీత నిచ్చెను. బుద్ధుఁడు నిర్వాణముకొఱకు యత్నించెను. సన్యాసి భిక్షకై వెడలెను. మొద—ఇపు డిట్టిస్థలముల షష్ఠియే వాడఁబడుచున్నది.

ఉదా:—వానికిఁ బిల్ల నిచ్చెను. పురుషార్థమునకు యత్నించెను.

సూ:—నిమిత్తార్థమునందు చతుర్థ్యర్థమున-కోసము-కోసరము-పొంటెన్-అనునవి వచ్చును. ౩౭

ఉదా—నీకోసము-దానికోసరము-లోకహితముపొంటెన్.

,,వసుదేవకుమారకు ముక్తికోసమై-అని, నీకోసమేకదా నీరజాక్ష-భూసుత కోస మేను-ఉ-రా, ఎవ్వరికోస మీవగలకేమి యిఁక—అనిరు, దానికోసమై గుంపులుగూడి-హంస, కర్ణాటాంధ్రకవులుఁ 'కోసరము' వాడియున్నారు.

సూ:—కర్మపదముతో సంబంధ మున్నపుడు నిమిత్తార్థమందు చతుర్థిగాని షష్ఠిగాని వచ్చును. ౩౮

ఉదా:—బొగ్గులకొఱకుఁ జెట్టు నఱికెను. బొగ్గులకుఁ జెట్టునఱికెను. మొ—

పంచమీ విభక్తి.

సూ:—ఎడఁబాటు-భయము-మొదలగువాని కేది యవధి యగునో దానికి 'వలనన్' వచ్చును. ఇదియే అపాదానకారకము. ౩౯

ఉదా:—రాజ్యమువలన భ్రష్టుఁడయ్యె-దొంగవలన భయపడె-చదువు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వలన శ్రమపడె-ధర్మమువలనఁ బరాకుపడెను-ప్రజలవలనఁ బన్ను గైకొనియె-సూర్యునివలనఁ గుంతికిఁ గర్ణుఁడు పుట్టె-కృష్ణుఁడు తల్లివలన దాఁగె-రాజు శత్రువువలనఁ గాచె-నీవలన వింటిని. రాముఁడు కౌశికునివలన విలువిద్య నేర్చె-మొద. ఇట్టియెడఁ గొన్నిటికి షష్ఠియు వచ్చును.

ఉదా:—దశరథునకు రాముఁడు పుట్టె-చోరులకు జడిసెను. మొద. వలన రూపాంతర మైనవల్లనను దాని కనేకప్రయోగములు కలవు. కొన్ని-

„నేరము నావల్ల నెమకినలేదు, రంగ-చలిమలవల్ల నల్లసిలు చల్లదనంబు, మను, ఎవ్వనివల్నఁ బుట్టె జగ మెల్లను, శివర-కల్ల నావల్ల గోరంత కలిగె నేని. సారం. ఈశ శానిధివల్లనే కదా దిక్కులు, బిల్హ-అదియు నావల్లఁ దెలిసి యయ్యాథపమ్య. కువ-విలఘునపుంజమున్వల్ల బలాకమాలికల్, ఆము-జలిపించువిచ్చుకత్తులవల్లఁ దులకించు, ఉ-రా--ఒచ్చెము నావల్లఁ గలదె యొకనాఁడైనన్, రాధా-వీణామానిం బనరించి తుంబురునివల్నం గన్న, చంద్రభా-చేడియవల్ల నించుక ప్రసిద్ధి వహించెను, చెన్నబ" (వలనన్-వల్నన్-వల్లన్-ఇది క్రమము).

సూ:—జడవాచకముల సప్తమీరూపముపై పంచమ్యర్థమున ఉండి-ఉంచి-బహుళముగా నగును. ౭౦

ఉదా:—వృక్షముననుండి-ఆకాశముననుండి - నీరిలోననుండి - మొదలయినవి భారతాదిప్రాచీనగ్రంథములందు గలవు. బహుళమనుట యాధునికులు ద్వితీయారూపముపై ఉండి ప్రయోగించుట సాధు వనుటకు.

ఉదా:—ఇంటినుండి-ఊరినుండి-మొద—నానుండి-నీనుండి-యనియుఁ గొందఱు ప్రయోగించుచున్నారు. కాని యది సరిగాదు. 'ఉంచి' ప్రయోగ మసాధు వని కొంద ఱందురు కాని పూర్వ లాక్షణికులు దీనిని సమ్మతించిరి. కవులు దీనిని బ్రయోగించిరి-శాసనములలో నిది యున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

‹ఉంచి కుండా వెల్ల వలన వంక యుం డీ పంచమి' ఆథర్వణవ్యా—
ఉంచి కన్న పట్టి కంటె వెల్ల వలన వం కోండ్యో జనిసు.' ఆం_కా—‹కాంచి
నమ్మంత్రి యచ్చోటనుంచి వచ్చె-కృష్ణరా, నన్నుంచె యింతలు పుట్టె నంచు దసఱ
నర్యగంబునం గన్గానం। బంచద్దర్పకకోటి నించిలి నవున్—జ్ఞా-శ, ఇట్లు, రంగా
రాయచరిత్ర-ఉత్తరరామాయణము మున్నగువానిలో ‹ఉంచి' కనవచ్చును.

ఆథర్వణుఁ డిచ్చిన‹కుండా' గుండా యని వాడఁబడుచున్నది. (దానిగుండా) వలనన్ మీఁదనే ఉండి చేరుటయుఁ గలదు. ఉదా—హిమగిరివలననుండి గంగ వొడమె- మొద—కొన్ని యెడలఁ బంచమ్యర్థమునఁ దృతీయయు వచ్చును. ఉదా—కొడుకు తండ్రితో వేఱు పడెను. మొ—

సూ:—అన్యపూర్వాదిశబ్దముల సంబంధమునందు "కంటెన్" బహుళముగా నగును. ౪౧

ఉదా:—రామునికంటె నన్యుఁడు శూరుఁడు లేఁడు. వాఁడు వీని కంటెఁ బూర్వుఁడు-లేమికంటె లాఁతి లేదు పీడ-మొద—

ఆదిశబ్దముచే ఇతరము-పెఱ- వేఱు- దక్షిణము-ఉత్తరము-పడు మఱ-పరము- దవ్వు- దూరము- సమీపము- మొద—ప్రాచీనలిఖిత పుస్తకములందు ‹పడుమఱ' రూపము కనఁబడును. ఇది క్రమముగా ‹పడమర' యని మాఱినది.

సూ:—నిర్ధారణార్థమందు కంటెన్ వచ్చును. ౪౨

ఉదా:—మానహానికంటె మరణము మేలు. లేనిదాతకంటె నున్న లోభి మేలు. మొద—రెండువస్తువులను బోల్చి యిది యిట్టిదని నిశ్చయించుట యిక్కడ నిర్ధారణమున కర్థము. "ఎల్ల ధర్మంబులకంటెఁ గులంబు నిలుపుట మిక్కిలిధర్మంబు" భార-

సూ:—కొన్ని యెడల సప్తమీరూపముపై ‹పట్టి' బహుళముగా నగును. ౪౩

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—పెద్దకాలమునంబట్టి-చిరకాలంబునంబట్టి-దానంబట్టి- ఇత్యా
దులు పూర్వకావ్యముల నున్నవి. బహుళ మనుట ద్వితీయా
రూపములపై 'పట్టి' వచ్చిన యాధునికప్రయోగములు సాధ
చుటకు. ఉదా—జ్ఞానముంబట్టి మోక్షము - నీవు వచ్చుట
బట్టి ధన్యుఁడ నైతిని- మొద—ఇట్టియెడ 'వలనన్' కూ
రావచ్చును. జ్ఞానమువలన ముక్తి కలుగును. ఇది కొన్ని
యవ్యయములమీఁదను గనవచ్చును. ఇటవట్టి-అటవట్టి. ఇ
బట్టి యనరాదు.

షష్ఠీ విభక్తి.

సూ:—సంబంధార్థమున 'యొక్క' వచ్చును. క

ఇంతదనుకఁ జెప్పినకారకములకంటె వేఱయిన స్వస్వా
భావము జన్యజనకభావము గుణగుణిభావము మొదలయినవి సంబం
ము లనఁబడును. దీనిని శేషషష్ఠి యందురు. విగ్రహము చెప్పున
డిది వాడఁబడును. దీనికిఁ గారకత్వము లేదు.

ఉదా:—రామునియొక్కదూత- రామునిదూత- సీతయొక్కపతిభ
సీతపతిభక్తి. వానియొక్క తెలివి- వాని తెలివి- మొద—

సూ:—కొన్నియెడల సంబధార్థమున-కిఁ-కుఁ-వచ్చును. క

,, రామునికిఁ దమ్ముఁడు—రామా, పార్థునకుఁ జెలికాఁడు— నీకు నెచ్చెలి-
జాణనిపుణుఁడవై నీమఱఁదికినపరాధశతంబు సైఁపుమయ్య ముకుందా'' భార—

సూ:—కిన్-కున్-విభక్తులకుఁ గారకత్వము కనవచ్చును. క

ఉదా:—రామునికి భూమి యున్నది. గోవిందున కిల్లు లేదు. వా
కిమ్ము-నీకుఁ జెప్పచున్నాను. మొద—

సూ:—దిగ్దూరాన్తికాదివాచకములు పర మగునపుడు కిఁ- కుఁ
వచ్చును.

ఉదా:—మాయింటికిఁ దూర్పుగా-వారిమేడకు దక్షిణమున- ఆ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తో(టకు సమీపమున- ఏటికి దూరమందు. మొ——

సూ:—కొన్ని యెడల, అప్రేరణమున(గర్త లగువానికి(ప్రేరణమున కిఁ-కున్-వచ్చును. ౭౮

ఉదా:—రాముఁ డస్త్రరహస్య మెఱిఁగెను-విశ్వామిత్రుఁడు రాముని కస్త్రరహస్య మెఱిఁగించెను, పిల్లవాఁ డన్నము తినెను- తల్లి పిల్లవాని కన్నము తినిపించెను. ఇట్టిచోట్ల ద్వితీయ- తృతీయ గూడ రావచ్చును. తల్లి పిల్లవాని నన్నము తినిపించెను—పిల్ల వానిచే- మొద——

సూ:—క్రియాజన్యవిశేషణములకర్తలకుఁ గొన్ని యెడల సమాసమున షష్ఠి యగును. ౭౯

ఉదా:—"నేను రచించినకావ్యము" అనుటకు నారచియించిన కావ్య ము-అనుట ప్రాచీనసంప్రదాయము. ఇట్లే భీమునిచేసిన ప్రతిజ్ఞ.

సూ:—నిర్ధారణార్థమున-లోన్-లోపలన్-అందు-వచ్చును. ౮౦

ఉదా:—వీరులలో రాముఁడు మహావీరుఁడు-దానములలోపల నన్న దానము గొప్పది. శిల్పకలలయందు చిత్రలేఖనము శ్రేష్ఠము.

సప్తమీవిభక్తి.

సూ:—అధికరణవాచకమునకు సప్తమి వచ్చును. ఇదియే అధికరణ కారకము. ౮౧

అధికరణ మనఁగా ఆధారము. ఒకవస్తువునకుఁ గాని కోరిక మొదలగు గుణములకుఁ గాని యాశ్రయ మైనది యధికరణ మనఁ బడును.

ఉదా:—సర్వమునం దీశ్వరుఁ డున్నాఁడు. ఏటియందు జల మున్నది. ముక్తియందు వాంఛ కలదు. పాలయందు వెన్న కలదు. వన మున మును లున్నారు. మొద——

సూ:—దూరాన్తికార్థములకును సప్తమి వచ్చును. ౮౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—ఊరికి దూరమందు నది యున్నది. ఇంటికి సమీపమందు పూలతోఁట యున్నది. మొద—

సూ:—ఉకారాంతజడవాచకములమీఁదఁ దృతీయకు బదులుగా 'ఎన్' విభక్తియు వచ్చును. 7

ఉదా:—సత్యమున సకలార్థములు సిద్ధించు. వాఁడు ధనమున మత్తుఁడయ్యె. మిత్రుఁడు నన్నాదరమునఁ జూచెను. మొ—

సూ:—కొన్ని యెడల నొకవిభక్తికి మఱియొకవిభక్తియు నగును. 8

మనభాషలో, కారకములకు సంపూర్ణమైనయనుశాసనమేర్పడలేదు. ప్రాచీనకారకములు కొన్ని యర్వాచీనకృతులందు మాఱినవి. అవియును మరల మాఱుచున్నవి.

ప్రాచీనకారకములు.	అర్వాచీనకారకములు
అతండు తేని కనియె	అతండు తేనితో ననియె
వారల నధ్యయనంబు సేయించును	వారిచే నధ్యయనంబు
విలువిద్య నిన్నుఁ గలప్పుడును	విలువిద్య నీకుఁ గలవుడును
అది వానికి వలచినది	అది వానిని వలచినది
వాఁడు నన్నలిగెను	వాఁడు నాపై నలిగెను
ఇతనికిఁ గూర్తువేని	ఇతనిని గూర్తువేని
నాకచ్చటికిఁ బోఁగూడదు	నే నచ్చటికిఁ బోఁగూడదు.
ఇంట నున్నాఁడు	ఇంటిలో నున్నాఁడు
ఇంటనుండి వెడలెను	ఇంటిలోనుండి-ఇంటినుండి—

వాఁ డిల్లు చేరెను. ఇంటిని జేరెను- ఇంటికిఁ జేరెను ; వారు సుఖమున్నారు- సుఖముతోనున్నారు- సుఖమున నున్నారు. ఏయూరు వెళ్లెను— ఏయూరికి వెళ్లెను- ఇత్యాదులందు విభక్తులమార్పు తెలుచుగాఁ గనవచ్చును.

సూ:—నీవు-మీరు-విశేష్యము లగునప్పుడు విశేషణముల కేకవచన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బహువచనములందు క్రమముగా వు-రు, నేను-మేము-విశేష్యము లగునపుడు-ను-ము; అనునవి బహుళముగా నాగమము లగును. అగుచోఁ బూర్వమం దున్నఉకార మకార మగును.

ఉదా:—నీవు పూజ్యుడవు- మీరు పూజ్యులరు.

నేను ధన్యుఁడను- మేము ధన్యులము.

సూ:—వు-ను-పర మగునపుడు సంబోధనమున, అదిశబ్దమునకుఁ'దాన' ఆదేశ మగును. ౫౬

ఉదా:—నీవు చిన్నదానవు. నేను చిన్నదానను. ఓచిన్నదాన; మొ—

సూ:—ఇకారాంతములమీఁది ను- వు- వర్ణముల ఉకార మికార మగును. ౫౭

ఉదా:—నీవు నేర్పరివి. నేను సుకృతిని. మొద—

౫౫ సూత్రములో బహుళ మనుటచే- రువర్ణాగమ మిపుడు తఱచుగాఁ గనరా దని తెలియునది.

ఉదా:—మీరు పెద్దలు. మీరు మంచివారు. పెద్దలరు-మంచివారరు- అనెడివాడుకయుఁ బ్రయోగములుగూడ నిపుడు లేవు.

ధర్మజ్ఞుఁ డైననిన్ను, శిష్యు లైనమమ్ము, జయలక్ష్మీధవుఁడైన నీవు, అవతంసం బైతివి, పాంశుభూషరునకుఁ గోడ లైతివి, వెలయుగోసంజ్ఞ నెఱిఁగి గోవిందుఁ డైతి, గ్రామమధ్యంబునం బదిలుం డైతిఁ బ్రసూతివేళ,

ఇత్యాదిభారతాది ప్రయోగములందు అగుధాతురూపములతోఁ జేరినవిశేషణములకు- వు-ను-ము- ఆగమములు గూడఁ గనరావు. కొన్నిజిల్లాలలో నిట్టివాడుక యిపుడును గలదు. కాని, అగుధాతురూపములతోఁ జేరనపుడు-నీవు ధన్యుఁడు- నేను గృతార్థుఁడు- మేము పుణ్యాత్ములు-అని ప్రయోగింపరాదు.

సూ:—విశేష్యమునకువలెనే విశేషణమునకును లింగ విభక్తి వచనము లగును. ౫౮

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—సత్యసంధుండు రాముండు శరణు మాకు। దివ్యగుణధాము రాము నుతింతు నెపుడు। పుణ్యశీలను సీతను బొగడుచుందు। వరదులకు వారల కొనర్తు వందనములు।

ఇందలి విశేషణములు విశేష్యములంబట్టి క్రియలతో నన్వయించుచున్నను బ్రత్యేకముగాఁ గూడ వానికిఁ గారకత్వము గలదు.

ఉదా—సత్యసంధుండు మాకు శరణగును-రాముండు మాకు శరణగును. మొద —

సూ:—జడవాచకములైనవిశేషణముల బహువచనమున కేకవచనము బహుళముగా నగును. ౫౯

దా:—పావన మైనశిరోజములు-పావనము లైనశిరోజములు, మాటలిం పయ్యె-మాట లింపయ్యె-మొద—

బహుళ మనుటచే సీకార్యము తత్సమములకు వైకల్పిక మనియు నాచ్ఛికముల కరుదుగా నగు ననియు గ్రహించునది.

ప్రాచీనార్వాచీనకావ్యములను బహుకాలము పరిశోధించినఁ గాని కారకత్వ మంతయు విశదపఱుచుటకు వలనుపడదు. కావునఁ గారకములకు శిష్టవ్యవహారమే శరణ మగును.

ఇది కారకప్రకరణము.

సమాసప్రకరణము.

సూ:—సమర్థము లైనపదము లేకపద మగుట సమాసము. ౧

అనగాఁ వేఱువే ఱర్థములయందు స్థిరపడియున్న రెండుగాని యంతకంటె నెక్కువగాని పదము లొక్కయర్థమును బోధించుచు నొక్కపద మగుట సమాస మనఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—సంస్కృతికాది భేదమున సమాసము నాలుగు విధము లగును. ౨

సాంస్కృతికము-తత్సమము-ఆచ్ఛికము-మిశ్రము-అని తెలుఁగు లోని సమాసములు నాలుగువిధము లగుచున్నవి.

సూ:— కేవలము సంస్కృతశబ్దములసమాసము సాంస్కృతికము. ౩

ఉదా:—రాజపుత్రుఁడు- పంకజాక్షుఁడు - సీతారాములు- మొద— రాజ్ఞఃపుత్రః 'రాజపుత్రః' అనునది సంస్కృతమందే సమాసమై తెలుఁగునకు రాజపుత్రుఁ డను తత్సమరూపమున వచ్చినది. ఇట్టిది సాంస్కృతికసమాసము. దీనినే సిద్ధసమాస మనియుఁ జెప్పుదురు.

సూ:—సంస్కృతసమములసమాసము తత్సమము. ౪

ఉదా:—పండితులసభ-సరసప్రవచనము- మొద— ఈసమాసములలోని పదములు సంస్కృతసమములు గావున నివి తత్సమసమాసము లు. వీనిని సాధ్యసమాసము లందురు.

సూ:—తద్భవదేశ్యములసమాస మాచ్ఛికము. ౫

ఉదా:—తేనియానతి-చెఱువునీరు-నాల్గుదెసలు- మొ—

సూ:—తత్సమాచ్ఛికములు కలిసినది మిశ్ర మనఁబడును. ౬

ఉదా:—తెల్లపద్మము-రాజులచెలిమి- మూఁడులోకములు- మొ—

సూ:—ప్రథమావిభక్తిమువర్ణకము తప్పఁ దక్కిన విభక్తులు సమాసమందు లోపించును. ౭

కర్మధారయసమాసమందు ముర్ణము లోపింపదు గాని దానికి పు-ంపు-లాదేశ మగును. ఉదా—కపటపుఁ జెలిమి-విరసంపు వచనము- షష్ఠి మున్నగు సమాసములలో మువర్ణమునకుఁగూడ పుం-పు-లాదేశ మగుట యాధునికకృతులందు గనవచ్చును గాని ప్రాచీనకావ్యములఁ గనఁబడదు. ఉదా—ధర్మము తెలుఁగు-ఆదేశము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాజు- మంచముకోడు- మొద-సముద్రపుటొడ్డు- మంచపుగోడు- మొదలయిన వాధునికములు. నాతోడి చెలిమి-నీచేతిసోడు-వానివలని నేరము-మొదలగుచోట్ల విభక్తి లోపింపదు. అందుచేతనే యివి యలుక్సమాసములైనవి. 'తోడి'కి బదులుగా 'తోటి' యని యాధునికులు వాడియున్నారు. "జారవనిత! తోటిసఖ్యంబు మఱి దానిమాట నమ్మి" శ్రీకృ|జ—

సూ:—డు-వు-ప్రత్యయాంతములు మీఁదిపదముతో సమసింపవు. ౮

ఉదా:—సుందరుఁడు రాముఁడు-మృదువుపలుకు-ఇవి సమాసములు కావు. గురువునానతి మొదలగువానిలోని పువర్ణ మాగమము గాని ప్రత్యయము గాదు.

సూ:—ఆగమము లైన-ము-వు-వర్ణములు సమాసమున లోపింపవు. ౯

ఉదా:—గృహమునొద్ద-ప్రభువుమాట-మొద—

సూ:—కపిలకన్నులు మొదలయినవి పూర్వకవిప్రయోగ సిద్ధములు. ౧౦

ములోపము చెందిన యీక్రింది మిశ్రసమాసములు పూర్వకావ్యములఁ గలవు.

ఉదా:—కపిలకన్నులు-కపిలజడలు- జీవగఱ్ఱ-ప్రాణగొడ్డము- దినవెచ్చము-నిత్యపడి-ఉత్తరజందెములు- మొద—ఇట్టి వనింద్యగ్రామ్యము లనఁబడుచున్నవి. ఎల్లవిధముల వీనిని బోలి శిష్టవ్యవహారమున నాటుకొనియున్న శుద్ధతప్పు-అల్పసిరి-శుష్కదండుగ-అనేకసార్లు- అనేకసుంది- మొదలయినవి గూడ వీనివలెనే గ్రాహ్యము లగును.

సూ:—శుద్ధ శుక్ల బహుళ శబ్దములకు పాడ్యమి మొదలగునవి పర మగునపుడు ములోపము సుప్రసిద్ధము. ౧౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—శుద్ధపాడ్యమి-శుద్ధతదియ-శుద్ధచవుతి-ఇట్లు, శుక్లపాడ్యమి-బహుళపాడ్యమి-మొద—

సూ:—అపదూఱు మొదలయిన మిశ్రసమాసములు పూర్వప్రయోగసిద్ధములు. ౧౨

ఉదా:—అపదూఱు-అపపాడి- అపసిరి- అపనెపము-అపరాతిరి- అపనమ్మిక-పంచవన్నెలు- వీనివలెనే అపనమ్మకము-దురలవాటు-మొదలయినవియు గ్రామ్యము లగును.

సూ:—కేవలసంస్కృతశబ్ద మాచ్ఛికశబ్దముతో యథేచ్ఛముగా సమసింపరాదు. ౧౩

పూర్వోక్తప్రయోగసిద్ధములు శిష్టవ్యవహారసిద్ధములు తప్పఁ దక్కిన సంస్కృతశబ్దము లని యర్థము.

ఉదా:—రక్తతామర-పదతమ్ములు-సువర్ణనగ- దుష్టపులి-స్వల్పడబ్బు-మొదలగునవి ప్రయోగార్హములు గావు.

సూ:—తత్పురుషము బహువ్రీహి ద్వంద్వము అని సమాసములు మూఁడు విధములు. ౧౪

వీనిలో నవాంతరభేదములు గలవు. వానిని ముందుముందు వరించెదను.

సూ:—ఉత్తర ప్రదార్థప్రధానము తత్పురుషము. ౧౫

ఏసమాసమందు రెండవపదమునర్థము ప్రధాన మగునో, అది తత్పురుషము.

ఉదా:—ఆవుపాలు పుష్టి గలిగించును. పుష్టిని జేయునవి పాలు గావున అవి యిందు ముఖ్యమైనది.

సూ:—అన్యపదార్థప్రధానము బహువ్రీహి. ౧౬

ఉదా:—ముక్కంటికి మ్రొక్కెను. మూఁడుకన్నులు గలవాఁడు శివుఁడు. అతనికి మ్రొక్కెను. ఇందు, మూఁడు-కన్ను-శబ్ద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములు ప్రధానములు గావు. అవి కలిగిన 'శివుడు' ప్రధానము. సమాసపదములకంటె వేఱయిన శివశబ్దార్థ మిందు ముఖ్యమైనది.

సూ:—ఉభయపదార్థప్రధానము ద్వంద్వము. ౧౭

ఏసమాసమం దున్నపదము లన్నిటియొక్క యర్థము ప్రధానమగునో అది ద్వంద్వ మనఁబడును.

ఉదా:—సీతారాములు వచ్చిరి. సీతయు రాముఁడు నిద్దఱు గూడ వచ్చిరి గావున నిందు రెండుశబ్దములయర్థము ప్రధానమైనది.

అనేకపదము లున్నది బహుపదద్వంద్వ మనఁబడును.

ఉదా:—హనుమత్సీతారామలక్ష్మణులు-మొద—

కర్మధారయము - దానిభేదములు

సూ:—సమానాధికరణము వ్యధికరణము నని తత్పురుష సమాసము రెండువిధములు. ౧౮

సూ:—విశేషణ విశేష్యములకలయిక సమానాధికరణము, ఇదియే కర్మధారయ మనఁబడును. ౧౯

విశేషణవిశేష్యముల ధర్మము లొక్కవస్తు వాధారముగాఁ గలిగియుండుట సమానాధికరణ మని పాణినిమతము. ఇందు విశేషణ విశేష్యములు రెండు నొక్కవిభక్తియందే యుండును. ఇది విశేషణ పూర్వపదము, ఉపమానోత్తరపదము ద్విగువు మొదలుగా ననేక భేదముల విలసిల్లును. క్రమముగా నుదాహరణము.

ఉదా:—సరసవచనము - సరసపువచనము - చక్కనిపలుకు - సరసపుబలుకు - సాంస్కృతికతత్సమాచ్ఛికమిశ్రముల కుదాహరణములైన పైనాల్గుసమాసములందును మొదటిపదములు విశేషణములు, రెండవపదములు విశేష్యములు, సరస మైనవచనము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనెడివిగ్రహమున రెండు నొకవిభక్తియందే యుండును. అది యును గాక, సరసత్వము వచనత్వము, అనెడి రెండుధర్మములును ఒక్కవచనమునే యాశ్రయించి యున్నవి. అందుచేఁ బైయుదాహరణములందు సామానాధికరణ్యము సిద్ధ మయ్యెను. ఇట్లు, మంచిరాజు- తెల్లగుల్లము- మొ- కెంపువంటిమోవి= కెమ్మోవి,చిగురువంటికేలు=చిగురుఁగేలు,జున్నువంటిమోవి= జుంటిమోవి, తేనెవంటిమాటలు = తేనెమాటలు, ఇత్యాదులైన యుపమానపూర్వపదకర్మధారయములు తెలుఁగునఁ గొన్ని మాత్రమే కలవు. సంస్కృతమున నిట్టివి లేవు.

సూ:— ఉపమానవాచకపదము కడపట నున్నయెడల నుపమానోత్తరపదకర్మధారయ మగును. ఇదియే, ఉపమితసమాస మనఁబడును. ౨౦

ఉదా:— ముఖపద్మము (పద్మమువంటి ముఖము) చరణకమలములు- పురుషవ్యాఘ్రము- మొద— మోముఁదామర- కౌఁదీగ- మైదీగ చెక్కుటద్దము - మున్నగు కొన్ని యాచ్ఛికములు గూడఁ గలవు గాని తఱుచుగా నుపమితసమాసములు సాంస్కృతికములే యగును. కావున ముఖంపుఁబద్మ మనితత్సమసమాసమును, మోముఁదామరస మని మిశ్రసమాసమును చేయరాదు

సూ:— ఉపమానపదము సాధారణధర్మవాచకపదముతో సమసించిన యెడల నుపమానపూర్వపదకర్మధారయ మగును. ౨౧

శౌర్యము-సౌందర్యము - నైల్యము- మొదలయినవి సాధారణ ధర్మములు. వానిని జెప్పునట్టి-శూర-సుందర-నీల- మొదలగు పదములను సమాసములోఁ గూర్చిన యెడల నుపమానవాచకము పూర్వపద మగును. అది ఉపమానపూర్వపదకర్మధారయ మగును.

ఉదా:— వ్యాఘ్రమువలె శూరుఁడు=వ్యాఘ్రశూరుఁడు- ఇట్లు, చంద్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సుందరము-ఇందీవరదళశ్యాముఁడు-మొద—

ఉపమేయవాచకమును బ్రయోగించిన యెడల నది యుపమా
నోత్తరపదమే యగును-ఉదా:—ముఖపద్మము. కాని, పద్మమువంటి
ముఖము-పద్మముఖ మనెడి యుపమానపూర్వపదము మాత్రముకాదు
అనఁగా, ఉపమానవాచకమునకును ఉపమేయవాచకమునకును సమా
సము చేసిన యెడల ఉపమానవాచకము రెండవపదమగును. ఉపమా
నవాచకమునకు సాధారణ ధర్మవాచకమునకు సమాసము చేసి
యెడల ఉపమానవాచకము మొదటి పద మగును.

సూ:—సమాసములోని రెండుపదములు విశేషణము లయిన
యెడల నది విశేషణోభయపదకర్మధారయ మనఁబడును. ౩

ఉదా:—పండితుఁడును కవియు నైనవాఁడు = పండితకవి, ఎత్తును
పల్లము నైనది=ఎత్తుపల్లము-మొద—

సూ:—జాతిసంజ్ఞావాచకము మొదటిపదముగాను సామాన్యనామవా
చకము రెండవపదముగాను ఉన్నసమాసము సంభావనాపూ
ర్వపదకర్మధారయ మనఁబడును. ౩

ఈసమాసము చేయునపుడు సంస్కృతమందు మొదటిపదము
నకు 'ఇతి' చేరును. తెనుఁగులో 'అను' చేరును.

ఉదా:—(వింధ్యఇతిపర్వతః) వింధ్యమనుపర్వతము=వింధ్యపర్వతము-
ఇట్లే, నన్నయమహాకవి-మామిడిచెట్టు-సర్పభ్రాంతి-మొ—

సూ:—పూర్వపదమునర్థమందు ఉత్తరపదార్థధర్మ మారోపించిన
యెడల రూపకసమాస మగును. ౩

ఉదా:—సంసార మనెడిసాగరము=సంసారసాగరము. ఇట్లు, సేనా
సముద్రము-అర్జునద్వీపము ; కెంపుమిన్ను-మోముచందురుఁడు
మొదలగునవి.

ఇందు కొన్ని యరసందర్భమును బట్టి యుపమితములు కావ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ్చును. తపస్సే ధనము=తపోధనము-అనునట్లు సమాసము చేసి యిది అవధారణపూర్వపదకర్మధారయ మని కొంద అందురు గాని, 'తపస్సనెడిధనము' అనువిగ్రహామే తెలుఁగున వ్యాపించి యుండుటచే నిది రూపక మనియే చెప్పవచ్చును.

సూ:—ఆ-ఈ-ఏ-లకు త్రిక మని పేరు —౨౭

సూ:—కర్మధారయమునందు త్రికము స్త్రీసమములు మువర్ణకాంతములు క్రియాజన్య విశేషణములు పూర్వపదము లగును. —౨౮

ఉదా:—ఆయిల్లు-ఈమాట-ఏబాలుఁడు, వాఁడికత్తి-పెద్దచెలువు, కష్టపుఁబని-పల్లపునేల, చెప్పినమాట-వచ్చుచున్నబాలుఁడు-మొద—ఇట్లు, "పసి తుదఁగల విశేషణములును పూర్వపదము లగును. ఉదా—రెండేసిచీరలు-గంపెఁడేసి పండ్లు-మొద—

అవ్యయములు గూడఁ బూర్వపదము లగు నని మున్నే చెప్పఁబడినది-కట్టెదురు-మిక్కిలి కన్నులు-ఎల్లలోకములు-మొద—

రెండేసిక్రియాజన్యవిశేషణములు పూర్వము లగుటయు క్త్వార్థకము వాని వెనుకఁ జేరుటయుఁ గలదు.

ఉదా:—విననికననిమహిమ-నావిననికనినయద్భుతంబు — లేనిపోనిమాట, కనిపెంచిన తలిదండ్రులు-ఇచ్చిపుచ్చుకోని వ్యాపారము-మొద—ఇట్టి వాభాసకర్మధారయము లనఁబడును.

సూ:—సమాసాంతమందలిపదము ఉత్తరపదమునకువలెనే పూర్వపదమునకును సంబంధించును. —౨౯

ఉదా:—కన్న పెంచినవారు (కన్నవారు పెంచినవారు) ఇట్లే, అయిదాఱుమాట్లు - ఏడెనిమిదిదినములు - మొద—. ఈసూత్రము తఱుచుగా ద్వంద్వసమాసములకు వర్తించును.

సూ:—అసంయుక్తము లైన కొన్ని హల్లులు పర మగునపుడు, ఆ-ఈ-ఏ-లకుహ్రస్వమును, పర మయినహల్లుకు ద్విత్వమును బహు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ళముగా నగును. ౨౮

ఉదా:—అక్కన్య-ఆకన్య, ఇవ్వనము-ఈవనము, ఎయ్యెడల-ఏయెడల, మొదలయినవి.

అసంయుక్తము లనుటచే అద్ద్వారము - ఇమ్మ్రాను- మొదలగు రూపములు కావు. కొన్ని హల్లు లనుటచే శ-ష-స-హ-ర-ఱ-పరమగునప్పుడీకార్యము రాదు. మఱియు ఖ-ఘ-ఠ-ఢ-ఫ-పర మగునప్పుడు నీకార్యము కానరాదు. బహుళ మనుటచే నాఁడు-నీరు- మొదలగు కొన్ని శబ్దములు పర మగునపుడు-అన్నాఁడు- ఇన్నాఁడు-ఎన్నీరు-మున్నగు రూపములు కావు. ఇద్ధాత్రీపతి-ఎబ్భంగిన్- మొదలగు కొన్ని చోట్ల ద్విత్వము వచ్చినపుడు మొదటిహల్లుయొక్క ఒత్తు పోవును. ఇట్లే ప్రయోగములను బట్టి యూహించునది-

సూ:—హ్రస్వ మైనత్రికముమీఁది చోటుశబ్దముయొక్క ఓకారము నకు హ్రస్వముగాని అకారముగాని విభాష నగును. ౨౯

ఉదా:—అచ్చొటు-అచ్చటు-అచ్చోటు-శే-ప్ర - ౭౮ సూత్రముచే ద్విత్వలోపము-అచటు. ఇట్లు- ఇచ్చోటు-ఎచ్చొటు - మొదలగు రూపము లగును. ముచ్చోటులు-ముచ్చొటులు-ముచ్చటులు- అనురూపములు పూర్వకావ్యములఁ గలవు.

సూ:—సమాసగత మయిన ‘చోటన్’ లోని టవర్ణము వైకల్పికముగా లోపించును. ౩౦

ఉదా:—అచ్చోన్-అచ్చోటన్, ఇట్లే, ఇచ్చోన్-ఎచ్చోన్-ఒకచోన్. మొద.—అయినచోన్-రానిచోన్- మొదలగుచోట్లఅయినపక్షమున-రానిపక్షమున-అని యర్థ మగును.

సూ:—కర్మకరణాదులకుఁ బ్రాధాన్యము వివక్షించునపుడు క్రియాజన్యవిశేషణములు కర్తతో సమసించునట్లే వానితోడను సమసించును. ౩౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్మ కరణ సంప్రదానాది ప్రాధాన్యమునకుఁ గ్రమముగా నుదాహరణములు. నన్నయభట్టు రచియించిన భారతము-రాముఁడు వాలిని గూల్చినశరము-జనకుఁడు సీత నిచ్చిన మహావీరుఁడు-గంగా నది పుట్టినపర్వతము-బలిచక్రవర్తి యజ్ఞముచేసిన స్థలము- మొద—

సూ:—సమాసమందు ఆ యనుదానియామ్రేడితమునకు అయి-ఆయి-వైకల్పికముగా నాదేశము లగును. 32

యకారాగమము, అయికి ఐకారము-యకారమునకు ద్విత్వము మొదలయిన కార్యములాయా సూత్రముల వలన గ్రహించునది. ఆయాకాలము-అయ్యాకాలము-ఆయయికాలము - అయ్యయికాలము. ఆయాయికాలము-అయ్యాయికాలము-ఆయైకాలము-అయ్యైకాలము-ఆయక్కాలము-అయ్యక్కాలము.

సూ:—అకారాంతము లైనగుణవాచకములకుఁ గర్మధారయమున నివర్ణము బహుళముగా నాగమ మగును. 33

ఉదా:—తెల్లనిగుఱ్ఱము- తెల్లగుఱ్ఱము-ఇట్లు, నల్ల-ఎఱ్ఱ-పచ్చ-తియ్య-కమ్మ-ఫుల్ల-తిన్న-మొద—బహుళ మనుటచే చక్క శబ్దమునకు నిత్యము-చక్కనిమాట-చక్కని మొగము-మొ—

సూ:—గుణవాచక మైన కమ్మశబ్దమునకుఁ గొన్ని పరుషాదిశబ్దములు పరమగునపుడు నకార మాగమ మగును. 34

ఉదా:—కమ్మఁదేనె-కమ్మఁదావి-కమ్మఁగస్తురి- మొద—

మరువాలారుశరమ్ములం దొరఁగుకమ్మందేనె-నైష- కమ్మఁగస్తురితిలకమ్ము దీర్చి-చంద్రభా—

ఈకార్యము తెల్ల మొదలగు కొన్నిటికి వ్రాఁతపుస్తకములలోఁ గనవచ్చుచున్నది. ఉదా:—తెల్లఁదామర-నల్లఁగలువ-చక్కఁజూపు- మొ—

సూ:—సంఖ్యావాచకశబ్దము పూర్వమం దున్న కర్మధారయము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్విగు వనఁబడును. 3౬

ఉదా:—సప్తసముద్రములు-ఏడులోకములు-నాలుగుదెసలు-మొ—

సూ:—అకారాంతము లైనకొన్ని సాంస్కృతికద్విగువులతుదియచ్చునకు ఈకారము వచ్చును. అది తెలుఁగున హ్రస్వ మగును.

ఉదా:—(త్రిలోకీ) త్రిలోకి-ఇట్లు శతాబ్ది-పంచవటి-మొద—

కొన్ని యనుటచే త్రిభువనము-పంచపాత్రము మొదలగువానికీకారము రాదు.

సూ:—పంచ-సప్త-శబ్దములమీఁది నదీగోదావరీ శబ్దముల ఈకారమకార మగును. 3౭

ఉదా:—పంచనదము-సప్తగోదావరము

సూ:—సాంస్కృతికసమాహారద్విగువు బహుళముగా నేకవచన మగును. 3౮

ఉదా:—(అయిదుగోవులగుంపు) పంచగవము-ఇట్లు సప్తాశ్వము-త్రిభువనము. కాని తెలుఁగున సప్తలోకములు-చతుర్వేదములు-షడంగములు-మొదలుగా బహువచనాంతములే 'వాడఁబడుచున్నవి

సూ:—ఆచ్ఛికద్విగువులు బహుళముగా నేకవచనము లగును. 3౯

ఉదా:—ఇరువాఁగు-ఇరువాఁగులు, నలుఁగడ-నలుఁగడలు-మొద-

బహుళ మనుటచే-నలుమలు-పదామడ-ఇన్నాళ్లు-నన్నాళ్లు-ఇనుమాళ్లు - ఇనుమడి - మొదలగు పెక్కుచోట్ల నేకవచనము నిత్యము-పదిసార్లు-రెన్నెల్లు-మూన్నాళ్ళు-మొదలగుచోట్ల నీకార్యము రాదు.

సూ:—కర్మధారయమున మూఁడులోని డువర్ణమునకు లోపమును ఊకారమునకు హ్రస్వమును మీఁదిహల్లునకు ద్విత్వమును బహుళముగా నగును. ౪౦

ఉదా:—ముజ్జగములు-మూఁడుజగములు-ముల్లోకములు-మూఁడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోకములు మొదలయినవి-

,,ముయ్యేడుమాఋల్ రణప్రీతక్ - భార, ముయ్యాఋమార్గణముల - రామా బహుళ మనుటచే మూన్నాళ్ళు మొదలగుచోట్ల హ్రస్వము రాదు. ,,నరవరోత్తమ నేఁడు మూన్నాళ్ళనుండి'' మను—

సూ:—కొన్ని మిశ్రద్విగువులుబహుళముగా నేకవచనములగును. ౮౧

ఉదా:—ముజ్జగము-ముజ్జగములు- మొ-

,,నల్దిక్కు-తిరిగినిలిచి యావులించుచునుండెన్ - హరి, ముల్లోకము దాన యేలు గలి లోలనిలోచన యేమి చెప్పదున్ - పారి, ముమ్మహార్తమునకు - జైమి - బహుళ మనుటచే, ముక్కోటి యిత్యాదులందు నిత్యము. కాని మిశ్రద్విగువుల కేకవచనము విరళము.

సూ:—'మూఁడు' డు' లోప హ్రస్వాదులు వచ్చిన సమాసము తఱుచుగా నేకవచన మగును- ౮౨

ఉదా:—ముచ్చన్నె-ముమ్మాఱు-ముచ్చిచ్చు-ముక్కారు-ముక్కాలు-ముప్పీసము-ముప్పాతిక- ముప్పావు-ముమ్మాటు- ముమ్మసి-ముప్రొద్దు- మొద—

మధ్యమపదలోపి సమాసాదులు.

సూ:—సమాసమందు పూర్వోత్తరపదముల కర్థసందర్భము కలుగు నట్టి నడిమిపదము లోపించునది మధ్యమపదలోపి. ౮౩

ఉదా:—గుఱ్ఱపురౌతు (గుఱ్ఱమెక్కు-రౌతు-ఇత్యాద్యర్థము లూహించునది) వంటలక్క-పాలకుండ-వాటయిల్లు- రోవెలఁది-పూఁటకూళ్ళమ్మ-పాఁడియావు- కన్నపుఁగత్తి-సువారపుదొర- మొద— ఇట్టిచోట్ల మొదటిపదము ద్వితీయాంత మగు నని యథర్వణుఁడు చెప్పెను గాని ద్వితీయార్థమందు ప్రథమాంతము లనుటయే యుచితము.

సూ:—సమాసమునఁ బూర్వపదమందలి బహువచన లువర్ణకము యొక్క ఉకారము అకార మగును. ౮౪

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—గాజులసెట్టి-పాలగొల్ల-నీళ్ళబ్రాహ్మణుఁడు మొ—

సూ:—మతుబర్థకమైన 'కల' లోపించునది మతుప్సమాసము. ౭౭

ఉదా:—మువ్వన్నెమెకము(మూఁడువన్నెలు కలమెకము)ఇట్లు-వెన్నెల రాత్రి-తావిమొగ్గ-పోటుబంటు; చార్లపులి-పిల్లలతల్లి-మొ— ఈ రెండుచోట్లఁ బూర్వసూత్రముచే అకారము.

సూ:—సాంస్కృతిక కర్మధారయ బహువ్రీహిసమాసములందు మహచ్ఛబ్దముతుదివర్ణమునకు లోపము పూర్వస్వరమునకు దీర్ఘము నగును. ౭౮

ఉదా:—మహాదేవుఁడు-మహాపతివ్రత- మహాకార్యము- మొ—ఇతర సమాసములందు-మహత్సేవ-మహదత్తులు-మొ—

మహాప్రయత్నము-మహాత్కార్యము మున్నగు కర్మధారయములు దుష్టములు.

సూ:—పూర్వపదార్థముత్తరపదార్థముయొక్క భాగమైన యెడల నది యేకదేశిసమాస మనఁబడును. ౭౯

దీనినే ప్రథమాతత్పురుష మని కొందఱందురు. ఇది చేయునపుడు సంస్కృతమున అహన్ శబ్దమునకు 'అహ్న' ఆదేశ మగును. 'రాత్రి' ఇకారమకార మగును.

ఉదా:—కాయముయొక్క పూర్వము=పూర్వకాయము, ఇట్లు ఉత్తరకాయము-అధఃకాయము, అర్ధరాత్రము-అర్ధపిప్పలి-ఇపుడు రాత్రివేళ యని కొందఱు వాడుచున్నారు.

సూ:—రేఫమీఁద నున్న 'అహ్న' లోని నకారము ణకారమగును, అర్ధశబ్దముమీఁదఁ గాదు. ౮౦

ఉదా:—పూర్వాహ్ణము-అపరాహ్ణము-ఉత్తరాహ్ణము-అర్ధాహ్నము మధ్యాహ్నము-సాయాహ్నము-మొ—

ఆచ్ఛికములు:—కంటియొక్క అర=అరగన్ను-ఇట్లు క్రేగన్ను-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గన్ను-పెడతల-సామేను-క్రీఁగాలు-నడునెత్తి-నడు రేయి-అద్దమ రేయి-మొద — సమాసములో 'అద్ద' కు మకారము చేరును.

సూ:—సమాసమునందు 'నడుము' మువర్ణమునకు లోపమును పూర్వమం దున్న ఉకారమునకు ఇకారమును బహుళము. ౪౯

ఉదా:—నడుము + వ్రేలు = నడివ్రేలు-ఇట్లు నడికట్టు-నడిగట్టు-మొ—

బహుళమనుట ఇకారము రాని ప్రయోగములు కల వనుటకు

ఉదా:—నడునెత్తి-నడుగుంట-నడువీథి-నట్టిల్లు-మొద — నడి రేయి-నడి నెత్తి-యనియు నిపుడు వాడుక కలదు-నడికి రేయియనుచో 'కి' వర్ణమాగమము. ఔపవిభక్తిక కార్యమువచ్చునపుడు ములోపము రాదు. నడిమికి-నడిమివాఁడు. మఱియు 'నడుము' అనునర్థమున 'నడ్డి' శబ్దము వాడఁబడుచున్నది. నడుము + అంతరము = నడుమంతరము-మిశ్రసమాసము-ఇది తొల్లి వాడుకలో నడుమంత్రమైనది-అయినను గావ్యముల కెక్కినది.

నడుమంత్రపుబల్మి తెచ్చుకొని-ఉ-రా, క్షితి నిటు గాదె యొక్కొ-కనికిన్ నడుమంత్రపుఁగల్మి కల్గినన్-విజయ—ఇట్లనేక ప్రయోగములు కలవు.

తత్పురుషసమాసములు

సూ:—ద్వితీయాదివిభక్త్యంతములకు మీఁదిపదములతోడి సమాసము తత్పురుష మనఁబడును. ౫౦

ఇదియే వ్యధికరణతత్పురుషసమాసము. ఇందు పూర్వపదము విశేషణము కాదు. సమాసములోనిపదములు వేఱు వేఱువిభక్తుల నుండును.

ద్వి. రాజాశ్రితుఁడు-లోకాతీతుఁడు, నెలతాల్పు-పోరుదిండి-మొ—

తృ. వాక్కలహము-గురుతుల్యుఁడు-నెలతక్కువవాఁడు-మొ—

చ. భూతబలి-లోకహితము-దేవరమేలు-దూడగడ్డి-మొ—

పం. పాపభీతి-[illegible] CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri మొ—

ష. రాజపుత్రుఁడు-జనకునాజ్ఞ-తల్లియాదరము-చెట్టునీడ-మొ—

స. దానకర్ణుఁడు-వేల్పుపెద్ద-యుద్ధధీరుఁడు-పనినేర్పు-మొ—

సూ:—షష్ఠీసమాసమందు సఖిశబ్దమునుతుదియచ్చునకు అకార మగును

ఉదా:—గోవిందసఖుఁడు-కుబేరసఖుఁడు-వ్యస్తముగాఁ గూడఁ దెనుఁగున "ఓసఖీ-ఓసఖా-సమీరణుఁడన్సఖుఁడు-నీసఖుం డీతఁడు" అనుప్రాచీనార్వాచీన ప్రయోగములు కలవు.

సూ:—సమాసమందు ముపర్ణాంతములకు 'న' వర్ణ మాగమ మగుటయుఁ గలదు. ౫౨

,, అధమలోకమున తెరువు — యోగక్షేమంబున తెలుఁగు — సభాపర్వంబున కథ-బాదమున యప్పుడు—రాజధర్మంబునకీడు — వాగణావతమునవారు—ఉపాఖ్యానంబున యర్థంబు—చిత్తమునదుఃఖంబుల్-భార—ఇట్టివి యనేకములు కలవు.

సూ:—సంస్కృతమందు నవర్ణము తోడిసమాసము నఞ్ సమాసమనఁబడును. ౫౩

ఉదా:—(న+బ్రాహ్మణః) అబ్రాహ్మణుఁడు-ఇట్లు అవిద్య-అభేదము-మొద—హల్లు పరమగునపుడు నకారము లోపించును. అచ్చు పర మగునపుడు తఱుచుగా, నవర్ణమునకు 'అన్' ఆదేశ మగును.

ఉదా:—(న+అశ్వః) అనశ్వము-ఇట్లు-అనాదరము-అనంతము-అనేకము-మొద—తఱుచుగ ననుటచే నైకము-నైకాంతము-మొదలగు చోట్ల 'అన్' రాదు.

సూ:—నీ-మీ-నా-మా-తన-తమ-శబ్దములకు సంబంధార్థమున దువర్ణము బహుళముగా నాగమ మగును. ౫౪

ఉదా:—నీదుకరుణ-మీదుచెలిమి-నాదునేర్పు-మాదుకులము-తనదుబలిమి-తమదుభాగ్యము-మొద—

,, మీ రీమొద లెఱుఁగ రిదియె మీదువిమర్శల్, భోజ—తమదురాచతీకంబుల్, హరి.పు—తమదుపంచమములు తృతీయములు నగుచు, అప్పక—మొద—

సూ:—సంస్కృతసమాసములు సంజ్ఞావాచకము మొదల పూర్వపద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముయొక్క తుదిదీర్ఘము బహుళముగా హ్రస్వ మగును. ౬౬

ఉదా:—కాళిదాసు- రేవతిపుత్రుఁడు-అజక్షీరము, నదిసుతుఁడు-నదీసుతుఁడు- మొద— "నదిసుతగురుకర్ణశల్యానాగపురీశుల్" సిద్ధసమాసమందలిదీర్ఘాంతము హ్రస్వాంత మగుటయుఁ గలదు. "కాశికురుక్షేత్రగయా ప్రయాగముల" మను—

సూ:—సమాసమందు నాము మొదలగు కొన్నిటి మువర్ణమునకు బిందుపూర్వకపవర్ణము యథాప్రయోగముగా నగును. ౬౭

ఉదా:—నాము + చేను=నాఁపచేను అమ్ము + వాన—అంపవాన; ఇట్లు పాము- వేము- ప్రేము- ఎమ్ము- దమ్ము- మొద— పూర్వప్రయోగములనుబట్టి బిందువు విధింపఁబడినది కాని పెక్కండ్రు వేపచెట్టని యరసున్న విడిచియే వ్రాయుచున్నారు. ఇట్లే నాపచేను-పాపతేఁడు - అని ప్రయోగించినను దోషము లేదు. పాముశబ్దమునకుఁ బెక్కుశబ్దములు పరమగునపుడు పవర్ణము కనరాదు. ఉదా:—పాముకాటు - పాముచెవులు - పాముకుబుసము- మొ—

సూ:—సమాసమందు మినుము మొదలగువాని మువర్ణమునకు పవర్ణ మగును. అగుచో, బూర్వమం దున్నయచ్చునకు అకారము బహుళముగా నగును. ౬౮

ఉదా:—మినుము + చేను=మినపచేను-మినుపచేను, మిరెము + కాయ మిరపకాయ-మిరెపకాయ-ఇట్లు- అనుము - జనుము - కనుము- ఉసుము-ఎనుము- మొద—

సూ:—వేనవేలు-నడగొండ- మొదలగు సమాసములు యథాప్రయోగముగా గ్రహించునది. ౬౯

ఆగమాదేశలోపద్విత్వాదులను జెంది కవిశిష్టవ్యవహారసిద్ధములైన యీక్రింది సమాసముల నిట్లే గ్రహించునది. (వేలకు వేలు) వేన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నేలు-(నడచునట్టికొండ) నడగొండ. ఇట్లే యర్థమూహించునది. కోటానకోట్లు-కోటానంగోట్లు-ఇలువరుస-తలఁబ్రాలు - నసుఁబ్రోయి-చను బాలు-నడబావి-దేశద్రిమ్మరి-పఁడాది-పంచాది-పంచెపాళీ - మఱుసటినాఁడు-మఱుసనాఁడు-మఱునాఁడు-మర్నాఁడు-పఱుగడుపు.

బహువ్రీహిసమాసము

ఈసమాసము మఱియొకపదమునకు విశేషణ మగును. ఇందు రెండుగాని యంతకంటెనెక్కువగాని పదము లుండవచ్చును గాని మొదటిపదములు విశేషణములే యగును. ఈసమాసమున కర్థము చెప్పునప్పుడు సాధారణముగా "కలవాఁడు లేక కలది' యనుమాటలు కడపటఁ జేరుచుండును. ఈ బహువ్రీహియు బహువిధములుగా నున్నది. కొన్ని సాంస్కృతికాచ్ఛికాదు లుదాహరింతును.

శీతకిరణుఁడు=చల్లని కిరణములు కలవాఁడు=చంద్రుఁడు. ఇట్లే యర్థము లూహించునది. పీతాంబరుఁడు-నీలదేహుఁడు; చలివెలుఁగు ముక్కంటి-అలరువిల్తుఁడు- మొద—ద్విపదములు. దివ్యసుందర విగ్రహుఁడు-పీనవిశాలవక్షుఁడు- మొద—బహుపదములు-

వేఁడివెలుఁగులవేల్పు-పట్టుపుట్టముదొర- నీలంపుముంగర నీలవేణి-వంటివి ఆభాసబహువ్రీహు లని యధ్వరణమతము.

సూ:—ఉపమానముతోఁ గూడినది ఉపమానగర్భబ్రీహి. ౧౯

ఉదా:—పంకజనేత్రుఁడు-కువలయనేత్ర-తమ్మికంటి- మొ—

సూ:—బహువ్రీహియందు శరీరావయవవాచకము లైన అక్షిసక్థిశబ్దముల ఇకారమునకు అకారము వచ్చును. ౨౦

ఉదా:—జలజాక్షుఁడు-దీర్ఘసక్థుఁడు. ఇవి స్త్రీవిశేషణము లగుచో వీనికి ఈకారము వచ్చును. తెలుఁగున హ్రస్వ మగును. జలజాక్షి-దీర్ఘసక్థి- మొ—ఈసూత్రము మొదలుగా ౯౦ సూత్ర ... కార్యములు సాంస్కృతిక బహు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్రీహి నిగూర్చి యని తెలియునది.

సూ:—పుష్పకోమలి-కమలనేత్రి-మున్నగు ప్రయోగములుగలవు. ౬౧

సంయోగోపధములకు, అనఁగా సంయుక్తాక్షర ముపధగాఁ గలవానికి (జీప్) ఈకారము రాదు గావున మీననేత్రి-పద్మనేత్రి మొదలయిన వసాధువు లని కొంద ఱనిరి గాని యిట్టి వానికిఁ బ్రయోగములు గనవచ్చుచున్నవి.

,, తెమ్మని చెప్ప నాతఁడును దెచ్చెఁ బ్రియంబునఁ బుష్పకోమలిన్! భార-వి, కైకొని యిట్టుల వరుసఁ బుష్పకోమలి ప్రియుఁ బ్రీతుని-అర-౩ పుత్రిసారంగనేత్రి కనకవిరచితం—అమర నిచ్చె విమలకమలనేత్రి—సో—శా., తాటాకుపుస్తకములలో నున్న యిట్టి ప్రయోగము లనేకము లచ్చులో 'నేత్ర' యని దిద్దఁబడినవి.

పాణినీయముఁబట్టి యసాధువు లయిన సోదరీసహోదరీశబ్దములను బూర్వ మహాకవు లనేకులు వాడిరి. అపాణినీయము లయిన చారుగాత్రీత్యాదిశబ్దములకు వామనకాత్యాయనులు గతి కలిగించినారు. అట్లే విశ్రామశబ్దము చాంద్రవ్యాకరణమున సాధు వైనది. సారస్వతవ్యాకరణమునందు పద్మనేత్రీత్యాదుల కనుశాసన మున్నదఁట. పాణినీయంబున 'ముష్టీముష్టి' కాఁదగియుండఁగా నన్నయశ్రీనాథాదులు ముష్టాముష్టి యని ప్రయోగించియున్నారు. ఇట్లే పెక్కుశబ్దములు వాడుకలో మాఱుటయు మాఱినవానికి వైయాకరణు లనుశాసనము చేయుటయుఁ బ్రాచీనసంప్రదాయసిద్ధము. లోకులు వాడుశబ్దముల కనుగుణముగా వ్యాకరణకర్త లనుశాసనముచేయుట కలదు గాని పూర్వవ్యాకరణములో నియమించియున్నట్లుగా లోకులు శబ్దములను వాడుట గలుగదు. కావునఁ గవిశిష్టవ్యవహారసమ్మతములైన పద్మనేత్రీత్యాదిరూపములు సాధువు లని గ్రహింపునది.

సూ:—సహ శబ్దముతోఁ గూడినది సహపూర్వబహువ్రీహి. ౬౨

సమాసములో సహశబ్దమునకు 'స' వర్ణము విభాష నాదేశమగును.

ఉదా:—సహపుత్రుఁడు- సమిత్రుఁడు- మొద—ఆశీర్వచనమందు 'స' వర్ణ మాదేశము కాదు. సహామాత్యుఁ డయిన రాజునకు జయ మగుఁగాక.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—రెండుదిక్కులమధ్యభాగమును దెల్పునది దిగంతరాళ బహువ్రీహి. ౬౩

ఉదా—పూర్వోత్తరము-తూర్పునకు ఉత్తరమునకు మధ్యభాగ మయినయీశాన్య మర్థము. ఇట్లే-పూర్వదక్షిణము-పశ్చిమోత్తరము- మొద—

సూ:—కలహసాధనవాచకములు సమానరూపములు నగురెండు పదములలో మొదటిదానితుదియచ్చునకు దీర్ఘమును రెండవదాని తుదియచ్చునకు ఇకారమును వచ్చును. ఇది వ్యతిహారలక్షణ బహువ్రీహి. ౬౪

ఉదా:— కేశములు కేశములు పట్టుకొని మొదలుపెట్టిన యుద్ధము= కేశాకేశి. ఇట్లే దండాదండి-కచాకచి- ముసలాముసలి-బాహూబాహవి-ముష్టీముష్టి-ముష్టాముష్టి యనియుఁగలదు-

"భీమాసురవీరులముష్టాముష్టిరణచ్ఛటచ్ఛటాశబ్దంబు" భార—

సూ:—బహువ్రీహిని జాయాశబ్దలోని 'యా' వర్ణమునకు నివర్ణ మగును. ౬౫

ఉదా:—భూమి జాయగాఁ గలవాఁడు=భూజాని. ఇట్లే రమాజాని-మహీజాని- మొద—

సూ:—సురభి మొదలగుకొన్ని శబ్దములమీఁదిపరిమళవాచక మైనగంధ శబ్దముయొక్క తుదిఅకారమునకు ఇకారము వచ్చును. ౬౬.

ఉదా:—మనోజ్ఞ మైనపరిమళము గలది-సురభిగంధి; మంచివాసన గలది-సుగంధి-పుష్పము; ఇట్లే చంపకముయొక్కగంధము వంటిగంధము గలది=చంపకగంధి-పద్మగంధి-యోజనగంధి-మొ—గంధశబ్దము వస్తువాచక మగుచో రాదు. మంచివస్తువులు కలవాఁడు సుగంధుఁడు-ఆపణికుఁడు.

సూ:—ఇప్రత్యయాదులు రానిచోట బహువ్రీహిని 'క' ప్రత్యయము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వైకల్పికముగా నగును. ౬౭

ఉదా:—మహాయశస్కుఁడు. మహాయశుఁడు, ఉపాత్తవిద్యాకుఁడు-ఉపాత్తవిద్యుఁడు- మొద—

సూ:—నిషేధార్థక మైన 'న' వర్ణముపూర్వమందు కలది నఞ్ బహువ్రీహి. ౬౮

వెనుకఁ జెప్పినట్లుగా హల్లు పర మగుచో నకారలోపము. అచ్చు పర మగుచో 'అన్' ఆదేశము నగును.

ఉదా:—దేనికి అంతము లేదో అది-అనంతము=ఆకాశము. ఇట్లే, అసహాయుఁడు-అపారము- మొద—

సూ:—స్త్రీవిశేషణ మగునపుడు ఆచ్ఛిక మైనయుపమానవాచకము మీఁది మేనుశబ్దమునకు 'బోఁడి' యగును. ఇది పరమగుచో నకార మాగమ మగును. ౬౯

ఉదా:—అలరుఁబోఁడి-విరిఁబోఁడి- మొద—బోఁడిరూపాంతరము-బోణి-పూఁబోణి- మొ—

సూ:—ఆచ్ఛికబహువ్రీహి యందును సమాసాంత కార్యములు గనవచ్చును. ౭౦

ఉదా:—అలరువిలుతుఁడు-తమ్మిచూలి-వాలుఁగంటి-నలువ- మొ—

సూ:—అవ్యయవ్యవహితము లైన సమాసములును తెనుఁగునఁ గలవు. ౭౧

ఉదా:—కువలయాప్తుమిగులఁ జక్కనికొడుకు (బుధుఁడు) కాళీఖం-

ద్వంద్వసమాసము.

సూ:—స్త్రీసమము లయినతత్సమములు తత్సమములతోఁ గలిసి ద్వంద్వము లగును. ౭౨

ఉదా:—జననిజనకులు-కర్తకర్మక్రియలు- మొ—కాని సీతరాములు-ధాతహరివాసవులు- మొదలయినవి (శా[illegible]ములు గావు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—పతిశబ్దముతోఁ గలిసి ద్వంద్వ మగునపుడు జాయాశబ్దము నకు-జమ్-దమ్-అనునాదేశములు వైకల్పికముగా నగును. 23

ఉదా:—జాయాపతులు=జంపతులు-దంపతులు-ఇవి తెలుఁగున నిత్య బహువచనాంతములు-జంపతి-దంపతి యని ప్రయోగింపరాదు. 'కోకదంపతికి దృక్కు-లశిఖలు' అనుకాశీఖండప్రయోగము సాహసికము.

సూ:—ఆచ్ఛిక మైనస్త్రీసమ మాచ్ఛికముతోఁ బ్రాయికముగా ద్వంద్వ మగును. 24

ఉదా:—తల్లిదండ్రులు-మంచిచెడ్డలు-రాకపోకలు-మొ—

ద్వంద్వమం దైనను సర్వత్ర గసడదవాదేశము శ్రావ్యముగా దని యర్వాచీనసంప్రదాయమునఁ దెలియును.

సూ:—సమాసమందు-ము-డు-ప్రత్యయములు లోపించుటయుఁ బ్రయోగములఁ గనవచ్చును. 25

ఉదా:—అందచందములు- నెచ్చనచ్చములు-అడ్డదిడ్డములు (ములోపము) మిండతపసి (డువర్ణలోపము) సగపాలు- గందవాడి-బోనవుట్టిక - అచ్చతెలుపు- కప్పురవీడెము- గుండ్రమొగము-ఏటవాలు-సుంకసరకు- నెత్తపలక-చందురకావి (ములోపము) ఇత్యాదు లనేకములు పూర్వకావ్యములఁ గలవు. ఇప్పటి కృతు లందును వ్యవహారమందును అనేకమంది- మొద—

సూ:—ఆచ్ఛికద్వంద్వమందు పూర్వపదముతుదియచ్చునకుఁ గొన్నియెడల దీర్ఘము బహుళముగా నగును. 26

ఉదా:—అన్నాదమ్ములు-అడ్డాదిడ్డాలు-అప్పాసెల్లెండ్రు- మొ—
ఇందుకుఁ గొన్నిప్రయోగములు.

అన్నాదమ్ములఁ గని మీ।కెన్నఁగ-హరి.ఉ, అడ్డాదిడ్డాలు పలుకునంతటిలో నర—బసవ, గాలిం బోవక సన్నదుప్పటియు రొక్కొ-రొక్క-ముల్—శ్రీశైల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనుఁగొని హానికొంతలు కకాపికలా మది నమ్మచెల్ల—సువల, అక్కా—పిల్లేంద్రయ్యను దక్కరు నాతోడిపోరు—భాగ, అఁ బెయ్యావై ఖరి ఏయిద్దజిసుద్దులన్ బ్రమసి రాక పోక గావించె—చంపూ, ఏమిటికిఁ దలఁకెద్ దల్లీ తామరయును బోలియుండి—హరి—పూ,

కొన్ని యెడల విభక్తిప్రత్యలోపము పూర్వస్వరదీర్ఘమును గనవచ్చును. వనితామణిరో, శ్లారోఁకంఠంబాడినకూరుములు—ప్రభావ, చేతావాతాగొట్టే, ఘాతుకులవివేకులు—సంపం—త, ఇట్టి శ్రుతిరమ్యము లైనప్రయోగములు గ్రాహ్యములు.

సూ:—ద్వంద్వమున భావార్థక టవర్ణము లోపించుట కలదు. ౭౭

ఉదా:— పోగాములు-చెప్పచేఁతలు-చెల్లుచెల్లములు-మొద—

సూ:—క్త్వార్థక మైనయవ్యయము సమానధాతుజన్య మైనవ్యతిరేక భావార్థకముతోఁ బ్రాయికముగా ద్వంద్వమున సమసించును. ౭౮

ఉదా:—చేసిచేయములు-వచ్చిరాములు- చూచిచూడములు-మొ—

ప్రాయిక మనుటచే ఇచ్చిపుచ్చుకొనుటలు-మొ—

సూ:—సంఖ్యావాచకపదములదంద్వ మేకవచన మగును. ౭౯

ఉదా:—పంచవింశతి- చతుష్షష్టి, ఇరువదియైదు- అఱువదినాలుగు-

సూ:—సాంస్కృత సంఖ్యాద్వంద్వమందలి సంఖ్యలకు వామగతి విహితము. ౮౦

అనఁగా ఎడమప్రక్క నుండి యారంభింపవలె ననుట

ఉదా:—త్రివింశతి ౨౩. పంచసప్తతి ౭౫-మొద—

ఇట్టివి తెలుఁగున రెండుమూఁడుమాత్రము గలవు.

ఉదా:—చౌషష్టి-౬౪. చౌసీతి ౮౪.

సూ:—కొన్ని యాచ్ఛికద్వంద్వము లేకవచనము లగును. ౮౧

ఉదా:—కూడుగుడ్డ- కూరగాయ- కాలుసేయి- కూడుసీర-పిన్నపెద్ద-భాకాపోక-ముందువెనుక- తేపుమాపు—గొడ్డుగోద—మొద—

ఇట్టి వనేకములు గ్రంథములఁ గలవు. కొన్నిప్రయోగములు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలుసే యాడుతజేయందు కదలనలయు_కాశీ, కాలుసేతిబల్ త్రొక్కుల-ఆము, అరయంగాఁ బిన్నపెద్దయై యతఁడుండున్_కాశీ, కూడుసీరకు నింటఁ గొదలేకయుండునే_హర, సంసారంబునదల విడిచి కూడుసీరకు నపసియుండు నట్టివాఁడు_భార, శాం-౪-౩౨-కొన్ని ద్విగువులకు_,, పాదంబు లిరుచేతఁబట్టి గుంజుండు_కాశీ, ఇరుతెలఁగు న్మదీప్సితమె-ఆము, ఇరుచెళ్లి యెఱుఁగక యుండన్-ఉ-హరి, ఇత్యాదులు

సూ:—పువ్విలుకాఁడు మొదలయినవి యథాప్రయోగముగా గ్రాహ్యములు. ౮౨

ఉదా:—పువ్విలుకాఁడు-కవ్వడి-పెత్తనము- వేఁగురుఁజుక్క- చిత్తరుబొమ్మ-నిక్కల- ఎగాదిగ- ఎగుదల- బళాబళి- హాళాహాళి-పోటాపోటి-ఎడవంక-వలవంక-అవతల-ఇవతల-బెబ్బులి- మొద-

అవ్యయీభావాదులు

సూ:—అవ్యయము మీఁదిపదముతో సమసించుట యవ్యయీభావము- ౮౩

ఉదా:—యథోచితము-యథాశక్తి ఆబాలగోపాలము-మధ్యేమార్గము ఉపకంఠము-నిష్కారణము- మొదలయిన సాంస్కృతికములు తెలుఁగున వాఁడఁబడుచున్నవి.

సూ:—సమాసమునఁ బూర్వపదముయొక్కవిభక్తి లోపింపనిచో అలుక్సమాస మగును. ౮౪

ఉదా:—సాంస్కృ- జనుషాంధుఁడు-యుధిష్ఠిరుఁడు-పశ్యతోహరుఁడు-కంఠేకాలుఁడు - సరసిజము - అన్తేవాసి- మొ—నిందయందు దాస్యాఃపుత్రుఁడు- దేవానాంప్రియుఁడు- మొ—

ఆచ్ఛికములలో నాతోడిచెలిమి- పురమందలిజనులు- వారిలోనివాఁడు- మొదలయినవి అలుక్సమాసము లనిచెప్పుదురు గాని యివి 'ఇ' ప్రత్యయయోగమున విశేషణము లైనవి.

తలంబ్రాలు-ఒడిఁబ్రాలు-ఊరఁబంది- మొదలగుకొన్ని యలుక్స

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాసము లగును.

సూ:—కుంభకారాదులు నిత్యసమాసములు. ౮౫

ఉదా:—కుంభకారుఁడు-తిలఘాతుకుఁడు- వృక్షచ్ఛేదకుఁడు-పంకజము మొ—ఇవియే ఉపపదసమాసము లనఁబడును.

కృదాదివృత్తులు

సూ:—కృదాదివృత్తు లయిదు. ౮౬

కృద్వృత్తి-తద్ధితవృత్తి-సమాసవృత్తి- ఏకశేషవృత్తి-సనాద్యంతధాతురూపవృత్తి యని వ్యాకరణవృత్తు లైదువిధములు. సమాసము లన్నియు సమాసవృత్తి కుదాహరణము లగును. ఆచ్ఛికము లైన కృత్తద్ధితవృత్తుల కాయాప్రకరణములలోని వుదాహరము లగును. కావున సమాసేతరము లయినసాంస్కృతికవృత్తులు మాత్ర ముదాహరింపఁబడును.

సూ:—ధాతువులకంటె విహితములగునట్టి క్రియావిభక్తులు కాని ప్రత్యయములు కృత్తు లనఁబడును. వాని కూడికవలనఁ గలుగు విశిష్టార్థమును బోధించునది వృత్తి. ౮౭

ఉదా:—భర్త—అమరుఁడు-భార్య- దేదీప్యమానము-భక్తుఁడు- మొ—

సూ:—నామవాచకములకంటె నర్థవిశేషములందు వచ్చునవి తద్ధితప్రత్యయములు. వానికూడికచేఁ దోఁచువిశేషార్థమును దెలుపునది తద్ధితవృత్తి. ౮౮

తద్ధితప్రత్యయము లపత్యార్థకాదిభేదముః బహువిధములు.

అపత్యార్థకములు:—జానకి-పాండవులు- గాంగేయుఁడు.

గోత్రాపత్యార్థ:—కౌరవులు-మానవులు-పౌలస్త్యుఁడు.

భావార్థ:—శౌర్యము-కవిత్వము-అణిమ-స్థిరత.

తరతమార్థ:—మృదుతరము-దివ్యతమము-గరిష్ఠము.

సంబంధార్థ:—మదీయము-వన్యము-దైవికము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అర్హార్థ:—వధ్యుఁడు-పూజ్యుఁడు-దండనీయుఁడు.
భవార్థ:—మానసికము-లౌకికము-ఆధ్యాత్మికము.
వికారార్థ:—కనకమయము-ఆయసము-హైమము.
పరిమాణా:—కటిద్వయసము-కంఠదఘ్నము-ఊరుమాత్రము.
ప్రోక్తార్థ:—నన్నయభట్టీయము-సూర్యనారాయణీయము.
అధికృతగ్రంథార్థ:—నరసభూపాలీయము-విక్రమోర్వశీయము.
మత్వర్థీయ:—శ్రీమంతుఁడు-యశస్వి-వాగ్మి-మొద—

సూ:—ద్వంద్వసమాసములో మొదటిపదము లోపించుటయు శేషిం
చిన రెండవపదము లోపించినదానియర్థమునుగూడఁ జెప్పుట
యు నెందు సంభవించునో యది యేకశేషవృత్తి యన
బడును. ౯౯

సూ:—ఒకశబ్దముయొక్క స్త్రీలింగపుంలింగరూపములలో పుంలింగ
రూపము బహుళముగా శేషించును. ౧౦

ఉదా:—జననియు జనకుఁడును=జనకులు. హంసియుహంసమును=
హంసలు-మొద—

సూ:—కొన్నిభిన్నపదములు కలిపి చెప్పునప్పుడుగూడఁ బుంలింగ
శబ్దమే మిగులును. ౧౧

ఉదా:—దుహితయు పుత్రుఁడును=పుత్రులు- మాతయు-పితయు=
పితలు- ఆచ్ఛికములలోఁగూడ నేకశేషవృత్తి కలదు.

ఉదా:—బిడ్డ బిడ్డఁడు=బిడ్డలు, పెద్దది పెద్దవాఁడు=పెద్దలు, మొద—

సూ:—సంస్కృతధాతువులకు 'సన్' మొదలగుప్రత్యయములు చేరు
టచేఁ గలుగునర్థవిశేషము తెల్పునది సనాద్యంతధాతువృత్తి.

ఉదా:—జిజ్ఞాస-పిపాస-బుభుక్ష-ముముక్షువు-మొ—

ఇది సమాసప్రకరణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తద్ధిత ప్రకరణము.

ఇందు తెలుఁగుతద్ధితాంతములుమాత్ర ముదాహరింపఁబడును. ధాతువులపై వచ్చుభావార్థకప్రత్యయములు క్రియాప్రకరణమునఁ జూపఁబడినవి. సూత్రముల కిచ్చు మొదటియుదాహరణములనుబట్టి "ఇవి ప్రథమావిభక్తిప్రత్యయాంతములు ఇవి స్త్రీసమములు" అని గ్రహించునది. అజాదిప్రత్యయములు పర మగునపు డెల్లయచ్చులకు సంధి నిత్య మగును. కొన్ని ప్రత్యయములు పర మగునపుడు-ము-డు-వర్ణకములు లోపించును. 'తన' వర్ణకము పర మగునపుడు వచ్చునకారాగమాదులను, సంధి ప్ర-లోనిసూత్రములనుబట్టి చేయునది.

సూ:—నామవాచములకంటెను కొన్నివిశేషణములకంటెను విశేషార్థమందును స్వార్థమందును విధింపఁబడు ప్రత్యయములు తద్ధితములు. ౧

సూ:—భావార్థమందు తన వర్ణక మగును. ౨

ఉదా:—దొరతనము-మగతనము- పెంకెతనము-మంచితనము. తెల్లఁదనము-కమ్మఁదనము-గడుసుఁదనము—పనివానితనము.

"మరలంగఁ గొనుటె పోవానితనము" పారిజా । ఇది తత్సమములమీఁదను క్రియాజన్యవిశేషణములమీఁదను గూడఁ గావ్యవ్యవహారములఁ గనవచ్చుచున్నది తెల్లఁ కొన్నితనాన' భీమ—ఓర్వలేనితనము— చేఁతకానితనము - మొ—"దుర్బుద్ధితనము—ఉపకారితనము" అధికారితనము - మొ—

సూ:—చిన్న మొదలగువానికి ఱికప్రత్యయ మగును. ౩

ఉదా:—చిన్నఱికము- చుట్టఱికము—మిండఱికము- రాచఱికము-దుండఱికము-(గలోపము) పెద్దఱికము- మొ—

సూ:—'ఱిక'పర మగుచోఁ బూర్వ మం దున్నఉకారము అకార మగును-

ఉదా:—వెజ్జు, వెజ్జఱికము-ఇట్లు తొత్తఱికము-బిడ్డఱికము-మొ—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—పేరు మొదలగువానికి 'ఇమి' వర్ణక మగును. ౫

ఉదా:—పేరిమి-కడిమి-ముచ్చిమి-మేలిమి-చెలిమి-పోఁడిమి-వాఁడిమి.

సూ:—కొన్ని గుణాదినామవాచకములకు, నవర్ణక మగును. ౬

ఉదా:—తెల్ల-తెల్లన,-గుండ్రము-గుండ్రన-, ఇట్లు పచ్చ-ఎఱ్ఱ-చామ-తిన్న-తియ్య-పుల్ల-ఒయ్య-మెత్త-చిక్క-క్రేఁక-చక్క-సన్నము-మొ- ఉప్పు-ఉప్పన- (అకారాదేశము)

సూ:—స్వార్థమునందు అరమర మొదలగువాని తుదియచ్చునకు 'ఇక' యాదేశ మగును. ౭

ఉదా:—అరమర-అరమరిక. ఇట్లు నడవడి-ఆను-అల్లిబిల్లి-గండి-నాడు-నివ్వాళి-పొత్తి-మాన-మెలి-నాలు-మొ—

సూ:—చిఱుత మొదలగువాని తుదియచ్చునకు 'ఉక' యాదేశ మగును. ౮

ఉదా:—చిఱుత-చిఱుతుక. ఇట్లు నెలఁత-మొలఁత-నాతి-పడఁతి-మడఁతి-పొలఁతి-నిప్పు-ఎమ్ము-మొద— 'మొలఁత' మొకటి రూపము మొలుఁత.

"ఆకొలను సొరఁగ నమ్మనిలోకము సేరుటయు నమ్మొలుఁతయొలుఁ గసఁగన్-భార-అను-3-221

సూ:—చెలిమి మొదలగువానికి పురుషవాచకమై కాఁపు ప్రత్యయమును స్త్రీవాచకమై కత్తియ ప్రత్యయము నగును. ౯

ఉదా:—చెలిమికాఁడు-చెలిమికత్తియ-చెలిమికత్తె-ఇట్లు వేఁట-సొగసు-నేర్పు-చోరవ-అడపము-విలు-నన్నె-ఎమ్మె-నీటు-నగ-తిండి-సంగడి-కటారి-వెచ్చము-మొద—పనికత్తె (పనికాఁడు లేదు)

సూ:—కొన్ని శబ్దములమీఁది కాఁ కత్తెల కకారము గకార మగును. ౧౦

ఈగకారాదేశమును కవిప్రయోగ శిష్టవ్యవహారములనుబట్టి గ్రహించునది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—కొండెగాఁడు-కొండెగత్తె, అందగాఁడు-అందగత్తె, విండ
గాఁడు-ఇల్లు జూకము-ఆట-పాట-జీతము-బేరము- మొద—
'కత్తె' రూపమే యెక్కువగా వాడుకలో నున్నది.

సూ:—కొన్ని తత్సమములమీఁద నీప్రత్యయములు గనవచ్చును. ౧౧
హాస్యగాఁడు-విటకాఁడు-విటకత్తె-కోపగాఁడు- మొద—

సూ:—రూపు-బలువు-శబ్దములకు 'అసి' ప్రత్యయ మగును. ౧౨

ఉదా:—రూపసి-బలువసి-ఉకార మకారాన్తమైనది. ఇది వాడుకలోనిది.
"అన్న మీతండ్రి కోపగాఁ డౌనా కాదా" కాశీ-నాఁకీయూ పింతటిమేటి
రూపసికిఁ దాఁ నిల్లాలు-ఉ-హరి-

సూ:—కాఁ-కత్తెలు-కొన్నిటికి స్వార్థమందును వచ్చును ౧౩

ఉదా: చెలికాఁడు- చెలికత్తె-ఇల్లు-హెగ్గడి-మాలిమి- మొక్కలి-మొ.

సూ:—కాప్రత్యయము కొన్ని మృగాదివాచకములకు నగును. ౧౪

ఉదా:—ఇబ్బందికాఁడు-ఒంటికాఁడు కొమ్ముకాఁడు-పరికాఁడు-మొ-

సూ:—అటమటము మొదలగువానికి మత్వర్థమందును, మూవటి మొదలగువానికి స్వార్థమందును 'ఈ' ప్రత్యయ మగును. ౧౫

ఉదా:—అటమటీఁడు-కమ్మతీఁడు-కన్నడీఁడు- బానిసీఁడు-కొండీఁడు- మొక్కలీఁడు-మన్నీఁడు-సాగడీఁడు- దుండగీఁడు- బానసీఁడు- మందడీఁడు-సాలీఁడు- మొద—మూవటీఁడు- కల్లరీఁడు-త్రిమ్మరీఁడు-మొద—ఉక్కివము, ఉక్కీఁడు- వకారలోపము-మిండ, మిండగీఁడు-గవర్ణాగమము.

సూ:—మత్వర్థస్వార్థాదులందు జాలము మొదలగువానికి 'అరి' వర్ణక మగును. ౧౬

ఉదా.—జాలము-జాలరి, కల్ల-కల్లరి, ఇల్లు చదువు-జూదము-సిగ్గు-తగవు-తీర్పు-తెంపు- తెగువు- నేర్పు - పోటు-వెరవు- టక్కు-సుంకము-వేఁట-పొదుపు-ఒజుపు-గడుసు- దోఁపు-కాపు-మేపు;

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తుంటరి-మేటరి; చూపరి, దొమ్మరి, సొన్నకు దీర్ఘము-సొన్నారి, పూజకు వైకల్పికము-పూజారి-పూజరి, కలము-కలమరి, ఎత్తరి-పోడుగరి-మొ——వాడుకలోనివి.

సూ:——కొన్నిటికి మత్వర్థమున 'ఇ' ప్రత్యయ మగును. ౧౭

ఉదా:——ఒయారము- ఒయారి-ఇల్లు-అక్కసము- చాగము-జోగము-తమకము-సయగారము-మొక్కలము-తుటారము- ఆఁడంగు-బండారము-బేహారము- మచ్చరము- విన్నాణము- మిటారము-జవ్వనము-బిటారము-కడలు- రాయబారము-మొ, రాయభారము-రాయభారి- యనురూపములు పూర్వపుప్రాఁతపుస్తకములం దెల్లెడలఁ గనవచ్చును. ఆఁడంగి- పురుషునిఁజెప్పుచో నిత్యైకవచనము. స్త్రీవాచక మగుచో నిత్యబహువచనము. ఆఁడంగులు,

సూ:——కులవాచక శబ్దముకంటె స్త్రీవాచకమై 'త' ప్రత్యయ మగును. ౧౮

ఉదా:—చాకిత-అలవత-పల్లెత-వ్రేత-వానెత-గొల్లత-సాలెత-కోమటి బోయత-మొద——

సూ:——'త'వర్ణకము పర మగుచోఁ గొన్నిటితుదియచ్చు, ఎకార మగును. ౧౯

ఉదా:——మాల-మాలెత, చెంచు-చెంచెత-బోయ—బోయెత-చెంచిత-యనియుఁగలదు.

సూ:——కొన్నిటికి మత్వర్థమున 'త' ప్రత్యయ మగును. ౨౦

ఉదా:——మిండత-ముట్టుత, గుబ్బెత-అకార మెకార మైనది.

సూ:——చెడు/గ-దుడుకు-నిడుపు-శబ్దములకు మతుబర్థమున, 'అ' వర్ణ మగును. ౨౧

ఉదా:——చెడుగఁడు-దుడుకఁడు-నిడుపఁడు (సర్పము) మొదటిరెండు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మగాదిగణములోను! మూఁడవది కముఱాదిగణములోను జేరును.

సూ:—పగాదులబహువచనలువర్ణకముమీఁద మత్వర్థమునఁ బురుష వాచకమై 'ఆ' ప్రత్యయమును, స్త్రీవాచకమై 'ఆఁడి' వర్ణకమును వచ్చును. ౨౨

ఉదా:—పగలు, పగలాఁడు-పగలాఁడి-ఇట్లు చిన్నెలాఁడు చిన్నెలాఁడి వన్నెలాఁడు-వన్నెలాఁడి; మాయలాఁడు-మాయలాఁడి, మొ—

సూ:—వినికి మొదలగువానికి స్వార్థమున 'ఇడి' వచ్చును. ౨౩

ఉదా:—వినికిడి-విరివిడి-రాపిడి-లేమిడి-దోఁపిడి-తెలివి కర్థవిశేషమునఁ తెలివిడి-మొద—

సూ:—ముక్కు మొదలగువానికి వానిలేమిని దెలుపుచు 'ఇఁడి' ప్రత్యయ మగును. ౨౪

ఉదా:—ముక్కిఁడి- వెరవిఁడి- నేతిఁడి- పీటిఁడి- సిగ్గిఁడి- వాలిఁడి- ప్రాయిఁడి- మొద—

సూ:—చెవికి అర్థవిశేషముల 'ఉడు-ఇటి' ప్రత్యయము లగును. ౨౫

ఉదా:—చెవుడు-చెవిరోగము, చెవిటి-చెవుడు గలవాఁడు.

సూ:—'ఇత' వర్ణకము కొన్నిటికి స్వార్థమం దగును. ౨౬

ఉదా:—ఇంపు-ఇంపితము, పోరు- పోరితము- బిగి- బిగితము- తప్పు తప్పితము-మొద—

సూ:—ఒప్పు మొదలగువానికి 'ఇద' వర్ణక మగును. ౨౭

ఉదా:—ఒప్పిదము-తప్పిదము-పెల్లిదము; మత్వర్థమున-క్రొవ్విదము-బెట్టిదము-మొద—

సూ:—సంస్కృతమందలి వికారార్థక మైన 'మయ' ప్రత్యయము కొన్ని యాచ్ఛికములమీఁదను గనవచ్చును. ౨౮

,,తనమయంబుగా గగనంబున నిగుడునచ్చక్రంబు—ఉత్తరహరి, తనమయంబుగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంతమసంబు వచ్చినన్-దళక, చదలు తమమయంబుగా-నిర్వ, మెదడు ప్రోవుల మయ మయ్యె-హరి,

సూ:—వాగ్మి మాటకారి, వాచాటుఁడు మాటలమారి, యనఁబడుదురు. ౨౯

సూ:—'కార' ప్రత్యయము కొన్నిటి కర్థవిశేషముల వచ్చును. ౩౦

ఉదా:—చెలికారము - నయగారము - నుడికారము- (కొలత) కొలగారము.

సూ:—పరిమాణార్థమునందు 'ఎఁడు' వర్ణక మగును. ౩౧

ఉదా:—తూమెఁడు-వీసెఁడు-గుప్పెఁడు-కుంచెఁడు-మొద—

సూ:—'అంత'వర్ణకము కొన్నిటి కగును. ౩౨

ఉదా:—గంపంత-చేటంత-నిమ్మకాయంత-కాసంత-మొద—

సూ:—అంత మొదలగువానికి 'మాత్ర' వర్ణక మగును. ౩౩

ఉదా:—అంతమాత్రము - ఇంతమాత్రము- ఎంతమాత్రము- కొంతమాత్రము.

సూ:—ప్రమాణార్థమున 'బంటి-కొలఁది' వర్ణకము లగును. ౩౪

ఉదా:—కుత్తుకబంటి - బొమ్మబంటి- మోఁకాలిబంటి- మోఁకాలి కొలఁది- మొద—

ప్రాచీనాంధ్రమందు బొమ్మనబంటి- పుక్కిటిబంటి-ముక్కనబంటి-యని కనవచ్చును. తత్సమముమీఁద- 'కటిబంటి' ప్రయోగము గలదు.

సూ:—కులవాచకశబ్దములకు మహత్త్వార్థములందు వాఁడు- అది- శబ్దములు ప్రత్యయకల్పములై చేరును. ౩౫

ఉదా:—బాపనవాఁడు- రాచవాఁడు- కోమటివాఁడు- కాఁపువాఁడు- కంసాలివాఁడు - పల్లెవాఁడు- బాపనది- రాచది- కోమటిది- కాఁపుది-కంసాలిది-పల్లెది- మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—పెండ్లాము మొదలయినవి యథాప్రయోగవ్యవహారముగా గ్రాహ్యములు. ౩౮

ఉదా:—పెండ్లాము-పెండ్లము-కోటరము-కోడంట్రము-కోడంట్రికము-కోడటికము-కోమలికము-కరణికము-కరణీకము-నాయంకరము-నాయకరము.

సూ:—కొన్నికొన్నిశబ్దములకు తాచ్ఛీల్యము మున్నగునర్థవిశేషములందు-మారి-పోతు-కోరు-దారు—గొట్టు—మొదలగు ప్రత్యయము లగును. ౩౯

ఉదా:—మంటమారి-మాయలమారి-తలగొట్లమారి-మొద—తిండిపోతు-వదరుఁబోతు-త్రాగుఁబోతు-గొడ్డుఁబోతు-పొగరుఁబోతు-(గొడ్డుమోతు-పొగరుమోతు-వాడుకలో) మొద—జగడాలకోరు—అబద్ధాలకోరు-వ్యాజ్యాలకోరు-దగాకోరు-మొద-చోపుదారు—అంచనాదారు-పెత్తనదారు (పెత్తందారు) మొద-వాపిరిగొట్టు-కడగొట్టు-చెడుగొట్టు-మొద-తక్కుంగలతద్ధిత విశేషములను ప్రయోగవ్యవహారములఁ దెలియునది.

ఇది తద్ధితప్రకరణము.

క్రియా ప్రకరణము.

సం. ప్ర. ౮౧- వి.ప్ర. ౧౫-౧౬-౧౭-౧౮-౧౯-౨౦-౨౧-౨౨-౨౩- సూత్రముల నిచ్చట సమన్వయించునది.

సూ:—ధాతువు లన్నియు ఉకారాంతములు. ౧

ఉదా:—చేయు-పోషించు-వచ్చు-చదివించు—పనుచు-మొద—

సూ:—సకర్మకాకర్మకభేదమున ధాతువులు రెండువిధములు. ౨

కర్మను కోరునది సకర్మకము-తిను-కోయు-వ్రాయు-మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్మ నపేక్షింపనది అకర్మకము-వచ్చు-వెళ్ళు-ఉండు-మొద—

సూ:—అకర్మక ధాతువులు ప్రేరణమున సకర్మకము లగును. ౩

ఉదా:—(కదలు) కదలుచు—(వచ్చు)రాపించు (పోవు) పనుచు,మొ-

సూ:—సకర్మకములు కొన్ని ద్వికర్మకములు గూడ నగును. ౪

ఉదా:—పితుకు—గొల్లవాఁ డావును పాలు పితికెను. ఇట్లు, వేఁడు-కోరు-మొద—

సూ:—మహదర్థకాదిభేదమునఁ గ్రియ మూఁడువిధములు. ౫

పురుషుని దెల్పునది మహదర్థకము. స్త్రీని దెలుపునది మహత్యర్థకము. పశుపక్ష్యాదులను దెల్పునది అమహదర్థకము.

సూ:—క్రియావిభక్తులు ప్రాయికముగా సానుబంధములు. ౬

భూత వర్తమాన భవిష్య త్తద్ధర్మాద్యర్థముల వచ్చునట్టి- ను-డు- మొదలగు క్రియావిభక్తులు ఎ-ఉన్న-మొదలగు ననుబంధములతోఁ గలిసియుండును. ప్రాయిక మనుటచే- 'రి'వర్ణకమున కనుబంధము లేదు. ము-డు-ను-వర్ణములకు అర్థభేదమునుబట్టి యొకప్పు డనుబంధము చేరును. ఈవిషయము క్రియావిభక్తుల పట్టికలవలన గ్రహించునది.

సూ:—ది-వి-తప్పఁ దక్కిన క్రియావిభక్తులు పర మగునపుడు-న-ఉన్న-అనుబంధములకు దీర్ఘము నిత్యము. ౭

ఉదా:—న+రు=నారు, చేసినారు. ఉన్న+వు=ఉన్నావు. చేయుచున్నావు. మొద—

సూ:—'ఎడి' అనుబంధ మగునపుడు 'ను'వర్ణకముయొక్క ఉకారమునకు ఇకార మగును. ౮

ఉదా:—ఎడి+ను=ఎడిని, చేసెడిని.

సూ:—అనుబంధముతోఁ గాని ధాతువుతోఁ గాని కలిసినపుడు 'డు' ప్రత్యయమువెనుక బిందువు చేరును. ౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—చేసినాఁడు-చూచుచున్నాఁడు-చేయఁడు- కోరుఁడు. మొద-

అనుబంధములతోఁ గూడిన భూతకాలాదిక్రియావిభక్తులీక్రింది పట్టికలలోఁ జూపఁబడుచున్నవి. వానిలో చివరనున్న యక్షరము క్రియావిభక్తి యనియు దానికి వెనుకనున్నవి యనుబంధ మనియు గ్రహించునది. ఒకటే యక్షర మున్నయెడల అది క్రియావిభక్తియే. పట్టికలలోని గుర్తులు. ప్ర. ప్రథమపురుష, మ. మధ్యమపురుష, ఉ. ఉత్తమపురుష, మహ. మహదర్థకము, మ-తి. మహత్యర్థకము, అమ. అమహదర్థకము. పైమూఁడింటికి నొకటే క్రియావిభక్తి యైనయెడల 3 అంకెగుర్తు. ఏ. ఏకవచనము, బ. బహువచనము. క్రియావిభక్తులు చేర్చి క్రియాపదములు గూడ నుదాహరింపఁబడును.

౧. భూతకాలక్రియావిభక్తులు.

పురుష-మహదా.		క్రియావిభక్తులు ఏ	బ	క్రియారూపములు ఏ	బ
ప్ర.	మహ.	ఎను	రి	వచ్చెను	వచ్చిరి
,,	మ-తి.	ఎను	రి	వచ్చెను	వచ్చిరి
,,	అమ.	ఎను	ఎను	వచ్చెను	వచ్చెను
మ.	3	తివి	తిరి	వచ్చితివి	వచ్చితిరి
ఉ.	3	తిని	తిమి	వచ్చితిని	వచ్చితిమి

౨. అద్యతనభూతకాలక్రియావిభక్తులు

ప్ర.	మహ.	నాఁడు	నారు	వచ్చినాఁడు	వచ్చినారు
,,	మ-తి.	నది	నారు	వచ్చినది	వచ్చినారు
,,	అమ.	నది	నవి	వచ్చినది	వచ్చినవి
మ.	3	నావు	నారు	వచ్చినావు	వచ్చినారు
ఉ.	3	నాను	నాము	వచ్చినాను	వచ్చినాము

౩. వర్తమానకాల క్రియావిభక్తులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్ర. మహ.	ఉన్నాఁడు	ఉన్నారు	చేయుచున్నాఁడు	చేయుచున్నారు
,, మ-తి.	ఉన్నది	ఉన్నారు	చేయుచున్నది	చేయుచున్నారు
,, అమ.	ఉన్నది	ఉన్నవి	చేయుచున్నది	చేయుచున్నవి
మ. 3	ఉన్నావు	ఉన్నారు	చేయుచున్నావు	చేయుచున్నారు
ఉ. 3	ఉన్నాను	ఉన్నాము	చేయుచున్నాను	చేయుచున్నాము

౪ భవిష్యత్కాలక్రియావిభక్తులు.

ప్ర. మహ.	కలఁడు	కలరు	కోరఁగలఁడు	కోరఁగలరు
,, మ-తి.	కలదు	కలరు	కోరఁగలదు	కోరఁగలరు
,, అమ	కలదు	కలవు	కోరఁగలదు	కోరఁగలవు
మ. 3	కలవు	కలరు	కోరఁగలవు	కోరఁగలరు
ఉ. 3	కలను	కలము	కోరఁగలను	కోరఁగలము

౫ తద్ధర్మాద్యర్థక క్రియావిభక్తులు.

ప్ర. మహ.	ను	దురు	చేరును	చేరుదురు
,, మ-తి.	ను	దురు	చేరును	చేరుదురు
,, అమ	ను	ను	చేరును	చేరును
మ. 3	దువు	దురు	చేరుదువు	చేరుదురు
ఉ. 3	దును	దుము	చేరుదును	చేరుదుము

౬ తద్ధర్మార్థక క్రియావిభక్తులు.

ప్ర. మహ }	ఎడును	ఎదరు	చేరెడుఁ	చేరెదరు
,, మ-తి }	ఎడిని		చేరెడిన్	
,, అమ	ఎడును	ఎడును	చేరెడున్	చేరెడుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అమ	ఎకిని	ఎకిని	చేరెడిన్	చేరెడిన్
మ. తి	ఎదవు	ఎదరు	చేరెదవు	చేరెదరు
ఉ. తి	ఎదను	ఎదము	చేరెదను	చేరెదము

2 వ్యతిరేకతద్ధర్మార్థక క్రియావిభక్తులు.

ప్ర. మ	అఁడు	అరు	ఉండఁడు	ఉండరు
,, మ-తి	అదు	అరు	ఉండదు	ఉండరు
,, అ-మ	అదు	అవు	ఉండదు	ఉండవు
మ. తి	అవు	అరు	ఉండవు	ఉండరు
ఉ. తి	అను	అము	ఉండను	ఉండము

౮. ఆశీరాశ్యప్రార్థనార్థకములు.

ప్ర.	ఎడును	తను	కలిగెడిన్	కలుగుతన్*	
మ.		ము	డు	చేయుము	చేయుఁడు
మ.	విధ్యర్థకము.	ము	డు	చెప్పుము	చెప్పుఁడు
ప్ర. మ	విధ్యర్థకము.	నది		వ్రాయునది	వ్రాయునది

ఈక్రిందివి వ్యతిరేకప్రార్థనార్థకములు

మ.	అకుము	అకుఁడు	ఆడకుము	ఆడకుఁడు

---

* ఎడును-తను అనురూపములు ప్రాచీనకావ్యములఁ గనవచ్చును. ,, దీవన కిడమయ్యెఁగాతయు గావుతయు-ను జెనఁగులఁగుగలనం ద్రుమహీన్ | శ్రీవెలఁగెడమధి పుఁడు మే। ల్గావించుసుగాత మేలుగావుత ననఁగన్ " అనుకేతనాఖ్యనిపద్యము ముద్రణములో మారిపోయినది. అయ్యెడమ+అని=అయ్యెడమని, కావుతము+అని= కావుతమని, తత్సర్గముక కచ్చుతో గలియునపుడు మూర్ధన్యాగమ మగును. అయ్యెడమ+అని=అయ్యెడమని, అయ్యెడమనియు రెండు రూపము లగును. ఇవి తాళపత్రగ్రంథము లందు గనవచ్చును. ప్రాచీనసంప్రదాయసిద్ధములైనయీరెండును క్రమముగా ప్రత్యంతములుగా మారిపోయి-ఎడున్-తన్-అనురూపములను దాల్చి నవి. ఈమార్పునుబట్టి చిన్నయసూరి ,, ఎడు-త-లను తెలుగునకు చ్చుపరమగునపుడు ప కారంబగు " నను సూత్రము కల్పించెను. అర్వాచీనసంప్రదాయమునుబట్టి నేను దీనిని పైవిధముగా విధించితిని..

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈక్రిందిది ఉభయప్రార్థనార్థకము

ఉ. దము వ్రాయుదము

వ్యతిరేకార్థక క్రియావిభక్తులు తద్ధర్మమునందును ప్రార్థనార్థమునందును గలవు. తక్కిన వానియందు లేవు

క్రియావిభక్తుల వివరము

నొకటి యేకపట్టికలలోని మధ్యమోత్తమ పురుషవిభక్తులును ఎనిమిదవపట్టికలోని యన్నియును మహదమహన్మహాత్త్యర్థములందు సమానముగా నుండును. ౧-౫-౬. పట్టికలలోని ప్రథమపురుష విభక్తులు మహన్మహాత్త్యర్థములందు ఏకవచనబహువచనములలో నొకటిగానే యుండును. మఱియు నందలియేకవచనవిభక్తులే అమహదర్థమున నేకవచనబహువచనము లగును. ౨-౩-౪-౭-పట్టికలలోని ప్రథమపురుషైకవచనవిభక్తులు మహాత్త్యర్థమునందు నమహదర్థమునందు నొకటియగును. బహువచనవిభక్తులు మహాన్మహాత్త్యర్థముల నొకటియగును. ఎనిమిదవపట్టికలోని పుప్వ్యగుర్తుగలవాని కేకవచనబహువచనభేదము లేదు.

భూతకాల క్రియాపదముల రూపనిష్పత్తి

సూ:—భూతకాలక్రియావిభక్తులు పర మగునపుడు ధాతువులతుది యచ్చునకు 'ఇ' వర్ణక మాదేశ మగును. ౧౦

ఉదా:—చేరు + ఎను, చేసు + నాడు - ఇకారాదేశము - చేరి - ఇట్లు, పోషించి-వ్రాయించి-సంధిల్లి-విని-పాడి- మొద—

సూ:—ఎకారాదిప్రత్యయములు పర మగునపుడు అన్వాదులకు పద్వాదులకుఁ దక్కఁ దక్కిన ధాతువుల ఇకారమునకు సంధి నిత్యము. ౧౧

ఉదా:—చేరి + ఎను = చేరెను, ఇట్లు పోషించెను- పాడెను- మొ—అన్వాదిపద్వాదుల ఇకారమునకు సంధి వైకల్పికము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—అనెను-అనియెను-పడెను-పడియెను - సంధిలేనిచో యకార
మాగమము-అను-కొను-తిను-కను-విను-మను-చను-అన్వాదులు
-పడు-చెడు-ఇడు-తగు-నగు-పడ్వాదులు.

చేరెను-చేరిరి, చేరినాఁడు-చేరినారు-ఇట్లే ౧-౨-పట్టికలలోని క్రియావిభక్తులను జేర్చుకొనునది.

చేయు మొదలగు యువర్ణాంతధాతువులకు ఇకారాదేశము చేయఁగా, చేయ్+ఇ=అనియగును. అ. ప్ర. ౧౫ సూత్రముచే సకారాదేశము-చేసి- చేసెను- చేసినాఁడు- మొద—లక్కిన రూపములను ౧-౨-పట్టికలలోని యుదాహరణములనుబట్టి గ్రహించునది.

రెండవపట్టికలోని భూతకాలక్రియ లెట్లు వచ్చెనో క్రియాన్యవిశేషణసందర్భమునఁ దెలుపఁబడును. ఇవి మొదటిపట్టికలోని వానివలె మిక్కిలి పూర్వము జరిగినవిషయమును దెల్పక యిప్పటికిఁ గొంచెము పూర్వము జరిగిన విషయమును బోధించును. అందుచే వీనికి "అద్యతనభూతకాలక్రియలు" అనుపేరు పెట్టితిమి. వచ్చెను-ఇచ్చిరి-చెప్పితిమి- మొదలగువానికి బదులుగా వచ్చినాఁడు-ఇచ్చినారు-చెప్పినాము- మొదలగు రూపములే వాడుకలో నెక్కువగా నున్నవనుట విదితము-ఇందు వచ్చినాఁడు-వచ్చినారు-వంటిరూపములు ప్రథమపురుషక్రియలుగా నెల్ల కావ్యములఁ గనవచ్చును. ఇప్పుడు మధ్యమోత్తమపురుషక్రియలకుఁ బ్రయోగములు—

చల్లనిచూపు చూచి యిట్లు సంగతులై చనుదెంచినారు (వీరు), అడవిలో గొల్లమందలయందు పెరిగినారు (వీరు) హరి-పూ—మీ రేయేగిరులఁ జూచినా? రేయేతీర్థములందు, మను—కలి మిచ్చినావు కేశవు, అప్పక—వనాంతరవాసము చెందినావు (సీతనుగూర్చి) ఉ-రా—భీ: లిత్యాగంబొనరించినా నను నక్కృతుండు, కళా—మీ రిద్దఱ్ప్రసన్నముగ న్నారా పాండవులఁ జూచినారా, విజ—చూచెదనని వచ్చినాను సుదతి నిన్నున్, హంస—దమవుకొన్నా మంచు జటచెప్పు, కువల—చంచలింప [illegible] —అయ్యా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రొకక్కడనుండి యిక్కడికి తీర్థంబు విచ్చేసినా। కియ్యాజ్ఞాసన, ఉ-రా—పొలం తుకలం గూడి క్రీడసం బోయినావా, పట్టాభి—ఇత్యాను లనేకములు గలవు. చను దెంచినవారను-ఇచ్చినవాటవు-చెందినదానవు-చను వుకొన్నవారము - వంటివిశేషణ రూపములు పైవిధముగాం గ్రియారూపములతు మారినట్లును, ధవిబహుకాలముక్రింద టనే కావ్యములం బ్రయుక్తము లయినట్లును తెలియుచున్నది గావున శబ్దసంస్కా రము ననుసరించి వచ్చిన యీప్రయోగములనుబట్టి అద్యతనభూతకాలక్రియానిర్వచన మావశ్యకమైన దని తెలియునది.

ఉండుధాతువు వర్తమానార్థకరూపములు

ప్ర. పు. ఉన్నాండు-ఉన్నారు, ఉన్నది - ఉన్నారు, ఉన్నది-ఉన్నవి.
మ. పు. 3. ఉన్నావు - ఉన్నారు, ఉ. పు. 3 ఉన్నాను-ఉన్నాము.

ఇవి వర్తమానార్థముకంటె భూతార్థమునే యధికముగాం జెప్పుచున్నవి. "నిన్న సభ జరిగినపుడతం డున్నాండు నేనున్నాను" పైరూపములకుం గేవలవర్తమానార్థకత్వము లేదనుటకు "ఉంటు న్నాండు-ఉంచున్నాను" వంటివ్యావహారికరూపములే నిదర్శనము.

ఉండుధాతువునకుం దక్కినకాలములందు తక్కినధాతువులకు వలెనే క్రియారూపములు గలవు.

ఉదా:—ఉండెను-ఉండిరి-ఉండంగలండు-ఉండును-ఉందుము - మొద—

'ఉండుట' యర్థముగల 'కలుగు' ధాతువువర్తమానార్థక రూపములు.

ప్ర. పు. కలండు-కలరు, కలదు-కలరు, కలదు-కలవు.

మ. పు. కలవు-కలరు, ఉ. పు. కలను-కలము.

ఉండుధాతువురూపములకువలెనే వీనికిని భూతార్థకత్వము గూడం గలదు. ఈధాతువునకు-పుట్టుట-కూడుట-పొందుట- మొదలగు నర్థములందు తక్కినధాతువులకువలెనే క్రియారూపము లగును.

ఉదా:—కలిగెను-కలిగిరి, కలిగినాండు-కలుగుచున్నాండు, కలుగం

గలండు-కలుగును-కలుగుము- మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పైనిజెప్పిన ఉండుధాతువునుండి పుట్టిన 'ఉన్న' వర్తమాన కాలక్రియావిభక్తులకును, కలుగుధాతువునుండి పుట్టిన 'కల' భవిష్యత్కాలక్రియావిభక్తులకును అనుబంధము లయిన వని గ్రహించునది.

సూ:—కలఁడు మున్నగురూపముల మధ్యస్వరము దీర్ఘ మగుటయుఁ గలదు. ౧౨

వారు సాధులు కాఁగలా రని వాని కానతియిచ్చె. ప్రభావ—వైత్యారి కాఁకోలు నీయాన గానన్నఁ గలావె యన్యులకు నీయంచత్ప్రభావోన్నతుల్, ఉ—రా-సకలమహిమలు నీనుపట్టికిని జేసి అంగలా వంగ లార్వఁ గుంగనయున, కలాఁడు-కలాను-సమీర— మొ—

వర్తమానకాలక్రియలరూపనిష్పత్తి

సూ:—వర్తమానకాలక్రియావిభక్తులు పర మగునపుడు ధాతువునకు 'చు' వర్ణ మాగమ మగును. ౧౩

ఉదా:—చేయు+చు+ఉన్నాఁడు=చేయుచున్నాఁడు-ఇట్లే చెయుచున్నది-చేయుచున్నాము-మొ—

సూ:—చువర్ణము పర మగునపుడు అన్వాదులఉకారమునకు లోపము ను నకారమునకు నిండుసున్నయు వైకల్పికము. ౧౪

ఉదా:—అను+చు+ఉన్నాఁడు-అంచున్నాఁడు-అన్చున్నాఁడు-అనుచున్నాఁడు-ఇట్లు విను-కొను- మొదలగువానికగును,చనుధాతువునకు మాత్రము కాదు.

భవిష్యత్కాలక్రియలరూపనిష్పత్తి

సూ:—భవిష్యత్కాలక్రియావిభక్తులు పర మగునపుడు ధాతువునకు 'అన్' వచ్చును. ౧౫

ఉదా:—కోరు+అన్+కలఁడు=కోరఁగలడు- ఇక్కడ ద్రుతమునకు సంశ్లేషము రాదు. ఇట్లు కోరఁగలదు-వినఁగలరు- చదువఁగలవు-కొనఁగలము- మొద—

అ. ప్ర.౧౧ సూత్రముచే నొప్పి మహత్పూజ్యధాతువులచేకా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రమునకు 'అన్' పర మగునపుడు వకారము వచ్చును. ఉదా:—
విలువఁగలఁడు-నిలువఁగలరు-కొలువఁగలను- మొద.— హెచ్చు మొదలగు వానికి రాదు. హెచ్చఁగలదు. మెచ్చఁగలవు-మొద—

భారతాది ప్రాచీనగ్రంథములందు 'కలఁడు' మున్నగు రూపములు భవిష్యత్కాలసూచకములుగాఁ గనఁబడవు. కలఁడు-కలరు-కలను-మొదలయినవి స్వతంత్రములై యన్వయించును. పరశురాముఁ డొండె వాసుఁ డొండె...ఒరులు గలరె కర్ణునోర్వ" భీముఁడొండె బలదేవుఁడొండెఁ గా కొరులు శల్యు నోర్వఁగలరె? అనుచోట్ల ఓర్వఁజాలువారా యనునర్థ మగును. ఇంద్రునట్ల నీవు భోగము లనుభవింపఁ గలవు, అనుచోట నీవనుభవించుటకు భోగము లున్న వని యర్థ మగును, తిక్కనామాత్యుఁడు శాంతిలో "చేసినది చేయుచున్నది సేయవలయు, నది యనంగల కార్యంబులందు—" అనుచోట భవిష్యదర్థమందు 'కల' యుపయోగింపక 'వలయు' ఉపయోగించి యున్నాఁడు. కేతనామాత్యుఁడు "పలుకును-పలుకుదురు" మొదలగు వానిని భవిష్యత్కాలక్రియలకును, అడిగెడున్-అడిగెదరు, మొదలగువానిని వర్తమానకాలక్రియలకు నుదాహరించెను. ఆతనిలక్షణములో తద్ధర్మకాలక్రియలు వేఱుగా లేవు. వీనింబట్టి చూడఁగా, 'కల' భవిష్యత్కాలసూచకము గా దని తోఁచుచున్నది.

తద్ధర్మాద్యర్థక క్రియాపదములరూపనిష్పత్తి

సూ:—ధాతువులకు అయిదవ యాఱవ యేడవ పట్టికలలోని క్రియావిభక్తులు చేరుటచే తద్ధర్మాద్యర్థకక్రియ లేర్పడును. ౧౬

ఉదా:—పోవు+ను=పోవును-ఇట్లు పోవుదువు-పోవుదును-మొద—
వచ్చు+ఎదన్=వచ్చెదన్-వచ్చు+ఎదరు=వచ్చెదరు- మొ—
చేయు+అఁడు=చేయుఁడు-ఇట్లు చేయవు-చేయను - మొద—

అ. ప్రి. ౧౫ సూత్రముచే సకారాదేశము చేయఁగా చేసెదన్-చేసెడిన్-చేసెదరు-చేసెదము-మొదలగు రూపము లగును.

ఎనిమిదవపట్టికలోని యుదాహరణములను బట్టి యాశీరాద్యర్థకక్రియలరూపనిష్పత్తి నూహించువది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తద్ధర్మక్రియల యుపయోగము

ధాతువుయొక్క ధర్మము గలది యనియు, మూఁడు కాలముల యొక్క ధర్మము గలది యనియు, తద్ధర్మశబ్దమునకు వ్యుత్పత్తులు గలవు. ఆదిశబ్దముచే తాచ్ఛీల్య సంభావనా సంప్రశ్న సాతత్యాద్యర్థములును చెప్పఁబడును. ప్రాచీనకావ్యప్రయోగములను జూడఁగా అయినపట్టికలోని క్రియలు భూతార్థమందు మిక్కిలి తక్కువగాను వర్తమానభవిష్యదర్థములందు వెలుచుగాను గనవచ్చును. ఆలినపట్టికలోనివి వర్తమానభవిష్యదర్థములందు తక్కువగాను వర్తమానసామీప్యములం దెక్కువగాను గనఁబడును. ఏడవపట్టికలోనివానికి మూఁడుకాలములందు ప్రయోగములు గలవు. కొన్ని యుదాహరణములు—

భూతా:—నీకీపద్యము వచ్చునా? వచ్చును. దీనియర్థము తెలియునా? తెలియును—
,,ద్యూతక్రీడకుఁ గొండొక నేర్చున్—[నేర్చియున్నాను] భార—వాసవిహూప
చిహ్నములవార్తలు మున్నవి యుండుసుంగదా,—విజ

వర్తమా:—నీరు లవి పొందుసుతులకు నెఱతు నేను, పెఱచుటకుఁ దోడుగా—
ఏ పెల్ల పొద్దు నామొదలోనఁ దలఁతు నీయభిప్రాయంబు—భార,—

భవిష్య:—అప్పుడుపుడుఁ డేగు, హింస చేసినవారలయేగుగతికి—భార—

వర్తమా:...ఎందుండి వచ్చెదు. ఎందుల కేగెదు—నాకు వినుమించికొనివచ్చుచూ
డేల నడిచె దీవు—భార—

భవిష్య:—దీనికి మోఁద తెచ్చుది నాకుఁ జెల్లముగఁ జెప్పుఁడు తీర్చెద—భార—
నొదలిక్కాఁ డిమ్ములనున్నచంద మేర్పడఁ జెలిపెద నేతెమ్మకొన్నిదివసంబు
లకుఁజా, దశ—వర్తమానసామీ—నిన్ను వధించి యిస్యనము నెట్టనఁ జేసెద
నిర్భయంబుగా—నీయుక్కను దీరము చూచెదఁ జక్క నిలుము—భార—

త్రికాల—ఎఱుఁగు పెల్లధర్మములకు నెంతుఁ బెద్ద యంద్రు—భార, మొద—

తద్ధర్మ—ఇల్లాలు వంట వండును. తచ్ఛీల—పువ్వు వికసించును. సంభావ—ఇపుడు
వాఁడు వచ్చును. సంప్రశ్న—వారు ఎత్తురా? సాతత్య—వాయువు సర్వత్ర
వ్యాపించును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భూత:—నలుగ గాన ఉపవనంబున, నత్తమా-పలుకదు సఖులతో లలితాంగి,గదిస్వ
నంబనకాని నళినదళ నేత్ర వరియింపద బ్టె-భార—

ధాతుస్వరూపనిరూపణము-స్వార్థక ధాతువులు

సూ:—తత్సమాచ్ఛికభేదమున ధాతువులు రెండువిధములు. ౧

సూ:—సంస్కృతము లైనకొన్ని నామములును ధాతువులును ఇంచు
ఇల్లు-చేరుటచేఁ తత్సమధాతువు లగును. ౨

సూ:—ఇంచు-ఇల్లు-ఇంప్-పర మగునప్పుడు అచ్చులకు సంధి యగును

ఉదా:—నుతి-నుతించు, కరుణా-కరుణించు, శయన-శయనించు, సంధి
సంధిల్లు, భజ్-భజించు, రచ్-రచించు, మొద—

సూ:—కొన్ని సంస్కృతము లైననామములకును ధాతువులకును
ఆచ్ఛికధాతువులకును ‹ఇంచు' పర మగునప్పుడు ‹ఇయ్'వైకల్పిక
ముగా నగును. ౪

ఉదా:—(స్తుతి-) స్తుతియించు-స్తుతించు, (వస్-) వసియించు-వసించు
గుణియించు-గుణించు, సృజియించు-సృజించు; నుతియించు
నుతించు, స్మరియించు-స్మరించు, స్పృశించు, రచియించు
రచించు; నగు-నగియించు-నగించు-మొ—

సూ:—‹ఇంచు' పర మగునప్పుడు సంస్కృతధాతువులతుది-ఇ-ఉ-ఋ-వర్ణ
ములకుఁ గ్రమముగా-అయ్-అవ్-అర్. ఆదేశము లగును. ౫

ఉదా:—జి-జయించు, స్రు-స్రవించు, లూ-లవించు, హృ-హరించు
తౄ-తరించు, ఇట్లు ధృ-ధరించు-భరించు-స్మరించు-మొద—

సూ:—ఇంచు-ఇల్లు-పర మగునప్పుడు సంస్కృతధాతువులఉపధావర్ణము
లైన-ఇ-ఉ-ఋ-అనువానికిఁ గ్రమముగా-ఏ-ఓ-అర్-బహుళము
గా నాదేశ మగును. ౬

ఉదా:—భిద్-భేదించు-భేదిల్లు, పుష్-పోషించు, వృధ్-వర్ధిల్లు-వృత్-
వర్తించు, ఇట్లు ఛేదించు-మోహించు-ద్వేషించు-బోధించు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వర్షించు-హార్షించు- మొద——బహుళ మనుటచే సృజికి రాదు-సృజించు. ఉపసర్గపూర్వమునకు వచ్చును. విసర్జించు-

సూ:——భ్వాదులు కొన్ని యుపసర్గలం గూడి తెలుఁగునఁ బ్రయోగింపఁబడును. ౨౩

ఉదా:——అనుభవించు-పరిభవించు-ఆలోచించు-విలపించు-అనుకరించు-ఆకర్షించు-సంతోషించు-ఆలోకించు- వ్యతిరేకించు-సంకోచించు సందేహించు-వికసించు- ప్రకాశించు మొదలయినవూహ్యములు

సూ:——రంజాదులకు స్వార్థమున ‹ఇల్లు' చేరును. ౨౪

ఉదా:——రంజిల్లు-భాసిల్లు-విలసిల్లు-రాజిల్లు-వర్ధిల్లు-

సూ:——ఇల్లుతోఁ గూడిన తత్సమాచ్ఛిక ధాతువులు అకర్మకములగును. ౨౫

ఉదా:——భేదిల్లు-కంపిల్లు-రంజిల్లు; విలసిల్లు-సంధిల్లు-తారసిల్లు-ఓరసిల్లు దురపిల్లు-సంతసిల్లు-మొద——

సూ:——కొన్నియాచ్ఛికనామములకు స్వార్థమందు ‹ఇల్లించు' లాగమము లగును. ౨౬

ఉదా:——సంతోస-సంతోసిల్లు, తెలుఁగు- తెలిఁగించు-ఇట్లు-పయనించు-సంతసించు-సంతసిల్లు-కౌఁగిలించు-కనికరించు- మొ——

సూ:——స్వార్థమందు ‹ఇల్లించు'లతోఁ గూడినయాచ్ఛిక ధాతువులును కొన్ని గలవు. ౨౭

ఉదా:——తాలించు-సడ్డించు-ఓసరిల్లు - తత్తఱిల్లు-పంకించు-ఆరగించు-ఉగ్గడించు—ఆలకించు- మొద——కొన్నియనుటచే ‹ఇల్లించులు' లేనిస్వార్థక ధాతువులే యధికముగాఁ గల వని తెలియునది.

ఉదా—వండు-తిను-పాడు-ఉండు-వచ్చు-తగు- తోఁచు-మొద——‹ఇల్లు తుదఁ గల వన్నియును స్వార్థకములే యగును.

సూ:——కొన్ని తత్సమాచ్ఛికములకు ఇల్లించులు- పర మగునపుడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

'గు'వర్ణము బహుళముగా నాగమ మగును. ౨౮

ఉదా:---చిత్తగించు-అడ్డగించు-బోరగిల్లు- సన్నగిల్లు-ప్రాంతగిల్లు-చెమ్మగిల్లు-పంతగించు-ఓరగించు; కోపగించు -కోపించు, ఒప్పగించు-ఒప్పించు-పల్లగించు-పల్లించు-మొద---

సూ:---'గు'వర్ణాగమము వచ్చునపుడు కొన్ని ధాతువులఉకారమునకు అకారము బహుళముగా నగును. ౨౯

ఉదా:---చేరు-చేరగిల్లు, ఒప్పు-ఒప్పగించు, తేలు-తేలగిల్లు, ఒత్తు-ఒత్తగిల్లు-బహుళమనుటచే దీని కికారము నగును. ఒత్తిగిల్లు-

సూ:---'ఇల్లు'ద్విత్వలకారము బహుళముగా లోపించును. 30

ఉదా:---రంజిలు-రంజిల్లు, చేరగిలు-చేరగిల్లు-మొ---బహుళ మనుటచే విలసిల్లు-సంతోసిల్లు-మున్నగు కొన్నిటి కీకార్యము రాదు.

సూ:---కొన్ని యాచ్ఛికధాతువులనడిమి ఉకారము వైకల్పికముగా లోపించును. 3౧

ఉదా:---కల్గు-కలుగు-మున్గు-మునుఁగు, నేర్చు-నేరుచు, ఎదుర్చు-ఎదురుచు, మొద---కొన్ని యనుట అతుకు-పిదుకు-కొలుకు-చదువు-మొదలగువానియందు లోపము రాదనుటకు. ఇది వాడుకనుబట్టి తెలియునది.

ప్రేరణార్థక ధాతువులు

సూ:---తత్సమాచ్ఛికముల కెల్ల ప్రేరణంబున 'ఇంచు' ఆగమమగును, 3౨

తత్సమధాతువులు స్వార్థేంచుతోఁ గూడినవి యిచ్చట గ్రాహ్యములు.

సూ:---ప్రేరణేంచు పర మగునపుడు వెనుక నున్న యేచకారమున కైనను పకారము బహుళముగా నగును. 33

ఉదా:---పోషించు-పోషింపించు, చూచు-చూపించు, నేర్చు-నేర్పించు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొలచు-మొలపించు, ఇచ్చు-ఇప్పించు; పండు-పండించు, కోయు-కోయించు, పాడు-పాడించు, మొద—ప్రకారము మెచ్చునకు రాదు. మెచ్చించు-మెచ్చునకు వైకల్పికము-మెప్పించు-మెచ్చించు, ఈరూపమే పూర్వమందు వాడఁబడినది 'మెప్పించు' అర్వాచీనము.

"మెచ్చించినయాజగజెట్టియితఁడె—చేసినలిం గ్రాలఁగఁ గ్రీడసల్పినను మెచ్చించున్ సుదిన్—భార, మెచ్చించెదవే నపుడు నిన్ను సేబాసంచున్—హర—

ఇట్లు విధి యున్నను తత్సమములమీఁదఁ బ్రేరణేంచు సర్వత్ర శ్రావ్యము గాదు. హరింపించు-గణింపించు-వంటి ప్రయోగములును గనరావు.

సూ;—ప్రేరణేంచు పర మగునపుడు కొన్ని తత్సమాచ్ఛికముల స్వార్థేంచు లోపించును. ౩౮

ఉదా:—రంజించు+ఇంచు= రంజించు= ఇట్లు భేదించు-సంధించు-మేళగించు-మొద—

సూ:—ప్రేరణార్థకము లైన-ఇంచు-చు-పు-లమీఁదఁ బ్రేరణేంచు వచ్చుటయుఁ గలదు. ౩౯

ఉదా:—అగు-కావించు-కావింపించు, చదువు-చదివించు-చదివింపించు, పూడు-పూడుచు-పూడిపించు, నేర్చు-నేర్పు-నేర్పించు-

సూ:—ఇకారాదిప్రత్యయములును ఏకారాదిక్రియావిభక్తులును పర మగునపుడు ధాతువులతోలియచ్చుమీఁది ఉకారమునకు ఇకారము బహుళముగా నగును. ౪౦

ఆగమప్రేరణార్థకము లైన-పు-చు - వర్ణములతోఁ గూడినవి కూడ నిందు చేరును. ఈసూత్రము అవ్యయములు క్రియలు క్రియాజన్యవిశేషణములు మున్నగు వాని యూపనిష్పత్తికిఁ గూడ నుపయోగించును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—కడుగు-కడిగించు, మానుపు-మానిపించు, విడుచు-విడిపించు; అడుగు-అడిగి-అడిగెను-అడిగెడు-అడిగిన-చదివించెదవు - పిలిపింపుము- మొద—బహుళ మనుట ఇకారము రానిపూర్వప్రయోగములు గల వనుటకు—

ఉదా:—నిగుడు-నిగుడి-నిగుడించు, వెలుఁగించెదవు-మగుడించెను- వినుపించు కనుపించెను-కానుపింపక-ఎఱుఁగించిన-పిలుపించు- వంటి ప్రయోగములు వ్రాఁతపుస్తకములందును ప్రాచీనముద్రణములందుఁ గూడఁ గలవు. ఈరూపములు తరువాత-నిగిడి-వెలిఁగించి-యనురీతిని-మాఱినవి-ఇవి యర్వాచీనములు.

సూ:—పూను మొదలగు వానికిఁ బ్రేరణమున-చు-ఇంచు-లాగమమగును. 32

ఉదా:—పూను-పూనుచు-పూనించు, ఇట్లు తేలుచు- తేలించు, కదలుచు-కదలించు- విదుల్చు-విదిలించు, మగుడుచు-మగిడించు, మొదలయినవి.

సూ:—పగులు మున్నగువానికి 'చు' వర్ణ మాగమ మగును. 33

ఉదా:—పగులు-పగులుచు, ఇట్లు మెదలుచు-వినుచు-మానుచు-మనుచు-విదురుచు- మొద—మానుపు-మనుపు - అనియు నగును. ఇకార మాదేశ మగుచో-పగిల్చి-వినిపించెను- మొదలగురూపము లగును.

సూ:—కను మొదలగువానికిఁ 'బ్రేరణేంచు పర మగునపుడు 'పు' వర్ణ మాగను మగును. 34

ఉదా:—కను+పు+ఇంచు=కనుపించు-ఇది పూర్వరూపము-ఇకారాదేశమున నర్వాచీనరూపము కనిపించు-ఇట్లు కాను-తిను-విను-కొను- మొద—

సూ:—ప్రేరణమునఁ గొన్ని ధాతువులకు-ఇంచు-చు-పు - వర్ణకములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యథాప్రయోగముగా నగును-చు-పు-పర మగుచో ధాతువుల తుదివర్ణములు యథావ్యవహారముగా లోపించును. ౪౦

ఉదా:—అడఁగు-అడఁగించు-అడఁచు, ఆఁగు-ఆఁగించు-ఆఁపు, ఇట్లు కుడిపించు-కుదుపు, తొలఁగించు-తొలఁచు, (పాయు) పాచు-పాపు, ఉడిగించు-ఉడుపు, కదలించు-కదపు, మెదలించు-మెదపు, (చాఁగు) చాఁచు-చాఁపు, (ఊఁగు) ఊఁచు-ఊఁపు, చూపు-చూపించు, మేపు-మేపించు- మొద—

సూ:—'చు' వర్ణకము పర మగునపుడు-ఆడు-ఓడు-కూడు-ధాతువుల డకారమునకు రేఫ మగును. ౪౧

ఉదా:—ఆరుచు-ఓరుచు-కూర్చు-ఇంచు పర మగుచో, ఆడించు ఓడించు-కూడించు-

సూ:—కొన్ని యువర్ణాంతధాతువులకు-చు-పర మగుచో యువర్ణలోపమును వెనుకటి ఇకారమునకు ఉకారమును బహుళముగా నగును. ౪౨

ఉదా:—బిగియు-బిగుచు, తడియు-తడుపు, తెలియు-తెలుపు, మొద— బహుళమనుటచే బిగించు-బిగియించు-అనుచో 'ఇంచు' పర మగునపుడును 'యు' లోప మగును.

ప్రాచీనకాలమున అకారమధ్యమైన 'కలయు' 'కలియు'గా మాఱినది. కలసి-కలపెను-కలయఁదిరిగి-మున్నగురూపములు భారతాదులందు గలవు. ఇది వాడుకలో ఇకారమధ్యమముగా మాఱి, కలిసి-కలిపి-కలిపెను.కలుపు-కలిపించు-మున్నగురూపములతో గ్రాంథికమైనది. ఇట్లు అకారమధ్యము లైన కొన్ని ధాతువులు ఉకారమధ్యములుగాను మాఱి గ్రాంథికము లైనవి. ఉదా—నడచు-నడుచు-మొ— ఇట్లే సకర్మక మైన 'కురియు' ప్రేరణరూపము కురియించు. ఇది యిపుడు కురిపించుగా మాఱినది. ఇట్లే ప్రేరణరూపములందు బహు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భేదములు కనవచ్చును. వానిని శిష్టవ్యవహారము ననుసరించి ప్రయో
గింపవలెను.

సూ:—ప్రేరణమున చెఱునకు-చు-పు-లును, పఱునకు-చు వర్ణకము
. నాగమము లగును-అగుచో డకారమునకు శకటరేఫము
వచ్చును. ౪౩

ఉదా:— చెఱుచు-చెఱుపు, పఱుచు-పఱు తుదఁ గలవానికి నగును.
వెలుపఱుచు-చొప్పఱుచు- తేటపఱుచు- విశదపఱుచు- మొద-

సూ:—ఇంచు పర మగుచో వెలువడు-చొప్పడు-ల డకారమునకు
రేఫ మగును. ౪౪

ఉదా:— వెలువరించు—చొప్పరించు.

సూ:—రావించు మొదలైనవి యథాప్రయోగముగా గ్రాహ్యములు

ఉదా:—వచ్చు-రావించు, అగు-కావించు, ఉండు-ఉనుచు-ఉంచు,
పోవు-పుచ్చు,- పనుచు - పంచు - పంపు- - అనుచు - అంచు
అనుపు-అంపు-పంపించు-అంపించు-పోవుధాతువునకు ౧౧ రూప
ములుకలవు. ఇచ్చు-ఇప్పించు, చచ్చు-చంపు-చంపించు, నిలు
చు-నిలుపు-నిలువరించు, చినఁగు-చించు-చింపు, తిరుగు-త్రిప్పు
తిప్పు, చొచ్చు-చొనుపు-నొప్పించు, నొచ్చు-నొంచు-నొంపి
చు-నొప్పించు, తెగు-తెంచు-తెంపు-త్రెంచు, తునఁగు-తుం
చు-త్రుంచు, పెరుగు-పెనుచు-పెంచు, దిగు-దించు-దింపించు,
(మోఁకాలు) మోఁకారించు - మోఁకఱిల్లు- మోఁకటించు,
(కేక) కేకరించు, (వ్రక్క-) వ్రక్కలించు, (పలవరము) పల
రించు (విన్నపము) విన్నవించు (ఆలక్షించు) ఆలకించు-ఆలిం
చు, తలఁగు (అంతర్భావితప్రేరణము) కొన్ని తత్సమముల
గూడఁ గలవు-ఆజ్ఞాపించు-విజ్ఞాపించు, స్థాపించు, వర్తమాని
చు-ఇట్లనేకములు ప్రేరణమునందు రూపభేదము నొందిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రొత్తగాఁ గలిసినవియుఁ గలవు వీనిస్వరూపము లెఱుఁగుటకు వాడుకయే శరణము. ప్రేరణార్థకము లెల్ల సకర్మకములు.

సూ:—కోరు మొదలగు కొన్నిటికి ప్రేరణార్థకప్రత్యయము రాదు.

ఉదా:—కోరు-వేఁడు-మీఱు-చను-కసరు - కొసరు-ఇది యాకృతిగణము-పఁగుధాతువునకు 'పఁగించు' రూపము ను నన్నయార్యుఁడు ప్రయోగించెను.

శబ్దపల్లవధాతువులు

సూ:—ధాతు నామావ్యయములతుదఁ జేరి కొన్ని ధాతువు లర్థాంతరములను దెల్పును. అవియే శబ్దపల్లవము లనఁబడును. ౪౭

ఉదా:—కొంపోవు-పర్వడు-ఆపోవు-తలపోయు-వెలువడు - కూర్పుండు నిలుచుండు-పరుండు-పన్నుండు-అలముకొను, విజయముచేయు-విజయంచేయు-విచ్చేయు-వేంచేయు - ఈయకొను - ఈకొను - రక్కొను-మేలుకొను-మేకొను-మేలుకను - అరిగొను - ఈఁచఁబోవు-ఇగ్గలాడు-ఈడేఱు-తగవులాడు-కుతకుతలాడు - ఉల్లసమాడు-ఉరియాడు-పాటాఱు - ఐదుపదిసేయు - కనుఁబ్రాము - ఏపారు-కైసేయు-కైవ్రాలు-చేపట్టు-చేమోడ్చు-చెరలాడు-ఎఱగొను-చక్కఁజేయు-ఎత్తువెట్టు-చవిగొను-మొద—ఇట్టి వసంఖ్యములుగా నున్నవి. వీనిరూపములనుబట్టియే ఆగమాదేశలోపాదులు గ్రహింపనగును.

సూ:—అగు మొదలగుకొన్నిటికి 'తెంచు'అనుప్రయుక్త మగును దానితకారము దకార మగును. ౪౮

ఉదా:—అగుదెంచు-పోవుదెంచు-నెగయుదెంచు

సూ:—వచ్చుట యనునర్థమున అరుగు మొదలగువానికి 'తెంచు' అనుప్రయుక్త మగు,ననుచో ధాతువుతుదివర్ణము వైకల్పికముగా లో[illegible] [illegible] దకార

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మగును. ౪౯

ఉదా:—అరుగు-అరుదెంచు, ఏఁగు-ఏతెంచు, చనుదెంచు-మొద—
ఇప్పటికవులు కొందఱు వెళ్ళుటయనునర్థమున ఏతెంచు-చనుదెంచుధాతువు లుపయోగించుచున్నారు. అది తగదు.

సూ:—ద్విత్వమువిూఁది "తెంచు"తకారములకు ద్విత్వ మగును. తెంచు పర మగునపుడు చువర్ణము లోపించును. ౫౦

ఉదా:—చొచ్చు-చొత్తెంచు, పుచ్చు-పుత్తెంచు, వీచు-వీతెంచు. మొలచు - మొలతెంచు, నడచు - నడతెంచు, తోఁచు-తోఁతెంచు-మొద—

సూ:—క్రియాఫలము కర్తనుజెందుచో ధాతువునకు 'కొను'బహుళముగా ననుప్రయుక్త మగును. ఇదియే ఆత్మనేపద మనఁబడును. ౫౧

ఉదా:—వండుకొను - చదువుకొను- పుచ్చుకొను- వ్రాయించుకొను-మొ—బహుళమనుటచే క్రియాఫలముకర్తను జెందినను గొన్నిచోట్ల వైకల్పికముగ నగును. ఉదా వాఁ డిల్లు చేరెను-చేరుకొనెను. మొద—

సూ:—'కొను'పర మగునపు డెల్లధాతువులతుదిఉకారమునకు ఇకారము వైకల్పికముగ నగును. ౫౨

ఉదా:—వండికొనెను-వ్రాయించికొనెను-వ్రాయించుకొనెను. మొ—

సూ:—'కొను'పర మగునపుడు యువర్ణాంతధాతువులయకారమునకు సకారము బహుళముగా నగును. ౫౩

ఉదా:—చేసికొను-చేసుకొను-మొద—బహుళ మనుట యాసకాదేశము-ట-ను-పర మగునపుడు గూడఁ బూర్వకావ్యములఁ గనవచ్చుచున్న దనుటకు. యువర్ణాంతములకు ఇకారాదేశము నిత్య మని చిన్నయసూరి చెప్పెనుగాని పూర్వగ్రంథములందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉకారముతోడి రూపములు గనవచ్చుచున్నవి.

"బలుతోలుకుళ్ళాయిపై నిన్నగొల్సునా, జట్టి జంజెంబు వేసుకొని విల్లు, రంగ ఖంద—కోసుక తింటనో, శుక—చేసుక-తెలుసుక-రంగరా—వ్రాసుటకుం జరుగ్ఛజవిలాసము పూనినవేల్పు సత్య-ప్రోల్లాసము. రాజరా-చేసుటనో భవద్భాసురాంఘ్రి, వీరనా-మేసుటకుపక్రమింపఁగ! వ్యాసమహామౌని, శశి-సకునాడమ్మలన్నియుఁ జెల్ల మాను, హరి-స్వ-సుందరుఁడి: పుత్తోడఁ గలసుం బలసూదన భోగభాగ్యుఁడై, ద్రౌప—అసనము గడునడిగాఁ బోసుకొని, కవిజ-చ-రుకుచు మూర్ఛిలి తెలుసుక కళవళపడి లేచి, హంస—వేసుక-కోసుక-చేసుక-పెసు-కోట్ల నన్నవి.

సూ:—అనుప్రయుక్తమైన కొను ధాతువు క్త్వార్థక రూపమునకు -క-కు - అనునవి వైకల్పికముగా నాదేశములగును. అగుచో పూర్వమందున్న ఉకారమునకు ఇకారము రాదు. ౫౪

ఉదా:—ఎత్తుక-ఎత్తుకు, ఎత్తుకొని-ఎత్తికొని, తీసుక-తీసుకు, తీసుకొని-తీసికొని, మొద—"చండగతి నేగి యీమ్చుకు దండిప్పుకు కడఁగి" మూర్త-(వ్రాఁతప్రతి) పూర్వలాక్షణికు లెవ్వరును 'కొనునకు' వర్ణాదేశమును విధింపలేదు గాని హరికారికలలో "ఉత్తరస్య కొనో ధాతోః కం బుధాః కేఽపి దూచిరే" యనుసూత్రము గలదు. చేసుక-చదువుక-మొదలగు రూపములు లక్షణగ్రంథములందును పూర్వకావ్యములందును గూడఁ గనవచ్చుచున్నను చిన్నయసూరి కారూపము లిష్టములు గాకపోవుటచే ననుశాసనము చేయలేదు.

సారది తకారము గూడుక! సరి నేఁబది యాయె, అనంతు—టకారము వెట్టుక సంధిఁ జెందుఁ బ్రాణముతోడన్, అప్పక—గిరళం జెప్పుక క్రోలఁగాఁ దలఁచితే, రామా, వలఁ బడి చిక్కు-టొండె వల త్రచ్చుక పావుల గుండె, పంచల—శరభుల్ చుట్టుక ముమ్మురహూత్తమున, జైమిని—ఒగి నేను తల వొంచి యొం పెద్దు పెట్టుక, షట్చ—సుత్రాముఁ బట్టి యీమ్చుక వచ్చి, రాజశే—చెట్ట పట్టుక యేలికట్టిదిట్ట, ఆం-భా-అహం కారము మీఱఁగం కణము గట్టుక యుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డడు, సుభ-కొంగవాల్న అనులంగళులఁ బట్టుక-అను-ఇనుక-పట్టుక-ఉక్కి-అన్న ఇట్లు వందలకొలఁది ప్రయోగములు కలవు.

ఎత్తుక-తీసుక-వంటిరూపములు చిరకాలముగా దక్షిణమండలములలో వాడుకయందున్నట్లే ఎత్తుకపోయెను-పట్టుకవచ్చె నన్నట్లుగా కుదర్థాదేశము వచ్చినరూపములును బహుకాలముగా నుత్తరమండలముల వాడుకలో నున్న వనుట విదితము-సాధుత్వమునందు వానికిని వీనికిని భేదము లేదు. పూర్వవ్యాకరణికులు లంగీకరింపక పోయినను అవి కవిప్రయుక్తములై గ్రాంథికము లైనవి. వానివలె నివియుఁ బరిమోజ్యములై గ్రాంథికములు కాఁదగును. ఇప్పటికవులు కొందఱు "ఎత్తుకపోతివి-తీసుకపోయెను" అనరీతిని ప్రయోగించుచున్నారు.

సూ:—సకర్మకముల తుమున్నంతరూపములపై కర్మార్థమందు 'పడు' అనుప్రయుక్త మగును. ౧౬౩

ఉదా:—చేయఁబడు-రచియింపఁబడు-నిర్మింపఁబడు-కొట్టఁబడు. మొ- సకర్మకములమీఁద వచ్చినను 'నాచే నన్నము తినఁబడెను' నంటిప్రయోగములు తెలుఁగున లేవు. అకర్మకములపై 'పడు' చేర్చి "వానిచే రాఁబడెను-వీనిచేఁ బోఁబడెను" అన్నట్లు ప్రయోగింపరాదు.

సూ:—కొన్నితుమున్నంతరూపములపై భావార్థమందు 'పడు' చేరును. ౧౬౪

ఉదా:—అది కనఁబడదు. నీమాట నాకు వినఁబడదు. ఎద్దు తిరుగఁబడెను-ధృతరాష్ట్రుఁడు వారలమాట మన్నించుఁగాక మఱ బడునే ఇత్యాదులు.

సూ:—పడు-కొను-కొన్నిటికి స్వార్థమందే వచ్చును. ౧౬౫

ఉదా:—చిక్కఁబడు-చొరఁబడు-కూడఁబడు-చేఁబడు- పండుకొను పడుకొను-పేరుకొను (గడ్డకట్టు) మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—నశించుట యర్థము గల-అఱు-ఏగు-ధాతువులు నామవాచకములపైఁ జేరి యభావద్యోతకము లగును. ౫౯

ఉదా:—సిగ్గఱు-ఉక్కఱు-మూపఱు-పౌరుషఱు - ఏపఱు - పెంపఱు; పెంపేగు-సుఖమేగు-చలమేగు-భయమేగు-మొద—

'పారం బేవనింతి' మొదలగుచోట్ల ఏగుధాతువునకు కలుగుట యర్థము-
ఏగని=లేని. రఘునమా బ నేదిరి దాటుల్—మొదలగుచోట్ల పెంచుట యర్థము.

క్రియాజన్యవిశేషణములు.

సూ: భూతార్థమునందు ధాతువునకు 'ఇన' వర్ణక మాగమ మగును

ఉదా:—వచ్చు+ఇన=వచ్చిన, చేయు+ఇన=చేసిన, ఇట్లు ఇచ్చిన-చేసికొనిన-తెలియఁబడిన-మొద—

సూ:—వ్యతిరేకార్థమున 'అని' వర్ణక మగును. ౬౦

ఉదా:—ఉండు+అని=ఉండని, ఇట్లు చేయని-వెళ్ళని-రాని-పోని-ఈని-చూడని-మొద—

సూ:—వర్తమానార్థమున ధాతువునకు 'ఉన్న' వర్ణక మగును-అగుచో 'చు' వర్ణ మాగమ మగును. ౬౧

ఉదా:—చేయు+చు+ఉన్న=చేయుచున్న-ఇట్లు కోరుచున్న-వచ్చుచున్న-కనుచున్న-మొద—

సూ:—భవిష్యదర్థమున 'కల' వర్ణక మగు నగుచో 'అన్' ఆగమ మగును. ౬౨

ఉదా:—చేయు+అన్+కల=చేయఁగల-ఇట్లు పాడఁగల-కొనఁగల-పెట్టఁగల-మొద—

సూ:—తద్ధర్మార్థమునందు-ఉ-ఎడు-ఎడి-వర్ణకము లగును. ౬౩

వచ్చు+ఉ=వచ్చు, వచ్చెడు-వచ్చెడి-ఇట్లు-చేయు-ను-చేసె చేసెడి-తిను-తినెడు-తినెడి-మొ—

కేవలధాతువు క్రియాజన్యవిశేషణమగు ననుట యుచితము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాదు కావున 'ఉ' వర్ణకముకూడ వినెంపఁబడెను.

ఇంతలి ఎటిప్రత్యయము వాడుకలో ఏటి-ఏ-అనురూపములకు మాఱినది. ఈరూపములు మూఁడునూనలయేండ్లనుఁ బై కాలమునుండియు నాయాకవులయాదరము గాంచి గ్రాంథికము లైనవి.

„పెద్దలు లెద్ద నమ్మి నయి దాఁడేవానికిన్, శ్రీ పాండు-అనేటి-మించగవానికిన్, మకొత్తం-మించగవానికిన్, ప్రబోధ-ఉండేవారలు, చెన్నబస-మెలిగే, ప్రభులిం-ఆశ్రయించె, కవిసాక్షి-అనేభావంబు, శశాం-పోయేటి—అనే-అనేటి-వావాయ్యెటి-ఏలేటి, హంస-చెప్పేనేరుపు, శ్రీరంగమా-గోఁడుబోయేటి, ఉ. శై-వాహాయ్యేటి, అప్పక-కొసివేసె-పాపాలందొలేటి, రఘు-శ-పూజించేఫలంబు, చంపూరా-అరిగెపత్తులు-పాకేచీమలు, రంగరాయ-చెలఁగఁగనుండేవారిపద్మున్-రామరా-

ఇట్లనేకములు కలవు. కావునఁ బూర్వలక్షణసమ్మతములు గాక గ్రాంథికములై యున్న యితర బహుప్రయోగములవలెనే యివియును గ్రాహ్యములు లగు ననుట యుచితము.

సూ:—క్రియాజన్యవిశేషణములకు విభక్తి వివక్షించునప్పుడు మహదర్థమునందు 'వాఁడు' మహత్యమహదర్థములందు 'అవి' అను శబ్దము లనుప్రయుక్తము లగును. ౬౪

ఉదా:—చేసినవాఁడు-చేసినది, ఉండనివాఁడు-ఉండనిది, పోవుచున్నవాఁడు-పోవుచున్నది, కోరువాఁడు-కోరెడువాఁడు-మొద— ఇవి విశేషణము లగును.

సూ:—ఇన-ఉన్న-కల-వర్ణకములు తుదఁ గలధాతువులమీఁది వాఁడు-వారు-శబ్దముల వకారము వైకల్పికముగా లోపించును ఈక్రిందిరూపములలో అకారసంధి నిత్యముగ నగును.

ఉదా-౧

వాఁడు చదివినవాఁడు-చదివినాఁడు *

వారు చదివినవారు-చదివినారు *

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాఁడు చదువుచున్నవాఁడు-చదువుచున్నాఁడు

వారు చదువుచున్నవారు-చదువుచున్నారు

వాఁడు చదువఁగలవాఁడు-చదువఁగలాఁడు

వారు చదువఁగలవారు-చదువఁగలారు

కా.ప్ర. ౪౪ సూత్రముచే.వు-రు-ను-ము-అనునవియు వానికి వెనుక 'అ' కారమును ఆగమము లగును.

ఉదా;—౨

నీవు చదివినవాఁడవు-చదివినాఁడవు *

మీరు చదివినవారరు-చదివినారరు *

నేను చదివినవాఁడను-చదివినాఁడను *

మేము చదివినవారము-చదివినారము *

నీవు చదువుచున్నవాఁడవు-చదువుచున్నాఁడవు

మీరు చదువుచున్నవారరు-చదువుచున్నారరు

నేను చదువుచున్నవాఁడను-చదువుచున్నాఁడను

మేము చదువుచున్నవారము-చదువుచున్నారము

నీవు చదువఁగలవాఁడవు-చదువఁగలాఁడవు

మీరు చదువఁగలవారరు-చదువఁగలారరు

నేను చదువఁగలవాఁడను-చదువఁగలాఁడను

మేము చదువఁగలవారము-చదువఁగలారము

ఉదా:—౩

ఇట్లు మహతి వాచ్య యగునప్పుడు, అది-వారు శబ్దములును అమహత్తు వాచ్య మగునప్పుడు అది-అవి శబ్దములును ఏకవచనబహువచనములఁ జేయును-అపు డీక్రిందిరూపము లగును. అకారసంధి నిత్యము. స్త్రీ, చదివినది*-చదువుచున్నది- చదువఁగలది-బహువచనరూపములు వెనుకటిరూపములవలెనే యుండును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిలుక, చదివినది*చదివినవి, చదువుచున్నది-చదువుచున్నవి, చదువఁగలది-చదువఁగలవి.

మొదటిగుంపులో నిప్పుడ్వ్రాసినట్టి గలరెండురూపములును వకార లోపమునఁ బ్రథమపురుషక్రియలుగా మాఱినట్లు కనఁబడుచునేయున్న వి. అవి క్రియలుగాఁ బూర్వకావ్యములందును గనఁబడుచున్నవి. ఇఁక రెండవగుంపులో నిప్పుడ్వ్రాసినట్టి గలవి వాడుకలో -డ-ర-వర్ణములు లోపింపఁగా—చదివినావు-చదివినాను, చదివినాను-చదివినాము -అను నట్లుమధ్యమోత్తమపురుషక్రియలుగా మాఱి యట్లే స్థిరపడి పూర్వ కావ్యముల కెక్కినట్లు ప్రయోగములు మున్నే చూపఁబడినవి. కావునఁ దొలుత రెండవపట్టికలోఁ జేర్చఁబడిన అవ్యతీతభూతకాల క్రియావిభక్తులయొక్కయు క్రియారూపములయొక్కయు సంప్రదాయ మిది యని గ్రహించునది.

భావార్థకములు.

సూ:—ధాతువునకు భావార్థమందు 'ట' వర్ణకమును వ్యతిరేకభావార్థ మునందు 'అమి' వర్ణకమును ఆగమమ్ములగును. ౬౬

ఉదా:—వండుట-వినుట-చేయుట; వండమి-వినమి-చేయమి-మొ—

ఇవియు నీక్రిందఁ జెప్పఁబోవునవియు నగుభావార్థకము లెల్ల భావార్థకనామవాచకము లనఁబడుచు వాక్యములందు కర్త లగుచున్నవి.

సూ:—అనుప్రయుక్తమైనకొను ధాతువునకు వైకల్పికముగా 'కోలు' ఆదేశ మగును. ౬౭

ఉదా:—వేఁడుకోలు-వేఁడుకొనుట, పుచ్చుకోలు-పుచ్చుకొనుట, మొ.

సూ:—'ట' వర్ణకము పర మగునప్పుడు 'ఉండు' దువర్ణకమునకు లోప మును, అనుమొదలగువానినవర్ణమునకు నిండుసున్నయు వైకల్పికము. ౬౮

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—ఉంట-ఉండుట, అంట-అనుట, వింట-వినుట, కొంట-కొనుట కంట-కనుట, తింట-తినుట; చాట-చనుట, మున ధాతువులకు రావు. మరియు, నన్నయ భారతములో నీరూపములు లేవను కారణమున అథర్వణాహోబలులు అంట-కొంట-మొదలయినవి యప్రయోజ్యము లనిరిగాని తిక్కనాదిప్రాచీనులు వీనిని ప్రయోగింపక పోలేదు.

అర్వాచీనులు వాడక మానలేదు. కొన్ని యెడల లాక్షణికుల దారి వేఱు కవులదారి వేఱు నను ననుటకిది యొక దృష్టాంతము. కవులు లోకము ననుసరింతురు.

‹‹పుమ నడిఁ వాఁకిదం బిలుకుమార్చక వంట—పాలికల నిరి గంటనిధానంబు గంట గాదే సనసన్—సుజనవాక్యల వింటు లంట—పరిశాంతి యొనర్చకొంట యున్—పాడున్నపాలుపాలు కైకొంటమె చాలు కుంచెలు దింట భోగపఁ నెఱింగి' భార, తోంటికతలయందు చెప్పఁగా వింట గలరు—చంట నియుర మానక చంట దగునె, సార—ఇట్లు బహుప్రయోగములు సర్వత్ర గలవు.

సూ:—కొన్ని ధాతువుల ‹ఇంచు' చువర్ణమునకు భావార్థమున ‹పు' వర్ణకమాదేశ మగును. ౬౯

ఉదా:—ఆగించు- ఆగింపు- ఇట్లు బెదరింపు- తెగింపు- ముగింపు- తాలింపు-సడ్డింపు-ఊరేగింపు. చాటింపు- దండాడింపు-నశింపు- మందలింపు-సాధింపు-రెట్టింపు-పట్టింపు- మొద—

సూ:—ధాతువునకు భావార్థమందు “అడ' ప్రత్యయము నాగమ మగును. ౭౦

ఉదా:—చెక్కు+అడ= చెక్కడము-ఇట్లు మొట్టడము- ప్రేలడము- కేరడము - కలపడము- కాచడము- మొద—‹అడ' యొక్క పూర్వరూపము ‹అట'

ఉదా.—ఇముడ్చు+అట=ఇముడ్చటము. ఇట్లు త్రవ్వటము మొద— కాని లాక్షణికులు కొందఱు ‹అడ' ప్రత్యయమునే విధించిరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిక్కనసూరనలు అటాంతములు వాడిరి. ఇవి కొన్నిమండలములయందు వాడుకలోను గలవు.

సూ:—కొన్నిటికి భావార్థమందు ఉ-ను-వర్ణకములు నగును. ౨౧

ఉదా:—కట్టు+ఉ=కట్టు-ఇట్లు ప్రోచు- పేర్చు-కొట్టు- తిరుగు-పెట్టు-కట్టు; కట్టు+ను=కట్టును- ఇట్లు పెట్టును-తిరుగును-ప్రోవును-చెప్పును- మొ—నుప్రత్యయాంతములు కృత్ప్రకరణమునందును గలవు.

పైమూఁడుసూత్రములచే విధింపఁబడినవానికిఁ బ్రమాణములు ప్రయోగములు కొన్ని-

"ప్రత్యక్రియ మదాంతత్వం ప్రతీతం నను గీయతే। క్వాపి దింప్వంతతాం కేచి దూచిరే నహి మే రుచిః। దీనినిబట్టి ప్రయోగములు లేకున్నను అదాంతములు తన కిష్టమయినట్లును ప్రయోగము లున్నను ఇంప్వంతములు తన కిష్టముగానట్లును ఆధర్వణుఁడు సూచించినట్లు కనబడును.

భాగవతమునఁ బ్రోచు-ప్రోచుట-ప్రోచెడ నన- ఆం-భా, మోపెడివఁగ మోచుటయును-ఆం-ర, ఇట్టు కొందఱు లాక్షణికులమతములు గనవచ్చును-పేర్చుఁ బ్రీతి కగ్గలతిశూరుఁ గుమారు, కుమార—

ముప్పదికౌఁగిలింపులఁ గాంచుఁజిగి యొంటు, అడ్డగింపును గాక సమ్మెటలేక, కవిక-మృష్టాన్నములయారగింపు లిడక, పసమ-శిక్షించె నెవ్వాఁడు పక్వతాకృతిచేత నాభీమ లప్పించు నారగింపు, అప్పక-తంతీపు ల్నలపుల్ మిటారితనముల్ తాటింపు లుం బచ్చనల్, హంస-కేదఁబంబులు సొళగింపులు, పాండు-ఎత్తినప్పుడు విరియుఁ బో నిలుకటంపుఁ దెరువు- కూరఫణిబంధంబులయిఱుకటంబు పడలి నిలుతము, భార-త్రవ్వటంబులతఁజేఁ ద్రవ్వటంబులు పెట్టు, శౌ-మొదలఁ గాశీపురమునకు ముట్టడముగ, కాశీ-ప్రేలనములు కట్టిపెట్టి ర[illegible]డు, ఇంద్రా-కదలన్నె బొమ్మచెక్క,-నప్రఁజొక్క-ప్రఁ గోళ్లు, ఉ-రా-పెలుచఁదనంబులు ప్రేలనములు, పాండు-కట్టడ మునుకునఁ బ్రోలుచుండ, కవిజన-మోర ప్రొప్పతెమ్ములు లలరఁ గేళి కరుగు నెంచె, పార్వతీ-మగరాతి చెక్క-డప్పుఁబోఁటలు, కుసల-ఇఱుకటమునఁ [illegible]డ్డనప్పుడు, నైష-ఇత్యాదిబహుప్రయోగములు గలవు-ఇట్లు వ్యాపారికము లయిన చెప్పటము- చేయుటము -పొందడము- వ్రాయుటము- మొదలయినవియును సాధువు లగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

'చెక్కుట' వంటి టప్రత్యయాంతములు గ్రంథములందే కాని వాడుకలో నెక్కడను లేవు. చెక్కడము వంటి అడప్రత్యయాంతము లెల్లెడల వాడుకలో నున్నవి. అక్కడక్కడఁ గావ్యములలో నున్నవి. కావునఁ బ్రయోగవ్యవహారసిద్ధము లైనయివి యసాధువు లనుట యుచితము గాదు. నన్నెచోడుఁడు "కోపును-చెదుదు-పచుదు- మొద లుగా భావార్థకము లైన డుప్రత్యయాంతములను బ్రయోగించెను. ఇట్టి వితర కావ్యములఁ దఱచుగాఁ గానరావు.

ధాతువులమార్పులు

అవ్యయప్రకరణమందును క్రియావిభక్తులపట్టికలందును తను వాతను విధింపఁబడిన-ఇ-ఎ-అ- మొదటఁ గలప్రత్యయములును, తక్కిన హలాదిప్రత్యయములు కొన్నియుఁ బర మగునపుడు ధాతువులకు వచ్చుమార్పులు చెప్పఁగా మిగిలినవాని నిందు సూచించుచున్నాను. ము న్నుదాహరించినవి కూడఁ బ్రకరణవశమునఁ గొన్ని వచ్చు చుండును. అనుక్తము లయిరూపముల నుదాహరించినవానినిబట్టి గ్రహించునది.

సూ:—ఇకారాదులు ఎకారాదులు నగుప్రత్యయములు పర మగు నపుడు - అగు - పోవు - ధాతువులతుదిహల్లునకు యకారము వచ్చును. 22

ఉదా:—అగు + ఇ = అయు + ఇ = అయి, పోవు + ఇ = పోయు + ఇ = పోయి. అయినన్-అయిన-పోయినన్-పోయిన.

సూ:—ఎకారాదిప్రత్యయములు పర మగునపుడు, అయి-అయు-ల అకారమునకు దీర్ఘముగాని యకారమునకు ద్విత్వముగాని వచ్చును. 23

ఉదా:—ఆయెను-అయ్యెను-ఆయెనున్-అయ్యెనున్-ఆయెడు-అయ్యెడు ఆయెదరు-అయ్యెదరు-మొద.—అగుపోవులకు విధించినయకా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రము సకారము కాదు.

సూ:—అచ్చతెనుఁగునందలి-అయి-అవు-లకుఁ గ్రమముగా-ఐ-ఔ-లు బహుళముగా నాదేశము లగును. ౭౪

ఉదా:—అయి-ఐ, అవు-ఔ, కయి-కై, కవుఁగిలి-కౌఁగిలి, పయిడి-పైడి, చవుడు-చౌడు, కయిత-కైత, చవుతి-చౌతి, పయికము-పైకము, అవుదల-ఔదల, మొద— కొన్నిటిలోని 'అయు' 'ఐ' గా మాఱుటయుఁ గలదు. పయనము-పైనము, బయలు-బైలు-మొద—

అగు-పోవు-ధాతువులభూతకాలరూపములు-అయ్యెను-ఆయెను, అయిరి-ఐరి, అయితివి-ఐతివి, అయితిరి-ఐతిరి, అయితిని-ఐతిని, అయితిమి-ఐతిమి, పోయెను-పోయిరి,

సూ:—'తి' వర్ణకము పరమగునపుడు 'పోయి' యివర్ణము వైకల్పికముగా లోపించును. ౭౫

ఉదా:—పోతివి-పోయితివి, పోతిరి-పోయితిరి, పోతిని-పోయితిని, పోతిమి-పోయితిమి.

సీతా రామసుతా విడు! పోతే సుకుమార, లంకా—కటకట మోసపోతిఁ గదె కన్నను మాయము మటన్న—సానం—ఇట్టిప్రయోగము లింకను గలవు. యివర్ణలోప రూపము లర్వాచీనములు. ఇప్పటివా రనేకు లీరూపములను గావ్యములఁ బ్రయోగించి యున్నారు.

అ. ప్ర. ౧౯ సూత్రముచే యువర్ణాంతములకు తీసి-తీసిన్-తీసెదవు-మున్నగు రూపములును, ౭౧ సూత్రముచే చువర్ణాంతములు కొన్నిటికి పిలువక-పిలువన్-పిలువఁడు - మున్నగురూపములు నగును.

సూ:—అకారాదిప్రత్యయములును మధ్యమపురుష-ము-డు-వర్ణకములును పరమగునపుడు-చే-ఇంచే-ల చేకారమునకును, తలఁచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున్నగు కొన్ని ధాతువుల చేకారమునకును పకారము బహుళముగా నాదేశ మగును. ౭౬-

ఉదా:—అణంచు, అణంపక-అణంపన్-అణంపని-అణంపంగలండు-అణంపంగలదు-అణంపండు-అణంపకుము-అణంపుము-అణంపుడు - అణంపమి-ఇట్లే-పోషింపక-పోషింపన్-పోషింపుము- మొ॥— ఇట్లే, తలంచు, తలంపక-తలంపన్-తలంపంగలండు-తలంపుము- మొద -ఇట్లు, కలంచు- రేంచు-సలచు-కఱచు-చాంచు- వేంచు; భరించు-హరించు-ఊహించు-చేయించు-రప్పించు; మొద—బహుళ మనుటచే, హెచ్చు-మెచ్చు-దోంచు-నోంచు-ఎంచు- మించు-మొదలగు కొన్నిటి చకారమునకు వకారపకారములు రెండును రావు. ఏంచునకు పకారము వైకల్పికము-ఏంపక-ఏంచక మొ—విఱుచు మొద లగు కొన్నిటిప్రేరణచువర్ణమునకు వకారము వచ్చును-విఱువక-విఱువన్- మొ—, అడ' ప్రత్యయ మకారాదులలోఁ జేరును. కాంచు-కాంపడము, వేంచు-వేంపడము, ప్రోచు-ప్రోవడము-ఇత్యాదు లూహ్యములు.

మఱియును గొన్నితత్సమధాతువుల 'ఇంచు' చకారమునకును, కొన్నియాచ్ఛికధాతువుల-చు-ఇంచు-లచకారమునకును పకారము రానిప్రయోగములు వందలకొలందిగా భారతేతరకృతులందు కలవు కావున పకారము చేయుటప్రయోగము శ్రావ్య మగుచోఁ జేయకపోయినను దోషము లేదు.

క్రించు వెడవింటిజోదు జయించరాదు, పరాహ-మించి వారాశి లంఘించఁగలఁడె, రాజశే-స్వామి తానకభు క్తశేషముభుజించంగల్గి-చెన్నబ-నొంచెంగన్నార వీక్షించ లేక, చంద్రభా-సరసత్వం బని ప్రాజ్ఞులాత నిరసించం బోకుఁడీ, ఉ-రా-సమ్మతించ కాడినఁగ చెప్పకొంచు మించి, కువల-నిశ్చయించలేక పోము నంచి నడుచు, భోజరా-సూచించఁగఁ దాను భాస్కరుని చెన్ను వహించెను, ప్రభావ-నీవు నరింతువో నరించవో యని యెన్నుచుం గుడిబుజం బదరన్, ఇందు-ఊహించ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నొకనాల్గుగడియలు సంచారము, కళా-గొంచె మనక చిత్తగించవలయు, కృష్ణరా-మంచివి మీ రీసతిం బోషించుండని, దశా-మోము దమ్మి దీపించమి, వసు-ఎంచి చూచిన మదివిశ్వసించరాదు, షట్చ-నించ నల్లునిఁ బ్రతిష్ఠించదేని, బహులా-చంచరీకము ఝుంకరించ నెలచు, కకుత్స-సకియా సమదిలో నికోరికి ఘటించన్ లేక, చంద్రభా-చంచలాకార నిర్జించఁదగునె, భానుమ-మించి తగినట్టిబుద్ధి చెప్పించవచ్చు, శుకస-జ్వలనావాఙ్ముఖమై తపంబు సవరించఁగా సాఁగె, వసు-ప్రతిజ్ఞ చేసిన నట్లకావించఁ బాల్పడి, దుకా్మ-ఇంచున కేల పుట్టించఁ డయ్యె, సిలా-శంఖమును గాఁగ సుసుడు గూర్చంగవలయు, పద్మ—పఱచవై సంతోషపఱచ వైతి, పాండు—వీక్షించి ప్రార్థనము గావించవలయు, ప్రబోధ—ఈవు వచ్చి గద్దించఁగ నేమికారణము, చంద్ర—భీతి వీ చ్చుచు వెసఁబొమ్ము నమ్ము మనుచుం గదలెన్, కళా—ఇట్లే యతిప్రాసస్థానములందు-తోఁచక-దాఁచుము-తీర్చుము-తలఁచుము-తరించన్-పోరించన్-మొదలగునవి యనేకతత్సమాచ్ఛికములు పకారరహితములై కనవచ్చును

సూ:—అకారాదిప్రత్యయములు పరమగునపుడు - అగు - వచ్చు-చొచ్చు-చూచు-ఇచ్చు-తెచ్చు-లకుఁ గ్రమముగా, కా-రా-చొరు-చూడు-ఈ-తే, తేరు-లగును, అగుచోఁ బ్రత్యయముల మొదటియచ్చు లోపించును. 22

ఉదా:—అగు+అక—కాక, కాన్-కాఁగల-కాఁగలఁడు-కాఁగలదు-కాఁడు-కాదు-కాకుము-కాఁకుఁడు-కామి-మొద—ఇట్లే రాక-రాన్, చొరక-చొరన్, చూడక-చూడన్, ఈక-ఈన్, తేక-తేన్, తేరక-తేరఁగ-మొదలగునవి గ్రాహ్యములు.

ఇచ్చున కీపట్టున నన్నయార్యుఁడు 'ఈ' కారము చేసి ఈన్-ఈఁడు-ఈను-ఈకుండెను అనునట్లు ప్రయోగించెను. తరువాతివారు కొందఱు 'ఈయు' ఆదేశము చేసి "ఈయక-ఈయన్-" మున్నగు రూపములను, మఱికొందఱు 'ఇయ్యు' ఆదేశముచేసి ఇయ్యక-ఇయ్యని-ఇయ్యన్-మున్నగురూపములను, మఱికొందఱు 'ఇవ్వు' ఆదేశము చేసి ఇవ్వక-ఇవ్వఁగ-ఇవ్వరు-మున్నగు రూపములను వాడిరి. తుది దానికిఁ బ్రయోగములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేవర వివరంబు లెఱువరి లేలవరి యెవ్వరు నివ్వరు నవ్వ రనఁగ, అప్పక—2—196 ఇవ్వఁ డవ్వల నీక నేమి అవ్వ పలుక, రంగరా—2—ఇవ్వలేను, మర్యాదరా—ఈప్రయోగములనుబట్టియు లోకప్రసిద్ధవ్యవహారమునుబట్టియు అకారాదిప్రత్యయములు పర మగునపుడు ఇయ్యు వలెనే ఇవ్వు కూడ నాదేశ మగుట దోషము గా దని తోఁచుచున్నది.

సూ:—ఏతెంచు మున్నగువానిలోని తెంచునకును-తే-తేఱు-లగును.

ఉదా:—ఏతేక-ఏతేర-ఏతేఁడు-ఏతేరక-ఏతేరన్ - ఏతేరఁడు - మొ—

ఇట్లు అరుగుదెంచు-చనుదెంచు-మొద—

సూ:—ము-డు-పర మగునపుడు-కా-రా-ఈ-తే-పో-లే-కో-వర్ణముల దీర్ఘమునకు హ్రస్వమును, మువర్ణకమునకు ద్విత్వమును, డువర్ణకము వెనుక నుండునదనున్నకు నిండుసున్నయు నగును. ౭౯

ఉదా:—కమ్ము-కండు, రమ్ము-రండు, ఇమ్ము-ఇండు, తెమ్ము-తెండు, పొమ్ము-పొండు, లెమ్ము-లెండు-కొమ్ము-కొండు, ఇట్లు-పుచ్చుకొమ్ము-పుచ్చుకొండు-మున్నగునవియు, అరుగుదెమ్ము-అరుగుదెండు-మున్నగునవియు నగును.

సూ:—మఱియొకశబ్దముతోఁ గలియునపుడు 'కాన్' లోని దీర్ఘము వైకల్పికముగా హ్రస్వ మగును. ౮౦

ఉదా:—చేయఁగన్-చేయఁగాన్, సరిగన్-సరిగాన్- మొద—

సూ:—ము-డు-పర మగునపుడు అగునకు కాదేశము వైకల్పికముగాఁ

ఉదా:—కమ్ము- అగుము- కండు- అగుఁడు- వకారము- ఔకారము చేయఁగా, అవుము-అవుఁడు-ఔము-ఔడు-అనియు నగును.

సూ:—అగునకు-కా-కావు-మఱియొకచోటను గనవచ్చును. ౮౧

ఉదా:—కాతన్-కావుతన్-అగుతన్, కావుట-అగుట.

సూ:—అకారాదులు, దకారాదులు, ము-డు-ప్రత్యయములు పర మగునపుడు 'పోవు' వువర్ణము వైకల్పికముగ లోపించును. లోపించుచో, అజాదిప్రత్యయములతోలియచ్చు లోపించును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—పోవు, పోక-పోక్-పోని-పోఁగలఁడు-పోఁడు-పోదు;పోదురు-పోదువు- పోదును- పోదుము; పోకుము-పోకుఁడు, పొమ్ము-పొండు, పోమి- మొద—పక్షమున- పోవక- పోవక్- పోవని-మొదలయినరూపము లగును.

సూ:—ము-డు-పర మగునపుడు పోవునకు-పొద-పద-ఆదేశ మగును

ఉదా:—పొదము-పొదఁడు, పదము-పదఁడు- ఈకడపటిరూపములు-పద-పదండి-యని కావ్యములందు వ్యవహారమునందు నుప యోగింపఁబడుచున్నవి.

సూ:—అకారాదిప్రత్యయములు-ము-డు-వర్ణకములును పర మగునపుడు-చచ్చు-నొచ్చు-లకుఁ గ్రమముగా-చా, నో-నోవు-బహుళముగా నాదేశము లగును. ౧౫౯

ఉదా:—చాక-చావక, చాన్- చావన్- చాఁగలఁడు- చావఁగలఁడు, చాకుము-చావకుము, మొద—ఇట్లే నోక-నోవక-నొవ్వక, నోన్-నోవక్-నొవ్వన్-మొద—బహుళమనుటచే-అఁడు-అదు మొదలగుకొన్నితద్ధర్మార్థకక్రియావిభక్తులును, ము-డు-ప్రత్యయములును, అని-అమి-వర్ణకములును పర మగునపుడు, చా-నో-వచ్చినప్రయోగములు గ్రాహ్యములు గావు. కావున నట్టి మెుఢ రాఁదగవు. ఉదా-చావఁడు-చావరు-చావుము-చావుఁడు చావని-చావమి,నోవఁడు-నొవ్వఁడు-నోవరు-నొవ్వరు-నోవమి-మొ—తక్కినరూపములను గ్రహించునది.

సూ:—అను-కను-లకుఁ గ్రమముగా,నా-కాను- వైకల్పికముగ నగును. ముఁడు-పర మగుచోఁ గావు. ౧౬౦

ఉదా:—నాక-అనక, నాన్-అనన్, నాఁగల-అనఁగల, నాఁడు-అనఁడు, నాకుము-అనకుము, నాని-అనని, నామి-అనమి, మొద—ఇట్లే కానక-కనక-కానమి-కనమి- మొద—అనుము-అనుఁడు-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనుము-కనుఁడు-

సూ:—నేర్చు (నేరుచు) ధాతువునకుఁ గొన్ని భూతార్థములును, తద్ధర్మార్థకములును పర మగునపుడు రేఫలోపమును, అకారాదులు, ము-డు-పర మగునపుడు చులోపమును బహుళముగా నగును. ౮౭

ఉదా:—నేచినన్-నేర్చినన్, నేచిన-నేర్చిన, నేచెను-నేర్చెను, నేచును-నేర్చును. నేరక-నేర్వక, నేరక-నేర్వక, నేరఁడు-నేర్వడు-నేరను నేర్వను, నేరకుము-నేర్వకుము, నేరకుఁడు-నేర్వకుఁడు-మొద—బహుళమనుటచేఁ బూర్వలాక్షణికులు విధించినను, నేచి-నేచెదున్-నేరుము-నేరుఁడు-మున్నగురూపము లిపుడు గ్రామ్యములు గావు. ము-డు-పర మగుచో కొనుధాతు వనుప్రయుక్తముగా, నేర్చుకొనుము-నేర్చుకొనుఁడు-అనియే ప్రయోగించుట శ్రుతిరమ్య మగును. మఱియు 'నేర్చు' అనుప్రయుక్తమగుచో 'చేయనేరఁడు-చూడనేరను-అనునట్లు నిత్యముగా, చువర్ణలోపము చేయుటయు నుచితము.

సూ:—అనుప్రయుక్త మైనకొనుధాతువునకు అకారాదులు ము-డు-ప్రత్యయములు పర మగునపుడు 'కో'యాదేశము వైకల్పికము. ౮౮

ఉదా:—కైకోక-తీర్చుకోన్-కైకోవు-కైకోఁడు-పుచ్చుకో-కైకోని-మొద—పక్షమున-కైకొనక-తీర్చుకొనక-తీర్చుకొనన్-మొద. వ్యస్తమగునపుడు 'కొను' నకు కోయాదేశము కనవచ్చును-"కాముం జీరికిఁ గోక క్రోధము నహంకారంబు" హర—జన్వానంబిచ్చిముదిమిఁ గోఁ జాల మనుచు" విష్ణు, ఇట్లు-మేలుకో చేయించుకోన్-తాల్చోన్-మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—పిలుచు మొదలగుకొన్నిటితుదివర్ణము బహుళముగా లోపించును. ౮౯

ఉదా:—పిలక-పిలువక, పిలక్-పిలువన్-పిలుఁడు-పిలువఁడు-పిలకుము-పిలువకుము, పిలుము-పిలువుము- మొద—బహుళ మనుటచే అని-అమి-వర మగుచో లోపము రాదు. పిలువని-పిలువమి-ఈలోపమును వాడుకనుబట్టి చేయుట యుక్తము-ఇట్లు-నిలుచు-తలఁగు-మొ—

సూ:—ము-డు-పర మగుచో లేచునకు లే యగును. ౯౦

ఉదా:—లెమ్ము లెండు.

సూ:—ఉండుట యర్థము గలకలుగుధాతువునకు వ్యతిరేకతద్ధర్మక్రియావిభక్తులును-అక-అను-అని-అమి-వడి- వర్ణకములును పరమగునపుడు 'లే' ఆదేశ మగును. అజాదిప్రత్యయములతొలియచ్చు లోపించును. ౯౧

ఉదా:—లేఁడు-లేరు, లేదు-లేవు; లేవు-లేరు, లేను-లేము; లేక-లేన్-లేని-లేమి-లేవడి.

సూ:—'వడి' తప్పఁ దక్కినపైప్రత్యయములు పర మగుచో వలచునకు ఒల్ల యగును. ప్రత్యయముతొలియచ్చు పోవును. ౯౨

ఉదా:—ఒల్లఁడు-ఒల్లరు, ఒల్లదు-ఒల్లరు, ఒల్లవు-ఒల్లవు, ఒల్లవు-ఒల్లరు, ఒల్లను-ఒల్లము; ఒల్లక-ఒల్లన్-ఒల్లని-ఒల్లమి-ఒల్లమికి ఒల్లఁబాటనియుఁ గలదు. పైని జూపిన రెండుధాతువులరూపములును వ్యతిరేకార్థకము లని తెలియునది.

సూ:—మువర్ణాదిక్రియావిభక్తులు పర మగుచో ధాతువుల తుదివర్ణమునకు తువర్ణము వైకల్పికముగా నాదేశమగును. దువర్ణము లోపించును. ౯౩

ఉదా:—చూతుము-చూచెదము, చూతువు-చూచెదవు, చూతురు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చూచుదురు, చూతురు-చూచుదును, చూతుము-చూచుదుము, ఇట్లు-పిలుచు-నిలుచు-పెంచు-మునుచు-దంచు-ఆకర్ణించు-వచ్చు-చేయుంచు-చించు-వసించు-తెచ్చు-ఇచ్చు-మొ॥——

సూ:——కొన్ని యువర్ణాంతములయు నర్థమునకు 'తు' వర్ణమును దాని మీఁదిదు వర్ణమునకు లోపమును ప్రసిద్ధమై కనవచ్చును. ౧౮

ఉదా:......చేతురు-చేయుదురు, చేతువు-చేతును- చేతుము-మొద——

ఇట్లు-వ్రాయు-కోయు-వేయు-త్రోయు-మొద——

చేతురు కోతు రిత్యాదు లసాధువు లని చిన్నయసూరి చెప్పెనుగాని యిట్టివి భారతేతరగ్రంథములందు వందలుగా నుండుటయే గాదు. నన్నయతిక్కనలభారతమునందును ఒకటిరెండు లేక పోలేదు. కావున నిట్టిరూపములు సాధువు లనుటకు సందేహము లేదు. ఒక్క 'చేతురు' అనుదానికే కొన్నివందల ప్రయోగములు దొరికినవి. వాని నెల్ల నిందుదాహరించుటకు వీలులేదు కొన్ని యువర్ణాంతధాతువుల నుదాహరింతును. కుడిచినచోటికి గోఅఁన సేతు, భా-సభా-2-188

ఆకులతం బొందెదునప్డు మంటపము సంక్షోభింపఁగాఁ జేతుఁ గట్టలుకన్, విరాట-2-281-చేరి చుంబించి మోహింపఁ జేతు రనిన, నైష—శతముఖుంబులఁ లేఁగి సన్నుతిఁ జేతు-హరి-స్వా-అఁకలి గొన్నవాఁ డేమిసేతు ననుచు, వరాహ-కన్నియ నెన్నఁడు ప్రోడఁ జేతునో, కవిక-ఏమోజఁ దొలంగఁ ద్రోతు గురు నుత్తము నెమ్మెయి, విక్రమా-లే దని తలపోతు నిట్టిసుకృతాకృతి, భోజరా-నలసల వఱుగు నూనెలఁ గాచిపోతురు, వేమఱు వ్రతాత వేతు రొకని, కొసరి యంగంబులఁ గోతు రొకని, తోలూడఁ దీతు రొక్కని, యోగీశులు తలపోతు రాత్మ నెక్కాలమునన్, సానం—సారె పద్యపుఁబలకపైఁ జమురు పూతు, హంస-అపివేకులు కొంతుసేతు రపయశమునకున్, ఉ. రా—తత్సంహరణముఁ జేతువు శక్తిన్, వరాహ—నేఁముద్దలనంటివి తీతు మెపుడు, ఇందు—దినంబుల్ త్రోతు మిచ్ఛాగతిన్, చంద్రభా—ఒకరొక్క-సుపాలు చేతురే, కుచ—వంచనసేతురె యాశ్రయించినన్, ఉ. రా—కొండలు పిండిచేతుమొ, అచ్చ—ఎన్ని యెన్నని తలపోతు నేమి సేతు, రాధికా—కోతు గోతులితాజ్జ్రుంచవె గోరఁ గోరకములు, కవిరా—భారతపాఠములకుఁ బాఠాంతరములు మ[illegible] ప్రాచీన[illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—'దము' పర మగునపుడు కొన్ని ధాతువులతుది చువర్ణ యువర్ణ ములకు తవర్ణము విభాష నాదేశ మగును. అగుచో 'దము' దవర్ణము లోపించును. ౯౫

ఉదా:—చూతము- చూచుదము- పోషింతము- పోషించుదము-ఇట్లు వచ్చు-చొచ్చు-ఇచ్చు-పుచ్చు- దంచు-పంచు-కాపించు-చేయించు-వసించు-భరించు-చేయు-త్రోయు-వేయు-మొ॥—కొన్ని యగుటచే, కాంచు-నొచ్చు-డాయు- మొదలగువానికి రాదు.

సూ:—దీర్ఘము పర మగునపుడు ఆదేశతువర్ణము యొక్క ఉకారమునకు లోపము బహుళము. ౯౬

ఉదా:—పోషింత్రు-పోషింతురు, చేయింత్రు-చేయింతురు- మొ॥—

బహుళ మగుటచే ఇచ్చు-మెచ్చు- మొదలగుమఱికొన్నిటికి నీకార్య మగును. ఇత్రు-ఇత్తురు- మెత్రు-మెత్తురు- (ఉకారలోపము) "ఇత్రు నాయకద్వయమునకుం దిరేశ' అప్పక-మఱియు, చింతురు. ముంతురు- మొదలగుకొన్నిచోట్లఉకారలోపరూపము గ్రామ్యము గాదు.

సూ:—తద్ధర్మార్థక ప్రథమపురుష బహువచనాగమ వర్ణముయొక్క ఉకారమునకు హల్లు పర మగునపుడు లోపము వైకల్పికము. ౯౭

ఉదా:—ఘటింతు ర్పెద్దలు-చూడ ర్జనులు- మొద-ఇట్టిరూపములను బాలసరస్వతి యుదాహరించెను గాని యివి వచనమున రుచింపవు.

సూ:—దువర్ణాదులు పరమగునపుడు ఉండునకు డులోపమును, అన్వాదులనువర్ణమునకు నిండుసున్నయు బహుళముగ నగును.

ఉదా:—ఉందురు-ఉండుదురు, అందురు-అనుదురు, ఇట్లు కొందువు-విందుము-కందును-మొ॥—బహుళ మగుటచే 'దము' పర మగునపుడు నీకార్యము వచ్చును. ఉదా—ఉందము-ఉండు

దము- ... లయినవి గ్రా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హ్యములు.

సూ:—భూతతద్ధర్మార్థక క్రియావిభక్తుల వకారము విభాషను లోపించును. ౯౯

ఉదా:—వచ్చితివి-వకారలోపము, వచ్చితి+ఇ = నిత్యసంధి-వచ్చితి-ఇట్లే చేయుదువు-చేయుదు, చేసెవు-చేసెను.

సూ:—ఉండన్వాదుల నున్న మీఁది ప్రథమపురుషబహువచన మైన 'దురు' దకారమునకు డకారమును ఉకారమునకు లోపమును బహుళముగా నగును. ౧౦౦

ఉదా:—ఉండురు-ఉండ్రు-ఉందురు-ఉంద్రు, అందురు-అండ్రు-అందురు-అంద్రు, ఇట్లు కొందురు-కొండ్రు-మొద— మూఁడు పురుషలలోని 'దు' వర్ణమునకును వైకల్పము వచ్చునని కొందఱు లాక్షణికు లనిరి. అందందు కొన్ని ప్రయోగములును గలవు, కాని 'నీవుండువు-నేనండును-మీరు తిండ్రు-వంటి ప్రయోగము లీకాలమున రుచింపమింజేసి పరిత్యాజ్యము లగును. భారతములోని 'మాకొండును-కండువు-అఁకొండును-కొండము." మొదలుగాఁ బ్రాసస్థానములఁ గనవచ్చు నుత్తమపురుషప్రయోగములనుబట్టి ఉత్తమపురుషదకారమునకు డకారము చేయుట యందముగా నుండు నని కవిసంశయవిచ్ఛేదకారుఁడు చెప్పెను గాని యదియును నేఁడు గ్రాహ్యముగాదు. ఇతమేల? సుపరిచిత మగుటచే 'అండ్రు' అనెడి రూపమొకటియుఁ దక్కఁ దక్కిన వన్నియుఁ గర్ణకఠోరములే యగును. 'ఉండ్రి' యనుటకు- తల్లికండ్రులు రక్షింప దలఁపకు డ్రి-భీను—అని యొకటి కనఁబడుచున్నది.

సూ:—తివర్ణాదిక్రియావిభక్తులకు పర మగునపుడు ఉండునకు దులోపమును అన్య[illegible] వైకల్పికముగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నగును అగుచోఁ బ్రత్యయతకారము టకార మగును. ౧౦౧

ఉదా:—ఉంటివి-ఉంటి, ఉంటిని-ఉంటిమి, అంటివి-అంటిరి-అంటిని-అంటిమి-పక్షమున ఉండితివి-ఉండితిమి-అనితివి-అనితిమి-మొదలగు ప్రాచీనరూపములు నగును. బిందు టవర్గాదేశములు వచ్చిన వర్వాచీనరూపములు. ఇట్లు కొను-కను-మొద—ప్రాచీనరూపములు గ్రామ్యములు కాకపోవుటచేతనే యర్వాచీనులందఱును ఉంటివి మొదలగు రూపములను వాడిరంట తెల్లము-కాని-చంటివి-చంటిని-మొదలగు రూపములు కనఁబడ లేదు.

సూ:—నకారాదిభూతకాలక్రియావిభక్తులు పర మగునపుడు అన్వాదుల ఇకారమునకు లోపము వైకల్పికము. ౧౦౨

ఉదా:—అన్నాఁడు-అనినాఁడు, విన్నాఁడు-వినినాఁడు-తిన్నది-తినినది, కొన్నావు-కొనినావు-కన్నాము-కనినాము-మొద—వెనుకఁజూపిన అద్యతనభూతకాలక్రియలవలెనే 'అనినవాఁడు' వంటివి 'అనినాఁడు-అన్నాఁడు' వంటి రూపములకు మాఱిన పని గ్రహించునది-అనినయది-అన్నయది-అన్నది-వంటివి సమాసమందు 'అది' శబ్దము చేరిన రూపములు. నిత్యసంధి వచ్చిన 'అన్నది-విన్నది' వంటి రూపములు క్రియలుగాను మాఱినవి.

సూ:—ఇనన్-ఇన-పర మగునపుడు 'ఉండి' తొలియచ్చుమీఁది వర్ణములకు నకారమును, 'అని' మొదలగువాని ఇకారమునకు లోపమును వైకల్పికముగ నగును. అగుచోఁ బ్రత్యయముయొక్క ఇకారములోపించును. ౧౦౩

ఉదా:—ఉండి+ఇనన్,ఉన్+నన్-ఉన్నన్ - ఉండినన్, అని+ఇనన్-అన్+నన్=అన్నన్-అనినన్-ఇట్లు ఉన్న-ఉండిన - విన్న-వినిన-మొద—అన్వాదులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ఇనన్-ఇన-పర మగునప్పుడు పడ్వాద్యంతుదివర్ణమునకు అకార మాతోఁ గూడిన ద్విత్వము వైకల్పికముగ నగును. అగుచో 'ఇన' లోపించును. ౧.౪

ఉదా:—పడి+ఇనన్=పడ్డన్, పడి+ఇన=పడ్డ, ఇట్లు చెడ్డన్-చెడ్డ, మొదలగుపడ్వాదులు-ఈకార్యము నగుధాతువులకు రాదు నగినన్-నగిన. పడ్డవాఁడు 'పడ్డాఁడు' అగుటకు-కుం కం దానొక రుండు గెల్చుకడిమిం గీర్తింపఁబడ్డాఁడు. హా—

సూ:—'వలయు', మొదలగుక్రియలకుఁ గర్తయగుభావమునందు ధాతువునకుఁ దుమున్నర్థకప్రత్యయము చేరును. ౧౨౫

ఉదా:—నీవు చేయవలయును. వాఁడు రాఁగూడదు. మీరువినఁదగదు ఇందు చేయన్-రాన్-వినన్- అనునవి క్రమముగా-వలయును-కూడదు-తగదు-అనువానికిఁ గర్తలగును. ఇట్లే వలెను-వలదు-వద్దు-తగును- అగును-వచ్చును - రాదు - చెల్లును - చెల్లదు-కూడును- కూడదు- మొదలయిన వలయ్యాదులు గ్రాహ్యములు

క్రియా పరియోగవిశేషములు.

సూ:—ఏర్యాది సంబంధమునందు భూతకాలక్రియలు భవిష్య దర్థము చెప్పును. ౧౦౬

ఉదా:—నీవు రేపు వచ్చితివేని సొమ్మిచ్చెదను. ఈకార్తెలో వాన కురిసెనా పంటలు పండును. మొద—

సూ:—వ్యతిరేకతద్ధర్మార్థకక్రియలకు భూతార్థమందు అగుధాతువు భూతకాలక్రియలు బహుళముగాఁ జేరును. ౧౦౭

ఉదా:—అతఁడు చేయఁడయ్యె-అది రాదయ్యె-నీ వుండవైతివి. మొ— బహుళమనుటచే వర్తమానభవిష్యదర్థములందు అగుధాతువు తద్ధర్మక్రియలు చేరినప్రయోగములును గల వని తెలియునది. ఏ...కాలములను ... ప్రయోగములు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాన నీఁ జాల నయ్యెద వీని నేను, వ్యక్షి శేదవు, తద్విరహిత మ్మగుకావ్య కమెప్ప దయ్యెడిఁ, ఇప్పుడు కిఁకను నమ్మ నేరనయ్యెద, కనుట కోర్వఁ జాల దయ్యెదుఁ గమలనాభ, ఎఱుఁగఁజాల కయ్యెదరు చూడు తమబంధు లగుట కృష్ణ, పలు కైనను బలుకంగఁ జాలఁ డయ్యెడు నకటా, ఇట్టివి వాడుకనుండి తొలఁగిపోయినందున, అర్వాచీనకృతులలో నైనను దఱుచుగాఁ గానరావు. కావుననే కొందఱు పండితు లిట్టిప్రయోగములయెడఁ గాలభ్రాంతిఁ జెందిరి.

సూ:—పోవుధాతువు వ్యతిరేకతద్ధర్మార్థకరూపములు చేరుటచే వ్యతిరేకక్త్వార్థకములకు సహజధాత్వర్థము కలుగును. ౧౧౮

ఉదా:—వాఁడు రాకపోఁడు=వచ్చు నని యర్థము. ఇట్లే లేకపోదు ఉండకపోరు. వినకపోను. మొద—

సూ:—ఎల్లక్రియారూపములమీఁదను ప్రశ్నార్థమున- ఆ-ఏ-ఏ గా-లును, సంశయార్థమున- ఓ-ఒకో-లును చేరును. ౧౧౯

ఉదా:—ప్రశ్న- వారువచ్చిరా? నీవుందువా? మీరుపోఁగలరే. మేముచూతుమే? నీవేనా? రాముఁడతఁడేనా? సంశ- వచ్చునో రాఁడో, చెప్పెనో లేదో, చూచునో కో- చేయునో క్కా- మొద. ప్రాచీనాంధ్రమందు, ఏ-ప్రశ్నార్థకము, అ-ఏవార్థకము. అర్వాచీనాంధ్రమందు, ఏ-ఏవార్థకము. ఆ-ప్రశ్నార్థకము ఒకో-అకో. ఒక్కొ-ఒకొ-అకొ-ఇవి యన్నియుఁ బ్రాచీనాంధ్రములోనివే.

సూ:—కాక్వర్థక మైన ఏకారము క్రియయొక్క సహజార్థమును వ్యతిరేకముగాను, వ్యతిరేకార్థమును సహజముగాను మార్చును.

కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం జెందరే-భూమిపైఁ బేరైనం గలదే- నీ వింతకుఁ జాలుట యెవ్వరు నెఱుఁగరే.

సూ:—ప్రశ్నార్థక మైన ఆ'తోఁ గలిసినపుడు వ్యతిరేకోత్తమపురుష క్రియలకు సహజధాత్వర్థము కలుగును. ౧౨౦

ఉదా:—నేనుగూడ రానా?=వత్తును. మేమువెళ్ళమా?=వెళ్ళుదుమా. కలవములుపులుములాదులు చెడదినవా. విఱుగఁ ద్రొక్కి చెల్ల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

...అచనా? రా—స్త్రీ। ప్రశ్నించునపు డుత్తరమండలములవా
...కారము చేర్తురు. నేఁజెప్పనే? చెప్పుదునా?—ఇట్టిక్రియ లర్వాచీన
...ంప్రదాయసిద్ధములు. భారతిమునందు-రా రాజుల జెఱపుఁ బాపరా"
...త్యాదిస్థలములందు "పాపినవారు కారా" యను రీతి నర్థమువచ్చును.
...రా:—ఆశీశ్శాపములందు ధాతువులకు వచ్చు -ఎడును- తను-వర్ణక
ములందుత మచ్చు పర మగునపుడు మకారాదు లగును. ౧౧౨
...దా:—శుభంబయ్యెడు మని. మేలుకలుగుత మని, నాకలోకంబున
నుండి కూలెదుమని-కూలుత మని- మొద—
...ు:—ఆశీరాద్యర్థములందు తద్ధర్మార్థక క్రియలపై కాతఁ-కావుతన్-
కాక-యనునవి చేరును. అచ్చు పర మగునపుడు ద్రుతము
మకార మగును. ౧౧౩
...దా:—పోషించుఁగాతఁ-రక్షించుఁగాత మని, ఏలుఁగావుతఁ-ఏలుఁ
గావుత మని, వర్ధిల్లెడువుగాక. మొద—
ఇట్టియుపకళలైనట్లు శాసనాదులవలనను కేతనకవిలక్షణము
...లనను దెలియును. చేయుఁగాతయని- చేయుఁగావుతయనుఁగిన్-
...ాని యిని క్రమముగా ద్రుతాంతములుగా మూఁటేనకే. కాత-కావుత-
...గుధాతువునుండి పుట్టిన వగుటచే న్యస్తముగాను బ్రయోగింపఁ
...దును. "జనార్దనుండు ప్రీతుండు గాత" భార — మేలుగావుత. 'కాక'
...నుదానికి సందర్భమును బట్టి యర్థము మారును.
...దా:—అవుఁగాక=అయితే నేమి, కానిమ్ము. చెప్పితిని గాక=చెప్పి
నను, ఇట్లే యర్థము లూహించునది. కొందఱు 'తను' చేర్చు
నపుడు ధాతువులకు మార్పు లెఱుఁగక "ఈయుతన్-ప్రోచు
తన్-అగుతఁ" అనువిధమున నపప్రయోగములు చేయు
చున్నారు. ఈవుతన్ - ప్రోవుతన్ - కావుతన్- అనువిధముగా
మార్పు లెఱిఁగి ప్రయోగింపవలెను. ఆమార్పులు తెలియని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

* ఇవికొందఱు వాడుకొనుచున్నారు ... 113

వారిట్టి ప్రయోగములను వినుచుట యుచితము. భారతభాష చక్కఁగాఁ దెలిసినఁ గాని యామార్పులు తెలియవు. మార్పులే కాదు భాషాసంప్రదాయమే తెలియదు.

సూ:—తుమున్నర్థక మైనయవ్యయము గూడ శాపార్థకమై ప్రయోగింపఁబడుట కలదు. ౧౧౩

ఇట్టిదేవేంద్రుపలన నీ వేమిఫలము వడసెదవు చాలు నీవాంఛ పాడుగాను" హర— పూని యేతువై నీపూని్క— బుగ్గిగాను, మిగుల వెత వెట్టెదవు నీ దొరతనము ద్రుంగిపోను, మఱఁడా నీచేతిల్లు మంటం గలయన్, కోకిలా నీయిల్లు కూలిపోను, నీలా—ఇట్టివి. వాడుకలోను గలవు. నీకడుపు కాల—నీకుంప తెగ॥ మొద—ఆశీరర్థమందును ఇది వాడుకలోఁ గలదు. నీ యిల్లుబంగారుగాను— మొద—

సూ:—తద్ధర్మార్థకక్రియావిభక్తులలో అనుబంధమైన 'ఎద'కు 'ఏ' ఆదేశము వైకల్పికముగా నగును. ౧౧౪

ఉదా:—నవ్వెదరు-నవ్వేరు, అలిగెదవు-అలిగేవు, వచ్చెదను-వచ్చేను మ్రొక్కెదము-మ్రొక్కేము- మొద- ఈక్రియారూపము లీవిధముగాఁ జిరకాలముక్రిందటనే మాఱి వాడుకలో స్థిరపడి పిదపఁ గావ్యములఁ బ్రవేశించినవి.

జౌనానే వెలయాలనా యిటులు నీ వాడన్ బళా చాలుఁ బోపో నవ్వేరు వరైన విన్నగిట, దశా—వవ్వులు పచరించినట్లు చనవుల్ సెలవ్పే పది మంచిమాట గాను, రంగరా—నమ్మినను గన్నమ్మ యిదేటిబుద్ధి వలదే మ్రొక్కేము నీ కాళ్లకున్, పార్వ- మమ్ము జంపఁ జూచినఁ జచ్చేమనిపల్కి—నారు, రాధా—స్త్రీకుంభిన్యధికార మిచ్చి కృశియించే వెంచ, షట్చక్ర-ఏమి చూచే వని నమ్మిచుక్ బయటఁ జేతడి యొత్తె, రాధా—ఇత్యాదులు.

సూ:—అనుమాద్యాచకములు కర్త లగునపుడు. భూతతద్ధర్మార్థకక్రియారూపము లేకవచన బహువచనముల సమానముగా నుండును. ౧౧౫

ఉదా:—పక్షి కూసెను. పక్షులు కూసెను, చెట్టు కూలును. చెట్లు కూలును, ఆవు వచ్చెడిన్-ఆవులు వచ్చెడిన్, ఏటు పొంగెన్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వళ్ళు పొంగెక్. (౧-౫-౬ పట్టికలు చూచునది.)

గా:—సంప్రార్థనంబునందు-ము-డు-వర్ణకములకు-అ-ఆ-ఇ- ఈ- వైకల్పికముగఁ జేరును. ౧౧౭

ఉదా:—చేయుము-చేయుమా-చేయుఁడి-చేయుఁడీ-మొద—

పాండ్యకర్ణాటమండలములందును తత్ప్రాంతములందు నుండు తెలుఁగువారు రండా-చెప్పండా, యని యందురు. అవి యిచ్చట వాడుకలో లేవు గావున శ్రోతవ్యములు గావు. 'అవధరింపుము' రూపాంతరము. అవధారు-కన్నడపదము. ఇది గ్రామ్య మనుట పొరపాటు.

సూ:—విధిప్రార్థనంబుల 'అండి' పర మగునపుడు మధ్యమ వ్యతిరేక మధ్యమ పురుష-ము-డు-వర్ణములకు లోపము వైకల్పికము. ౧౧౮

ఉదా:—చేయుము, చేయు+అండి=ఉకారసంధినిత్యము—చేయండి-చేయుఁడు+అండి=డువర్ణముతో బిందువు పోవును. చేయండి-చేయకుము+అండి=చేయకండి. చేయకుఁడు+అండి=చేయకండి. ఇట్లు వినండి-వ్రాయండి=పోకండి-చూడకండి- మొద— 'అండి' పూజ్యార్థక మైనయవ్యయము. ఏకవచన బహువచనములందు సమానముగా గౌరవార్థకమై చేరును. ఎదుటివారిని సగౌరవముగా సంబోధించునపుడు గూడ సంజ్ఞాక్రియావాచకాదులపై నిదిచేరుటకలదు. ఉదా-పంతులుగారండి! ఏమండి! దయచేసినారండి! మొద— దీనికి దీర్ఘమును వచ్చును. ఏమండీ మాటాడరు! మొ— ఇట్లు శ్రావ్యములై సర్వజన వ్యవహారసిద్ధములై నిర్దుష్టము లైన 'వినండి' వంటిప్రయోగములు గ్రామ్యము లనుకంటె వింత వే ఉండదు.

సూ:—'అను' ధాతురూపములతో [illegible] గలియునపుడు ప్రార్థనాద్యర్థక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము వర్ణకమునకు వెనుక నున్న ఉకారము వైకల్పికముగా అకార మగుటయుఁ గలదు. ౧౧౯

"సీ. భుక్తి చేసినవెన్కఁ బోవచ్చు' నని చెప్ప, నబలను నీవు చేయమని శ్రోషి" పార్వ-ఉండమని, మధు-దా-ఇట్టివి వాడుకలో సుప్రసిద్ధములు.

సూ:—అమ్మాదులు పర మగునపుడు మధ్యమ-ము-డు-వర్ణకములకు బహుళముగా- వు-రు-వర్ణములు క్రమముగా నాదేశములగును. అగుచోఁ బూర్వమం దున్న ఉకార మకార మగును. ౧౨౦

ఉదా:—వినుము+అమ్మ = వినవమ్మ. చెప్పుఁడు+అమ్మ = చెప్పరమ్మ. ఇట్లు- పోషింపవయ్య-రక్షింపరే- తెలుపవో- మొద—

అమ్మ-అయ్య-ఎ-ఏ-ఒ-ఓ-ఒక్కొ- మొ॥—అమ్మాదులు- బహుళమనుటచే 'ఇమ్ము'మాలోపమున ఇకారమునకు దీర్ఘము. కానీవమ్మా-రానీవయ్యా- మొద—మఱియు నీకార్యము రాని తెలుపుమమ్మా-రండయ్యా-యనుప్రయోగములును గలవు. 'సైఁపుమయ్య ముకుందా' భార—

సూ:—ఈకార్యము వ్యతిరేకమధ్యమపురుషక్రియల తుదనుండు-ము-డు-వర్ణములకు-ఎ-ఏ-పర మగునపుడు వచ్చును గాని పూర్వమందున్న ఉకార మకారము కాదు. ౧౨౧

ఉదా:—వినకుము+ఎ= వినకువె, వినకుఁడు+ఏ = వినకురే. ఇట్టి ప్రయోగములు పూర్వకావ్యములందు మాత్రమే కలవు.

సూ:—అమ్మాదులు పర మగునపుడు 'కద'మీఁద వు వర్ణముచేరుటయుఁ గలదు. ౧౨౨

ఉదా:—తెల్పఁగద వమ్మ-తెల్పఁగదవమ్మ-ప్రోవఁగదవన్న - ప్రోవఁగదన్న-తెల్పఁగదవే-తెల్పఁగదే-మొ॥—

సూ:—ఉభయప్రార్థనార్థకక్రియాపదముల తుదివర్ణమునకు వెనుకనున్న అచ్చునకు దీర్ఘము వైకల్పికముగ వచ్చును. ౧౨౩

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా:—చూతాము-చూతము, ఉందాము-ఉందము, మొద—

,,విన మేకై డిఁ జాఁగగ్గెఁ జెపువా విందాము నిక్కంబుగన్, చెన్నబస—ఆనందమయులపై యాడుదాము, పుష్పశయ్యలమీఁదఁ బొందుదాము, పట్టాభి—ఆలయాటలాడుదాము, రాధికా—కోటలోపల నిల్తా మటుగానిచో, రంగారా—ఇట్లు ప్రయోగములు కలవు.

భాషాభిజ్ఞు లీప్రయోగములయౌచిత్య మూహింతురుగాక.

సూ:—తుమున్నర్థకావ్యయములమీఁది 'ఇమ్ము' నకు 'ఈ' వైకల్పికముగ నగును. ౧౨౪

ఉదా:—చేయనీ—చేయనిమ్ము, పోనీ-పోనిమ్ము. ఇట్లు కానీ-రానీ-ఉండనీ- మొద—దీనిమీఁద అండి చేయుచో కానీయండి-రానీయండి- (యకారమాగమము) 'అండి' అకారలోపముచేఁ గలిగిన 'కానీండి-రానీండి' వంటి వపభ్రంశములు.

సూ:—రమ్ము-పొమ్ము- తెమ్ము- లెమ్ము-లకుఁ గ్రమముగా రా- పో-తే- లే- వైకల్పికముగ నాదేశము లగును. ఇవి ద్విరుక్తములు నగును. ౧౨౫

ఉదా:—రా-రమ్ము, పో-పొమ్ము, తే-తెమ్ము, లే-లెమ్ము-రారా-పోపో- తేతే- లేలే-

సూ:—అనుప్రయుక్త మయినపుడు 'కొమ్ము'నకు 'కో' వచ్చును.

ఉదా:—పుచ్చుకో-పుచ్చుకొమ్ము-తీసికో-తీసికొమ్ము మొద—

సూ:—ఏకవచనబహువచనాంతము లైనవీని కామ్రేడితము పరమగునపు డీకార్యము గలుగును. ౧౨౬

ఉదా:—రారమ్ము - రమ్మురమ్ము- రారండు- రండురండు, ఇట్లు పోపొమ్ము- పోపొండు, తేతెమ్ము- తేతెండు, లేలెమ్ము- లేలెండు, కోకొమ్ము-కోకొండు- రాపొమ్ము- రాపొం డనియుఁ బ్రయోగములు గలవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ప్రార్థననిఃసనాదులందు 'రా' పర మగుచో రమ్మ్న-పొమ్మ్న-
మొదలగువానికి-రా-పో-మొదలయిన వాదేశము లగును.

"రారా నందకుమారక, పోరా నాతండ్రి యిపుడు, తేరా కులమునకుఁ గీర్తి, లేరా యిప్పటికైనన, కైకోరా పూజలు, రారా ప్రల్లదము లేల రణమొనరింపన్, పోరా మఱుమాట వలదు.

సూ:—ఉండును-చను-అను-క్రియలకు కాక్వర్థక మైన ఏకారము
పరమగుచో తొలియచ్చుమీఁది వర్ణములకెల్ల వైకల్పికముగా
ద్విత్వనకార మాదేశ మగును. ౧౨౯

"పురుషార్థంబునకు హాని పుట్టకయున్నే, ముకుంద నీకుఁ జన్నే నళినాక్షులందు మది నిల్పఁగ, (అనుప్రయుక్తమైన కొనునకు) అహితమున్ భయముక్త దొరకొన్నె నాకు, భార—పక్షమున-ఉండునే-చనునే-దొంకొనునే-మొద—

శూ:—నిశ్చయార్థమునందు క్రియాపదముల వెనుక, ఆక్రియల తుము
న్నర్థకరూపములు ఏకారముతోఁ గలిసి చేరును. ౧౩౦

ఉదా:—రానేవచ్చెను—రానేరాఁడు-పోనేపోవును-చేయనేచేసితిని.

సూ:—'కంటెన్' పర మగునపుడు కొన్ని యెడల భూతార్థకక్రియా
జన్యవిశేషణముమీఁది అనుహాద్వాచకమైన 'అది' శబ్దము
లోపించుటయుఁ గలదు. ౧౩౧

"కుడిచినకంటెను క్షేత్రము।పడసినతెలఁ వధిక మంద్రదు" విజ్ఞా—విభునిఁబంచినకంటెను, హరి...మనుపకుండినకంటెఁ గల్మషము గలదె, విక—సిద్ధియుఁ గన్నకంటె, కుమార—ఇట్టిప్రయోగములు తెలుచుగాఁ గానరావు వ్యవహారములో లేవు. పక్షమున, కుడిచినదానికంటె-మొదలగురూపము లగును.

సూ:—కొఱకున్-కంటెన్-పొంటెన్- పర మగునపు డొక్కొక చో
భావార్థక టవర్ణకము లోపించుటయుఁ గలదు. ౧౩౨

"భూమి పాలించుకొఱకునై పుట్టినాఁడ, విష్ణు—పతి కలుగుకంటె సౌఖ్యము।సతులకు నొండొకటి కలదె, విక్రమ—ఏపగిదిని బ్రతుకరాదె యిటు చెడుకంటెన్, హరి—అస్మత్విక్రమముం బ్రకటించుకంటె, నిర్వ—పట్టె నిట్టలంబుగ జడిపట్టుపొంటె-పక్షమున పాలించుటకొఱకు-మొ—ఇట్టి టవర్ణలోపప్రయోగము లిపుడు లేవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ఒక్కొక్కచో, క్త్వార్థకము హేత్వర్థకమగును. ౧౩౩

ఉదా:—ఏఱు పొంగి చేలు మునిఁగి పోయెను-పొంగుటచే—

రాహుకంఠము తెగి దేహము ధరణిం బడియె, భార—ఏడ్తెఱ వ్రేసి మోము దాఁకి తిరిగి గరుడి, నిర్వ—అదియున్ మే నుచ్చి హాలక్ష్మణాయుంచుం గూలె, రామా—ఇత్యాదులు.

సూ:—కర్త్రర్థకాదిభేదమున సకర్మకక్రియాపద మెనిమిదివిధములు. ౧౩౪

౧ కర్త్రర్థకము ౨ కర్మార్థకము. ౩ ఆత్మనేపదకర్త్రర్థకము. ౪ ఆత్మనేపదకర్మార్థకము. ౫ ప్రేరణకర్త్రర్థకము. ౬ ప్రేరణకర్మార్థకము ౭ ప్రేరణాత్మనేపదకర్త్రర్థకము ౮ ప్రేరణాత్మనేపదకర్మార్థకము. వీనికిఁ గ్రమముగా లక్ష్యములు.

౧. పండితుఁడు పురాణము చదివెను.

౨. పండితునిచేఁ బురాణము చదువఁబడెను.

౩ పండితుఁడు పురాణము చదువుకొనుచున్నాఁడు.

౪. పండితునిచేఁ బురాణము చదువుకొనఁబడుచున్నది.

౫. రాజు పండితునిచేఁ బురాణము చదివింపఁగలఁడు.

౬. రాజుచేతఁ బండితునిచేతఁ బురాణము చదివింపఁబడఁగలదు.

౭. రాజు పండితునిచేతఁ బురాణము చదివించుకొనును.

౮. రాజుచేఁ బండితునిచేఁ బురాణము చదివించుకొనఁబడును.

ఇవి చదువుధాతువునకు నాలుగుకాలములయందును సిద్ధించిన రూపములు. ఇట్లు ప్రతిసకర్మకధాతువునకును బ్రతికాలమునందును ఎనిమిదిరూపములు సిద్ధించును.

స్వార్థకక్రియారూపమును, పడు-కొను-కొనఁబడు-చేరినమూఁడు రూపములును గలిసి నాలుగు. ఇట్లే, ప్రేరణార్థకరూపమును, పడు-కొను-కొనఁబడు-చేరినమూఁడురూపములును గలిసి నాలుగు. మొత్తే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మెనిమిదివిధములు-ఇందు, పడుధాతువు చేరినరూపములు సర్వత్రవిన నింపుగా నుండవు. పైరూపములు సమాపకములే కాక, వాక్యము లందు చదువఁబడి-చదువుకొని-చదువుకొనఁబడి- చదివించుకొనఁబడి- యనురీతి నసమాపకములు గూడ నగును.

సూ:—కర్త్రర్థకాదిభేదమున అకర్మకక్రియాపద మైదువిధము లగును. ౧౩౫

౧ కర్త్రర్థకము. ౨ ప్రేరణకర్త్రర్థకము. ౩ ప్రేరణాత్మనేపదకర్త్రర్థకము. ౪ ప్రేరణకర్మార్థకము. ౫ ప్రేరణాత్మనేపదకర్మార్థకము- అకర్మకధాతువునకు ప్రేరణేంచు చేరనపుడు, కొను-పడు-కొనఁబడు-చేరవు గావున నైదురూపములే యగును. వీనికిఁ గ్రమముగా లక్ష్యములు.

౧ బాలుఁడు వచ్చెను. ౨ తండ్రి బాలుని రప్పించెను. ౩ తండ్రి బాలుని రప్పించుకొనెను. ౪ తండ్రిచే బాలుఁడు రప్పింపఁబడెను. ౫ తండ్రిచే బాలుఁడు రప్పించుకొనఁబడెను.

ఇ ట్లెల్లయకర్మకధాతువులకు నన్నికాలములందు నైదేసి రూపము లగును.

సూ:—పొందు-తిను-వచ్చు-పోవు- మొదలగుకొన్ని సకర్మకాకర్మకధాతువులు ప్రయోగించునపుడు కర్త లగులవి ప్రేరణమునఁ గర్మ లగును. ౧౩౬

ఉదా:—రాముఁ డాశ్రమమును బొందెను-విశ్వామిత్రుఁడు రాము నాశ్రమముఁ బొందించెను, బాలు డన్నము తినెను-తల్లి బాలు నన్నము తినిపించెను, భటుఁడు కొలువునకు వచ్చెను-రాజు భటుని గొలువునకు రప్పించెను. శిష్యుఁడు వ్యాకరణము చదివెను-గురువు శిష్యుని వ్యాకరణము చదివించెను. మొద—

తక్కి-నక్రియారూపములను, ప్రాచీనకావ్యములును శిష్టవ్యవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హారమును శరణ మగును.

ఇది క్రియాప్రకరణము.

కృ త్ప్ర క ర ణ ము

ఆచ్ఛికములు మాత్రమే యిందు విధింపఁబడును. కృత్ప్రత్యయములు పర మగునపుడు తఱుచుగా ధాతువులతుదివర్ణము లోపించును. కొన్నిచోట్లఁ బూర్వవర్ణములకును లోపము గల్గును. కొన్నిచోట్ల నేలోపమును రాదు. మఱికొన్నిచోట్ల నితరవర్ణము లాదేశము లగును. ఇట్టిమార్పు లన్నియు నాయాసూత్రముల కిచ్చుప్రథమోదాహరణములనుబట్టి గ్రహించునది. విశేష మున్నచో నట్టిరూపములు నుదాహరింపఁబడును. అజాదిప్రత్యయములు పర మగునపుడెల్ల యచ్చులకు సంధి నిత్యము.

సూ:—భావాద్యర్థములయందు ధాతువులకంటె వచ్చుక్రియావిభక్తిభిన్నము లైనప్రత్యయములు కృత్తు లనఁబడును. ౧

సూ:—కృత్తులయర్థములను బ్రయోగవ్యవహారములవలనఁ దెలియునది.

ఉదా:—ఎఱుక-ఎఱుఁగుట-భావార్థకములు. మోఁక-ఏలిక-కర్త్రర్థకములు. మేఁత-వ్రాఁత- కర్మార్థకములు- ఇట్లే యర్థము లూహించునది.

సూ:—ఎఱుఁగు మొదలగువానికి 'క' వర్ణక మగును. 3

ఉదా:—ఎఱుఁగు-ఎఱుక. అరసున్న గూడఁబోయినది. ఇట్లు, మనుఁగు- మలఁగు-తునుఁగు- మొదలగువానికగును. ఆఁగు-ఆఁక ఇట్లు, వీఁగు-మూఁగు-, కడఁగు- కలఁగు-, కాఁగు- నలఁగు- మడఁగు- మొద——నడచు-నడక. ఇట్లు, పోవు-వంగు-అలుగు- మొలచు (మొల్క- మొక్క) మొద——వచ్చునకు 'రా' ఆదేశము, రాక.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కినియు-కినుక, ముదియు-ముదుక, ఇకారమునకు ఉకారము.

సూ:—కనుధాతువునకు 'క-ఇక-పు'-వర్ణకము లాగమము లగును. అగుచోఁ దొలియచ్చునకు దీర్ఘ మగును. ౪

ఉదా:—కను, కానుక-కానిక-కానుపు.

సూ:—అణఁగు మొదలగువానికి 'కువ' వర్ణక మగును. ౫

ఉదా:—అణఁగు-అణఁకువ. ఇట్లు కలఁగు- ఎఱుఁగు-పెనఁగు-నలఁగు-మెలఁగు-లోఁగు- వేఁగు- మఱచు (మఱగు - పూర్వరూపము) మఱుఁగు-(పొలగు) పొలకువ.

సూ:—కలుగు మున్నగువానికి 'ఇమి' ప్రత్యయ మగును. ౬

ఉదా:—కలుగు-కలిమి. ఇట్లు, ఓరుచు- వేలుచు- కూరుచు- నేరుచు- బడియు-బలియు-బ్రదుకు- మొద—ఒడ్డు-ఒడ్డిమి, తాలు-తాలిమి, కలుగునకు వ్యతిరేకార్థమున 'లే' ఆదేశము, ఇకారలోపము లేమి.

సూ:—చేయు మొదలగు కొన్ని ధాతువుల యువర్ణమునకు బిందుపూర్వక తవర్ణకము బహుళముగా నగును. ౭

ఉదా:—చేయు-చేఁత- ఇట్లు, మేయు-కోయు-గీయు-నేయు-పూయు-వ్రాయు-వ్రేయు-రోయు-కూయు-పోయు- మోయు- అలయు-తీయు-మ్రోయు-లాయు- మూయు- మొద—తిగుచధాతువు తిగియు-తీయు-అని మాఱినట్లు కనఁబడును- తీయు-తీఁత.

కొన్ని యనుటచే తెలియు-కలియు-కాయు-పాయు- మొదలగువానికి 'త'వర్ణకము రాదు. బహుళ మనుటచే, ముడుచు - ముడుత, కలఁచు-కలఁత, మడచు-మడత, ఈఁదు-ఈఁత- మున్నగుచోట్ల ఇతర వర్ణములకు తవర్ణకము మాత్రము వచ్చును. కొలుచు-కొలత. ఉకారమునకు అకారము.

సూ:— CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri ౮

ఉదా:—ఆడు-ఆట. ఇట్లు, ఊరు-ఊటాడు-ఏఁకరు-తివురు- తేరు-త్రిమ్మ రు-పండు-వండు-పాడు-మండు- వేసఱు-వదరు;త్రిప్పు(త్రిప్పట,) చెమరు-(చెమట చెమ్మట) మొద—కొన్నిటికి 'ము' ప్రత్యయ ము వచ్చును. కూడు-కూటము, ఓడు-ఓటము-ఓట; అనుప్ర యుక్తమైన 'ఆట'కు ముపర్ణకము కొన్నిచోట్ల నగును. కోలా టము-మండ్రాటము, పోరాటము-పోరాట, సయ్యాట-గొండ్లాట, ఓటమి-కూటమి-రూపములును గలవు.

సూ:—పడు మొదలగు కొన్నిటికి 'టు'వర్ణక మగును. అగుచో ధాతువు తొలియచ్చునకు దీర్ఘమును దానిమీఁదివర్ణములకు లోపమును వచ్చును.

ఉదా:—పడు-పాటు, చెడు-చేటు, అడుచు-ఆటు, పొడుచు-పోటు కఱుచు-కాటు, వయిచు-వాటు, ఏయు-ఏటు, ఓడు-ఓటు, వ్రేయు-వ్రేటు, మఱుఁగు-మాటు, గీచు-గీటు. మొద—

సూ:—పిలుచు మొదలగువానికి 'పు'వర్ణక మగును. ౧౦

ఉదా:పిలుచు-పిలుపు-ఇట్లు, తలఁచు-వలచు- విడుచు-ఇంచు-సూయు- మేయు-అడుచు-ఏఁచు-ఏచు-కాచు- మోచు- కఱచు - పరచు వెఱచు-తోఁచు-గెలుచు-మెఱయు-త్రేఁచు-త్రోచు- వూఁచు- విఱుగు-పెనుచు- పొలుచు- ప్రోచు-అఱచు- మెచ్చు-వాచు- వంగు-చూచు-రాచు- తాఁచు- దోఁచు- దాయు- ఊడుచు- ఏడుచు- విడుచు- ముడుచు- మొద—కాచు-'కాయు' గాను, మోయు-'మోచు' గాను మాఱినవి.

సూ:—దించు మొదలగువాని ప్రేరణచువర్ణమునకు 'పు' వర్ణక మగును. ౧౧

ఉదా:—దించు-దింపు, దంచు-దంపు, ఇట్లు తెంచు-ముంచు-నంచు- తాఁచు-వేచు-కొచ్చు-తెచ్చు-పెచ్చు-నెచ్చు-మెచ్చు-మడుచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వార్చు-తార్చు-మొదలగువాని కగును,

సూ:—ఆవులించు మొదలగువాని చువర్ణమునకు 'త' వర్ణక మగును.

ఉదా:—ఆవులించు-ఆవులింత-ఇట్లు, ఇగిలించు-ఓకిలించు-ఓకరించు-కుళ్ళగించు-కొక్కరించు-వెక్కిరించు- కొప్పరించు- గిలిగించు-కౌఁగిలించు-పల్కరించు-కలవరించు-మొద—

సూ:—తిరియు మొదలగువానికి 'ప' వర్ణక మగును. ౧౩

ఉదా:—తిరియు-తిరిపము. ఇట్లు, మురియు-పొలయు-సొలయు-వలియు, కలియు-కలపము. మొద— కాని [illegible]

సూ:—ఓపు మొదలగువానికి 'ఇక' వర్ణక మగును. ౧౪

ఉదా:—ఓపు-ఓపిక, అరయు-అరయిక, కూడు-కూడిక. ఇట్లు, అలయు-ఓడు-అంజు-అమరు-ఆడు-పొగడు-కలయు-కోరు-పొందు-పోలు- తేలు-చేరు-చల్లు-నమ్ము-అల్లు-తీఱు-బడలు- తూఁగునకు తూను-తూనిక. మొద—నమ్మిగ-ఓపిగ- ప్రాచీనరూపములు.

సూ:—అఱుగు మొదలగువానికి 'దల' వర్ణక మగును. ౧౫

ఉదా:— అఱుగు-అఱుగుదల, ఒప్పుదల-పట్టుదల- అచ్చుదల- తిరుగుదల-క్రమ్ముదల- హెచ్చుదల-తగ్గుదల-పాఱుదల-మొద—

సూ:—కోరు మొదలగువానికి 'ఇకి' వర్ణకమగును- ౧౬

ఉదా:—కోరు-కోరికి. ఇట్లు, విను-పోలు-మను-పూను, మొద-చూచునకు చూడు-చూడికి-మొద—

సూ:—ఏలు మొదలగువానికి 'బడి' వర్ణక మగును. ౧౭

ఉదా:—ఏలు-ఏలుబడి. ఇట్లు, కొను-కను-గిట్టు- చెల్లు-చేరు- తగులు-తీఱు-పెట్టు - మ్రొక్కు - వచ్చు-సాగు-దిగు, వచ్చుపోవులకు రా-పో లగును. రాబడి-పోబడి.

సూ:—చేరు మొదలగువానికి 'గడ' వర్ణకము నగును. ౧౮

ఉదా:—చేరు-చేరుగడ. ఇట్లు, మను-తీఱు- వేయు- ఏడు- మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిరుగు మొదలగు కొన్నిటితుదివర్ణము పోవును. తిరుగు-తిరుగడ, విఱుగు, విఱుగడ, తేయు-తేగడ, ఈఁగు-ఈగడ-మొ-

సూ:—నిలుచు-పోవు-వచ్చు-లకు 'కడ' వర్ణక మగును. ౧౯

ఉదా:—నిలుచు-నిలుకడ, పోవు-పోకడ, వచ్చునకు 'రా' రాకడ.

సూ:—కాచు మొదలగువానికి 'వు' వర్ణక మగును. ౨౦

ఉదా:—కాచు- కావు, కొలుచు- కొలువు, నోచ్చు- నోవ్వు- నోవు, పూచు-పూవు-పువ్వు, చచ్చు-చావు, ప్రుచ్చు-ప్రువ్వు, తడయు-తడవు, నిలుచు-నిలువు, మను-మనువు, ఇచ్చు- ఈవి- (ఈగి) మొద—రూపములనుబట్టి కార్యవిశేషములు తెలియునది.

సూ:—మూఱు మొదలగువానికి 'అక' వర్ణక మగును. ౨౧

ఉదా:—మూఱు- మాఱకము, అమ్ము- అమ్మకము. ఇట్లు, అద్దు-త్రోము-అంపు, పెంచు- పంచు- లచకారము పకారమగును-పెంపకము— పంపకము, వండు- డకారము టకార మగును. వంటకము.

సూ:—ఎండు మొదలగువానికి 'అ' వర్ణక మగును. ౨౨

ఉదా:—ఎండు-ఎండ, తునియు- తునియ- ఇట్లు, చదియు- పఱియు-పాయు-వ్రయ్యు-పిడుచు-మీటు-ముడియు-గీఱు-ఊఁదు- చేఁదు-కట్టు-చుట్టు- మొద—కాచు-కాయ-యకార మాదేశము.

సూ:—పెంచు మొదలగుకొన్నిటికి 'డు' వర్ణక మగును. అగుచో చకారయకారములకు పకారము వచ్చును. ౨౩

ఉదా:—పెంచు-పెంపుడు, మాయు-మాపుడు, ఆఱు-ఆఱుడు, ఇట్లు రాచు-దోఁచు-వేఁచు-దాఁచు-దంచు-మూచు; త్రోయు,దిగు-ఎక్కు-ప్రేలు-పీఁకు-అమ్ము-అల్లు- పాఱు- పిసుగు- మ్రొక్కు-తిరుగు - త్రొక్కు - దక్కు - మ్రోఁగు - వాఁగు- ప్రాఁకు-విఱుగు-మొద—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—ఒప్పు మొదలగువానికి 'ఉ' ప్రత్యయ మగును. ౨౪

ఉదా:—ఒప్పు+ఉ=ఒప్పు. ఇట్టి కృదంతనామవాచకములు కొన్ని కలవు. ధాతుకృదంతములకు రూపభేదము కనఁబడదు. కార్యమునుబట్టి తెలియునది.

ఇట్లు, ఒసఁగు-అంటు-ఒఱగు-పట్టు-పెట్టు-కొట్టు-కట్టు-మొట్టు-పోరు-సాగు-పొంగు-హెచ్చు-తగ్గు-పొందు-మ్రొక్కు-చదువు-వెలుఁగు-తఱుఁగు-వణఁకు-బెదరు-ముదురు-కసరు-కొసరు--కులుకు-పలుకు-బడలు-కప్పు-తప్పు-పండు-పొగడు.

సూ:—తెలియు మొదలగుకొన్నిటికి 'వి' ప్రత్యయ మగును. ౨౫

ఉదా:—తెలియు-తెలివి, తనియు-తనివి, విరియు-విరివి, గెలియు-గెలివి (గెలియు ధాతువిపుడు కనఁబడదు) ఉలియునకు 'వు' వర్ణక మగును. ఉలివు- దీనివలెనే ప్రాచీనకాలమందు, తెలివు గెలివు-రూపము లున్నట్లు కనఁబడును.

సూ:—తగు మొదలగువానికి 'అవు' ప్రత్యయ మగును. ౨౬

ఉదా:—తగు-తగవు, నగు-నగవు, ఉఱు-ఉఱవు.

సూ:—కొన్నియువర్ణాంతములకు 'ఇ'వర్ణక మగును. ౨౭

ఉదా:—చేయు-చేయి, వ్రాయు-వ్రాయి, కూయు-కూయి, గ్రొయ్యు-గ్రొయ్యి-(గోయి) మొద—

సూ:—'ఇ'వర్ణకము పర మగునపుడు దయ్యు-డయ్యు-నొచ్చు-పుచ్చు-లతుదివర్ణములకు పకారద్వయ మాదేశమగును. ౨౮

ఉదా:—దప్పి—డప్పి-నొప్పి—పుప్పి.

సూ:—అప్పగించు మొదలగుకొన్నిటికి 'అన'వర్ణక మగును. ౨౯

ఉదా:—అప్పగించు-అప్పన, ఉజ్జగించు-ఉజ్జన; గడించు-గడన. ఇట్లు, గట్టించు-దట్టించు- మన్నించు- వడ్డించు- వల్లించు- దీవించు-పాటించు; ఒడ్డు-ఒడ్డనము, ఒప్పగించు- ఒప్పనము- అంగీకార

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున ఒప్పన్నము. వడ్డెన- దీవెన- రూపములుఁను గలవు. వీఁచు చకారమునకు వకారము-వీవన.

సూ:—దువ్వు మొదలగుకొన్నిటికి 'ఎన'వర్ణక మగును. ౩౦

ఉదా:—దువ్వు-దువ్వెన, కందు-కందెన, ఈర్చు- ఈర్పెన, ఉబ్బు-ఉప్పెన- మొద — కృదంతరూపమును బట్టి ఆదేశము లూహించునది.

సూ:—విను-కను-లకు 'కలి'వర్ణక మగును. ౩౧

ఉదా:—వినుకలి కనుకలి.

సూ:—కొలుచు మొదలగుకొన్నిటికి 'వడి' ప్రత్యయ మగును. ౩౨

ఉదా:—కొలుచు-కొలువడి, గెలుచు-గెలువడి, నడచు-నడవడి, కలుగునకు వ్యతిరేకమున 'లే' వచ్చును-లేవడి.

సూ:—విలుచు మొదలగువానికి 'వ' ప్రత్యయ మగును. 33

ఉదా:—విలుచు-విలువ, ఆఁగు-ఆవ, కొదరు-కొదవ, నిలుచు-నిలువ, కుదురు-కుదువ, లోఁచు-లోవ-ఇదిమేలోయమైనది. త్రోఁచు-త్రోవ, నడచు-నడవ, చొచ్చునకు చొరయగును-చొరవ, తగ్గునకు 'తక్కు' వచ్చును-తక్కువ, ఎక్కు-ఎక్కువ, తెగు-తెగువ, ఇట్లే యూహించునది.

సూ:—ఎగుచు-దిగుచు-ల చువర్ణమున కర్థవిశేషముల- డు-వ -మతి-వర్ణకము లగును. ౩౪

ఉదా:—ఎగుడు-ఎగువ-ఎగుమతి, దిగుడు—దిగువ-దిగుమతి.

సూ:—కొన్నిటికి 'ఇలి' వర్ణక మగును. ౩౫

ఉదా:—అంకు-అంకిలి, ఒదుగు-ఒదిగిలి-ఒదిగిళ్ళు-అనిబహువచనమున వాడఁబడును.

సూ:—రాయు మొదలగువానికి 'ఇడి' వర్ణక మగును. ౩౬

ఉదా:—రాయు-రాయిడి-ఇది వ్రాతప్రతులలో 'రాయడి' గాఁగనఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడును. ప్రాము-ప్రామిడి, దోఁచు-పాయు-తుదివర్ణములకు పకార మాదేశము. దోఁపిడి-పాపిడి, పాపట యనియుఁ గలదు. తఱుచు-తఱిమిడి, ఇకారమాదేశము, కలియు-కలిమిడి-మకార మాదేశము.

సూ:—పొగడునకు 'ఇత' యగును. 32

ఉదా:—పొగడిత-ఇకారలోపము-పొగడ్త-

ఇది కృత్ప్రకరణము.

ప్రయోగవిశేష ప్రకరణము.

* దేశభాషలకు మార్పు సహజ మగుటచేఁ దత్సమాచ్ఛికపదములలోను ధాతువులలోను గూడఁ గొన్ని నిజధర్మమునందును గొన్ని రూపమందును గొన్ని యర్థమందును మాఱినట్లు కవిప్రయోగముల వలనను శిష్టప్రయోగములవలనను దెలియుచున్నది. అట్టిప్రయోగవిశేషముల నెల్ల నిం దుదాహరించుటకు వీలు లేదు. అది నిఘంటుకారులపని. అయినను గొన్ని యిందు మచ్చుచూపుచున్నాను. మాఱిన యర్థములు మాత్రమే వక్కాణింపఁబడును. సహజార్థములను గోశములవలనఁ దెలియునది.

ఈప్రకరణమునఁ జూపఁబడుమాఱినశబ్దార్థము లన్నిటికిని గవి

---

* తక్కిన దేశభాషలమాట యేల? మనభాషకుఁ బ్రకృతు లైనసంస్కృతప్రాకృతములలోనిబహుశబ్దజాలము కాలక్రమమున రూపమందును అర్థమందును గూడ నేవిధముగా మాఱినదో, దానికిఁ దరువాతిలక్షణకర్త లెట్లు లనుశాసనము చేసియున్నారో తెలిసికొన్నయెడల శిష్టవ్యావహారికములును అర్వాచీనకవిప్రయుక్తములు నైనశబ్దము లసాధువు లనెడివాదము పుట్టకపోవును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రయోగములు చూపకున్నను గవిప్రయుక్తములను బోలిన శిష్టప్రయుక్తములును గ్రాహ్యము లగును.

సూ:—సహాయాదివిశేషణములు విశేష్యములు గూడ నగును. ౧

ఉదా:—సహాయము-స్వతంత్రము- ఉచితము-ఇష్టము- నష్టము-జ్ఞాపకము—అబద్ధము-వాఙ్మయము-క్రూరము-దారుణము- ఘోరము-సారస్వతము-శీతలము-స్థిరము-

„భీమార్జునులలావు పెంపును నీసహాయంబును గలుగుట కలుక రెట్లు, భార—తరుణుల కొక్కింతయును స్వతంత్రము గలదే, రాజశే—ఉద్ధవుఁడు వచ్చె నీతికిను చిత మెఱిఁగి, ఉ, హరి—ధృతరాష్ట్రుఁడు దాన యనుభవించుం గాని మీరీదారుణంబుఁ జూడక,—భీముండు గడున్ ఘోరము చేసెను, భార—క్రూరము, నృసింహ—శీతలము, సుస్థిరము, జ్ఞానవా—

జ్ఞాపకము చేసినావు—మాకిష్టములేదు—మంగ, జ్ఞాపకము-ఇష్టము-నష్టము-అబద్ధము—మొదలయినవి విశేష్యములుగా నిప్పటివారు పెక్కండ్రువాడిరి.

సూ:—అనుమానాదిశబ్దముల కితరార్థములు గలవు. ౨

అనుమానము } సంశయము	జాడ్యము=రోగము
సంకోచము }	భాగ్యము=ధనసంపద
వ్యాపారము } కొనియమ్మట	పూజ్యము=శూన్యము
వర్తకము }	దిక్కు=శరణము
దాహము=దప్పిక	అవసరము=అక్కఱ
ముష్టి=బిచ్చము	ఉత్తరము=జాబు
భేషజము=డంబము	ప్రియము=వెలయెక్కువది
వారము=ఏడురోజులు	శైలి=వాక్యరచనపద్ధతి
వర్తమానము=వార్త	వర్తమానించు=వార్తపంపు
చింతించు=దుఃఖించు	ధాన్యము=వడ్లు
అబద్ధము=అసత్యము	మర్యాద=గౌరవము
సభికుఁడు=సభ్యుఁడు	సంగతి=వార్త-పని

ఇట్టివి వందలకొలది యున్నవి. కొన్ని ప్రయోగములు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

,,మన మరియాడు మండప నను మానముతోడ సుఘేష్ణఁజూచి, భార-విపణివర్త, కంబుచేత జీవనంబు నడప. విష్ణు-చింద దాడఁగ ముష్టిఁ బెట్టి బహిరంగణభూమిని నిల్చి యుండఁగన్. హంస—ప్రియము చెప్పెద నను పెల్ల భేషజంబు, హరవి—నేఁ డీసభికుల్ కనుంగొనఁగ నిట్లయిలిన్ వగ నాకు వింతయే, భార—శౌరి యున్నాఁడు మామ కౌస్యమున ననుచు సభికులకుఁ జెప్పె" జైమి—తక్క-న వెల్లనిప్పటి గ్రంథములలో నున్నవి.

సూ:—గోధూమాదులు వర్ణలోప వర్ణవికారాదులను జెందినవి. 3

ఉదా:—గోధూమములు-గోధుమలు, మహాదేవుఁడు-మహదేవుఁడు, యాయావరము-యాయవారము, వాసరము-వారము, మండపము-మంటపము, యౌవనము-యవ్వనము, యజమానుఁడు-యజమాని, మహారాజు-మహరాజు, మొద—ఇట్టివి సంస్కృతాభాసము లనఁబడును. కాని యిందు కొన్ని ప్రాకృతసమములు. ఇవి కొన్ని సంస్కృతపదములతో సమసించుటయుఁ గలదు. కొన్ని ప్రయోగములు.

,,మహదేవుఁ డొక్క-ంత మసలి నే కాంచి, పండితా—మఱియును మను బెజ్జమహదేవి యనగ, బసవ—ఆని యక్క-మహదేవి యల్లమప్రభువు, ప్రభులిం-రం జిల్ల యాయవారంబు లెత్తి, హంస, అవ్వనములు దమపుయమై। యవ్వనమున నొకటి కొకటి నఱుముచు మిగులన్, పద్మ-నవ్వు దమఁ జెక్కు- మీటి నలినస్ఫుటలోచన మాట లేలని। యవ్వనలక్ష్మికిన్ భటుఁడనైతినను గరుణింపు, భోజరా—" యజమానికి ముందుగ విందొనరించి, ఏలా-ఈశబ్దము నిప్పటివార నేకులు వాడిరి. నామలింగానుశాసనమందు వాసర మర్థమున వారశబ్దము లేదు. తరువాత దానిశేషములోఁ జేరినది.

సూ:—చేరు మున్నగు కొన్నిశబ్దములును, వలదు మొదలగు కొన్ని క్రియలును రూపమున మార్పు చెందినవి. ౪

ఉదా:—చేరు-చేరు-చారు, జెలగ-జేలగ-జలగ, సేలు-సాలు-శాలువు, జామారు-జామారు, దయ్యము-దెయ్యము, బరదు-బెరదు, చలిది-చల్ది-చద్ది, కొలఁది-కొల్ది-కొద్ది, ఒద్ద-వద్ద, చవ్వ-చప్ప,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములుకోల-మునికోల, కడప-గడప, నెమిలి-నెమలి, అవిక-ఐక, గరిఁటె-గంటె, జేడ-జడ, మగ-మొగ, మొగ్గ-మగ్గ, కొఱకచ్చు-కొఱకంచు, చీల-సీల; వలదు-వల్దు-వద్దు, కలదు-కల్దు-కద్దు, వలయును-వలెను, మొద—

శిష్టవ్యవహారమందున్న రూపాంతరములు కవులు వాడిరనుట కింకొకయుదాహరణము. బొట్టనవ్రేలు-బొటనవ్రేలు-బొట్టవ్రేలు-బొటవ్రేలు-బొట్నవ్రేలు-బొటనవ్రేలు.

జలగ మొదలగువానికిఁ గొన్ని ప్రయోగములు.

"జేలగ జిగిచినట్లు గొనఁగఁ జను నిల సొమ్ముల్, భార—మేలు కాంచి చద్దన్నము మెక్కి, సాసం—కొద్దిగ నున్న నెన్నడుము, కూఁకటి కందక, అనిరు—వచ్చి యానరనాయకువద్ద నిలిచె, చిత్రభా—అప్పసులు, వద్ద తొలంగినసందు చూచి, వైజ—విడివడ్డ జైకతో, తారా—కల్పవృక్షముగ్గయుఁబోలె నిప్పుడు సమంచితఫలిమ వఁయ్యెఁ జూడ్కికిన్, కాశీఖం—మొగతాళ ళ్కనఁటెన్ మిటారికపురంపుంబల్కు గారాకు దీఁగమిన్, చంపూరా—వారికిఁ జెప్పనున్ వఱుసవద్దిది యంతట, బసవ—కద్దో లే దనెడినడుముకలదా చెలికిన్, సురా—శ్రీగావలె నంచఁబోరితము" భార— దంత మర్థముగల 'పల్లు' పన్నుగా వాడఁబడుచున్నది. ప్రయోగ మిప్పటిది. దానిపన్నులంగనఁబడు మాంసలేశమును. (శ్రీకృ). భా—మునుఁగు 'ములుఁగు' గా నిందే ప్రయోగింపఁబడినది.

చారు-జామారు-జలగ-నంటిశబ్దములనుబట్టి అ-ఆ-లతోఁగూడి తాలవ్యము లైన చజలు తెలుఁగునఁ జేరిన వనియు, మాష్టీఁడు-శమాషా-శాలువు "నయసంధాయకచాతురి న్మెలఁగుశాణా వైతివా-రంగరా-" శాణా-మున్నగువానింబట్టి తెలుఁగున శవర్ణషకారములు గూడఁ జేరిన వనియు గ్రహించునది.

సూ:—కొన్ని ఎకారాంతములు అకారాంతము లైనవి. ౫

ఉదా:—పంచె-పంచ, వ్యాజ్యెము-వ్యాజ్యము, ముంజె-ముంజ, వదినె-వదిన, కపిలె-కపిల, కోరికె-కోరిక, మొలికె-మొలిక, తీఁగె-తీఁగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పోలికె-పోలిక, చేరికె-చేరిక-మొద—

ఈపైశబ్దము లన్నియు నిపుడు అకారాంతములుగానే వాడఁ బడుచున్నవి. ఇందు గొన్నిప్రయోగసిద్ధము లనుట తెల్లము.

సూ:—మిద్దె మొదలగువాని తుదిఎకారము ఏకవచనమున వైకల్పికముగా అకార మగును. ౬

ఈక్రిందివి బహువచనమందు ఎకారాంతములే యగును.

మిద్దె- మిద్ది- మిద్దెలు. పెట్టె- పెట్టి-పెట్టెలు. నూనె-నూని-నూనెలు. మల్లె-మల్లి-మల్లెలు. లంకె-లంకి-లంకెలు. బిందె-బింది-బిందెలు. గిన్నె-గిన్ని-గిన్నెలు. పుస్తె-పుస్తి-పుస్తెలు. కంటె-కంటి-కంటెలు. తేనె- తేని- తేనెలు. గద్దె-గద్ది-గద్దెలు. గొట్టె-గొట్టి-గొట్టెలు'

ఇట్టి వూహ్యములు. మిద్దియ మొదలగువానిలోని ఇయ. ఎకార మైనపుడు మిద్దె మొదలగురూపములును, యకారము లోపించినపుడు మిద్ది మున్నగురూపములు నగును. కాని యకారలోప మేకవచనమందే నచ్చును. వైకల్పిక మనుపదము తరువాతిసూత్రముల కనువర్తించుచుండును.

సూ:—మఱికొన్ని ఎకారాంతములు రెండువచనములందును ఇకారాంతము లగును. ౭

ఉదా:—బూరె-బూరెలు, బూరి-బూర్లు; గారె-గారెలు, గారి-గార్లు; బోదె-బోదెలు, బోది-బోదులు; గాదె-గాదెలు, గాది-గాదులు; కొఱ్ఱె-కొఱ్ఱెలు, కొఱ్ఱి-కొఱ్ఱులు; ఇట్టి వూహ్యములు.

నూ:—చెలియ మొదలగుకొన్నిటితుదియవర్ణము లోపించును. ౮

ఉదా:—చెలియ-చెలియలు, చెలి-చెలులు; సకియ-సకియలు, సకి-సకులు.

సూ:—కొన్నిటిలోని ఎకారము అకార మగును. ౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉయ్యెల-ఉయ్యల సంపెఁగ-సంపఁగి మెట్టె-మట్టె
పయ్యెద-పయ్యద బోయెత-బోయతి మురిపెము-మురిపము
నాఁగెలు-నాఁగలి గొజ్జెఁగ-గొజ్జఁగ వెలిపము-వలిపము
వడ్డెన-వడ్డన సేలు-సాలు మెయి-మయి

ఇత్యాదులు- దీవన ప్రాచీనకృతులందును, దీవెన అర్వాచీన కృతులందు నున్నది. పైశబ్దములు కావ్యములలో నున్నవి.

"ఉయ్యెల-పయ్యెద-తాయెతు-లలోని మధ్యయకార మెత్వము గలది యని కొంద అనిరి కాని, అకారమధ్యము లగుటకును బ్రయోగము లున్నవి. ఇందు ఉయ్యెల శబ్దము, ఉయ్యేల-ఉయ్యల-ఉయ్యాల-ఉయాల-ఊయల-యనునట్లు బహువిధముగా మాఱినది.

" అచ్చరచెలువ లుయ్యాలచేరులు సేల, వైచి; కువ-ఉ, య్యలనూఁపుచుఁబెనపఁ దొడఁగె నావరశిశువున్, కళా-నిలువుటద్దముల గంటలయుయాలలు, పోడ-మానవేగమునఁ బయ్యదకొంగు సడలి" పోడ-బోయెత కొకప్రయోగ మున్నది. బోయెత తటి వేచి వింటఁ గదియించిన వేఁగురుఁజుక్క-యుంట, హ-నలో

సూ:—మ్రాను మొదలగువానిలోని రేఫము లోపించును. ౧౦

ఈ రేఫలోపము కవిలాక్షణికసమ్మతమై కనవచ్చును.

"మాను మానుట తరువు నా మా ననంగ-వేల్ వ్రే లన నంగుళి యగు-హాయి ప్రాయ్యి నా నధిశ్రయణి వెలయు, సాంబని--ముసలిమానులు, వసు-శ్లేష, ఇత్యాదులు కలవు.

ఉదా:—మ్రాను-మాను, క్రొత్త-కొత్త, ప్రాఁత-పాఁత, క్రోఁతి-కోఁతి, ప్రోగు-పోగు, ప్రాక-పాక, ప్రేము-పేము, త్రాడు-తాడు, త్రెంచు-తెంచు, త్రోలు-తోలు, త్రంపి-తంపి, మ్రొక్కు-మొక్కు, క్రుళ్ళు-కుళ్ళు, ప్రుచ్చు-పుచ్చు, మ్రుగ్గు-ముగ్గు, మ్రబ్బు-మబ్బు, ప్రగ్గము-ప్రగ్గము, మ్రోడు-మోడు, బ్రద్ద-బద్ద, క్రక్కు-కక్కు, పక్క-ప్రక్క,

ఇట్టి వెన్నో కలవు పైవానిలో ననేకములు రేఫరహితములై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కావ్యములఁ గనబడును. త్రాడు-త్రాసు- ప్రెగడ-ప్రేరేచు-ప్రేముడి-క్రమ్మఱు-గ్రక్కున- ప్రొద్దు- మొదలగుకొన్నిటిలోని రేఫము త్రావ్యమగును గాని పెక్కుశబ్దములలోని రేఫము చెవి కింపుగా నుండదు. కావుననే యట్టివానిలోని రేఫము వాడుకలో నడు గంటినది.

సూ:—కరఁగు మొదలగువానిలోని అకారము ఉకార మగును. ౧౧

ఉదా:—కరఁగు-కరుఁగు పెనఁగు-పెనుఁగు నలకు-నలుకు
అరఁగు-అరుఁగు నడచు-నడుచు వెదకు-వెదుకు
తెలఁగు-తెలుఁగు జరగు-జరుగు అణఁగు-అణుఁగు
పలచు-పలుచు బోరన-బోరున వణఁకు-వణుఁకు.

ఇట్లు మాఱిన వనేకములు గలవు. వీనిలోఁ గొన్ని పూర్వకావ్యముల నున్నవి. ఇట్లు ఉకారమధ్యము లయినకొన్నిటికి అకారాదిప్రత్యయములు పర మగునపుడు ఉకార మకార మగును.

ఉదా:—వణఁకక-గొణఁగడు-అణఁగడు. మొ—

సూ:—చిలుక మొదలగువానిలోని ఉకారము అకార మగును. ౧౨.

ఉదా:—చిలుక-చిలక, ఇసుక-ఇసక, పలుక-పలక, చలువ-చలవ, ఇరుపై-ఇరవై, తములపాకు-తమలపాకు, చులుకన-చులకన, అఱువై-అఱవై, పదునొకండు-పదనొకండు, పడుక-పడక, ఎలుక-ఎలక, పలుచన-పలచన. మొ—

సూ:—తీగ మొదలగువానిగకారము వకార మగును. ౧3

తీగ-తీవ, తొగ-తొవ, అగు-అవు, పగుగు-పరువు, ఈగి-ఈవి, చిగురు-చివురు, త్రాగు-త్రావు, వేసఁగి-వేసవి, విసుగు-విసువు, ముగురు-మువురు, మిగులు-మివులు, తెగులు-తెవులు. మొ—

కొన్నిటివకారము గకార మగుటయుఁ గలదు- పవడము-పగడము. మొద—

సూ:—నాఁడెము మొదలగువాని డకారము ణకార మగును. ౧౪

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాఁడెము-నాణెము పుఱుఁకు-పుణుకు వడఁకు-వణఁకు అడఁగు-అణఁగు ఇట్లు మిఱుఁగులు-పెడక-తడగము-జల్లాడము-పోఁడి మొద—

సూ:—మొగము మొదలగు కొన్నిశబ్దములం దొకయక్షరమునకు లోపమును దానివెనుకటియచ్చునకు దీర్ఘము నగును. ౧౫

మొగము-మోము; నెయ్యి - నేయి, తొయ్యలి - తోయలి, తెమ్మ-తేమ, సగము-సాము, నుయ్యి - నూయి, తలవరి-తలారి, మొక్క-మోక, చివుకు-చీకు, పెయ్య-పేయ, దివ్వియ - దీవియ, అమ్మె-ఆమె, తెప్ప-తేప, నువ్వు-నూవు, కున్న-కూన, నొవ్వు-నోవు-మొద—

సూ:—ఈకార్యము కొన్నితత్సమములందును గనవచ్చును. ౧౬

ముహూర్తము-మూర్తము, సహజము-సాజము, సహాయము-సాయము, సహవాసము-సావాసము, సహవాసి-సావాసి, గ్రహము-(గహము) గాము. మొ—

ఇవి తద్భవము లనఁబడుచున్నవి. వరాహముద్రగలనాణెము వరాహము. దాని బహువచనరూపములు, వరాహములు-వరాహాలు. ఈకడపటి రూపము ‹వరహాలు'గా మాఱినది. ‹హా'లోపింపఁగా వరాలు. దీనినుండి ఏకవచనరూపము‹వరా'యని వాడుకలోనికి వచ్చినది. కావ్యములకు నెక్కినది. దీనిమార్పు నంగీకరించినవారీక్రింది వానిసంప్రదాయము పరిశీలింతురు గాక.

ఒకటి-ఓటి, ఒకరాత్రి-ఓరాత్రి. వీనికి వాడుకయేకాదు ప్రయోగములు కలవు.

„ఓరాత్రిం గనుఱెప్ప వేయక మహోద్యోగంబునన్ ధీరతాఘోరంగర్యము, కాశీ—౫—౧౩౦—విష్ణుపదం బన్న విష్ణుకాలికిని।పేరోటి యై యున్నకారణంబునను, పండితా—సావాసి యనుటను—నావుడు సంతోషించిరి।సావాసులు వీరవచనచతురత సత్యా।దేవియు, ఉ. హరి—౩—౨౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూ:—లోపించువర్ణ మనునాసిక మైనచో దానికి గుర్తుగా నరసున్న యుండును. ౧౭

మింగడ-మీఁగడ, దనుక-దాఁక, దుముకు-దూఁకు, మంగు-మాఁగు, లొంగు-లోఁగు, కలయంపి-కలాఁపి, పెండ-పేఁడ, ముంగ-మూఁగ, తలయంపి - తలాఁపి, మండెము - మాఁడెము, కుంకటి-కూఁకటి, మొద—

సూ:—మొకము మొదలగువాని కకారము గకార మగును. ౧౮

మొకము-మొగము, మెకము-మెగము, కడప-గడప, సిక-సిగ-నమ్మిక-నమ్మిగ, డాకలి-దాగలి, మచ్చిక-మచ్చిగ, సెక-సెగ, ఇఁక-ఇఁగ, క్రుచ్చు-గ్రుచ్చు, సకిన-సగిన, మొద—

సూ:—కొన్నిశబ్దములలోని ప- బ- వ- అనువర్ణములకు మకారము వచ్చును. ౧౯

సంపెట-సమ్మెట,ఇంపు-(ంబు)ఇమ్ము; రెబ్బ-రెమ్మ, గుంబము-గుమ్మము, గుబురు-గుమురు; మావిడి-మామిడి, నెవిలి-నెమిలి, కవియు-కమియు, తాఁబేలు-తామేలు, తంబళి-తమ్మళి, పంబట్టు-పామట్టు, మొద—

సూ:—కొన్నిటి వకారమునకు బకారముగాని పకారము గాని వచ్చును. ౨౦

వదనిక-బదనిక, వీరము-బీరము;చవ్వ-చప్ప,నొవ్వి-నొప్పి. మొ-

సూ:—కొన్నికొన్నిటి వకార హకారగకారములు ఇ ఈ ఎ ఏ లతోఁ గూడినపుడు యకారము లగును. ౨౧

బవిసి-బయిసి	సహితము-సయితము	ఓగిరము-ఓయిరము
అవిక-అయిక	సహించు-సయించు	మొగిలు-మొయిలు
కోవిల-కోయిల	కవిత-కయిత	వావింట-వాయింట.

సూ:—కప్పురము-నిట్టరాడు మొదలగువానిలోని రెండవయచ్చు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోపించును దానితో ద్విత్వవర్ణమును బోవును. ౨౨

ఉదా:—కప్పురము-క్రపము, నిట్టరాడు-నిట్రాడు, అబ్బురము-అబ్రము, పట్టణము-పట్నము, కట్టనము-కట్నము, కొట్టనము-కొట్నము, సీదరము-సీద్రము, కంటలము-కంట్లము, రావిరేక-రావ్రేక, కమ్ముజు-కంజు, రాటనము-రాట్నము, సెబ్బర-సెబ్ర, ఉంగర ము-ఉంగ్రము, సంబరము-సంబ్రము, గొడ్డురాలు-గొడ్రాలు, కత్తిరించు-కత్రించు, పొత్తరము-పొత్రము, చప్పరము-చప్ర ము, నెత్తురు-నెత్రు, కట్టురాడు - కట్రాడు, గుండురాయి-గుండ్రాయి, మొద—

ఇవి యన్నియుఁ గావ్యములలోనివి. 'రా' పరమగునపుడు-దొడ్రా- గిడ్రా-పీఁడ్రా-ఇత్యాదులును బ్రయోగింపఁబడియున్నవి.

సూ:—బ్రదుకు మొదలగువానిదకారము తకార మగును. ౨౩

ఉదా:—బ్రదుకు-బ్రతుకు, మెదుకు-మెతుకు, వెదకు-వెతకు, ముదుక-ముతుక, ఉదుకు-ఉతుకు, గదుకు-గతుకు, చిదుకు-చితుకు, చదికిలు-చతికిలు-మొద—

సూ:—దక్కు మొదలగువానిదకారము డకార మగును. ౨౪

ఉదా:—దక్కు-డక్కు, దిగు-డిగు, దాఁగు-డాఁగు, దాయు-డాయు, దప్పి-డప్పి,దాపల-డాపల, మొద-డకారము వచ్చినరూపములు కావ్యములలో నుండును.

సూ:—ఏతము మొదలగువాని మువర్ణమునకు వెనుకనున్నయచ్చునకు దీర్ఘము వచ్చును. ౨౫

ఉదా:—ఏతము-ఏతాము, గోతము-గోతాము, పెండ్లము-పెండ్లాము, లాతము-లాతాము, మొద—

సూ:—తెంకాయ మొదలగువానితకారము టకార మగును. ౨౬

ఉదా:— తెంకాయ-టెంకాయ, గుంత-గుంట, జుత్తు-జుట్టు, తక్కు-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లాఁడి-టక్కులాఁడి, లొత్త-లొట్ట, తక్కు-టక్కు. మొద—

సూ:—చిన్న-ఉసుక-మొదలగువాని అకార ఉకారములు ఇకారము గాను, అలికిడి మొదలగువానిఇకారము ఉకారముగాను యథా ప్రయోగముగా మాఱును. ౨౭

చిన్న-చిన్ని	ఉసుక-ఇసుక	అలికిడి-అలుకుడు
పోలిక-పోలికి	నాలుక-నాలిక	కుత్తిక-కుత్తుక
నడత-నడితి	నొవ్వు-నొవ్వి	పాడి-పాడు
తెల్లము-తెల్లమి	పిచ్చుక-పిచ్చిక	పిల్లు-పుల్లు
తెంపు-తెంపి	జవ్వాదు-జవ్వాది	మొగిలు-మొగులు

ఇట్టి వనేకములు వాడుకలోను కావ్యములలోనుగూడఁ గలవు.

సూ:—జూదము మొదలగువాని దకారము జకార మగును. ౨౮

ఉదా:—జూదము-జూజము-దేంద్ర-జేంద్ర, బూదు-బూజు, విరజాది-విరజాజి, విరవాది-విరవాజి-మొద—

సూ:—కొన్నిశబ్దములమొదటిహల్లు లోపించును. ౨౯

హోరు-ఓరు, హెచ్చు-ఎచ్చు, హడపము-అడపము, హత్తు-అత్తు, హరిదళము-అరిదళము (అరదళము) పొందు-ఒందు, పొనరు-ఒనరు, వూను-ఊను, పొదవు-ఒదవు, నెగయు-ఎగయు, నగ్గిలి-అగ్గిలి, నీలుగు-ఈలుగు, నజ్జు-అజ్జు, వేర్పడు-ఏర్పడు, వేయు-ఏయు, చిగురు-ఇగురు, ఇట్టివి పెక్కుశబ్దములు కావ్యముల నున్నవి.

సూ:—మోపు మొదలగుకొన్నిశబ్దములమీఁదిపెట్టుమొదలగుకొన్ని ధాతువులమొదటిహల్లు లోపించుటయుఁ గలదు. 30

ఉదా:—మోపు+పెట్టు-మోపు+ఎట్టు=మోపెట్టు, ఇట్లే, బొబ్బపెట్టు-బొబ్బెట్టు, తుడుపుపెట్టు-తుడుపెట్టు, త్రోపుపడు-త్రోపడు, ప్రోపుపడు-ప్రోపడు, ఊర్పుపోవు-ఊరోవు, ఊర్పు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుచ్చు-ఊర్పుచ్చు, కన్నము వేయు- కన్న మేయు, గంతులు వేయు-గంతు లేయు, తెరువుపట్టు- తెరువట్టు, తలఁద్రాలుపోయు తలఁద్రాలోయు, మొదలయినవి భారతాదులనున్నవి. ప్రయోగములు.

"మాయాధను విమ్ములఁ జేసిన మోపెట్టఁగఁ గొలఁదియె, భార-అ—బొబ్బెట్టు మృగము, అం. భా—తుముపెట్టు, సుక.మ-త్రోపడి యిరులుపటాపంచలై పాఱె,మను-ద్రోపడు,శ. ర—శ స్త్రవాసముల్ ఆంద్రమైయూర్పోసఁడఁగనించి న్, నిర్వ-వార్ధి స్వామి యూర్పుచ్చె, శేష—సేద్యవనము కన్నమేసి మరితంబున డక, చెన్నబ—గజిష్యునమ్మాఁటనుగంతు లేయున్, అప్పక-ఇండ్లలోపల గంతు లేయువారు, శశిరే—తలఁద్రా లోయు తెలంగు, దశా—తెరువట్టి, జ్ఞానవా— పొద్దుచ్చు-కోపముట్టఁగా, రంగరా—దండమెట్టు-కస్తూ-శ—ఓరామ యెవరు నీయుసు రోసికొనినొ,- మృత్యు—"బొబ్బెట్టు- ఎత్తెట్టు-బొట్టెట్టు- చూపెట్టు- మొఱఁగెట్టు-నొప్పెట్టు-కాపెట్టు-పట్టట్టు- మొ-వ్యావహారికములు-లఁగరేసి,శీకృ- శా—వానిని గద్దల కేసెద—ఉషా—

సూ:—త్రెగు మొదలగు వానితుదివర్ణములకు లోపమును మీఁది హల్లునకు ద్విత్వమును యథాప్రయోగముగా నగును. 30

ఉదా:—త్రెగన్ + కొట్టు= త్రెక్కొట్టు- త్రెగురూపాంతరము తెగు న్నవసిద్ధము-తెక్కొట్టు, అడుగు+కొను=అడుక్కొను, ఎలుఁగు+ గొడ్డు=ఎలుగ్గొడ్డు-మొదలయినవి ప్రయోగసిద్ధములు. వీని వలెనే, కరకాయ- కరక్కాయ, వెలఁగకాయ-వెలక్కాయ, వాకకాయ - వాక్కాయ, కొనుకొను - కొనుక్కొను, ఎగఁగొట్టు-ఎక్కొట్టు, మొద—శిష్టవ్యవహారములోనివి.

"ఎక్కి- కలహాశికన్నులఁ త్రెక్కొట్టిన వినక కలవు దీటన్ మెక్కెన్. మా—జనని యడుక్కొని చదువుకోఁ బొమ్మన్న, వినక వేమను, హంస— మట్లు మా కెలుగ్గొడ్లు సుమ్ము, సారంగ—"

సూ:—వ్యతిరేకక్త్వార్థకముమీఁద 'ను' చేరుటయుఁ గలదు. 31

"ఆధారములేక నుం సంతానచ్ఛేదంబున వ్రేలెద, భార-అ-2-139. ఇది ప్పటిమచ్చులో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాఱడవిఁ బఱచుమృగములనూఱడకం దగిచి డస్సి. భార-ఆది-4-18 మరటిలేక నె వచ్చితి రదేమి కల్కన్న-ఉ. హై, అంగజవ్యాధులను మాన్పకం గరంబు-సారం. కాలు కదలింపలేకన్, నాలెమునడుగున-కవిజ---

రాక న్మానవు హానివృద్ధులు మహారణ్యంబులోఁ డాఁగినన్-భాగ. కోపంబు ననేవలాడ వినలేకను దేశభ్రమణవృత్తి-హంస, తడఁబడకం బోయి. సావధానము గాఁగన్-శివర, కనుగలవిల్లు నంటకయె ఖంగని ప్రోయుగుణంబు గంటిలేక నె చంద్రభా---ఇట్టిప్రయోగ లందందు గలవుకాని వీనికి విశేషవ్యాప్తి లేదు.

సూ:---అక్కడ-ఇక్కడ-ఎక్కడ-లకుఁ గ్రమముగా- ఆడ-ఈడ-ఏడ-రూపాంతరములు కావ్యప్రసిద్ధములు. 33

„పోవఁగ లే కాడ నాఁడు బోరలుమెకంబుల్, చంద్ర-ఏడకుఁ జనునో-దైవం బీడకుఁ దెచ్చెను, రాధామా---ఆడాడ సరిబేసు లాడ„ యయాతి---

సూ:---వంగ-టెంక-వెలఁగ-శబ్దములకు 'కాయ' శబ్దము పర మగు నపుడు తుదివర్ణము లోపించును. 34

ఉదా:---వంగ+కాయ= వంకాయ, టెంక+కాయ= టెంకాయ, వెలగ+కాయ=వెలంకాయ, అరసున్న నిండుసున్న యైనది. మునగశబ్దము వాడుకలో 'ములగ' యైనది. కాడ పర మగుచో గలోపము నిండుసున్న-ములంకాడ. వార్తాకి యనఁబడు ములక వేఱు.

సూ:---'దురుచు' దకారముమీఁది ఉకారము లోపించును. 35

ఉదా:---అదురుచు-అద్రుచు, ఎదురుచు-ఎద్రుచు, పదురుచు-పద్రుచు మొద---ఇట్టివి పూర్వకావ్యములఁ గలవు. ఈకార్య మితర శబ్దములందును గనవచ్చును. ఇగురుచు-ఇగ్రుచు, చిదురుపలు-చిద్రుపలు-

సూ:---కొన్ని శబ్దములతుదనుండుద్విత్వము లేని-ను-లు- రు-వర్ణముల ఉకారము హల్లు పర మగునపుడు లోపించును. 36

ఉదా:---మ్రానుపడె- మ్రాన్పడె, పలుమరు- పల్మరు, కారుకొను-కార్కొను, ఇట్లు వారల్వచ్చిరి. వత్తుర్వారు-మొద---అవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్థానమందును బహువచనలువర్ణముయొక్క ఉకారము లోపించును. వనితల్-వనముల్-మొ

సూ:—కొన్ని వ్యస్తపదములును సమస్తపదములును శబ్దపల్లవములును విశేషార్థము లిచ్చుచున్నవి. 32

ఉదా:—నయము= కుదురుట- బాగుపడుట, చెక్క-వక్క= పోఁక కాయబద్ద, మైల=మృతాశౌచము, కూర=కాయలు దుంపలు వండిన శాకము, లవంగచూరు=సన్నముగాఁగ త్తిరించియుడుకఁ బెట్టినపోఁకబద్దలు, సీలిపండించు=అసత్యమాడు, కైంకర్యము చేయు=దొంగిలించు, పక్కవేయు=పండుకొను, కాగితము=జాబు (దత్తమండలముల) మొద—

సూ:—సడ్డించు మున్నగుకొన్ని ధాతువులు వ్యవహార ప్రసిద్ధములు.

ఉదా:—సడ్డించు=వంకరలెన్ను, సణుగు=వినఁబడకుండఁగా దూషించు, సాదించు=ఇతరులచేఁతలోఁ దప్పులెంచినిందించు, బోర్లించు=బిందెమొదలగువానిని దలక్రిందుచేయు, బిందించు=చినుకు, చిత్తకార్తె బిందించినది—ఈయర్థమందే ధూర్జటి "కస్య భిన్నింప దమ్యో-కాళ--" ప్రయోగించెను. వేయించు-కూరలు మొదలగువానిని వేగఁజేయు. ఇత్యాదు లూహ్యములు.

సూ:—పూచు-కాచు-ధాతువులు యువర్ణాంతములు నగును. 39

ఇవి మోచు-గీచు-ధాతువులవంటివి. వ్యవహారసిద్ధములు.

ఉదా:—ఆమొక్క పూసినది. ఈచెట్టు కాసినది. అని వాడుక.

సూ:—బంగారము మొదలగు కొన్నిశబ్దముల రెండవదీర్ఘాచ్చు హ్రస్వ మగును. 40

ఉదా:—బంగారము-బంగరము, బంగారు-బంగరు, దేవేరి-దేవెరి, పూజారి-పూజరి, తోడేలు-తోడెలు, మారేడు-మారెడు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కౌమారుఁడు-కొమరుఁడు, కప్పూరము-కప్పురము, కస్తూ-
రితి-కస్తురితి-పలువాలు-పలువలు, మొద—
ఇట్టి వనేకములు కలవు. ఇందు పెక్కుశబ్దముల హ్రస్వరూప
ములు కావ్యములందు మాత్రమే యున్నవి.

సూ:—ఓయారము మొదలగు కొన్నిటి మొదటిదీర్ఘము హ్రస్వ
మగును. ౪౧

ఉదా:—ఓయారము-ఒయారము, జోహారు-జొహారు ఇట్లు, గూ
డారము-బేహారము వీడియము- వీటతాటము- కోలె- కూయి-
చేయి-బాజాలు- మొద—

సూ:—దీర్ఘాంతము లైన కొన్ని దేశ్యములును అన్యదేశ్యములును
హ్రస్వాంతములు కావు. ౪౨

ఉదా:—కిటికీ-కుర్చీ-పల్లటీ- సీసా- బస్తా- బురకా- జిల్లా- గుమాస్తా-
జెండా-పరగణా-కొరడా-బాకీ-బస్తీ-గస్తీ- తగాదా- తమాషా-
జిలేబీ-పకోడీ-జుబ్బా-అంగరకా-రింగణా-శాణా-కాలేజీ- మొ.

సూ:—అనాదరముతోఁ జెప్పునపుడు ఆమ్రేడితముయొక్క మొదటి
హ్రస్వదీర్ఘాక్షరములకుఁ గ్రమముగా-గి-గీ-లగును. ౪౩

ఉదా:—రావణుఁడు గీవణుఁడు- అసురుఁడు గిసురుఁడు మొద—

హరియంచుఁ గిరి యంచు నేల చెడ మోహాంధుండవై, పుత్రకా, భాగ.
వాలిం గీలియు వాయు పుత్రు సరియే, నిర్వ—

సూ:—సంస్కృతశబ్దములందును వర్ణలోపవర్ణవ్యత్యయాదులు కన
వచ్చును. ౪౪

ఉదా:—పృథివి-పృథ్వి, నూతినము-నూత్నము, అంకారము-అంక
రము, కహ్లారము-కల్హారము, నాళికేరము-నారికేళము, గీర్వా
ణులు-గీర్వాణులు, లకుచము-లికుచము, మృత్స్న-మృత్స
పత్తనము-పట్టణము, అకూపారము-కూపారము, లిబి-లిపి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శైవాలము-శైవలము, పరిహాసము-పరీహాసము, వివాదము-వీవాదము, (వాగ్వివాదమింతేటికిన్-కాశీ-) మొ—

ఇట్టివి వేలకొలఁదిగా నున్నవి. కావున శబ్దజాలమునకు మార్పు సైజ మని తెలియునది.

సూ:—మాండలికములు దేశ్యములే యగుట నప్రయోజ్యములు కావు. ౭౫

ఒకజిల్లాలోనికొన్నిమాట లింకొకజిల్లాలోనివారికిఁ గ్రొత్తగా నున్నను వానిని గ్రామ్యము లనరాదు. అట్టి వన్నియు దేశ్యములే. కావున వేఱు వేఱుజిల్లాలలోని వైనను దేశ్యములు ప్రయోగార్హము లే యగును. ఇందుకు సమానార్థకము లైన వేఱు వేఱుజిల్లాలలోని కొన్నిపదము లుదాహరించెదను.

ఈక్రిందిగుంపులు పర్యాయపదములని గ్రహించునది.

ఎక్కువ-చాలా-సేనా-లావు-మస్తు; డబ్బు-కాసి-దుడ్డు-బొట్టు-పైసా; పప్పు-బేడలు; చెక్కలు-వక్కలు-పోఁకలు; గేదె-బఱ్ఱె ఎనుము; అద్దె-బాడిగ; గుంట-పిల్ల; జుత్తు-జుట్టు, ఇత్యాదు లూహ్యములు.

అన్యదేశ్యములు

సూ:—వాఙ్మయాభివృద్ధి కావశ్యకము లైనయన్యదేశ్యములు వ్యవహారసిద్ధములు గ్రాహ్యములు. ౭౬

సంస్కృతమందలియవ్యుత్పన్నప్రాతిపదికములలో ననేకములు పరభాషలనుండి వచ్చిన వని తెలియుచుండఁగాఁ దెలుఁగభివృద్ధిఁ గాంచు టకును, ఇది సర్వతోముఖ మయినసారస్వతము గాంచు టకును గావలసినయన్యదేశ్యము లవశ్యగ్రాహ్యము లని వేఱుగాఁ జెప్ప నక్కఱలేదు. కావున వాడుకలోఁ బాతుకొనిపోయినయన్యదేశ్యము లేవి లేకున్న వ్యవహారము నడవదో యవియును సారస్వతము పెం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పొందుటకు గ్రహింపఁదగినపారిభాషికాదిపదములు నట్లే గ్రహింపఁ దగును. ఇంతకు మున్ను హిందూస్థానీభాషనుండి యనేకశబ్దములు నిజరూపముతో నెట్లు తెలుగునఁ గలిసినవో (కాగితము-కలము-సిరా-సెబాసు-కొరడా-కిస్తీ-) అట్లే యింగ్లీషునుండియు ననేకములు నిత్యవ్యవహారమునఁ బ్రవేశించి యున్నవి. వానికి సంస్కృతాంధ్రశబ్దములు కల్పించినను వానియర్థమును సరిగా నియ్యఁజాలవు. కల్పించినశబ్దములను బ్రజలు వాడరు. కావున ననివార్యములయినయట్టిశబ్దముల నట్లే గ్రహింపఁదగును. కల్పితశబ్దములు వ్యవహారదక్షములు కా వనుటకుఁ గొన్ని, కలెక్టరు=మండలకరగ్రాహి, రైలు=ధూమశకటము, స్టేషను=ధూమశకటస్థానము, పెన్సిలు=సీసపుఁగణిక- మొ—

ఉదా:—హిందూ—అసలు- ఫాయిదా- ఈనాము- జిరాయితీ-శిస్తు తీరువాయి- తయారు- వసూలు- అర్జీ- ఫిర్యాదీ- ముద్దాయీ-వాయిదా-జవాను-రోజు-కబురు- సిరస్తదారు-ఠాణా-ముఠా-కాటా-సవాసేరు-సలహా-సప్లై-సుమారు- మొద—

ఇంగ్లీషు-కలెక్టరు-రైలు-మైలు-రోడ్డు-లాంతరు-లాంపు-చిమ్నీ కార్డు-కవరు-టిక్కట్టు-కాఫీ-ఫోటో-ఫర్లాంగు-వాచీ- సైకిలు-స్టాంపు- మోటారు-లాకు- మొద— పైనుదాహరింపఁబడిన రెండుభాషలలోని పదములలో ననేకము లిపుడు శబ్దరత్నాకరమున నున్నవి.

అరసున్నలు-బండిఱాలు.

వీనిస్థితి మిక్కిలి యవ్యవస్థముగా నున్నది. పండితులుకూడ వీనిమెడ భ్రాంతిపడుచు శబ్దరత్నాకరము శరణముగా వీనిని బ్రయోగించుచున్నా రనుటయే వీనియవ్యవస్థతకును దురవగాహతకును దగిన తార్కాణము. ఆశబ్దరత్నాకర మైనను వీనినిజస్థితిని చక్కఁగాఁ దెలియఁజేయుచున్నదా? లేదు. శాసనములందును లిఖితపుస్తకముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లందును ప్రాచీనముద్రితగ్రంథములందును గవచ్చు పెక్కుశబ్దము లీవిషయమున శబ్దరత్నాకరములో మఱియొకవిధముగాఁ గనవచ్చు చున్నవి. ఇందు కరసున్నలవిషయమై యొకదృష్టాంతము.

ఏఁగు-వేఁగు-ఏఁచు; మూఁడు- వేఁకువ- తూఁపు- మొదలగు పెక్కుశబ్దములు సబిందువులై పూర్వగ్రంథములందు కనఁబడుచున్నవి ఇవి యన్నియు శబ్దరత్నాకరమున నిర్బిందువులుగాఁ గనఁబడుచున్నవి ప్రాచీనగ్రంథములలో నిర్బిందువులుగా నున్న-పరగు-తీగ-మొదలయి నయనేకశబ్దము లిందు సబిందువులుఁగా నున్నవి. కాలవాచక మైన నాఁడుశబ్దమును గొందఱు సబిందువుగాను మఱికొందఱు నిర్బిందువు గాను బ్రయోగించియున్నారు. అక్కఱనుబట్టి ప్రాసయందును శ్లేష యందును గొన్నిశబ్దములలోని యరసున్నలను గొందఱు విడిచిరి.

ఇట్లు నియమహీన మగుటంజేసి యర్థానుస్వారవివేక మసాధ్య మగుటచేతను, ఈవిషయము పెక్కండ్రు పండితులు కూడి పరిశోధన చేసి నిర్ణయింపఁ దగినదగుటచేతను, పదునాల్గుసంవత్సరములనుండి వివాదగ్రస్తమై యున్నయీవిషయమునుగూర్చి యిద మిత్థ మని యిపుడు నిర్ణయించుట కవకాశములేక, వాదప్రతివాదములలోని సారాంశముల ననుసరించి నాయభిప్రాయ మించుక సూచించు చున్నాను.

౧. డుప్రత్యయనిమిత్తములు సంధినిమిత్తములు నైనయరసున్నలు విడువఁదగినవి కావు.

ఉదా:—రాముఁడు-రాయఁడు-ఒకడు- వచ్చుచున్నాఁడు- ఉండుఁడు-
చేయఁడు-పోకుఁడు; చేయఁజూచెను. చూచుచుఁబోయెనుఁ.
వచ్చినఁజాలును. తాఁజదివె- మొద—

౨. దీర్ఘముమీఁది సిద్ధ మైనయరసున్న విడుచుట దోషము గాదు. ఏంగు-పోండి-మూండు-లోంగు- మేంక-కాంచు-పాంతి- మొద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లగుపెక్కుశబ్దములలోఁ బూర్వము నిండుసున్నలే యుండెడివి.

వీఁగు నపారసత్వ...లొంగిన పేర్మిశో నఖిలలోకములఁ జా, వీఁడె ఖలుండు సర్వబాధ్యుండు, పొండిగ నగజాతపశ్శిఖి! మూఁడుజగంబులను...బ్రాహ్మండము; కుమార—

ఇట్టిచోట్ల నుండునిండుసున్నలు కాలక్రమమున నరసున్నలైనవి. కొందఱు తద్భవవాదులు మేషము-పీఠము-మున్నగు శబ్దములనుండి మేఁక-పీఁట-మున్నగు శబ్దములు పుట్టిన వందురు. ఆపక్షమున నరసున్నకు నిమిత్తమే కనఁబడదు. మఱికొందఱు పైశబ్దములు మూలద్రవిడమునుండి వచ్చిన వందురు. ఈపక్షమందైనను వీనియుత్పత్తికి మూలము లైనధాతువులు తెలియునవకాశము పోయినది. కావునను వీనిలోనినిండుసున్న చిరకాలము క్రిందటనే సగమై పోయి పలుకుబడిలోఁ బూర్తిగా నణఁగిపోవుటచేతను వ్రాఁతలోఁ గనవచ్చెడి యీయరసున్న వాదమునకే కాక నిజముగా వ్యుత్పత్తి సాధించుట కెంతమాత్రము నుపయోగపడక పోవుటచేతను ఇట్టివానిలోని యరసున్నను విడిచినను హాని లేదు.

ఉదా:—కోఁతి-పైఁడి-పాఁత-పాఁతఱ-ఆఁడుది-నాఁడు-పేఁడ-డు-మూఁకుడు-మూఁగ-వాఁగు-తోఁచు-దాఁచు-ఈఁదు-కాఁచు-వేఁచు-దాఁగు-రేఁగు-మొద—

పోఁగు-పోగు, నాఁడు-నాడు; తలఁగు-తలగు, వేఁచు-వేచు; ఇత్యాదులం దరసున్న యర్థభేదమును దెలుపును గావున నిది యావశ్యక మని కొందఱందురు.

అనేకార్థములు గల-కరము-బలము-ఈఁత-పోఁడిమి-మున్నగు పెక్కుశబ్దములను వాక్యములందు ప్రయోగించునప్పుడు కలుగనియర్థసందేహ మరసున్న విడిచినంతనే సరూపములయిన శబ్దములయెడఁ గలుగునా? అది గాక వ్రాఁతలో నొకవేళ యర్థసంశయము వారించుట కరసున్న తోడ్పడు నని యాంగీకరింతమన్నను, పలుకుబడిలో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేనియరసున్న సంభాషణమం దెట్లాసంశయము వారింపఁగలుగును?
కావునఁ ద్వైవాదము నిరాధార మని కొందఱందురు.

3. కృత్ప్రత్యయ మైనతవర్ణకము నిమిత్తముగా వచ్చిన యర
సున్న విడుచుటయు దోషము గాదు.

కోఁత-మేఁత- పోఁత- వ్రాఁత- మున్నగువానిలోని యరసున్న
వలనఁ బ్రయోజన మేమియుఁ గనరాదు కావున వీనిని విడిచినను
తప్పు లేదు. ప్రాచీనభాషాసంప్రదాయమునుబట్టి వీనియం దరసున్న
వచ్చు నని కృత్ప్రకరణమునఁ జెప్పఁబడినది.

4. తఱచుగా నిండుసున్న గా మాఱునట్టి హ్రస్వముమీఁది యర
సున్న విడుచుటయుఁ దప్పు కాదు.

గరిఁటె-తఱుఁగు-వెలఁగు-పెరుఁగు-మున్నగు పెక్కుశబ్దముల
లోని యరసున్న నిండుసున్న గా మాఱిన నెక్కడనో కాని కానరాదు.
కావున నిట్టియరసున్నను విడిచినను బ్రమాదము లేదు.

పద్యములు వ్రాయువారికి గణయతిప్రాసలయానుకూల్యమున
[అ]రసున్నలు కానలెను. వచనము వ్రాయువారికి వానితోఁ బనిలేదు.
[స]ంభాషణములో నవి యున్నవో లేవో యెవరికిని దెలియరాదు.
[క]ాఁబట్టి యేశబ్దములలోని యరసున్నలు పద్యకావ్యముల నిండుసున్న లై
[ప్ర]ుపయోగపడుచున్నవో యట్టిశబ్దములకు—వెలంది-వెలఁది, కడంక-
[క]డక, తలంచు-తలఁచు, తొలంగు-తొలఁగు-అనునట్లుగాఁ బూర్ణబిందువు
[త]ోడిరూప మొకటియు నిర్బిందురూప మొకటియునుండు నని నిర్ణ
[య]ించుకొనరాదా, ఒక్కఁడు-ఒకఁడు, కొమాఱుఁడు-కొమరుఁడు,
[ఎ]వ్వతె-ఎవతె, యనునట్లు పెక్కుశబ్దములకు రూపాంతరములు లేవా,
[స]ంస్కృతములో - మంథనం-మథనం, తురంగః-తురగః, భుజంగః-
[భు]జగః- అనునట్లు పెక్కుశబ్దములకు రెండేసిరూపములు లేవా, కన్న
[డ]ములోఁ గొన్నిటికి సబిందు నిర్బిందురూపములు వేఱువేఱుగా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేవా, ఇట్లు రూపద్వయ మంగీకరించినచో నుభయపక్షములకు మేలు కాదా, యని కొందఱందురు. సత్యమే. ఈపద్ధతి యుభయపక్షములకే కాదు భాషకే శ్రేయస్కర మగును గాని యట్టిశబ్దముల రెండు రూపములను నిఘంటుకర్తలు నిఘంటువులందు చూపవలసియుండును. అట్టి శబ్దకోశము నిర్మింపఁబడునంతవఱకును బద్యరచనకుఁ గావలసిన నింకనున్నలతోడిరూపములకుఁ బూర్వకావ్యములే శరణమగును గావున వచనకర్త లరసున్నలు విడిచినను వారియందు దోషారోపణము చేయుట యుచితము గాదని తోఁచుచున్నది.

శకటరేఫమును గూర్చి సంజ్ఞాప్రకరణమున నించుక తెలిపి యున్నాను. ఇది కూడ పూర్వమునుండియు నవ్యవస్థముగా నున్న దనుటకు, అథర్వణుఁడు మున్నగులాక్షణికులు రేఫము గలశబ్దము లిన్నియనియు శకటరేఫముగల విన్నియనియు నిచ్చినసంఖ్యల నిం దుదాహరించెదను. ఈక్రిందిసంఖ్యలు కొంచె మెచ్చుతక్కుగా నుండును.

లాక్షణికులు	రేఫము గలవి	శకటరేఫము గలవి.
అథర్వణుఁడు	౫౫౦	౫౦౦
పెదతిరుమలాచార్యుఁడు	౨౮౦	౩౦౦
అప్పకవి	౩౮౦	౪౩౦

పైలెక్క లొకదానితో నొకటి వేఱుపడునట్లే శకటరేఫమును నిర్ణయించు నితరలాక్షణికులసూత్రములును వేఱువేఱుమార్గములు త్రొక్కి ప్రాచీనకవిప్రయోగములకు విరుద్ధములగుచున్నవి. ఇంతకును గారణము ప్రాచీనార్వాచీనకవిప్రయోగములే యనుట విదితము. కవులు యతిప్రాసములకై రేఫఱకారములను దాఱుమాఱుచేయుచు వచ్చిరి కావుననే—మఱి-మరి, మెఱుఁగు-మెరుగు, మఱుఁగు-మరుఁగు, అనునట్లుగా ననేకశబ్దములు ద్విరూపము లైనవి. మఱికొన్ని లఘు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రేఫములు శకటరేఫము లైనవి. కావునఁ దీనింగూర్చి కూడఁ బూర్వ గ్రంథములను జక్కఁగాఁ బరిశోధించినఁ గాని యిదమిత్థమని యిపుడు నిర్ణయింప వీలుపడదు. అయినను గొన్నిసూచనలు.

౧. సర్వనామవాచకములలో అందఱు-ఇందఱు-ఎందఱు-కొందఱు; అఱు-నూఱు; ఇద్దఱు, శబ్దములు మాత్రము శకటరేఫము కలవి. అఱువది-అఱువంద్రు లోనిది అఱుశబ్దమే.

౨. ద్విత్వరేఫములు శకటరేఫములు - గుఱ్ఱము - ఎఱ్ఱని- మొ—

౩. క్రియాపదములచివర నుండు రేఫము శకటరేఫము కాదు. ఇచ్చిరి-వచ్చుచున్నారు-పోవుదురు-చేయఁగలరు-ఉంటిరి. మొ-

౪. ఇంకొకహల్లుతోఁ గలిసిన రేఫము శకటరేఫముగాదు-మ్రాను-గుండ్రని-వట్రువ-చిద్రుపలు.

౫. శకటరేఫ మింకొకహల్లుతోఁ గలిసినపుడు లఘురేఫ మగుట యర్వాచీనసంప్రదాయము, నూర్వ్వరు-ఆర్గురు-పామ్రికి-మొ-తొంటివ్రాఁతలలో నూఱ్వురు- మొదలగురూపములే కన వచ్చును. పరిశోధనచేసి నిర్ణయించునంతవఱకును దక్కిన రేఫ వివేకమునకు మహాభారతాదులేశరణము.

ఇది శ్రీహారితగోత్రాపస్తంబసూత్రాధీత సకలతంత్ర రామస్వామి శాస్త్రి పౌత్రుఁడును, శ్రీవెంకమాంబా శ్రీరామావధానిపుత్రుఁడును, విఖ్యాతకీర్తి శ్రీచర్ల బ్రహ్మశాస్త్రి గురువరకరుణాధీతపాణినీయుఁడును, సంస్కృతకవిజీవితాంధ్రదశరూపక భీష్మప్రతిజ్ఞాద్యనేక కృతి కర్తయునైన మల్లాది సూర్యనారాయణశాస్త్రి రచియించిన 'సూర్యనారాయణీయ' మనెడియాంధ్రభాషానుశాసనమందు ద్వితీయభాగము, సమాప్తము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తప్పొప్పుల పట్టి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు [ప్రమాణము కాదు.
5	25	హెచ్చుకుండాళ	హెచ్చుకుండాడ. ఉదా
24	7	యున్నది.	యున్నవి
24	10	మనవు	మనవు
24	24	ప్రత్యయములవర్ణాళ.	ప్రత్యయ లవర్ణాగ
25	1	నవర్గము	నవర్ణము
27	3	యాచ్ఛికము	యాచ్ఛికముల
46	3	కృష్ణరా-	స్వారంగ-
90	10	మహాదమ	మహాదమహ
100	5	ఇలు తెల	ఇరుదెల-
147	23	కచంబడుచున్నది. కాని యిదితప్పుపాఠము-(అనిచదువు)	
150	1	వృష్టి వేదవు.	వృష్టి లేదవు.
151	5	సూ:—	* సూ:-- ఇది చిన్నయసూరి మతము. ప్రాచీనమతము 113 పుటలోక్రిందవివరింపంబడినది.
152		సూ. తర్థర్మార్ధక	తద్ధర్మార్థక [ప్రాచీనము
160	24	అకారము.	అకారము. కాని కొలచు
162	8	మొద—	మొద-కానికలయు ప్రాచీనము
63	12	త్రోము-	తోము-
177	20	కరకాయ	కరకకాయ
177	7	ప్రయోగ	ప్రయోగము
+38,	1	గవచ్చు	గనవచ్చు
11	21	ఒకదు	ఒకండు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 5443

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri